ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకోరకు....

# డా. వేటూరి సుందరరామమూర్తి

# సుమధుర గీతాలు

MOHANPUBLICATIONS.COM

పాటల సేకరణ :
వేమూరి సుబ్రహ్మణ్యం
రాజమండ్రి.
9290011377



పబ్లిషర్స్ : ☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి -533 101.

2012 వెల : 81-00

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# పాటల వివరము

## సంగీతం : కె.వి.మహదేవన్


| | | | |
|---|---|---|---|
| 1. | ఓ సీతకథ | భారతనారీ చరితము | 16 |
| 2. | సిరిసిరిమువ్వ | రా దిగిరా దివినుంచి | 16 |
| 3. | సిరిసిరిమువ్వ | గజ్జ ఘల్లుమంటుంటె | 17 |
| 4. | సిరిసిరిమువ్వ | ఎవరికెవరు ఈ లోకంలో | 17 |
| 5. | సిరిసిరిమువ్వ | ఝుమ్మంది నాదం | 17 |
| 6. | సిరిసిరిమువ్వ | అందానికి అందం | 17 |
| 7. | శంకరాభరణం | రాగం తానం పల్లవి | 18 |
| 8. | శంకరాభరణం | శంకరా నాదశరీరాపరా | 18 |
| 9. | శంకరాభరణం | దొరకునా ఇటువంటి సేవ | 18 |
| 10. | శంకరాభరణం | ఓంకార నాదాను | 18 |
| 11. | శంకరాభరణం | సామజ వరగమనాత | 19 |
| 12. | సప్తపది | అఖిలాండేశ్వరి చాముండేశ్వరి | 19 |
| 13. | సప్తపది | వ్రేపల్లియ ఎదఝల్లన | 19 |
| 14. | సప్తపది | నెమలికి నేర్పిన నడకలివే | 20 |
| 15. | సప్తపది | గోవుల్లు తెల్లన గోపయ్య నల్లన | 20 |
| 16. | సప్తపది | ఏ కులము నీదంటె | 20 |
| 17. | శుభోదయం | నటనం ఆడెనె | 21 |
| 18. | శుభోదయం | కంచికి పోతావా కృష్ణమ్మ | 21 |
| 19. | శుభోదయం | రాయైతెనేమిరా దేవుడు | 21 |
| 20. | శుభోదయం | అసతోమా సద్గమయా తమసోమా | 22 |
| 21. | జేగంటలు | వందనాలు వందనాలు | 22 |
| 22. | శుభలేఖ | రాగాల పల్లకిలో కోయిలమ్మ | 22 |
| 23. | శుభలేఖ | నీ జడకుచ్చులు నా మెడకుచ్చుల | 23 |
| 24. | శుభలేఖ | ఐతే అదినిజమైతే | 23 |
| 25. | సాహసవంతుడు | సుప్రభాత సుందరి నీవు | 23 |
| 26. | రాజపుత్ర రహస్యం | సిరిమల్లె పువ్వుమీద | 24 |
| 27. | రాజపుత్ర రహస్యం | ఓపలేని హాయి ఇది | 24 |
| 28. | యుగపురుషుడు | ఒక్కరాత్రి వచ్చిపోరా | 24 |
| 29. | కేడీ నెం.1 | ఆకలుందదుదప్పికుందదు | 25 |
| 30. | అడవిరాముడు | ఆరేసుకోబోయి పారేసుకున్నాను | 25 |
| 31. | అడవిరాముడు | కోకిలమ్మ పెళ్ళికి | 25 |
| 32. | అడవిరాముడు | మనిషై పుట్టినవాడు | 25 |
| 33. | ప్రేమబంధం | చేరేదెటకో | 26 |
| 34. | ప్రేమబంధం | అంజలిదే గొనుమ ప్రియతమా | 26 |
| 35. | సీతామాలక్ష్మి | సీతాలు సింగారం | 27 |
| 36. | సీతామాలక్ష్మి | పదేపదే పాడుతున్నా | 27 |
| 37. | సీతామాలక్ష్మి | అలలు కదిలెనాపాటే | 27 |
| 38. | సీతామాలక్ష్మి | నువ్విట్టా నేనిట్టా కూకుంటే | 28 |
| 39. | గోరింటాకు | కొమ్మకొమ్మకోసన్నాయి | 28 |
| 40. | కుమార్‌రాజా | అనురాగదేవత | 29 |
| 41. | జానకిరాముడు | చిలకపచ్చ తోటలో | 29 |
| 42. | కుమార్‌రాజా | ఆగాలి ఆగాలి | 29 |
| 43. | జానకిరాముడు | నీ చరణం కమలం మృదులం | 29 |
| 44. | ముద్దుల కొడుకు | చిటపట చినుకుల మేళం | 29 |





| | | | |
|---|---|---|---|
| 45. | ముద్దుల కొడుకు | దగాలుచేసి దిగాలుపడ్డ | 30 |
| 46. | ప్రేమమందిరం | ప్రేమమందిరం ఇదే | 30 |
| 47. | ప్రేమమందిరం | చంద్రోదయం చంద్రోదయం | 30 |
| 48. | సమాజానికి సవాల్ | నడిచే ఓ అందమా | 31 |
| 49. | సర్కస్‌రాముడు | సూరీడు చుక్కెట్టుకుంది | 31 |
| 50. | చిలకజోస్యం | ఎదలో మోహన రాగం | 31 |
| 51. | రాజాధిరాజు | కొత్తాదేవుడండి కొంగొత్తా | 32 |
| 52. | సీతారామకళ్యాణం | ఏమని పాడను రెండు | 32 |


## సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి


| | | | |
|---|---|---|---|
| 53. | శ్రీమద్విరాటపర్వం | జీవితమే | 32 |


## సంగీతం : ఆదినారాయణరావు


| | | | |
|---|---|---|---|
| 54. | చండీప్రియా | ఓ ప్రియా ప్రియా | 33 |


## సంగీతం : సాలూరు రాజేశ్వరరావు


| | | | |
|---|---|---|---|
| 55. | కురుక్షేత్రం | అలకల కులుకుల | 33 |
| 56. | దేవదాసు మళ్ళీపుట్టాడు | దిక్కులు కలిసే సమయం | 33 |
| 57. | దేవదాసు మళ్ళీపుట్టాడు | దోసిట సిరిసిరి మల్లెలతో | 34 |


## సంగీతం : రమేష్ నాయుడు


| | | | |
|---|---|---|---|
| 58. | మేఘసందేశం | ఆకాశదేశానా ఆషాఢ | 34 |
| 59. | మేఘసందేశం | నిన్నటిదాకా శిలనైనా | 34 |
| 60. | మేఘసందేశం | నవరస సుమమాలిక | 34 |
| 61. | మేఘసందేశం | పాడనా వాణి కళ్యాణిగా | 35 |
| 62. | శ్రీవారి శోభనం | అలకపానుపు ఎక్కనేల | 35 |
| 63. | కళ్యాణి | నీపలుకే త్యాగరాయ | 35 |
| 64. | కళ్యాణి | ఆకాశంలో హాయిగా | 36 |
| 65. | ముద్ద మందారం | అలివేణీ ఆణిముత్యమా | 36 |
| 67. | ముద్ద మందారం | నీలాలు కారేనా కాలాలు | 37 |
| 68. | ఆనందభైరవి | పిలిచిన మురళికి | 37 |
| 69. | ఆనందభైరవి | రారారా రాగమై | 37 |
| 70. | ఆనందభైరవి | చైత్రము కుసుమాంజలి | 37 |
| 71. | ఆనందభైరవి | సుడిగాలిలోన | 38 |
| 72. | శివరంజని | నవమినాటి వెన్నెల | 38 |
| 73. | శ్రీవారికి ప్రేమలేఖ | తొలిసారి మిమ్మల్ని | 39 |
| 74. | శ్రీవారికి ప్రేమలేఖ | మనసా తుళ్ళిపడకే | 39 |
| 75. | శ్రీవారికి ప్రేమలేఖ | లిపిలేని కంటిబాస | 39 |
| 76. | రెండురెళ్ళసీత | కొబ్బరినీళ్ళ జలకాలాడి | 39 |
| 77. | సువర్ణసుందరి | ఊహవో ఊపిరివో | 40 |
| 78. | సువర్ణసుందరి | ఇదినా జీవితాలాపన | 40 |
| 79. | మల్లెపందిరి | కదిలే కోరికవో | 40 |
| 80. | మల్లెమొగ్గలు | పూర్వజన్మ సంగమమం | 41 |
| 81. | మల్లెమొగ్గలు | మందార మల్లికి | 41 |
| 82. | మల్లెమొగ్గలు | ఏడకే నీ పరుగు ఎర్రి గంగమ్మ | 41 |
| 83. | హేమాహేమీలు | ఏ ఊరు ఏవాడ అందగాడా | 41 |
| 84. | ఆశాజ్యోతి | ఏరెల్లి పోతున్నా నీరుండిపోయింది | 42 |


## సంగీతం : రాజన్ - నాగేంద్ర


| | | | |
|---|---|---|---|
| 85. | పంతులమ్మ | మానసవీణా మధుగీతం | 42 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | | | |
|---|---|---|---|
| 86. | పంతులమ్మ | ఎడారిలో కోయిల | 42 |
| 87. | పంతులమ్మ | సిరిమల్లె నీవే విరిజల్లు | 42 |
| 88. | పంతులమ్మ | పండగంటి ఎన్నెలంత | 43 |
| 89. | పంతులమ్మ | మనసెరిగిన వాడు మాదేవుడు | 43 |
| 90. | ఇంటింటి రామాయణం | మల్లెలుపూచే వెన్నెలకాచే | 43 |
| 91. | ఇంటింటి రామాయణం | వీణ వేణువైన | 44 |
| 92. | నాలుగుస్తంభాలాట | చినుకులా రాలి | 44 |
| 93. | నాలుగుస్తంభాలాట | రాగమో అనురాగమో | 44 |
| 94. | నాలుగుస్తంభాలాట | దొరలనీకు కనులనీరు | 45 |
| 95. | సొమ్మొకడిది సోకొకడిది | తొలివలపు తొందరలు | 45 |
| 96. | సొమ్మొకడిది సోకొకడిది | ఆకాశం నీహద్దురా | 45 |
| 97. | సొమ్మొకడిది సోకొకడిది | అబ్బో నేరేడుపళ్ళు | 46 |
| 98. | సొమ్మొకడిది సోకొకడిది | ఆ పొన్ననీడలో | 46 |
| 99. | నాగమల్లి | నాగమల్లివో తీగమల్లివో | 46 |
| 100. | నాగమల్లి | రాగంతీసే కోయిలా | 47 |
| 101. | ప్రేమఖైదీ | ఐలవ్ ఫర్ యూ అన్నది | 47 |
| 102. | ప్రేమఖైదీ | నీ కళ్ళలో స్నేహమో | 47 |
| 103. | అల్లరిబావ | మధువనిలో | 47 |
| 104. | అల్లరిబావ | ఓరోరి దద్దమ్మా | 48 |
| 105. | ప్రేమసంకెళ్ళు | మెరుపులా మెరిసావు | 48 |
| 106. | రాజు రాణి జాకీ | అందగాడా అందవేరా | 49 |
| 107. | రెండురెళ్ళు ఆరు | కాస్తందుకో ప్రేమ దరఖాస్తందుకో | 49 |
| 108. | మంచుపల్లకి | మేఘమా దేహమా మెరవకే | 49 |
| 109. | మూడుముళ్ళు | నీ కోసం యవ్వనమంతా | 50 |


**సంగీతం : సత్యం**


| | | | |
|---|---|---|---|
| 110. | భక్తకన్నప్ప | కిరాతార్జునీయం | 50 |
| 111. | భక్తకన్నప్ప | శివశివ శంకరా | 51 |
| 112. | కృష్ణార్జునులు | సుందరబృందావనిలో | 51 |
| 113. | కృష్ణార్జునులు | మంచు కొండల్లోన | 51 |
| 114. | ఎదురీత | తొలిసారి | 51 |
| 115. | ఎదురీత | గోదారి వరదల్లో | 52 |
| 116. | అల్లరి బుల్లోడు | చుక్కలతోటలో ఎక్కడున్నావో | 52 |
| 117. | బంగారుబావ | మల్లికా నవమల్లికా | 52 |
| 118. | రామచిలక | రామచిలకా | 52 |
| 119. | రామచిలక | మావయ్య వస్తాడంట | 53 |
| 120. | వియ్యాలవారి కయ్యాలు | ఓ కలలోని ఊర్వశి | 53 |
| 121. | వియ్యాలవారి కయ్యాలు | పాలుపొంగే వయసే | 53 |
| 122. | రహస్య గూఢచారి | చెట్టెండిపోయాక | 54 |
| 123. | రహస్య గూఢచారి | నిరంతరం తరంతరం | 54 |
| 124. | కోడళ్ళొస్తున్నారుజాగ్రత్త | ఆకలైనా ఆశలైనా | 54 |
| 125. | కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త | కోడళ్ళొస్తున్నారు | 54 |
| 126. | అమరదీపం | నా జీవనసంధ్యా | 55 |
| 127. | పార్వతీ పరమేశ్వరులు | తొలిమోజులో | 55 |
| 128. | బంగారుకానుక | నడకా హంసధ్వని | 55 |
| 129. | బంగారుకానుక | ఏమిటోగావుంది | 56 |
| 130. | బంగారుకానుక | కసురుకున్న | 56 |
| 131. | అన్నదమ్ముల సవాల్ | గువ్వగూడెక్కి | 56 |





| | | | |
|---|---|---|---|
| 132. | పాలునీళ్ళు | ప్రేమాప్రేమా | 57 |
| 133. | టైగర్ | ఏతల్లి కన్నదిరో | 57 |
| 134. | కోరుకున్నమొగుడు | కోరుకున్నమొగుడు | 57 |


**సంగీతం : చక్రవర్తి**


| | | | |
|---|---|---|---|
| 135. | జీవితంలో వసంతం | నీలగిరి చల్లన | 57 |
| 136. | విచిత్ర జీవితం | ఓ చంద్రమా | 58 |
| 137. | ఊహాసుందరి | ఊహాసుందరి | 58 |
| 138. | ఊహాసుందరి | అధరం ఎంత మధురం | 58 |
| 139. | అనురాగదేవత | అందాల హృదయమా | 58 |
| 140. | అనురాగదేవత | ఆడవే గోపికా | 59 |
| 141. | అనురాగదేవత | ముగురమ్మల | 59 |
| 142. | అనురాగదేవత | నీ ఆట | 59 |
| 143. | ముందడుగు | నాకొక శ్రీమతి | 60 |
| 144. | ముందడుగు | వేయిపడగలమీద | 60 |
| 145. | ముందడుగు | చిలకలూరిపేటకాడ | 60 |
| 146. | గోపాలకృష్ణుడు | అందాల రాధికా | 61 |
| 147. | గోపాలకృష్ణుడు | గోదారిగట్టంట వయ్యారి | 61 |
| 148. | గోపాలకృష్ణుడు | అమ్మచాటు పిల్లాణ్ణి | 61 |
| 149. | మల్లెపూవు | ఓహో లలితా నాప్రేమ | 62 |
| 150. | మల్లెపూవు | ఎవరికి తెలుసు చితికిన | 62 |
| 151. | మల్లెపూవు | మల్లెపూవులా | 62 |
| 152. | మల్లెపూవు | చిన్నమాట | 62 |
| 153. | మల్లెపూవు | ఎవ్వరో ఎవ్వరో | 63 |
| 154. | రాగదీపం | కుంకుమపూసిన | 63 |
| 155. | అత్తకుయముడు అమ్మాయికిమొగుడు | దిగు దిగు దిగు | 63 |
| 156. | అత్తకుయముడుఅమ్మాయికిమొగుడు | టింగురంగ చక్కనమ్మ | 64 |
| 157. | మంచిదొంగ | నారెండుకళ్ళకి | 64 |
| 158. | దొంగమొగుడు | కోకమ్మాచెప్పమా | 64 |
| 159. | కొండవీటిరాజా | నాకోక బాగుందా | 65 |
| 160. | కొండవీటిరాజా | మంచమేసి దుప్పటేసి | 65 |
| 161. | చంటబ్బాయ్ | అట్లాంటి ఇట్లాంటి హీరోని | 65 |
| 162. | చంటబ్బాయ్ | ఉత్తరాన ఏమంది | 66 |
| 163. | అడవిదొంగ | వానా వానా వందనం | 66 |
| 164. | అడవిదొంగ | వీరవిక్రమ ధీరదిగ్గజ | 66 |
| 165. | చాణక్యశపథం | వేడివేడి వలపులు | 67 |
| 166. | జస్టిస్ చౌదరి | శ్రీలక్ష్మి పెళ్ళికి చిరునవ్వు | 67 |
| 167. | జస్టిస్ చౌదరి | నీ తొలిచూపులోనే నింగికినేలకి | 67 |
| 168. | జస్టిస్ చౌదరి | చట్టానికి న్యాయానికి | 68 |
| 169. | నాదేశం | ప్రేమకుపేరంటము | 68 |
| 170. | నాదేశం | చల్లపల్లిలో | 68 |
| 171. | నాదేశం | రోజులన్నీ మారాయి | 69 |
| 172. | డ్రైవర్‌రాముడు | మామిళ్ళతోటకాడ | 69 |
| 173. | డ్రైవర్‌రాముడు | దొంగ దొంగ | 69 |
| 174. | డ్రైవర్‌రాముడు | వంగమాకు వంగమాకు | 70 |
| 175. | పదహారేళ్ళ వయసు | పంటచేలో పాలకంకి | 70 |
| 176. | పదహారేళ్ళ వయసు | కట్టుకతలు చెప్పి నేను | 70 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | | | |
|---|---|---|---|
| 177. | పదహారేళ్ళవయసు | సిరిమల్లె పూవా | 71 |
| 178. | పచ్చని కాపురం | వెన్నెలైనా చీకటైనా | 71 |
| 179. | అగ్నిపర్వతం | ఇదే ఇదే రగులుతున్న | 71 |
| 180. | అగ్నిపర్వతం | ఈ గాలిలో ఎక్కడో అలికిడి | 72 |
| 181. | వజ్రాయుధం | సన్నజాజి పక్కమీద | 72 |
| 182. | వజ్రాయుధం | కృష్ణమ్మ పెన్నమ్మ | 72 |
| 183. | అరుణకిరణం | ధన్వంతరి వారసులం | 73 |
| 184. | ఘరానా దొంగ | చిటికెల మెటికల | 73 |
| 185. | గూండా | కొమ్మెక్కి కూసింది | 73 |
| 186. | గూండా | నా గీతం నీ సంగీతం | 74 |
| 187. | పూజకు పనికిరానిపువ్వు | కదిలింది కదిలింది | 74 |
| 188. | పుణ్యస్త్రీ | మౌనమా కోపమా | 74 |
| 189. | బ్రహ్మాస్త్రం | ఆ దేవుడు నాతొలి | 74 |
| 190. | అడవి సింహాలు | అగ్గిపుల్ల భగ్గుమంటది | 75 |
| 191. | అడవి సింహాలు | క్షేమమా ప్రియతమా | 75 |
| 192. | మోసగాడు | ఏ వసంతమిది | 75 |
| 193. | దేవత | ఎల్లువొచ్చి గోదారమ్మ | 76 |
| 194. | పండంటి జీవితం | పిలచారు | 76 |
| 195. | పండంటి జీవితం | కొబ్బరిచెట్టుకు | 76 |
| 196. | పండంటి జీవితం | అంతులేని | 77 |
| 197. | సంసారం | కొమ్మలో కోయిల | 77 |
| 198. | కిరాయిదాదా | కురిసే మేఘాలు | 77 |
| 199. | దేవాలయం | నీ నుదుట కుంకుమ | 78 |
| 200. | దేవాలయం | మానవుడే ఎత్తినాడు | 78 |
| 201. | బావామరదళ్ళు | వెండి చందమామలు | 79 |
| 202. | రౌడీరాముడు కొంటెకృష్ణుడు | అసలే చిన్నదాన్ని | 79 |
| 203. | రౌడీరాముడు కొంటెకృష్ణుడు | అపూర్వ సహోదరులం | 79 |
| 204. | రౌడీరాముడు కొంటెకృష్ణుడు | పప్పులో ఉప్పేసి | 79 |
| 205. | భలేకృష్ణుడు | ముద్దంటే వద్దనకే | 80 |
| 206. | భలేకృష్ణుడు | మోగాలి మోతగా | 80 |
| 207. | సరదారాముడు | ఒక్కరిద్దరయ్యేవేళ | 80 |
| 208. | సరదారాముడు | మంచుమొగ్గ తుంచుకొచ్చి | 81 |
| 209. | కొండవీటి సింహం | వానొచ్చె వరదొచ్చే | 81 |
| 210. | కొండవీటి సింహం | బంగినపల్లి మామిడిపండు | 82 |
| 211. | కొండవీటి సింహం | ఈ మధుమాసంలో | 82 |
| 212. | కొండవీటి సింహం | అత్తమడుగువాగులోన | 82 |
| 213. | వేటగాడు | ఓసోసి పిల్లకోడి | 83 |
| 214. | వేటగాడు | కొండమీద చందమామ | 83 |
| 215. | వేటగాడు | జాబిలితో చెప్పనా | 83 |
| 216. | వేటగాడు | ఆకుచాటు పిందెతడిసే | 84 |
| 217. | వేటగాడు | బంగారు బాతుగుడ్డు | 84 |
| 218. | వేటగాడు | పుట్టింటోళ్ళు తరిమేసారు | 84 |
| 219. | వేటగాడు | ఇది పూవులు పూయనితోట | 85 |
| 220. | కాంచనగంగ | వనితా లతా | 85 |
| 221. | కాంచనగంగ | ఓహో శ్రీమతి | 85 |
| 222. | కాంచనగంగ | బృందావని వుంది | 86 |
| 223. | జగ్గు | ఉత్తరాన ఊరవతల | 86 |
| 224. | పసివాడి ప్రాణం | కాశ్మీరులోయలో | 86 |





| | | | |
|---|---|---|---|
| 225. | పసివాడి ప్రాణం | అందం శరణం | 86 |
| 226. | పసివాడి ప్రాణం | ఇదేదో గోలగా | 87 |
| 227. | ఖైదీ | గోరింట పూసింది | 87 |
| 228. | ఖైదీ | రగులుతోంది | 87 |
| 229. | ఖైదీ | మిరమిర మెరుపుల | 87 |
| 230. | రక్తసిందూరం | అది సరిగమ పాడిన | 88 |
| 231. | రక్తసిందూరం | శ్రీరంగనాధా | 88 |
| 232. | రక్తసిందూరం | గుమ్మళ్ళో ముద్దు గుమ్మాలలో | 89 |
| 233. | గజదొంగ | ఇంద్రధనస్సు చీరకట్టి | 89 |
| 234. | గజదొంగ | నీ ఇల్లు బంగారం | 89 |
| 235. | గజదొంగ | రెండక్షరాల ప్రేమా | 90 |
| 236. | యమగోల | ఓలమ్మీ తిక్కరేగిందా | 90 |
| 237. | యమగోల | చిలకకొట్టుడు | 90 |
| 238. | కల్పన | ఒక ఉదయంలో | 90 |
| 239. | కల్పన | దిక్కులుచూడకు | 91 |
| 240. | అమరజీవి | ఓదార్పుకన్నా | 91 |
| 241. | అమరజీవి | శ్రీరంగనాథ | 91 |
| 242. | అమరజీవి | మల్లెపూల మారాణికి | 92 |
| 243. | అపూర్వ సహోదరులు | స్వప్న ప్రియస్వప్న | 92 |
| 244. | రగిలేజ్వాల | చినుకుపడితే | 92 |
| 245. | రగిలేజ్వాల | నా జీవనజ్యోతివి | 93 |
| 246. | మహారాజు | కైలాసశిఖరాన | 93 |
| 247. | విజేత | ఎంత ఎదిగి | 93 |
| 248. | ప్రతిఘటన | ఈ దుర్యోధన | 94 |
| 249. | ప్రతిఘటన | హెచ్చరికో | 94 |
| 250. | ప్రతిఘటన | వయసు కోర్ట్‌వారెంట్ | 94 |
| 251. | విక్రమ్ | కొండకోనల్లో | 94 |
| 252. | ఛాలెంజ్ రాముడు | పెడతా పెడతా | 95 |
| 253. | ఛాలెంజ్ రాముడు | పట్టుకో పట్టుకో పట్టుచీర | 95 |
| 254. | ఛాలెంజ్ రాముడు | దోర దోర జాంపండురా | 95 |
| 255. | ఏడంతస్తులమేడ | ఏడంతస్తులమేడ | 96 |
| 256. | ఏడంతస్తులమేడ | కొమ్మలోని కోయిలమ్మ | 96 |
| 257. | జూదగాడు | కారుకింద కోడి | 96 |
| 258. | పల్నాటి సింహం | పాలుపొంగే గడ్డ | 97 |
| 259. | పల్నాటి సింహం | ఈ కుంకుమతో | 97 |
| 260. | పల్నాటి సింహం | హాయమ్మ హాయమ్మ | 97 |
| 261. | ఊరికి మొనగాడు | బూజంబంతి బూజంబంతి | 98 |
| 262. | ఊరికి మొనగాడు | ఇదిగో తెల్లచీర ఇవిగో | 98 |
| 263. | సంసారం ఒక చదరంగం | సంసారం ఒకచదరంగం | 98 |
| 264. | సంసారం ఒక చదరంగం | జానకిరాముల కళ్యాణానికి | 99 |
| 265. | పోరాటం | ఇది ఆదిమానవుల | 99 |
| 266. | బొబ్బిలి బ్రహ్మన్న | ఓ రాతిమనిషి | 99 |
| 267. | బొబ్బిలి బ్రహ్మన్న | చలిగాలి వీచింది | 100 |
| 268. | రాణీకాసుల రంగమ్మ | అందంగా వున్నావు | 100 |
| 269. | రాణీకాసుల రంగమ్మ | మదిలో మంగమ్మ | 100 |
| 270. | సూపర్‌మేన్ | అదిగో అట్టచూడమాక | 100 |
| 271. | సూపర్‌మేన్ | కన్ను కొట్టెయ్యనా.. | 101 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | | |
|---|---|---|
| 272. దొంగ | గోలీమార్ మార్ | 101 |
| 273. దొంగ | అందమా అలా అలా | 101 |
| 274. కోనసీమ కుర్రాడు | పొద్దున్నే మా ఊళ్లో | 101 |
| 275. శ్రావణ మేఘాలు | శృంగారానికి ఇష్టసఖులం | 101 |
| 276. కిరాయి కోటిగాడు | కూడబలుక్కుని కన్నారేమో | 102 |
| 277. రామరాజ్యంలో భీమరాజు | పులుపో పులుపో | 102 |
| 278. చట్టంతో పోరాటం | నేనొక చిలకల | 103 |
| 279. శ్రావణసంధ్య | ప్రియతమ లలనా | 103 |
| 280. కలియుగ పాండవులు | ఈ కౌరవ ఈ దానవ | 103 |
| 281. దేశోద్ధారకుడు | గగనవీధుల్లో గాలిమేడల్లో | 104 |
| 282. కలెక్టర్‌గారి అబ్బాయి | బంగారులేడిని కోరేవేళ | 104 |
| 283. కలెక్టర్‌గారి అబ్బాయి | మన్మథ మన్మథ లాహిరిలో | 104 |
| 284. బాబులగాడి దెబ్బ | పంతులమ్మ పంతులమ్మ | 105 |
| 285. కలియుగసీత | ఇది తొలిరేయి | 105 |
| 286. స్వాతి | పగలంతా గగనానికి | 105 |
| 287. స్వాతి | కళ్యాణం కమనీయం | 105 |
| 288. స్వాతి | పండుపండు | 106 |
| 289. మహాసంగ్రామం | మా ప్రేమనౌక | 106 |
| 290. పున్నమినాగు | పున్నమిరాత్రి | 106 |
| 291. పున్నమినాగు | జలకాలు ఆడేటి జాబిల్లి | 106 |
| 292. అమెరికా అల్లుడు | గోమాత మాయమ్మ | 107 |
| 293. అమెరికా అల్లుడు | నా వాలుజడ కృష్ణవేణి | 107 |

**సంగీతం : జె.వి.రాఘవులు**

| | | |
|---|---|---|
| 294. కటకటాల రుద్రయ్య | వీణనాది తీగనీది | 107 |
| 295. కటకటాల రుద్రయ్య | ఈదురుగాలికి మా దొరగారికి | 107 |
| 296. రంగూన్‌రౌడీ | ఓ జాబిలీ వెన్నెలాకాశం | 108 |
| 297. రంగూన్‌రౌడీ | అదరహో | 108 |
| 298. రంగూన్‌రౌడీ | వానొచ్చే వరదొచ్చే | 109 |
| 299. బొబ్బిలిపులి | ఎడ్డెమంటె తెడ్డెమంటె | 109 |
| 300. బొబ్బిలిపులి | ఇది ఒకటోనెంబరు | 109 |
| 301. బెబ్బులి | కంచిపట్టుచీరలోన | 110 |
| 302. బెబ్బులి | పావురాయి పాపాయిరో | 110 |
| 303. ప్రజారాజ్యం | గోపాలుడొస్తే గోపెమ్మ | 111 |
| 304. ఆత్మీయుడు | సీమనుంచి | 111 |

**సంగీతం : టి. చలపతిరావు**

| | | |
|---|---|---|
| 305. ఆలుమగలు | ఎరక్కపోయివచ్చాను | 111 |
| 306. శ్రీరామరక్ష | ప్రేమపుట్టిందా | 112 |

**సంగీతం : పుహళేంది**

| | | |
|---|---|---|
| 307. జడగంటలు | చిగురాకుల్లో | 112 |
| 308. జడగంటలు | పున్నమిలాగ | 112 |

**సంగీతం : జి.కె.వెంకటేష్**

| | | |
|---|---|---|
| 309. రావణుడే రాముడైతే | రవివర్మకే అందనీ | 113 |

**సంగీతం : విజయభాస్కర్**

| | | |
|---|---|---|
| 310. దారితప్పిన మనిషి | ఉ అన్నా ఆ అన్నా ఉలికి | 113 |





**సంగీతం : కృష్ణచక్రి**

| | | |
|---|---|---|
| 311. మగమహారాజు | సీతేరాముని కట్నం | 113 |
| 312. కంచుకవచం | చిత్తడి చిత్తడి వాన | 113 |

**సంగీతం : లక్ష్మీకాంత్ ప్యారేలాల్**

| | | |
|---|---|---|
| 313. నేటి సిద్ధార్థ | ఓసి మనసా | 114 |
| 314. నేటి సిద్ధార్థ | కొండల్లో భళా | 114 |

**సంగీతం : ఆర్.డి.బర్మన్**

| | | |
|---|---|---|
| 315. చిన్నికృష్ణుడు | జీవితం సప్తసాగర | 114 |

**సంగీతం : ఆనంద్ మిలంద్**

| | | |
|---|---|---|
| 316. మా అశోగ్గాడి లవ్‌స్టోరీ | నీకు మనసిస్తా | 115 |

**సంగీతం : ఎస్.జానకి**

| | | |
|---|---|---|
| 317. మౌనపోరాటం | ఓ బాపూ నేర్పనిదీ | 115 |

**సంగీతం : హంసలేఖ**

| | | |
|---|---|---|
| 318. ముత్యమంతముద్దు | ఓ ఓ అందమా | 115 |
| 319. ముత్యమంతముద్దు | ప్రేమలేఖ రాసా | 115 |
| 320. ప్రేమయుద్ధం | స్వాతిముత్యపు జల్లులలో | 116 |

**సంగీతం : ఇళయరాజా**

| | | |
|---|---|---|
| 321. యుగంధర్ | పేదాగొప్పల కుస్తీరా | 116 |
| 322. రాజ్‌కుమార్ | తొలిచూపు చెలిరాసినా | 117 |
| 323. ధర్మక్షేత్రం | అరె ఇంకా జంకా | 117 |
| 324. ధర్మక్షేత్రం | ఎన్నో రాత్రులొస్తాయి | 117 |
| 325. ధర్మక్షేత్రం | ముద్దుతో శృంగార | 118 |
| 326. రుద్రనేత్ర | ఖజరహోలో | 118 |
| 327. రుద్రనేత్ర | ఎల్ అంటే ఓ అంటే | 118 |
| 328. సాగర సంగమం | వేదం అణువణువున | 119 |
| 329. సాగర సంగమం | వే వేల గోపెమ్మలా మువ్వా | 119 |
| 330. సాగర సంగమం | ఓం నమశ్శివాయా | 119 |
| 331. సాగరసంగమం | తకిట తకిట తధిమి | 119 |
| 332. సాగర సంగమం | వాగర్థావివ సంపృక్తౌ | 120 |
| 333. సాగర సంగమం | మౌనమేలనోయి | 120 |
| 334. ప్రేమించు పెళ్ళాడు | ఈ చైత్రవీణా | 120 |
| 335. ప్రేమించు పెళ్ళాడు | నిరంతరము వసంతములే | 121 |
| 336. ప్రేమించు పెళ్ళాడు | వయ్యారి గోదారమ్మ | 121 |
| 337. ప్రేమించు పెళ్ళాడు | గోపెమ్మ చేతిలోగోరుముద్ద | 121 |
| 338. సితార | వెన్నెల్లో గోదారి | 122 |
| 339. సితార | కుక్కుకూ కోకిల | 122 |
| 340. సితార | జిలిబిలి పలుకుల | 122 |
| 341. సితార | కిన్నెరసాని | 123 |
| 342. సీతాకోకచిలుక | అలలు కలలు | 123 |
| 343. సీతాకోకచిలుక | సాగరసంగమమే | 123 |
| 344. సీతాకోకచిలుక | మాటేమంత్రము | 124 |
| 345. సీతాకోకచిలుక | మిన్నేటి సూరీడు | 124 |
| 346. ఆఖరిపోరాటం | తెల్లచీరకు తకదిమి | 124 |
| 347. ఆఖరిపోరాటం | స్వాతిచినుకు | 125 |
| 348. ఆఖరిపోరాటం | అబ్బదీని సోకు | 125 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | | | |
|---|---|---|---|
| 349. | ఛాలెంజ్ | ఇందువదన కుందరదన | 125 |
| 350. | ఛాలెంజ్ | ఓంశాంతి ఓంశాంతి | 126 |
| 351. | ఛాలెంజ్ | సాయంకాలం | 126 |
| 352. | ఇంద్రుడు చంద్రుడు | సంధ్యారాగపు | 126 |
| 353. | ఒకరాధ ఇద్దరు కృష్ణులు | మధురమురళి | 127 |
| 354. | ఒకరాధ ఇద్దరు కృష్ణులు | దానిమ్మ మొగ్గరో ఈ గుమ్మ | 127 |
| 355. | అభిలాష | సందెపొద్దులకాడ | 128 |
| 356. | అభిలాష | బంతీ చామంతీ | 128 |
| 357. | అభిలాష | నవ్వింది మల్లెచెండు | 128 |
| 358. | జగదేకవీరుడుఅతిలోకసుందరి | అందాలలో అహో | 129 |
| 359. | జగదేకవీరుడుఅతిలోకసుందరి | అబ్బనీ తియ్యనీ | 129 |
| 360. | జగదేకవీరుడుఅతిలోకసుందరి | యమహో నీ యమా | 129 |
| 361. | చంటి | ఎన్నెన్నో అందాలు | 130 |
| 362. | చంటి | ఓ ప్రేమా నాప్రేమ | 130 |
| 363. | చంటి | పావురానికి పంజరానికి | 130 |
| 364. | గీతాంజలి | జల్లంత కవ్వింత | 131 |
| 365. | గీతాంజలి | ఆమనీ పాడవే | 131 |
| 366. | గీతాంజలి | ఓ ప్రియా ప్రియా | 131 |
| 367. | గీతాంజలి | జగడ జగడ | 132 |
| 368. | గీతాంజలి | ఓ పాపాలాలి | 132 |
| 369. | గీతాంజలి | ఓం నమః | 132 |
| 370. | గీతాంజలి | నందికొండ వాగుల్లోన | 133 |
| 371. | అయ్యప్పస్వామిమహాత్యం | ఓం ఓం అయ్యప్ప | 133 |
| 372. | అయ్యప్పస్వామి మహాత్యం | మాలధారణం నియమాల | 133 |
| 373. | డ్యాన్స్‌మాస్టర్ | రేగుతున్నదొక రాగం | 133 |
| 374. | డ్యాన్స్‌మాస్టర్ | రానేలా వసంతాలే | 134 |
| 375. | మరణమృదంగం | సరిగమపదనిస | 134 |
| 376. | మరణమృదంగం | కరిగిపోయాను కర్పూర | 134 |
| 377. | మరణ మృదంగం | కొట్టండి తిట్టండి | 135 |
| 378. | మరణ మృదంగం | గొడవే గొడవమ్మా | 135 |
| 379. | రాక్షసుడు | అచ్చా అచ్చా వచ్చా | 135 |
| 380. | రాక్షసుడు | గిలిగా గిలిగిలిగా | 136 |
| 381. | రాక్షసుడు | మళ్ళీమళ్ళీ | 136 |
| 382. | రాక్షసుడు | నీ మీదనాకు ఇదయ్యో | 136 |
| 383. | అన్వేషణ | కీరవాణీ చిలకలా | 137 |
| 384. | అన్వేషణ | ఏకాంతవేళ | 137 |
| 385. | అన్వేషణ | ఎదలోలయ | 137 |
| 386. | కొండవీటి దొంగ | శుభలేఖరాసుకొన్నా | 138 |
| 387. | కొండవీటి దొంగ | జీవితమే ఒక ఆట | 138 |
| 388. | కొండవీటి దొంగ | కోలో కోలమ్మగళ్ళ | 138 |
| 389. | ఆలాపన | ఆవేశమంతా | 139 |
| 390. | కోకిల | కోకిలా కో కోకిలా | 139 |
| 391. | కోకిల | పుత్తడిబొమ్మ చిరు | 139 |
| 392. | ఆదిత్య 369 | జాణవులే నెరజాణవులే | 140 |
| 393. | శివ | ఎన్నియల్లో | 140 |
| 394. | శివ | ఆనందోబ్రహ్మ | 140 |
| 395. | కిల్లర్ | సిందూరపు | 141 |
| 396. | కిల్లర్ | ప్రియా ప్రియతమా | 141 |





| | | | |
|---|---|---|---|
| 397. | కిల్లర్ | ఓరబ్బీ ఏందెబ్బ | 141 |
| 398. | మంత్రిగారివియ్యంకుడు | ఏమనినే చెలి | 142 |
| 399. | అశ్వమేధం | ఓ ప్రేమా నాలో | 142 |
| 400. | స్టువర్ట్‌పురం పోలీస్‌స్టేషన్ | చీకటింటి చిన్నదాని | 143 |
| 401. | స్టువర్ట్‌పురం పోలీస్‌స్టేషన్ | నీతోనే ధంకాపలాసు | 143 |
| 402. | రక్తాభిషేకం | బంగారు చిన్నదాన | 143 |
| 403. | ప్రియతమా | ప్రియతమా | 144 |
| 404. | అశోక్‌చక్రవర్తి | ఎందరో మహానుభావులు | 144 |
| 405. | ప్రేమవిజేత | నీలో అల గోదారి | 144 |
| 406. | అమావాస్యచంద్రుడు | సుందరమో | 145 |
| 407. | చక్రవ్యూహం | ఆశలుపూసే | 145 |
| 408. | ఆ ఒక్కటీ అడక్కు | కో కోక్కక్కో కోనా | 145 |
| 409. | వారసుడొచ్చాడు | నీ అందం నా ప్రేమ | 146 |
| 410. | అమ్మకొడుకు | కోవెల గంటలు | 146 |
| 411. | అనుమానాస్పదం | కుయిలాలో కుయిలాలో | 146 |
| 412. | అనుమానాస్పదం | నిను వెతికి వెతికి చూసా | 147 |
| 413. | అనుమానాస్పదం | మల్లెల్లో ఇల్లేసెయ్ | 147 |


**సంగీతం : రాజ్‌కోటి**


| | | | |
|---|---|---|---|
| 414. | త్రినేత్రుడు | నాటు కొట్టుడు | 148 |
| 415. | రాజావిక్రమార్క | నాగినివో భోగినివో | 148 |
| 416. | రాజావిక్రమార్క | ఏలేలో కొండకోనా | 148 |
| 417. | రాజావిక్రమార్క | ఏరారోయ్ | 149 |
| 418. | బలరామకృష్ణులు | నీ వయస్సులో | 149 |
| 419. | కొదమసింహం | చక్కిలిగింతల రాగం | 149 |
| 420. | కొదమసింహం | స్టార్ స్టార్ మెగాస్టార్ | 150 |
| 421. | గోవిందా గోవిందా | ఓ నవీనా | 150 |
| 422. | యముడికి మొగుడు | అందంహిందోళం | 150 |
| 423. | యముడికి మొగుడు | బహుశా నిన్ను బందరులో | 151 |
| 424. | యముడికి మొగుడు | వానజల్లు గిల్లుతుంటే | 151 |
| 425. | తాంబూలాలు | మరుడో వరుడో | 152 |
| 426. | పెద్దింటల్లుడు | కన్నుగొట్టు | 152 |
| 427. | రాజసింహం | దాయి దాయి | 152 |
| 428. | బంగారు కుటుంబం | అమ్మంటి ప్రేమకు | 153 |
| 429. | ఖైదీ నెం.786 | చలిగాలి కొట్టిందమ్మ | 153 |
| 430. | బావ-బావమరిది | గజ్జెఘల్లుమన్నదో | 154 |
| 431. | ముఠామేస్త్రి | అంజనీపుత్రుడా | 154 |
| 432. | ముఠామేస్త్రి | జోరుగున్నాది | 154 |
| 433. | ముఠామేస్త్రి | ఎంతఘాటు | 155 |


**సంగీతం : కోటి**


| | | | |
|---|---|---|---|
| 434. | అమ్మదొంగా | ఏదో మనసుపడ్డాను | 155 |
| 435. | పెద్దన్నయ్య | కల్లో కళ్యాణ | 156 |
| 436. | హిట్లర్ | నడక కలిసిన | 156 |
| 437. | వంశానికొక్కడు | ప్రియా మహాశయా | 156 |
| 438. | రిక్షావోడు | దేవుడైన జీవుడైన | 157 |
| 439. | అల్లుడా మజాకా | అత్తో అత్తమ్మ | 157 |
| 440. | తెలుగువీరలేవరా | బ్రహ్మానాయుడే | 158 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | | | |
|---|---|---|---|
| 441. | అల్లుడామజాకా | మా ఊరిదేవుడు | 158 |

**సంగీతం : బాలసుబ్రహ్మణ్యం**

| | | | |
|---|---|---|---|
| 442. | కన్యాకుమారి | ఓహో చెలీ | 159 |
| 443. | కన్యాకుమారి | తొలిసంజకు | 159 |
| 444. | కెప్టెన్‌కృష్ణ | కలకాలం | 159 |
| 445. | సీతమ్మపెళ్ళి | కోనసీమలో | 160 |
| 446. | మయూరి | ఎన్నెల్లో ముత్యమా | 160 |
| 447. | మయూరి | అందెలు పిలిచిన | 161 |
| 448. | మయూరి | ఈపాదం ఇలలోన | 161 |
| 449. | పడమటి సంధ్యారాగం | ఈ తూరుపు ఆపశ్చిమ | 161 |
| 450. | పక్కింటి అమ్మాయి | పక్కింటి అమ్మాయి | 162 |
| 451. | చిన్నోడు పెద్దోడు | జాబిల్లి వచ్చింది | 162 |
| 452. | కళ్యాణ తాంబూలం | లేతపచ్చ ఆకులు | 162 |

**సంగీతం : బప్పీలహరి**

| | | | |
|---|---|---|---|
| 453. | నిప్పురవ్వ | రండి కదలిరండి | 162 |
| 454. | సింహాసనం | వహవ్వా నీ | 163 |
| 455. | సింహాసనం | వయ్యారమంత కోరే | 163 |
| 456. | సింహాసనం | కైపెక్కిపోయే కళ్ళు | 163 |
| 457. | సింహాసనం | ఆకాశంలో ఒకతార | 164 |
| 458. | సింహాసనం | ఇది కలయని నేననుకోనా | 164 |
| 459. | గ్యాంగ్‌లీడర్ | పాలబుగ్గ | 165 |
| 460. | గ్యాంగ్‌లీడర్ | వయసు వయసు వరసగున్నది | 165 |
| 461. | స్టేట్‌రౌడీ | రాధా రాధా మదిలోన | 165 |
| 462. | స్టేట్‌రౌడీ | తధిగిణితోం తప్పదమ్మ | 166 |
| 463. | స్టేట్‌రౌడీ | మూతిమీద మీసమున్న | 166 |

**సంగీతం : మాధవపెద్ది సురేష్**

| | | | |
|---|---|---|---|
| 464. | భైరవద్వీపం | శ్రీ తుంబుర నారద నాదమృతం | 166 |
| 465. | భైరవద్వీపం | నరుడా ఓ నరుడా | 167 |
| 466. | భైరవద్వీపం | అంబా శాంభవి | 167 |

**సంగీతం : ఈశ్వర్**

| | | | |
|---|---|---|---|
| 467. | పెద్దమనుషులు | వెన్నెలతగలని తారామణి | 168 |

**సంగీతం : కీరవాణి**

| | | | |
|---|---|---|---|
| 468. | కొండపల్లిరాజా | దానిమ్మతోటలోకి | 168 |
| 469. | కొండపల్లిరాజా | ఏకాశీలోనా సిగ్గు | 168 |
| 470. | సుందరకాండ | ఆకాశాన | 169 |
| 471. | సుందరకాండ | ఉలికిపడకు | 169 |
| 472. | సుందరకాండ | అరెమామ | 169 |
| 473. | పెళ్ళిసందడి | కాబోయే శ్రీవారికి | 170 |
| 474. | పెళ్ళిసందడి | చెమ్మచెక్క | 170 |
| 475. | పెళ్ళిసందడి | కిల కిల కిల | 171 |
| 476. | సీతారామయ్యగారిమనవరాలు | పూసింది | 171 |
| 477. | సీతారామయ్యగారి మనవరాలు | కలికి చిలకల | 171 |
| 478. | గంగోత్రి | జీవనవాహినీ | 172 |
| 479. | బొంబాయి ప్రియుడు | చేతిలోన చెయ్యేసి | 172 |
| 480. | అల్లరి ప్రియుడు | రోజ్ రోజ్ | 173 |





| | | | |
|---|---|---|---|
| 481. | ముద్దుల ప్రియుడు | వసంతంలా | 173 |
| 482. | ముద్దుల ప్రియుడు | సిరిచందనపు | 173 |
| 483. | ప్రెసిడెంట్‌గారి పెళ్ళాం | తస్సాచెక్క | 174 |
| 484. | ప్రెసిడెంట్‌గారి పెళ్ళాం | నువ్వుమల్లెతీగ | 174 |
| 485. | శుభసంకల్పం | సీతమ్మ అందాలూ | 174 |
| 486. | శుభసంకల్పం | చినుకులన్నీ | 175 |
| 487. | శుభసంకల్పం | ఈ ఉత్తరానికి | 175 |
| 488. | శుభసంకల్పం | మూడుముళ్ళు | 175 |
| 489. | బొబ్బిలి సింహం | పాలకొల్లు పాపా | 176 |
| 490. | బొబ్బిలి సింహం | లక్‌డీకాపూలట | 176 |
| 491. | పరదేశి | జగతిసిగలో | 177 |
| 492. | రాజేశ్వరీ కళ్యాణం | ఓడను జరిపే | 177 |
| 493. | సింహాద్రి | జింగల్లో జింగ | 177 |
| 494. | వారసుడు | పాపా బోలో | 178 |
| 495. | గాండీవం | గోరువంక | 178 |
| 496. | అన్నమయ్య | తెలుగుపదానికి | 178 |
| 497. | అన్నమయ్య | ఏలేఏలే | 179 |
| 498. | అన్నమయ్య | అస్మదీయ | 179 |
| 499. | శ్రీరామదాసు | అదిగో అదిగో | 179 |
| 500. | మాతృదేవోభవ | కన్నీటికి కలువలు | 180 |
| 501. | మాతృదేవోభవ | రాలిపోయె | 180 |
| 502. | మాతృదేవోభవ | వేణువై వచ్చాను | 180 |
| 503. | అమ్మ | మాజనని | 181 |
| 504. | అరుంధతి | హలో హలో | 181 |
| 505. | ఛత్రపతి | నల్లనివన్నీ నీళ్ళని | 181 |
| 506. | రాంబంటు | చందమామ | 182 |
| 507. | మిష్టర్‌పెళ్ళాం | సొగసుచూడతరమా | 182 |
| 508. | ఎస్పీ పరశురాం | ఆరింటిదాక | 182 |
| 509. | దేవరాగం | శ్రావణాల మేఘమాల | 183 |
| 510. | దేవరాగం | కన్నులు కలిసిన | 183 |
| 511. | మొండిమొగుడు పెంకిపెళ్ళాం | నాటకాల జగతిలో | 183 |
| 512. | రాజహంస | రోసా రోసా | 184 |

**సంగీతం : మణిశర్మ**

| | | | |
|---|---|---|---|
| 513. | రాజకుమారుడు | ఎప్పుడెప్పుడు వలపు | 184 |
| 514. | మనోహరం | సరిసరి | 184 |
| 515. | దేవీపుత్రుడు | ఒకటా రెండా మూడా | 185 |
| 516. | అర్జున్ | మధుర మధురతర | 185 |
| 517. | అర్జున్ | రారా రారా ఎక్కడ | 186 |
| 518. | గణేష్ | రాజహంసవో | 186 |
| 519. | మురారి | డుం డుం డుం నటరాజు | 186 |
| 520. | రాఘవేంద్ర | నమ్మిన నామది | 187 |
| 521. | నరసింహుడు | రాజమండ్రికే | 187 |
| 522. | లక్ష్మీనరసింహ | అందంలో ఆంధ్రాకోస్తా | 188 |
| 523. | ఇంద్ర | అమ్మడు అప్పచ్చి | 188 |
| 524. | ఠాగూర్ | మన్మధా మన్మధా | 188 |
| 525. | సైనికుడు | ఓరుగల్లుకే పిల్లా పిల్లా | 189 |
| 526. | ఆజాద్ | కల అనుకో కధ | 189 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




527. మృగరాజు శతమాన 189
528. మృగరాజు అలెలే అలెలేమా 190
529. శ్రీను ఏమని చెప్పను ప్రేమా 190
530. శ్రీను ఏ కొమ్మ కాకొమ్మ 190
531. చూడాలనివుంది యమహానగరీ 191
532. చూడాలనివుంది సింబలే సింబలే 191
533. చూడాలనివుంది రామాచిలకమ్మా 191
534. చూడాలనివుంది అబ్బబ్బా ఇద్దు 192
535. రావోయిచందమామా స్వప్నవేణువేదో 192
536. అన్నయ్య హిమసీమల్లో హల్లో 192
537. వరుడు బహుశా ఓ చంచలా 192

**సంగీతం : ఎ.ఆర్.రెహమాన్**

538. బొంబాయి కన్నానులే కలయికలు 193
539. బొంబాయి ఉరికే చిలకా వేచివుంటాను 193
540. మెరుపుకలలు ఓవానా పడితే 194
541. మెరుపుకలలు వెన్నెలవే 194
542. సఖి నిన్న మునిమాపుల్లో 195
543. సఖి అలై పొంగెరా కన్నా 195
544. గ్యాంగ్‌మాస్టర్ నగుమోము 195
545. గ్యాంగ్‌మాస్టర్ మిసమిసలాడే 195
546. గ్యాంగ్‌మాస్టర్ బద్దరగిరి సీతమ్మ 196
547. ఇద్దరు శశివదనే 196
548. అమృత ఏదేవివరము 196
549. విలన్ భూమిలోన 196

**సంగీతం : ఎస్వీ కృష్ణారెడ్డి**

550. ఎగిరేపావురమా మాఘమాసం ఎప్పుడొస్తుందో 197
551. ఎగిరేపావురమా బ్రహ్మలూ గురుబ్రహ్మలూ 197
552. మనసులోమాట చుక్కలుచేరే నెలవంక 197
553. మనసులోమాట ఈశ్వరా! 198
554. మనసులోమాట ప్రేమించు 198

**సంగీతం : ఎస్.ఎ.రాజ్‌కుమార్**

555. స్నేహంకోసం కైకలూరి కన్నెపిల్లా 199
556. కలిసుందాంరా మనసు మనసు 199
557. మా అన్నయ్య మైనా ఏమైనా 199
558. వసంతం జాంపండువే 200

**సంగీతం : రవి (బొంబాయి)**

559. సరిగమలు ప్రవాహమే స్వరరాగ 200
560. సరిగమలు సరిగమలాపవయా 200
561. సరిగమలు గోదావరి 201

**సంగీతం : విద్యాసాగర్**

562. స్వరాభిషేకం వేణుగాన సమ్మోహనం 201
563. స్వరాభిషేకం ఒక్కక్షణం 201
564. మాధవయ్యగారి మనవడు గోవర్ధనాలకొండ 202
565. మాధవయ్యగారి మనవడు నీచూపు 202





**సంగీతం : ఆర్.పి.పట్నాయక్**

566. నువ్వులేక నేనులేను నువ్వంటే నాకిష్టం 202
567. నువ్వులేక నేనులేను ఛీ ఛీ ఛీబుల్లెమ్మా 203
568. నువ్వులేక నేనులేను చిన్ని చిన్ని పువ్వులు 203
569. జెమిని చెలి చెడుగుడు 203
570. జెమిని చుక్కల్లోకెక్కినాడు 204

**సంగీతం : రమణగోగుల**

571. యువరాజు గుంతలకిడి గుంతలకిడి 204
572. యువరాజు రామచిలకా హేరామ 204
573. యువరాజు తొలివలపే తీయనిది 205
574. బద్రి వేవేల మైనాల 205
575. మౌనమేలనోయి ఓ ప్రియురాలా నాజవరాలా 205

**సంగీతం : దేవేంద్రన్**

576. ప్రేమపుస్తకం పూర్ణమదః పూర్ణమిదం 205
577. ప్రేమపుస్తకం మూడునెలలేగా కోయిల 206
578. ప్రేమపుస్తకం గెలుచుకో 206

**సంగీతం : దేవిశ్రీప్రసాద్**

579. నా అల్లుడు నడుముచూస్తే పూతరేకు 207
580. శంకర్‌దాదా ఎమ్‌బిబిఎస్ నా పేరే కాంచనమాల 207
581. ఆర్య ఆ అంటే అమలాపురం 208

**సంగీతం : దిన**

582. దొంగ దొంగది మన్మధరాజా మన్మధరాజా 208

**సంగీతం : రమణీ భరద్వాజ్**

583. అద్భుతం నిత్యం ఏకాంతక్షణమే 209

**సంగీతం : జోష్వా శ్రీధర్**

584. ప్రేమిస్తే జన్మనీదేలే 209

**సంగీతం : యువన్ శంకర్‌రాజా**

585. మన్మధ కాదన్నా ప్రేమే 210

**సంగీతం : హిమేష్ రేష్మియా**

586. దశావతారం ముకుందా ముకుందా 210

**సంగీతం : హారిస్ జయరాజ్**

587. గజిని ఒకమారు కలిసిన 211
588. సూర్య S/o కృష్ణన్ నాలోనే పొంగెను 211

**సంగీతం : కె.ఎం. రాధాకృష్ణ**

589. గోదావరి ఉప్పొంగెలె గోదావరి 211
590. గోదావరి అందంగాలేనా 212
591. గోదావరి మనసావాచా 212
592. ఆనంద్ నువ్వేనా 212
593. ఆనంద్ చారుమతి 213
594. ఆనంద్ తెలిసీ తెలిసీ 213
595. ఆనంద్ యమునాతీరం 213
596. ఆనంద్ వచ్చే వచ్చే 214
597. కాంచనమాల కేబుల్ టి.వి. ఓ నీలవేణి 214

**సంగీతం : మిక్కీజె మేయర్**

598. లీడర్ ఔననా కాదనా 214
599. లీడర్ రాజశేఖరా నీపై మోజు 215
600. హ్యాపీడేస్ పాదమెటుపోతున్నా 215
601. రికార్డింగ్ జరుపుకున్న శ్రీ వేటూరిగారి ఆఖరిపాట బద్రినాథ్ చిత్రంలో ఓంకారేశ్వరిశ్రీహరినగరి216


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ఓ సీతకథ (హరికథ) సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు**

ఎందరో మహానుభావులు – అందరికీ వందనములు
మహాజనులారా పరమసాధ్వీమణులైన భారతనారీకథలెన్నో మీరు
విన్నారు, చూశారు, చూస్తున్నారు
ఆబాల గోపాలం ఈనాడు మళ్ళీ ఇక్కడకు రావటానికి విచ్చేశారంటే
అందుకు కారణం....
భారతనారీ చరితము మధురకథాభరితము పావనగుణ విస్ఫురితము పతిసుతానుమతము సతము
శీలజ్యోత్స్నా పులకిత హేల శారదరాత్రము
అతిపవిత్ర మఘలమిత్ర మీధరిత్రకనవతరము...భారత...
ఆ మహాసాధ్వులెటువంటివారయ్యా అంటే.. రామచరిత మానసమే ధరణిజాత సీత
సీతాయాశ్చరితం మహత్ ఎరుగనివారెవ్వరు ద్రుపద రాజ సుత కాముక కీచక యమదూత
ద్వాపరే ద్రౌపదీ శక్తిః అన్నారు పెద్దలు  కాలానికి ఎదురీదిన ఘనత సుమతిచరిత
గ్రహతులనే శాసించిన మహాసాధ్వి సుమతి
కాలునిపాశము తెంచిన కలికి సావిత్రిమాత – కనుకనే...
అపి మాం పావయేత్ సాధ్వి – స్నాత్వేతిచ్ఛతి జాహ్నవీ అన్నారు
పరమ పవిత్రమైనటువంటి గంగానది కూడా ఓ మహాసాధ్వి అయినా స్నానం చేసి తనని
పునీతం చేస్తుందా అని, ఎదురుచూస్తుందంట అంతటి మహాతల్లులు నాడేకాదునేడూ వున్నారు
రావణులున్నంత కాలం సీతలు, కీచకులున్నంతకాలం ద్రౌపదులు, పతులకే ప్రాణదాతలైన
సావిత్రి వంటి మహాసాధ్వులు ఉండనే ఉన్నారు
ఘటనా ఘటనపటీయసీ స్త్రీ అన్నారు ఇంతకీ ఎటువంటిదయ్యా ఆ స్త్రీ...
నవరసమంజరి నారీ నవజీవననాట్యమయూరి మధురభావమందారీ
తల్లిగా పాలవెల్లిగా తనువులందు సంసారి మల్లిగా రాగవల్లిగా మనసునిచ్చు వయ్యారి
కాళిగా మహంకాళిగా దుష్టుల కాలరాచు దేవేరి కష్టసుఖాలే తరంగాలుగా కదలిపోవు కావేరి

**కీచకవధ**

ఆ ప్రకారంబుగా పరమ సౌందర్యవతి పతివ్రతాశిరోమణి
అయినటువంటి ద్రౌపదీదేవిని ఏకాంతంలో వుండగా
బలాత్కరించదలచిన కీచకుడు....
పన్నీట జలకములార్చి నెన్నుదుట తిలకమ్ము దిద్ది
నిలువుటద్దమున్న చెలువు చూచి  తలయూచి
పువ్వంటి రేడు కవ్వించగా క్రొవ్వలపు తలపు నవ్వించగా
పెడచూపులందు పెడనవ్వు చిందు లెడనెడను వాని వేధించగా
బయలుదేరెనా పరమపాతకుడు పరనారీ మేచకుడు కీచకుడు
మదనతాప తాడితమతయై కదలివచ్చెనా కాముకుడు.....
అదను చూసి అటు నర్తనశాలకు మదిరాపానమత్తుడు చిత్తుడు
బలుడు సింహబలుడు ముష్కరుడు కఠినచిత్తుడు
మగువను పెనగొనపోయెను తగని మదోన్మత్తుడు....

**సిరిసిరిమువ్వ సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు**

ప. రా దిగిరా దివినుండి భువికి దిగిరా రా దిగిరా దివినుంచి భువికి దిగిరా
రామహరే శ్రీరామహరే ॥2॥ రాతిబొమ్మకు రవ్వలు పొదిగి
రామహరే శ్రీరామహరే అని పట్టిన హారతి చూస్తూ
ఏమీ పట్టనట్టు కూర్చుంటే చాలదు ॥రా దిగిరా॥

చ. అలనాటి ఆ సీత ఈనాటి దేవత శతకోటి సీతల కలబోత ఈ దేవత
రామచంద్రుడా కదలిరా రామబాణమే వదలరా
ఈ ఘోర కలిని మాపరా ఈ క్రూర బలిని ఆపరా

చ. నటరాజా శతసహస్ర రవితేజా నటగాయక వైతాళిక మునిజన భోజా
దీనావన భవ్యకళాదివ్య పదాంభోజా ॥2॥



చెరిసగమై రసజగమై వెలిగిన నీ చెలిప్రాణము బలిపశువై యజ్ఞవాటి
వెలిబూడిద అయిన క్షణము సతీ వియోగము సహించక
దుర్మతియౌ దక్షుని మదమడంచగ ధమధమ ధమ ధమ డమరుక ధ్వనుల
నమక చమక యమగమక లయంకర సకలలోక జర్జరిత భయంకర
వికట నటత్పద విస్ఫులింగముల విలయ తాండవము సలిపిన నీవే
శిలయే అయితే పగిలిపో శివుడే అయితే రగిలిపో ॥రాదిగిరా॥

**సిరిసిరిమువ్వ సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు**

సాకీ. ఝణన ఝణన నాదంలో, ఝళిపించిన పాదంలో
జగము జలదరిస్తుంది, పెదవి పలకరిస్తుంది
ప. అ. గజ్జె ఘల్లుమంటుంటె గుండె ఝల్లుమంటుంది ॥2
గుండె ఝల్లుమంటుంటే కవిత వెల్లువౌతుంది ॥గజ్జె॥
చ. అ. అమరావతి శిల్పంలో అందమైన కళలున్నాయి
అవి నీలో మిలమిల మెరిసె అరకన్నుల కలలైనాయి
నాగార్జున కొండ కోనలో నాట్యరాణి కృష్ణవేణి ॥2
నీ విరుపుల మెరుపులలో నీ పదాల పారాణి ॥గజ్జె॥
చ. ఆ. తుంగభద్ర తరంగాలలో – సంగీతం నీలోవుంది
రంగరంగ వైభవంగా పొంగి పదం పాడిస్తుంది
అచ్చ తెలుగు నుడికారంలా – మచ్చలేని మమకారంలా ॥2
వచ్చినదీ కవితగానం – నీ విచ్చిన ఆరవప్రాణం ॥గజ్జె॥

**సిరిసిరిమువ్వ సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు**

ప. అ. ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక ఏ దారెటుపోతుందో ఎవరినీ అడగక
చ. అ. వాన కురిసి కలిసేది వాగులో వాగువంక కలిసేదీ నదిలో
కదిలి కదిలి నదులన్నీ కలిసేది కడలిలో కానీ, ఆ కడలి, కలిసేది ఎందులో
జోరుసెయ్...బార్‌సెయ్ కోరంగి రేవుకెయ్ కోటిపల్లి రేవుకై ॥ఎవరి॥

**సిరిసిరిమువ్వ సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఝుమ్మంది నాదం – సై యంది పాదం
తనువూగింది ఈవేళ – చెలరేగింది ఒక రాసలీల ॥ఝుమ్మంది॥
చ. అ. ఎదలోని సొదలా ఎలదేటి రొదలా కదిలేటి నదిలా కలల వరదలా ॥2॥
చలిత లలిత పద కలిత కవిత లెద సరిగమ పలికించగా స్వర మధురిమలొలికించగా
సిరిసిరిమువ్వలు పులకించగా ॥ఝుమ్మంది॥
చ. అ. నటరాజ ప్రేయసి నటనాల ఊర్వశి నటియించు నీవని తెలిసి
ఆకాశమై పొంగె ఆవేశం కైలాసమే వంగె నీ కోసం ॥ఝుమ్మంది॥
ఆ. మెరుపుంది నాలో  అ. అది నీ మేని విరుపు
ఆ. ఉరుముంది నాలో  అ. అది నీమువ్వ పిలుపు
ఆ. చినుకు చినుకులో చిందులయలతో – కురిసింది తొలకరిజల్లు
అ. విరిసింది అందాల హరివిల్లు  ఆ. ఈ పొంగులే ఏడు రంగులుగా ॥ఝుమ్మంది॥

**సిరిసిరిమువ్వ సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు**

ప. అందానికి అందం ఈ పుత్తడి బొమ్మ అందరికీ అందనిదీ పూచిన కొమ్మ
పుత్తడి బొమ్మా...పూచిన కొమ్మా ॥అందానికి॥
చ. పలకమన్న పలకదీ పంచదార చిలక కులుకే సింగారమైన తొలిసిగ్గుల మొలక
ఎదకన్నా లోతుగా పదిలంగా దాచుకో నిదురించే పెదవిలో పదముంది పాడుకో
పుత్తడి బొమ్మా....పూచిన కొమ్మా... ॥అందానికి॥
చ. ఆ రాణి పాదాల పారాణి జిలుగులో నీ రాజభోగాలు పాడనీ తెలుగులో
ముడి వేసిన కొంగునే గుడివుంది తెలుసుకో గుడిలోని దేవతని గుండెలో కలుసుకో
పుత్తడి బొమ్మా....పూచిన కొమ్మా ॥అందానికి॥
సాకీ. ఈ జన్మకింతే ఇలా పాడుకుంటాను ముందుజన్మవుంటే ఆ కాలి మువ్వనై పుడతాను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### శంకరాభరణము సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు

ప. రాగం తానం పల్లవి నా మదిలోనె కదలాడి కడతేరమన్నవి ॥రాగం॥
చ. కృష్ణాతరంగాల సారంగరాగాలు కృష్ణలీలాతరంగిణీ భక్తిగీతాలు
సస్యకేదారాల స్వరస గాంధారాలు ॥2॥ సరసహృదయ క్షేత్ర విమలగాంధర్వాలు
క్షీరసాగర శయనదేవగాంధారిలో నీ పదకీర్తన సేయగా..మమపదని ॥రాగం॥
చ. శ్రుతి లయలే జననీ జనకులు కాగా భావవాల రాగాల తాళాల తేలి
శ్రీచరణ మందార మధుపమునై వ్రాలి ॥2॥ నిర్మల నిర్వాణ మధుధారలే గ్రోలి॥2
భరతాభినయవేద వ్రతదీక్షపూని కైలాససదనా కాంభోజిరాగాన
నీ పద కీర్తన సేయగా..పదని రాగం తానం పల్లవి
నా మదిలోనె కదలాడి కడతేరమన్నవి ॥రాగం॥

### శంకరాభరణము సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు

ప. శంకరా నాదశరీరాపరా వేదవిహారా హరా జీవేశ్వరా ॥శంకరా॥
చ. ప్రాణమునీవని గానమె నీదని ప్రాణమె గానమనీ
మౌన విచక్షణ గానవిలక్షణ రాగమె యోగమని ॥2॥
నాదోపాసన చేసినవాడను నీ వాడను నేనైతే ॥2॥
ధిక్కరీంద్రజిత హిమగిరీంద్ర సితకంధరా నీలకంధరా
క్షుద్రులెరుగని రుద్రవీణ నిర్ణిద్రగానమిది అవధరించరా విని తరించరా... ॥శంకరా॥
చ. మెరిసే మెరుపులు మురిసే పెదవుల చిరుచిరునవ్వులు కాబోలు
ఉరిమే ఉరుములు సరిసరి నటనల సిరిసిరిమువ్వలు కాబోలు
పరవశాన శిరసూగంగా ధరకు జారెనా శివగంగా
నా గానలహరి నువు మునుగంగా ఆనందవృష్టినే తడవంగా ॥శంకరా॥

MOHANPUBLICATIONS.COM

### శంకరాభరణము సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు,వాణీజయరాం

ప. అ. దొరకునా..దొరకునా...దొరకునా ఇటువంటి సేవ నీపదరాజీవములు చేరు
నిర్వాణ సోపానమధిరోహణము సేయుత్రోవ ॥దొరకునా॥
చ. అ. రాగాలనంతాలు నీ వేయి రూపాలు భవరోగతిమిరాల పోకార్చు దీపాలు ॥2
నాదాత్మకుడవై నాలోన చెలగి నా ప్రాణదీపమై నాలోన వెలిగే
నినుకొల్చువేళ దేవాధిదేవా ॥2 ॥దొరకునా॥
చ. ఆ. ఉచ్ఛ్వాస నిశ్వాసములు వాయులీనాలు స్పందించు నవనాడులే వీణాగానాలు
నడలు, ఎదలోని సడులే మృదంగాలు నాలోని జీవమై నాకున్న దైవమై
వెలుగొందువేళ మహానుభావా....మహానుభావా....
దొరకునా ఇటువంటి సేవ నీ పదరాజీవములు చేరు
నిర్వాణ సోపాన మధిరోహణముసేయుత్రోవ దొరకునా ఇటువంటి సేవ... ॥2

### శంకరాభరణము సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు

ప. ఓం.....ఓం...ఓంకారనాదాను సంధానమౌ గానమే శంకరాభరణము
శంకరగళ నిగళము శ్రీహరి పదకమలము
రాగ రత్న మాలికా తరళము శంకరాభరణము ॥2
చ. శారదావీణా రాగ చంద్రికా పులకిత శారద రాత్రము
నారద నీరద మహతీ నినాద గమకిత శ్రావణ గీతము
రసికుల కనురాగమై రసగంగలో తానమై
పల్లవించు సామవేద మంత్రము శంకరాభరణము ॥ఓంకార॥
చ. అద్వైతసిద్ధికి అమరత్వ లబ్ధికి గానమె సోపానము
సత్వసాధనకు సత్యశోధనకు సంగీతమే ప్రాణము
త్యాగరాజ హృదయమై,రాగరాజ నిలయమై ముక్తినొసగు భక్తియోగ మార్గము మృతియె
మృతియె లేని సుధాలాపస్వర్గము శంకరాభరణము పా దాని శంకరాభరణము
పమగరీ - గమపదని శంకరాభరణము సరిసా - నిదపా - నిసనీ-దపమా-గరిగా-
పమగా - పమదపనిద - సనిగరి శంకరాభరణము ॥ఓంకార॥



### శంకరాభరణము సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు,జానకి

ప. ఆ. సామజ వరగమనా సాధుహృత్సారసాబ్జపాల కాలాతీత విఖ్యాత సామజవరగమనా
సామని గమజ సుధామయ గాన విచక్షణ గుణశీల
దయాలవాల మాం పాలయ ॥2 ॥సామజ॥
చ. ఆ. ఆమని కోయిలా - ఇలా నా జీవన వేణువులూదగా ॥2
మధురలాలసల - మధుపలాలనల ॥2
పెదవిలోని మధువులూరు - వ్రతముపూనిజతకు చేరగా
ఆ. నిసా-దనీ-మదా-గమా-సమమగ - గదదమ
మనినిద - సనిదమ - దనిసా - దనిసా
గదదమ - మనినిద - దససని - గసనిద - నిసగ - నిసగ
సమగమ - గససని - నిగసగ - సనినిద - దనినిద
మదదని - గమదని - సనిదమగస - సామజవరగమనా
చ. అ. వేసవి రేయిలా ఇలా నా ఎదలో మల్లెలు చల్లగా
మదిని కోరికలు మదన గీతికలు
పరువమంత విరులపాన్పు పరచి నిన్ను పలుకరించగా
ఆ. గమా గమదమగమా - గమనిదమదా -మదనిసదనీనినీని
మదనీని నీని - గమదా దదాదదానీ - మదనీని నీదమగసా
సాసా - సానీ - సదా సగమద - గమదని- గమదని
మదనిస - మదనిస- దనిసగమా...ఆ...ఆ...ఆ.... అ. శారదా

### సప్తపది సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు,సుశీల

శ్లో? ఓంకార పంజరశుకీం ఉపనిషదుద్యానకేళి కలకంఠీం
ఆగమ విపినమయూరీం అర్యాం అంతర్విభావయే గౌరీం
ప. అఖిలాండేశ్వరి, చాముండేశ్వరి పాలయమాం గౌరీం
పరిపాలయమాం గౌరీ ॥2॥ శుభగాత్రీ గిరిరాజపుత్రీ
అభినేత్రీ శర్వార్థగాత్రీ ॥2॥ సర్వార్థ సంధాత్రి జగదేక జనయిత్రి
చంద్రప్రభా ధవళకీర్తి ॥2॥ చతుర్బాహు సంరక్షిత శిక్షిత చతుర్దశాంతర భువనపాలినీ
కుంకుమరాగ శోభినీ కుసుమబాణ సంశోభినీ మౌనసుహాసినీ, గానవినోదిని
భగవతీ, పార్వతీ, దేవి ॥అఖిలాండేశ్వరీ॥
చ. అ. శ్రీహరి ప్రణయాంబురాశీ ఆ. శ్రీపాద విచలిత, క్షీరాంబురాశీ
అ. శ్రీపీఠ సంవర్ధినీ, డోలాసురమర్దినీ ॥2
ఆ. ధనలక్ష్మి - ధాన్యలక్ష్మి ధైర్యలక్ష్మి విజయలక్ష్మి
అ. ఆదిలక్ష్మి విద్యాలక్ష్మి గజలక్ష్మి సంతానలక్ష్మి
ఇ. సకలభోగ సౌభాగ్యలక్ష్మి శ్రీమహాలక్ష్మిదేవి ॥అఖిలాండేశ్వరి॥
చ. అ. ఇందువదనే, కుందరదనే, వీణా, పుస్తకధారిణే
శుకశౌనకాది, వ్యాస వాల్మీకి, మునిజన పూజిత, శుభచరణే
సరస సాహిత్య, స్వరస సంగీత, స్తనయుగళే ॥2
వరదే అక్షర రూపిణే - శారదే దేవీ ॥అఖిలాండేశ్వరి॥
చ. అ. వింధ్యాటవీ వాసినే, యోగ సంధ్యా సముద్భాసినే
సింహాసన స్థాయినే, దుష్టహర రహంక్రియా శాలినే, విష్ణుప్రియే
సర్వలోకప్రియే, సర్వనామప్రియే, ధర్మసమరప్రియే హే బ్రహ్మచారిణే,
దుష్కర్మవారిణే, హే విలంబిత కేశపాశినే మహిష మర్దనశీల, మహిత
గర్జనలోల భయదనర్తన కాళికే, దుర్గమాగమ, దుర్గవాసినే, దుర్గేదేవీ

### సప్తపది సంగీతం : కె.వి.మహదేవన్ గానం : బాలు,సుశీల

ప. ఆ. వ్రేపల్లియ ఎద ఝల్లున పొంగిన రవళీ నవరస మురళీ
ఆ నందన మురళీ ఇదేనా ఆ మురళీ మోహనమురళీ
చ. అ. కాళింది మడుగున - కాళీయుని పడగన ఆబాల గోపాల మా బాలగోపాలుని
అచ్చెరువున అచ్చెరువున విచ్చిన కన్నుల జూడ తాండవమాడిన సరళీ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గుండెల నూదిన మురలీ ఇదేనా ఆ మురళి మోహన మురళి ఇదేనా ఆ మురళి ॥వ్రేపల్లెయ॥
చ. అ. అనగల రాగమై తొలుత వీనులలరించి
అనలేని రాగమై మరల వినిపించి మరులేకురిపించి ॥2
జీవనరాగమై బృందావనగీతమై...ఆc..॥2
కన్నెల కన్నుల కలువల వెన్నలు దోచిన మురళీ ఇదేనా ఇదేనా ఆ మురళీ
ఇదేనా ఆ మురళీ మోహన మురళి ॥వ్రేపల్లియ॥
చ. అ. ఆ....వేణుగానలోలుని మురిపించిన రవళీ నటనల సరళీ ఆ నందన మురళీ ఇదేనా ఆమురళీ
మధురనగరిలో యమునా లహరిలో ఆరాధ ఆరాధనాగీతి పలికించి
సంగీతనాట్యాల సంగమ సుఖవేణువై రాసలీలకే ఊపిరిపోసిన అందెల రవళీ
ఇదేనా ... ఇదేనా... ఆ మురళీ....

**సప్తపది** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : జానకి**

ప. ఆ. నెమలికి నేర్పిన నడకలివి మురళికి అందని పలుకులివి
శృంగార సంగీత నృత్యాభినయవేళ చూడాలినా నాట్యలీల ॥నెమలికి॥
చ. కలహంసలకిచ్చిన పతగతులు ఎలకోయిల మెచ్చిన స్వరజతులు
ఎన్నెన్నో వన్నెల వెన్నెలలు ఏవేవో కన్నులకిన్నెరలు కలసి మెలసి విరిసి మెరిసిన
కాళిదాసు కమనీయకల్పనానకల్ప శిల్పమణిమేఖలను శకుంతలను... ॥నెమలికి॥
చ. చిరునవ్వులు అభినవమల్లికలు సిరిమువ్వలు అభినయదీపికలు
నీలాల కన్నుల్లో తారకలు తారాడే చూపుల్లో చంద్రికలు
పురులు విరిసి మరులు కురిసి మురిసిన రవివర్మ చిత్రలేఖనా
నాట్య సరస సౌందర్య రేఖను శశిరేఖను ॥నెమలికి॥

**సప్తపది** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,జానకి**

ప. ఆ. గోవుల్లు తెల్లన...గోపయ్య నల్లన గోధూళి ఎర్రన ఎందువలన... ॥2॥
చ. అ. తెల్లావు కడుపుల్లో కర్రావులుండవా కర్రావు కడుపున ఎర్రావు పుట్టదా
గోపయ్య ఆడున్న గోపెమ్మ ఈడున్న గోధూళి కుంకుమై గోపెమ్మకంటదా
ఆ పొద్దు పొడిచేనా – ఈ పొద్దు గడిచేనా
ఆ. ఎందువలన అంటే – అందువలన
అ. ఎందువలన అంటే – దైవ ఘటన ॥గోవుల్లు॥
చ. ఆ. పిల్లనగ్రోవికి నిలువెల్ల గాయాలు అల్లనమోవికి తాకితే గేయాలు
ఆ మురళి మూగైనా ఆ పెదవి మోడైనా ఆ గుండె గొంతులో ఈ పాటనిండదా
ఈ కలిమిపూసేనా ఆ కలిమి చూసేనా
అ. ఎందువలన అంటే అందువలన ఆ. ఎందువలన అంటేదైవఘటన ॥గోవుల్లు॥

**సప్తపది** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : జానకి**

ప. ఆ. ఏ కులము – నీదంటే – గోకులము నవ్వింది
మాధవుడు యాదవుడు – మా కులమే లెమ్మంది
అ. ఏ కులము – నీదంటే – గోకులము నవ్వింది
మాధవుడు యాదవుడు మా కులమే లెమ్మంది
చ. అ. ఏడువర్ణాలు కలిసి ఇంద్రధనసౌతాది
ఆ. అన్ని వర్ణాలకు ఒకటే ఇహము పరముంటాది
అ. ఏడువర్ణాలు కలిసి ఇంద్రధనసౌతాది
ఆ. అన్ని వర్ణాలకు ఒకటే ఇహము పరముంటాది ॥ఏ కులము॥
చ. అ. ఆది నుంచి ఆకాశం మూగది... అ. అనాదిగా తల్లి ధరణిమూగది...
అ. ఆది నుంచి ఆకాశం మూగది... అ. అనాదిగా తల్లి ధరణి మూగది
అ. నడుమవచ్చి ఉరుముతాయి బబ్బులు...॥2
ఆ. ఈ నడమంత్రపు మనుషులకే మాటలు...ఇన్ని మాటలు.... ॥ఏకులము॥



**శుభోదయం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. నటనం ఆడెనే...భవతిమిరహంసుడా
పరమశివుడు నటకావంతసుడై తకధిమి తకయని నటనం ఆడెనే
చ. అ. నిటలాక్షుడే తుషారాద్రి వీడివిశాలాక్షితో తాళలయగతుల ॥నటనం॥
చ. అ. వసుధ వసంతాలాలపించగా సురల సుధలు ధరలో కురిపించగా
ఆ. రతీమన్మథులు కుమారసంభవ శుభోదయానికి నాంది పలుకగా ॥నటనం॥
చ. ఆ. శివగంగ శివమెత్తి పొంగగా నెలవంక సిగపువ్వు నవ్వగా
అ. హరిహరాత్మకమగుచు అఖిల ప్రపంచమ్ము గరుడనాగానంద కావ్యమై వరలగా ॥నటనం॥

**శుభోదయం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. కంచికిపోతావా కృష్ణమ్మా ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా
కంచిలో ఉన్నది బొమ్మా అది బొమ్మకాదు ముద్దుగుమ్మా ఆ. ॥కంచి॥
చ. అ. త్యాగరాజ కీర్తనల్లె ఉన్నాదీబొమ్మ రాగమేదో తీసినట్టు ఉందమ్మా
ముసిముసి నవ్వుల పువ్వులు పూసిందీ కొమ్మా
మువ్వగోపాలా మువ్వగోపాలా మువ్వగోపాలా అన్నట్టుందమ్మా
అడుగుల సవ్వళ్ళు కావమ్మ అవి ఎడదల్లో సందళ్ళు లేవమ్మా ॥2॥ ॥కంచి॥
చ. అ. రాసలీల సాగినాక రాధ నీవేనమ్మా రాతిరేళ కంటినిదుర రాదమ్మా
ముసిరిన చీకటి ముంగిట వేచింది కొమ్మా ముద్దు మురిపాలా
మువ్వ గోపాలా నీవు రావేలా అన్నట్టుందమ్మా మనసుదోచుకున్న ఓయమ్మా
నీ మనసు దాచుకోకు బుల్లెమ్మా ॥2॥ ॥కంచి॥
ఆ. కంచికి పోతావా క్రిష్ణమ్మా ఆ కంచి వార్తలేమి క్రిష్ణమ్మా
పొంచి వింటున్నావా కృష్ణమ్మా అన్నీమంచివార్తలే కృష్ణమ్మా

**శుభోదయం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. రాయైతేనేమిరా దేవుడూ...హాయిగా వుంటాడు జీవుడూ
ఉన్నచోటె గోపురం ఉసురులేని కాపురం అన్నీవున్న మహానుభావుడు
చ. అ. రేపొచ్చి పాడేటి భూపాలరాగాలు పన్నీటి జలకాలు పాలాభిషేకాలు
కస్తూరి తిలకాలు కనకకిరీటాలు తీర్థ ప్రసాదాలు దివ్య నైవేద్యాలు
ఎవరికి జరిగేను ఇన్ని వైభోగాలు రంగరంగ వైభోగం రంగరంగ వైభోగం
చ. అ. అనాయాస యోగమంటే ఇదే నాయనా అనంత వైభోగం ॥రాయైతే॥
చ. అ. బృందావనిలో లీలావిలాసాలు అందాల రాధమ్మతో ప్రేమగీతాలు ॥2॥
ఇవన్నీ నాకు జరగాలని కోరుకోరా నాయనా నువ్వంటె జరుగుతుంది
బాలవాక్కు బ్రహ్మ వాక్కురా నువ్వంటే నాకు దక్కురా
ఆ. అమ్మ....అమ్మ...అమ్మ...అమ్మ...
చ. అ. స్వాతంత్ర్యం జన్మహక్కురా బాలవాక్కు బ్రహ్మవాక్కురా
స్వాతంత్ర్యం జన్మహక్కురా భావిభారత వీర పౌరా
భయము వీడి సాగిపోరా సాగిపోరా సాగిపోరా
ప. ఆ. రాయైతే నేమిరా దేవుడు హాయిగా వుంటాడు జీవుడు
ఉన్నచోటే గోపురం ఉసురులేని కాపురం అన్నీ వున్న మహానుభావుడు

**శుభోదయం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,కోరస్**

ప. అ. అసతోమా సద్గమయా తమసోమా జ్యోతిర్గమయ
ఆనంద నిలయా వేదాంత హృదయా
కో. ఆనంద నిలయా వేదాంత హృదయా
చ. అ. ఆత్మదీపమే వెలిగించుమయా అంధఃకారమే తొలగించుమయా ॥ఆనంద॥
కో. దీనజనావన దీక్షాంకరణ ధారణమే నీ ధర్మమయా ॥ఆనంద॥
చ. సిరులకు లొంగిన నరుడెందుకయా...పరులకు వొదవని బ్రతుకెందుకయా...
ఆనంద నిలయా వేదాంత హృదయా కో. ॥ఆనంద॥
చ. కర్మయోగమే ఆదర్శమయా జ్ఞానజ్యోతిని దర్శించుమయా ॥ఆనంద॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కో. మానవసేవ మహాయజ్ఞమిది సమిధవు నీవని తెలియుమయా
చ. కోవెల శిలకు కొలుపెందుకయా నీవెల తెలియని నీవెందుకయా కో.॥ఆనంద॥

**జేగంటలు　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,సుశీల**

ప. ఆ. వందనాలు వందనాలు వలపుల హరిచందనాలు
వెన్నెలలో వేచి వేచి వెచ్చనైన నా స్వామికి.....వందనాలు
అ. వందనాలు వందనాలు వలపుల హరిచందనాలు
కన్నులలో నీరునించి చల్లనైన నా దేవికి....వందనాలు
చ. అ. ఈ కన్నె కోపాలు వెన్నెల్లో దీపాలు ఆ ముద్దుమురిపాలు ఏ పొద్దు సగపాలు
ఆ. ఈ కంటి నీలాలు ఆ కంట పొంగితే సురగంగ నీలాల సరిగంగ స్నానాలు
ఆ. ఈ చుక్క రాకతో నవరాత్రి నవ్వనీ　ఆ. ఈ ఒక్కరాతిరే తొలిరాతివ్వనీ
అ. కలలన్నీ కలయికలై　ఆ. కలుసుకొనే కౌగిలిలో...॥వందనాలు॥
చ. అ. సంపెంగ పూలలో నా బెంగ దాచాను విరజాజి నీడలో నీ నోము నోచాను
అ. ఈ కాంత సేవకే ఇన్నాళ్ళు వేచాను ఏకాంతవేళలో నీ చెంత చేరాను
ఆ. నీ ప్రేమ కౌగిలే రామయ్య కోవెల　అ. ఈ లేత వెన్నెలే జాబిల్లి దీవెనా
ఆ. మనసులనే మనువాడే　అ. వలపులనే వయసులలో ॥వందనాలు॥

**శుభలేఖ　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,సుశీల,జానకి**

ప. అ. రాగాల పల్లకిలో కోయిలమ్మా రాలేదు ఈవేళ ఎందుకమ్మా
నా ఉద్యోగం పోయిందండీ
ఆ. తెలుసు..అందుకే రాలేదు ఈవేళ కోయిలమ్మా
రాగాలె మూగబోయి నందుకమ్మా ॥రాగాలపల్లకిలో॥2॥
చ. అ. పిలిచినా రాగమే పలికినా రాగమే కూనలమ్మకి
మూగతీగ పలికించే వీణలమ్మకి ॥2॥
బహుశా అది తెలుసో ఏమో　ఆ. హుహుహుహుహాహూహా
బహుశా అది తెలుసో ఏమో జాణకోయిలా రాలేదు ఈ తోటకి ఈవేళ
ఆ. రాగాల పల్లకిలో కోయిలమ్మా రాలేదు ఈవేళ అందుకేనా అందుకేనా...
చ. ఆ. గుండెలో బాధలే గొంతులో పాటలై పలికినప్పుడు కంటిపాప జాలికి లాలి పాడినప్పుడు ॥2॥
బహుశా తను ఎందుకనేమో　ఆ. లలలాలాల లాలలలాల
బహుశా తను ఎందుకనేమొగుడుసు కోయిలా రాలేదు ఈ తోటకి ఈవేళ
అ. రాగాల పల్లకిలో కోయిలమ్మా రానేలా నీవుంటే కూనలమ్మా ॥2॥

**శుభలేఖ　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,జానకి**

ప. అ. గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః
అ. నీ జడకుచ్చులు నా మెడకుచ్చులు కనుక నీ వెనుక నా నడక నీకెందుకులే కినుక
ఓఓ...నవమి చిలుక తగదు అలుక తగువు పడక ॥2॥
చ. అ. అడిగింది కన్నెఈడు సెలవింక - నిన్నే సెలవింక
ఇచ్చే కౌగిళ్ళలోనే తమకి నెలవింక ఇస్తానెలవంక
ఆ. ఆపాలి అబ్బాయ్‌గారు చొరవింక - చిలిపి చొరవింక
పచ్చ పచ్చాని కాపురాలే నీ ఇంట వింటే మనువింక
అ. అలగక తొలగక నసువిడి కదలక
ఆ. మనకిక కలలిక మరువక కలయిక పరువపు చెరవిడి చలిచలి అలజడి పో ఇంక
అ. ఓఓఓ....నవమి చిలుక.... ॥నీ జడ॥
ఆ. నీ చిరునవ్వులు నా సిగపువ్వులు కనుక నా వెనుక నీ నడక నాకెందుకులే కినుక.
ఓఓఓ...ఉలికిపడక...కలికితునక కలతపడక కలతపడక
చ. ఆ. మనసైన మరునాడే త్వరపడక - నువ్వు చొరబడక
పొద్దువాలేటి వేళల్లోన త్వరత్వరగా - కొంగు ముడిపడక
అ. ఆపాలి అమ్మాయ్‌గారు గొడవింక - మతులే పడవింక



నీవు నేనైన రేవుచేరే పడవింక - సాగే గుడివంక
ఆ. బుడి బుడి చూపుల చుక్కలు చుట్టక
అ. పొడి పొడి మాటల పొద్దులు పుచ్చక
మనసుకు మమతకు మనువులు జరిగితే చాలింక
ఆ...ఓఓఓ....ఉలికిపడక ॥నీజడ॥

**శుభలేఖ　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,సుశీల**

ప. అయితే అది నిజమైతే...అదే నిజమైతే అయితే అదే నిజమైతే
ఈ గువ్వకు ఆ గువ్వే తోడైతే అదిపువ్వుల నవ్వుల పున్నమి వెన్నెల గూడైతే ॥అయితే॥
చ. నింగిలోని చంద్రుడికీ నీటిలోని కలువకీ
దూరభారమెంతైనా రాయబారి నేనున్నా ఆ...ఆ... ॥2॥
చందమామ ఔనంటే వెన్నెలగా కలువభామ అదివింటే అది పున్నమిగా ఆ..ఆ.. ॥2॥
నా ఆశలు ఎగసి ఎగసి తారలలో కలిసి తలంబ్రాలుగా కురిసేవేళ..చేరువైతే ॥అయితే॥
చ. రెమ్మచాటు రాచిలక కొమ్మదాటి గోరింక చూపులతోనే రాయని శుభలేఖలు రాస్తుంటే॥2
ఆకసాన అరుంధతీ నక్షత్రం తెలిపింది యిదేననీ సుముహూర్తం
మనసిచ్చిన మలిసందెలు కుంకుమలై కురిసి
నుదుట తిలకమై మెరిసేవేళ చేరువైతే.... ॥అయితే॥

**సాహసవంతుడు　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,సుశీల**

ప. అ. సుప్రభాత సుందరి నీవు ఉదయరాగ మంజరి నేను
ఆ. కలుసుకున్న ప్రతిరోజు కలలుకన్న తొలిరోజు ॥సుప్రభాత॥
చ. అ. నా వెలుగులు నలుగే పెడితే నీ జిలుగులు నేనే చూడాలి
ఆ. నా సొగసులు సెగపెడుతుంటే నీ మగసిరి నేనే చూడాలి
ఇ. ఈ చూపుల రాపిడిలో ఆ సూర్యుడు ఉదయించాలి ॥సుప్రభాత॥
చ. ఆ. మనసు దాటి కోరిక లెగసే వయసులోన వయసే కలిసే
అ. సొగసు చాటు సోకులు తెలిసే మంచు కురిసి మల్లిక తడిసే
ఇ. ఈ తడిపొడి సందడిలో పడుచుదనం గుడికట్టాలి ॥సుప్రభాత॥
చ. అ. నా పెదవికి దాహం పుడుతుంటే నీ పెదవులు నేనే వెదకాలి
ఆ. నా వయసే వరదైపోతుంటే నీ వలపే వంతెన వేయాలి
ఇ. ఈ దిక్కుల కలయికలో ఆ చుక్కలు రవళించాలి ॥సుప్రభాత॥

**రాజపుత్ర రహస్యం　　సంగీతం : కె.వి.మహదేవన్　　గానం : బాలు,సుశీల**

ప. అ. సిరిమల్లెపువ్వుమీద సీతాకోక చిలుకా కోరికేదో కోకదాటిపోయిందే ॥2
ఆ. గోరింట పొదరింట గోరింకా నీ కోరికంతా కోక చుట్టుకుంటాలే ॥సిరి॥
చ. అ. కొండవుంది కోనావుంది కొండమల్లి వానవుంది
కోరుకున్న నీ ఒడిలో వలపు నారుమడి నాకుంది
ఆ. కన్నెవలపు కట్నాలిస్తా
వెన్నమనసు కానుకలిస్తా వస్తావా కరిగిస్తావా
అ. కోడెవయసు కోరికలిస్తా
కొంటెచూపు కాటుకలిస్తా వస్తావా కలిసొస్తావా
ఆ. కౌగిట నన్నే కాచుకో - మీగడలన్నీ దాచుకో
నన్నే నీతో పంచుకో - నిన్నే నాలో పెంచుకో ॥సిరిమల్లె॥
చ. అ. ఆకు వుంది పిందెవుంది రేకు విరిసే సోకూ ఉంది
ఆ. పువ్వువుంది పూతావుంది మల్లె పొదలమాటు వుంది
అ. దుక్కి పదును పంటలు కోస్తా
మొకజొన్న కండెలు యిస్తా వస్తావా - ముద్దిస్తావా
ఆ. బంతిపూల పక్కలువేస్తా
గున్నమావి జున్నులు పెడతా - వస్తావా మురిపిస్తావా
అ. రెక్కల రెపరెపలెందుకో చుక్కల విందులు అందుకో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చిక్కని వలపుల పొందులో తొలిసిగ్గులనే దులిపేసుకో ॥సిరిమల్లె॥

**రాజపుత్ర రహస్యం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : సుశీల**

ప. ఓపలేని తీపియిది ఓయమ్మో మోయలేని హాయి యిది ఎక్కడిదమ్మో
కోరికలీరికలైతే కొత్త రుచి ఎక్కడిది కాటుక హద్దులు దాటిన కలకౌగిలి ఎవ్వరిది
చ. ఝుమ్మని తుమ్మెద రొదపెడితే రమ్మని వన్నెవరో పిలిచినట్టు వుంది
కమ్మని తేనెలు యిమ్మని అడిగినట్టు వుంది చందమామ కాటుకే అందని చోట
సందెగాలి తాకినా సందడిగావుంది అలజడి రేగింది
చుక్కల చూపుల చక్కలిగింతల ఉక్కిరి బిక్కిరి అవుతుంటే ॥ఓపలేని॥
చ. సిరివెన్నెల వచ్చినా కరిమబ్బులు పట్టినా తొలకరి వలపే నాలో తొందర చేస్తున్నది
అడవి మల్లె విచ్చినా అది సిగలో గుచ్చినా పోతుటీగ కావాలని జాతరచేస్తున్నది
దోపిడిచూపుల దాగుడుమూతలు అల్లరి అల్లరి పెడుతుంటే ॥ఓపలేని॥

**యుగపురుషుడు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఒక్కరాత్రి వచ్చిపోరా వేయి రాత్రుల వెన్నెలిస్తా
ఒక్కమాట చెప్పిపోరా ఏడు జన్మలైనా వేచివుంటా
ప. అ. ఒక్కరాత్రి వచ్చిపోవే వేయి పాన్పుల హాయినిస్తా
ఒక్కమాట ఇచ్చిపోవే ఎన్ని జన్మలైనా కలిసివుంటా
చ. అ. మెత్తమెత్తగా ఎదనే మత్తుగా హత్తుకుపోతా హాయి అంతు చూస్తా
ఆ. కన్నెమోజులే నిన్నల్లుకోనీ కౌగిలింతలే నా యిల్లు కానీ ॥ఒక్కరాత్రి॥
చ. ఆ. ఆవిరావిరవుతున్నది నా అందము ఆవురావురంటున్నది నీ కోసము
అ. నీ సొగసే ఆవిరైతే నా వయసుకు ఊపిరి
పెదవెంగిలితో తీరును ప్రేమ అనే ఆకలి ॥ఒక్కరాత్రి॥
అ. అందుకుంటా అందిన నీలో అందని లోతుల అందాలన్నీ
ఆ. ఇచ్చుకుంటా ఇవ్వనివన్నీ పుచ్చుకుంటా ఇచ్చేవన్నీ ॥ఒక్కరాత్రి॥

**కేడీ నెం.1** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఆకలుండదు దప్పికుండదు పక్కకుదరదు నిదరపట్టదు
ఏమిస్తావో ఇవ్వు మందో మాకు నాకు ॥2॥
అ. ఆకలుండదా దప్పికుండదా పక్కకుదరదా నిదరపట్టదా
ఏమిస్తానో చూడు కాయో పండో నీకు ॥2॥
చ. ఆ. పెదవులు వెతికే పెదవులనడుగు పెర పెర ఎందుకిని
పై పై కెగిరే పైటను అడుగు రెపరెప లెందుకని
అ. గుచ్చి గుచ్చి అడుగుతువుంటే గుట్టు దాచుకోకు
పిచ్చికాస్త ముదురుతువుంటే బెట్టె చేయబోకు
ఆ. అక్కడ నెప్పి ఇక్కడ దప్పి ఎట్టా ఎట్టా చెప్పను విప్పి ॥ఆకలుండదు॥
ఆ. దిగులుకాని దిగులొకటుంది గుబులు, గుబులుగా
పగలూ రేయీసగమౌతుంది వగలు రగులగా
అ. వయసు రోగమై మనసు తాపమై వేధిస్తే అంతే
ఏ వయసుకాముచ్చటన్నది లోపిస్తే గల్లంతే
ఇప్పుడు చెప్పు ఎక్కడ నెప్పి అక్కడా ఇక్కడా ఎక్కడ ॥ఆకలుండదు॥
చ. ఆ. కొత్త బరువులు మెత్తమెత్తగా ఆరడి పెడుతుంటే
కోడె చూపులు వెచ్చ వెచ్చగా రాపిడి పెడుతుంటే
అ. దాయలేని వయసుకన్నా మోయలేని బరువేముంది
దాచుకున్న మనసుకన్నా పెంచుకున్న జ్వరవేముంది
ఆ. వాయని వాపు తీయని తీపు – తీరే దారీతెన్నూ చూపు ॥ఆకలుండదు॥

**అడవిరాముడు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఆరేసుకోబోయి పారేసుకున్నాను అరె అరె అరె అరె
కోకెత్తుకెళ్ళింది కొండగాలి నువ్వు



కొంటె చూపు చూస్తేనే చలి చలి చలి చలి చలి చలి చలి
అ. పారేసుకోవాల నారేసుకున్నావు – అరె అరె అరె అరె అరె
నీ ఎత్తు తెలిపింది కొండగాలీ నాకు
ఉడుకెత్తిపోతుంది హరి హరి హరి హరి హరి హరి హరి
చ. ఆ. నాలోనిఅందాలు నీ కన్నులా ఆరేసుకోనీ సందెవేళ
అ. నా పాట ఈ పూట నీపైటలా దాచేసుకోనీ తొలిపొంగులా
ఆ. నీ చూపు సోకాలి అ. నా ఊపిరాడాలి
ఆ. నీ జంట నా తీపి చలిమంట కావాలి అ. నీ వింత కవ్వింతలో కాగిపోవాలి
ఆ. నీ కౌగిలింతలోనే దాగిపోవాలి ॥ఆరేసు॥
చ. అ. నీ ఒంపులో సొంపులే హరివిల్లు నీ చూపులో రాపులే విరిజల్లు
ఆ. నీరాక నా వలపు ఏరువాక నిను తాక నీలిమబ్బు నాకోక
అ. నే రేగిపోవాలి ఆ. నేనూగిపోవాలి
ఆ. చెలరేగి ఊహల్లో ఊరేగిరావాలి
అ. ఈ జోడు పులకింతలే నా పాట కావాలి
అ. ఆ పాట పూబాటగా నిను చేరుకోవాలి ॥ఆరేసు॥

**అడవిరాముడు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. కుకు...కుకు...కుకు...కుకు.... కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరి
చిగురాకులు తోరణాలు చిరుగాలి సన్నాయి
ఆ. డుడుం...డుడుం...డుడుం...డుడుం..వసంతుడే పెళ్ళికొడుకు వనమంతా సందడి
పూలన్నీ తలంబ్రాలు పున్నమే తొలిరేయి...
చ. అ. తుళ్ళి తుళ్ళి నిన్న మొన్న తూనీగల్లే ఎగిరిన పిల్లదాని కొచ్చిందీ కళా పెళ్ళికళా
ఆ. తలపులన్ని వలపులైన చూపులు విరితూపులైన పెళ్ళికొడుకు నవ్వితే కళ తళ తళ
అ. పూలగాలితో రేగిన పుప్పొడి పారాణిగా
ఆ. చిలకపాట నెమలి ఆట కలిసి మేజువాణిగా ॥2
అ. అందమైన పెళ్ళికి అందరూ పేరంటాలే
ఆ. అడవిలోని వాగులన్నీ ఆనందపు కెరటాలే ॥కోకిలమ్మ॥
చ. అ. కన్ను కన్నుకలుపుకున్న కన్నెమనసు తెలుసుకున్న కనులనీలినీడలే కథ ప్రేమకథా1
చ. ఆ. బుగ్గలలో నిగ్గుదీసి సిగ్గులలో చిలకరించు మొగ్గవలపు విచ్చితే కథా పెళ్ళి కథా
అ. ఇరు మనసుల కొకతనువై – ఇరుతనువుల కొక మనువై
అ. మనసులోని వలపులన్నీ మల్లెల విరిపానుపులై ॥2
ఆ. కలసి ఉన్న నూరేళ్ళు కలలుగన్న వెయ్యేళ్లు
అ. మూడుముళ్ళు పడినవాడు ఎదలుపూలపొదరిళ్ళు ॥కోకిలమ్మ॥

**అడవిరాముడు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు బృందం**

సా. మనిషై పుట్టినవాడు...కారాదు మట్టిబొమ్మ
పట్టుదలే ఉంటే కాగలడు..మరో బ్రహ్మ...
ప. కృషి వుంటే...మనుషులు ఋషులౌతారు...మహాపురుషులౌతారు...
తరతరాలకి తరగని వెలుగవుతారు ఇలవేలుపులౌతారు...
చ. అదుగో అతడే వాల్మీకి...బ్రతుకువేట అతనికి... అతిభయంకరుడు యమకింకరుడు
అడవి జంతువుల పాలిటి...అడుగో అతడే వాల్మీకి పాలపిట్టల జంట వలపు తేనెల పంట
పండించుకుని పరవశించిపోయేవేళ ఆ పక్షుల జంటకు గురిపెట్టాడు
ఒక పక్షిని నేలకూల్చాడు జంటబాసిన పక్షి కంటపొంగిన గంగ
తన కంటిలో పొంగ మనసు కరగంగ...
ఆ శోకంలో ఒక శ్లోకం పలికే ఆ చీకటి ఎదలో దీపం వెలిగే
కరకు బోయడే అంతరించగా కవిగా అతడు అవతరించగా
మనిషి అతనిలో మేల్కొన్నాడు కడకు మహర్షి అయినాడు
నవరసభరితం రామునిచరితం జగతికి ఆతడు పంచిన అమృతం
ఆ వాల్మీకి మీవాడు మీలోనే ఉన్నాడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అక్షరమై మీ మనసు వెలిగితే మీలోని వుంటాడు అందుకే
బృ. కృషివుంటే మనుషులు ఋషులౌతారు...
చ. ఏకలవ్యుడంటేనే ఎదురులేని బాణం తిరుగులేని దీక్షకి అతడే ప్రాణం
కులం తక్కువని విద్యనేర్పని గురువు బొమ్మగా మిగిలాడు
బొమ్మ గురువుగా చేసుకుని బాణవిద్యలో పెరిగాడు
హుటాహుటిని ద్రోణడపుడు తటాలుమని తరలివచ్చి
పక్షపాత బుద్ధితో దక్షిణ ఇమ్మన్నాడు ఎదుట నిలిచిన గురుని పదమంటి
ఏమివ్వ గలవాడననే ఏకలవ్యుడు బొటన వ్రేలివ్వమనె కపటి ఆ ద్రోణుడు
వల్లెయని శిష్యుడు చెల్లె ద్రోణుని ముడుపు
ఎరుకలవాడు అయితేనేమి గురికలవాడే మొనగాడు
వేలునిచ్చి తన విల్లును విడిచివేలుపుగా ఇలవెలిగాడు అందుకే....
బృ. కృషివుంటే మనుషులు ఋషులౌతారు...
చ. శబరీ...ఇంతకాలము వేచినది ఈ పిలుపుకే శబరి
ఆశ కరువిడి అడుగు తడబడి రామపాదముకన్నది
వంగిపోయిన నడుముతో నగుమోము చూడగలేక అపుడు
కనుల నీరిడి ఆ రామపాదము కడిగినది శబరి పదముల ఒరిగినది శబరి
ప్రేమ మీరగ రాముడప్పుడు శబరి తల్లి కనులు తుడిచి
కోరి కోరి శబరి కొరికిన దోర పండ్లను ఆరగించె
ఆమె ఎంగిలి గంగ కన్న మిన్నగా భావించిన
రఘురాముడెంతటి ధన్యుడో ఆ శబరిదెంతటి పుణ్యమో
ఆమె ఎవ్వరో కాదు సుమా ఆడబడుచు మీజాతికి
జాతిరత్నములు ఎందరెందరో మీలో కలరీ నాటికీ
అడివిని పుట్టి పెరిగిన కథలే అఖిల భారతికి హారతులు
నాగరికతలో సాగు చరితలో మీరే మాకు సారథులు అందుకే
బృ. కృషి వుంటే మనుషులు ఋషులౌతారు....

**ప్రేమబంధం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. చేరేదెటకో తెలిసి చేరువ కాలేమని తెలిసి
చెరి సగమైనా మెందుకో, తెలిసి తెలిసి తెలిసి ॥చేరే॥
చ. ఆ. కలవని తీరాల నడుమ గలగల సాగక యమున
వెనుకకు తిరిగిపోయిందా మనువు గంగతో మానిందా
చెరి సగమైనామందుకే తెలిసి - తెలిసి తెలిసి ॥చేరే॥
చ. అ. జరిగినకథలో బ్రతుకు తెరువులో వారికి అడ్డం తగిలావు
ముగిసిన కథలో మూగబ్రతుకులో నా దారివి నీవై మిగిలావు
చెరి సగమైనామందుకే తెలిసి తెలిసి తెలిసి ॥చేరే॥
చ. ఆ. పూచీ పూయని పున్నమిలో ఎదదోచి తోడువై పిలిచావు
ఆ. గుండెలు రగిలే ఎండలలో నా నీడవు నీవై పిలిచావు ॥చేరే॥
చ. అ. తూరుపు కొండల తొలి తొలి సంజల వేకువ పూవు వికసిస్తుంది
విరిసిన పూవు కురిసిన తావి మన హృదయాలను వెలిగిస్తుంది
చీకటి తెరలు తొలగిస్తుంది చెరి సగమైనామందుకే తెలిసి తెలిసి తెలిసి ॥చేరే॥

**ప్రేమబంధం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : సుశీల**

ప. అంజలిదే గొనుమా ప్రియతమా మంజుల బృందా నికుంజ నిరంజన ॥అంజలిదే॥
చ. గుజ్జు రూపమున కుమిలిన కుబ్జను బుజ్జగించి లాలించి సొగసిడి
ముజ్జగాలకే ముద్దబంతిగా మలచిన దేవా..మహానుభావా... ॥అంజలిదే॥
చ. నిండు కొలువులో పాండవ కాంతకు వలువలూడ్చుతరి వనిత మొరవిని
మానము గాచి మానిని బ్రోచిన మాధవ దేవా...మహానుభావా... ॥అంజలిదే॥



చ. బృంగావనిలో చందమామవై చెలువల కలువలజేసి రమించి
బిసజపుత్ర జలబిందువై, యిల మసలిన దేవా. ..మహానుభావా... ॥అంజలిదే॥

**సీతామహాలక్ష్మి** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. సీతాలు సింగారం - మాలచ్చి బంగారం
సీతామాలచ్చిమంటే - శ్రీలచ్చిమవతారం
ఆ. మనసున్న మందారం - మనిషంత బంగారం
బంగారు కొండయ్యంటే భగవంతుడవతారం ॥సీతాలు॥
చ. అ. పూసంత నవ్విందంటే పున్నమి కావాల ఆ. అయితే నవ్వనులే
అ. కాసంత చూసిందంటే కడలే పొంగాల ఆ. ఇక చూడలేను
అ. పూసంత నవ్విందంటే - పున్నమికావాల కాసంత చూసిందంటే కడలే పొంగాల
ఎండి తెరమీద పుత్తడిబొమ్మ ఎలగాల - ఎదగాల
ఆ ఎదుగూ ఒదుగూ ఎలుగూ కన్నుల వెన్నెల కాయాల
ఆ. నువ్వుంటుంటే నే వింటుంటే నూరేళ్ళు నిండాల ॥సీతాలు॥
చ. ఆ. దాగుడుమూతలు ఆడావంటే దగ్గరకేరాను అ. అయితే నేనే వస్తాలే
ఆ. చక్కిలిగింతలు పెట్టావంటే చుక్కయిపోతాను గుండెగుడిలోన దివ్వెవు నీవై వెలుగు వెలిగించాల
నీ వెలుగుకు నీడై బ్రతుకున తోడై ఉండిపోవాల
అ. నువ్వుంటుంటే నే వింటుంటే వెయ్యేళ్ళు బతకాల ॥సీతాలు॥

**సీతామాలక్ష్మి** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : సుశీల**

MOHANPUBLICATIONS.COM

ప. అ. పదే....పదే..పాడుతున్నా పాడినపాటే
అది బ్రతుకో పాటో నాకే తెలియదు పాడుతువుంటే
డై. ఇది అనగనగా కథకాదు - ఆందమైన జీవితం
కన్నెవయసు చిలకమ్మ, వెన్న మనసు గోరింక
కలిసి కట్టుకున్న కలలగూడు - ఒకనాడు
చ. చిలకమ్మా ఎగిరిపోయె గోరింకను విడిచి గోరింక కన్నీరింక వగచె ఇది తలచి
ఆ మనసే వేణువులైతే ఎవరిని అడగాలి దీవెనలే శాపాలైతే ఎందుకు బ్రతకాలి
మనసన్నది చెయ్యని పాపం మనసివ్వడమే ఒక నేరం
మనిషైనా మాకైనా అనుభవమొకటే ॥పదే పదే॥
చ. రామలీల ప్రేమజ్వాల రగిలిన బ్రతుకేలే రాలుపూత బంగారుపూత మిగిలిన వలపేలే
మనసుపడ్డ మనిషే, దేవుని శిలగా నిలిచాడు చూపులకే ఊపిరిపోసి చీకటి కొలిచాడు
ఎడారిలో కోయిలవున్నా ఆ దారినరాదు వసంతం
మనిషైనా, మాకైనా అనుభవ మొకటే ॥పదే పదే॥

**సీతామహాలక్ష్మి** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

సా. అ. అలలు కదిలినా పాటే - ఆకు మెదిలినా పాటే
కలలు చెదిరినా పాటే - కలతచెందినా పాటే
ప. అ. ఏ పాట నే పాడను - బ్రతుకే పాటైన పసివాడను
అ. ఏలుకుంటే పాట - మేలుకుంటే పాట పాడుకుంటే పాట మా దేవుడు
ఆ. శ్రీమన్నభీష్ట వరదాఖిల లోకబంధో శ్రీ శ్రీనివాస జగదేక దయైకసింధో
శ్రీదేవతా గృహ భుజాంతర దివ్యమూర్తి శ్రీవేంకటాచలపతే తవ సుప్రభాతమ్
చ. అ. ఆ సుప్రభాతాలు - ఆ భక్తి గీతాలు పాడకుంటే మేలుకోడు మమ్మేలుకోడు
అ. తల్లడిల్లేవేళ - తల్లిపాడే జోల పాలకన్నా తీపి పాపాయికి
ఆ. రామలాలి మేఘ శ్యామలాలి తామర సనయన దశరథ తనయా లాలి
అ. ఆ రామాలాలికీ ఆ ప్రేమగీతికి రాముడైనా పాప ఇల్లాలికి ఈ లాలికి
చ. ఆ. చేరువై హృదయాలు దూరమైతే పాట
జంటబాసిన గువ్వ ఒంటిబ్రతుకే పాట ఎందుకో...ఎందుకో
నా మీద అలిగాడు చెలికాడు ఎదురుచూచిన కంట కల అయిన కాలేదు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాగాలు నీరాయె, తీరాలు వేరాయె మనసు నేరాలాయె, వయసేటి పాలాయె
ఎందుకో నామీద అలిగాడు చెలికాడు కలలు చెదిరినా పాటే కలత చెందినా పాటే ఏపాట

### సీతామాలక్ష్మి  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు,సుశీల

ప. అ. నువ్విట్టా, నేనిట్టా, కూకుంటే ఇంకెట్టా
తెల్లారిపోయేదెట్టా ! ఈ ఉడుకు చల్లారిపోయేదెట్టా
ఆ. నీకిట్టా, నాకిట్టా రానుంటే ఇంకెట్టా
ఈ ఊపు ఆపేదెట్టా నీ దుడుకు కాసేపు ఓపేదెట్టా ॥2
చ. అ. పిటికంత నవ్వంట సిలికింత పువ్వంట ఆ పువ్వు కోసుకుంటే ఆపేది ఎవ్వరంట
ఆ. సీకట్లో సింగారం సిటికేస్తే యవ్వారం నీ పొగరంతా అణిగేదెట్టా ఈ పొగరాని సెగలే తంటా
అ. మసకేస్తే మనసంట మనసైతే వరసంట
ఈ గడియ గడిపేదెట్టా ఆ గడియ తీసేదెట్టా
అ. ఆ గడియ రానీకు – నన్నిడిసీ పోమాకు
తొలిపొద్దు పొడిచిందంటే చలి తీరిపోతే ఎట్టా ఎట్టా
అ. కొక్కొరోకో..కొక్కొరోకో, కోడికూత పెట్టింది ఈడు పూత పట్టింది
ఎందుకో తెలుసుకో ఇప్పుడే తెలుసుకో కోరుకో ఏం కావాలో కోరుకో
ఆ. అమ్మబాబో...అమ్మబాబో, పల్లె నిదురలేచింది పిల్ల ఎదర నిలిచింది
అందితే తీసుకో ఏమైనా చేసుకో, కోరుకో ఏం కావాలో కోరుకో
అ. గుజనాల రైకతొడిగి గుత్తంగా సొంపులన్నీ
గుచ్చెత్తే రాశిపోసి, గునా, గునా, హెయ్
గునా గునా నువ్వు నడిచొస్తుంటే ఆ కారాల గింజల్నే నే కోడి పుంజల్లే
ఏరుకుంటానే నిన్ను ఏలుకుంటానే, కోరుకో ఏం కావాలో కోరుకో
ఆ. పసరైన పొగాచుట్టి – పల్లెవాటు పంచెగట్టి
కసరెక్కి కస్సుమంటూ కసా, పిసా హేయ్
కసా, పిసా నువ్వు కదిలొస్తుంటే, నీ రాకతో సోకు మారాకు వేస్తుంటే
ఇచ్చుకుంటాడే – ఇచ్చి పుచ్చుకుంటాలే, కోరుకో ఏం కావాలో కోరుకో
ఆ. మాగాణి చేనుకాడ – వాటేసీ నన్ను చూడ
కాటేసే కళ్ళతోన – కరా, కరా – హెయ్ కరా కరా నువ్వు నమిలేస్తుంటే

### గోరింటాకు  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు,సుశీల

ప. ఆ. కొమ్మ కొమ్మకో సన్నాయి – కోటిరాగాలు ఉన్నాయి ఏమిటీ మౌనం ఎందుకీ ధ్యానం
అ. కొమ్మ కొమ్మకో సన్నాయి కోటిరాగాలు ఉన్నాయి మనసులో ధ్యానం మాటలో మౌనం
చ. ఆ. మనసు మాట కందనివాడు మధురమైన పాటవుతుంది
అ. మధురమైన వేదనలోనే పాటకు పల్లవి పుడుతుంది ॥2
ఆ. పల్లవించు పడుచుదనం పరుచుకున్న మమతలు చూడు
అ. పసితనాల తొలివేకువలో ముసురుకున్న మబ్బులుచూడు ॥కొమ్మకొమ్మకో॥
చ. ఆ. కొంటెవయసు కోరికలాగ గోదారి ఉరకలు చూడు
అ. ఉరకలేక ఊగిసలాడే పడవకున్న బంధం చూడు ॥2
ఆ. ఒడ్డుతోనో నీటితోనో పడవ ముడిపడి వుండాలి
అ. ఎప్పుడేముడి ఎవరితో పడి ఈ పయనం సాగునోమరి
అందుకే మౌనం అందుకే ధ్యానం ॥కొమ్మకొమ్మకో॥

### కుమార్‌రాజా  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు

ప. అనురాగ దేవతనీవే...నా ఆమని...పులకింత నీవే...
నా నీడగ ఉండినీవే...నీ తోడుగ ఉండనీవే...ఉండిపోవే.... ॥అనురాగ దేవతనీవే॥
చ. ఏ నాటిదో ఈ అనుబంధం...ఎదచాలని మధురానందం...॥2
నే ఏడుజన్మలు ఎత్తితే...ఏడేడే జన్మలకు ఎదిగే బంధం...
ఇది వీడరాని బంధం...మమతానురాగ బంధం... ॥అనురాగ దేవతనీవే॥
చ. నను నన్నుగా ప్రేమించవే...నీ పాపగా లాలించవే ॥2

MOHANPUBLICATIONS.COM



నా దేవివై జీవించు...నా కోసమే జీవించు...
నీ దివ్య సుందరరూపమే... నాగుండె గుడిలో వెలిగేదీపం...
నా జీవితం నీ గీతం....మన సంగమం సంగీతం... ॥అనురాగ దేవతనీవే॥

### జానకిరాముడు  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు

ప. చిలకపచ్చతోటలో చిలిపికోయిలా తెలుగుపాట పాడవే తీయగా హాయిగా
కుకు కుకు కుకు కుకు కుకు కుకు ॥చిలక॥
చ. వలపులా పిలిచేపాట వరదలా పొంగేపాట ॥2॥
అరుదైన వరదయ్య బిరుదైన క్షేత్రయ్య గోపాలా
మువ్వగోపాలా అనిమురిసేటి తెలుగింటి పాట
కుకు కుకు కుకు కుకు కుకు కుకు ॥చిలక॥
చ. తెలుగులో తేనెల తేట వెతలలో వెన్నెల బాట రామయ్య భద్రుడై త్యాగయ్య బ్రహ్మమై
శ్రీరామా రారా రఘురామా అనిపిలిచేటి తెలుగింటి పాట
కు కు కుకు కుకు కుకు కుకు ॥చిలక॥

### కుమారరాజా  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు,సుశీల

ప. ఆ. ఆగాలి ఆగాలి ఈగాలి జోరు తగ్గాలి కాబోయే శ్రీవారు తమరింక కాలేదు మావాడు
అ. ఆగాలి ఆగాలి అమ్మాయిగారూ తగ్గాలి కాబోయే శ్రీమతిగారూ ఆగదింక ఈ గాలిజోరు
చ. అ. మాఘమాసందాకా ఆగలేను తాళికట్టేదాకా తాళలేను
మొహమాట పడకు నా మోహం పెంచకు
ఈ మోహం ఈదాహం మోయలేను కలలే కంటూ నిదురకాయలేను ॥ఆగాలి॥
చ. అ. కోమలాంగి నడకలు – కొండవాగు మెలికలు
ఆ నవ్వులు విరిసిన దిరిసెన పువ్వుల పకపకలు
ఆ. కోడె వయసు పిలుపులు – కోనచాటు వలపులు
ఆ చూపులు ఎగసిన సొగసరి గువ్వలు గుసగుసలు
అ. మంచు కరిగి పోతోంది ఎండవేడికి  ఆ. మనసు రగిలి పోతోంది కొండగాలికి॥ఆగాలి॥
చ. అ. మల్లెగాలి వీస్తుంటే మనసు నిలవదు చుక్క వెన్నెలొస్తుంటే పక్క కుదరదు
ఆ చూపు చూడకు – నా తాపం పెంచకు
ఆ తీపి ఈ తాపం ఓపలేను ఎదుటే ఉన్నా తెరలు తీయలేను ॥ఆగాలి॥

### జానకిరాముడు  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : సుశీల

ప. అ. నీచరణం కమలం మృదులం నా హృదయం పదిలం పదిలం ॥2
నీ పాదాలే రసవేదాలు నను కరిగించే నవనాదాలు
అవి నాలో ఉంచిన చాలు...ఏడేడు జన్మాలు ఆ॥నీచరణం॥ అ.॥నీచరణం॥
చ. అ. మువ్వలుపలికే మూగతనంలో మోమున మోహన రాగాలు
కన్నులుపలికే కలికితనంలో చూపులను సంధ్యారాగాలు ఆ॥మువ్వలు॥
ఆ. అంగ అంగమున అందచందములు ఒంపు ఒంపునా హంపి శిల్పములు ॥2
ఎదుటే నిలిచిన చాలు...ఆరు కాలాలూ... ఆ॥నీచరణం॥ అ॥నీచరణం॥
చ. అ. జతులే పలికే జాణతనంలో జారే పైటల కెరటాలు
శృతులే కలిపే రాగతనంలో పల్లవించి నా పరువాలు అ. ॥జతులే॥
ఆ. అడుగు అడుగునా రంగ వల్లికలు పెదవి అడుగునా రాగమాలికలు ॥2
ఎదురై నిలిచిన చాలూ....
అ. నీమౌన గీతాలూ.... అ. ॥నీచరణం॥ ఆ ॥నీ చరణం॥

### ముద్దుల కొడుకు  సంగీతం : కె.వి.మహదేవన్  గానం : బాలు,సుశీల

ప. అ. చిటపట చినుకుల మేళం...తడిపొడి తపనల తాళం
చిటపట చినుకుల మేళం...తడిపొడి తపనల తాళం
జోరు మీద మోగింది జోడు సన్నాయి మేళం... ॥2॥
అందమైన అనుభవాలకు ఇదే ఆది తాళం.. ॥2
చిటపట చినుకుల మేళం...తడిపొడి తపనల తాళం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. అ. వాన చినుకు కాటేస్తే...వయసు నిన్ను వాటేస్తే
వలపుటేరు పోటొస్తే..వరద గట్టు తెగుతుంటే॥2
ఆ. ముద్ద ముద్దుగా తడిసి ముద్దు ముద్దుగా కలిసి ॥2
ఇద్దరమూ ఒక్కదనం ఇచ్చి పుచ్చుకుంటుంటే
అ. తహ తహ తహ తహ తహ తహ తహ తహలో ॥2 ॥చిటపట॥
చ. అ. వడగళ్ళ వానలో వడగాలి దెబ్బలు మనసున్న కళ్ళకే మసకేసే మబ్బులు ॥2
ఆ. బిగిసే కౌగిళ్ళలో ఒకటే తబ్బిబ్బులు ॥2॥ వయసున్న వాళ్ళకే వల్లమాలిన జబ్బులు
అ. తహ తహ తహ తహ తహ తహ తహలో ॥చిటపట॥
చ. అ. చలిమంట్లై సెగపెడుతుంటే చెలి జంటై సగమౌతుంటే ॥2
మనకోసం ప్రతిమాసం మాఘమాసమై పోతుంటే
ఆ. మన ఇద్దరి మధ్యన ఏదో హద్దు వద్దు వద్దంటుంటే ॥2
ఈ వద్దుకు అర్థంమారి మన హద్దులు రద్దౌతుంటే ॥చిటపట॥

**ముద్దుల కొడుకు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. దగాలుచేసి దిగాలుపడ్డ దసరాబుల్లోడా సవాలుచేస్తా జవాబు చెప్పర సరదా చిన్నోడా
చిన్నోడా దసరాబుల్లోడా మనసునే కదిలించావు మమతలే వెలిగించావు
మనిషిలా ప్రేమించావు ప్రేమకై జీవించావు ఆరాధనే మరచీ అంతస్థులే వలచీ
ఆస్తిపరుల ముద్దులకొడుకై ఆదమరచి వున్నావా ? ఆత్మబలం విడిచావా ?
అ. లేదు లేదు మరచిపోలేదు – నెవర్...
అ. చిన్నోడా దసరా బుల్లోడా ॥2
చ. ఆ. బంగారు బాబుల ఆట బంగారు బొమ్మల వేట
అదృష్టవంతులు పాడే అల్లరి చిల్లరి వేలంపాట నీ ఆటపాటలలో నీ అడుగుజాడలలో
అందాల జాబిలి బతుకే అమావాస్య చేసావా సమాధి కట్టేశావా
అ. నేనా సమాధి కట్టానా – నో నో ॥చిన్నోడా॥
చ. అ. ఉన్నమాటకే ఉలికిపడి లేనిమనసునే తడుముకునే మోసగాడు ఒక మనిషేనా
అ. ఏమిటి ఎవర్ని గురించీ నువ్వనేది
ఆ. నిప్పులాంటిదీ నీగతం తప్పుతాగినా ఆరదు ఎంత దాచినా దాగదు నిన్ను దహించక తప్పదు
అ. స్టాపిట్ ఆ. తప్పదు అ. స్టాపిట్ ఆ. తప్పదు
అ. స్టాపిట్ ఆ. తప్పదు అ. ఐ సే స్టాపిట్ ॥చిన్నోడా॥

**ప్రేమమందిరం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ప్రేమమందిరం ఇదే ప్రేమమందిరం ॥2 నిరుపేదలు తలదాచుకునే నింగి కుటీరం
కలవారలు కలలుగనే పసిడి పంజరం ॥ప్రేమమందిరం॥
చ. ఆ. ఎనిమిది దిక్కుల నడుమ సంసారం ఎనభై నాలుగు లక్షల సంతానం ॥2
సప్తస్వర సంగీతం నవరసాల సాహిత్యం రంగరించుకున్నాదీ రంగుల వలయం॥2
అ. మనసంగమ నిలయం నవసాగరమథనం ఇది శాశ్వత ప్రణయం
సుందరం సుమధురం ప్రేమమందిరం
అ. నిరుపేదల తలదాచుకునే నింగి కుటీరం కలవారలు కలలుగనే పసిడి పంజరం
ప్రేమమందిరం ఇదే ప్రేమమందిరం ॥2
చ. అ. నీలో విన్నా వలపుల ఓంకారం నీలో కన్నా వెలుగుల ఆకారం ॥2
ఉదయారుణ మందారం హృదయేశ్వరి సిందూరం
కౌగిలిగా మెరిసిన కళ్యాణ మండపం ॥2॥
ఆ. రిసరిగ దరిదపా మపదపా మపదరిసగా ఉదయారుణ...
ఇది సృష్టికి ప్రాణం మనముక్తికి మూలం ఇది ఇలలోన స్వర్గం
సుందరం సుమధురం ప్రేమమందిరం... ఆ...నిరుపేదలు ॥ప్రేమమందిరం॥

**ప్రేమమందిరం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. చంద్రోదయం చంద్రోదయం మబ్బులు విడివడి మనసులు ముడిపడి
కన్నులు కలిసిన కార్తీకంలో కౌగిలి బిగిసిన ఏకాంతంలో



చంద్రోదయం చంద్రోదయం
ఆ. మబ్బులు విడివడి మనసులు ముడిపడి కన్నులు కలిసిన కార్తీకంలో కౌగిలి బిగిసిన ఏకాంతంలో
చంద్రోదయం అ. చంద్రోదయం
చ. అ. నీవు నేను కలిసే వేళ నింగి నేల తాళాలు
ఆ. కలసి అలసి సొలసేవేళ కడలి నదుల మేళాలు
అ. పూచిన పున్నాగ పూల సన్నాయి
ఆ. చూపులలో మూగ బాసలున్నాయి ॥2
అ. ఇద్దరి అలజడి ముద్దుల కలబడి నిద్దరలేచిన పొద్దులలో హద్దులు మరచిన ఏకాంతములో
ఆ. చంద్రోదయం చంద్రోదయం అ. ॥మబ్బులు॥ ఆ. ॥కన్నులు॥
చ. ఆ. చెరిసగమయ్యే కౌగిలిలో దిక్కులు కలిసిన తీరాలు
అ. కౌగిలిలో గల జాబిలితో చుక్కలుచూడని నేరాలు
ఆ. కన్నులు కాటుక చిలిపి ఉత్తరాలు
అ. పున్నమి వెన్నెల తగిలితే జ్వరాలు ॥2
ఆ. తూరుపు త్వరపడి పడమర స్థిరపడి విరవిరలాడిన విరి పాన్పులలో
అ. విరులా విరులౌ నిట్టూర్పులలో... ఇ. ॥మబ్బులు॥ ॥చంద్రోదయం॥

**సమాజానికి సవాల్** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. అ. నడిచే ఓ అందమా...పరుగె నీ పందెమా ??
పందుగంటి పడుచువాణ్ణి, ఎండకంటి చూపువాణ్ణి అంటుకోవు, జంటకావు పంతమా??॥నడిచే॥
ఆ. నడకే నా అందము.... పరుగే నీ కోసము..మల్లెపూల మనసుదాన్ని, వెన్నెలంటి చిన్నదాన్ని
అంటుకుంటె అంతులేని తాపము నడకే నా అందము...
చ. అ. నీ అడుగుల్లో హంసధ్వని రాగమున్నది అది నీకు నాకు ఏకతాళమైనది
ఆ. నీ పలుకుల్లో పడుచుదనం పల్లవైనది అది నాలో నీలో వలపు వెల్లువైనది
అ. చూపుల సుడిబడి...అడుగులు తడబడి...మనసులు ముడిపడితే అందము..రాగబంధము
అ. నడిచే ఓ అందమా...హ ...హా.. ఆ. నడకే నా అందము
చ. ఆ. నీ పిలుపుల్లో అష్టపదుల వలపులున్నవి...నవమోహన వేణువులై అవి పలుకుతున్నవి
అ. నీ చూపులలో వెన్నెల మునిమాపులున్నవి...అవి ఎండలలో విరిమల్లెల దండలైనవి.
ఆ. అడుగులు దూరమై...ఎడదలు చేరువై....
వయసులు గుడికడితే అందము...ప్రేమ బంధము ॥నడిచే॥

**సర్కస్ రాముడు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,వాణీజయరాం**

ప. అ. సూరీడు చుక్కెట్టుకుంది జాబిల్లి పువ్వెట్టుకుంది కడలి చీరగట్టి గోదారిపైటేసి
కదలి వస్తున్నాది భూదేవి ఆ భూదేవిలా వచ్చె నాదేవి
ఆ. సూరీడు చుక్కెట్టుకుంది జాబిల్లి పువ్వెట్టుకుంది కడలి చీరగట్టి గోదారిపైటేసి
కదలి వస్తున్నాది భూదేవి ఆ భూదేవిలా వచ్చె నీదేవి
చ. అ. ముద్దు ముద్దుకీ పొద్దు పొడవాలి ముద్దబంతీ పూలు పూయాలి
ఆ. ఎండా వానా కురిసిపోవాలి గుండెలో ఎన్నెల్లు మిగలాలి
అ. చుక్క మల్లెపూల పక్కమీదనేను మబ్బు చాటున నీకు మన సిచ్చుకోవాలి
ఆ. పెదవికి పెదవులే ప్రేమకు పెదవులై జీవనమధువులై అందినవేళ ॥సూరీడు॥
చ. అ. పువ్వు పువ్వునా నువ్వు నవ్వాలి ఆ. పూల రుతువునై నేను మిగలాలి
అ. పూల ఋతువు నూరేళ్ళు వుండాలి ఆ. పులకరింత వెయ్యేళ్ళు పండాలి
ఆ. పాలు పొంగే వయసు పట్టె మంచం మీద కొంగుచాటున వలపు గుడి కట్టు కోవాలి
అ. తనువుకు తనువుగా తనివే తీరగా మనసే మనువుగా కలిసేవేళ ॥సూరీడు॥

**చిలకజోస్యం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఎదలో మోహన లాహిరి...ఎదటే మోహన అల్లరి
ఈ అల్లరి పల్లవిలో మల్లెల పల్లకిలో ఊరేగేదెప్పుడో మరి ॥2
అ. ఎదలో మోహన లాహిరి ఎదటే మోహన సుందరి
ఈ అల్లరి పల్లవిగా ఇద్దరు ఒక్కరుగా పెనవేసుకుపోతే సరి ! ॥2

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. ఆ. చంద్రమోహనం ఆ వదనం చందన కలశం నయనం ॥2
ఆ చల్లని వెన్నెలలో వెచ్చని కౌగిలిలో నే కరిగేదెప్పుడో మరి
అ. చుక్కల నీడల వెన్నెల వాడల రమ్మని చూపుల
రాయని జాబుల రాతిరికొస్తే సరి..సరాసరి !
ఆ. ఎదలో మోహన లాహిరి...ఎదుటే మోహన అల్లరి
అ. ఈ అల్లరి పల్లవిగా...ఇద్దరు ఒక్కరుగా పెనవేసుకుపోతే ఆ. సరి!
చ. అ. నవ్యనందనం ఆ జవనం అమృతమధురం ఆ అధరం ॥2
ఆ నవ్వుల మత్తులలో మత్తుల మెత్తనలో నే ఒదిగేదెప్పుడో మరి! ఆ ఆ ఆ ఆ
ఆ. దిక్కుల చాటుగా దేవుని తోడుగా మక్కువ పందిట చిక్కని సందిట ॥2
ఒక్కటి అయితే సరి...సరే సరి !
అ. ఎదలో మోహన లాహిరి...ఎదుటే మోహన సుందరి
ఇ. ఈ అల్లరి పల్లవిగా ఇద్దరు ఒక్కరుగా పెనవేసుకుపోతే సరి !

**రాజాధిరాజు** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : సుశీల**

ప. కొత్తా దేవుడండీ కొంగొత్తా దేవుడండీ ॥2
ఇతడే దిక్కని మొక్కని వాడికి దిక్కు మొక్కు లేదండండి ॥2
బాబూ రాండీ రాండీ శిశువా ॥కొత్తాదేవుడండీ॥
చ. నేలకు సొరగం దించాదండి దించిన సొరగం పంచాదండీ
నెత్తిన చేతులు పెడతాడండీ నెత్తినెట్టుకొని ఊరేగండి ॥2
బాబూ రాండి రాండి ....శిశువా ॥కొత్తాదేవుడండీ॥
చ. అందర్ని రక్షించేస్తాం అందాలన్ని రాసిచ్చేస్తాం
శృంగారంలో ముంచీ తేల్చి బంగారంలో పాతేయిస్తాం
వీడే మీకు సమస్త వీడికే మీ నమస్తా
దుష్టరక్షణం శిష్టరక్షణం చేసేయ్..చేసేయ్ ॥కొత్తాదేవుడండీ॥
చ. అప్పులు గొప్పగ చెయ్యొచ్చండి అసలుకు ఎసరే పెట్టొచ్చండి
పీపాలెన్నొ తాగొచ్చండి...పాపాలెన్నొ చెయ్యొచ్చండి
పాతదేవుడు పట్టిన తప్పులు ఒప్పుల కుప్పలు చేస్తాడండి
కొత్తదేవుని కొలిచినవారికి కొక్కొక్కో కొదవే లేదండి ॥కొత్తాదేవుడండీ॥

**సీతారామకళ్యాణం** **సంగీతం : కె.వి.మహదేవన్** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఏమిని పాడను ఏమనిపాడ రెండు మనసుల మౌనగీతం
అ. ఏదని చెప్పను నాలుగు పెదవుల ఏకతాళం
అ. అది చెపుతున్నప్పుడు లయ పుడుతున్నప్పుడు
ఆ. నా గుండెల్లో చప్పుడే ప్రేమా...నీ పెదవుల్లో చప్పుడే ముద్దూ అ॥ఏమని॥ ఆ॥అది॥
చ. ఆ. వయసొచ్చిన మర్నాడే మనసిస్తుంది మనసిచ్చీ ఇవ్వగానే కథ మొదలౌతుంది ॥2
అ. నిదరన్నది కంటికి రాక కుదురన్నది వంటికి లేక ॥2
ఆ. ఆకలిగా దాహంగా కౌగిలిగా మోహంగా ముద్దు ప్రపంచమని బ్రతిమాలుకునే
నమస్కార బాణం అదే మొదటి చుంబనం ఆ. ఏమని॥ అ. ॥ఏదని॥
చ. అ. తొలిచూపే వలపులతో శ్రీకారం కలవరింతలయ్యే ఒక కమ్మనిగానం ॥2
నడిరాతిరి ముగ్గులుపెట్టి తెలవారని పొద్దులుదాటి ॥2
ఆ. ఎండనకా వాననకా రేయనగా పగలనకా
అ. పులకరించగా పలకరించినా మల్లెపూల బాణం.. అదే వలపు వందనం అ.॥ఏమని॥అ. ॥ఏదని॥

**శ్రీమద్విరాటపర్వం** **సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి** **గానం : ఎమ్.బాలమురళీకృష్ణ**

ప. జీవితమే కృష్ణసంగీతమూ సరిసరి నటనలు స్వరమధురిమలు
అంతరంగాన ఊగే రస తరంగాల తేలే యమునానదీ నగరికా నాట్యగీతము ॥2
చ. నందుని నట్టింటి కరిలేగదూడ కాళిందిలో కేళిగా పాము తలనాడ
గోకులమదిచూడ గోప బాలకులాడ అది విన్న ఇల్లాలు యశోదమ్మ అల్లాడ
ఆనంద తాండవమాడిన నంద నందనుని శ్రీపాదయుగళ శ్రీ పారిజాత సుమదళాల



పరిమళంలా పరవశించే... ॥జీవితమే॥
చ. వెన్నెల రుచికన్నా ॥2॥ మన్నుల చవి మిన్నా అన్నన్నా ఇదియేమి అల్లరిరా అన్నా
తెరచిన తననోట తరచిచూచిన కంట ఏడేడు భువనాలు కనిపించెనంట
ఆబాల గోపాల మదికని ఆ బాలగోపాల దేవుని
పదములను కథలువిన్న ఎదలు పొంగి యమునలైన ॥జీవితమే॥

**చండీప్రియ** **సంగీతం : ఆదినారాయణరావు.సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఓప్రియా... ఆ. ప్రియా....
అ. చండీ ప్రియా... ఆ. ప్రియా...
అ. తొలి గిలిగింతలు కలిగించిందా..నా ప్రేమలేఖ...నడిచే చంద్రలేఖ..
ఆ. ఓ ప్రియా... అ. ప్రియా..
ఆ. చండీ ప్రియా.. అ. ప్రియా..
ఆ. తొలి గిలిగింతలు కలిగించిందీ...నీ ప్రేమలేఖ...నిలిచే చంద్రలేఖ...
చ. ఆ. మనసులో ప్రతి మలుపులో నిను మలుచుకున్నానులే
కలతలో మధువనులలో నీ పిలుపు విన్నానులే ॥2
అ. ఆ చెలియ రూపాన చేరుకున్నావు...పలికే రాగరేఖా...
ఆ. కలా... ఆ. నిజం... అ. నిజం ఆ. ఊఁ ॥ఓప్రియా॥
చ. ఆ. ఎవ్వతె నింగెవ్వతే ఒలికించుతావు వగలు ఏమిటే కథ ఏమిటే కురిపించుతావు సుధలు
ఆశను జీవితాశను నే చెదిరితే విషాదం చండిని అపరచండిని నన్ను కదిపితే ప్రమాదం...
అ. ఆ...నీవు నాకైపు రావు నావైపు అయ్యో ఏమిరాత
అ. అటూ... ఆ.. ఇటు..... అ. ఎటు ఆ. ఇటు.....॥ఓప్రియా॥

**కురుక్షేత్రం** **సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **గానం : బాలు,సుశీల**

ప. అ. అలకల కులుకుల అలివేణీ ప్రియ భామామణి సత్యభామామణి ॥2
తగువులతోనే సగమైపోతే నగవులెన్నడే విరిబోణీ ॥అలకల॥
చ. ఆ. చినదానను వలచినదానను ॥2॥ విరజాజను రాగరస వీణను
సరసాలలో మరుల చెరసాలలో నినుబంధించి లాలించగల దానను
నీ దానను నేను నీ దానను
అ. ఔనులే లేదు నీకన్న జాణ ఔనౌనులే లేదు నీ కన్న జాణ శృతిలేని మితిలేని రాగాలవీణ
సిరులున్న చినదానికా...హవ్వ ఇంక నను వేడగానేల సాత్రాజితీ..సాత్రాజితీ...
చ. ఆ. నగవులతోనే మగువల గెలిచిన నగధారీ నటసూత్రధారి లాలనలో ఆలాపనలో ॥2
చ. అ. అలుకలకైనా ఉన్నది హద్దు చిలుకల కొలికి కలయిక ముద్దు ఆ పారిజాతాల పరిమళమో
అ. ఏ ప్రేమగీతాల పరవశమో ఆ. ఊగింది మనసే అనురాగ నౌక
అ. సాగిందిలే అభినవ రాసలీల ॥అలకల॥

**దేవదాసు మళ్ళీపుట్టాడు** **సంగీతం : ఎస్ రాజేశ్వరరావు** **గానం : బాలు & కోరస్**

ప. దిక్కులు కలిసే సమయం ఇది సూర్యుడు చూడని ఉదయం
ఆ దేవుడు ఆడే చదరంగంలో ఇది జీవుడు పొందిన తొలివిజయం
చ. అనురాగానికి అంతిమ విజయం ఇది ప్రకృతి ఎరుగని ప్రళయం
ఒక పార్వతి కోరిన ప్రణయం ఆకాశానికి ఆవేశానికి
సముద్రానికి సంతోషానికి అవధులు చెరిగిన సమయం
దివి భువి ఒకటై నరుడే సురుడై అమరుడైనదీ అభ్యుదయం
జనన మరణముల తమఃకిరణముల సృష్టి విలయముల సంగమ సమయం ॥దిక్కులు కలిసే॥
చ. గగన వీణలో మెరుపుతీగ కళ్యాణి రాగములు మీటగా
మత్తకోకిలల మధుర గాత్రములు మంగళ ధ్వనులు పాడగా
పూల ఋతువుపొద్దులనద్ది పారాణి దిద్ది పులకించగా
ప్రకృతి అందాలు పందిళ్ళుగా జలదనాదాలు మద్దెళ్ళుగా
తనువులు చాలని ప్రేమకు ఈ మనసులే మూడు ముళ్ళుగా
జరుగనున్నదీ ధరిత్రి ఎరుగని చరిత్రకందని కళ్యాణం
సమాధి కట్టిన ప్రేమకు ఉగాది ఉదయం నేడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరణించిన మనిషికి మరోజన్మ ఈనాడు ॥దిక్కులు కలిసే సమయం॥

**దేవదాసు మళ్ళీపుట్టాడు సంగీతం : ఎస్.రాజేశ్వరరావు గానం : రామకృష్ణ,సుశీల**

ప. ఆ. దోసిట సిరిసిరి మల్లెలతో వాకిటి నిలిచిన వలపులలో
స్వాగతమన్నది నా హృదయం సుప్రభాతమే నీ హృదయం
కడలి నది సరాగాలే కలిసే మన అనురాగాలు
తొలిపూజ చేసిన మల్లికలే మరుజన్మ నోచిన అల్లికలు
చ. అ. కలికి నెన్నుదుటిపై కాశ్మీర తిలకాలు కన్యాకుమారికీ కాంతిరేఖ
ఎదను విచ్చినవేళ ఏరువాక శిలకు చైతన్యాలు శిల్ప సౌందర్యాలు
శృంగార కవితకీ చిలిపి టీక ॥దోసిట॥
ఆ. చెలిమి శత వసంతాలై వెలిసే మన అనుబంధాలు
ఒకనాటి కలలో మెలుకువలే ఈనాటి కౌగిలి కలయికలు
చ. అ. నడుమన్నదే మాయపిడివాదమై నీవు నడిచి వచ్చిన సోకు నన్ను సోక
ఉలికిపడి లేచి నీకున్న ఉలుకు చూచి ఉలుకు ఉలుకున పొలమారు తళుకుజూచి
మూగ తీగలు రాగాలు ముద్దులాడ పాడుకుంటాను వీణనై పడుచుపాట ॥దోసిట॥

**మేఘసందేశం సంగీతం : రమేష్‌నాయుడు గానం : కె.జె.ఏసుదాస్**

ప. ఆకాశదేశాన ఆషాఢమాసాన మెరిసేటి ఓ మేఘమా మెరిసేటి ఓ మేఘమా
విరహమో దాహమో విడలేని మోహమో వినిపించు నా చెలికి మేఘసందేశం మేఘసందేశం
చ. వానకారు కోయిలనై తెల్లవారి వెన్నెలనై ॥2
ఈ ఎడారి దారులలో ఎడద నేను పరిచానని కడిమివోలె నిలిచానని
ఉరమని తరమని ఊసులతో ఉలిపిరి చినుకుల బాసలతో
విన్నవించు నా చెలికి విన్న వేదనా నా విరహ వేదనా
ఆకాశ దేశాన ఆషాఢమాసాన మెరిసేటి ఓ మేఘమా మెరిసేటి ఓ మేఘమా ॥ఆకాశ
చ. రాలుపూల తేనియకై రాతిపూల తుమ్మెదనై ॥2
ఈ నిశీధినీడలలో నివురులాగ మిగిలానని శిధిలజీవినైనానని
తొలకరి మెరుపుల లేఖలతో రుధిరభాష్ప జలధారలతో
విన్నవించు నా చెలికి మనోవేదనా నా మరణయాతనా ॥ఆకాశ ॥

**మేఘసందేశం సంగీతం : రమేష్‌నాయుడు గానం : పి.సుశీల**

ప. నిన్నటిదాకా శిలనైనా నీ పదము సోకి నే గౌతమినైనా
నిన్నటిదాకా శిలనైనా నీ మమతావేశపు వెల్లువలో
గోదారి గంగనై పొంగుతు ఉన్నా... ॥నిన్నటిదాకా॥
చ. సరస సరాగాల సుమరరాణిని స్వరససంగీతాల సారంగిణి
మువ్వ మువ్వకు ముద్దు మురిపాలు పలుక ॥2
మువ్వంపు నటనాల మాతంగిని
కైలాసశిఖరాగ్ర శైలూషికా నాట్యడోలలూగేవేళ రావేలనన్నేల... ॥నిన్నటిదాకా॥
చ. నిన్నే ఆరాధించు నీదానిని ప్రేమ ప్రాణాలైన ప్రియురాలినీ
పువ్వు పువ్వుకు నవ్వు మురిపాలు చిలికే ॥2
చిరునవ్వులో నేను మరుమల్లిని
శల్యప్రపంచాల సౌందర్యదీపాలు చెంత వెలిగేవేళ ఈ చింత నీకేల... ॥నిన్నటిదాకా॥

**మేఘసందేశం సంగీతం : రమేష్‌నాయుడు గానం : కె.జె.ఏసుదాస్**

అ. నవరస సుమమాలికా నా జీవనాధార నవరాగ మాలికా
చ. త్యాగయ్య క్షేత్రయ్య అన్నమయ్యా తెలుగింటిలోన వెలిగించిన
నాద సుధామయ దీపికా ॥నవరస॥
చ. అందాలు అలలైన మందాకిని మందార మకరంద రసవాహిని
ఆమె చరణాలు అరుణ కిరణాలు ఆమె నయనాలు నీలగగనాలు
ఆ జవ్వనాలు నాకు దొరికిన నైరుతి రుతుపవనాలు
ఆ చిరునవ్వు లేత నెలవంక దిగివచ్చెనేమో ఇలవంక ॥నవరస॥



చ. శృంగార రసరాగ కల్లోలిని కార్తీక పూర్ణేందు కల్హారిని
ఆమె అధరాలు ప్రణయ మధురాలు ఆమె చలనాలు శిల్పగమనాలు
ఆ దర్శనాలు నా జన్మకు మిగిలిన సుందర సుఖ తరుణాలు
ఆ కనుచూపు నాకు కడదాక పిలుపైన లేని ప్రియలేఖ... ॥నవరస॥

**మేఘసందేశం సంగీతం : రమేష్‌నాయుడు గానం : డా॥మంగళంపల్లి**

ఆలా. ఆ..ఆ..ఆ..ఆ...ఆ....గమదనిసని...ప...మ..నిరిగమ.
రిగనిరిస...మమగ గగ దపదమ...గనిదనిదప...
మదని సనిదనిద నిదప సనిదపమ.....
నిదని దపమ నిదని గమదని సని పమ రిగ.....
ప. పాడనా వాణి కళ్యాణిగా ...పాడనా వాణి కళ్యాణిగా
వరరాణి పాదాల పారాణిగా ॥2॥ నా పూజకు శార్వాణిగా
నా భాషకు గీర్వాణిగా శరీర పంజర శరప్రపంచ
మధురగాన సురవాణిగా...ఆ...ఆ.... ॥పాడనా వాణి॥
చ. తనువణువణువును తంబుర నాదము...
నవనాడుల శృతిచేయగా...ఎద మృదంగమై
తాళ లయ గతులు...గమకములకు జత గూడగా...
అక్షర దీపారాధనలో...స్వర లక్షణ హారతులీయగా.... ॥2॥
తరంతరము నిరంతరము...గానాభిషేక మొనరించి తరించగా ॥పాడనావాణి॥
చ. స్వరముఖరిత నిర్ఝరులు లహరులై... దేవి పాదములు కడుగగా
లయవిచలిత గగనములు మేఘములు తానములే చేయించగా
సంగీతామృత సేవనలే నిజసాహిత్యాభి నివేశములై
తరంతరం నిరంతరం జీవాభిషేకమొనరించి తరించగా ॥పాడనావాణి॥

**శ్రీవారి శోభనం సంగీతం : రమేష్‌నాయుడు గానం : జానకి**

ప. ఆ. అలకపానుపు ఎక్కనేల చిలిపి గోరింకా అలుక చాలింకా
బామ్మ. నాకు అలకేంటే నీ మొఖం ఊరుకో.. ॥అలకపానుపు॥
శీతాకాలం సాయంకాలం శీతాకాలం సాయంకాలం
అటు అలిగిపోయేవేళా చలి కొరికించంపేవేళా
బామ్మ. నన్నొదిలేయవే తల్లీ లోపలికి పోతా... ॥అలకపానుపు॥
చ. ఆ. రామ రామ శబరి బామ్మ నిద్దరేపోదూ..
బామ్మ. నువ్విట్టా ఇంతగొంతేసుకు పాడితే నిద్దరెట్టా పడుతుందే
ఆ. రాతిరంతా చందమామ నిదుపోనీదు కంటికబురా పంపలేను ఇంటిగడపా దాటలేను
ఆ దోరనవ్వు దాచకే నా నేరమింక ఎంచకే ॥2॥ ॥అలకపానుపు॥
చ. ఆ. రాసివున్న నొసటిగీత చెరుపనేలేరు రాయని ఈ నుదుటిరాత రాయనే లేరు
బామ్మ. ఆ రాతే రాసుంటే ఇంట్లోనే వెచ్చగా నిదురబోయేదాన్నికదా
ఆ. రాసిఉన్నా...వచ్చినా మహరాజు నీవు నచ్చితే మహరాణి నేను
ఆ మాట ఏదో తెలిపితే నీ నోటి ముత్యం రాలునా
బామ్మ. అలకపానుపు నల్లి బాధ పిల్ల చిలకమ్మ అల్లరాపమ్మ
శీతాకాలం సాయంకాలం శీతాకాలం సాయంకాలం నను చంపకే తల్లీ జోకొట్టకేగిల్లి॥అలకపానుపు॥

**కళ్యాణి సంగీతం : రమేష్‌నాయుడు గానం : బాలు, సుశీల**

ప.కో. నీ పమపా....
అ. నీ పలుకే త్యాగరాయకీర్తన నీ నడకే క్షేత్రయ పదనర్తన ॥2
ఆ. నీ పిలుపే జయదేవుని గీతిక నీ వలపే కాళిదాస కవితాలహరికా
చ. అ. నీవు నన్ను కలుసుకున్న క్షణంలో తుంగభద్ర కృష్ణతో కలసింది ॥2
ఆ. నేను నీ కౌగిలిలో కరిగిన సుముహూర్తంలో ఆ కృష్ణవేణి సాగరాన వెలిసింది...
అ. అలనాటి నీ ఒంపుసొంపులన్నీ హంపిలో శిల్పాలై అజంతా చిత్రాలై
భారత భారతికే హారతి పడుతున్నవి సుమహారతి పడుతున్నవి ॥నీ పలుకే॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. ఆ. నీతో నేనడిచిన ఏడడుగులే సంగీతంలో పలికే సప్తస్వరాలు
ఆ. నీలో తొలికలయికలో విరిసిన రసభావాలే సాహిత్యంలో సాటిలేని కావ్యాలు ॥2
అ. ఈనాటి నీవన్నె చిన్నెలన్నీ మరులలో మల్లియలై మరునికే మల్లియలై
జీవన బృందావనిలో ఆ మనులవుతున్నవి సౌదామినులవుతున్నవి ॥నీ పలుకే॥

**కళ్యాణి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఆకాశంలో హాయిగా - రాగంతీసే కోయిలా
జీవనరాగం విడిచావా - కళ్యాణ రాగమె మరిచావా
అ. ఆకాశంలో హాయిగా - రాగంతీసే కోయిలా
జీవనరాగం చదివాను - కల్యాణి కోసమే నిలిచాను ॥ఆకాశంలో॥
చ. ఆ. ఏ ఏ వాడల తిరిగావూ-ఏ వసంతాల గడిపావు
ఈ ఉగాదిలో ఈ ఉషస్సులో ఏ రాగం వినిపిస్తావో
ఏ రసాలు కురిపిస్తావో..ఏ రసాలు కురిపిస్తావో
అ. ఎడారి దారులు వెతికాను..ఎండమావినై బతికానూ
బ్రతుకుదారిలో బాటసారినై - విసిగి వేసారి వచ్చాను
విసిగి వేసారి వచ్చాను ॥ఆకాశంలో॥
చ. ఆ. కన్నులు పొంగెను కావేరి - గొంతున పలికెను సావేరి
అ. ఈ నిశీధిలో ఈ నిరాశలో రగిలే హృదయం నా రాగం
రాదా ఉదయం నాకోసం
ఆ. మండేవేసవి ఎండలలోనే - మల్లెలు విరిసేది గుండెలు పగిలే వేదనలోనే
మనసులు కలిసేది మమతలు తెలిసేది
అ. మురళి నేనుగా ఆ. రవళి నేనుగా
అ. కడలి నేనుగా ఆ. నదిని నేనుగా
ఇ. సంక్రమించని ప్రాణమై సంగమించని గానమై
నీ ప్రాణంలో ప్రాణమై ॥ఆకాశం॥

**ముద్దమందారం** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. మందారం ముద్ద మందారం...మందారం ముద్ద మందారం
ముద్దుకే ముద్దొచ్చే మువ్వకే నవ్వొచ్చే
ముద్దుకే ముద్దొచ్చే మందారం మువ్వల్లే నవ్వింది సింగారం
ముద్ద మందారం ముగ్ధ శృంగారం ॥ముద్దుకే॥
చ. అడుగులా అష్టపదులా నడకలా జీవనదులా పరువాలె పరవళ్ళు పరికిణీ కుచ్చిళ్ళు
విరివాలు జడకుచ్చు సందళ్లు కన్నెపిల్లా కాదు కడలి కాణాచి
కలువ కన్నుల కలలు దోబూచి ॥ముద్దుకే॥
చ. పలుకులా రామచిలకలా అలకలా ప్రేమ మొలకలా
మలిసంజ వెలుగుల్లో నారింజ రంగుల్లో కురిసేటి పరువాల వడగళ్ళు
మల్లెపూవా కాదు మరుల మాగాణి బంతిపూవా కాదు పసుపుపారాణి ॥ముద్దుకే॥

**ముద్దమందారం** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు, జానకి**

ప. అ. అలివేణీ...ఆణిముత్యమా నీ కంట నీటి ముత్యమా
ఆవిరి చిగురో యిది ఊపిరి కబురో
స్వాతివాన లేత ఎండలో జాలి నవ్వు జాజి రెండలో
ఆ. అలివేణీ...ఆణిముత్యమా నా పరువాల ప్రాణ ముత్యమా
జాబిలి చలవో యిది వెన్నెల కొలువో స్వాతివాన లేత ఎండలో
జాజిమల్లె పూల గుండెలో ॥అలివేణీ॥
చ. అ. కుదురైన బొమ్మకి కులుకుమల్లె రెమ్మకి నుదుట ముద్దుపెట్టనా బొట్టుగా ఆ.వద్దంటే ముద్దుగ
అ. అందాల అమ్మకి కుందనాల కొమ్మకి అడుగు మడుగులొత్తన మెత్తగా



ఆ. ఔనంటే తప్పుగా ॥అలివేణీ॥
చ. అ. కుదురులేని ప్రేమకి పొన్నచెట్టు నీడకి పొగడదండలల్లుకోన మెత్తగా
ఆ. పులకింతలు పూజగా
ఆ. తొలి జన్మల నోముకి దోరనవ్వు సామికి చెలిమి నేనై ఉండిపోనా చల్లగా
అ. మరుమల్లెల చల్లగా ॥అలివేణీ॥

**ముద్దమందారం** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. అ. నీలాలు కారేనా కాలాలు మారేనా
నీ జాలి నే పంచుకోనా నీలాలి నే పాడలేనా
జాజిపూచే వేళ జాబిల్లివేళ పూలడోల నేను కానా
చ. అ. సూరీడు నెలరేడు సిరిగల దొరలే కాదులే
పూరి గుడిసెల్లో పేదమనసుల్లో వెలిగేటి దీపాలివే
ఆ నింగి ఈ నేల కలవారి సిరిలేనులే
కలమిలేముల్లో కరిగె ప్రేమలో నిరుపేద లోగిళ్ళులే ॥నీలాలు॥
చ. ఆ. ఈగాలిలో తేలి వెతలన్ని మరిచే వేళలో కలికి వెన్నెలలో తెలవారి పోవాలిలే
ఆ తారలో తేలి తళతళ మెరిసే రేయిలో ఒడిలో నువ్వుంటే ఒదిగిపోతుంటే
కడతేరి పోవాలిలే ॥నీలాలు॥

**ఆనందభైరవి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,జానకి**

ప. అ. పిలిచిన మురళికి వలచిన మువ్వకి
ఎదలో ఒకటే రాగం అది ఆనందభైరవి రాగం
ఆ. మురిసిన మురళికి మెరిసిన మువ్వకి
ఎదలో ప్రేమపరాగం మది ఆనందభైరవ రాగం
చ. ఆ. కులికే మువ్వల అలికిడి వింటే కళలే నిద్దురలేచే
ఆ. మనసే మురళీ ఆలాపనలో మధురానగరిగ తోచె
అ. యమునానదిలా పొందినది స్వరమేవరమై సంగమమై ॥పిలిచిన॥
చ. అ. ఎవరీ గోపిక పదలయ వింటే ఎదలో అందియ మ్రోగె
ఆ. పదమే పథమై మదిలో ఉంటే ప్రణయాలాపన సాగే
అ. హృదయం లయమైపోయినదీ లయలే ప్రియమై జీవితమై ॥పిలిచిన॥

**ఆనందభైరవి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

న. రా..రా..రా..రాగమై నా..నా...నా...నాదమై
సంగీతము నేనై వేణువూదగా నృత్యానివి నీవై ప్రాణదాతగా ॥2
చ. వెదురునైన నాలోనిదులేచిన వాయువై
ఎదకు పోసిన ఆయువై నా గుండియ నీ అందియగా
నా గుండియ నీకే అందీయగా - కంకణ నిక్వణ ఉలుకులు కులుకులు
కలిత చలిత కళ్యాణిరాగమై కదలిరాగదే భైరవి నటభైరవి ఆనందభైరవి... ॥రారా॥
చ. వేణువైన నాలో వేసవిగాలుల వెల్లువై ఊపిరి పాటకు పల్లవై భగ్నహృదయమే గాత్రముగా
అగ్నిహోత్రమే నేత్రముగా దర్శనమివ్వవే స్పర్శకు అందవే దివ్యదీధితులతో దీపకమై
తరలిరాగదే భైరవి నటభైరవి ఆనందభైరవి ॥రారా॥
చ. నా హృదయనేత్రి సుగాత్రి
మద్గాత్రి ముఖ సముద్భూతగానాహ్వాన చరణచారణ
నాట్యవర్తి సవిత్రీ ఫాలనేత్ర ప్రభూతాగ్ని హోత్రములోన
పాపసంచయమెల్ల హవ్యమై ఆజన్మ తపమునకు ఈ జన్మ
జపమునకు గాయత్రివై కదలిరావే సాంధ్యదీపమా ఇదే
నయన దీపారాధన హృదయ పూర్వావాహన ఉదయరాగాలాపన
భైరవి నటభైరవి ఆనందభైరవి రావే రావేరావే...

**ఆనందభైరవి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. చైత్రము కుసుమాంజలీ...చైత్రము కుసుమాంజలీ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వసంత పంచము స్వరమున ప్రౌఢకోకిలలు ॥2॥
నిగగగమ పదనిమపగ పలికే మకరందాల అమృతవర్షిణీ ॥పంచము॥
చ. వేసవిలో అగ్నిపత్రాలురాల్చి విరహిణి నిట్టూర్పులా కొంతసాగి॥2
జలద నినాదాలపలుకు మృదంగాల ॥2॥ వాసుక జలకన్యలా తేలి ఆడి
నర్తనకి కీర్తనకి నాట్యకళా హారతికి ॥చైత్రము॥
చ. శయ్యలతో కొత్త వయ్యార మొలికే శరదృతు కావేరీలా తీగసాగి ॥2॥
గగ పదనిమసగస హిమజలపాతాల సుమశర బాణాల
మరువనికి మర్యాదలే చేసిచేసి
చలి రుతువే సరిగమలో నాదసుధా మధువనికి ॥చైత్రము॥

**ఆనందభైరవి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. అ. సుడిగాలిలోన దీపం కొడిగట్టిపోతే మాయం వినకుంటే ఇంతేరా విష్ణుమాయ ఓ....
ఆ. సుడిగాలిలో దీపం కొడిగట్టిపోతే మాయం దయచూసి కాపాడుదైవరాయ ఓ... ॥సుడిగాలి॥
చ. అ. మట్టిమీద పుట్టేవాడు మట్టిలోన కలిసేవాడు
పొట్టసేత పట్టందే ఓరయ్యో గిట్టుబాటు కాదీ బతుకు
వినరయ్యో గిట్టుబాటుకాదీ బతుకు వినరయ్యో ॥సుడిగాలి॥
చ. అ. గుడ్డుకన్ను తెరిచేనాడు రెక్కలొచ్చి ఎగిరేనాడు
జోలిబట్టి అడగందే ఓలమ్మో కట్టెమీద సామి బతుకు
వినవమ్మో కట్టెమీద సామీ బతుకు వినవమ్మో ॥సుడిగాలి॥

**శివరంజని** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,సుశీల**

ప. అ. నవమినాటి వెన్నెల నేను దశమినాటి జాబిలి నీవు
కలుసుకున్న ప్రతిరేయీ కార్తీకపున్నమి రేయి ॥నవమినాటి॥
చ. ఆ. నీ వయసే వసంతఋతువై నీ మనసే జీవనమధువై ॥2
అ. నీ పెదవే నా పల్లవిగా నీ నగవే సిగమల్లికగా
కో. చెరిసగమై ఏ సగమేదో మరచిన మన తొలికలయికలో ॥నవమినాటి॥
చ. ఆ. నీ ఒడిలో వలపును నేనై – నీ గుడిలో వెలుగే నేనై
అ. అందాలే నీ హారతిగా – అందించే నా పార్వతిగా
కో. మనమొకటై రసజగమేలే సరస మధుర సంగమ గీతికలో ॥నవమినాటి॥

**శ్రీవారికి ప్రేమలేఖ** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : జానకి**

సాకీ. ఆ. శ్రీమన్ మహారాజ మార్తాంతేజ ప్రియానంద భోజా
మీ శ్రీ చరణాంభోజములకు ప్రేమతో నమస్కరించి
మిము వరించి మీ గురించి ఎన్నో కలలుగన్న కన్నెబంగారు
భయముతో భక్తితో అనురక్తితో శాయంగల విన్నపములు
సంధ్యారాగం చంద్రహారతి పడుతున్నవేళ మసక చీకటి
మధ్యమాపతి పాడుకున్నవేళ ఓ శుభ ముహూర్తాన
ప. తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు
కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు ఎన్నెన్నో కథలు
జో అచ్యుతానంద జో జో ముకుందా లాలి పరమానంద రామగోవిందా జోజో
నిదురపోని కనుపాపలకు జోలపాడలేక ఈలవేసి చంపుతున్న ఈడు నాపలేక
ఇన్నాళ్ళకు రాస్తున్నా ప్రేమలేఖ
చ. ఏ తండ్రి కుమారులో తెలియదుగాని ఎంతటి సుకుమారులో తెలుసునాకు
ఎంతటి మగధీరులో తెలియలేనుగాని నామనసును దోచిన చోరులు మీరు
వలచి వచ్చిన వనితకు చులకన చేయక తప్పులుంటె మన్నించి
ఒప్పులుగా భావించి చప్పున బదులివ్వండి ॥తొలిసారి॥
చ. తలలోన తురుముకున్న తుంటరి మల్లె తలపులతో
ఎన్నెన్నో మంటలురేపే హ అబ్బా సూర్యుడిచుట్టు
తిరిగే భూమికిమల్లే నా ఓర్పుల నిట్టూర్పుకు జాబిలివాడే
నీ జతనే కోరుకుని లతలాగా అల్లుకొని నాకు మీరు మనసిస్తే



ఇచ్చినట్లు మాటిస్తే ఇప్పుడే బదులివ్వండి ॥2॥ ॥తొలిసారి॥

**శ్రీవారికి ప్రేమలేఖ** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : జానకి**

ప. మనసా తుళ్ళిపడకే అతిగా ఆశపడకే అతనికి నీవు నచ్చావో లేదో
ఆ శుభఘడియ వచ్చేనో రాదో తొందరపడితే అలుసే మనసా తెలుసా ॥మనసా॥
చ. ఏమంత అందాలు కలవని వస్తాడు నిన్నువలచి
ఏమంత సిరి ఉంది నీకని మురిసేను నిన్నుతలచి
చదువా పదవా ఏముంది నీకు తళుకు కులుకు ఏదమ్మా
నీకు శృతి మించకే నీవు మనసా ॥మనసా॥
చ. ఏ నోము నోచావు నీవని దొరికేను ఆ ప్రేమ ఫలము
ఏ దేవుడిచ్చాడు నీకని అరుదైన అంత వరమూ
మనసా వినవే మహ అందగాడూ తనుగా జతగా మనకందిరాడు
కలలాపనే కన్నెమనసా ॥మనసా॥

**శ్రీవారికి ప్రేమలేఖ** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు, జానకి**

ప. అ. లిపిలేని కంటిబాస తెలిపింది చిలిపి ఆశ
నీ కన్నుల కాటుక రేఖలలోని సొగసుల కవితా లేఖలలో
ఇలా ఇలా చదవనీ నీ లేఖని ప్రణయలేఖ
ఆ. బదులైన లేని లేఖ బ్రతుకైన ప్రేమలేఖ
నీ గీట బిగిసిన శాసనాలలో నీ కవితలునేర్పిన ప్రాసలలో
ఇలా ఇలా రాయనీ నీ లేఖనీ ప్రణయ లేఖనీ
చ. ఆ. అమావాస్య నిశిలో కోటి తారలున్న ఆకాశం
వెలుగుతోంది వేదన తానై విదియనాటి జాబిలికోసం
ఆ. వెలుగునీడ లెన్నున్నా వెలగలేని ఆకాశం
వెలుగుతు ఉంది వెన్నెల తానై ఒక్కనాటి వెన్నెల కోసం అ॥లిపిలేని॥ఆ॥బ్రతుకైన॥
అ. అక్షరాల నీడలలో నీ జాడలుచూసుకొని ఆ పదాల అల్లికలో నీ పెదువులు అద్దుకొని
ఆ. నీకంటి పాపను నేనై నీ ఇంటికి వాకిలి నేనై గడప దాటలేకనన్నే గడియ వేసుకున్నాను
అ. గడియైన నీవులేక గడపలేక ఉన్నాను ఆ. ॥బ్రతుకైన॥అ ॥లిపిలేని॥

**రెండుజెళ్ళసీత** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు, జానకి**

ప. అ. కొబ్బరి నీళ్ళా జలకాలాడి ఆ. ఊc....కోనసీమా కోకగట్టి
అ. ఊc..పొద్దుటెండా తిలకాలెట్టి ముద్దపసుపు
సందెలకొస్తావా...ముద్దుతీర్చే..సందటికొస్తావా... ॥2॥
ఆ. కొబ్బరినీళ్ళా జలకాలాడి... అ. ఊc
అ. కోనసీమా కోకగట్టి... అ. ఊc
ఆ. పొద్దుటెండా తిలకాలెట్టి...ముద్దపసుపు
సందెలకొస్తావా....ముద్దుతీర్చే సందిలి ఇస్తాలే...
చ. ఆ. ఆకాశవీణల్లో నేను...అనురాగమే పాడుకుంటా...
అ. గోంగూర పచ్చట్లో నేను....ఉల్లిపాయే నంచుకుంటా...
నేనుల్లిపాయే నంచుకుంటా...
ఆ. ఆకాశ వీణల్లో నేను...అనురాగమే పాడుకుంటా...
అ. శృంగార వీధుల్లో నేను...రసనాట్యమే ఆడుకుంటా...ప్రేమ రసనాట్యమే ఆడుకుంటా..
ఆ. మాటివ్వు నాకు మనసిచ్చుకుంటా...
అ. వదిలేస్తే వంకాయ వడ్డించుకుంటా..ఐయామ్ సారీ...
వంకాయ వంటి కూరయు...
పంకజముఖి సీతవంటి భార్యామణియు అన్నారు కదండి...
అందుకే అలా పాడానన్నమాట.. ఆ. ఓహో ॥కొబ్బరి॥
చ. ఆ. అమ్మవారి ఎదుట నేను...నీకుంకమేదిద్దుకుంటా.. నీకోసమే కాచుకుంటా..
అ. అమ్మతో చెప్పి నేను అప్పచ్చులే తెచ్చుకుంటా..

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. అమ్మవారి ఎదుట నేను..నీ కుంకమే దిద్దుకుంటా.. నీకోసమే కాచుకుంటా
అ. అసుర సంధ్యవేళ నేను...ఆలయంలో వేచివుంటా...
నీ హారతే అందుకుంటా...మాగాయలోన పెరుగేసుకుంటా..
ఆ. వదిలేస్తే నాదారి నే చూసుకుంటా...
అ. మాగాయే మహాపచ్చడి....పెరుగేస్తే మహత్తరి.....
అదివేస్తే అడ్డవిస్తరి...మానిన్యాం మహాసుందరి...
అన్నారు కదండీ...అందుకే అలా పాడానన్నమాట... ॥కొబ్బరి॥

**సువర్ణసుందరి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. ఊహాహో ఊపిరివో నా జీవన రసమాధురివో ॥2
వివర్ణమైన ఆశల ముంగిట సువర్ణసుందరివో ఇదే స్వాగతం నీవే నా జీవితం
చ. చీకటి తీవెల రాతిరి వీణియ నవ్విన వేకువచూపులని
ఆమని తేనెల వాగుల పొంగిన తీయని అలలే మాటలవి
కంకణముల సడి పాటలుగా కలికి అందియల ఆటలుగా
ఎదదల చప్పుడు తాళముగా – విడుదల ఎరుగని కౌగిలిలో
ఉదయరేఖ నుదుట దిద్ది కదిలిరావే నా సుందరి ఓ నా ఉషస్సుందరి... ॥ఊహావో॥
చ. వెన్నెలసణిగే వెండిమువ్వల సన్నని లయ నా హృదయమని
కిన్నెర పలికే చిలిపిముద్దులో చల్లని శృతి నా ప్రణయమని
గగన నీలిమలు కురులుగా హృదయరక్తిమలు పెదవులుగా
హరిచైత్రములు చీరలుగా – శరన్మేఘముల నడకలతో
కలను వీడి ఇలను చేరి కలిసిపోవే నా సుందరి
ఓ నా ఇంద్రధనుస్సుందరి ॥ఊహావో॥

**సువర్ణసుందరి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. ఇది నా జీవితాలాపన ప్రియదేవతాన్వేషణ
ఏమైనదో ఎట దాగున్నదో ఎన్నాళ్లు ఈ వేదనా ॥ఇదినా॥
చ. పొలిమేరదాటిన భావాలతో పొలికేకనైనాను రాగాలతో
శూన్యాక్షరాల గవాక్షాలలో నిలిచాను నిరుపేదనై గీతాలతో
మది గాయాలుగా మధుగేయాలుగా ఎన్నాళ్ళు ఈ వేదనా ॥2॥ ॥ఇదినా॥
చ. నా అంతిమశ్వాస నీ కవితలో శ్వాస అవుతుందని బాస చేశానులే
కావాలనే బ్రతికివున్నానులే ఉంటానులే నీ సంగమావేశ విజృంభణంలోన
ఆకాశమే తెంచి కైలాసమే వంచి నిను చేరుకుంటాను నీ నాదమై

**మల్లెపందిరి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,జానకి**

ప. అ. కదిలే కోరికవో...ఆ..హా..కథలో నాయికవో ఆ. హాహా
కవితా కన్యకవో ఆ. ఆహా...భువిలో తారకవో ఆ. ఆహ్హా...
ఓ ప్రియా ఓ ప్రియా ...నీకిదే స్వాగతం ల ల లల లా ఆ హా అ అ హా హా
ఆ. వలచే గోపికనీ ఆ. హా కొలిచే రాధికనీ అ.ఒహో
మనసే కానుకనీ అ. ఆహా మురిసే బాలికని అ. ఓహో
ఓ ప్రియా ఓ ప్రియా..నీకిదే స్వాగతం
చ.అ. జాజిమల్లి వానజల్లుల్లోనా జలకాలాడే జాణ సింగారాలే నావిగా
ఆ. సందెగాలి తావి చిందుల్లోనా అందాలన్నీ ముద్దమందారాలపై నావిగా
అ. ఏ వంకా లేని వంక జాబిల్లీ... నావంక రావే నడిచే రంగవల్లీ
ఆ. అందుకో కమ్మని ఆమని ప్రేమనీ ॥కదిలే కోరికవో॥
చ. అ. కోనసీమ పచ్చకోక గట్టి గోదారమ్మా పొంగే కొంగు చుట్టి లీలగా
ఆ. కోయిలమ్మ ఇంటి కూనలమ్మ గొంతుదాటి కొత్త పాట పాడి తీయగా
అ. నీవంటే ?? రాదా చిలక...చిలకమ్మ గూడే కోరే గోరింక
ఆ. పంచుకో గూడునీ...గువ్వనీ...గుండెనీ.... ॥వలచే గోపికనీ॥



**మల్లెమొగ్గలు** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,జానకి**

ప. అ. పూర్వజన్మ సంగమం అపూర్వ ప్రేమ సంగమం ॥2
ఆ. కలదా ఇది కడలేనిది కడలి నది కలిపేనిధి నీలో నాలో ఏరైపొంగు ॥పూర్వజన్మ॥
చ. అ. గంగను సురగంగను శివగంగను చేసిన కాశీక్షేత్రము
నా ఒడిలో కౌగిలిలో ఉన్నది నేనున్నది నీ కోసము
ఆ. బ్రతుకులాగ ముగిసిపోదు వయసులాగ వెలసిపోదు ॥2
అ. దేనికీ ఒడిపోదు ఆ. నీవే నేనై పొంగే ప్రేమ ॥పూర్వజన్మ॥
ఆ. రాధను ఒకరాధకు ప్రియరాధను చేసిన యమునాతీరము
నా మదిలో ఒంటరిగా వున్నది నేనున్నది నీకోసము
అ. గ్రహణాలకు కరిగిపోదు మరణాలకు మరిగిపోదు ॥2
ఆ. గాలికి ఆరిపోని ఆ. జ్యోతే నాలో పెరిగేప్రేమ ॥పూర్వజన్మ॥

**మల్లెమొగ్గలు** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,జానకి**

ప. అ. మందారమల్లికి శృంగారపూజలు వెన్నెల్లతల్లికి ఏకాంతసేవలు ॥2॥
నాకళ్ళల్లో నీ తొలికాపురాలు కౌగిళ్ళలో నీ రాణివాసాలు
ఆ. మనసైన స్వామికి మందారమాలు మరుమల్లె వేణుకి చిరునవ్వే డోలలు ॥మందార॥
నాకళ్ళతోనే నీరాజనాలు కౌగిళ్ళతోనే పూలహారాలు
చ. అ. పుప్పొడి నలుగులు పెట్టనా – పుత్తడిజిలుగులు చూడనా ॥2
గంగ యమునా సరస్వతులతో కృష్ణవేణి నీ జడల్లలనా
ఆ. వెన్నులకలువలు సవరించి ॥2॥ కిన్నెర వీణలు మీటనా ॥మందార॥
చ. అ. పిల్లనగ్రోవిని ఊదనా పిల్లని గోపికచేయనా ॥2॥
వచ్చిరాని అష్టపదులతో అ. రాసలీల ఆడేయనా
ఆ. కన్నెలవలపులు కౌగిలికిచ్చి వెన్నెలతలపులు వేయనా ॥2॥ ॥మందార॥

**మల్లెమొగ్గలు** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. యాడికే నీపరుగు వెర్రిగంగమ్మ కూసింత ఆగవే కుర్రగంగమ్మ ॥2
ఏ ఆటుపోటుందో ఏ గుండ మాడుందో ఎల్లువైపోమాకే పిల్లగంగమ్మ ॥2
చ. పుట్టిల్లు ఆకాశం మెట్టిల్లు కైలాసం నీయిల్లు ఏడుందో కన్నెగంగమ్మ
ఓ ఒడ్డు కాసింత ఓ ఒడ్డుకాడంట ॥2॥ ॥ఏడికే॥
చ. ఏ ఒడ్డు చేరేవో కలికి గంగమ్మ వగలంత తీరాక మున్నీట కలిసాక
మిగిలేది కన్నీరే వగల గంగమ్మ

**హేమాహేమీలు** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఏ వూరు ? మీదేవూరు ??? ఏ వూరు ? ఏ వాడ ? అందగాడ...
మా ఊరు వచ్చావు సందకాడ !!
అ. ఆకాశంలో వున్న చందమామని..నీకోసం దిగివచ్చిన మేనమామని.. ॥2॥
వరస కలుపుకుందామా సరసరమాడుకుందామా ॥ఏ వూరు॥
ఇ. లులులు లులులు లులులు..హా...హా...హే...హే..లులులు
చ. అ. నీలిమబ్బు కోక చుడతా...తోక చుక్కరైక పెడతా...॥2
నామేన చంద్రహారం నీకు చేయిస్తా...ఏమిస్తావూ నన్నేం చేస్తావు
ఆ. మీ ఊళ్ళో చుక్కలు దులిపి..మా ఊళ్ళో గుక్కలు తడిపి ॥2
ప్రేమిస్తే నీకొకటిస్తా...ముద్దొస్తే ముద్దర వేస్తా
పడుచందం పందిరి వేస్తా...పందిట్లో విందులు చేస్తా..॥2 ॥ఏవూరు?॥
ఇ. లులులు లులులు లులులు...హా...హా..హే...హే...లులులు
చ. ఆ. మల్లెలతో అల్లరి పెడతా...వెన్నెలతో ఆవిరి పడతా ॥2
అందాల అగ్రహారం నీకు రాసిస్తా ఏం చేస్తావూ హుహుహుహుహు నన్నేం చేస్తావు
అ. నింగిలాగ నేలకువంగి నీరులాగ మబ్బుల దాగి ॥2
మెరిపిస్తే ఉరుమై వస్తా...జడిపిస్తే పిడుగైపోతా
వరదొస్తే వంతెన వేస్తా....సరదాగా సంకెల వేస్తా... ॥2 ॥ఏవూరు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ఆశాజ్యోతి** **సంగీతం : రమేష్‌నాయుడు** **గానం : బాలు**

ప. ఏరెల్లిపోతున్నా నీరుండిపోయింది
నీటిమీద రాతరాసి నావెల్లిపోయింది
కోటిపల్లి రేవుకాడ సిలకమ్మ గొడవ కోరంగి దాటింది గోరంక పడవ ॥ఏరెల్లి॥
చ. ఏటికాడ శాపమ్మ ఎగిరి తాను సూసింది ఏడ నావోడంటే ఏటిలోన మునిగింది
శాపమునిగినకాడా శతకోటి సున్నాలు
శాపమైన గుండెలోన సెప్పలేని సుడిగుండాలు ॥ఏరెల్లి॥
చ. ఏటికొక్క దారంటా ఏరుసాగిపోతుంది
చేరువైన ఊరూ వాడా పైరు పక్కనౌతుంది
ఏరు తగిలిన కాదా ఏడాది తిరనాళ్ళు ॥2॥
ఏరులోని నీరెంతున్నా ఎంత కడవ కన్నీళ్ళు ॥ఏరెల్లి॥

**పంతులమ్మ** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. మానసవీణ మధుగీతం మన సంసారం సంగీతం
సంసారం సంగీతం సాగరమథనం అమృతకలశం
సంగమ సరిగమ స్వరపారిజాతం ॥మానసవీణ॥
చ. ఆ. ఏ రాగమొ ఏమో మన అనురాగం వలపు వసంతాన హృదయపరాగం
ఎదలోయలలో నిదురించిన నా కోరికపాడే కోయిల గీతం
అ. శతవసంతాల దశ దిశాంతాల సుమనసుగంధాల భ్రమరనాదాల
కుసుమించు నీ అందమే విరిసింది అరవిందమై కురిసింది మకరందమే.. ॥మానసవీణ॥
చ. అ. జాబిలికన్నా నా చెలి మిన్న - పులకింతలకే పూచిన పొన్న
కానుకలేమి నేనివ్వగలను కన్నుల కాటుక నేనవ్వగలను
ఆ. పాలకడలిలా వెన్నెల పొంగింది పూలపడవలా నాతనువూగింది
ఏ మల్లెల తీరాన నినుచేరగలను మనసున మమతై కడతేరగలను... ॥మానసవీణ॥
చ. అ. కురిసేదాకా అనుకోలేదు శ్రావణ మేఘమని
ఆ. తడిసేదాకా అనుకోలేదు తీరని దాహమని
ఇ. కలిసేదాకా అనుకోలేదు తీయని స్నేహమని
పెదవి నేనుగా పదవి నీవుగా ఎదలు పాడనీ ॥మానసవీణ॥

**పంతులమ్మ** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు**

ప. ఎడారిలో కోయిలా తెల్లారనీ రేయిలా
పూదారులన్నీ గోదారి కాగా - పాడింది కన్నీటిపాట
పల్లవించు ప్రతిపాటా బ్రతుకువంటిదే రాగమొకటిలేక తెగిన తీగవంటిదే
చ. ఎదవీణపై అనురాగమై తలవాల్చి నిదురించు నా దేవత
కల అయితే శిల అయితే మిగిలింది ఈ గుండెకోత
నాకోసమే విరబూసిన మనసున్న మనసైన మరుమల్లిక
ఆ మనులే వేసవులై రగిలింది ఈ రాలుపూత
రగిలింది ఈ రాలుపూత విధిరాతచేత నా స్వర్ణసీత ॥ఎడారిలో॥
చ. కొన్ని పాటలింతే గుండెకోతలోనే చిగురిస్తాయి
ఆ రూపమే నా దీపమై-వెలిగింది మూణ్ణాళ్ళు నూరేళ్ళుగా
వేదనలో వెన్నెలగా వెలిగించి తన కంటిపాప
చలిమంటలే చితిమంటై చెలరేగే చెలిలేని నా కౌగిట
బ్రతుకంటే మృతికంటే చేదైన ఒక తీపి పాట చేదైన ఒక తీపి పాట
చెలిలేని పాట ఒక చేదు పాట ॥ఎడారిలో॥

**పంతులమ్మ** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు**

ప. సిరిమల్లె నీవే విరిజల్లు కావే వరదల్లె రావే వలపంటె నీవే
ఎన్నెల్లు తేవే ఎదమీటి పోవే.. ॥సిరిమల్లె॥



చ. ఎలదేటి పాట చెలరేగె నాలో చెలిరేగిపోవే మధుమాసమల్లే
ఎలమావితోట పలికింది నాలో పలికించుకోవే మదికోయిలల్లే
నీ పలుకు నాదే నా బ్రతుకునీదే తొలిపూత నవ్వే వనదేవతల్లే
పున్నాగపూలే సన్నాయి పాడే ఎన్నెల్లు తేవే ఎదమీటిపోవే ॥సిరిమల్లె॥
చ. మరుమల్లె తోట మారాకువేసే మారాకువేసే నీరాక తోనే
నీ పలుకుపాటై బ్రతుకైనవేళ బ్రతికించుకోవే నీ పదముగానే
నా పదము నీవే నా బ్రతుకు నీవే అనురాగమల్లే సుమగీతమల్లే
నన్నల్లు కోవే నా యిల్లు నీవే ఎన్నెల్లు తేవే ఎదమీటిపోవే ॥సిరిమల్లె॥

**పంతులమ్మ** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు,సుశీల**

పండగంటి ఎన్నెలంతా సెందరయ్యా అబ్బ
దండగై పోయింది సెందరయ్యా ॥పండగంటి॥
చ. అ. సలగాలి పాటవుంది సంపంగి తోటవుంది ఆఎనక సాటువుంది అలకసాటు మాటవుంది
ఇన్నున్నా నాజంట చిన్నారి లేకుంటే ॥2॥
ఆ. ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా ఈ వేడినేడ దాసుకోను సెందరయ్య ॥పండగంటి॥
చ. ఆ. సన్నజాజి పందిరుంది తొలిరోజు తొందరుంది
చురుకైన ఆడిచూపు సోకి సోకి సొదపెడుతుంది
ఇన్నున్నా నా సెంత సిన్నోడు లేకుంటే ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా
ఈ ఎన్నెలేడదాచుకోను సెందరయ్యా ॥పండగంటి॥
చ. ఆ. అర్థరాతిరవుతున్నాది నిద్దరేమో రాకున్నది ఇద్దరుండి ఎవ్వరులేని ముద్దు ముచ్చటవుతున్నాది
అ. సుక్కబంతి పువ్వువుంది సక్కనదనం పక్కేసింది సక్కిలిగిలి సంతకాడ జాతరేదో చెలరేగింది
ఆ. ఇన్నున్నా నా సెంత సిన్నోడు లేకుంటే అ. ఇన్నున్నా నా సెంత సిన్నాది లేకుంటే
అ. ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా నా ఏడినేడ దాసుకోను సెందరయ్యా
ఇద్దరు. పండగంటి వెన్నెలంతా సెందరయ్యా - అబ్బ దండగైపోయింది సెందరయ్యా..

**పంతులమ్మ** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : సుశీల**

ప. మనసెరిగిన వాడు మా దేవుడు శ్రీరాముడు
మధుర మధుర తర శుభనాముడు గుణధాముడు ॥మనసెరిగి॥
చ. ఎరిగినవారికి ఎదలో వున్నాడు ఎరుగని వారికి ఎదుటే ఉన్నాడు
మానవుడై పుట్టి మాధవుడైనాడు ఆ ఆ ఆ ... తలచినవారికి తారకనాముడు
పిలిచిన పలికే చెలికాడు సైదోడు కొలువై వున్నాడు కోదండ రాముడు
మన తోడుగా నీడగా రఘురాముడు ॥మనసెరిగిన॥
చ. కరకుబోయను ఆదికవిని చేసినపేరు
గరళకంఠుని నోట తరలివచ్చిన పేరు ఆఆఆ...
ఇహపర సాధనకు ఇరవైన పేరు శబరి ఎంగిలిగంగ తానమాడిన పేరు
హనుమ ఎదలో భక్తి ఇనుమడించిన పేరు
'రామరామ' అంటే కామితమే తీరు కలకాలము మమ్ము కాపాడు పేరు ॥మనసెరిగిన॥

**ఇంటింటి రామాయణం** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు,సుశీల**

ప. అ. మల్లెలు పూసే వెన్నెల కాసే ఈ రేయి హాయిగా
మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా ॥మల్లెలు॥
చ. ముసిముసినవ్వులతో గుసగుసలాడినవే నా తొలిమోజులో నీ విరజాజులే
మిసమిస వన్నెలతో మిలమిలమన్నవిలే నీ బిగికౌగిలిలో జాబిలి రాత్రులే
కాటుకలంటుకున్న కౌగిలింత లెంతవింతలే
మనసులు పాడే మంతనమాడే ఈ పూట జంటగా
మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా ॥మల్లెలు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. తొలకరి కోరికలే తొందరచేసినవే ఈ విరిశయ్యకే ఆవిరి తీరగా
సొగసరి కానుకలే సొద పెడుతున్నవిలే నీ తెరచాటులో ఆ చెర వీడగా
అందని పొందులోనే అందులేని విందు లీయవే
కలలిక పండే కలయిక నేడే కావాలి తీయగా మమతలువేయిగ పెనవేయి నన్నుతీయగా ॥మల్లెలు॥

**ఇంటింటి రామాయణం సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. వీణ వేణువైన సరిగమ విన్నావా ఆ. తీగ రాగమైన మధురిమ కన్నావా
అ. తనువు తహ తహలాడాల చెలరేగాల చెలి ఊగాల ఉయ్యాల లీవేళలో
ఆ. వీణ వేణువైన సరిగమ విన్నావా
చ. అ. నీ ఊపిరి తగిలినవేళ నే వంపులు తిరిగినవేళ
నా వీణలో నీ వేణువే పలికే రాగమాల
ఆ. నీ చూపులు రగిలినవేళ ఆ చుక్కలు వెలిగినవేళ
నా తనువున అణువణువున జరిగేరాసలీల
ఇ. వీణ వేణువైన సరిగమ విన్నావా ఓ ఓ ఓ ఓ ఓ తీగ రాగమైన మధురిమ కన్నావా
చ. అ. ఎదలో అందం ఎదుట ఎదుటే వలచిన వనిత
నీ రాకతో నా తోటలో వెలసే వనదేవత
ఆ. కదిలే అందం కవిత అది కౌగిలికొస్తే యువత నా పాటలో నీ పల్లవే నవతా నవ్యమమతా
అ. వీణ వేణువైన సరిగమ విన్నావా
ఆ. ఓ ఓ ఓ ఓ లాల లలా లలలల లాలా
ఇ. ఓ ఓ ఓ ఓ ఓ లాలా లలలా లలలల లాలా

**నాలుగు స్తంభాలాట సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,జానకి**

ప. అ. చినుకులా రాలి నదులుగా సాగి వరదలైపోయి
కడలిగా పొంగు నీ ప్రేమ నా ప్రేమ నీ పేరే నా ప్రేమ
నదివి నీవు కడలి నేను మరచిపోబోకుమా మమత నీవేసుమా
ఆ. చినుకులా రాలి నదులుగా సాగి వరదలైపోయి
కడలిగా పొంగు నీ ప్రేమ నా ప్రేమ నీ పేరే నా ప్రేమ
చ. అ. ఆకులు రాలే వేసవిగాలి నా ప్రేమ నిట్టూర్పులే
కుంకుమపూచె వేకువ నీవై తేవాలి ఓదార్పులే
ఆ. ప్రేమలు కోరే జన్మలలోనే నే వేచివుంటానులే
జన్మలుదాటే ప్రేమను నేనై నే వెల్లువౌతానులే
అ. నేనాపైన అవుతానులే
ప. ఆ. హిమములా రాలి సుమములై పూచి ఋతువులై నవ్వి
మధువులై పొంగు నీ ప్రేమ నా ప్రేమ నీ పేరే నా ప్రేమ
శిశిరమైనా శిథిలమైనా మరచిపోబోకుమా విరహమైపోకుమా
చ. అ. తొలకరికోసం తొడిమననేనై అల్లాడు తున్నానులే
పులకరమూగే పూవులకోసం వేటాడుతున్నానులే
అ. నింగికి నేల అంటిసలాడే ఆ పొద్దు రావాలిలే
పున్నమి నీవై రేపటి నీడై ఆ ముద్దు తీరాలిలే
ఆ. ఆ తీరాలు చేరాలిలే
ప. అ. నవ్వులైవిరిసి గానమై పిలిచి కలలలో కలిసి
గగనమై ఎగసె నీ ప్రేమ నా ప్రేమ తారాడే మన ప్రేమ
భువనమైన గగనమైన ప్రేమ మనమే సుమా ॥చినుకులా॥

**నాగులుస్తంభాలాట సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,చిత్ర**

ప. అ. రాగమో అనురాగమో గీతమో సంగీతమో నాగుండెలో ఓ కోయిలా
పూదండలో సన్నాయిలా వలచి పిలిచే మత్తుగా కొత్తగా ॥లవ్‌మీ॥లవ్‌మీ॥
ఆ. రాగమో అనురాగమో గీతమో సంగీతమో
నా గుండెలో ఓ కోయిలా పూదండలో సన్నాయిలా...



చ. అ. సూరీడు చల్లారు నీచూపు చలిచూపు లాలించే నావైపు
పరుగెత్తే పరువలంలోనా పడగెత్తే ప్రణయంలాగా సాగిపోవాలి జతగా
ఆ. నా కంటిలో ఉన్న చలిమంట తొలిగంట కొట్టింది నా వెంట
పయనించే జవనంలోన పరుగెత్తే పవనంలాగా జల్లు రావాలి వడిగా
అ. ఈ వడిలో ఉరవడిలో ముడిపడిపోవాలి
ఆ. కాలమెంత దూరమో తెలిసిచూడగా ॥రాగమో॥
చ. ఆ. సందెల్లో మందారగుత్తుంది అందాక ముద్దిచ్చెయ్ అంటుంది
సెలయేటి అలజడిలోన చెలరేగే అల్లరిలాగా ఊగిపోవాలి కలసి
అ. సిగ్గుల్లో చిగురంత ఎరుపుంది-పొద్దుల్లో వరసైన వలపుంది
నాజూకు నడకల్లోనా నలిగేటి మెలికల్లాగా ఆవిరవ్వాలి అలసి
ఆ. ఆవిరిలో నా విరులే విరవిరలాడాలి
అ. కౌగిలింత నేనుగా కలిసి చేరగా ॥రాగమో॥

**నాలుగుస్తంభాలాట సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు**

ప. అ. దొరలనీకు కనులనీరు దొరలదీలోకం కనులలోనే దాచుకోవే
కదలిలా శోకం కన్నె పడుచులా శోకం
చ. నాలుగు దిక్కులపుట్టి నలిగిపోయే జగతిలో ॥నాలుగు॥
నాలుగు పాదాల ధర్మం నడువలేని ప్రగతిలో
నాలుగు స్థంభాలాటకు ఆడబ్రతుకు తెలుసుకో ॥దొరలు॥
చ. వెన్నెలే కరువైననాడు నింగినిండా, చుక్కలే ॥2
కన్నెగా నే తల్లినైతే కంటినిండా చుక్కలే
నాలుగు మొగముల బ్రహ్మరాసిన ఖర్మనీకిది తెలుసుకో ॥దొరలు॥
చ. కలపని తీరాలలోనా గంగలాగా కదలిపో
అమ్మగా ఒక బొమ్మను ఇచ్చి అవని నీవై మిగిలిపో
నాలుగు వేదాల సారం అనుభవం తెలుసుకో ॥దొరలు॥

**సొమ్మొకడిది సోకొకడిది సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,జానకి**

ప. అ. తొలివలపు...తొందరలు ఉసిగొలిపే తెమ్మెరలు
చెలితో నేను చలితో నీవు చేసే అల్లరులు
ఆ. తొలివలపు...తొందరలు..ఉసిగొలిపే తెమ్మెరలు
చెలితో నీవు చలితో నేను చేసే అల్లరులు తొలివలపు..తొందరలు
ఉసిగొలిపే తెమ్మెరలు తొలివలపు ఆహా...తొందరలు ఆహ...ఉసిగొలిపే తెమ్మెరలు
చ. అ. పిలిచే నీ కళ్ళు తెలిపే ఆకళ్ళు కరగాలి కౌగిళ్ళలో
ఆ. వలపించే ఒళ్ళు వలచే పరవళ్ళు కదిలే పొదరిళ్ళలో
అ. తెరతీసే కళ్ళు తెరిచే వాకిళ్ళు కలవాలి సందిళ్ళలో
ఆ. పూసే చెక్కిళ్ళు మూసే గుప్పిళ్ళు బిగిసే సంకెళ్లలో
అ. నీలో అందాలు నేనే పొందాలి నాకే చెందాలిలే ॥తొలివలపు॥
చ. అ. కురిసే ఈ వాన తడిసే నాలోన రేపిందిలే తపన
ఆ. పలికే పరువాన వలపే విరివాన నీవే ఆలాపన
అ. వణికే నీ మేను అడిగే నా వీణ పలికిందిలే మోహన
ఆ. విరిసే నా నవ్వు విరజాజి పువ్వు సిగలో నేనుంచనా
అ. నీలో రాగాలు నాలో రేగాలి నేనే ఊగాలిలే ॥తొలివలపు॥

**సొమ్మొకడిది సోకొకడిది సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు**

ప. ఆకాశం నీహద్దురా అవకాశం వదలద్దురా
పరువాల తొలిపొద్దులో...హమేషా తమాషా చెయ్యరా.. ॥ఆకాశం॥
చ. నేలవిడిచి సాములెన్నో చేయరా మబ్బుల్లో మెరుపంతా నీదిరా
నిలబడి తాగే నీళ్ళు చేదురా పరుగెత్తైనా పాలు తాగరా...॥2
బ్రతుకంటే బస్తీమే సవాలురా ప్రపంచమే మాయా బజారురా..॥2

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గురిచూసి కొట్టాలిరా సిరిచూసి పట్టాలిరా
నీ ఎత్తు ఎదగాలంటే ఎత్తులు చిత్తులు వెయ్యిరా... ॥ఆకాశం॥
చ. నుదిటిరాత నువ్వు మార్చిరాయరా అందమైన అనుభవాలు నీవిరా..
అనుకున్నది పొందడమే నీతిరా మనకున్నది పెంచటమే ఖ్యాతిరా ॥2
మనిషి జన్మ మరువలేని ఛాన్సురా ఈరేసులో జాక్‌పాట్ కొట్టాలిరా...
సుడిలోకి దూకాలిరా కడదాకా ఈదాలిరా
నీ ఒడ్డు చేరాలంటే తడాఖా మజాకా చూపరా ॥2 ॥ఆకాశం॥

**సొమ్మొకడిది సోకొకడిది సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,జానకి**

ప. ఆ. అబ్బోనేరేడు కళ్ళు అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు
పులుపెక్కే పోకళ్ళు కైపెక్కే ఆకళ్ళు లేలేత కొబ్బరినీళ్ళు ॥అబ్బో॥
అ. అమ్మో గులాబిముళ్ళు అమ్మాయికళ్ళు గుచ్చెగులాబిముళ్ళు
ఎరుపెక్కే చెక్కిళ్ళు ఎదలోన ఎక్కిళ్ళు కోనేటి కొబ్బరినీళ్ళు ॥అమ్మో గులాబి॥
చ. ఆ. ఆ గిరజాల సరదాలుచూస్తూవుంటే అబ్బ విరజాజి విరబూసిపోతూవుంటే
నూనూగుమీసాలు చేస్తున్న మోసాలు నేతాళలేనమ్మ ఈ రోజు నేసైపలేనమ్మ ఆ ఫోజు
అ. పగటిచుక్క అమ్మాయి వలగలమారి సన్నాయి
మోహాలు దాహాలు నాలో చెలరేగుతున్నాయి ॥అమ్మోగులాబిముళ్ళు॥
చ. అ. ఆ జడపొడుగు మెడనునుపు చూస్తువుంటే
నా అడుగడుగూ నీవెనకేపడుతూవుంటే నీలోని అందాలు వేస్తున్న బంధాలు
నేనోపలేనమ్మ ఈ రోజు నేనాపలేనమ్మా ఆ మోజు ॥2
ఆ. పదునుచూపు అబ్బాయి పగలుచుక్కరాదోయి
మూడుముళ్ళు పడేదాకా కాస్త ఆగవోయి ॥అబ్బో॥

**సొమ్మొకడిది సోకొకడిది సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. ఆ పొన్న నీడలో ఈ కన్నె వాడలో వున్నా వేచివున్నా
కదలిరావేలనే నా అన్నులమిన్న కదలిరావేలనే నా అన్నులమిన్న
ఆ. రేపల్లె వాడలో గోపెమ్మ నీడలో వెన్న దోచుకున్నా కథలు విన్నానులేరా అల్లరికన్నా ॥2
చ. అ. రాధమ్మ మనసు రాగాలు తెలుసు అదితీపి కోపాల వయసు
ఆ. ఆఆఆ....కన్నయ్య వయసు గారాలు తెలుసు అది మాయమర్మాల మనసు
అ. అల్లరిముద్దు హద్దులు వద్దు ఇద్దరమైన ముద్దుకి ముద్దు ॥2॥
ఆ. పదహారువేల సవతులు వద్దు ఆఆ...పదహారువేల సంకెళ్ళు వద్దు
అ. ॥ఆ పొన్న నీడలో॥ ఆ. ॥రేపల్లెవాడలో॥
చ. ఆ. నీరాసలీల నీ ప్రేమగోలా ఎవరైనా చూసేరీ ఈవేళా
అ. నీ మేనులోన నా ప్రేమవీణా సరిగమలే వింటానీవేళా
ఆ. వేసవి చూపు వెన్నెలకాపు ఆశలురేపు బాసలు ఆపు ॥2
అ. కలహాలు పెంచే కౌగిలి ముద్దు ఈ కలహాలు పెంచే కవ్వింతే ముద్దు
ఆ. ॥రేపల్లెవాడలో॥ ఆ. ॥ఆ పొన్ననీడలో॥

**నాగమల్లి సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. నాగమల్లివో తీగమల్లివో నీవే రాజకుమారి నవ్వులో యవ్వనం
పువ్వులై విరియగా ఏదీ ఇంకొకసారి నవ్వవె చంద్ర చకోరి
ఆ. నాగమల్లినో తీగమల్లినో నీదే రాజకుమారి రాకతో జీవనం రాగమై పలుకగా
ఏదీ ఇంకొకసారి ముద్దుల మువ్వల మురళి ॥నాగమల్లివో॥
చ. అ. వీళ్ళల్లె పాడు జాణల్లె ఆడు రసగుళికై నీవు నాలోన ఊగాలి రాగడోల
ఆ. నీలోనాదాలు ఎన్నో విన్నాను పరువపు వేణువులీవేళ నువ్వే నా రాసలీల...
అ. నేను వేణువై నిను వరించగా అలిగిన అందెల సందడిలో ॥నాగమల్లివో॥



చ. ఆ. నువ్వే నా ఈడు నవ్వే నాతోడు కలిసిన కాపురమీవేళ కావాలి నవ్యహేల
అ. నీలో అందాలు ఎన్నో గ్రంధాలు చదివిన వాడను నేనేగా నువ్వే నా కావ్యమాల
ఆ. పువ్వు పువ్వున పులకరింతలే విరిసెను మన చిరునవ్వులలో ॥నాగమల్లివో॥

**నాగమల్లి సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. రాగం తీసే కోయిలా కోయకు గుండెను తీయగా రాతిరివేళల రగిలే ఎండలా
ఆ. బాసలెన్నో చేసుకున్న ఆశే మాయగా పిలవని పిలుపురా రాకే నీవిలా ॥రాగం॥
చ. ఆ. జంటని ఎడబాసిన ఒంటరి నా బ్రతుకున మల్లెలా సిరివెన్నెల మంటలురేపగా
అ. వయసులా నులివెచ్చని వలపుల మనసిచ్చినా నాచెలి చలి వేణువై వేదనలూదగా
ఆ. తొలకరి పాటలే తోటలో పాడనీ పదే పదే పదే పదాలుగా... అ. ॥రాగం॥
చ. అ. పగిలినా నా హృదయమే రగిలెనే ఒక రాగమై అడవిలో వినిపించినా ఆమని పాటగా
ఆ. అందమె నా నేరమా పరువమే నా పాపమా ఆదుకోమని చెప్పవే ఆఖరిమాటగా
అ. గుండెలో మురళిని గొంతులో ఊదకే పదే పదే పదే పదాలుగా... ఆ. ॥రాగం॥

**ప్రేమఖైదీ సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. ఐలవ్ ఫర్‌యూ అన్నది ప్రేమ ఆ. ఐడై ఫర్‌యూ అన్నది ప్రేమ
అ. నా పంచప్రాణాల పల్లవే ప్రేమ ఆ. ఆరారు కాలాల అల్లికే ప్రేమ
అ. ప్రేమే నీ తోడు ప్రేమించి చూడు
ఆ. ఈ ప్రేమ వేదాల శ్రుతిలోలయగా కలిసి ॥ఐలవ్॥
చ. ఆ. చిరుజల్లే విరిజల్లైనా అందాలే హరివిల్లైనా ఈ ప్రేమవర్ణాలతోనే
అ. కౌగిళ్ళు కవ్విస్తున్నా కసికళ్ళు కాటేస్తున్నా ఈ ప్రేమబాణాలతోనే
ఆ. ఏ జన్మబంధాలు పిలిచిందీ ప్రేమ
అ. ఈ మౌనాలా నా గానాల కళ్యాణాల పందిట్లోన ॥ఐమిస్॥
చ. అ. వేదంలా మంత్రిస్తున్నా వెన్నెల్లా మనసిస్తున్నా ఈ ప్రేమ నీరాజనాలే
ఆ. అనురాగం అందిస్తున్నా అద్వైతం సిద్ధిస్తున్నా ఈ ప్రేమ ఆరాధనే
అ. ధర్మార్ధకామాలు దాటింది ప్రేమ
ఆ. నీలో నేను నాలో నువ్వు జీవించేటి సందిట్లో... ॥ఐలవ్॥

**ప్రేమఖైదీ సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. నీ కళ్ళలో స్నేహము కౌగిళ్ళలో కాలము
పాడేదేరాగమౌనో శ్రీరస్తు అన్నా శివరంజనీ చివురించె నవ్వే నవరంజనీ
ఆ. నీ నవ్వులో అందము ఏ జన్మల బంధము
పాడేదేరాగమైనా శృంగారవీణ శివరంజనీ పిలుపందుకున్న ప్రియరంజని
అ. నువ్వే ప్రాణం ప్రాణం ఓ..
చ. అ. ఉగాదులు ఉషస్సులు వలపునరాక పరువమనే బరువులిలా బ్రతుకునసాగే
మోడే చిగురించే ప్రణయకథల్లో
ఆ. రాలేపూల ఆశల్లోన మధువును నేనై గెలుపులతో అలుపులతో బదులిక లేక
నీవే జతలేని రుధిర శిలల్లో
అ. దొంతరిల్లేను చిలిపి కలల్లో ॥నీ నవ్వులో॥
చ. అ. దిగులుపడే సొగసులతో దినములుసాగే
రుచులెరిగే వయసులలో రుతువులు మారే నన్నే ప్రశ్నించే హృదయలయల్లో
అ. పరువముతో పరిచయమే పరుగులు తీసే చెరిసగము చెలిమి ఇలా చెరగనుతోసే
ప్రేమ సంగీత ప్రణయ పుటల్లో
ఆ. ఇంకా ఎన్నాళ్ళు ఇరుకు గదుల్లో ॥నీ కళ్ళలో॥

**అల్లరిబావ సంగీతం : రాజన్-నాగేంద్ర గానం : బాలు,సుశీల**

ప. అ. మధువనిలో రాధికవో – మధువొలికే గీతికవో
మధురం ఈ జీవనం – మధురం ఈ యవ్వనం
మనోహరం – మనోహరం...
ఆ. మధువనిలో రాధికను – మది పలికే గీతికను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మధురం ఈ జీవనం - మధురం ఈ యవ్వనం
మనోహరం - మనోహరం...
చ. ఆ. కార్తీకాన కళలే చిలికే పెరిగే జాబిలీ
ఎదలో మల్లెలు పొదలో వెలిగెను నేడీజాబిలీ
అ. నీలాకాశవీధుల్లోన నీవే సూర్యుడు
వృధలే మాసిన కథలో వెలిగెను నేడే సూర్యుడు
అ. తొలి తొలి వలపులు ఆమె : తొలకరి మెరుపులు
అ. విరిసేవేళలో ఆమె : హేలలో అ. డోలలో... ॥మధువని॥
చ. అ. బృందావనికి మురళీధరుడు ఒకడే కృష్ణుడు ఎదిగిన బాలిక ఎదగలగోపికకతడే దేవుడు
అ. మధురాపురికి యమునానదికి ఒకటే రాధిక మరుగైపోయిన మనసున వెలిసెను నేడీదేవత
అ. వెలుగుల వీణలే అ. పలికెను జాణలై
ఆ. అది ఏరాగమో అ. భావమో ఆ. బంధమో ॥మధువని॥

## అల్లరిబావ  సంగీతం : రాజన్-నాగేంద్ర  గానం : బాలు

ప. ఓరోరి దద్దమ్మ ఓ సందెగోపెమ్మా నీ ఆట కట్టించనా
ఓరోరి వాజమ్మ నీతల్లో జేజమ్మ నీ పూజ చేయించనా
నీడొక్క నేచించనా - నీడోలు నే వాయించనా
చ. ముప్పతిప్పలే నిన్ను పెట్టేస్తా మూడు చెరువుల నీళ్ళు తాగిస్తా
శాకినీ ఢాకినీ లంఖిణీ, శంఖిణీ, కామినీ, మోహినీ
గాలినీ ధూళినీ మిడిసిపడితే ఒడిసిపట్టి
బెడిసికొడితే బిగిసికడతా - వెడలెనురా ఉగ్రనరసింహుడూ
చ. కదలివచ్చె నరసింహుడు కదిరిలోని నరసింహుడు
విలయకుల దౌర్జన్యమాపగా ప్రళయకాల మార్జన్యరూపుడై
దుర్జిన భార్జిన తర్జన బర్జన సింహగర్జన చేయగా
కండలు పెంచిన ఈ నరకొండల గుండెల నెత్తురు పీల్చేస్తా
ఈ పశువుల హిరణ్యకశిపుల ప్రేగులు మెడలో దాల్చేస్తా
పీకలు పిసికేస్తా తోకలు ముడిచేస్తా
కళ్ళను పొడిచేస్తా నరికేస్తా విరిచేస్తా చంపేస్తా...

## ప్రేమసంకెళ్ళు  సంగీతం : రాజన్-నాగేంద్ర  గానం : బాలు,సుశీల

ప. ఆ. ఓహో ఓహో... అతడు : ఓహో ఓహో...
మెరుపులా మెరిశావు వలపులా కలిశావు
కన్ను తెరచి చూసేలోగా మిన్నులలో నిలిచాడు..
మిన్నులలో నిలిచావు ॥మెరుపు॥
చ. ఆ. మల్లెల కన్నీరుచూడు మనసిలా తడిసింది లేత ఎండ నీడలలో నీ నవ్వే కనిపించింది
వేసారిన పాటలలో వేసవి నిట్టూర్పులలో ॥2॥తోచిన నా ఆశలన్ని దోచివెళ్ళిపోయావు
అ. మెరుపులా మెరిశావు...
చ. అ. ప్రాణాలన్ని నీకై చలివేణువైనాయి ఊపిరి ఉయ్యాలుగే ఎదే మూగసన్నాయి ॥2
పసుపైనా కానీవా పదాలంటుకోనీవా పాదాలకు పారాణై
పరవశించి పోనివా పలకరించిపోలేవా ॥మెరుపులా॥
చ. ఆ. వేకువంటి చీకటిమీద చందమామ జారింది
అ. నీవులేని వేదనలోనే నిశిరాతిరి నిట్టూర్చింది
ఆ. తెల్లారని రాతిరిలా అ. వేకువలో వెన్నెలలా ॥2॥
ఆ. జ్ఞాపకాలవేళలోనే తడిమి చెరిగిపోతుంటాను ॥మెరుపులా॥



## రాజు-రాణి-జాకీ  సంగీతం : రాజన్-నాగేంద్ర  గానం : బాలు,జానకి

ప. అ. అందగాడా అందవేరా... అందమంతా అందుకోరా...
అలగి తొలగి జరిగి పోకు సందెకాడ..
కరిగిపోతే తిరిగిరావు కౌగిలింత..చెంతకొచ్చి చింత తీర్చరా...
తోడు రాకుంటే..ఈడు ఎందుకంట? ॥2॥ ॥అందగాడా॥
అ. అమ్మదొంగా..అందుతానా..నా సామిరంగా..లొంగుతానా...
అసలు సిసలు రంగు తెలుసు సందెకాడ
సరసజేరి సరసమేల మాపటేళ...కోల కళ్ళ కోమలాంగిరో..
తోడు నువ్వైతే ఈడు దండగంట ॥2॥ ॥అందగాడా॥
చ. ఆ. గుండె గుబులుతో...కునుకు పట్టదు..
జాబిల్లి ఎంత కన్ను కొట్టిపోతది....ముద్దు తీరక ముద్ద ముట్టదు..
నా కన్నె ఈడుకున్న కొత్త ఆకలి...॥2॥
చక్కలి గిలి పుడుతోంది మళ్ళీ మళ్ళీ...
చ. అ. తొండ ముదిరితే ఊసరవెల్లి...ఏ రంగుకు ఆ రాగం అందుకుంటది
రూపు మారితే చూపు మారదు
ఆ. మనసుకు ఈమనసే అద్దమౌతది...తిక్కకుదిరిపోయిందా హళ్ళి హళ్ళి... అ॥అమ్మదొంగా॥ఆ॥అంద

## రెండురెళ్ళు ఆరు  సంగీతం : రాజన్-నాగేంద్ర  గానం : బాలు,జానకి

ప. అ. కాస్తందుకో దరఖాస్తందుకో ప్రేమదరఖాస్తందుకో
ముద్దులతోనే ముద్దరలేసి చేతికౌగిలి అందుకో
ఆ. కాస్తందుకో దరఖాస్తందుకో ప్రేమదరఖాస్తందుకో
దగ్గరచేసి దత్తతచేసి ప్రేయసి కౌగిలి అందుకో ॥కాస్తందుకో॥
చ. చిరుగాలి దరఖాస్తు లేకుంటె కరిమబ్బు ॥2॥
మెరుపంత నవ్వుల చినుకైన రాలునా జడివాన ధరఖాస్తు పడకుంటె సెలయేరు
వరదల్లె పొంగునా కడలింట చేరునా శుభమస్తు అంటూ దరఖాస్తుసోకి ॥కాస్తందుకో॥
చ. చలిగాలి దరఖాస్తు తొలిప్రేమ వినకుంటె ॥2॥
చెలిజంట చేరునా చెలిమల్లె వాలునా నెలవంక దరఖాస్తు వినకుంటె చెక్కిళ్ళు ॥2॥
ఎరుపెక్కిపోవునా వెన్నెల్లు పండునా దరిచేరి కూడా దరఖాస్తులేలా ॥కాస్తందుకో॥

## మంచుపల్లకీ  సంగీతం : రాజన్-నాగేంద్ర  గానం : ఎస్.జానకి

ప. మేఘమా...దేహమా...మెరవకే ఈ క్షణం
మెరిసినా కురిసినా కరుగునే జీవనం...
మేఘమా...దేహమా...మెరవకే ఈ క్షణం
మేఘమా...దేహమా...మెరవకే ఈ క్షణం ॥మేఘమా॥
చ. మెరుపులతో పాటు ఉరుములుగా దనిరిసారిమదనిస దనిపగా
మూగబోయే జీవస్వరములుగా వేకువ జామున వెన్నెల మరకలుగా
రేపటి వాకిట..ముగ్గులుగా ఆ ...స్మృతిలో మిగిలే నవ్వులుగా వేసవిలోమంచుపల్లకిగా॥మేఘమా॥
చ. పెనుగాలికి పెళ్ళిచూపు పువు రాలినవేళ కళ్యాణం అందాక ఆరాటం.. ఆశలతో పేరంటం
నాకొక పూమాల తేవాలి నువ్వు అది ఎందుకో ॥మేఘమా॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**మూడుముళ్ళు** **సంగీతం : రాజన్-నాగేంద్ర** **గానం : బాలు,సుశీల**

ప. అ. నీకోసం యవ్వనమంతా దాచాను మల్లెలలో
అ. నీకోసం జీవితమంతా వేచాను సందెలలో
ఆ. మలిసంజెలు మల్లెపూలు మనువాడినవేళలలో ॥నీకోసం॥
చ. అ. అటు చూడకు జాబిలివైపు కరుగుతుంది చుక్కలుగా చలిచీకటి చీరలోనె సొగసంతా దాచుకో
ఆ. అటు వెళ్ళకు దిక్కులవైపు కలుస్తాయి ఒక్కటిగా నా గుప్పెడు గుండెలోనే జగమంతా ఏలుకో
అ. నా హృదయం టూలెట్ కాదు మనజంటకి డ్యూయెట్ లేదు
ఆ. ఆ మాటే వినను మాటపడను ఊరుకోను ॥నీకోసం॥
చ ఆ. అటుచూడకు లోకంవైపు గుచ్చుతోంది చూపులతో
తొలివెచ్చని నీడలోనే బిడియాలను పెంచుకో
అ. అటు వెళ్ళకు చీకటివైపు అంటుతుంది ఆశలతో విరిశయ్యల వేడిలోనే పరువాలను పంచుకో
ఆ. నాకొద్దీ కసికాలేజి మానేస్తా నే మారేజి
అ. మరులన్నీ మనవి అన్న మనవి చేసుకున్నా ॥నీకోసం॥

**భక్తకన్నప్ప** **సంగీతం : సత్యం** **గానం : బాలు,బృందం**

* ఓం..నమశ్శివాయ నమోభవాయ..ఓంకార స్వరూపాయ విరూపాయ.
నమో విష్ణురూపాయ విరూపాయ అవ్యయాయ అనంతాయ అభవాయ నమో నమః
* తకిటతక తకతకిట చకిత పదయుగళా నికిటగందస్ఖలిత మకుట తట నిగళా
హరిహరాంచిత కళాకలిత నీలగళా సాంద్రచ్ఛటాపటల నిలట చంద్రకళా
జయ జయ మహాదేవ శివశంకరా హరహర మహాదేవ అభయంకరా...
* అని దేవతలు శివుని కొనియాడ...పరవశమ్మున శివుడు తాండవమ్మాడగా
కంపించెనంతలో కైలాసమావేళ కనిపించెనంతలో అకాల ప్రళయజ్వాల
జగము లేలినవాని సగము నివ్వెరబోయె సగముమిగిలినవానిని మొగము నగవైపోయె
ఓం ....నమశ్శివాయ...ఓం ....నమశ్శివాయ....
* అతడే అతడే అర్జునుడు..పాండవవీర యశోధనుడు
అనితర సాధ్యము పాశుపతాస్త్రము కోరి ఇంద్రగిరి జేరి శివునికై
అహోరాత్రములు చేసెను తపస్సు ఇది సృష్టించెను దివ్యమహస్సు...
* నెలవంక తలపాగ నెమలి ఈకగ మారె...తలపైన గంగమ్మ తలపులోనికి జారె..
నిప్పులమిసే కన్ను నిదురోయి బొట్టాయె..బూది పూతకు మారు పులితోలు
వలువాయె...ఎఱుక గల్గిన శివుడు ఎరుకగా మరాగా.
తల్లి పార్వతి మారె తానె ఎరుకతగా..ఓంకార ధనువుగా ఒదిగె త్రిశూలమ్ము
కైలాసమును వీడి కదలి వచ్చెను శివుడు... ॥2
* శివుని ఆనతిని శిరమున దాల్చి మూకాసురుడను రాక్షసుడు
వరాహ రూపము ధరించివచ్చెను...ధరాతలమ్మే అదిరిపోవగా...
* చిచ్చర పిడుగై వచ్చిన పందిని రెచ్చిన కోపముతో అర్జునుడు
మట్టుబెట్టగా పట్టె బాణము...ధనువొక చేతను అందుకొని
చూసిన కంటను చూడకనే...గురి చూసినంతనే...వేసినంతనే...
* తలలు రెండుగా విలవిలలాడుచు..తనువు కొండగా గిరగిర తిరుగుచు
అటునిటు తగిలిన రెండు బాణముల..అసువులు వీడెను వరాహము
* కొట్టితి నేనని అర్జునుడు...పడగొట్టితి నేనని శివుడు...
పట్టిన పట్టు వదలకనే...తొడకొట్టిన బీరముతో అపుడు....
* వేటనాది వేటునాది..వేటాడే చోటునాది..ఏటి తగవు పొమ్మని..విలుమీటి పలికె శివుడు...
చేవనాది చేతనాది..చేటెరుగని ఈటెనాది..చేవుంటే రమ్మని..కనుసైగ చేసె అర్జునుడు..
* గాండీవ పాండిత్య..కళలుగా బాణాలు కురిపించె అర్జునుడు
కానీ అపుడతడు వేయి చేతుల కార్తవీర్యార్జునుడు
ఓంకార ఘన ధనుష్టంకారములతోడ శర పరంపర కురిసె హరుడు...
అయినా నరుని కాతడు మనోహరుడు...



* చిత్రమేమొ...గురిపెట్టిన బాణమ్ములు మాయమాయె...విధి విలాసమేమొ..పెట్టిన గురి వట్టిదాయే
అస్త్రములే విఫలమాయె..శస్త్రమలే వికలమాయె...సవ్యసాచి కుడి ఎడమై సంధించుట మరచిపోయె
* జగతికి సుగతిని సాధించినతల దిగంతాల కవతల వెలిగే తల
గంగకు నెలవై కళకాదరులై శ్రీకరమై శుభమైన శివుని తల అతిపవిత్రమై అఘ లవిత్రమై
శ్రీకారమై శుభమైన శివుని తల అదరగా సృష్టి చెదరగా
ముత్తాడి ఎత్తుగా ఎదిగి అర్జునుడు చండకోపమున కొట్టినంతనే
* తల్లిదండ్రుల చలువ తనువైన దేవుడు కోరిన వరాలిచ్చు
కొండంత దేవుడు ఎదుట నిలిచెను శివుడు ఎదలోని దేవుడు
పదములంటెను నరుడు భక్తితో అపుడు...
* "కరచరణ కృతం వా..కర్మవాక్కాయజం వా శ్రవణ నయనజం వా మాన సంవాపరాధం వా
విహిత మవిహితం వా ..సర్వంతత్క్షమస్వ శివశివ కరుణాబ్దే శ్రీమహాదేవ శంభో...

**భక్తకన్నప్ప** **సంగీతం : సత్యం;గానం : సత్యం,ఆదినారాయణరావు**

చ. "శివ శివశంకరా భక్తవశంకరా శంభోహరహర నమో నమో
పుణ్యము పాపము ఎరగని నేను పూజలు సేవలు తెలియని నేను
ఏ పూలు తేవాలి నీ పూజకు ఏ లీల చేయాలి నీ సేవలూ"
చ. మారేడు నీవని ఏరేరి తేనా మారేడు దళములు నీ పూజకు
గంగమ్మ మెచ్చిన జంగమయ్యవని గంగను తేనా నీ సేవకు

**కృష్ణార్జునులు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. సుందర బృందావనిలో ఈ సుందరి సుమసుకుమారి
జీవన సంగీతంలో తొలిపల్లవిగా తనుమారి
శృతి నీవు అంది లయ నేను అంది కనుచూపె కళ్యాణమంది ॥2 ॥సుందర॥
చ. నా మధుమాసాల ఉదయినిగా-నామందహాసాల మధువనిగా
చిరుకాటుకలే చిరుచీకటిగా- సిరిమల్లె తురిమితే పున్నమిగా
ఆ. స్వరమైతే నీవు జతినైతే నేను మనసుంటె మాంగల్యమంది ॥2 ॥సుందర॥
చ. అ. ఆరూపు లావణ్య సుమలతికా ఆ చూపు కైలాస హిమకళికా
ఉలిచూపు తగిలితే శిల్పముగా చెలికాలు కదిలితే నాట్యముగా
ఆ. భావాలు నీవి రాగాలు నావి సగమైతే జగమూగుతుంది ॥2 ॥సుందర॥

**కృష్ణార్జునులు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. మంచుకొండల్లోన ఎండకాసినట్టు మల్లెపూలు జల్లె యెన్నెలా
పిల్లదాని వాలుకన్నులా
ఆ. మంచుకొండల్లోన ఎండకాసినట్టు మల్లెపూలు జల్లె యెన్నెల
యెన్నెలమ్మ యెండి కన్నుల
చ. అ. వెలుతురు తోటలో మిణుగురు పాటలా వెలుతురు వేణువూదెనే వెన్నెలా
కిన్నెరవీణ మీటెనే
ఆ. ఆ పొద్దులమ్మ ముద్దరేసె కళల అలల వెల్లువలో ॥మంచుకొండ॥
చ. ఆ. వణికిన పెదవులా తొణికిన మధువులా పొగడలు పొన్నలాయెనే యెన్నెలా
మనుగడ మీగడాయెనే
అ. ఇద్దరైన ముద్దులమ్మ వలపు వలల అల్లికలో ॥మంచుకొండ॥

**ఎదురీత** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. తొలిసారి ముద్దివ్వమంది చెలిబుగ్గ చేమంతి మొగ్గ
ఆ. పెదవులలో మధువులనే కోరి కోరి చేరి ఒకసారి రుచి చూడమంది
చిరుకాటు ఈ తేనెటీగ
చ. అ. నీ పైట తీసి కప్పుకుంది ఆకాశం తెరచాటు సొగసులారబోసినా కోసం
ఆ. నీ చూపులు సోకి సొగసు వెల్లువలాయె ॥2
నీ ఊపిరి తాకి మనసు వేణువులూదె ॥తొలిసారి॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. ఆ. నీ మనసు విప్పి చెప్పమంది మధుమాసం ॥2 సిరిమల్లెపూలు గుప్పుమంది నీ కోసం ॥2
అ. నీ నవ్వులతోనే వలపు గువ్వలు సాగే ॥2 నీ నడకలతోనే వయసు మువ్వలు మోగె ॥తొలిసారి॥
చ. ఆ. ఈ రేయి హాయి మోయలేను ఒంటరిగ అ. ఇక రేపు మాపు తీపి వలపు పంటలుగ
ఆ. నులివెచ్చన కాదా మనసిచ్చిన రేయి అ. తొలిమచ్చికలోనే సగమిచ్చినహాయి ॥తొలిసారి॥

**ఎదురీత** **సంగీతం : సత్యం** **గానం : బాలు**

ప. గోదావరి వరదల్లో రాదారి పడవల్లే
నీ దారి నీదే నన్నా ఉయ్యాల లూగే యీ జగమంతా
ఊహల కందని వింత ఈ లాహిరిలో నీ వెంత
చ. తానొకచోట తాడొక చేత – తోలు బొమ్మల ఆట
కోరిన రేవు చేరన నావ – పెదవి కందని పాట
అయ్యారే ! మన జీవితమంతా – ఆశ నిరాశల సంత ఈ లాహిరిలో నీవెంత ॥గోదావరి॥
చ. నింగీ నేల బంతులాటలో – సంజ వెలుగుల సయ్యాట
ఏటి గాలికీ నీటి వాలుకీ – ఎదురీతే బ్రతుకంత
ఓ బాటసారీ! రేవును చేరి – నావలు మరిచేవంట..దేవుని దీవెనలంట.. ॥గోదావరి॥

**అల్లరిబుల్లోడు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఆహో హో...ఒహో హో...
చుక్కల తోటలో ఎక్కడున్నావో పక్కకు రావే మరుమల్లె పువ్వా
ఆ. చక్కని జాబిలి ఎక్కడుంటాను నీ పక్కనే చుక్కనై పలకరిస్తాను
చ. అ. నీలి నీలి నీ కురుల నీలాల మేఘాల విరిసింది మల్లిక నా రాగమాలిక
ఆ. అల్లిబిల్లి నీ కౌగిట అల్లుకున్న నా మమత కొసరింది కోరిక అనురాగ గీతిక
అ. నీ మూగచూపులలో చెలరేగే పిలుపులలో
ఆ. నీ పట్టు విడుపులలో సుడిరేగే వలపులలో
అ. కన్నూ కన్నూ కలవాలి కలిసి వెన్నెలైపోవాలి
ఆ. చీకటి వెన్నెల నీడలలో దాగుడుమూతలు ఆడాలి ॥చుక్కల తోటలో॥
అ. ఆకలైన నాకు తెలుసు కౌగిలెంత తీయనిదో కౌగిలింతకే తెలుసు ఆకలెంత తీరనిదో
ఆ. వేచియున్న నాకు తెలుసు విరహమెంత తీయనిదో కాచుకున్న నీకు తెలుసు కలయికెంత కమ్మనిదో
అ. ఈ పూల వానలలో తడిసిన నీ అందాలు
ఆ. ఈ పూత సొగసులలో కురిసిన మకరందాలు
అ. నీలో తీగలు మీటాలి నాలో రాగం పలకాలి
ఆ. లోకం మరచిన మైకంలో మనమే ఏకం కావాలి ॥చుక్కల తోటలో॥

**బంగారుబావ** **సంగీతం : సత్యం** **గానం : బాలు**

ప. మల్లికా నవమల్లికా మదనోత్సవ సంగీత సంచికా ॥2
రగిలే వేసవి రాగమాలికా మధురశరదృతు మౌనగీతికా
ప్రేమికమానస లగ్నపత్రికా పులకింతల తొలిచూలుపుత్రిక ॥మల్లికా॥
చ. ఎలమావులలో విరి తావులలో మనసున కోకిల లెగసేవేళ
వయసంతా వసంతగానమై జనియించిన యువకావ్యకన్యకా
మరులుగొలుపు మరునిబాణదీపిక ॥మల్లికా॥
చ. తొలికోరికలే అభిసారికలై వలపుల కౌగిల బిగిసేవేళా
ఆ సొగసే అమృతాభిషేకమై ॥2॥ తనియించిన భువిలోని తారకా
మనసు తెలుపు తెలుపు నీవె మల్లిక నా చంద్రకైశిక ।మల్లికా॥

**రామచిలక** **సంగీతం : సత్యం** **గానం : ఎస్.జానకి**

ఆలాపన.ఆ....ఆc....అ...అ.....
ప. రామచిలుక...పెళ్ళికొడుకెవరే..మాఘమాసం..మంచిరోజు
మనువాడే... పెళ్ళికొడుకెవరే ॥రామ॥
చ. ఏరులాంటి వయసు ఎల్లువైన మనసు–ఎన్నెలాంటి వన్నెచూసి ఎవరొస్తారో॥2
తుళ్ళిపడకే తుళ్ళిపడకే కన్నెపువ్వా



తుమ్మెదెవరో...రాకముందే...ఈడూకోరే తోడుకోసం...
గూడువెతికే...కన్నె మనసా... ॥రామచిలుక॥
చ. ఊరుదాటే చూపు...చూపుదాటే పిలుపు...ఆరుబైట అందమంతా..ఆరబోసేనే...
ఊరుదాటే చూపు...చూపుదాటే పిలుపు...ఆరుబైట అందమంతా ఆరబోసేనే...
గోరువంకా ॥2॥ దారివంకా...కోరుకున్న జంటకోసం...
ఆశలెన్నో...అల్లుకున్న...అంతలోనే...ఇంత ఉలుకా... ॥రామచిలుక॥

**రామచిలక** **సంగీతం : సత్యం** **గానం : జానకి**

ప. లలిలాలిలాలో...ఓ..ఓ..లలిలాలిలాలొ...ఓ...ఓ...
లలిలాలిలాలో...ఓ...ఓ..నా మామయ్య ...వస్తాడంటా...!!
మామయ్య వస్తాడంటా...మనసిచ్చి పోతాడంటా ॥2॥
మరదల్ని మెచ్చీ....మరుమల్లి గుచ్చీ
ముద్దిచ్చి పోతాడంటా..ఆ ముద్దర్లు పోయేదెట్టా ? ?
నా బుగ్గలే ఎరుపెక్కెనే..ముగ్గేసినా నునుసిగ్గులో
ఆ మొగ్గేసినా తొలిసిగ్గులో !! పడుచోడు నవ్వాడంటు..
పగలంతా ఎన్నెల్లంటా వలపల్లే వచ్చీ వరదల్లే ముంచి
వాటేసుకుంటాడంతా...ఆణ్ణి పైటేసుకుంటానంటా !! ॥మామయ్య॥
చ. కల్లోకి వచ్చీ కన్ను కొట్టాడే కన్నెగుండెల్లో చిచ్చు పెట్టాడే ॥2
గుండెల్లో వాడు ఎండల్లు కాసే.. కన్నుల్లో నేడు ఎన్నెల్లు కురిసే
వన్నెల్లు తడిసే...మేనెల్ల మెరిసే !! పరువాలె పందిళ్ళంట..కవ్వించె కౌగిళ్ళంట...
మురిసింది ఒళ్ళు..ఆ మూడుముళ్ళు..ఎన్నాళ్ళకేస్తాడంటా ?
ఇంకెన్నాళ్ళ కొస్తాడంటా ?? ॥మామయ్య॥
చ. కళ్యాణవేళ...సన్నాయి మోగ..కన్నె అందాలే కట్నాలు కాగ ॥2
మనసిచ్చినోడు మనువాడగానే...గోరింక నీడ ఈ చిలకమ్మ పాడే
చిలకమ్మ పాడే...చిలకమ్మ పాడే... ఇంటల్లుడవుతాడంట...ఇంక నా ఇల్లు వాడేనంట॥2
మదిలోని వాడు గదిలోకి వస్తే... కన్నీరు రావాలంటా.. అదే పన్నీరైపోవాలంటా ॥2 ॥మామయ్య॥

**వియ్యాలవారి కయ్యాలు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. ఓ..కలలోని ఊర్వశి..కలకాని ప్రేయసి వచ్చాను వలపే నీవనీ॥
నీ కోసమే వేచివున్నానులే..నీ కౌగిలే కోరుకున్నానులే
ఓ..అనుగామాలిక..అందాల ఏలిక వచ్చాను పిలుపే నీదనీ ॥
నీ కోసమే వేచివున్నానులే...నీ కౌగిలే కోరుకున్నానులే
చ. నీ సోకులన్నీ కనుసోకగానే పులకింతనాలో పలికిందిలేవే..
నిను చూడగానే నిలువెల్లపొంగే నను తాకగానే తనువెల్ల వూగే
నా రాగాలలో డోలలూగాలిలేవే॥ ఓ అనురాగమాలిక..అందాల ఏలిక
వచ్చాను పిలుపే నీదనీ॥ నీ కోసమే వేచివున్నానులే..నీకౌగిలే కోరుకున్నానులే
చ. జత చేరగానే జడివాన కురిసే..జడివానలోనే ముడికాస్త బిగిసే
నీ గుండెలోనే తలదాచుకోనీ...నీ ఎండలోనే తడి ఆర్చుకోనీ...
ఈ వానల్లో వలపంత వరదల్లె పొంగే ॥
ఓ..కలలోని ఊర్వశి...కలకాని ప్రేయసి...
వచ్చాను వలపే నీవనీ...ఆహ అహో హోహహ...
నీ కోసమే వేచివున్నానులే నీకౌగిలే కోరుకున్నానులే॥

**వియ్యాలవారి కయ్యాలు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. పాలుపొంగే వయసే నీది పంచదార మనసే నాది
కలుపుకుంటే కమ్మగుంటదిలే అది వలపు కంటే తీపిగుంటదిలే ॥2
చ. చల్లకొచ్చి ముంతదాచే చక్కని గుంట నువ్వు సల్లగుండ
రావె నా వెంట రాగాల పంట పగలు రేయి పండించుకుంట
ఓ..ఓ..ఓ...అల్లరెందుకు అందాలవిందుకు ॥పాలుపొంగే॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. మాటలెందుకు మగసిరుంటే పాటలెందుకు నీ పక్కనుంటే
అరుపులెందుకు నిన్నల్లుకుంటే అర్ధరాత్రి ఎవరైన వింటే !!
ఓ..ఓ..ఓ..హద్దులెందుకు ముద్దాడుకుందుకు ॥పాలుపొంగే॥
చ. పాతరోజులు గుర్తుకొచ్చే కొత్త మోజులు పుట్టుకొచ్చే
బండబారిన పడుచుదనము పడగవిప్పి పైపైకి వచ్చే
ఓ..ఓ...ఓ..అల్లరెందుకు అందాల విందుకు ॥పాలుపొంగే॥
హా ఆ ఆ ఆ ఆ.... ఆ ఆ ఆ ఆ ఆ
ఆ ఆ ఆ ఆ ఆ ఓ ఓ ఓ ఓ ఓ

**రహస్యగూఢచారి** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. చెట్టెండిపోయాక పిట్టెరిగిపోయాక–చేసేది ఏముందిరా
కన్నువేసి కాపుచూసి – పాదుచేసి పండిచుకోరా
అ. చెట్టెండి పోతుందా పిట్టెగిరిపోతుందా – చెయ్యేస్తే చిగురించదా
కన్నువేసి కాపుచూసి– పాదుచేసి పండించుకోనా
చ. ఆ. పూత పులకరింతపుచ్చుకుంటే వద్దంటానా
అ. రెమ్మ పడుచుకొమ్మ పచ్చగుంటే కాదంటానా
ఆ. రెపరెపమను చిగురాకుల తపనలు విన్నావా
అ. గుబగుబమను గుండెలలో గుట్టును కన్నావా
ఆ. కొండయ్యో గుండయ్యో కొమ్మెండి పోతాదయ్యో ॥చెట్టెండి॥
చ. అ. గూడు గువ్వతోడు వెచ్చగుంటే వద్దంటానా
ఆ. ఈడు తగిన జోడు మెచ్చుకుంటే కాదంటానా
అ. పెరపెరమను నా పెదవుల మనసును చూస్తావా
ఆ. విరవిరమును విరజాజుల వయసును కన్నావా
అ. కొండమ్మో గుండమ్మో నా కొంప ముంచావమ్మో ॥చెట్టెండి॥

**రహస్యగూఢచారి** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. నిరంతరం తరం తరం – అనుక్షణం నిరీక్షణం నీకోసం నీ కోసం
అ. గంగాయమున పొంగెను మనలో జరగనీ సంగమం సంగమం
ఆ. మనసంగమమే మధురోధయమై పొంగనీ యువతరం యువతరం
చ. అ. ఎవ్వరు పాడని అనురాగాలే ఎదలలో సాగే వరదలై ॥నిరంతరం॥
ఆ. మనచూపులలో శుభసందేశం పలకనీ ప్రతిక్షణం అనుక్షణం
అ. మనగుండెలలో ప్రేమావేశం రగలనీ అనుక్షణం ప్రతిక్షణం
ఆ. దేశంలో మన సందేశం ప్రతినోటా పాటై వినిపించే ॥నిరంతరం॥
అ. నిరం తరం తరం తరం అనుక్షణం నిరీక్షణం నీ కోసం నీ కోసం

**కోడళ్లొస్తున్నారుజాగ్రత్త** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఆకలైనా ఆశలైనా కౌగిలైనా జాబిలైనా
సగం సగమేలే మనమూ సగమూ సగమేలే
చ. ఆ. చీరనేనై, పైటనీవై సిగ్గుపడదామా సిగ్గు మొగ్గల చిలిపి నవ్వుల పూలు కడదామా
అ. వాననేనై వరదనీవై పొంగి పోదామా చినుకుముగ్గుల జిలుగు ముంగిట తడిసి పోదామా
ఆ. ఎవరు నీవు ఎవరు నేను ఏకమైతే యిద్దరం
అ. ఏరు నేను నీరు నీవు ఎల్లువైతే ఈక్షణం ॥ఆకలైనా॥
చ. అ. ఇల్లునేనై గడప నీవై చల్లగుందామా పైరు పచ్చల పందిరేసి వెచ్చగుందామా
ఆ. హరివి నీవై సిరిని నేనై హాయిగుందామా ఆలుమగలై రేయి పగలూ అల్లుకుందామా
అ. ఏది రాగం ఏది గీతం ఏకమైతే యిద్దరం ఏమి అందం వింత బంధం ఎల్లువైతే ఈక్షణం॥ఆకలైనా॥

**కోడలళ్లొస్తున్నారుజాగ్రత్త** **సంగీతం : సత్యం** **గానం : బాలు,సుశీల**

ప. అ. కోడళ్లొస్తున్నారు జాగ్రత్త అత్తల్లారా ఓ మామల్లారా ఉమ్మడి ఇంటి ప్రేమల్లారా
అ. అత్తలేని ప్రతి కోడలు ఉత్తమురాలీ లోకంలో
ఆ. కోడలులేని ప్రతి అత్తా గొప్ప తనంలో డిటో డిటో



చ. అల్లుడంటే దశమగ్రహమన్నారు చిలకమర్తి
కోడలే శనిగ్రహ మన్నాడు కొడుకులున్న ప్రతివ్యక్తి
కోడళ్ళొచ్చిన నాడే మొదలు కురుక్షేత్ర రణరంగాలు
అత్తలనబడే తల్లులు విషమై కొత్తమోజు శృంగారాలు ॥కోడళ్ళొ॥
చ. అత్తలు పొట్టలు కొట్టిన దుత్తలు లెఖ్ఖ పెట్టిచూడు
మమతల మధ్యన కోడలు కట్టిన అడ్డుగోడలే చూడు
అత్తను అమ్మనుకున్న కోడలే ఆదిలక్ష్మి అవతారం
కోడలే కూతురనుకోని అత్త భద్రకాళి ఆకారం
ప. కొడుకులు గన్న తల్లుల్లారా తల్లులున్న ఓ కొడుకుల్లారా
కోడళ్ళున్న అత్తల్లారా అత్తలున్న ఓ కోడళ్ళారా
ఓం శ్శాంతి ! శ్శాంతి ! శ్శాంతి !!

**అమరదీపం** **సంగీతం : సత్యం** **గానం : రామకృష్ణ**

ప. నా జీవన సంధ్యా సమయంలో ఒక దేవత ఉదయించింది
ఆ రూపమే అపురూపమై అమరదీపమై వెలిగింది
చ. శిలకే కదలిక రాగా శిల్పమే కదలి ఆడింది
నా కల నిజమై పండిందీ ఆరు ఋతువుల ఆమనికోయిల
మనసే ఎగసి పాడిందీ... ॥నా జీవన॥
చ. పొద్దు పొడుపులో అరుణిమలే చెలి దిద్దు తిలకమై చివురించే
ఇంద్రధనుస్సులో రిమరిమలే చెలిపైట జిలుగులూ సవరించే
ఆ చల్లని చూపుల ఊపిరి సోకిన ఆ...ఆ...వెదురు వేణువై పలికిందీ ॥నా జీవన॥
చ. పలుకే పాడని పాటా చిరునవ్వు పూలకే పులకింత
నడకే నెమలికి ఆటా లేనడుము కలలకే కవ్వింత
కలలుగన్న నా శ్రీమతి రాగా ఈ బ్రతుకే పరిమళించిందీ ॥నా జీవన॥

**పార్వతీపరమేశ్వరులు** **సంగీతం : సత్యం** **గానం : బాలు,జానకి**

ప. అ. తొలిమోజులో చలిరోజులలో తొలిమోజు తెలిసేటి చలిరోజులో
ప్రేమకు ఓ ఛాన్సు కుదిరిందిలే పెళ్ళికి లైసెన్సు దొరికిందిలే
ఆ. తొలిమోజులో చలిరోజులో తొలిమోజు తెలిసేటి చలిరోజులో
ప్రేమకు ఆశీస్సు దొరికిందిలే పెళ్ళికి ఓయస్సు పలికిందిలే ॥తొలిమోజులో॥
చ. అ. కలవలేక నిలవలేక కలలుగన్న మనసు
ఆ. నిలవలేక పిలవలేక కరుగుతున్న వయసు
అ. తెలిసిందిలే కలిసిందిలే మరుమల్లె విరిజల్లు కురిసిందిలే
ఆ. నామీన మెరుపేదో మెరిసిందిలే నాలోన ఉరుమేదో ఉరిమిందిలే ॥తొలిమోజులో॥
చ. ఆ. మధువుకోసం పెదవి దాహం పెరిగిపోతుంటే
అ. మాఘమాసం మరునిబాణం తగిలిరమ్మంటే
ఆ. హద్దుందిలే వద్దందిలే హద్దుల్లో మురిపాల ముద్దుందిలే
అ. ప్రేమకు పెళ్ళీడు వచ్చిందిలే పెళ్ళికి మనజోడు నచ్చిందిలే ॥తొలిమోజులో॥

**పార్వతీపరమేశ్వరులు** **సంగీతం : సత్యం** **గానం : జానకి**

ప. నా జీవనవీణపై నర్తించు నీ పాణి ఏ రాగమెత్తునో ఏయోగమిడునో
చ. ఆమని హాసాలు తొలిసారి విరిసి – కళ్యాణిరాగాలు మనసార కురిసి
అమవస పున్నమిగా నివరస కన్నడగా అనురాగమాలాపము సేయువేళ ॥నాజీవ॥
చ. శ్రావణ మేఘాల జీవన నాదాలు – ఆనందామృతవర్షిణి రాగాలు
కన్నుల కావేరి గళమున సావేరి –సంసార సాగర సంగీతమౌవేళ

**బంగారుకానుక** **సంగీతం : సత్యం** **గానం : బాలు,జానకి**

ప. అ. నడకా హంసధ్వని రాగామే అది నడుమా గగనంలో కుసుమమే
మణిపురిలో వయారమా...పురివిప్పిన మయూరమా
ఆ. నడకా హంసధ్వని రాగమే అది నడుమా గగనంలో కుసుమమే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శృతిలయాలు బంధమే – స్వరజతి సంయోగమే
అ. హిమగిరికా సరిత్ఝురి వాహినిలో అలరేగిన సితవర్ణ తురంగమా
హిమకర కరమహిమాన్విత నిశీధిలో చెలరేగిన చకోరికా విహంగమా
పరువాల పతంగమా – హృదయాల మృదంగమా
వసంత పంచమ సుస్వరమా వార్శుకాబ్జ షడ్జమ నిస్వనమా
అ. ॥నడకా॥ ఆ. ॥నడకే॥
చ. అ. కాశ్మీర మందార కుసుమంలో మధువులైన పెదవుల మకరందమా
కన్యాకుమారి కౌగిలింతలలో కదలిపొంగు కడలీ తరంగమా
నా జీవన దాహమా నా యవ్వన మోహమా
అరుణ చరణ యుగ చారణమా మధుర గతుల మద మారణమా
అ. ॥నడకా॥ ఆ ॥నడకే॥
అ. నా మానస సరోవర తీరంలో కలికి నెలలు చిలికేకల్హారమా
కలహంసలు కలలు కన్న స్వప్నంలో హింసపడిన హంసల నయగారమా
నడకే ఒక నాట్యమా ॥2॥ నా మృగేంద్ర మధ్యమా
శరద్వేణు నవరంజితమా శరదంబర చంచల సంచితమా ॥నడకే॥

## బంగారుకానుక సంగీతం : సత్యం గానం : బాలు,సుశీల

ప. అ. ఏమిటోగా ఉంది ఏదో అడగాలని ఉంది
ఏదో కావాలని తెలియక తికమకగా ఉంది అది ఏమిటో నీకు తెలుసా మిస్ ?
ఆ. ఏమిటోగా ఉంది ఎదలో సొదగా ఉంది ఏదో కావాలని నిన్నే అడగాలని వుంది
అది ఏమిటో నీకు తెలుసా మిష్టర్ ?
చ. అ. అది ఇది చెప్పలేని మూగమనసుతో అది అదే చెప్పుకోని కోడెవయసుతో
మంచు తెరలు తొలగించాలిన మల్లెపూలు నలిపేయాలని ॥2
కసి కసిగా ఉసి ఉసిగా రెప రెప తపనల అలజడిగా ఆ॥ఏమిటోగా॥ అ.. ॥అది॥
చ. ఆ. శృతిమరి మించుతున్న కొత్తలయలతో రుచులేవో కోరుతున్న మత్తు పెదవితో ॥2
ఎదకు నిన్ను అదిమెయ్యాలని ఎల్లలన్ని చిదిమెయ్యాలని ॥2
తడి తడిగా పొడి పొడిగా తహ తహగా తపన సందడిగా ఇ. ॥ఏమిటోగా॥

## బంగారుకానుక సంగీతం : సత్యం గానం : బాలు,సుశీల

ప. అ. కసురుకున్న కళ్ళది కసరకాయ వేళ్ళది ॥2
ఏమౌతాదో ఏమో వస్తే కౌగిళ్ళకి పూలా పొదరిళ్ళకి
ఆ. ఉడుంపట్టు పిల్లడు – ఊరికంత అల్లుడు ॥2
ఏమిస్తాడో ఏమో వస్తే కౌగిళ్ళకి పూలా పొదరిళ్ళకి పూలా పొదరిళ్ళకి
చ. అ. పిసినిగొట్టు నడుము మీద పిలకా జళ్ళది విసిరికొట్టు పొంగుల్లో పొంగే పరవళ్ళది
సెలయేటి ఉరవళ్ళది చలిగాలి సణుగుళ్ళది ॥2
ఏమౌతాదో ఏమో ఎండా ఎన్నెల్లకి చీరా సందళ్ళకి చిలిపి సందిళ్ళకి ॥కసురుకున్న॥
చ. ఆ. చెంతకొచ్చి చెయ్యిపడ్తే ఇంత చల్లన బుగ్గగిల్లి చేతికిస్తే మొగ్గయినా గిల్లడు ॥2
సరసాల ఈ గండడు సరదాకే బాగుంటాడు॥2
ఏమిస్తాడో ఏమో నా ఇరవై ఏళ్ళకి చీరా కుచ్చిళ్లకి చిలిపి వత్తిళ్లకి
ప. ఇ. కసురుకున్న కళ్ళది – కసరకాయ వేళ్ళది ॥2
ఏమౌతాదో ఏమో వస్తే కౌగిళ్లకి – పూలా పొదరిళ్ళకి
ఉడుంపట్టు పిల్లడు – ఊరికంత అల్లుడు ॥2 ఏమిస్తాడో ఏమో వస్తే కౌగిళ్ళకి

## అన్నదమ్ముల సవాల్ సంగీతం : సత్యం గానం : బాలు,సుశీల

ప. అ. గువ్వ గూడెక్కె రాజు మేడెక్కె కళ్ళు కైపెక్కె ఒళ్ళు వేడెక్కె
దిగివస్తే చిన్నదానా నీ పదునంత దోచుకోనా..
ఆ. గువ్వ గూడెక్కె రాజు మేడెక్కె కళ్ళు కైపెక్కె వళ్ళు వేడెక్కె
ఎగిరొస్తే అందగాడా నే సగమిస్తా సందెకాడా
చ. అ. పడుచుపరువు నలగనన్నది నా పక్కన నువ్వు లేక
మనసెగలే రగులుతున్నవి నీ ఆడగాలి నన్ను తాక



ఆ. ముద్దు లేక పొద్దులు పోక ఆ. నీవు రాక నిద్దుర రాక
ఆ. కరిగింది కంటి కాటుక ॥గువ్వ గూడెక్కి॥
చ. అ. పెదవులు తడి ఆరుతున్నవీ నీ పెదవులతో ఎంగిలి పడక
ఆ. వయసు మిడిసిపడుతున్నది నువ్వొడిసి పట్టు ఒడుపే లేక
అ. రేగితే ఆగదు తిక్క ఆ మబ్బు మీద వెయ్యి నా పక్క
అ. రగిలిందీ కొంటె కోరిక ॥గువ్వ గూడెక్కి॥

## పాలునీళ్ళు సంగీతం : సత్యం గానం : బాలు,సుశీల

ప. ఆ. ప్రేమా...ప్రేమా...ప్రేమా నాదం వేదం కాలం దైవం మూలాధారం ప్రేమ
అ. ఆలుమగలనే పాలునీళ్ళను కలిపే మధురిమ ప్రేమ
అ. ఆకలయికే మధుర ప్రేమా... ఇ. ప్రేమా...ప్రేమా..ప్రేమా..
చ. అ. తొలిచూపు పాటై అదేరాగబంధమై వెలసేను ప్రేమ వెలలేని ప్రేమ
ఆ. మూన్నాళ్ల మోహం – నూరేళ్ళ స్నేహమై నిలిచేను ప్రేమ విధిమాకు ప్రేమ
అ. జీవని వనిలో ఆమని మధువులు – కురిసిన దివ్యప్రేమ
ఆ. చంటి పాపలే కంటిపాపలౌ జంటపేరు ప్రేమ
అ. ఆ. మా యింటిపేరు ప్రేమ ప్రేమా..ప్రేమా..ప్రేమా... ॥నాదం వేదం॥
చ. అ. అధరాలలోనే మధనాలు జరిగే మధురామృతాలే మనసైన ప్రేమ
ఆ. హృదయాలలోనే ఉదయాలు విరిసి ప్రాణాలు కలిసే ప్రణయాలు ప్రేమ
అ. ప్రేమకు ప్రేమలు నేర్పిన దేవత వెలసిన స్వర్గసీమ
ఆ. అనాదిగా ఈ సృష్టికి పునాది ఆది దంపతుల ప్రేమ
అ. మా సతీ పతుల ప్రేమ ప్రేమా...ప్రేమా..ప్రేమా ॥నాదం వేదం॥

MOHANPUBLICATIONS.COM

## టైగర్ సంగీతం : సత్యం గానం : సుశీల

ప. ఏతల్లి కన్నదిరో నీటుగాడా ఏ పిల్లకున్నదిరో నీతో జోడా
నువ్వు మీటుతుంటే మిణుక్కుమంది నువ్వు చూస్తూవుంటే చురుక్కుమంది ॥ఏతల్లి॥
చ. ఒంటిగుంటే ఒంటిగంట కొడుతుందయ్యో
అంటుకుంటె కొంపలంటుకుంటయ్ రయ్యో
నా యీడు చూశా నీతోడు చూశా మల్లెపూల మంచమేసి ఎన్నెలంతా పక్కేశా
చాలా అహ చాలా చాలదంటే చాలా చాలా వుందిరోయ్ ॥ఏతల్లి॥
చ. నీ ఫోజు చూస్తే మోజు నాలో రాజుకున్నాది...నువ్వు సైగచేస్తే సన్నజాజి విచ్చుకున్నాది
నీ వేడి చూశా నా నాడీ చూశా అందమంతా పందిరేసి అందినంతా ఇచ్చేస్తా ॥ఏతల్లి॥

## కోరుకున్న మొగుడు సంగీతం : సత్యం గానం : సుశీల

ప. కోరుకున్న మొగుడు నే కోరుకున్న మొగుడు ॥2
కోలో కోలో కొంటెపిల్లడు మేలో మేలో ఇంటికల్లుడు
గోపాల కృష్ణుడు గోపెమ్మ కృష్ణుడు ॥కోరుకున్న॥
చ. బంతిపువ్వులాంటిదాన్ని బావా అని వెంబడిస్తే జావగారిపోతాడు ఏందిగులో
తెల్లచీర కట్టుకొని మల్లెపూలు పెట్టుకొస్తే తెల్లమొగ మేస్తాడు ఏం గుబులో
చెక్కిళ్ళు ముద్దివ్వడేమి – చెక్కిలౌనా నొక్కడేమి
మాటాలేదు మంచిలేదు మరదలన్నా సరసం లేదు ॥కోరుకున్న॥
చ. ప్రేమించే ఈడువచ్చి పెళ్ళి పెళ్ళి అంటుంటే తుళ్ళి తుళ్ళి పడతాడు ఏ మగాడో
మేనరికంలాంటి తోడు మేను మేను రాసుకుంటే మెమె మెమె అంటాడు ఏం పిల్లడో
సన్నజాజిలివ్వడేమి ఉన్నమోజు తెలపడేమి మంచిలేదు చెడ్డలేదు సందెవేళ సరసాల్లేవు ॥కోరుకున్న॥

## జీవితంలో వసంతం సంగీతం : చక్రవర్తి గానం : బాలు,వాణీజయరామ్

ప. అ. నీలగిరిచల్లన నీ ఒడివెచ్చన నువ్వు నేను ఒకటైతే నూరేళ్ళు పచ్చన
ఆ. నీ మది కోవెల అన్నది కోయిల నీజత నేనుంటే బ్రతుకే ఊయల
నీలాల మబ్బులలో తేలితేలిపోదామా
అ. సోలి సోలి పోదామా ప్రియతమా ప్రియతమా ....ఓ..ఓ...ఓ...
చ. అ. నీ లేడి కన్నులలో మెరిసే తారకలు నీ లేత నవ్వులలో విరిసే మల్లికలు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. నీ మాటవరసలలో వలపే వెల్లువగా నీ పాట తోటలలో పిలుపే వేణువుగా
అ. పులకించిన నామదిలో పలికించిన రాగాలు
ఆ. చెలరేగిన వయసులో తీయని అనురాగాలు
అ. ఇదే ఇదేలే జీవితం జీవితంలో వసంతం ॥2॥ ॥నీలగిరి॥
చ. అ. ఈ ఏటి తరగలలో గలగలలే నీ గాజులుగా ఈ కొండ గాలులలో గుసగుసలే నీ ఊసులుగా
ఆ. ఈ సందెవెలుగులలో కలయికలే కవితలుగా ఈ కౌగిలింతలలో అల్లికలే మమతలుగా
అ. వెలిపువ్వుల సిరిమువ్వల చిరునవ్వుల సవ్వడిలో
ఆ. మరుమల్లెల విరిజల్లుల మనసిచ్చిన నీ ఒడిలో
అ. ఇదే ఇదేలే జీవితం ॥2 ॥నీలగిరి॥

**విచిత్ర జీవితం** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల**

ప. ఓ చంద్రమా ఒకనాటి ప్రియతమా ఈ పేద కలువ నీకు గురుతేనా తెలుపుమా
ఓ చంద్రమా ఒకనాటి ప్రియతమా
చ. నీవు నాకు చేసిన బాస నీటి మీద రాసిన రాత ॥2
తాళికట్టిన కలువకన్న తళుకు లొలికే తారమిన్న
రోజు మారే రూపం నీది..మోజుపడిన పాపం నాది ॥ఓ చంద్రమా॥
చ. కళలు మార్చి కలలు చెరిపి మనువు మార్చి మంటలు రేపి ॥2
పట్టుబడిన సొగసు నీది చిచ్చురేగిన మనసు నాది
కట్టగలవు మెడకో తాడు కన్నె వలపుకే ఉరితాడు ॥ఓ చంద్రమా॥

**ఊహాసుందరి** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. ఊహాసుందరీ ఊహాసుందరీ ॥2
కలవో తీపి కలవో రేపినావే అల్లరి ఊహాసుందరీ ఊహాసుందరీ
చ. నీలో ఉన్న యవ్వనాలు నవ్వుతుంటే-నాలో ముద్ద మందారాల జల్లుకురిసే
నీలోవున్న శృంగారాలు జల్లుమంటే-నాలోవున్న కౌగిళ్ళెన్నో కళ్ళుతెరిచే
ఒకసారి కలిగించు ఆదర్శనాలు ఆదర్శ సౌందర్య సందర్శనాలు
కన్నెపాపా నా కన్నుపాప నిన్ను కలవరించెనే ప్రతి రాత్రి ॥ఊహాసుందరీ॥
చ. నిన్నుచూసి చూడనట్టు నేనుంటే- రెప్పలున్న కంటికెన్నో తిప్పలాయె
అంటీ అంటనట్టు నిన్ను అంటుకుంటే- చీకటంత తెల్లబోయి వెన్నెలాయే
నీ అందమేనాకు అరుణోదయాలు – నా దేవి నిదురించు దేవాలయాలు
జాజిగానే సన్నజాజిరావే నా కలత తీర్చవే ఒక్కసారి ॥ఊహాసుందరీ॥

**ఊహాసుందరి** **సంగీతం : చక్రవర్తి** **గానం : జైచందర్,సుశీల**

ప. అ. అధరం ఎంత మధురం – అందం ఎంత సుందరం
నీరూపే మనోహరం – నీ చూపే స్వయంవరం ॥2
నీవే నీవే నాకు వరం ॥అధరం॥
ఆ. గగగ గమదమగి నిసా నిసా ఆఆ...రర రిసగనిస
చ. అ. చందనం కలశం నీవదనం చంద్రుని కిరణం నీ నయనం ॥2
మనసే మలయజ పవనం నీ వయసే మరునికి జననం
నీ స్మరణే నా జీవనం ॥2॥ నీ పలుకే సమ్మోహనం
నీవే నీవే ఆలాపనం ॥అధరం॥
చ. ఆ. దనిని నిసస నిసనిసని గమని నిస గమగా
అ. తారలు కొలిచే సౌందర్యం తన్మయవీణా సంగీతం ॥2॥
పదమే అందని గగనం నీ పిలుపే జన్మకు జననం
నీ వలపే సురచందనం మది కలిపే రసగంధనం
నీవే నీవే నా చందనం ॥అధరం॥

**అనురాగదేవత** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అందాల హృదయమా అనురాగ నిలయమా ॥2
నీ గుండెలోన తొలిపాట వినిపించు నాకు ప్రతిపూట వెంటాడు నన్ను ప్రతిచోట ॥అందాల॥



చ. ఏనాటికైనా కావాలి రాగము ఓ జంటకైనా కలవాలి యోగము
జీవితమెంతో తీయనైనదని మనసున మమతే మాసిపోనిదని
తెలిసే నీతో సహవాసం వలచేవారికి సందేశం ॥అందాల॥
చ. మనసున్న వారికే మమతానుబంధాలు కన్నులున్న వారికే కనిపించు అందాలు
అందరి సుఖమే నీదనుకుంటే నవ్వుతూ కాలం గడిపేస్తుంటే
ప్రతి ఋతువు ఒక వసంతం ప్రతి బ్రతుకు ఒక మధుగీతం ॥అందాల॥

**అనురాగదేవత** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఆడవే గోపికా ఆటకే దీపికా నేలపై తారకా నెమలికే ధీటుగా
సింగారి సిగ్గుల్లోన మందారాలే నీవే వయ్యారి నడకల్లోన ఉయ్యాలూగే నీవే
చ. అ. గాలికెగిరే పడతికొంగై నింగికెగసే కడలి పొంగై
కుంకుమందిన సందెలమబ్బై ఆకాశాన చుక్కలముగ్గై
ఆ. రెల్లుచీర వెన్నెలమీద వెల్లువైన వెన్నెలలాగ
అ. నవ్వులా పువ్వులా మువ్వలా దివ్వెలా గువ్వలా మువ్వలా
ఆ. ఆడితే గోపికా ఆటకే దీపికా పాడనా హాయిగా పదములే ఆడగా
చెవులల్లో వినిపించే గీతాలన్నీ నీవే గాలుల్లో వీణలు మీటే రాగాలన్నీ నీవే
చ. అ. నవ్వింది చాల్లే నజరానా కురిసింది నాలో మరుమల్లె వాన
మబ్బుల్లోన జాబిల్లి గున్న తెల్లారిపోయే నీ నవ్వులోన
అ. నడియేటి మీద నావంటిదానా నడుమెక్కడుందే నీ ఒంటిలోన
ఆ. నాకంటి ఇంట దివ్వెంటివాడా నీచూపు కలిగే చుక్కల్లో నలిగే
అ. మల్లెల మబ్బుల జల్లుగ రావాలా ఆ నింగికి చక్కని చుక్కవు కావాలా
ఆకాశవీధిలోన రాయంచల్లే రావే నీలాల మబ్బులో తేలితేలిపోవే ॥ఆడవే॥
అ. తారలడిగే తళుకు నీవై మెరుపు మెరిసే విరుపు నీవై
వెన్నెలంటిన వేగులచుక్కై వెల్లవేసిన వేకువదిక్కై
ఆ. మంచుపూల పల్లకిమీద వెండిరంగు ఎండలాగ
నవ్వులా పువ్వులా మువ్వలా దివ్వెలా గువ్వలా మువ్వలా ॥ఆడితే॥

**అనురాగదేవత** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ముగ్గురమ్మలగన్న ముద్దులమాయమ్మ కరుణించి మమ్మేలు కనకదుర్గమ్మా
ఆ. మధుర మీనాక్షమ్మ కంచి కామాక్షమ్మా అ. కలసి వెలసిన అమ్మ
ఆ. కనకదుర్గమ్మా కో. కనకదుర్గ
చ. అ. సూర్యచంద్రులు నీకుచూపులేనమ్మ తారలన్నీ నీకు కనకహారాలమ్మ
ఆ. పసుపు సిగ్గులు నీకు ఓ పసిడిబొమ్మా పతిలోన సగమైన మా పార్వతమ్మా
పసుపు కుంకుమ సిరులు కాపాడమ్మా ॥ముగ్గురమ్మల॥
చ. ఆ. నీ గుండెకే జాలి కృష్ణవేణమ్మ నీవు మెచ్చిన యిల్లు ఇంద్రనగమమ్మా
అ. విజయవాడకు నీవు విజయమేనమ్మ విజయాలతో మమ్ము వీక్షింపవమ్మా
బాధలనుపాపి అభయమీవమ్మా ॥ముగ్గురమ్మల॥

**అనురాగదేవత** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అ. నీ ఆట నా పాట పదిమంది చూడాలీపూట
చిరునవ్వుకు ముద్దంట సిరిమువ్వగ నేనుంటా ॥2 ॥నీ ఆట॥
చ. అందాలు నీలోన పందాలు వేస్తుంటే అరచేత పగడాల జగడాలు పడుతుంటే
తారల్లు నీకంట తానాలు చేస్తుంటే తెలుగు పాటకు ఎంకివై
తెలుగుతోట విరికంకివై కిన్నెరమీటే నవ్వులతో
కిన్నెరసాని నడకలతో ॥2॥ ॥నీ ఆట॥
చ. జడకుప్పె నీమొగ్గ నడుమెక్కడంటుంటే-పెదవుల్లు నీగుట్టు గోరింతలవుతుంటే ॥2
మా ఇంటి దీపాలు నీరూప మవుతుంటే-నీకంటి నీడల్లో నేరాగమౌతుంటే
కూచిపూడికొక ఆటవై కూనలమ్మ తొలిపాటవై
జాబిలికాచే వెన్నెలతో జాబులుపంపే కన్నులతో ॥2॥ ॥నీ ఆట॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ముందడుగు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అ. నాకొక శ్రీమతి కావాలి నీ అనుమతి దానికి కావాలి
మేనక అందం ఊర్వశి నాట్యం కలబోసి కాపురం చెయ్యాలి
చ. మీటుకుంటె రాగాలు మోగాలి నీలో మట్టుకుంటె మూడుముళ్ళు కావాలి నీతో
సన్నజాజి వత్తిళ్ళు చందమామ రాత్రిళ్ళు గడపాలిలే నువ్వు నాతో
రోజులలో చలిమోజులలో అచ్చి బుచ్చి కోపాలే గుచ్చి గుచ్చి చూడాలి
ఊరించి ఉడికించుకుంట నీవైతే జంట నాకేల రంభ ॥నాకొక శ్రీమతి॥
చ. పొద్దుకాడ ముద్దిచ్చి లేపాలి నువ్వు- ముద్దు మీద ముద్దిచ్చి లేచేది నేను
ఫిఫ్టీ కాఫీల పిల్లదాని రాగాల సరసాలతో పొద్దుపోను
కౌగిలిలో తడి హారతులూ గిల్లి గిల్లి కజ్జాలు అల్లి బిల్లి కయ్యాలు
తొలిసంజ సాయంత్రమంట ఏ కంటి చూపు నీ కంటకుండా.. ॥నాకొక శ్రీమతి॥

**ముందడుగు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల,కోరస్**

ప. అ. వేయి పడగలమీద కోటి మడుగుల నేల మోసి అలసిన స్వామి మోపిదేవి స్వామి
హరుని కంఠము వీడి హరిని నిద్దురలేపి కదలిరా కదలిరా కదలిరా ॥
చ. రుద్రవీణలలోన నిద్ర వోయిన తీగ రాగమయితే నేనురా
గానమయితే నీవురా నీలగళ గరళ జ్వాలవై విలయ లయలో రేగు లీలవై
బుసబుసల పూత్కార శర పరంపరలతో దిగ్దిగంత శ్రాంత
దుర్జనాళి ధ్వాంత గర్జనాళి ప్రకంపనలతో, లయలతో
శిష్టరక్షణ కర్మవీరా దుష్టశిక్షణ చేసిపోరా పాపారాయా పాపారాయ
సర్వపాపాలనే కాలరాయ కదలిరా కదలిరా తరలిరా ॥వేయి పడగలమీద॥
చ. నిలువెల్ల విషమైన కీటకాలకుచిక్కి కాటుపడుతున్నామురా
చేటు తెలిసీ లేచిరా రా కాలగతివై కాలనాగువై-కాలధర్మపు కర్మపాశమై
కాకోల విష విషమ కర్కోటకుల జంప సత్యమును గెలిపింప ధర్మరతి వెలిగింప
శేషశైల ప్రకంపనలతో, పగలతో ఆది తక్షక లేచిరారా-దుష్టశిక్షన చేసిపోరా
నాగరాజా నాగరాజా సర్పయాగాలకే నిత్యభోజా॥ ॥వేయిపడగలమీద॥

**ముందడుగు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. చిలకలూరిపేటకాడ చిలకో మొక్కజొన్న తోటవుంది చిలకో
మొక్కజొన్న తోటకాడ చిలకో మొక్కుబడీ ఒక్కటుంది చిలకో
ఆ మొక్కుబడీ తీర్చాల సిగ్గుపడీ ఎల్లకే మొగ్గరాల రామచిలకో ॥
ఆ. చిలకలూరిపేటకాడ పిలగో మొక్కజన్నొ తోటవుంది పిలగో
మొక్కజొన్న పాలకంకి పిలగో మొగ్గమీద వంగుతోంది పిలగో
ఆ రాలుబడీ నీదేలే కన్నెబడీ చేరుకో అబ్బురాల గోరింకో ॥
చ. ఆ. ఏటీ గట్టంటపోతే చేపా ముద్దాడమంది పిలగో,పిలగా ॥
ఊరీ గట్టంటపోతే చేనూ పెళ్ళాడమంది పిలగో, పిలగా ॥
అ. ఏరంటూ ఎండిపోతే చేపా తానెక్కడుంది చిలకో ఓ చిలకా
వానంటూ రాకపోతే చేనూ తానెక్కడుంది చిలకో ఓ చిలకా
ఆ. పెట్టుబడీ ముద్దంట అ. గిట్టుబడీ కాదంట
ఆ. కట్టుబడీ వుంటాగానీ కౌగిలింతలిమ్మంట పిలగో ఓ పిలగా॥ ॥చిలకలూరి॥
చ. అ. చీరా పెట్టంగపోతే సిగ్గూ ఛీ పోరా అంది చిలకో ఓ చిలకా
వచ్చీ వాటెయ్యబోతే పండూ దాచేసుకుంది చిలకో ఓ చిలకా
ఆ. సిగ్గూ ఒగ్గేసుకుంటె చీరా కట్టంగనేల పిలగో ఓ పిలగా
పండు దాచేయకుంటె పండక్కి రానేల పిలగో ఓ పిలగా
అ. వెచ్చబడి పోకంట ఆ. వెంటబడి రాకంట
అ. చల్లబడి పోతానేమో సందకాడ రమ్మంట॥ ॥చిలకలూరి॥

MOHANPUBLICATIONS.COM



**గోపాలకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. అందాల రాధికా – నాకంటి దీపిక నాకున్న కోరిక నువ్వేనే బాలిక
చందమామ పోలిక అందమివ్వుకానుక ॥2
ఆ. గోపాలకృష్ణుడా గోపెమ్మ కిష్టుడా రేపల్లె వీధిలో వెంటాడే కిష్టుడా
వెన్నెలమ్మ చాటుగా వేణువైన బాలుడా ॥2
చ. అ. వయసు వేయదు వాయిదాలను వలపు కలపక తప్పదులే
ఆ. అసలు తీరదు యితర పనులకు ముసురుకున్నది మనసేలే
అ. కనులకు మాటొచ్చి కౌగిలి ఇమ్మంటే ఆ. కౌగిలిలో గాలి వడగాలౌతుంటే
అ. కలవమన్నవి కలవరింతలు విచ్చలవిడిగా వెచ్చని ఒడిలో
యీ ప్రేమ గుడిలో పరువాల జడిలో ॥గోపాలకిష్టుడా॥
చ.ఆ. ఎండవెన్నెల దండలల్లెను గుబులురేగిన గుండెలలో
అ. అక్కడక్కడ చుక్క పొడిచెను – మసక కమ్మిన మనసులలో
ఆ. సన సన జాజులలో – సణిగిన మోజులలో
అ. కనబడు చూపుల్లో – వినబడు వూసుల్లో
ఆ. పలుకుతున్నవి చిలకపాపలు – చిక్కని చలిలో చక్కిలి గిలిగా
ఈ తీపి సొదలే అ. ఈనాటి కథగా ॥అందాల రాధికా॥

**గోపాలకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. గోదారి గట్టంట వయ్యారి పిట్టంట రివ్వుమంటె జివ్వుమంద నాకు మక్కువ
ఉయ్యాల జంపాల ఊగేటి వన్నెల్లో చీరకొక్క మూరతప్ప ఏమి తక్కువ
అబ్బ ఏం వయసో ఏం సొగసో అహా ఏం సొగసో ఏం వయసో
ఆ. గోదారి గట్టంట నాదారి వెళుతుంటే పూల బేరమాడేనమ్మా పూలరంగడు
రాదారి పడవల్లో రాగాలు తీస్తుంటే దొండపండు దోచేనమ్మా దొంగరాముడు
అబ్బ, ఏం మడిసో ఎంత గడుసో అహా ఎంత గడుసో ఏం మడిసో
చ అ. బేరమాడ వచ్చానే ఓలమ్మీ బెంగడపడి పోయానే ఒలమ్మీ
ముద్దు నాకు ముదిరెనే,నిద్దరంత కరిగెనే
ఆ. రాతకొద్ద, దొరికినాడే – రాతిగుండె కదిపినాడె
పూట పూటకు పూతకొచ్చిన పులకరింత గిల్లినాడే
అబ్బ ఏం మడిసో ఏం వరసో అహా ఏం వరసో ఏం మడిసో ॥గోదారి గట్టంట॥
చ. ఆ. పుట్టుమచ్చ లాంటివోడే నా స్వామి పచ్చబొట్టు లాంటివోడె నా స్వామి
పట్టుకుంటే వదలడే సెరుపుకుంటే సెదరడే
అ. వయసులాగ వచ్చినోణ్ణే వన్నెలెన్నో తెచ్చినోణ్ణే
ఈలవేసిన గోలపాపల కోలకళ్లకు మొక్కినానే
అబ్బ ఏం వయసో ఏం సొగసో అహ ఏం సొగసో ఏం వయసో ॥గోదారిగట్టంట॥

**గోపాలకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అ. అమ్మచాటు పిల్లాణ్ణి అమ్మడూ – అత్తచాటు అల్లుణ్ణి ఎప్పుడూ
ఆ చాటునా ఈ చాటునా చేద్దామా యిప్పుడే చప్పుడూ
కలల చప్పుడూ కలిసేటప్పుడూ డూ...డూ..డూ..డూ... ॥అమ్మచాటు॥
చ. అద్దెకివ్వ వేడి ముద్దు వెచ్చగా ముద్దుకొక్క ముద్దబంతి విచ్చగా
అందచందాలు, అందితేచాలు నాకు చందాలు యివ్వవా
పోజు నీకేల మంజువాణి లేత సోకుల, పూత రేకుల
తళుకు తాంబూల మిచ్చెయ్యవా... ॥అమ్మచాటు॥
చ. పిల్లగాలి రేగుతుంటే పచ్చిగా చల్లగాలి వీచె గుండె చిచ్చుగా
రంగు మీరంగా, రాశి లాభంగా కొంగు దానాలు చెయ్యనా
తుళ్లి నీ నడుము తూనీగలాడే జోరుగా లోన జోరీగపాడె
ఆకలేసిన కౌగిలింతకు వలపు వడ్డించి వాటెయ్యవా.. ॥అమ్మచాటు॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**మల్లెపూవు** సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. ఓహో ఓహో లలితా నా ప్రేమ కవితా నా ప్రేమ కవితా
గగన వీణ సరిగమలు పాడగా నీ జఘనసీమ స్వరజతుల నాడగా
తథత్తళలతో తరుణ కిరణ సంచలిత లలిత శృంగార తటిల్లత
కదలగా కనులు చెదరగా కదలిరా కవితలా వలపుకే వరదలా ॥ఓహో లలితా॥
చ. అ. మల్లెపూవులో మధువు పొంగులా వెల్లువైనదీ కవితా
నీ కన్నెవయసు నా ఇంద్రధనసుగా కదలిరావె నా లలితా
ఆ. గున్నమావిలా కన్నెమోవి సన్నాయిపాట వినిపించగా
కవి మనస్సులో తొలి ఉషస్సు నా నుదుట తిలకమే ఉంచగా
అ. నీ అందాలే మకరందాలై మల్లెసుగంధం నాలో విరిసే
ఆ. సిగమల్లె పిలుపులే అందుకో అ. సిరిమల్లె తీగవై అల్లుకో
ఆ. ఈ మల్లెపూవే నీ సొంతము.. ॥కదలిరా॥ ॥ఓహో లలితా॥
చ. ఆ. వయసుతోటలో మనసుపాటలా వెల్లివిరిసెలే నీ కథ
నా అణువు అణువు నీ వలపు వేణువై ఝల్లుమన్నదీ నా ఎద
అ. వెలుగు పాటలే జిలుగుపైటలై పరువాలే పలికించగా
పూల ఋతువు నీ లేత పెదవిలో పున్నమలై పులకించగా
ఆ. నీ ఊహలలో నే ఊర్వశినై నీ కౌగిలికే నే జాబిలినై
అ. నీ కాలిమువ్వ నా కవితగా ఆ. నా దారిదివ్వె నీ మమతగా
అ. ఈ మల్లెపూవే నా లలితగా... ॥కదలిరా॥ ॥ఓహో లలితా॥

**మల్లెపూవు** సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. ఎవరికి తెలుసు చితికిన మనసు చితిగా రగులునని
ఆ చితిమంటల చిటపటలే నాలో పలికే కవితలని ॥ఎవరికి॥
చ. మనసుకు మనసే కరువైతే...మనిషికి బ్రతుకే బరువని...
చీకటి మూగిన వాకిట...తోడుగ నీడైన దరి నిలువదని..
జగతికి హృదయంలేదని. ఈ జగతికి హృదయం లేదని...
నా జన్మకు ఉదయం లేనే లేదని... ॥ఎవరికి తెలుసు॥
చ. గుండెలు పగిలే ఆవేదనలో...శృతి తప్పినదీ జీవితం...
నిప్పులు చెరిగే నా గీతంలో నిట్టూరుపులే సంగీతం...
ప్రేమకు మరణం లేదని నా ప్రేమకు మరణం లేదని..
నా తోటకు మల్లిక లేనే లేదని... ॥ఎవరికి తెలుసు॥

**మల్లెపూవు** సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. మల్లెపూవులా వసంతం మా తోట కొచ్చింది
మరుపురాని పాటలా మనసు తలుపు మూసినవేళ
చ. రాలిపోవు పూవుకూడ రాగాలు తీసింది
మధువు గ్రోలి తుమ్మెద సోలి మత్తులోన మునిగింది
మత్తులోని మధువూ మల్లెనగవూ నీకు లేవులే... ॥మల్లెపూవులా॥

**మల్లెపూవు** సంగీతం : చక్రవర్తి గానం : సుశీల

ప. చిన్నమాట ఒక చిన్నమాట కన్నెగాలి వీచె సన్నజాజి పూచె॥3॥
జలదరించే చల్లని వేళ ॥2॥ ॥చిన్నమాట॥
చ. రాక రాక నీవు రాగా వలపు ఏరువాక నా వెంట నీవు నీ జంట నేను
రావాలి మా ఇంటిదాకా నువ్వువస్తే నవ్వులిస్తా పువ్వులిస్తే పూజచేస్తా
వస్తే మళ్లీ వస్తే మనసిస్తే చాలు మాట మాట.... ॥చిన్నమాట॥
చ. కన్ను కన్ను నిన్ను నన్ను కలిపి వెన్నెలాయె
నీ వాలు చూపే నీలోని మెరుపై విరితేనెలే వెల్లువాయే॥2॥
అందమంతా ఆరబోసి మల్లెపూల పానుపేసి
వస్తే తోడువస్తే నీడనిస్తే చాలు మాట ..... మాట.... ॥చిన్నమాట॥



**మల్లెపూవు** సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. ఎవ్వరో ఎవ్వరో ఈ నేరాలడిగేవారెవ్వరో
ఈ పాపం కడిగే దిక్కెవ్వరో ఎవ్వరో, వారెవ్వరో
చ. అందెలు సందడి చేసిన జాతరలో ఆకలేసి ఏడ్చిన పసికందులు
అందం అంగడికెక్కిన సందులలో అంగలార్చి ఆడిన రాబందులు
ఎందుకో ఈ చిందులు - ఎవరికో ఈ విందులు
ఏమిటో ఏమిటో ఏ ధర్మం ఇది న్యాయం అంటుందో
ఏ ఖర్మం ఈ గాయం చేసిందో ఏమిటో ఆ ధర్మం ఏమిటో ॥ఎవ్వరో॥
చ. శీలానికి శిలువలు కామానికి కొలువులు కన్నీటి కలువలు ఈ చెలువలు
కదులుతున్న ఈ శవాలు రగులుతున్న శ్మశానాలు
మదమెక్కి మతి తప్పిన నరజాతికి నందనాలు
ఎపుడో ఎప్పుడో ఈ జాతికి మోక్షం ఇంకెప్పుడో
ఈ గాథలు ముగిసేదింకెన్నడో..ఎన్నడో...
చ. అత్తరు జల్లిన నెత్తురు జలతారులలో మైలపడిన మల్లెలు ఈ నవ్వులు
కుక్కలు చింపిన విస్తరి తీరులలో ముక్కలైన బతుకులు ఈ పువ్వులు
ఎందరికో ఈ కౌగిళ్ళు ఎన్నాళ్ళో ఈ కన్నీళ్ళు
ఎక్కడ ఎక్కడ ఏ వేదం ఇది ఘోరం అన్నదో
ఏ వాదం ఇది నేరం అన్నదో ఎక్కడో ఆ వేదం ఎక్కడో....
చ. ఈ మల్లెల దుకాణాలు ఈ గానాబజానాలు-వెలజల్లిన కాగితాలు వెలకట్టిన జీవితాలు
వల్లకాటి వసంతాలు ఛస్తున్నా స్వాగతాలు-గట్టుతెగిన దాహాలకు తూట్లుపడిన దేహాలు
ఎక్కడో ఎక్కడో ఈ రాధల బృందావనమెక్కడో
ఈ బాధకు వేణుగానమెన్నడో ఎన్నడో ? ఎక్కడో ? ఎప్పుడో ? ॥ఎవ్వరో॥

**రాగదీపం** సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. కుంకుమ పూసిన ఆకాశంలో - ప్రణయ సంధ్యారాగాలు
అది మౌనగీతాలై చెలిమందహాసాలై నాకోసం విరిసిన కుసుమాలు
ఆ. కుంకుమ కోరిన అనురాగంతో ఉదయ సంధ్యారాగాలు
అవి మధుర భావాలై ప్రణయ గీతాలై నా సిగలో విరిసిన కుసుమాలు
చ. అ. ఎదలే తుమ్మెదలై వినిపించే ఝుంకారం పెదవులు త్వరపడితే పిలుపుకు శ్రీకారం
ఆ. కనులే కౌగిలులై కలిసే సంసారం పరువపు ఉరవడిలో మనసులు ముడిపడిపోగా
తొలిసారి కలిసెను ప్రాణాలు చెలికాని జీవనదాహాలు ॥కుంకుమ॥
చ. ఆ. కలలే కలయికలై చిగురించే శృంగారం ప్రేమను గుడి కడితే మా ఇల్లే ప్రాకారం
అ. మనసే మందిరమై పలికే ఓంకారం వలపుల తొలకరిలో తనువులు ఒకటౌతూ
తొలిసారి పలికెను రాగాలు మనసారా మధుర సరాగాలు ॥కుంకుమ॥

**అత్తకుయముడు అమ్మాయికి మొగుడు** సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. దిగుదిగు దిగు భామా ఓ ప్రేమ లోతెంతో చూద్దామా భామ
ఆ. లెగులెగులెగు వీరా ఓ వీరా వళ్ళంతా నీదే రారా
అ. రావే నీసోకు మాడా ఓ కన్నె భామా సొగసంతే చూద్దామే... ॥దిగుదిగు॥
చ. అ. వాటేసి చూశాకే ఓ భామా తెలిసింది వయసెంతో ఓలమ్మో
ఆ. ఒళ్ళొకి వచ్చాకే ఓ వీరా తెలిసింది వంపెంతో ఓరయ్యా
అ. కాటేసుకున్నాకు ఓలమ్మి కందింది నీ బుగ్గా ఎర్రంగా
ఆ. సాయంకాలం హాయిరేగి తొలిరేయి చెలరేగేవేళ ॥దిగుదిగు॥
చ. ఆ. నాపైట పడగల్లో ఓ వీరా చాపేసి పడుకుంటె తోడుంటా
అ. నా చూపు చురకన్ను ఓలమ్మో కాళింది పొంగింది వళ్ళంతా
ఆ. కవ్వించుకున్నాకే ఓరయ్యో కాళింది పొందింది వళ్ళంతా
అ. నాగస్వరమే పాటేపాడు శృతిమించి జత చేరేవేళ ॥దిగుదిగు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**అత్తకుయముడు అమ్మాయికి మొగుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. టింగురంగ చక్కనమ్మ చెక్కిలెంత మక్కువో
చెంగు చెంగు లేడిచూపు కళ్ళకెన్ని మత్తులో
దానిబుగ్గల్లో జాబిల్లికొట్టనా దాని కొప్పుల్లో చామంతి పెట్టనా
ఆ. టింగురంగ చక్కనోడు కౌగిలెంత మక్కువో
టింగు టింగు రెప్పలాడు కళ్ళకెంత తాకిడో
వాలుసందెల్లో పువ్వులేకట్టనా వాణ్ణీకట్టేసి బుట్టలోపెట్టనా ॥వాలు॥
చ. అ. నీ ఒంపుపక్క కొంపకట్టి కాపురాలు చేసేయనా
నీ ఒళ్ళుపక్క ఒళ్ళుపెట్టి కన్నెసోకు కాజేయనా
ఆ. అరె కన్నుకొట్టి కట్టుకున్న కోడెగాడికేమో కొంగే అలుసంట
కొంతసిగ్గు వేడుకున్న ఈడుతల్లి కొంతే తెలుసంట
అ. సరేనంటే సాయంకాలం చలే పంచుకోనా
అలాగంటే వేళాకోళం శృతే మించిపోదా ॥టింగు॥
చ. ఆ. నీ ముట్టడింక ఆపలేను ముద్దబంతులిచ్చేయనా
వీ పట్టుడంత తట్టుకుంటూ తందనాల కొచ్చేయనా
అ. తేమగాలి అంటుకోని ప్రేమపురాణం చెబుతా రమ్మంటా
తెల్లచీర కట్టుదప్పి భామాకలాపం ఇపుడే లెమ్మంటా
ఆ. చెలాకీల సయ్యాటల్లో సలామంట నేను
అ. గులాబీల పూదోటుంది ఛలో అంట నేను ॥టింగు॥

**మంచిదొంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. నా రెండు కళ్ళకి పువ్వులపిచ్చి నా రెండు పెదవులకి ముద్దులపిచ్చి
నా రెండు చేతులకి భజనలపిచ్చి నా వయసు దూకుడికి సోకులపిచ్చి
నాకేమో అంతులేని వలపులపిచ్చి
ఆ. నాసోకువంటికి..నాసోకువంటికి చీరలపిచ్చి
నా ఒంపుసొంపులకు రైకలపిచ్చి నాలేత నడుమునకి కులుకులపిచ్చి
నువ్వంటే నాలోన ఒకటే పిచ్చి ముద్దంటే నీకంటే నాకే పిచ్చి
చ. ఆ. నా చీరకుచ్చెళ్ళు చలిగాలి సంకెళ్ళు తగిలించనా నీకు వెనుకనుంచి
అ. కౌగిళ్ళ చిట్కాలు పడకింటి చట్టాలు నీ ఒళ్ళొ చదివించు బుజ్జగించి
ఆ. వెన్నెల వంటిమీద వాలిపో ఒప్పించి ॥2॥ సొగసుమీద కన్నువేసి తీసుకో మెప్పించి
ఆ. రాగాలే తీయించరా    అ. లాస్యాలే తగ్గించవే ॥నారెండు॥
చ. అ. నడిరేయి కష్టాలు నాకెంతో యిష్టాలు ॥2॥ తప్పించుకోబోకే పక్కనుంచి
ఆ. సరదాల చెడుగుడులు పట్టాల తొడుగులు కులికించు పలికించు పులకరించి
అ. అడ్డెవరూ లేనిచోట అందమే మురిపించి పాలపుంత అందనంత ఏలుకో ఇకనించి
అ. తేనె వాన కురిపించవే    ఆ. ప్రేమలోన కరిగించరా ॥నారెండు॥

**దొంగమొగుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. కోకమ్మా చెప్పమ్మ చెలిసోకు యేపాటిదో    ఆ. వద్దమ్మా తప్పమ్మా తెలిసాక విలువేమిటో
ఆ. కొంగుచూసి మెచ్చి వచ్చానే    ఆ. ఇచ్చే రోజే వస్తే అన్ని ఇస్తాలే
అ. ఊరించకు నన్ను వేధించడం న్యాయమా    ఆ. ॥కోకమ్మా॥
చ. అ. కన్నె కుసుమం కన్నుగీటి నిన్ను పిలిచినవేళ
తేనె వానల స్నానమాడగ తేటినై నేరానా లలలలా
ఆ. కాటువేసిన మోటు సరసం హాయి గురుతైపోదా
గుమ్ము గుమ్ముగ కమ్ముకున్న మత్తు వరదై రాదా
అ. ఓ ఓ మారం చేసే ఆరళ్ళన్ని మారాలి ఈవేళలో
ఆ. ఓ ఓ పందరివేసి అందాలన్ని వూగాలి ఉయ్యాలలో ॥కోకమ్మా॥
చ. అ. వలపు వాన కురిసినాక వయసు వరదైపోదా కోరికలతో ఏరువాక సాగుతరుణం రాగా
ఆ. కన్న కలలు కోతకొచ్చే పుష్యమాసం రాగా శోభనాల సంకురాతిరి సంబరాలే కాగా



అ. తూనిగల్లే ఆనందాలే తేలాలి ఈ గాలిలో తేనీగల్లే మకరందంలో తూలాలి ఈ పూలలో ॥కోకమ్మా॥

**కొండవీటి రాజా** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. నాకోకబాగుందా హోయ్ హోయ్ నారైక బాగుందా హోయ్ హోయ్ ॥2
కోకరైక కలవనిచోట సోకు నచ్చిందా
అ. నీకోకనచ్చింది హోయ్ హోయ్ నీరైక నచ్చింది హోయ్ హోయ్ ॥2
కోకరైక కలవనిచోట సోకు నచ్చింది
చ. ఆ. చెయ్యేస్తే చెదిరే కోక కన్నెస్తే కదిలే రైక
ఆపైన ఏమవుతుందో అంటుకోక
అ. నీ సోకే వెయ్యని కోక నీ సిగ్గే తొడగని రైక ముద్దబంతి మూటకట్టిదాచుకోక
ఆ. ఈ ప్రేమ తంధనాలలో    అ. ఈ జంట బంధనాలలో
అ. చుట్టాలై చూపు చూపు    ఆ. చుక్కాడే రేపు మాపు
ఆ. మాపట్లో మామిడిపిందె ఇవ్వమాకు ॥నాకోక॥
చ. అ. ఇరుకుల్లో నీవయ్యారం నడకల్లో జడ కోలాటం చాన్నాళ్ళు ఆరాటాలు పెంచుకోక
ఆ. కళ్ళలో కసి ఉబలాటం కవ్వించే నీ చెలగాటం ఈ చాటు పేరంటాలు ఆడుకోక
అ. నీ తీపి సోయగాలలో    ఆ. నీదంటూ కానిదేమిటో
అ. వాటేస్తా ఒళ్ళు ఒళ్ళు    అ. వేసేస్తే మూడే ముళ్ళు
అ. కౌగిట్లో గుప్పెడు మనసు గుంజుకుంటా ॥నాకోక॥

**కొండవీటిరాజా** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. మంచమేసి దుప్పటేసి మల్లెపూలు జల్లాను రారా రాజా
చిన్నచీర కట్టాను సన్నజాజు లెట్టాను రారా రాజా
దిండు ఎంత మెత్తనో మంచ మెంత గట్టిదో
చుక్కలొంక చూసుకుంటూ లెక్కబెట్టుకొందాము రారా
అ. ఆకులోన సున్నవేసి పోకచెక్కలిస్తాను రావే రావే
కోక అంచు కప్పిచూచి అందమంటు వచ్చాను రావే రావే
పండు ఎంత తియ్యనో పాలు ఎంత చిక్కనో
సోకులొంక చూసుకుంటూ సొమ్మసిల్లిపోదాము రావే ॥మంచమేసి॥
చ. అ. నిన్ను చూడకుంటే నాకు పిచ్చిగుంటది    అ. తనన తననం...
నిన్ను చూస్తే వయసు నన్ను మెచ్చుకుంటది    అ. తనన తననం.
ఆ. కౌగిలింత కోరలేక అలసిపోతివి
అ. రాతిరంత కునుకులేక రగిలిపోతిని
అ. కసి కసి ఈడు కమ్ముకొస్తే    ఆ. కందిన చెంపే కాటువేస్తే
అ. ఎట్టా ఆగను చలిలో విరులు    ఆ. యెట్టా అడగను అసలు కొసరు
ఆ. సాగాలి... నీ జోరు
అ. ఆకలేసి దప్పికేసి అందమంటు వచ్చాను రావే రావే ॥ఆకులోన॥
చ. ఆ. పెరుగుతున్న సోకుమీద మీగడున్నది    అ. తనన తననం...
పెదవి తాకి ముద్దులాగ మారుతున్నది    అ. తనన తననం...
అ. జళ్ళోపువ్వు జాబిలి పాడె    అ. ఒళ్ళో ఒళ్ళో ఒత్తిడి సాగె
ఆ. ఎంత తీరిన ఎదలో రొదలే    అ. వింత వింతగా జరిగే కథలే
ఆ. మోగాలి తొలి తాళం ॥మంచమేసి॥

**చంటబ్బాయి** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. అల్లాంటి ఇట్లాంటి హీరోని కాదు నేను
ఆ. మరి ఎట్లాంటి అట్లాంటి హీరో తమరు
అ. కిస్‌మిస్‌నై సిటీబస్‌లో కిస్ చేసిన హీమాన్ని
ఫాన్స్‌లాన్స్‌లా ప్రిన్స్‌లాగా డాన్స్ చేసిన మొనగాణ్ని
లాస్యానికి డాల్ఫిన్ని హాస్యానికి చాప్లిన్ని నే చార్లిచాప్లిన్ని
చ. అ. నార్వేలోన నారీమణుల గుండెలబాదిన ఖైదీని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. చల్లపల్లిలో పిల్లిపిల్లిలా దొరికిపోయిన ఖైదీవా
అ. హాంకాంగులో కింగుకాంలా తలదన్నిన మగధీరుణ్ణి
ఆ. బందరులోనా బల్లిని చూసి బావురుమన్నా మగధీరుడివా
అ. నా బాషకు గ్రామర్ హ్యామర్ నాఫేసుకు గ్లామర్ హేమర్
ఆ. ఇది ఎవరూ నమ్మని రూమర్ ఇక వెయ్యకి నాకిక హేమర్
అ. నేచార్లీ చాప్లిన్ని.... ॥అట్లాంటి॥
చ. అ. సిడ్నీ వెళ్ళి కిడ్నీ తీసి దానమిచ్చిన విజేతను
ఆ. వడ్లపూడి ఇడ్లీ పోటీలో ఓడిపోయిన విజేతవా
అ. మాస్కో డిస్కో ఒలింపిక్స్‌లో కాస్కోమన్న రాజుని మగమహారాజుని
ఆ. మంగళగిరిలో మహిళామండలి అధ్యక్షతకి అర్హత ఉన్న మహరాజువా మగమహారాజువా
అ. నా కండకి రెప్పలు కామిడి నా ఒంటికి ఊపిరి కామిడి
ఆ. మనసంతా చెరిచిన తాకిడి అది కోతికి చెందినట్రాజెండి
అ. నే చార్లీ చాప్లిన్ని ॥అట్లాంటి॥

### చంటాబ్బాయి  సంగీతం : చక్రవర్తి  గానం : బాలు

ప. అ. ఉత్తరాన ఏమంది ధృవనక్షత్రం – దక్షిణాన ఏమంది మలయపర్వతం
నింగిలోని తారక నీవెక్కడ నీవెక్కడ చెప్పవే నీ చిరునామా ॥2 ॥ఉత్తరాన॥
చ. చుక్కపాపనడిగాను వెన్నెలమ్మ ఏదని – పిల్లగాలినడిగాను పూలకొమ్మ ఏదని
జాణవున్న తావులే జాజిమల్లె పూవులు–ప్రాణమున్న చోటికీ పరుగులెత్తు ఆశలు
వెతికాయి నీ చిరునామా ॥2॥ తెలుపరాదటే ఓ ప్రియ భామా ॥ఉత్తరాన॥
చ. ఈ నిశీథి వీధిలో బాటసారినై – ఈ విశాల జగతిలో బ్రహ్మచారినై
నీ దర్శనభాగ్యమే కోరుకున్న కనులతో–నీ సన్నిధికోసమే బ్రతుకుతున్న కలలతో
వెతికాను నీ చిరునామా ॥2॥ తెలుపరాదటే ఓ ప్రియభామా ॥ఉత్తరాన॥

### అడవిదొంగ  సంగీతం : చక్రవర్తి  గానం : బాలు,జానకి

ప. అ. వానా వానా వందనం  ఆ.వయసా వయసా వందనం
అ. నీవే ముద్దుకు మూలధనం  ఆ. పడుచుగుండెలో గుప్తధనం
అ. ఇద్దరి వలపుల ఇంధనం  ఆ. ఎంత కురిసినా కాదనం
అ. ఏమి తడిసినా వద్దనం ఈ దినం ఆ లలా ॥వానా వానా॥
చ. అ. చలిపెంచే నీ చక్కదనం కౌగిట దూరే గాలిగుణం
గాలివానలా కలిసి రేగుతూ కమ్ముకుపోతే యవ్వనం
ఆ. చినుకు చినుకులో చల్లదనం చిత్తులు రేపే చల్లదనం
వద్దంటూనే వద్దకుచేరే వొళ్ళో ఉంది పడుచుదనం
అ. మెరుపులు నీలో చూస్తుంటే  ఆ. ఉరుములు నీలో పుడుతుంటే
అ. వాటేసుకుని తీర్చుకో వానదేవుడికి చిలిపి ఋణం ॥2॥ ॥వానావానా॥
చ. ఆ. కసిగా ఉన్న కన్నెతనం కలబడుతున్న కమ్మదనం
చెప్పలేకనీ గుండెవేడిలో హత్తుకుపోయిన ఆడతనం
అ. ముద్దుగ దొరికే తీయదనం ముచ్చట జరిగే చాటుతనం
కోరి కోరి నీ పైట నీడలో నిద్దురలేచిన కోడెతనం
అ. చినుకులు చిటపట మంటుంటె  ఆ. చెమటలు చందనమవుతుంటే
అ. చలి చలి పూజలు చేసుకో శ్రావణమాసం శోభనం ॥2॥ ॥వానావానా॥

### అడవిదొంగ  సంగీతం : చక్రవర్తి  గానం : బాలు,సుశీల

ప. ఆ. వీర విక్రమ ధీర దిగ్గజ నీకే స్వాగతాలు ॥2॥
అ. వాలుచూపుల వన్నెలాడికి వయసే అంకితాలు
ఆ. మహరాజులా మనసేలుకో  ఆ. మహరాణిలా మనువాడుకో
చ. అ. వచ్చే వసంత కాలం విచ్చే సుమాలగంధం నీకై తపించి నిన్నే జపించే అందం
ఆ. కవ్వించు తేనెదీపం కౌగిళ్ళ ప్రేమ శిల్పం నేనై చలించి నిన్నే వరించే బంధం
ఆ. కొండంటి పండు ముద్దంట  అ. నా కొండమల్లి నువ్వంట
ఆ. రసాల నవరసాలు  ఆ. యమ మసాల వేడిలో



లవ్‌బాయ్‌లా లాలించరా  ఆ. కౌబాయ్‌లా కవ్వించనా ॥వీర॥
చ. అ. వాటేయ్యకుంటే పాపం వయ్యారమెంత శాపం
పూచేటి సోకు దాచేసుకోకు నేరం
ఆ. వలపన్నదెంత వేగం వలవేసి పట్టె మోహం తీరేదికాదు నూరేళ్ళ తీపి దాహం
ఆ. నీరూపు నాకు చుక్కంట  ఆ. నాలేత బుగ్గ ఇమ్మంట
అ. పెట్టించు లగ్గమెట్టించు  ఆ. ముద్దుపుట్టించే వేళలో
చ.ఆ. కౌగిళ్ళు నీకు పంచే కసి ఈడుకాస్త పెంచే కవ్వింతలోనే వున్నంత దోచిపోరా
అ. మల్లెల్లో ఇల్లుకట్టి మసకల్లో కన్నుకొట్టి దీపాలవేళ తాపాలు తీర్చిపోవే
ఆ. చిలకంటిదాన్ని నేనంట  అ. అలకల్లో వుంది సోకంతా
ఆ. తందాన తాన తందానా  అ. జంట తాళాలే సాగనీ
ఆ. హీరోలకే హీరోవిరా  ఆ. హీమాన్‌లా ప్రేమించనా ॥వీర విక్రమ॥

### చాణక్య శపథం  సంగీతం : చక్రవర్తి  గానం : బాలు,జానకి

ప. అ. వేడి వేడి వలపులు మూగమూగ పిలుపులు
ఆ. తేనె కలలు చినుకులు ముట్టుకుంటె వలపులు ఓ మనసా తెలుసా హే
అ. జాజిపూల తేరుమీద ప్రేమయాత్ర  ఆ. జాబిలమ్మ ఇంటిదాకా జంటయాత్ర
చ. అ. ఏదేశమేగినా ప్రేమ ఒక్కటే  ఆ. ఏడేడు జన్మల బంధమొక్కటే
ఆ. ప్రేమలేనినాడు బ్రతుకు చీకటి  అ.పెదవులు కలిసేది ముద్దు ఒకటే
ఆ. ముద్దిచ్చి పెట్టేను తడి ఒక్కటే  అ. ఆ జతనే జతలో పలికే ॥వేడి వేడి॥
చ. అ. నీలాల నీ కురులు తెరల మాటున ఈనాడే చూస్తున్న చంద్రబింబము
ఆ. మంచుగాలి తగిలి నీ మల్లెపూలు రగిలితే
అ. వలపే వలలై బిగిసే ॥జాజిపూల॥
చ. అ. నీలోనే చూస్తున్నా ఇంద్రధనస్సులు  ఆ. నీకే నేనిస్తున్నా ఏడురంగులు
అ. నీవు నవ్వుతుంటే తారమీదగా  ఆ. బుగ్గల్లో మంచాలు సరిచెయ్యనా
అ. మెళ్ళో మెరుపంతా దోచెయ్యానా  ఆ. ఈ రథమే కదిలె ఒడిలో ॥జాజిపూల॥

### జస్టిస్ చౌదరి  సంగీతం : చక్రవర్తి  గానం : సుశీల,శైలజ,బాలు

ప. అ. శ్రీలక్ష్మి పెళ్ళికి చిరునవ్వు కట్నం మాలక్ష్మి పెళ్ళికి మమతే పేరంటం
ఆ. చిగురు తొడిగే సిగ్గు చీనాంబరాలు తడిసి మురిసే కళ్ళు నీ తలంబ్రాలు ॥శ్రీలక్ష్మి॥
చ.సు. కనుబొమ్మల నడుమ విరిసింది శివధనుస్సు... కన్నుల్లో మెరిసింది కన్నె సీతా మనస్సు
శై. కనుబొమ్మల నడుమ విరిసింది శివధనుస్సు కన్నుల్లో మెరిసింది కన్నె సీత మనస్సు
సు. ఆ రామచంద్రుడు నెలవంకలిస్తాడని
శై. ఆ... ఆ రామచంద్రుడు నెలవంకలిస్తాడని..
సు. పొడిచింది ఆ చుక్క బుగ్గమీదపుడు...
అ. అందాల కెందుకు గంధాల పూతలు...అందాలకెందుకు గంధాల పూతలు...
కళ్ళలో వెలుతురు...మా పెళ్ళికూతురు ఈ పెళ్ళికూతురు... ॥కో. శ్రీలక్ష్మి॥
చ. సు. అడగలేదు అమ్మనైనా.. ఏనాడు ఆ కలని అలుసు చేయవద్దు మీరు తానేమి అడగదని
అ. అడగబోదు సిరిసంపదలు..ఏనాడు పెనిమిటిని..అడిగేదొక ప్రేమ అనే పెన్నిధిని..
శై. చెప్పలేని మూగబాధ చెప్పకనే తెలుసుకో...
అ. మాటలకే అందని మనసుచూపులతో...తెలుసుకో రెప్పవలే కాచుకో... ॥కో. శ్రీలక్ష్మి॥

### జస్టిస్ చౌదరి  సంగీతం : చక్రవర్తి  గానం : బాలు,సుశీల

ప. అ. నీ తొలిచూపులోనే ప్రేమకు పెళ్ళికి వంతెనవేసిన శుభలేఖలే చూసుకోనా
వాలిన సందెల వలపులకుంకుమ తిలకాలుగా దిద్దుకోనా
నీ ఎదలో నా ఎదనే శారదవై అనురాగాలుగా మీటువేళ
ఆ. నా తొలిచూపుతోనే నింగిని నేలకు వంచిన చెక్కిట చిరుచుక్కగా వుండిపోనా
అల్లుకు పోయిన ఆశలముంగిట తొలిముద్దులే దిద్దుకోనా
నీ శృతిలో సుస్వరమై నీలయతో మనసుయ్యాలగా ఊగువేళ
చ. అ. చిగురు సొగసు చితిమితేనే దీపమవ్వాలి నా కంటికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తొడిమలన్నీ పూలు తొడిగి తొలకరించాలి నీ నవ్వుకి
ఆ. నీలి నింగి తెల్లమబ్బు గొడుగు పట్టాలి నీ రాకకి
వాగువంక వెల్లివిరిస మడుగులొత్తాలి నీ కాళ్ళకి
అ. కన్నులలో హారతివై కౌగిలిలో శ్రీమతివై
కరిగేది ఎన్నాళ్ళకో మది ఆలాపనై సాగువేళ ॥నీ తొలి॥
చ. ఆ. కోకిలమ్మ కొత్తచీర సారెలడగాలి మన పెళ్ళికి
కోనసీమ కొబ్బరాకు పందిరెయ్యాలి మన ఇళ్ళకి
అ. మాఘమాసాలు ముందు రావాలి మంచి లగ్గాలు చూసి
రామచిలకల్ల ప్రేమ పలుకుల్లు పెళ్ళిమంత్రాలు చేసి
ఆ. కలలన్నీ కాపురమైన మమతలకే గోపురమై
కలిసేది ఎన్నాళ్ళకో శుభశకునాలు పలికేటివేళ ॥నీ తొలి॥

## జస్టిస్ చౌదరి — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు

ప. చట్టానికి న్యాయానికి జరిగిన ఈ సమరంలో
ధర్మానికి రక్తానికి జరిగిన సంగ్రామంలో
కడుపుతీపికి కట్టుబడని తీర్పు – కన్నీటికి కరిగిపోనిదీ తీర్పు
ఇది ఆ దైవమే ఇచ్చిన తీర్పు – తప్పా తప్పా తప్పా
చ. కఠినమైనది ధర్మం కన్నులేనిది న్యాయం
మనసులేనిది చట్టం మనిషి జన్మకిది ఖర్మం
న్యాయమూర్తిగా నేనున్నప్పుడు న్యాయస్థానం నాదైనప్పుడు
నాకు మీరు లేరు నేను నేనుకాదు ఇది ఆ దైవమే ఇచ్చిన తీర్పు ॥చట్టానికి॥
చ. సత్యంకోసం హరిశ్చంద్రుడు సతీసుతులనెడబాసినది
గర్భవతి సీతమ్మను రాముడు కారడవికి పంపించినది
కన్నతల్లినే కాదని కర్ణుడు రాజ్యత్యాగం చేసినదీ
కన్నకొడుకునే కాదని నేనీ కన్నీటిని దిగమింగుతున్నది ఎందుకోసం.....
దహించినా అది ధర్మం కనుకా సహించాలి అది సత్యం కనుక
కృశించినా నే నశించినా అది న్యాయం కనుక...
ఆ న్యాయమే నా దైవం కనుక ॥చట్టానికి॥

## నాదేశం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. ప్రేమకు పేరంటము.. సీతారాముల కళ్యాణము ఏడేడు జన్మల వెలిగే ఈ బంధము
ఎదురైన శుభవేళ పలికింది గుడిగంట...
ఆ. ప్రేమే కళ్యాణము సీతకు శ్రీరాముడే ప్రాణము ఎన్నెన్నో జన్మల
రాగమే ఈ బంధమే మనసైన తనువే..నా మనువాడే జగమంతా.. ॥ప్రేమ॥
చ. అ. నిన్ననే అనుభవాల జల్లుగా చిన్ననాటి కలలుకాసి చల్లగా
ఆ. కొమ్మలన్ని రెమ్మ చీర కట్టగా రెమ్మలన్ని పూలమాల లల్లగా..
అ. మెరసిన సంధ్యల్లో .... తడిసిన గుండెల్లో వలపుల తొలివీణ రాగాలే తీయగా..
ఆ. బంధమే అందమై... అ. అందమే సొంతమై...
ఆ. నీ పేర...నాపేర.. ప్రేమే బ్రతికుండగా... ॥ప్రేమే॥
చ. ఆ. స్నేహమొకటి దాహమయిన వేళలో...చిరుగాలి ఎంత తీపిమోహమో
అ. చిన్ననాటి చిలిపిదాని రూపమే...చీరచెదరి వచ్చె ఎంత చిత్రమో
ఆ. మమతల సందడిలో..మమతల మాధురిలో..కలసిన పులకింత పూలే వెదజల్లగా
అ. రూపమే..దీపమై ఆ. ప్రేమకే..ప్రాణమై
అ. వేదాలు నాదాలు ప్రేమలనే పాడగా ఆ. ప్రేమంటే గుండెల్లో దైవాలై వెలయగా॥ప్రేమకు॥

## నాదేశం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. చల్లపల్లిలో చల్లలమ్మే చక్కనైనా పిల్లదానా ॥2॥
చల్లాకావాలే పిల్లాకావాలే అచ్చంగా గుత్తంగా మొత్తం కావాలే
ఆ. చల్లపల్లి చల్లలడిగే చక్కనోడా టక్కరోడా ॥2॥



చల్లాలిస్తాలే వెన్నాలిస్తాలే అచ్చంగా వెచ్చంగా అన్నీ ఇస్తాలే ॥చల్లపల్లి॥
చ. అ. కడవలోన కవ్వమల్లె నడుముకదలి నవ్విస్తుంటే ॥2॥ గొడవగుంది గుండెలోనా తీరే దెట్టాగా
ఆ. చెరకుమీద మీగడల్లే పెదవిమీద ముద్దిస్తుంటే ॥2
గడవకుంది పొద్దుకావాలే పాలల్లో పెరుగల్లె తోడుకావాలే నీతోడు కావాలె ॥చల్లపల్లి॥
చ.ఆ. చిన్నవాడి చురుకులన్ని సిగ్గులన్ని దోచేస్తుంటే ॥2॥ఊరుకోని అంతజోరు ఆపేదెట్టాగా
అ. చిన్నదాని కులుకులన్ని చీరమడతే చెప్పేస్తుంటే ॥2॥ అడగరాని అసలువడ్డీ అడిగేదెట్టాగా
ఆ. వేశాకోశాలే వేళపాళాలై కౌగిళ్లై పెళ్ళిళ్ళై అల్లుకోవాలి ఒక ఇల్లు కావాలి ॥చల్లపల్లి॥

## నా దేశం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు

ప. హేహే హె హే రోజులన్ని మారే రెజులన్నిమారే నీపోజులింక మానవే ॥2॥
కష్టజీవిచెంత నీ కాసు విలువ ఎంతలే ॥రోజులన్ని॥
చ. బేరమాడతావు...గేలమేయలేవు మా పేదగుండె ప్రేమని
డబ్బులున్న కొమ్మ ఓ కొమ్మా పెద్దమ్మా ॥2
డబ్బులున్న కొమ్మ నువు దుబ్బుకైనా చెల్లవే
డాబులింకమాని..ఓ డాబులింకమాని నీయింటి దారిపట్టలే ॥రోజులన్ని॥
చ. నీతిలేని డబ్బే నీ జాతికున్న జబ్బులే సాటిమనిషిమీద...
అరె సాటిమనిషిమీద జాలైన నీకు రాదటే జాలిలేని గుండె అరెరెరెరె రెరెరె
జాలిలేని గుండె ఓ నాపరాతి బండలే బొచ్చుకుక్క సాటి...
నీ బొచ్చుకుక్క పాటి విశ్వాసమైన లేదటే ॥రోజులన్ని॥
చ. కోడిగొంతునొక్కి...అరె గుండె గొంతునొక్కి నీగొప్పలింక చెప్పకే
ఉన్న యింటిపిల్ల ఓపిల్లా జోకిల్లా ఓపిల్లా, జోకిల్లా ఓ పిల్లా
మంచి మాటవింటే మరియాద నీకు దక్కునే
పోజు తగ్గకుంటే నీ పోజు తగ్గకుంటే బూజు దులుపుతానులే
అరె పోజు తగ్గకుంటే నీ బూజుదులపుతానులే ॥రోజులన్ని॥

## డ్రైవర్‌రాముడు — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. ఆ. మామిళ్ళ తోపుకాడ పండిస్తే మరుమల్లె తోటకాడ పువ్విస్తే
ఏలికేస్తే కాలికేసి కాలికేస్తే ఏలికేసి ఎత్తికుదేశాడే అబ్బాడిదెబ్బ చిత్తుచిత్తుచేశాడే॥2
అ. నిమ్మకూరు రోడ్డుదాటి నే వస్తే నిడుమోలు లాకుకాడ ఆపేస్తే
ఏలికేస్తే కాలికేసి కాలికేస్తే ఏలికేసి ముద్దిచ్చిపోవేమే బజ్జీలబుజ్జి ముచ్చటైన తీర్చవేమే
చ. అ. గజ్జల గుర్రమంటి కుర్రదానా ఈ మద్దెళ్ళ ఆపలేనె మనసులోన
సజ్జాచేనల్లె ఎదిగివున్నదానా ఈపిట్టపొగరు చూడవేమే వయసులోన
ఆ. మునిచూపువేళకొస్తే ముడుపులన్ని కట్టిస్తా చుక్క పొడుపు చూసివస్తే మొక్కులన్ని తీరుస్తా
వలపులన్ని వడ్డిస్తా వయసువడ్డీ చెల్లిస్తా ॥2 ॥మామిళ్ళ॥
చ.ఆ. ఏడు నిలువులెత్తు వున్న కోడెగాడ నీ చుట్టుకొలత చూడలేను బీడుకాడ
దిక్కులన్ని ఒక్కటైన చక్కనోడా నీ ట్రక్కుజోరు ఈడకాదు ఇంటికాడ
అ. పంటకెదిగే వయసుకాస్త కుప్పవేసి నూర్చేస్తా జంటకొదిగే సొగసులన్ని
ఇప్పుడే నే కాజేస్తా మనసులోనే చోటిస్తా ॥2॥ ॥నిమ్మకూరు॥

## డ్రైవర్ రాముడు — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. ఆ. దొంగ దొంగ దొరికాడు దొంగలబండి ఎక్కాడు
పిల్లగాడు నా జతగాడు తొలిముద్దు మలిముద్దరేశాడు
అ. దొంగ దొంగ దొరికింది దొంగలబండి ఎక్కింది
పెరిగింది చలి పెరిగింది నులివెచ్చగా చిచ్చు రగిలింది
చ. అ. లేనట్టు ఉన్నట్టి ఆ లేతనడుమే తీగల్లె నన్నల్లుకుంటే
ఆ. ఉన్నట్టు పసిగట్టి ఆ చేతి ఒడుపే తీగల్లో రాగాలుతీస్తే
అ. ఆ కొప్పుల్లోమల్లె గుప్పంటే నా గుండెగుమ్మెత్తిరమ్మంటే
ఆ. సూదంటు రాయంటి ఆ చూపే నాదంటు లేకుండ లాగేస్తే
అ. చెట్టాపట్టాలేసుకుంటూ కష్టాలెన్నో దాటుకుంటూ
ఆ. చెట్టాపట్టాలేసుకుంటూ కష్టాలెన్నో దాటుకుంటూ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. చెలరేగిపోవాల శానాళ్ళు చెరిసగమైపోవాల నూరేళ్ళు ॥దొంగ దొంగ॥
చ. ఆ. ఈ జోరు ఈ హోరు నేనాపలేనె ఈ చుక్క నాపక్కనుంటే
ఆ. ఈ కుదుపు నీ కదుపు నేనోపలేను వాటేసి నువ్వాపకుంటే
అ. వైశాఖ ఉయ్యాలలైతే నీ జడతోన నా నడుమాడుకుంటే
ఆ. చెక్కిళ్ళపైవాడి పెదవి చేవ్రాలు చేసేస్తువుంటే
అ. నువ్వూ నేను రివ్వుమంటే గువ్వాగూడూ నవ్వుతుంటే
ఆ. నువ్వూ నేను రివ్వుమంటే గువ్వాగూడూ నవ్వుతుంటే
అ. దాటాలి మన రైలు గండాలు ఆ. మనపాటలే పచ్చ జండాలు ॥దొంగ దొంగ॥

## డ్రైవర్‌రాముడు సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. వంగమాకు వంగమాకు-వంగి వంగి దొంగలాగ పాకమాకు ॥2
వంగుతుంటే కొంగులోని గుట్టంతా రట్టమ్మో చుక్కమ్మో వంగమాకు
ఆ. లాగమాకు లాగమాకు లాగిలాగి పైటకొంగు జారనీకు ॥2
లాగుతుంటే కొంగుచాటు గుట్టంతా రట్టయ్యో రామయ్యో లాగమాకు
చ. అ. ఈతముల్లు గుచ్చుకుంటే ముంజలాంటి లేతవళ్ళు గాయం
తోటమాలి చూశాడా..బడితె పూజ ఖాయం
ఆ. మాలి నాకు మామేలే తోటకూడ మాదేలే ॥2
ముల్లయినా నన్నుతాకి పువ్వై పోతుందిలే రామయ్యో వెళ్ళిరావయ్యో ॥2 ॥వంగమాకు॥
చ. ఆ. చేనుమీద చౌరవచేస్తే చెంపమీద చేతిముద్ర ఖాయం
నేను గొడవచేశానా...ఎవరు నీకు సాయం
అ. ఆడచెయ్యి తగిలితే హాయినాకు రగిలితే ॥2॥
వంగతోటలో సరసం వరసే అవుతుందిలే చుక్కమ్మో నాకు చిక్కమ్మో ॥2॥ ॥వంగమాకు॥

## పదహారేళ్ళ వయస్సు సంగీతం : చక్రవర్తి గానం : బాలు,జానకి

ప. అ. పంటచేలో పాలకంకి నవ్వింది..పల్లకీలో పిల్ల ఎంకి నవ్వింది
పూతరెల్లు చేలు దాటే ఎన్నెల్లా లేతపచ్చ కోనసీమ..ఎండల్లా..
అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే
కో. అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే ॥పంట॥
చ. ఆ. శివగంగ తిరునాళ్ళలో...నెలవంక తానాలు సెయ్యాల
చిలకమ్మ పిడికిళ్ళతో గొరవంక గుడిగంట కొట్టాల....
అ. నువ్వు కంటిసైగ సెయ్యాల..నే కొండపిండి కొట్టాల
మల్లినవ్వే మల్లిపూవు కావాలా... మల్లినవ్వే మల్లిపూవు కావాలా...
ఆ...నవ్వుకే ఈ నాపచేను పండాల...
కో. అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే ॥పంటచేలో॥
చ. ఆ. గోదారి తరగళ్ళలో మాపైరు బంగారు పండాల...
ఈ కుప్ప నూర్పిళ్ళతో మా ఇల్లు వాకిళ్ళు నిండాల...
అ. నీ మాట బాట కావాలా.. నాపాట ఊరు దాటాల..
మల్లిచూపే పొద్దు పొడుపై పోవాలా మల్లి చూపే పొద్దు పొడుపై పోవాలా
ఆ పొద్దులో మాపల్లె నిద్దుర లేవాల
కో. అమ్మాడి నవ్వవే...గుమ్మాడి నవ్వవే..గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే ॥2 ॥పంటచేలో॥

## పదహారేళ్ళవయసు సంగీతం : చక్రవర్తి గానం : బాలు,జానకి

ఆలాపన. ఆ.. ఆc....ఆ...ఆ...ఆ...ఆ..ఆ.....ఆ..
ప.అ. కట్టు కతలు సెప్పి నేను కవ్విస్తే నిన్ను నవ్విస్తే.. బంగారు బాలపిచ్చుకా..
మామల్లి నవ్వాల పకపక మల్లీ మల్లీ నవ్వాల పక పక... ॥కట్టుకతలు॥
చ. అనగననగా...ఒక అల్లరి పిల్లోడు... ఒకనాడా పిల్లాణ్ణి సీమ కుట్టింది
సీమకుట్టి సిన్నోడు ఏడుస్తూంటే సీమా సీమా ఎందుకు కుట్టావంటే
పుట్టలో ఏలెడితే కుట్టనా నేను కుట్టానా అంటా కుట్టనా అన్నది అది విన్న సిన్నోడు
ఎక్కి ఎక్కి ఏడ్చాడు ॥2॥ కుయ్యో మొర్రో ॥2॥ ॥కట్టు కతలు॥
చ. ఆ. పల్నాటి పడుచుపిల్ల కోటిపల్లి రేవుదాటి



బంగారి మావ కోసం ......గోంగూర సేనుకోస్తే ...ఆ c
ఆ. ఆc...ఆc...ఆc.....ఎన్నెలంటి నా ఓడు సెందురుడా...
ఎంత దెబ్బతీసాడు... సెందురుడా.. బుగ్గమీద నాఓడు
సెందురుడా...ముద్దరేసి పోయాడు సెందురుడా
పోయినోడు.... పోకుండా... రాత్రి నాకల్లోకొచ్చాడు.....
సిన్ననాటి ముచ్చటే సిలక పచ్చన ఒకనాటి మాటైనా నూరేళ్ళ ముచ్చట...
నూరేళ్ళ ముచ్చట...ఆ...
అ. నీలాటి రేవులో నీడలరాగం..సాకిరేవులో
ఉతుకుడుతాళం నీలాటిరేవులో నీడలరాగం..
సాకిరేవులో ఉతుకుడుతాళం...దదరినతా..
తదరిన...తదరిన...ఆ....ఆ......ఆ......

## పదహారేళ్ళవయసు సంగీతం : చక్రవర్తి గానం : యస్.జానకి

ప. సిరిమల్లెపువ్వా సిరిమల్లె పువ్వా చిన్నారి చిలకమ్మా నా వాడు ఎవరే
నా తోడు ఎవరే ఎన్నాళ్ళకొస్తాడే... ॥సిరిమల్లె॥
చ. తెల్లారబోతుంటే నా కల్లోకి వస్తాడే కళ్ళారా చూద్దామంటే నా కళ్ళు మూస్తాడే
ఆ అందగాడు నా ఈడు జోడు ఏడే ఈ సందెకాడ నా చందమామ రాడే
చుక్కల్లారా దిక్కులుదాటి వాడెన్నాళ్ళకొస్తాడో... ॥సిరిమల్లె॥
చ. కొండల్లో కోనల్లో కోయన్న ఓ కోయిలా ఈ పూలవానల్లో ఝుమ్మన్న ఓ తుమ్మెదా...
వయసంతా వలపై మనసే మైమరపై ఊగినే పగలంతా దిగులూ రేయంతా పగలూ రేగెనే
చుక్కల్లారా దిక్కులుదాటి వాడెన్నాళ్ళకొస్తాడో ॥సిరిమల్లె॥

## పచ్చని కాపురం సంగీతం : చక్రవర్తి గానం : జేసుదాసు,జానకి

ప.ఆ. వెన్నెలైనా చీకటైనా చేరువైనా దూరమైనా
ఆ. నీతోనే జీవితము అ. నీ ప్రేమే శాశ్వతము
ఆ. ఏ జన్మదో ఈ బంధము అ. ఏ జన్మదో ఈ బంధము
ఆ. నింగీ నేలా సాక్ష్యాలు అ. నింగీ నేలా సాక్ష్యాలు
ఇ. ప్రేమకు మనమే తీరాలు
అ. వెన్నెలైనా చీకటైనా ఆ. చేరువైనా..దూరమైనా
అ. నీతోనే జీవితము ఆ. నీ ప్రేమే శాశ్వతము
చ. అ. జ్ఞాపకమేదో నీడల్లో తారాడే.. స్వప్నాలేవో నీకళ్ళు దోగాడే
ఆ. కౌగిలింతలోన గాలి ఆడకూడదు చుక్కలైన నిన్నూ నన్నూ చూడకూడదు
అ. నీ స్వరము నాదైనది నేను దేహమల్లే
నీవు ప్రాణమల్లె ఏకమైన రాసలీలలోనా ఆ. ॥వెన్నెలైనా॥
చ. ఆ. అంతంలేని.. ఈరాగబంధంలో అంచున నిలిచి నీవైపే చూస్తున్నా
అ. పున్నమింట కట్టుకున్న పూలడోలలు ఎన్నడింక చెప్పవమ్మ బారసాలలు
ఆ. ఆ ముద్దులే మూడైనవి...బాలచంద్రుడొస్తే..
నూలుపోగులిస్తే..ఇంటిదీపమాయె జంటప్రేమ... అ. ॥వెన్నెలైనా॥

## అగ్నిపర్వతం సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. ఇదే ఇదే రగులుతున్న అగ్నిపర్వతం ఇదే ఇదే మండుతున్న మానవ హృదయం
రక్తంతో రాసుకున్న రాక్షసగీతం..॥2॥ ॥ఇదే ఇదే॥
చ. సప్తతాళముల చాటున సర్వధర్మములను మరచి
వంచనతో వాలి వధను కావించిన స్వార్థపరుడు ఈ రాముడు కాడా
ఆదికాదా నేరం - దానికి లేదా శిక్ష రథచక్రం కుంగినపుడు వక్రధర్మాన్ననుసరించి
రాధేయుని చంపించిన రాజకీయ సూత్రధారి ఈ కృష్ణుడు కాదా
అదికాదా నేరం దానికి లేదా శిక్ష ఇదేనా స్థాపయామిధర్మం ఇదేనా రక్షయామి సంఘం
ఆ దేవుడి పాపాలే లోకానికి పుణ్యమా ఆ దేవుడు చేసిన బొమ్మను నేచేస్తే నేరమా ॥ఇదేఇదే॥
చ. శీలవతి, మానవతీ, సీతవంటి నా తల్లిని పరిహాసించి పరాభవించి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాళ్ళుకొట్టి చంపినపుడు – కన్నతల్లి కన్నీరుకి ఏ ఖరీదు కట్టిందీ కసాయిలోకం
అదా లోకధర్మం ఇదా మీకు న్యాయం తనకంటూ జన్మనిచ్చి, తనకంటూ మరణించిన
తల్లికింత చోటివ్వని వల్లకాటి రాజ్యంలో తప్పటడుగులేస్తూనే తల్లిశవం లాగినపుడు
కరుణించిందా సంఘం ఇదికాదా దారుణం ఇదికాదా అక్రమం
ఇదేనా సకలవేదసారం ఇదేనా వేదవిహితధర్మం
దానవ మానవ సంఘపు ధర్మానికి లొంగనా రగులుతున్న హృదయాగ్నికి నేనే బలి అవ్వనా ॥ఇదే॥

## అగ్నిపర్వతం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,జానకి

ప. ఆ. ఈగాలిలో ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓ
ఈగాలిఓ ఓ ఓ ఓఓ ఓఓ ఓఓ
ఎక్కడో అలికిడి ..స్స...హ...అక్కడే అలజడి స్స....హ
మత్తుగా తడబడి...మెత్తగా జతపడి...
కట్టెను కౌగిలి ఒకవంక తట్టెను చెక్కిలి నెలవంక
ఏమౌతదో ఏమిటో...ఓ ఓ ఓ
అ. ఈగాలిలో ఓ ఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓ ఓఓఓ ఓఓఓ ఓఓఓఓ
ఈ గాలిలో ఓ ఓ ఓఓ ఓఓ ఓఓ ఓ
ఎక్కడో అలికిడి స్స...హ...అక్కడే అలజబడి...స్స...హ
మత్తుగా తడబడి..మెత్తగా...జతపడి..
చెక్కిలి గుంతలు ఒకవంక...చక్కిలి గింతలు ఒక వంక
ఈ కాస్తకే ఎందుకో ఓఓ ఓఓ.... అ. ॥ఈగాలిలో॥
చ. ఆ. నవ్వినవేళా మధుమాసంలో విరబూసే నా కోర్కెలే
అ. పూవూ నేను పుట్టిననాడే వాలాము నీ పక్కనే
ఆ. వేసవి ఒడిలో వెన్నెల జడిలో
అ. తనువులు కలిపే పెదవుల ముడిలో...నీప్రేమ పందిళ్ళలో ఓఓఓఓఓ
ఆ. ఈగాలిలో అ. ఈ గాలిలో॥
చ. అ. లల లల లల లల లల ఆ. లల లల లల లల ల లల ల
ఆ. తాకినచోట తాంబూలంలా ఎరుపెక్కెనే చెక్కిలీ
అ. పొద్దూ ముద్దూ పుట్టేచోటా ఎరుపెక్కవా దిక్కులే
ఆ. ఎదచలి పెరిగే ఎదరకు జరిగే అ. కథ ఇకమొదలై కౌగిట బిగిసే
ఆ. ఈ సందె సయ్యాటలో అ. ॥ఈ గాలిలో॥

## వజ్రాయుధం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,జానకి

ప. అ. సన్నజాజి పక్కమీద సంకురాత్రి మొగుడూ పెళ్లాలుగా మొదటిరాత్రి
పెదవులు అడిగిన నిశిరాత్రి కౌగిలి అడిగిన కసిరాత్రి కవ్విస్తున్నది చలిరాత్రి ॥2
ఆ. సన్నజాజి పక్కమీద సంకురాత్రి మొగుడూ పెళ్ళాలుగా మొదటిరాత్రి
పెదవులు అడిగిన నిశిరాత్రి కౌగిలి అడిగిన కసిరాత్రి కవ్విస్తున్నది చలిరాత్రి
చ. ఆ. పాలు పట్టుకొచ్చాను పంచదార వేసుకో పండు పట్టుకొచ్చాను కత్తికోసి పంచుకో
అ. పాలుపంచుకుంటాను పడుచందము పండుచ్చుకుంటాను పట్టెమంచము
ఆ. సద్దు చేయకు నిశిరాత్రి అ. ముద్దు ఇచ్చుకో నడిరాత్రి ।2
అ. హద్దు తెలుసుకో తొలిరాత్రి చలిరాత్రి ॥సన్నజాజి॥
చ. అ. తెల్లచీర తెచ్చాను తెల్లవార్లు కట్టుకో మల్లెపూలు తెచ్చాను మంచమంతా జల్లుకో
ఆ. కిందపడ్డ తేనెలన్ని నువ్వు పిండుకో కోడికూత పెట్టించి నువ్వు పండుకో
అ. రతికే తెలియని రసిరాత్రి ఆ. శృతులే కలిపిన సుఖరాత్రి
అ. ఎరగని వానికి యమరాత్రి – యమరాత్రి ॥సన్నజాజి॥

## వజ్రాయుధం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,జానకి

ప. అ. కృష్ణమ్మ పెన్నమ్మ పెనవేసుకున్నట్టు పెదవుల్ని కలిపేయనా
గోదారి కావేరి ముద్దాడుతున్నట్టు కొంగుల్ని ముడివేయనా
అలనై చలించనా కళలై వరించనా నీలోపొంగేటి అందాల పందిళ్ళలో
ఆ. గంగమ్మ యమునమ్మ ఒడి చేరుకున్నట్టు ఒళ్ళంతా తడిమేయనా



మదినే చలించనా మదిలో వసించనా–పాలుతేనెల్ల పరువాల పందిళ్ళలో....
చ. అ. తళుకు బెళుకులొలుకు కలికి చిలక నడకలో–కడవకైన ఎడమలేని తొడిమ నడుమలో
ఆ. వయసు అల సొగసుకళ వీచుచున్నదీ – మనసు తడి మదిని ఒడి చేరుచున్నదీ
అ. వలపు చీర వంశధార పిలుపు వినిపించె నా గుండెలో
ఆ. వాగువంక సాగేదాక జరిగే ఈ సంగమం ॥కృష్ణమ్మ॥
చ. ఆ. అలలు తగిలి శిలలు పలుకు శిల్పవేళలో–నదులు ఎదన నటనమాడు చిలిపి మువ్వలో
అ. కౌగిలిలో స్వాగతమే పలుకుచున్నది–కామునితో కాపురమే అడుగుచున్నది
ఆ. కిన్నెరసాని కిలకిలలన్ని సిరసు చేరాయి సిరిమల్లెలై
అ. కడలి నదులు కలిసేదాకా సాగే ఈ సంగమం ॥గంగ॥

## అరుణకిరణం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,జానకి & కోరస్

ప. ధన్వంతరి వారసులం – ధరణిలోన దేవతలం
వ్యాధులతో బాధలుపడే ఆర్తుల క్షేమంకోసం–కృషిచేసే కర్మయోగులం
మనకెందుకు మనసులేని నినాదాల రణరంగం
జీవులనే పావులతో ఆడుకునే చదరంగం
చ. పసిపాపలు కోల్పోయిన తల్లుల ఆక్రందనలో తాళిబొట్టు తెగిపోయిన తరుణుల ఆవేదనలో
శ్మశానమైపోతుంటే ఈ వైద్యాలయం ఎక్కడుంది కారుణ్యం ఎందుకింత యమధర్మం
ఈ దీనుల సమాధులే విజయానికి పునాదులా
ఎందుకిలా ప్రాణంతో వ్యాపారం–ఎన్నాళ్ళిలా వైద్యంతో దారిద్ర్యం ॥ధన్వంతరి॥
చ. పట్టం పొందినవాడు చేసిన మన వాగ్దానం–మరచిపోతె జరిగేది సామూహిక బలిదానం
జ్యోతివంటి వైద్యం జ్వాల అయితే అది విలయం–రక్షకులే భక్షకులై సాధించే విజయాలు
ఎందుకీ బలికోరే బ్రతుకులు–రక్తంతో మైలబడ్డ బతుకులు ॥ధన్వంతరి॥

MOHANPUBLICATIONS.COM

## ఘరానా దొంగ — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. చిటికెల మెటికల తాళాలంట అలకల పులకల మేళాలంట
ఆ. చిరుచిరు నవ్వు పందిట్లో సిరికి హరికి పెళ్ళంట ॥2
అ. ముద్దుకు మూడే ముళ్ళంట హద్దులు నేడే చెల్లంట ॥2
చ. అ. పాల కడలినే పాన్పు చేసుకొని పండుడెన్నెలే పైట చేసుకొని
మల్లెపూవులా వచ్చిందంట మాదేవి–వచ్చి ఏమిచ్చిందంట శ్రీదేవి
ఆ. ఇద్దరి మధ్యన ఎప్పుడన్నది ఇచ్చి పుచ్చుకోవడం ఉన్నది కప్పి పుచ్చుకోవడం ॥2
బుడి బుడి మనసుల బులపాటం చెరిసగమైతే చెలగాటం ॥2
అది చెప్పాలంటే మొగమాటం చెప్పంటా వద్దంటా వద్దంటా
అ. ఆ..ఆ...ఆ... అ. ॥చిటికెల॥
చ. ఆ. నీలాకాశం వళ్ళు చేసుకుని నీటితామరలు కళ్ళుచేసుకుని ॥2
చిలిపి నవ్వులా వచ్చాడంట శ్రీహరి వచ్చి ఏమిచ్చాడంట కృష్ణహరి
అ. ఇద్దరిమధ్య ఎప్పుడు లేదు ముద్దులిచ్చుకోవడం హాయిగ పొద్దు పుచ్చుకోవడం
చెడుగుడు వయసుల చెరలాటం చెప్పలేనిదా ఇరకాటం ॥2
అది ఆపాలంటే ఆరాటం–వద్దంటా వద్దంటా అరె వద్దంటా ఆ. ॥చిటికెల॥

## గూండా — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. కొమ్మెక్కి కూసింది కోయిలమ్మ కొండెక్కి చూసింది చందమామ
ఆ. కోయిలమ్మ గొంతులో రాగాలు చందమామ మనసులో భావాలు
చ. అ. గాలులతో రాసుకున్న పూల ఉత్తరాలు–దిద్దినక ధింత
పువ్వులతో చేసుకున్న తేనెసంతకాలు దిద్దినక ధింత దిద్దినక ధింత ॥2
ఆ. మనసుల్లో ఆడుకున్న కోటిమంతనాలు దిద్దినకధింత దిద్దినకధింత ॥2
వయసుల్లో చేసుకున్న చిలిపి వందనాలు దిద్దినక ధింత దిద్దినక ధింత ॥2
ఆ. సందెల్లో చిందిన వలపులన్నీ సంపెంగతోటలో వాసనల్లే
పూలపల్లకీమీద సాగివచ్చువేళ అ. లాలా ॥4॥ ॥కొమ్మెక్కి॥
చ. అ. చూపులతో చెప్పుకున్న తీపి స్వాగతాలు దిద్దినక ధింత దిద్దినక ధింత ॥2
నవ్వులతో పంచుకున్న మధుర యవ్వనాలు దిద్దినక ధింత దిద్దినక ధింత

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. ఎప్పటికి వీడలేని జంటజీవితాలు దిద్దినక ధింత దిద్దినక ధింత
ఎన్నటికి చెప్పలేవు ఎదకు వీడుకోలు దిద్దినక ధింత దిద్దినక ధింత
అ. జాబిల్లి కొంగులో తారలన్నీ నీతల్లో విరిసిన జాజులల్లే
ప్రేమపూజలే నీకు చేసుకున్నవేళ అ. లా లా లా ॥కొమ్మెక్కి॥

**గూండా** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అ. నా గీతం సంగీతం నా నాట్యం నీకుల్లాసం నా ఆటలో ఉరుకుతుంది జలపాతం
నా పాటలో పలుకుతుంది రుద్రతాండవం
చ. అ. నేను పదంపాడితే చుక్కలు దిగిరావాలా–నేను కదంతొక్కితే దిక్కులదరిపోవాల
ఆ. నా పాటకు కోకిలమ్మ పల్లకీలు తేవాల
అ. ఇలవైపు బంధాల ఆకాశం ఆ. తలకిందుకావాల
ఇ. నీ గుండెలో రేగిపోవాల ఉల్లాస సంగీతమే ॥నా గీతం॥
చ. ఆ. నేను స్వరంపాడితే వీణకు చలిపుట్టాలా నేను కన్నుగీటితే వెన్నెల తడిఆరాల
అ. నీ మువ్వలు సవ్వడిచేస్తే కూచిపూడి నవ్వాల నీ నవ్వులబాణంవేస్తే కుర్రకారు ఊగాల
ఆ. నీతాళం వెయ్యాల పాతాళం అ. నీ వయసే చూడాల భూలోకం
ఇ. ఉర్రూతలే ఊగిపోవాల ఆనంద తీరాలలో ॥నాగీతం॥

**పూజకు పనికిరాని పువ్వు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. కదిలింది కదిలింది గంగాభవాని – కఠిన కాముకలోక కల్మషాలను కడిగి
తరలింది తరలింది తల్లిభూదేవి – పరువుచేసిన పాపభారాన ఒరిగి
అమ్మలక్కల్లారా మహాలక్ష్ముల్లారా గుమ్మమైనా దిగని గృహలక్ష్ములారా
అగ్నిదేవుడితోటి వెలయాలి పెళ్ళి సవతులుంటే వచ్చి సాగనంపండి
చ. విటరాజులేలేటి విపణివీధులలో జాతిపరువులకొచ్చె సంతబేరాలు
మృగరాజులాడేటి లేడివేటలలో చిందుతున్నవి నేడు సీతరక్తాలు
తాళికట్టిన మగువ ఇంటి ఇల్లాలు తాళినోచని మహిళ ఊరి వెలయాలు
సంఘవిద్రోహులకు సంస్కార హీనులకు ఎన్నడొచ్చేనింక సిగ్గు బిడియాలు ॥కదిలింది॥
చ. మను ధర్మశాస్త్రాలు మంటలో కలిపే మదన యజ్ఞంలో సమిధ ఈ తల్లి
భక్షకులుగా మారు రక్షకాధములనే రాహువుల చేతిలో నిండుజాబిల్లి
ఆడ ఉసురే కాల్చు ఏడుజన్మాలు ఘోర సర్పాలకు
గోముఖ వ్యాఘ్రాలకు ఎన్నటికి జరిగేను జీవదహనాలు ॥కదిలింది॥

**పుణ్యస్త్రీ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. మౌనమా కోపమా ॥2॥ నా కౌగిలింతలో కలవరమా
ప్రణయ కలహమా నా ప్రియతమా ॥మౌనమా॥
చ. మౌనమేల ఈవేళ నేరమెంచగా ఏలా ఈ ప్రాణములన్నీ నీకై వేణువూదే వేళా
నీ జత విడిచి బతకగలనా ఈ ముడి యముడు తుంచగలడా
పాదాల పారాణివై విధిని గెలువలేనా ॥మౌనమా॥
చ. శివుడు పార్వతుల జంట ఇలను వెలిసేను మనజంట నీడను నేనై లేనా
నిద్రను నేనై రానా నీ జతనేను వీడగలనా నీ వ్యధ నేను చూడగలనా
ఈ జన్మలో సంగమం పసుపు కడలిగామారే ॥మౌనమా॥

**బ్రహ్మాస్త్రం** **సంగీతం : చక్రవర్తి** **గానం : రాజ్‌సీతారం**

ప. ఆ దేవుడు నాతొలి ముద్దాయి హృదయంలేని బండరాయి
వాడికి గురి నా బ్రహ్మాస్త్రం ఎవడొస్తాడో చూస్తా సాక్ష్యం
చ. అన్నెం పున్నెం ఎరుగని సీతకు అడవకి పంపిన మనిషి
అన్నాచెల్లి అనుబంధాలు అసలే తెలియని మనిషి పూలతోటలో హంతకుడా
నేరారోపణ చేస్తున్నా ఇవ్వకతప్పదు సంజాయిషీ ఎందుకు నా పై ఇంతకసి ॥ఆ దేవుడు॥
చ. కళ్ళులేని ఆ న్యాయదేవతను చెల్లిగ ఇంటను నిలిపావు
మనసే లేని మృత్యుదేవతను పచ్చని బలిగా పంపించావు
ఏమి ధర్మమిది యమధర్మం ఏమి న్యాయమిది అన్యాయం

MOHANPUBLICATIONS.COM



పగతో పట్టా ఈ పంతం చూడకమానను నీ అంతం చేయకు ఇంకా ఈ నేరం ॥ఆ దేవుడు॥

**అడవి సింహాలు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. హా అగ్గిపుల్ల భగ్గుమంటది....ఓ...ఓ..ఓ...ఓ.. ఆడపిల్ల సిగ్గులంటది...ఓ ఓ ఓ ఓ
హ హ హ హ అగ్గిపుల్ల చీకటింటికే హ హ హ హ హ ఆడపిల్ల కౌగిలింతకే
చీకటింటిలో..కౌగిలింతలో నీ చింత తీర్చేసుకో
ఆ. అగ్గిపుల్ల భగ్గుమంటది...ఓ ఓ ఓ ఓ .. ఆడపిల్ల సిగ్గులంటది...ఓ ఓ ఓ ఓ
హ హ హ హ అగ్గిపుల్ల అంటుకుంటదీ హ హ హ హ ఆడపిల్ల జంటగుంటదీ
అందమిప్పుడే అంటుకట్టుకో...నీ ముద్దు తీర్చేసుకో ॥అగ్గిపుల్ల॥
చ.ఆ. చూపు తాకిడి సుఖమేముంది.. చేయి అలజడి నీ ఇష్టం
నిలువు దోపిడి సగమైపోయే...చూసుకో మరి నా ఇష్టం ॥2
దొంగ చేతిలో తాళం ఉందీ...తాళమెప్పుడూ కప్పుకు ఉందీ
అంగుళానికో అందం ఉందీ..బేరమప్పుడే పెంచుతు ఉందీ
చౌక బేరమే...సోకు లాభమే... ఘరానా దొంగకి ॥అగ్గిపుల్ల॥
చ. అ. దోర సరుకులు దొరుకుతు ఉన్నా దొంగ సరుకే నాకిష్టం
అలక ముద్దులు అడిగే కన్నా దోచుకుంటే నాకిష్టం ॥2
కంటిచూపులో గారం ఉందీ...వంటి నిండా బంగారం ఉందీ
కన్నె చూడని నేరం ఉందీ... కమ్ముకుంటే శృంగారం ఉందీ
సొంత లాభము కొంత మానుకో...సుఖాల వేళకి ॥అగ్గిపుల్ల॥

**అడవి సింహాలు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. హెహేహెహేహే లలలలా ఆ. హెహేహెహేహే లలలలా
అ. క్షేమమా ప్రియతమా ఆ. సౌఖ్యమా నా ప్రాణమా
అ. కుసుమించే అందాలు కుశలమా ఆ. వికసించే పరువాలు పదిలమా
అ. మరల మరల వచ్చిపో వసంతమా ఆ. చూసిపోవె నన్ను సుప్రభాతమా॥ 2॥క్షేమమా॥
చ. అ. నీలి కురుల వాలుజడల చాటు నడుమ కదలిక కుశలమా
అడగలేక అడుగుతున్న తీపివలపు కానుక పదిలమా
ఆ. నీలోని దాహాలు అది రేపే విరహాలు చెలరేగే మోహాలు క్షేమమా
అ. చలిగాలి గిలిగింత సౌఖ్యమా ఆ. చెలిమి నా వలపంతా సౌఖ్యమా
అ. నీ క్షేమమే నా లాభము ఆ. నా లాభమే నీ సౌఖ్యము॥క్షేమమా॥
చ. ఆ. కాలమెల్ల కరిగిపోని గాఢమైన కౌగిలి కుశలమా
నన్ను తప్ప ఎవరినింక తాకలేని సోకులు పదిలమా
అ. నీ నీలి కడకొంగు నీలోని ఎదపొంగు అవిదాచే నీ సిగ్గు క్షేమమా
ఆ. తహతహలు తాపాలు సౌఖ్యమా అ. బిడియాలు బింకాలు సౌఖ్యమా
ఆ. నీ సౌఖ్యమే నా సర్వము అ. ఆ స్వరము నా సొంతము॥క్షేమమా॥

**మోసగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఏ వసంతమిది...ఎవరి సొంతమిది
ఎన్నో ఋతువుల రాగాలు...ఎదలో ప్రేయసి అందాలు
ఎన్నో ఋతువుల రాగాలు..ఎదలో ప్రేయసి అందాలు
ఆ. ఏ వసంతమిది..ఎవరి సొంతమిది ॥2॥
ఎన్నో ఋతువుల అందాలు..ఎదలో ప్రేమ సరాగాలు
ఎన్నో ఋతువుల అందాలు...ఎదలో ప్రేమ సరాగాలు
చ. అ. ఆమని చీరలు చుట్టుకుని...కౌగిలి ఇల్లుగ కట్టుకుని
శారద రాత్రుల జాబిల మల్లెలు పగలే సిగలో పెట్టుకుని
ఆ. చిరు చిరు నవ్వుల పువ్వుల మీద సీతాకోకచిలకల్లాగా ॥2
ఉయ్యాలూగే వయ్యారంలో సయ్యాటాడే శృంగారంలో ॥ఏ వసంతమిది॥2॥
చ. ఆ. వేసవి గాడ్పులు తట్టుకుని..ప్రేమని పేరుగ పెట్టుకుని
శ్రావణ సంధ్యల తొలకరి మెరుపులు పువ్వులుగా నను చుట్టకుని

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. జిలిబిలి సిగ్గుల ముగ్గుల మీద జీరాడే నీ తళుకుల్లాగా
ఋతువేదైనా అనురాగంలో ఎన్నడు వీడని అనుబంధంలో
అ. ఏ వసంతమిది... ఆ. ఎవరి సొంతమిది ॥2॥
అ. ఎన్నో ఋతువుల రాగాలు...ఎదలో ప్రేయసి అందాలు
ఆ. ఎన్నో ఋతువుల అందాలు... ఎదలో ప్రేమ సరాగాలు

**దేవత** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఎల్లువొచ్చి గోదారమ్మ ఎల్లాకిల్లా పడ్డాదమ్మో
ఎన్నెలొచ్చి రెల్లుపూలె ఎండిగిన్నెలయ్యేనమ్మో
కొంగుదాటి అందాలన్ని కోలాటాలె వేస్తుంటే
ఓరయ్యో రావయ్యో ఆగడాల పిల్లాడైన సోగ్గాడా మీగడంత నీదేలేరా బుల్లోడా॥2
అ. ఎల్లువొచ్చి గోదారమ్మా ఎల్లాకిల్లా పడ్డానమ్మో
ఎన్నెలొచ్చి రెల్లుపూలె ఎండిగిన్నెలయ్యేనమ్మో
కొంగుదాటి అందాలన్ని పేరంటాలె చేస్తుంటే
ఓలమ్మో రావమ్మో ఆగమంటె రేగేనమ్మో సోగ్గాడు
ఆగడాల పిల్లాడైనా నీ వోడూ ॥2॥
చ. అ. ఈ కళ్ళకున్న ఆకళ్ళలోన అందాల విందమ్మ నీవు
వాటేసుకుంటే వందేళ్ళపంట వద్దంటే విందమ్మునవ్వు
చెయ్యేస్తే చేమంతి బుగ్గ చెంగావి గన్నేరు మొగ్గ
ఆ. ఈడొచ్చి నీతోడు ఈడుంది రమ్మంటె ఏడేసుకుంటావు గూడు
కౌగిళ్ళలో నన్నుచూడు ఆ కళ్ళకుంటాది గూడు గుండెల్లో చోటుంది చూడు ॥ఎల్లువొచ్చి॥
ఆ. నీ కళ్ళసోక నా తెల్లకోక అయ్యిందిలే గళ్ళకోక
నీ మాట విన్న నా జారుపైట పాడిందిలే గాలిపాట
కళ్ళల్లో ఉన్నాయి ముళ్ళు నేకోరినా మూడుముళ్ళు
అ. పొద్దుల్లో కుంకాలు ముద్దెట్టి పోతుంటే కట్టెయ్యనా తాళిబొట్టు
నా మాటకియ్యేడు తోడు ఏరింది నా ఊరు తోడు నీతోడులో ఊపిరాడు ॥ఎల్లువొచ్చి॥

**పండంటి జీవితం** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి**

ప. పిలిచారు మావారు యిన్నాళ్ళకి పలికారు వీడ్కోలు కన్నీళ్ళకి
తూరుపు పడమర లేక సూర్యుడే లేడని
భార్యను భర్తను కలపని దేవుడే వుండడని ॥పిలిచారు॥
చ. ఇలకు జారని చినుకు కడలి చేరని వాగు
భర్తఒడిని గుడి కట్టని భార్య బ్రతుకు లేదని
తెలిసింది నా జీవన సంధ్యా సమయంలో
అందుకనే అందుకనే వస్తున్నా ఉదయించిన హృదయంలో ॥2 ॥పిలిచారు॥
చ. పసుపు కుంకుమా ఉంటే పడతి జన్మ ధన్యము
పతి మమతే ఏనాటికి సతికి నిత్య సౌభాగ్యం
తెలిసింది అరుంధతీ మెరిసిన ఈ సమయంలో
అందుకనే అందుకనే వస్తున్నా పండిన నా ప్రణయంలో ॥2 ॥పిలిచారు॥

**పండంటిజీవితం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. కొబ్బరి చెట్టుకువెయ్యాలే ఉయ్యాల
ఉయ్యాలేసి వూపాలే జంపాలా ఓయమ్మలాల ఓయబ్బలాల
వుంగ వుంగ వుంగ వుంగ వుంగ వుంగా-
వుంగ వుంగ వుంగ వుంగ వుంగ....వుంగా...
అ. కొబ్బరిచెట్టుకు వెయ్యాలే ఉయ్యాల
ఉయ్యాలేసి వూపాలే జంపాలా ఓ యమ్మలారా ఓయబ్బలాల
వుంగ వుంగ వుంగ వుంగ ...వుంగా
వుంగ వుంగ వుంగ వుంగ...వుంగా....
చ. ఆ. పాతికేళ్ళవాడమ్మ బుజ్జి పాపాయి పోరాడాడమ్మ బుల్లి బుజ్జాయి



ఈ గోల మానేందు ఏమిచ్చుకోను ఏ జోల పాటల్లు నే నేర్చుకోను
అ. గిల్లి పాడేందుకు తల్లి జోలేందుకు గిల్లి కజ్జాలతో అల్లరింకెందుకు
తోడు నువ్వుంటె నా యీడు పూల ఉయ్యాల
ఆ. వుంగ ఉవంగ వుంగ వుంగ వుంగ...వుంగా
వుంగ వుంగ వుంగ వుంగ ఉవంగ...వుంగా.... ॥కొబ్బరి॥
చ. అ. తూనీగ నడుమేమొ తూగుటుయ్యాల రాయంచ నడకేమో రాగమియ్యాల
ఆ ముద్దు మురిపాల కేమిచ్చుకోను ఏ పాట నేనల్లి నిను మెచ్చుకోను
ఆ. ఝల్లు మంటున్నది వెల్లున్న వొతుది వళ్ళు మైమరచి నిన్నల్లుకుంటున్నది
ఊగిపోవాలిలే నేడు జోడు ఉయ్యాల వుంగ వుంగ వుంగ వుంగ వుంగ..వుంగా
వుంగా వుంగా వుంగా వుంగా వుంగా... ॥కొబ్బరి॥

**పండంటి జీవితం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అంతులేని అనురాగం అన్నగా చెల్లిపోని మమకారం
చెల్లిగా జీవించు వెయ్యేళ్ళు చల్లగా
దీవించనీ నిన్ను అమ్మగా నాన్నగా వెరసి నీ అన్నగా ॥అంతులేని॥
చ. ఒకే కొమ్మ పువ్వులం - ఒకే అమ్మ దివ్వెలం
తొడిమలేని తోటలో - ప్రమిదలేని గూటిలో
కలసి మెలసి నవ్విన కమ్మని చిరునవ్వులం
అన్న అనే నేను రేపు నిన్నతో కలిసినా
చెల్లి అనే నువ్వు బ్రతుకు నూరేళ్ళు పచ్చగా ॥అంతులేని॥
చ. పుట్టినింట ప్రేమతో - మెట్టినింట పేరుతో
కాలుపెడితే కలిమిగా - కంటిచూపు చెలిమిగా
మహాలక్ష్మీకి మారురూ మమతల బంగారుగా
కలకాలం వర్ధిల్లు కలికి చిలుకగా
అన్న ఆశీస్సులే నీకు చిరాయుష్యుగా నీకు చిరాయుష్యుగా ॥అంతులేని॥

**సంసారం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. కొమ్మల్లో కోయిల సరిగమలు కోరికల మల్లెల గుమగుమలు
ఆ. ఆరాధనంతా ఆలాపనైతే పాడుకున్న పాటలే వేళ
అ. రచించే శుభలేఖ ఆ. ఫలించే కలలింక
చ. అ. కంటికలలే ఏటి అలలై ॥2॥
తీరాలు దాటాయి రాగాలలో తీరాయి కలిపాయి కౌగిళ్ళలో
ఆ. సందెగాలి పెట్టుకున్న పూలముగ్గుల్లో తుమ్మెదొచ్చి అంటుకుంది ఎన్ని తేనెలో
అ. ఆ దాహమే ఈ స్నేహమే పండింది ఇన్నాళ్ళకి
ఆ. ఇదేలే శుభవేళ అ. యదల్లో రసలీల ॥కొమ్మల్లో॥
చ. ఆ. కన్నె ఒడిలో ప్రేమగుడిలో ॥2॥
స్నేహారతిస్తాను అందాలనే నే హారమేస్తాను ప్రాణాలనే
అ. చేతిమీద పెట్టుకున్న లేతముద్దుల్లో గాజులమ్మ నవ్వుకున్న మోజుమద్దెల్లో
ఆ. నా పల్లకి సాగాలిలే నీ చైత్ర గీతాలతో
అ. అందాక కెలవింక ఆ. సరేలే గోరింక ॥కొమ్మల్లో॥

**కిరాయి దాదా** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. కురిసే మేఘాలు తడిసే అందాలు మెరిసే రూపాలు నీలో చూస్తుంటే
షిఫాను షోకులో తుఫానురేగితే భలేమజాగా వుందిలే
అ. ముసిరే మేఘాలు విసిరే బాణాలు కసిగా కోణాలు తాకిపోతుంటే
తపించు గుండెలో తుఫానురేగితే భలేమజాగా వుందిలే ॥కురిసే॥
చ. ఆ. ఒదిగే నీ కన్నెరూపం ఒడిలోనే ఇంద్రచాపం మనకే సరికొత్త అందం తెచ్చిందిలే
ఆ. ఒళ్ళంత ఓ పువ్వు కూడా నా విరహానకాగా వాలింది నీ తేనె తూనీగలాగ
లాలించనా ముద్దులాగ ॥కురిసే॥
చ. ఆ. చినుకే కొట్టింది కన్ను వణుకే పుట్టింది వెన్ను వలపే నా పేర నిన్ను రమ్మందిలే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. రానే వచ్చింది వాన రావే అందాల జాణా పడతా పరువాలసాన బిగిసే కౌగిళ్ళలోనా ॥మురిసే॥

**దేవాలయం** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల & కోరస్**

ప. నీ నుదుట కుంకుమ నిత్యమై వెలగాలి నూరేళ్ళ జీవితం నవ్వుతూ సాగాలి
ఎంత చక్కనిదమ్మ మా ముద్దుగుమ్మ ఏడుమల్లెల ఎత్తు బంగారుబొమ్మ ॥నీ నుదుట॥
చ. పెళ్ళిపందిరిలోనా చిట్టి చిలకమ్మ పసుపు పారాణితో మెరిసేటి కొమ్మ
కల్లాకపటంలేని మగడు నీకు దొరికాడు గుండెనే గుడిచేసి నిన్నుదాచుకుంటాడు॥ఎంత॥నీనుదుట॥
చ. ఆరళ్ళు లేనట్టి అత్తవారింట ముత్తయిదువవై ముద్దు మురిపాల తేలాలి
అపురూపమైనట్టి అయిదోతనమ్ము ఆభరణమై నీకు అందాలు తేవాలి ॥ఎంత॥
చ. పరువాల వేళలో సిగ్గుపడకమ్మ ప్రతిరేయి కావాలి తొలిరేయి నీకు
ముదుపుకట్టిన వలపు చెల్లించవమ్మ పండంటి పసిపాప ఈ ఇంట నడవాలి ॥ఎంత॥నీనుదుట॥

**దేవాలయం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. మాధవుడే ఎత్తినాడు పది అవతారాలు మానవుడై పుట్టుటకోసం
నిండుమనిషిగా బ్రతుకుట కోసం
అవతార రహస్యం వినరండి అజ్ఞానపు చీకటిలో పడిపోకండి
చ. ప్రాణి అన్నది సూక్ష్మజీవమై వీర్యగతమై కదులువేళా
పాదరహితంగా నాదహీనంగా ఆదిదశలో-రూపుదాల్చెను గర్భవాసాన
ఇదే మత్స్యావతారం ఆది అవతారం
చ. బాలపిండమే కూర్మరూపంలో కదిలి ఎదిగెనె పాదాలు
ముకుళిత దేహం మూపేకవచం-మందగమనమిది జలభూచరం
ఇదే కూర్మావతారం - ద్వితీయావతారం
చ. పిండానికి ఒక ఎదుగుదల అంగాంగాల పెరుగుదల
పాదం వాలం చక్రం నాదం కలిగిన అవతారం
ఇదే వరాహావతారం - తృతీయావతారం
చ. సగం మృగత్వం సగం నరత్వం అదేసృష్టి పరిణామతత్వం
దుష్టశిక్షణకు మృగత్వం - శిష్టరక్షణకు నరత్వం
మానవతకు ఇది తొలిబీజం - ఇదే నరసింహావతారం
చ. ఎదగని దేహం ఎదిగిన తేజం - వామనరూపం మానవదీపం
గుజ్జురూపమున వామనుడు - సృష్టికే మొదటి మానవుడు
ఒదిగినవేళ శిశువైనా ఎదిగినవేళ నందుడు - ఇదే వామనావతారం
చ. తల్లిని చంపి తనయుడుపుట్టుట-తానుపుట్టి తల్లిని బ్రతికించుట
ఇదే ఇదే మానవుని జన్మరహస్యం అదే అదే భార్గవరాముని అవతారం
చ. భామను పోగొట్టుకొని పామరుడై అడలినాడు-తమ్ముని ఆకట్టుకొని అడవులకే వెడలినాడు
హనుమను రాబట్టుకొని అసురునిపై దూకినాడు-ఒకరు లేక తాను లేదు ఒడిని విడిచివుండలేదు
ఆకాశంలో చంద్రుడు అద్దంలో కనిపిస్తే మురిసిన శ్రీరామచంద్రుడు అతడే కోదండరాముడు
చ. చీర దోచిన చేత చీరలే ఇచ్చాడు మన్ను మింగిననోట వెన్నలే తిన్నాడు
పాలు తాగిన రొమ్ము ప్రాణాలు తీశాడు బంధాలలో పుట్టి బంధాలు తెంచాడు
ఒక అమ్మబిడ్డడై ఒక అమ్మ పిల్లడై గీత చెప్పినవాడు గీత మార్చినవాడు
ఇదే కృష్ణావతారం ఇది ఒక మాయజాలం
చ. లోకంలో శోకం చూసి ముసలితనాన్ని మనిషిలో చూసి
రాజ్యం రమణి రక్తబంధము యజ్ఞం హోమం
యజ్ఞోపవీతం అన్నీ విడిచిఅడవిచేరిన
సత్యశోధనాతత్పరుడు బుద్ధం శరణం గచ్ఛామి సంఘం శరణం గచ్ఛామి
చ. దయాస్వరూపుడు జీసస్ క్రీస్తు జ్ఞానదీపకుడు సోక్రటీసు
జగద్గురువు ఆదిశంకరుడు అహింసాత్మకుడు మహాత్మాగాంధీ
ఎవరో ఎవరో దశమానవుడు ఎవరో-
ఎన్నాళ్లకు ఒక పూర్ణమానవుడు కాగలడు ఆ మాధవుడు
మనిషి మనిషిగా బ్రతికితే సాటిమనిషినే ప్రేమిస్తే



స్వార్థమన్నదే నశిస్తే మానవుడేలే మాధవుడు - మహిలో పూర్ణమాధవుడు

**బావామరదళ్ళు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. వెండి చందమామలు చందమామలు ఆ. వేయి తీపిరాత్రులు
ఎండ పూలజల్లులు ఎవరికోసమో
ఆ. ఒకరికోసం మొకరున్నా జంటకోసము
అ. బంధమైన అందమైన బ్రతుకుకోసము
అ. ఘడియ అయిన కాలమంతా ఘడియయైనా వీడలేని
గాఢమైన మమతలు పొంగే కౌగిలికోసం
ఆ. మధువులున్న మాటలన్ని పెదవులున్న ప్రేమలోనికి
తీపి తీపి ముద్దులు కొసరే వలపుల కోసం
అ. నవ్వే నక్షత్రాలు రవ్వల చాందినీలు ఆ. మెరిసే వెన్నెలలు అవి పరచే కానుకలు
అ. నీవులేక నాకురాని నిదురకోసము ఆ. కంటిరెప్ప చూడలేని కలలకోసము॥వెండి॥
చ. ఆ. తనువులైన బంధమంతా క్షణమైనా వీడలేని అందమైన ఆశలుపూసే ఆమని కోసం
అ. పల్లవించు పాటలన్ని వెలుగులైన నీడలలోని తోడు నేను ఉన్నానన్న మమతల కోసం
ఆ. వెన్నెల రాత్రే చాలు వెచ్చని కలలే చాలు కన్నుల కోరికలే మల్లెల సోపానాలు
అ. నిన్నుతప్ప కోరుకోని మనసు కోసము
అ. నీవు నేను వేరుకాని మనువు కోసము ॥వెండి చందమామలు॥

**రౌడీరాముడు-కొంటెకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. అసలే చిన్నదాన్ని కసిగా వున్నదాన్ని అర్థరాత్రి మేళమైతే సంకురాత్రి
తెల్లవారి తాళమేస్తే శివరాత్రి పిల్లా జం జం పిల్ల జం జం ॥2
అ. అసలే గుడుసువాణ్ణి అందులో గట్టివాణ్ణి అర్థరాత్రి మేళమైతే సంకురాత్రి
తెల్లవారి తాళమేస్తే శివరాత్రి పిల్లా జం జం పిల్లా జం జం ॥2
చ. అ. ఇప్పుడు పిల్ల నా థిల్లానా చూశావంటే అంతే తానా అంటే తందానా అనుకుంటే గల్లంతే
అసలే వేటగాణ్ణి అందులో నీటుగాణ్ణి
ఆ. ఉరిమే మబ్బై రాకు రాకు రాకు ఉలిక్కిపడతాను తరిమే పిడుగై రాకు రాకు రాకు
గతుక్కుమంటాను అతుక్కుపోతాను... ॥అసలే॥
అ. వయసొక వాగై పొంగుతువుంటే వాలెయ్యడమే మందు
చీటికి మాటికి చిందెయ్యలేనంటే తల్లకిందు అసలే ఆటగాణ్ణి అందులో దీటుగాణ్ణి..
ఆ. ఒకటే కసిగా ఆడిపాడమాకు ఒణుక్కుపోతాను వయసే బుసగా పైకి రాకు
మిణుక్కుమంటాను చిలక్కి చెబుతాను..... ॥అసలే॥

**రౌడీ రాముడు-కొంటెకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,రమేష్**

ప. అ. అపూర్వ సహోదరులం అనురాగ సుధాధురులం
ఇ. ఇద్దరు కలసిన ఈ ఉదయం సూర్య చంద్రోదయం
చ. అ. అమ్మ అనే రెండక్షరాలు అన్నదమ్ముల రూపాలు
గంగా యమునా సంగమించిన కౌగిలి గుడిలో దీపాలు
ఆ. అనురాగంలో దేవుడు రాసిన అచ్చతెలుగుకీర్తన అన్నా అన్నా అన్నా
అ. అనుబంధానికి దేవుడు చేసిన అపురూప కల్పన తమ్ముడు మా తమ్ముడు
ఇ. ఇద్దరు కలిసిన ఈ ఉదయం మమతకు మహోదయం ॥అపూర్వ॥
చ. అ. ఇన్నాళ్ళకు ఆ దేవుడు నాకో తీయని వరమిచ్చాడు
నా అన్నవాడు లేడనుకుంటే అన్నీ తానైవచ్చాడు అన్నీ తానైవున్నాడు..
అ. ఇన్నాళ్ళకు ఈ రాముడికీ ఒక తమ్ముడు తోడైవచ్చాడు
నా అయోధ్యలో అడవి దారిలో తోడూ నీడైవచ్చాడు తొలకరి ఆశలు తెచ్చాడు..
ఇ. ఇద్దరు కలిసిన యీ ఉదయం ప్రేమకు హిమాలయం... ॥అపూర్వ॥

**రౌడీరాముడు-కొంటెకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. పప్పులో ఉప్పేసి తిరగమాత పెట్టిన్నట్టు గొప్పగా ఉన్నావె పిల్లో
నిన్నిడిసి వుండలేను గడియైనా గడపలేను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఘుమ ఘుమ ఘుమ ఘుమ గుమ్మెత్తి పోతుంటే
1 ఆ. పప్పులో నెయ్యేసి కసాపిసా నమిలినట్టు గొప్పగా వున్నావురయ్యో
గొడవేమో చూడలేను గడియేమో తీయలేను దడ దడ దడ దడ దండెత్తి వస్తుంటే...
చ. అ. బిర్రు బిర్రు పేంటుమీద కిర్రు కిర్రు బూటువేసి నువ్వు చరా చరా చరా చరా నడుస్తుంటే
తధిగణితోం తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం అన్నదీ వయసు ఉన్నదా మనసు
ఆ. మనసుంది నీమీద అందగాడా మనసైన మాటుంది సందకాడా
తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం
అన్నదీ చిన్నది వెళ్ళిరా అన్నది రావుడో దేవుడో వదిలిపెట్టు ॥పప్పు॥
చ. అ. కుర్రకారు జోరుమీద చిర్రు బుర్రు లాడుకుంటూ గున గున గున గున జారుకుంటే
తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం అన్నదా సొగసు ఆగదే మనసు
ఆ. వేళగాని పొళ గాని తాళమేల వెర్రి మొర్రి ఈలలేస్తే తాళజాల
తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం తధిగిణితోం
అన్నదీ చిన్నది వెళ్ళిరా అన్నది రావుడో దేవుడో వదిలిపెట్టు ॥పప్పు॥

**భలేకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ముద్దంటే వద్దనకే వయ్యారి నా రత్తి పొద్దున్నే జాబిల్లి పొడిచింది నువ్వొచ్చి
సిగ్గులన్ని దాచిపెట్టు, నిగ్గులన్ని దోచిపెట్టు, పెట్టకుంటె పెద్దొట్టు
ఆ. వద్దంటే వినడమ్మా చూస్తాడు గుచ్చి గుచ్చి పొద్దున్నే మొదలమ్మా పొద్దెరగనీ పిచ్చి
సిగ్గులన్ని దాచుకుంటె నిగ్గులన్ని దోచుకుంటె పెట్టుకుంట పెద్దొట్టు
చ. అ. కుర్రకోరిక ఎర్రకోకతో లగెత్తుకొస్తుంటే–ముక్కుపుడక ఆ మూతివిరుపుకే తళుక్కుమంటుంటే
ఆ. చూపు వేడికే చిన్నవాడికి చురుక్కుమంటుంటే యిద్దరొక్కటై కౌగిలింతలో ఇరుక్కుపోతుంటే
అ. చుక్కలవోణి వెన్నెలబోణి వగలే చేసి పోతుంటే
ఆ. కన్నులు ఎంగిలి చేసిన వన్నెలు తడిసి మోపెడవుతుంటే
అ. చల్లారి పోనీకు ఈ ముద్దూ ఆ. తెల్లారి పోనివ్వు నా పొద్దూ ॥2॥ముద్దంటే
చ. అ. కొంగు దాటిన పడుచు పొంగులే కొరుక్కుతింటుంటే
నింగినంటిన గడుసు కోరికే కొలిక్కి రానంటే
ఆ. హాయ్ మత్తు మత్తుగా మల్లెనీడలో ఇరుక్కుపోతుంటే
కొత్త మోజులో చేతిగాజులే చిటుక్కు మంటుంటే
అ. వయసే నువ్వై వలపులగువ్వై ఎదలో గూడు కడుతుంటే
ఆ. పనులే పాటై పాటే బ్రతుకై జతగా పాడుకుంటుంటే
అ. చల్లారి పోనీకు నా ముద్దూ ఆ. తెల్లారిపోనివ్వు నా పొద్దు॥ముద్దంటే॥

**భలేకృష్ణుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. మోగాలి మోతగా డోలు సన్నాయి ఆ మోతకున్నా మోతగా మనజోడు సన్నాయి
అ. మోగాలి మోతగా డోలూ సన్నాయి మన ముద్దులే మద్దెళ్ళుగా ఈ జోడు సన్నాయి
ఆ. ఎప్పుడబ్బాయి పెళ్ళెప్పుడబ్బాయి అ. అప్పుడమ్మాయి అయినప్పుడమ్మాయి
చ. ఆ. సూపుల్లో సదివాను సుభలేఖలు సుక్కల్లో గడిపాను శివరాత్రులు
అ. మాటల్లో విన్నాను నీ మనసులు మనసుల్లో గడిపాను తొలిరాత్రులు
ఆ. అందమంతా పొందులేక అలసి సొలసీ పోతుంటే
అ. అందినంతా పొందలేక ఎదలో రొదలే పుడుతుంటే
ఆ. ఎప్పుడబ్బాయి పెళ్ళెప్పుడబ్బాయి అ.అప్పుడమ్మాయి అయినప్పుడమ్మాయీ॥మోగాలి॥
అ. వగలెన్నో సూడాల పొదసాటున పొగరాని సెగలున్న అగసాటున
ఆ. దొరగార్ని సూడాల తెరసాటున తెరసాటు పొరవున్న అలవాటున
అ. తలను వంచి గిలిని పెంచే కలికి సొగసే సూడాలా
ఆ. కడవనుంచి గొడవ పెంచే చేతి ఒడుపే సూడాల
అ. ఎప్పుడమ్మాయీ పెళ్ళెప్పుడమ్మాయీ



ఆ. అప్పుడబ్బాయీ అయినప్పుడబ్బాయీ ॥మోగాలి॥

**సరదారాముడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఒక్కరిద్దరయ్యేవేళ..ఇద్దరొక్కటయ్యేలాగ
దుప్పటల్లె కప్పుకుందామా..వయసు ఎప్పటల్లె వుండిపోదామా
ఆహా...ఎప్పటల్లె వుండిపోదామా ఊగాలో ఊగాలా ఉయ్యాలో జంపాలా
ఆ. ఒక్కరిద్దరయ్యే లాగ యిద్దరొక్కటయ్యేలాగ దుప్పటల్లె కప్పుకుందామా...వయసు
ఎప్పటల్లె వుండిపోదామా ఆ..హా..ఎప్పటల్లె వుండిపోదామా
ఊగాలో ఊగాలా ఉయ్యాలో జంపాలా ॥ఒక్కరిద్దరయ్యే॥
చ. అ. గాఢమైన కౌగిట్లో గారాల ముచ్చట్లో ॥2 ప్రాణమిచ్చే గాలి ప్రాణాలు పోతుంటే
ఆ. ఆరవ ప్రాణమైన ప్రాణానికి ప్రాణమై॥2 ఊపిరి తగిలిన తనువే ఊగుతువుంటే
అ. ఊగాలో..ఊగాలా..ఉయ్యాలో జంపాలా ॥ఒక్కరిద్దరయ్యే॥
చ. ఆ. ఈ సంధ్య చీకట్లో నీ వలపు వాకిట్లో ॥ఈ సంధ్య॥
నీ మల్లెల నవ్వుల్లో నా వెన్నెల వస్తుంటే ॥నీ మల్లెల॥
ఆ. అది తొలి రాతిరై విరజాజుల జాతరై ॥2॥ ఇద్దరి అల్లరి ఊరికి కధలవుతుంటే
అ. ఊగాలో ఊగాలా ఆ. ఉయ్యాలో జంపాలా॥ఒక్కరిద్దరయ్యే॥

**సరదారాముడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. మంచుమొగ్గ తుంచుకొచ్చి వానపువ్వు కోసుకొచ్చి
కొప్పులోన పెడితే ఏం తప్పా నిప్పులేని సెగపుడితే నా తప్పా
ఒప్పులకుప్పా – వయ్యారి భామా ॥2
ఆ. మంచుమొగ్గ తుంచుకొచ్చి వానపువ్వు కోసుకొచ్చి
కొప్పులోన పెడితే ఏంగొప్పా ? నిప్పులేని సెగపుడితే నీగొప్పా
చెప్పకుగొప్పా ఛాలెంజిరామా ॥2॥ ॥చెప్పకు॥
చ. అ. మంచుకొండ మంచమేసి మల్లెపూల పక్కవేసి
వెన్నెలొచ్చి కన్నుకొడితే ఏంతప్పా ? ॥వెన్నెలొచ్చి॥
ఆ. చందమామా కంచమెట్టి అందమంత విందుచేస్తే
ఆకలేసి రంకెలేస్తే ఏం గొప్పా ? ॥ఆకలేసి॥
అ. అల్లాటప్పా అనుకోకు ఈడుగొప్పది
ఆ. తప్పో ఒప్పో ఏమైనా గొప్పకాదది నీ గొప్ప కాదది
చెప్పకు గొప్పా ఛాలెంజి రామా ॥మంచు॥
చ.ఆ. చీరబరువై చిందులేసి పైటబరువై బయటేస్తుంటే
నీలో సిగ్గు దాచుకుంటే ఏం తప్పా ? ॥నీలోసిగ్గు॥
అ. చినుకు నీలో చిటికలేసి వయసు నాలో వణకుతుంటే
నీలోనే చలికాచుకుంటే ఏం తప్పా ? ॥నీలో సిగ్గు॥
ఆ. ఒణికి ఒణికి పోతుంటే ఒంటితప్పది
అ. ఒదిగి ఒదిగి పోతుంటే జంటతప్పది ఈ తప్పే గొప్పది ఆఁ
ఒప్పులకుప్పా వయ్యారిభామా ఒప్పులకుప్పా, వయ్యారిభామా ॥మంచు॥

**కొండవీటి సింహం1** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. వానొచ్చే వరదొచ్చే వలపల్లే వయసొచ్చే నీలో గోదారిపొంగే నీ పొంగులలో మునిగి
నీ కౌగిలిలో కరిగె అలలెన్నో నాలోన ఉయ్యాలలూగే
ఆ. వానొచ్చే వరదొచ్చే వలపించి మనసిచ్చే నీలో నా ఈడు పొంగే నీవ మాటలలోఅలిగి
నీ పాటలలో వెలిగి కలలెన్నో పులకించి కౌగిళ్ళుచేరే
చ. ఆ. ఆకాశమంతా పందిళ్ళువేసే భూలోకమంతా పీటల్లువేసే
అ. కౌగిళ్ళలోనే నాయిల్లు చూసి నీకళ్ళతోనే ఆ ముల్లు తీసి
ఆ. త్వరపడి మదిత్వరపడి నీజత చేరితే అ. ఉరవడి నా చెలిఒడిలో చెలరేగితే
ఆ. నాలో నీలో తొలికోరికా చలితీరక నినుచేరగా తనువులు ముడిపడినవి ఈ చలిగాలిలో ॥వానొచ్చే॥
చ. అ. కార్తికవేళ కన్నుల్లు కలిసే ఏకాంతవేళ ఎన్నెల్లు కురిసే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. నీ చూపులోన సూరీడు మెరిసే నీతోడుతోనే నా ఈడు మెరిసే
అ. తడి అలజడి చలిముడిపడి నినుకోరితే ఆ. ఎద అలజడి పెదవుల తడి సుడిరేగితే
అ. నీవే నేనై తొలిజంటగా చలిమంటలే ఎదునంటగారగిలెను సెగలకు వగలీ చలిమంటలో॥వానొచ్చే॥

**కొండవీటి సింహం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. బంగినపల్లి మామిడిపండు రంగుమీదుంది
చిలకేముట్టని జాంపండు సిగ్గుపడుతుంది ॥2
అది ఏ తోటదో ఏ పేటదో ఏ పేటదో ॥2
ఆ. బంగినపల్లి మామిడిపండు కోతకొచ్చింది చిలకే ముట్టని
జాంపండు చేతికొచ్చింది ఇది నీకోసమే పండిందిలే
చ. అ. పెదవులా రెండూ దొండపళ్ళు చెక్కిళ్లా చక్కెరకేళీ అరటిపళ్ళు
నీలికన్ను నేరేడుపండు ఆ నిన్నుజూసి నా ఈడుపండు
ఆ. పాలకొల్లు తోటలోన బత్తాయిలు వలపుల్ల వడ్లపూడి నారింజలు
కొత్తపల్లి కొబ్బరంటి చలికోర్కెలు
తొలికాపుకొచ్చాయి నీ చూపులు ఈ మునిమాపులు ॥బంగినపల్లి॥
చ. ఆ. అలకలా తేనెపనసపళ్ళు తళుకులా పచ్చదబ్బపళ్ళు
నీకు నేను దానిమ్మపండు నిన్నుచేరి నారి నోముపండు
అ. ఆరె నూజివీడు సరసాల పందిళ్ళలో సరదాసపోటాల సయ్యాటలు
చిత్తూరు మామిళ్ళ చిరువిందులే
అలరించుకోవాలి అరముద్దులు – ఈ తొలిపొద్దులు ॥బంగినపల్లి॥

**కొండవీటి 1సింహం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఈ మధుమాసంలో ఈ దరహాసంలో మదిలో కదిలి పలికే కోయిలా బ్రతుకే హాయిగా
ఆ. ఈ మధుమాసంలో యీ దరహాసంలో మదిలో కదిలి కోయిలా బ్రతుకే హాయిగా
చ. అ. ఆకాశం అంచులుదాటే ఆవేశం నా గీతం అందులోని ప్రతిఅక్షరము అందమైన నక్షత్రం
ఆ. ఆ గీతం పలికిన నా జీవితమే సంగీతం సంగమించు ప్రణయంలో ఉదయరాగ సిందూరం
అ. ప్రేమ పెన్నిధిగా ఆ. దైవం సన్నిధిగా
అ. సమశృతిలో జతకలిపి ఆ. ప్రియలయలో ఎదమరిచి
ఇ. అనురాగాలు పలికించువేళా... ॥ఈమధుమాసంలో॥
చ. ఆ. అందమైన మన ఇల్లు అవనిమీద హరివిల్లు ఋతువులెన్ని మారినా వసంతాలు వెదజల్లు
అ. తెలవారిన సంధ్యలలో తేనెనీటి వడగళ్ళు జ్ఞాపకాల నీడలలో కరుగుతున్న కన్నీళ్ళు
ఆ. ఒకటే ఊపిరిగా అ. కలలే కౌగిలిగా ॥2॥
ఆ. మనసులలో మనసెరిగి అ. మమతలనే మధువొలికి
ఇ. శుభయోగాలు తిలకించువేళా... ॥ఈ మధుమాసంలో॥

**కొండవీటిసింహం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. అత్తమడుగు వాగులోన అత్తకొడకో
అందమంత తడిసిందా అత్తకొడుకో మెత్తంగ హత్తుకో
వెచ్చంగ ఆదుకో గుత్తంగ సోకులన్ని సొమ్ము చేసుకో
అ. అత్తమడుగు వాగులోన అత్తకూతురో
అందమంత తడిసిందా అత్తకూతురా – అడిగింది ఇచ్చుకో
ఇచ్చింది పుచ్చుకో కౌగిట్లో సోకులన్నీ కాపుకాసుకో
చ. ఆ. పొత్తూరిది కోడెగిత్తూరిది కన్నెయీడున్న ఆడోళ్ళ అత్తూరిది
అ. ఒత్తిళ్ళని ప్రేమపొత్తిళ్ళని పెళ్ళికానోళ్ళ కందాక అత్తిళ్ళని
ఆ. అల్లుడల్లె అల్లుకోకు అప్పుడే ॥2 అ. కోడలల్లే రెచ్చిపోకు ఇప్పుడే ॥2
ఆ. కౌగిలింతలోనే నవ్వు యిల్లు కట్టుకో
అ. పడుచువన్నె పడకటింటి పురుపుతీసుకో ॥అత్తమడుగు॥
అ. పొత్తూరిది పిల్ల పొందూరిది అరె చెయ్యేస్తే అందాలు చిందూరిది
ఆ. ఇల్లూరిది నాకు పెళ్లూరిది ముద్దుమురిపాల నామూడుముళ్ళూరిది



అ. కన్నెసోకు కట్నమిచ్చినప్పుడే అ. ఆ కట్నమేదో నువ్వు తేల్చినప్పుడే ॥2
ఆ. చిలిపితనపు వలపు నాకు శిస్తుకట్టుకో ॥అత్తమడుగు॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఓసోసి ఓర్ని కూతకొచ్చింది పిట్ట ఓ సోసి పిల్లకోడిపెట్ట
నా వయ్యారి పావురాయిపిట్ట నవ్వు సందెకాడ సన్నజాజులెట్ట
నేను సందుజూసి నీకు కన్నుగొట్ట
ఆ. ఓసోసి ఓర్ని పొగరుమీదుంది గిత్త
ఓరోరి పుట్టతేనెపట్టా నా కన్నె ఈడు నీకు తోడుపెట్టా నేను
సందెకాడ సన్నజాజులెట్ట – నువ్వు సందుజూసి నాకు కన్నుగొట్ట ॥ఓసోసి॥
చ. అ. నీ సోకు చీకటింట దీపమెట్ట నా ఊపు ఊరుదాటి ఉట్టికొట్ట
ఆ. వయసుల్లో వసపిట్ట నసపెట్ట మనసుల్లో వలపిట్టా జతకట్టా
అ. తైతక్కలాడాల నువ్విట్టా నేనిట్టా
ఆ. కైపెక్కిపోవాల ఆ సెట్టూ ఈ పుట్టా నీకు ముద్దమీద ముద్దు నేనుపెట్ట
అ. అది చూసినోళ్ల కన్నుకుట్ట హరి. అయ్యబాబోయ్ యిదేంటి
అ. ॥నువ్వు సందెకాడ॥ ॥ఓసోసి॥
చ.అ. మల్లెపూల పిల్లగాలి మంటపెట్ట జంటవలపు జుంటితేనె వంటపట్ట
ఆ. ఆ మాట వింటె మనసులోన గంటకొట్ట
అ. పుటకలోని పులకరింత కొంగుపట్ట
ఆ. వేడెక్కిపోవాల నువ్విట్టా నేనిట్టా ఆ. డీడిక్కలాడాల ఇట్టా ఇట్టిట్టా
అ. నేను ముద్దుమీద ముద్దు నీకుపెట్ట ఆ. అది చూసినోళ్ల కన్నుకుట్ట
అ. మళ్ళీ యిదేంది ॥నేను సందెకాడ॥ ॥ఓసోసి॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. కోయిలాలో
కో. కుహు కుహు కోహిలీ – కూతమీద లాహిరీ
ప. అ. కొండమీన చందమామ కోనలోన కోయభాను పక పక లాడింది నాపట్టు తప్పింది
దీని ముక్కుకు తాడెయ్య బల్ చక్కలిగిలి దీనందం
చుక్కలు మొక్కెయ్య ఈ చక్కని చుక్కే నా సొంతం
ఆ. కొండమీద చందమామ కోనలోన కోయమామ తొంగిచూశాడు నా కొంగులాగాడు
ఈడి ముక్కుకి తాడెయ్య బల్ చక్కలిగిలి ఈడందం
చుక్కలు పక్కెయ్య ఈ దక్కిన దిక్కే నా సొంతం ॥కొండలోన॥
చ. అ. ఎండల్లో వానలాగే వెంటవస్తాను కొండల్లో కోనలాగే జంటగుంటాను
ఈ మూడు ముళ్లేసి ఈ ముద్దు చెల్లిస్తా ॥2
ఆ. అయిదు ప్రాణాల అందం ఆరతిస్తాను ఏడు జన్మాలబంధం హారమేస్తాను ॥2
ఈ ముద్దు చెల్లిస్తే ఆ హద్దు చెరిపేస్తా ॥2
దీని ముక్కుకు తాడెయ్య బల్ చక్కలిగిలి దీనందం
ఆ. కొండమీన॥ అ. కొండమీన॥
చ. అ. ఏరంటి నిన్నుచూసి ఎల్లువౌతాను వరదల్లేపొంగుతుంటే వంతెనేస్తాను
ఎన్నెల్లో గోదారి కౌగిట్లో పొంగిస్తా ॥2॥
ఆ. ఆకాశమైతే నువ్వు చుక్కనౌతాను అందాల జాబిలైతే పక్కనుంటాను ॥2
మల్లెల్లో యిల్లేసి మనసంతా యిచ్చేస్తా ॥2॥ దీనిముక్కుకి॥ ॥కొండమీన॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. జాబిలితో చెప్పనా
అ. జామురాతిరి నిదురలోన నీవుచేసిన అల్లరి చెప్పనా – రోజా
ఆ. జాబిలితో చెప్పనా
జామురాతిరి కలలోన నీ2వు రేపినా అలజడి చెప్పనా రాజా
చ. అ. తుమ్మెదలంటని తేనెలకై తుంటరి పెదవుల దాహాలు
ఆ. చుక్కలు చూడని చీకటిలో దిక్కులు కలవని విరహాలు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. చూపులతో చలి చురుచురలు ఆ. ఆకలి తీరని విరవిరలు
అ. అన్నీ ఆవిరి పెడుతుంటే
ఆ. నన్నే అల్లరి పెడుతున్నావని చెప్పనా చెప్పనా చెప్పనా ॥జాబిలి॥
చ. ఆ. గొంతులు దాటిన గుండెలలో కోయిల పాడని గీతాలు
అ. సూర్యుడు చూడని గంగలలో అలలై పొంగిన అందాలు
ఆ. కౌగిలికాముని పున్నములు అ. వెన్నెల వీణల సరిగమలు
ఆ. పేరంటానికి రమ్మంటే అ. పెళ్ళికి పెద్దవునీవే లెమ్మనిచెప్పనా॥3॥జాబిలి॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఆకుచాటు పిందె తడిసె కోకమాటు పిల్ల తడిసె
ఆకాశగంగొచ్చింది అందాలు ముంచెత్తింది-గోదారి పొంగొచ్చిందీ కొంగుల్ని ముడిపెట్టింది
ఆ. గూడు చాటు గువ్వ తడిసె-గుండెమాటు గుట్టు తడిసె
ఆకాశగంగొచ్చింది అందాలు ముంచెత్తింది
గోదారి పొంగొచ్చింది కొంగుల్ని ముడిపెట్టింది
చ. అ. ముద్దిచ్చి ఓ చినుకు ముత్యమైపోతుంటే చిగురాకు పాదాల సిరిమువ్వలవుతుంటే
ఓ చినుకు నిను తాకి తడి ఆరిపోతుంటే ఓ చినుకు నీ మెడలో నగలాగ నవుతుంటే
ఆ. నీ మాట విని మబ్బుమెరిసి-జడివానలే కురిసి కురిసి
ఒళ్ళు తడిసి వెల్లి విరిసి-వలపు సరిగంగతానాలు చెయ్యాలి ॥ఆకుచాటు॥
చ. ఆ. మైమరచి ఓ మెరుపు నిన్నల్లుకుంటుంటే-ఎదలోన ఓ మెరుపు పొదరిల్లు కడుతుంటే
ఓ మెరుపు నీ చూపై ఉరిమేసి రమ్మంటే ఓ మెరుపు నీ నవ్వై నన్నే నమిలేస్తుంటే
అ. అహ నీ పాట విని మెరుపులొచ్చి నీ విరుపులే ముడుపులిచ్చి
చలిని పెంచి చెలిమి పంచి తలలు వెచ్చంగా తడియార్చుకోవాలి.
ఆ. అహ అహ అహ అహ ఆ అహ హ అహ ॥2॥ ॥ఆకుచాటు॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. బంగారు బాతుగుడ్డు బందారు తొక్కుడు లడ్డు సై అనవే నా సరసకురావే
చక్కెరతునకా కిక్కురుమనకా పక్కకువస్తే చేరుస్తానే ఒడ్డు
ఆ. గాడిద గుడ్డు ॥బంగారు॥
చ. అ. తీగనడుములో రాగమున్నది-పాలసొగసులో మీగడున్నది
వయసు వరదలా పొంగుతున్నది-మనసు మరదలా అంటూవున్నది
తుంటరిగుంట ఒంటరిగుంటే వంటికి మంచిది కాదీపొద్దు లడ్డూ నా లడ్డూ॥2
అ. గాడిదగుడ్డు అబ్బాయి ఒళ్ళు ఎలా ఉన్నది అమ్మాయివాటం తెలియకున్నది
చెయ్యితగిలినా చెంప పగిలినా తడిమి చూసుకొని పడతావయ్యో రోడ్డు ఓ రోడ్డు అ. గాడిద గుడ్డు
చ. అ. కస్సుమన్నదీ గడుచుచిన్నది కిస్సుకిస్సని అడుగుతున్నది
పగటి చుక్కలా వెలుగుచున్నది పడుచుదిక్కులా ఎదుటేవున్నది
లకుముకి పిట్ట తికమక పడితే చెకుముకి దెబ్బ తినిపిస్తానే లడ్డూ నా లడ్డూ ॥2
ఆ. హల్లో మిష్టర్ అడవిరాముడు - అల్లరిపెట్టే డ్రైవర్ రాముడు
తాత తుపాకి పాతగిరాకి పిల్ల చలాకీ చూపిస్తాలే చూడు ఓ జిడ్డూ
అ. గాడిద గుడ్డు ॥బంగారు॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. పుట్టింటోళ్ళు తరిమేశారు - కట్టుకున్నోడు వదిలేశాడు
పట్టుమని పదారేళ్ళురా నా సామి-కట్టుకుంటే మూడేముళ్ళురా
అ. అయ్యోపాపం పాపాయమ్మ టింగురంగా బంగారమ్మ
పట్టిచూస్తే పాతికేళ్ళులే ఓరాణి కట్టుకతలు చెప్పమాకులే
చ. ఆ. గడప దాటిన్నాడే కడప చేరాను-తలకిపోసిన్నాడే తలుపు తీశాను
వలపులన్నీ కలిసి వంట చేసుంచాను
ఇంటికొస్తే సామి వడ్డించుకుంటాను వడ్డించుకుంటాను
అ. అమ్మతోడు ఆదివారంనాడు - అన్నమైనా అంటుకోను నేను
అమ్మమ్మతోడు అర్ధరాతిరి - ముద్దుకైన ముట్టుకోను ।2॥ ॥పుట్టింటోళ్ళు॥



చ. ఆ. గజ్జెలున్నన్నాళ్ళు ఘల్లుమంటుంటాను రంగమున్నన్నాళ్ళు రంగేసుకుంటాను
తోడుదొరికిన్నాడు గూడు కట్టుకుంటాను నీమీద ఒట్టు నిన్నే నిన్నే మొగుడనుకుంటాను॥2
అ. అమ్మతల్లి ఆషాఢమాసం-అందులోనూ ముందుంది మూఢం
అమ్మబాబోయ్ కాలేను నీతోడు నన్నిడిచి పెట్టమ్మ నాంచారమ్మ ॥2 ॥పుట్టింటోళ్ళు॥

**వేటగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి**

ప. ఇది పువ్వులు పూయనితోట - ఏ ప్రేమకు నోచని కోట
పగిలిన నా గుండెలలో - రగులుతున్న రాగం ఈ పాట ॥ఇది పువ్వులు॥
చ. పువ్వులకే నవ్వులు నేర్పిన ప్రేమతోట ఇది ఒకనాడు
చిగురించని మోడులతో నిదురించని గుండెలలో
చితిపేర్చిన వల్లకాదు ఈనాడు కట్టుకున్న మాలికోసం కన్నబిడ్డ రోజాకోసం
ఇక్కడే....కదులుతోంది వ్యధతో ఒక ప్రాణం ॥ఇది పువ్వులు॥
శీలానికి కాలంమూడి కాలానికి ఖర్మంకాలి
న్యాయానికి గాయం తగిలి గాయంలో గేయం రగిలి
నెత్తురులో దీపం వెలిగె వెలుతురుకే శాపం తగిలె
ఇది మాతృహృదయమే మృత్యునిలయమై ఎగసిన విలయ తరంగం
మది రుద్రవీణ నిర్ణిద్రగానమున పలికే మరణ మృదంగం
అందుకే...పలుకుతోంది శ్లోకం నా శోకం ॥ఇది పువ్వులు॥

**కాంచనగంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. వనితా లతా కవితా మనలేవు లేకజత
ఇవ్వాలి చేయూత మనసివ్వడమే మమత ॥2॥
చ. పూలురాలి నేలకూలి తీగబాల సాగలేదు-చెట్టులేక అల్లుకోక పూవురాజు నవ్వలేదు
మోడుమోడని తిట్టుకున్న నీడ విడిచేనా-తొలకరించే కొత్తఆశ తొలగిపోయేనా ॥వనితా॥
చ. ఆదరించే ప్రభువులేక కావ్యబాల నిలువలేదు-కవితయైనా వనితయైనా ప్రేమలేక పెరగలేదు
చేదు చేదని తిట్టుకున్న చెలిమి విడిచేనా-చేదు మింగి తీపినీకై పంచ మరిచేనా ॥వనితా॥
చ. తనది అన్నగూడులేక కన్నెబాల బతకలేదు-నాది అన్న తోడులేక నిలువలేదు విలువలేదు
పీడ పీడలి తిట్టుకున్నా నీడ విడిచేనా-వెలుగులోన నీడలోన నిన్ను మరిచేనా ॥వనితా॥

**కాంచనగంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి**

ప. ఓహో శ్రీమతి కాంచనా ఎందుకు నీకీ ఆత్మవంచనా ॥2
చదువుకు పట్టా సాధించావు సంస్కృతి పట్టా తప్పించావు
ఓసీ పిచ్చిదానా ఓసీ వెర్రిదానా... ॥ఓహో శ్రీమతి॥
చ. అతని త్యాగమే అవసరమా - అతని జన్మ నీకంకితమా
కావలసిన ఆ మనిషే నీకు-కావలి మనిషైపోయాడా కావలి మనిషైపోయాడా
నీ కోసమే వివాహమా-నీ వీలు కోసమే వివాహమా
స్వార్థమొక్కటే స్నేహమా-ఓ పిచ్చిదానా ఓసీ వెర్రిదానా ॥ఓహో శ్రీమతి॥
చ. ఎదురు వచ్చిన యవ్వనమే-ఎడారిదారిలో వసంతమా
ఎండమావిలో నావలు నడిపే-వెర్రి ఊహలో ఉన్నావా ॥2 వెర్రి ఊహలో ఉన్నావా
ప్రమిదను మరచిన దీపమా ప్రేమమూర్తికే ద్రోహమా ఓహో పిచ్చిదానా... ॥ఓహో శ్రీమతి॥

**కాంచనగంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. బృందావని ఉంది యమునా నది ఉంది
మధురాపురి ఉంది కాళింది ఉంది లేనివాడొక్కడే శ్రీకృష్ణుడు
కలిలోన శిలయైన కల్యాణమూర్తి హోయ్ హోయ్
చ. పుట్టగానే పెరిగేటి మాయ బంధనాలకన్న పుడుతూనే తొలిగేటి చెరసాలలే మిన్న
ఆ కిటుకు తెలిపేరా శ్రీకృష్ణమూర్తి చెరశాలలో పుట్టే చైతన్యమూర్తి హోయ్ హోయ్ ॥బృందా॥
చ. వెంటపడి వేధించే వేలమంది స్త్రీలున్నా ఇంట ఉండి పూజించే ఇంతి ఉంటే చాలన్నా
ఆ కిటుకు తెలిపేరా శ్రీకృష్ణమర్తి రాధగుండె దోచినాడు వేదాంతమూర్తి హోయ్ ॥బృందా॥
చ. గేయాలుగా మారే గీతాలు ఎన్నున్నా గాయాలు మాన్పేటి గానాలు మిన్నా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ కిటుకు తెలిపేరా శ్రీకృష్ణమూర్తి వేణువూది లాలించే గీతానవర్తి ॥బృందా॥

**జగ్గు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఉత్తరాన ఊరవతల ఒక తోటవుంది తెలుసా
ఆ తోటలో ఒక చాటులో ఒక మాట వినవే మనసా
ఆ. ఉత్తరాన ఊరవతల ఒక తోటవుంది తెలుసా
ఆ తోటలో తెరచాటులో మోమాటపడకే వయసా
చ. అ. పడుచు ఊపిరే తాకి ఎగిరే పాలపిట్ట ఒకటుంది
ఆ. పాలపిట్టకు ఊసు తెలిపే జారుపైట ఒకటుంది
అ. నెమలి కన్నెలు సొగసులాడికి పదము పడుతుంటె
ఆ. మొగలిరేకులు మొగతనానికి పదును పెడుతుంటె
అ. ఆ తోటలో ఆ. సయ్యాటలో
అ. మనసైనదేదో తెలుసా ॥ఉత్తరాన॥
చ. ఆ. వలపు మారిన పండుకొరికె రామచిలక ఒకటుంది
అ. చిలక పాటకు చీరకట్టే సిగ్గు మొలక ఒకటుంది
ఆ. గరికపూవులు కాలిమువ్వలా కలుకుమంటుంటే
అ. కలువరేకులు కలవరింతల కలలు పెడుతుంటే
ఆ. నీ జంటలా అ. సందేళలో
ఆ. జరిగేది ఏదో తెలుసా ॥ఉత్తరాన॥

**పసివాడిప్రాణం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. కాశ్మీరులోయలో కన్యాకుమారిలో ఓ చందమామ
అ. కన్నెఈడు మంచులో కరిగే సూరీడులో ఓ చందమామ
ఆ. పొగరాని కుంపట్లు రగిలించినాడే అ. పొగరెక్కి చలిగాణ్ణి తగిలేసినాదే
ఆ. చెమ్మచెక్కా చేతచిక్కా మంచమల్లె మారిపోయె మంచుకొండలు
అ. మంచిరోజు మార్చమంది మల్లెదండలు ॥కాశ్మీరు॥
చ. అ. తేనేటివాగుల్లో తెడ్డేసుకో పూలార బోసేటి వడ్డందుకో
ఆ. శృంగారవీధుల్లో చిందేసుకో మందారబుగ్గల్ని చిదిమేసుకో
అ. సూరీడుతో ఈడు చలికాచుకో పొద్దారిపోయాక పొదచేరుకో
ఆ. గుండెలోన పాగ గుట్టుగావేశాక గుత్తమైనసోకు నీదేకదా
అ. తస్సాచెక్కా ఆకువక్క ఇచ్చుకోకముందే ముట్టే తాంబూలమూ
పెళ్ళికాకముందే జరిగే పేరంటము ॥కాశ్మీరు॥
చ. ఆ. సిందూర రాగాలు తెప్పించుకో అందాల గంధాలు అద్దేసుకో
అ. పన్నీటిస్నానాలు ఆడేసుకో పరువాలు నాకంట ఆరేసుకో
ఆ. కాశ్మీరు చిలకమ్మ కసిపెంచుకో చిలకపచ్చరైక బిగిచూసుకో
అ. గూటిపడవల్లోనా చాటుగా కలిశాక నీటికైనా వేడిపుట్టాలిలే
ఆ. పూతామొగ్గ లేతబుగ్గా సొట్టపడ్డచోట పెట్టు నీముద్దులు
సొంతమైనచోట లేవు ఏ హద్దులు ॥కాశ్మీరు॥

**పసివాడి ప్రాణం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. అందం శరణం గచ్ఛామీ అధరం శరణంగచ్ఛామి ఈ సాయంత్రంవేళ ఏకాంతసేవ
సుఖ శిఖరం శుభయోగం ఇదినా ఆహ్వానం
ఆ. ప్రణయం శరణంగచ్ఛామి హృదయం శరణంగచ్ఛామి ఈ సింధూరవేళ నీ శృంగారలీల
సుఖ శిఖరం శుభయోగం అది నా సంగీతం
చ. అ. ఎంతకు తీరని ఎదలో ఆశలేవో అడగరానిదై చెప్పరానిదై పెదవుల అంటింతతై
ఆ. మాటతో తీరని మదిలో దాహమే చిలిపిముద్దుకై చిలుకు తేనెకై కసికసి కవ్వింతై
అ. నీ నవ్వులు నాలో నాట్యాలుచేసె కౌగిటో సోకమ్మ వాకిట్లో తెరిచే గుప్పిళ్ళలో ॥అందం॥
చ. అ. చూపుతో గిచ్చకా వయసే లేతదమ్మ వలపు గాలికే వాడుతున్నది విసరకు పూబాణమే
అ. చేసుకో మచ్చిక వరసే కొత్తదమ్మా చలికి రేగిన ఒడికి చేరిన చెరిసగమీ ప్రాణమే



ఆ. నీ ఊపిరి నాలో పూలారబోసె అందాలు నా ప్రేమగంధాలు ముసిరే ముంగిళ్ళలో ॥అందం॥

**పసివాడి ప్రాణం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. ఇదేదో గోలగావుంది ఎదంతా వేడిగావుంది – అదేంగుబులో ఇదేంతెగులో ఇదేనా ఈడంటే
ఆ. ఇదేదో గోలగావుంది నీమీదే గాలి మళ్ళింది – ఒకేచొరవా ఒకేగొడవా అదేలే ఈడంటే
చ.అ. ఒంటిగా పడుకోనీదు కంటికే మత్తురానీదు అదేధ్యాస అదేఆశ నేనాగేదెట్టాగ
ఆ. పువ్వులే పెట్టుకోనీదు మువ్వనే ముట్టుకోనీదు అదేంపాడో ఇదేంగోడో నేవేగేదెట్టాగ
అ. ఊరికే తహతహమంటాది ఆ. ఊపిరే చలిచలిగుంటాది
అ. అదేం తెగులో ఇదేం పొగరో ఆ. అదేలే ఈడంటే॥ఇదేదో గోలగావుంది॥
చ. ఆ. బుగ్గకే సిగ్గురాదాయే మనసుకే బుద్ధిలేదాయే అదేరాత్రి అదే పగలు నేచచ్చేదెట్టాగా
అ. చెప్పినా ఊరుకోదాయే వాయిదా వెయ్యనీదాయే అదేంచిలకో అదేంకులుకో నే బతికేదెట్టాగ
ఆ. రెక్కలా రెపరెపమంటాది అ. రేతిరే కాల్చుకుతింటాది
ఆ. అవేంకలలో అవేంకథలో అ. అదేలే ప్రేమంటే ॥ఇదేదో గోలగావుంది॥

**ఖైదీ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. గోరింట పూసింది గోరింక కూసింది గొడవేమిటే రామచిలకా
నే తీర్చనా తీపి అలకా ॥2॥
ఆ. గోరింక వలచింది గోరింట పండింది కోరిందిలే రామచిలక ॥2॥
నీ ముద్దు నా ముక్కుపుడక ఆ...॥2॥
ఆ. ఏలో ఏలో ఏలో ఏలేలో ఏలో అ. ఎలో ఎలో ఎలో ఏలేలో ఎలో
చ. అ. పొగడాపూచేనింట్లో పొదరిల్లు కడిగేసి
ఆ. రతనాల రంగుల్తో రంగవల్లులుతీర్చి
అ. ఎదలోనే పీటేసి ఎదురొచ్చి కూర్చుంటే ఆ. ఆ....
అ. సొదలేమిటే రామచిలక సొగసిచ్చుకో సిగ్గుపడక ఆ...॥2॥ ॥గోరింక॥
చ. ఆ. అహ.....హ..... అ. హ హ హ....
ఆ. విరజాజి రేకుల్లో విరిసెయ్య సవరించి అ.వెన్నెల్లు పండించి పన్నీరు చిలకించి
ఆ. నిదురంతా మింగేసే నిశిరాత్రి తోడుంటే అ. ఆ...
ఆ. కొదవేమిటే గోరువంక కడకొంగుతో కట్టుబడక ఆ. ఆ....॥2॥ ॥గోరింట॥

**ఖైదీ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. రగులుతోంది మొగలి పొద గుబులుగుంది కన్నెఎద ॥2॥
నాగినిలా వస్తున్నా కౌగిలినే ఇస్తున్నా కాటేస్తావో వాటేస్తావో
అ. రగులుతోంది మొగలిపొద వగలమారి కన్నెఎద ॥2॥
నాదస్వరమూదేస్తా నాలోనిను కలిపేస్తా కాటేస్తానే వాటేస్తానే ॥రగులు॥
చ. ఆ. మసక మసక చీకట్లో మల్లెపూవు దీపమెట్టి
ఇరుకు ఇరుకు పొదరింట్లో చెరుకుగడల మంచమేసి
విరహంతో దాహంతో మోహంతో ఉన్నా ఆ...నాట్యం చేస్తున్నా
అ. నా పడగ నీడలో నీ పడక వేసుకో నా పెదవి చాటున మధువెంతో చూసుకో
కరిగిస్తానే కవ్విస్తానే తాపంతో ఉన్నా తరుముకు వస్తున్నా ॥రగులు॥
చ. అ. పున్నమంటి వెన్నెల్లో పులకరింత నీకై మోపి మిసిమిసి వన్నెల్లో మీగడంత నేనేదోచి
పరువంతో ప్రణయంలా తాళం వేస్తున్నా తన్మయమవుతున్నా
ఆ. ఈ పొదల మాటులో నా పదును చూసుకో నా బుసల వేడితో నీకసినే తీర్చుకో
ప్రేమిస్తా పెనవేస్తా పరమశమవుతున్నా ప్రాణం ఇస్తున్నా ॥రగులు॥

**ఖైదీ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ఆ. మిరమిర మెరుపుల మేనకని ప్రణయ పంజరపు సారికని
మలసిజ మలయజ వీచికని మనసిస్తే నీ సేవికని నా గాథ వినరా గాధేయా ॥2॥
నీ తపముమాని నా తపన తీర్చరా జపములేలరా రసజగములేలరా
సురులు నరులు చూడలేని సుఖము నీదిరా
అ. ఇగిరింది ఇగిరింది తన ఉదకమండలం – సడలింది సడలింది మునితపోనిశ్చయం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నిష్ఠుర నీరస నిశ్చల తాపసి హృదయం గెలిచింది - ఆ క్షణమే మేనక ప్రణయం
ప. అ. వేదం నాదం మోదం మోక్షం అన్నీ నీలో చూసానే
ఆ. శిల్పం నాట్యం గీం లాస్యం చేసే నేను వచ్చాలే
ఆ. అందాలో జన్మగంధాలో రాగబంధాలో-శకుంతమై వసంతగీతమాలపించగా ॥వేదం॥
చ. అ. ఋషికథ మారే రసికత మీరే, చెలిమి కౌగిళ్ళకే స్వర్గాలెన్నో చేరే
ఆ. సరసకు చేరే సరసుని కోరే-వలపు వాటెయ్యాల సౌఖ్యాలెన్నో తోచే
అ. యజ్ఞము యాగము సోమము నీమము, నీరాయే నీ చూపుకే మోహినీ
ఆ. అందము చందము నవ్విన యవ్వనరాగాలు నీ కోసమే ॥వేదం॥
చ. అ. ఋషికథ మారే రసికత మీరే, చెలిమి కౌగిళ్ళకే స్వర్గాలెన్నో చేరే
ఆ. సరసకు చేరే సరసుని కోరే వలపు వాటెయ్యాల సౌఖ్యాలెన్నో తోచే
అ. యజ్ఞము యాగము సోమము నీమము,నీరాయే నీ చూపుకే మోహినీ
ఆ. అందము చందము నవ్విన యవ్వనరాగాలు నీ కోసమే ॥వేదం॥
చ. ఆ. మల్లెలబాణం తగిలెను ప్రాణం, రగిలే దాహాలలో మోహాలెన్నో రేగే
అ. మదనుడి రూపం వరుణాలాపం, పిలిచే రాగాలలో లోకాలన్నీ వూగే
ఆ. ఇంద్రుడు చంద్రుడు జీవుడు దేవుడు, నీ రూపమైపోయే ఓ కౌశిక
అ. మంత్రము శాస్త్రము యోగము భోగము నేధార పోసానులే ॥వేదం॥

**రక్తసిందూరం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. అది సరిగమ పాడిన స్వరవీణ ఇది సరసాలాడిన చలివీణ
ఆ. అది చూపులు కలిసిన సుఖవీణ ఇది ముసిముసినవ్వుల ముఖవీణ
ఇ. ఝుమ్మని పలికిన ఎదవీణ నను రమ్మని పిలిచిన రసవీణ ॥అది సరిగమ॥
చ. అ. ముట్టుకుంటె ముద్దువీణ ఓ అంటుకుంటె హాయివీణ
పడుచుగుండెకు పల్లవితానై పడతినడకకు చరణంతానై
జాణలో వీణలే జావళి పాడనీ
ఆ. చందమామ మీద వాలి సన్నజాజి తేనె తాగి
హత్తుకుపోయెవేళ నా మత్తుల పెరిగేవేళల్లో
వీణలో తీగలే దోచుకో తియ్యగా... ॥అది సరిగమ॥
చ. అ. చీరచాటు సిగ్గువీణ ఓ చేతికొస్తె చెంగువీణ
ఓ చిలుకునవ్వుల కీర్తన తానై వలపుమల్లెల వంతెన తానై
సోలినా అందమే గాలిలో తేలనీ
ఆ. నీలిరంగు పక్కమీద తారకొక్క ముద్దుపెట్టి
అల్లరిచేసేవేళ నిన్నల్లుకుపోయేవేళల్లో
రాగమై భావమై బంధమై పాడవా ॥అది సరిగమ॥

**రక్తసింధూరం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. శ్రీరంగనాథ నా ఒంటిబాధ కన్నావా ఓదేవా !
ఈ సందెవేళ నా జాలిగాథ విన్నావా రాదేవా
వైకంఠవాసా ఓ శ్రీనివాసా ఓ ఇంటివాణ్ని చేసేయవా !
ఏకాంతవేళ ఈకాంతసేవా వరమియ్యవా !
ఆ. రంగనాధ శ్రీపారిజాత విన్నాలే నీగోల
నాఇంటిదారా నీ కంటిబాధ కన్నాలే ఈవేళ
ఈ చంటివాణ్ని ఓ యింటివాణ్ని చేస్తానుగాని వరమియ్యవా !
నా అందమంతా నీ హారతేలే లాలించరా !
చ. అ. జలకాలాడించనా జడలే అల్లించనా-జాజిపూలెట్టి పూజించనా !
ఆ. కసిగా కవ్వించనా కసిగా నవ్వించనా-నడుమే అందించి ఊగించనా
అ. ఇల్లు కట్టెస్తె కౌగిళ్ళిచేస్తా ఆ. ముద్దుపెట్టించే మాయేఇచ్చేసా
అ. సామిరంగ సందెముద్దు పెట్టనీదాయే ఆ. రంగరంగ రంగుపొద్దు జారనీదాయే॥శ్రీరంగ॥
చ. ఆ. మనసై జపించనా వయసై తపించనా మల్లెదీపాలు వెలిగించనా



అ. సొగసై వరించనా సగమై తరించనా, మసక మంత్రాలు వల్లించనా
ఆ. ముసిరే సిగ్గుల్తో ముద్దే ఇచ్చేసా అ. ఇచ్చే ముద్దుల్తో నచ్చేదిమ్మంట
ఆ. అబ్బరంగ ఒక్కటిస్తె పండుతోడెయె అ. నిబ్బరంగ నిక్కుఈడు ఉండనీదయే॥శ్రీరంగ॥

**రక్తసిందూరం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. గుమ్మళ్లో ముద్దుగుమ్మాలలో కౌగిళ్లో కన్నె అందాలతో
చెక్కిళ్ళలో బంతి చేమంతులలో అమ్మళ్ళో అంటె పూబంతుల్లో
నీబుగ్గను నామొగ్గలే ఇచ్చేసి పులకింత పుచ్చేసుకో
ఆ. గుమ్మళ్ళో ముద్దుగుమ్మాలలో కౌగిళ్లో కలల వాకిళ్ళలో
సిగ్గుల్లో చీరంచులలో దాగుళ్లో అన్ని గుప్పిళ్ళలో
నా బుగ్గలో నీమొగ్గలే ఇచ్చేసి గిలిగింతలిచ్చేసుకో ॥గుమ్మళ్ళో॥
చ. అ. ఒంపుల్లో వయ్యారం సొంపుల్లో సింగారం
సందేళ చీకట్లో అందాలవాకిట్లో చేస్తా సంసారం
ఆ. వయసుల్లో ఉల్లాసం వాటేస్తే కైలాసం
నా కొంగునీడల్లో నీ వంటివాడల్లో చేస్తా సావాసం
అ. సొగసుమీద పైటలుజారె పడుచుపిట్ట పాటలుపాడె వలచుకున్న వయసులో
ఆ. ప్రేమించుకో లాలించుకో చీరంచులోవున్న సిగ్గందుకో ॥గుమ్మళ్ళో॥
చ. ఆ. చూపుల్లో గారాలు రెమ్మల్లో ప్రాణాలు బైటుంటె తాపాలు పెదవుల్లో దీపాలు బ్రతుకే జాగారం
అ. నాముద్దుబేరాలు నీబుగ్గలాభాలు జాబిల్లిమంత్రాలు చలిగాలిమేళాలు జరిపే కళ్యాణం
ఆ. కొలువుబైట అల్లరిచేస్తే వయసు పాప అల్లరిచేస్తే శ్రుతినిమించిన అందాలు
అ. ఉయ్యాలలో ఊగించుకో నీపాపల్లే నన్ను ముద్దాడుకో ॥గుమ్మళ్ళో॥

**గజదొంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఇంద్రధనుసు చీరగట్టి చంద్రవదన చేరవస్తే చుక్కలకే కులుకొచ్చిందంట
సూర్యుడికే కునుకొచ్చిందట
ఆ. ఇంద్రధనుసు చీరగట్టి - చంద్రవదన చేరవస్తే
చూపులకే పలుకొచ్చిందంట జాబిలికే నడకొచ్చిందంట ॥ఇంద్రధనుసు॥
చ. అ. నడిరేయి సమయానా ఒడిచేరు తరుణాన నక్షత్ర చేమంతి జడలల్లనా
నవ్వుల్లో తొలిపువ్వు నే గిల్లినా
ఆ. ప్రేమ అనే కౌగిలిలో పెళ్ళి అనే పందిరిలో ఇచ్చి పుచ్చుకున్న మాట మంత్రమాయెనే
ఇద్దరొక్కటైన పాట మనుగడాయెనే ॥ఇంద్రధనుసు॥
చ. ఆ. ఆరారు ఋతువుల్లో అందాల మధువుల్లో
అరుదైన రుచులెన్నో అందించనా విరితేనెలో తానమాడించనా....
అ. పరువమనే పల్లకిలో అందమనే బాలికలా వాలుకనుల వలపుగనుల
నీలిమెరుపులో పిలుపులేవా మేలుకొలుపే ఈ ఉషస్సులో ॥ఇంద్రధనుసు॥

**గజదొంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. నీయిల్లు బంగారంగానూ నావొళ్ళు సింగారంగానూ
జోరుమీద వున్నావు జోడు కడతావా-మోజుమీద సన్నజాజి పూలు పెడతావా
అ. నీయిల్లు బంగారంగానూ నావొళ్ళు సింగారంగానూ పొంగుమీద వున్నావు
తోడు పెడతావా మురిపాల మీగడంత తోడిపెడతావా ॥నీయిల్లు॥
చ. అ. బంగారు కొండమీద శృంగార కోటలోన చిలకుంది తెమ్మంటావా ॥2॥
ఆ. ఏడేడు వారాల నగలిస్తే రమ్మంటా హారాలకే అగ్రహారాలు రాసిస్తా
అందాల గనివుంది నువ్వు చూసుకో నీ కందాక పనివుంటే నన్నుచూసుకో ॥నీయిల్లు॥
చ. ఆ. వజ్రాల వాడలోన వైడూర్యమంటి నన్ను వాటెయ్య వద్దంటావా ॥2॥
అ. వరహాల పందిట్లో విరహాలు నీకేలా రతనాల ముంగిట్లో రాగాలు తియ్యాలా
మేలైన సరుకుంది మేలమాడుకో - ఓ గీటురాయిమీద దాన్ని గీటిచూసుకో... ॥నీయిల్లు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



### గజదొంగ సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. రెండక్షరాల ప్రేమ – రెండు క్షణాల ప్రేమ
జ్యోతిని జ్వాలగ మార్చే ప్రేమ – నీతి మరచి ఏమార్చే ప్రేమ ఇదేనా ప్రేమ
నో అదంతా ఒక కల పీడకల ఫర్ గెటిట్ ॥రెండక్షరాల॥
చ. యుగయుగాలుగా ఆడది చేసే దగా పేరు ప్రేమ
మనసు నేరమై మమత పాపమై పడే శిక్ష ప్రేమ
రాజ్యాలెన్నో కూల్చిన ప్రేమ రక్త తర్పణం అడిగే ప్రేమ
మనసా మర్చిపో, మనసే మార్చుకో ॥రెండక్షరాల॥
చ. నో అదంతా కల్పన నయవంచన మల్లెల చితిలో వెన్నెల చిచ్చులు
రగిలించే ఈ ప్రేమ చచ్చేదాకా నమాజు చేసి సమాధికట్టే ప్రేమ
పాశాలెన్నో పెంచే ప్రేమ యమ పాశంగా మారే ప్రేమ
మనసే చంపుకో శిలగా మారిపో ॥రెండక్షరాల॥

### యమగోల సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. ఓలమ్మీ తిక్కరేగింది ఒళ్ళంతా తిమ్మిరెక్కిందా
తిక్కరేగి తిమ్మిరెక్కి పైరగాలి పైటదీసి పందిరేసి చిందులేసిందా
ఆ. ఓ రబ్బీ తిక్కరేగిందా ఒళ్ళంతా తిమ్మిరెక్కిందా తిక్కరేగి తిమ్మిరెక్కి
పిల్లగాలి చిచ్చురేపి రెచ్చగొట్టిందా కొత్తపిచ్చి పట్టిందా॥ ॥ఓలమ్మి॥
చ. అ. కాలు కురచ కన్నెపిల్ల కన్ను చెదిరిందా–మూర తక్కువ చీర నీకు నిలువనంటుందా
బక్కపలచ ఉడుకు నీలో బలిసిపోయిందా–ముట్టుకుంటే ముద్దులాయె
పట్టుకుంటే జారిపోయే సిగ్గువలపు మొగ్గలేసిందా ఆ. ॥ఓరబ్బీ తిక్కరేగిందా॥
చ. ఆ. రంగుదేలి గిత్తపొగరు రంకె వేసిందా–గంగడోలు తాకితేనే కాలు దువ్విందా
కోడెవయసు రొమ్ము విరిచి కొమ్ము విసిరిందా పట్టపగలే చుక్కపొడిచి
పంటచేను గట్టుమీద బంతిపూల పక్కవేసిందా అ. ॥ఓలమ్మీ తిక్కరేగిందా॥
చ. ఆ. పక్కకొస్తే పడుచునెందుకు అలుసు చేస్తావు
అ. చల్లకొచ్చి ముంత ఎందుకు దాచుకుంటావు
ఆ. పంట విడిచి పరిగలెందుకు ఏరుకుంటావు
అ. కంచె నేనై చేనుమేస్తే ఖంగుతింటావు
ఆ. వలపులోన కలుపుతీస్తే పదును చూస్తావు
అ. ఆరుబయట అందమంతా ఆరబోసి కస్సుమంటూ
కన్నెమోజు కట్టుతప్పిందా ఆ. ॥ఓరబ్బీ తిక్కరేగిందా॥

### యమగోల సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. చిలక కొట్టుడు కొడితే చిన్నదానా పలకమారి పోతావే పడుచుదానా
ఆ. రాటుదేలి పోయావు నీటుగాడా నీ నాటురసం చాలులే పోటుగాడా ॥చిలకకొట్టుడు॥
చ. అ. మాపటేళ ఆకలేసి మంచెకాడ కౌగిలిస్తే అబ్బా నీ సోకుమాడ అబ్బో...ఓ యబ్బో
దబ్బా పండంటి దాన అమ్మో ఓలమ్మో జబ్బాల నునుపు జూడ వేడిక్కి డీడిక్కి అంటుందిలే
ఆ. అల్లీబిల్లీ తీగలల్లే అల్లుకుంటే జల్లుమంటే ఊరి పొలిమేర కాడ అయ్యో ఓరయ్యో
ఊరించు కళ్ళలోన అమ్మో ఓలమ్మో కవ్వించు నీలినీడ కైపెక్కి తైతక్కలాడిందిలే ॥చిలకకొట్టుడు॥
చ. ఆ. వలపు వాగు పొంగుతుంటే వాడిచూపు వంతెనేసి–సంపంగి చెట్టుకాడ అయ్యో ఓరయ్యో
వంపుల్లో సొంపులాడ అమ్మో ఓలమ్మో చెంపల్లో కెంపులన్నీ ముద్దిచ్చి మూటగట్టుకో
అ. కోరికంతా కోకజుట్టి కొంగులోన పొంగుదాచి ముంత మామిడిగున్న అమ్మో ఓలమ్మో
రమణి ముద్దుల గుమ్మ అమ్మో అమ్మమ్మో విరబూసి నవ్వింది నవ్వులన్నీ లెక్కబెట్టుకో॥చిలకకొట్టుడు

### కల్పన సంగీతం : చక్రవర్తి గానం : బాలు

సాకీ. ఇది నా కల్పనా! కవితాలాపన....
ప. ఒక ఉదయంలో నా హృదయంలో విరిసిన మందారం
మెరిసిన సిందూరం కల్పనా! అది ఒక కల్పన అది నా కల్పన



చ. తార తారకీ నడుమ ఆకాశం ఎందుకో పాట పాటకీ నడుమ ఆవేశం ఎందుకో
మనిషి మనిషికీ మధ్యన మనసనేది ఎందుకో మనసే గుడిగా మనిషికి ముడిగా
మమత ఎందుకో ఈ మమత ఎందుకో తెలియని ఆవేదన ఆలాపన
తెలుసుకున్న వేదనే కల్పనా.. అది ఒక కల్పన అది నా కల్పన.... ॥ఒక ఉదయంలో॥
చ. దివ్వె దివ్వెలో వెలుగు నీ రూపం పొందితే–పువ్వు పువ్వునా మధువు నీకోసం పొంగితే
కవి మనస్సులో ఉషస్సు కారుచీకటవుతుంటే మిగిలిన కథలో పగిలిన ఎదలో
ఈ కవితలెందుకో కవితలెందుకో...తెలియని ఆవేదనే ఆలాపన
తెలుసుకున్న వేదనే కల్పనా అది ఒక కల్పన – అది నా కల్పన... ॥ఒక ఉదయంలో॥

### కల్పన సంగీతం : చక్రవర్తి గానం : ఆనంద్,సుశీల

ప. ఆ. దిక్కులు చూడకు రామయ్య పక్కనె ఉన్నది సీతమ్మ
అ. సిరిమల్లె నవ్వుల సీతమ్మ ముందుకు రావే ముద్దులగుమ్మ ॥2॥
చ. ఆ. ఎదనే దాచుకుంటావో–నా ఎదలో దాగివుంటావో
కదలికలన్నీ కథలుగ అల్లీ–కవితలే రాసుకుంటావో రామయ్యా..
అ. పొన్నలు పూచిన నవ్వు – సిరివెన్నెల దోచి నాకివ్వు ॥2॥
ఆ వెన్నెలలో నీ కన్నులలో ॥2॥ సన్నజాజులే రువ్వు
కను సన్నజాజులే రువ్వు సీతమ్మా సీతమ్మా.. ॥దిక్కులు చూడకు॥
చ. ఆ. కలలో మేలుకుంటావో–నా కలలే ఏలుకుంటావో
కలలిక మాని కలయికలే–నాకనులలో చూసుకుంటావో రామయ్యా..
అ. వెల్లువలైనది సొగసు–తొలివేకువైనది మనసు ॥2॥
నా పల్లవిలో ఆ వెల్లువలో ॥2॥ రాగమే పలికించు అనురాగమై పులకించు
సీతమ్మా సీతమ్మా... ॥దిక్కులు చూడకు॥

MOHANPUBLICATIONS.COM

### అమరజీవి సంగీతం : చక్రవర్తి గానం : బాలు,జానకి

ప. అ. ఓదార్పుకన్న చల్లనిది – నిట్టూర్పుకన్న వెచ్చనిది
గగనాలకన్న మౌనమిది – అర్చనగా ఆ. గగగని
ఆ. అర్పణగా ఆ. నిగనిస
ఆ. దీవెనగా లాలనగా ఇ. వెలిగే ప్రేమ ఆ. ॥ఓదార్పుకన్న॥
చ. ఆ. వేదాలకైన మూలమది – రాగాలలోన భావమది
అ. దైవాలకైన ఊయలది – కాలాల కన్న వేగమది
ఆ. కన్నీళుమింగి బ్రతికేది–అది లేనినాడు బ్రతుకేది
అ. నీకై జీవించి ఆ. నిన్నే దీవించి
అ. నీకై మరణించు ఇ. జన్మ జన్మలా రుణమీ ప్రేమ ఆ. ॥ఓదార్పుకన్న॥
చ. అ. లయమైన సృష్టి కల్పములో – చివురించు లేతపల్లవి
ఆ. గతమైనగాని రేపటిది అమ్మలను గన్న అమ్మయిది
అ. పూలెన్ని రాలిపోతున్నా పులకించు ఆత్మ గంధమిది
ఆ. నిన్నే ఆశించి అ. నిన్నే సేవించి
ఆ. తనకే అర్పించు
ఇ. బ్రతుకు చాలనీ బంధం ప్రేమ అ. ॥ఓదార్పుకన్న॥

### అమరజీవి సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. ఆ. శ్రీరంగనాథ చరణారవింద చారణ చక్రవర్తీ పుంభావ భక్తి ముక్తికై మూడు పుండ్రాలు
నుదుట దాల్చిన ముగ్ధ మోహన సుకుమార మూర్తీ తొందర దిప్పొడీ నీ పాదమ్ములపడి ధన్యమైనది
దీనదీన దేవ దేవీ నీదాసాను దాసీ నీ పూజలకు పూవుగా జపములకు మాలగా
పులకించి పూమాలగా ఘనమునకు కరమునను ఉరమునకు ఇహమునకు పరమునకు నీదాననై
ధన్యనై జీవన వనాన్యనై తరయించుదానా మన్నించవే మన్నించవే అని విన్నవించు
నీప్రియసేవిత దేవ దేవి
ప. ఆ. అసురసంధ్యవేళా వుసురు తగలనీకు స్వామీ ఆడవుసురు తగలనీకు స్వామీ
ముసురుకొన్న మమతలతో కొసరి నా అపరాధమేమి స్వామి స్వామి స్వామి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. అసుర సంధ్యవేళ ఉసురు తగలనీకు దేవి స్వామి వుసురు తగలనీకు దేవీ
మరలుకొన్న హరిని వీడి మనిన నరజన్మమేమి దేవీ దేవీ దేవీ దేవీ దేవ దేవీ
ఆ. హరిహర సుర జ్యేష్ఠాదులు కౌశిక శుక వ్యాసాదులు ఇహ తత్వములు తెలిసి ॥2॥
నియమ నిష్టలకు అలసి పూర్ణిమ శృంగారయోగ మిదికాదని
ననుకాదని జడదారి పడకు పెడదారి ॥అసుర సంధ్యవేళ॥
అ. నస్వరమిది నాకటమిది నాలుగు ఘడియలు వెలుగిది
కడలిని కలిసే వరకే కావేరికి రూపువున్నది రంగని కీర్తన చేసే రాగమాలికనుకాని
రంగని భక్తుల ముంగిట రంగవల్లికనుకాని దేవీ దేవీ దేవీ ॥అసుర సంధ్యవేళ॥
ఆ. అలిగేనట శ్రీరంగము అ. తొలిగేనట వైకుంఠము
ఆ. యాతనికేనా దేహము అ. ఈ దేహము సందేహము
ఆ. ఈ క్షణమే సమ్మోహము వీక్షణమే మరుదాహము
అ. రంగా రంగా రంగ రంగ శ్రీరంగ ఎటులోపను ఎటులాపను
ఆ. ఒకసారీ అనుభవించు ఒడిచేరి ॥అసుర సంధ్యవేళ॥

## అమరజీవి సంగీతం : చక్రవర్తి గానం : బాలు బృందం

ప. అ. మల్లెపూల మారాణికి బంతిపూల పారాణి కో. లలల లలలలలా...
అ. మల్లెపూల మారాణికి బంతిపూల పారాణి గున్నమావి పందిళ్ళలోనా...
సన్నజాజి ముంగిళ్ళలోనా కోకిలమ్మ పాట కచేరి ॥మల్లెపూల॥
కో. లలల లలల లలలా..
అ. పొగడా పూలైనా పొగడే అందాలే విరిసే మలిసంజ వేళలో
మల్లె మందారం పిల్లకి సింగారం చేసే మధుమాస వేళలో
నా రాగమై నీ ఆరాధనై చిరంజీవిగా జీవించనా హేపీ బర్త్‌డే టూ యూ ॥మల్లెపూల॥
కో. లలల లలల లలలా...
రెల్లు చేలల్లో రేయి వేళల్లో కురిసే వెన్నెల్ల నవ్వుతూ
వచ్చే సూరీడు బొట్టయి ఏనాడో మురిసే ముత్తైదు శోభతో
నీ సౌభాగ్యమే నా సంగీతమై యీ జన్మకి జీవించనా
హేపీ బర్త్‌డే టూ యూ ॥మల్లెపూల॥

## అపూర్వసహోదరులు సంగీతం : చక్రవర్తి గానం : బాలు,జానకి

ప. అ. స్వప్న ప్రియ స్వప్న నీ అందం ఆలాపనగా
ఆ. జన్మ మరుజన్మ నీ ప్రేమకు ఆరాధనగా
అ. సాగిన సాయంత్రంలో ఆ. చల్లని ఏకాంతంలో
ప్రణయ స్వప్నమే ప్రాణశిల్పమై కదలాడే ॥స్వప్న॥
చ. అ. ఉదయవేళలో ఎదురొస్తుంటే అదే అరుణ స్వప్నం
ఆ. కమ్మని స్వప్నం కౌగిలింతగా పండే వేళల్లో ఏది స్వప్నమో ఏది సత్యమో తెలియని లీలల్లో
ఆ. మల్లెల వైశాఖంలో ఆ. హేమంతుల హేమంతంలో
సొగసు చిత్రమై వయసు వర్ణమై కదలాడే ॥స్వప్న॥
చ. ఆ. సందెవేళలో బెంగపడిన సంపెంగ పూలస్వప్నం
అ. తెల్లచీరలో ఒళ్ళుదాగగా తుళ్ళిపడిన స్వప్నం
అ. ముద్దుతాకితే పెదవిచ్చిన జాజుల మాలల్లో
ఆ. చేయి తాకితే చెమ్మగిల్లిన చెంగుల నీడల్లో
ఆ. వెన్నెల కార్తీకంలో ఆ. తొలివెచ్చని సాయంత్రంలో
బ్రతుకు గంధమై బతుకు సొంతమై విరబూసి ॥స్వప్న॥

## రగిలేజ్వాల సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. చినుకుపడితే చిచ్చురేగే ఒకటే చప్పట్లూ వణుకు పుడితే వయసుకోరే,
వలపు దుప్పట్లూ ముద్దు ముచ్చట్లూ ॥చినుకు॥
చ. ఆ. నిన్నుచూసిన నాటినుండి కన్ను మరిచే కునికిపాట్లు
అ. కన్నువేసిన నాటినుండి కన్నెతనమే వులికిపాట్లు



అ. బిగిసిన కౌగిట అగచాట్లూ ఆ. వయసులు చేసే పొరపాట్లూ
అ. తడిసిన మోజుల తడబాట్లో ఆ. తడవని రోజుల ఎడబాట్లో
ఇ. యిప్పట్లో ఆగవులే యిద్దరి సందిట్లో ॥చినుకు॥
చ. అ. ఇంతకాలం చినుకురాక – నేను నీకై పడిన పాట్లూ
ఆ. కొంతకాలం దరికిరాక–బుగ్గమీదా పడని గాట్లూ
అ. ముసిరిన వయసుల అలవాట్లూ
ఆ. తెలుగందానికి తలకట్లూ అ. నలుగురు చూస్తే నగుబాట్లో
ఆ. పడుచుదనానికి పరిపాట్లో ఇ. యిప్పట్లో ఆగవులే మబ్బుల పందిట్లో॥చినుకు॥

## రగిలేజ్వాల సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల

ప. అ. నా జీవన జ్యోతివి నీవే – ఈ కోవెల హారతి నీవే ఇహమై, పరమై, వరమై వెలగవే
చ. ఏ ప్రమిదలోన వెలిగావో – నా బ్రతుకు నీవుగా మిగిలావు
ఏ దేవత కడుపున పుట్టావో – నా జన్మకు దీపం పెట్టావో
కదిలే, శిలలో, మమతే నీవులే ॥నా జీవన॥
చ. నా నిదురే, దేవుడికిచ్చాను – నా చూపులు కాపుగచేశాను
ఆ దేవుడు యిచ్చిన ఆయువునే – నీ కోసం ధారగ పోస్తాను
మదిలో మెదిలే బంధం నీదిలే ॥నా జీవన॥
చ. నీ హృదయ కాంతినే వెలిగించి – నను జ్యోతిగ నీవే చేశావు
నీ వెలుగుకు నీడై పయనించి – నీ ప్రేమకు హారతి పడతాను
ఎదిగే రుణమే నిధిగా మిగలనీ – నా జీవన ధాతువు నీవు
యీ భువిలో దేవత నీవే – తల్లీ, తండ్రీ గురువు నీవులే ॥నా జీవన॥

## మహారాజు సంగీతం : చక్రవర్తి గానం : సుశీల

ప. కైలాస శిఖరానా కొలువున్న స్వామి నీకంట పొంగేనా గంగమ్మతల్లి
మనసున్న మంచోళ్ళే మారాజులు మమతంటూ లేనోళ్ళే నిరుపేదలు
ప్రేమే నీరూపం త్యాగం నీ ధర్మం ఎవరేమి అనుకుంటే నీకేమిలే
రాజువయ్యా మహరాజవయ్యా ॥2
చ. కన్నీట తడిసిన కాలాలు మారవు మనసార నవ్వుతూ పసిపాపల్లె
ప్రేమకన్నా నిధులులేవు నీకన్న ఎవరయ్యా మారాజులు
నిన్నెవరు ఏమన్న నీదాసులు జరిగినవి జరిగేవి కలలే అనుకో ॥2 ॥రాజువయ్యా॥
చ. త్యాగాల జీవితం తనవారి కంకితం మిగిలింది నీ నేను నా నువ్వులే
దేవుడంటి భర్తవుంటె నాకన్నా ఎవరయ్యా మారాణులు
మనసున్న బంధాలే మాగాణులు ప్రతి జన్మకు నీసతినై పుడితేచాలు ॥రాజువయ్యా॥

## విజేత సంగీతం : చక్రవర్తి గానం : బాలు

ప. ఎంత ఎదిగిపోవయ్యా – ఎదను పెంచుకున్నావయ్యా
స్వార్థమనే చీకటింటిలో – త్యాగమనే దీపంపెట్టి ॥ఎంత॥
చ. ముక్కుపచ్చలార లేదు నలుదిక్కులు చూడలేదు
ప్రాయానికి మించిన హృదయం ఏదేవుడు ఇచ్చాడయ్యా
మచ్చలేని చంద్రుని మనసు వెచ్చనైన సూర్యుడి మమత
నీలోనే చూసామయ్యా నీకుసాటి ఇంకెవరయ్యా ॥ఎంత॥
చ. కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన
నీకు నీవు రాసుకున్న నుదుటిగీత భగవద్గీత
గ్రేట్ రూల్ హ్యాస్ నో మాన్ దాన్ దిస్ దట్ ఎ మాన్
లే డౌన్ హిస్ లైఫ్ ఫర్ హిస్ పీపుల్...
అన్న ఆ బైబిల్ మాట నీవు ఎంచుకున్న బాట
దేవుడనే వాడొకడుంటే దీవించక తప్పదు నిన్ను
జీవేమ శరదాం శతం భవామ శరదాం శతం నందామ శరదాం శతం ॥ఎంత॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ప్రతిఘటన** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి**

ఆ. ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతి లోకంలో రక్తాశ్రులు చిందిస్తూ రాస్తున్నా శోకంతో
మరో మహాభారతం ఆరవవేదం మానభంగ పర్వంలో
మాతృహృదయ నిర్వేదం నిర్వేదం పుడుతూనే పాలకేడ్చి
ఉట్టి జంపాలకేడ్చి – పెరిగి పెద్దకాగానె– ముద్దు మురిపాలకేడ్చి
ఆ. తనువంతా దోచుకున్న తనయులు మీరు
చ. మగసిరితో బ్రతకలేక కీచకులై కుటిలకామ మేచకులై–స్త్రీజాతిని అవమానిస్తే
చ. మీ అమ్మలస్తన్యంతో మీ అక్కలరక్తంతో రంగరించిరాస్తున్నా ఈనాడే మీకోసం॥మరోమహాభారతం॥

చ. కన్న మహాపాపానికి ఆడది తల్లిగమారి మీ కండలు పెంచినది ఈ గుండెలతో కాదా
ఎట్టని తన రక్తాన్ని తెల్లని నెత్తురుజేసి పెంచుకున్న తల్లి ఒక ఆడదని మరిచారా
కనబడలేదా అక్కడ పాపలుగా మీచరిత్ర ఏనాడో మేముంచిన లేతపెదవిముద్ర

చ. ప్రతి భారతసతి మానం–చంద్రమతీ మాంగల్యం మర్మస్థానం కాదది మీజన్మస్థానం
మానవతకి మోక్షమిచ్చే పుణ్యక్షేత్రం

చ. శిశువులుగా మీరుపుట్టి పశువులుగా మారితే మానవరూపంలోనే దానవులై పెరిగితే
సభ్యతకి సంస్కృతికి సమాధులేకడితే కన్నులుండి చూడలేని ధృతరాష్ట్రుల పాలనలో
భర్తలుండి విధవలైన ద్రౌపది ఆక్రందనలో నవశక్తులు యువశక్తులు నిర్వీర్యం అవుతుంటే
ఏమైపోతుంది సభ్యసమాజం ఏమైపోతుంది మానవధర్మం
ఏమైపోతుంది ఈ భారతదేశం మన భారతదేశం మన భారతదేశం

**ప్రతిఘటన** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. అ. హెచ్చరికో హెచ్చరిక...
ప. తందనాన ఆహి తందనాన పురే తందనాన భళా తందనాన
గుండాలకే ఓటు రౌడీలకే సీటు దేశానికిచేటు తందనాన
పిచ్చోడి హెచ్చరిక మీరంతా కాదనక చూడాలి అంతు ఇక చెయ్యండి శాస్తి ఇక

చ. ఓటు అడిగేవాడు మీటింగ్ పెడతాడు–సీటు అడిగేవాడు చీటింగు చేస్తాడు
మంత్రికావాలంటె మర్డర్లు చేస్తాడు–బీటేసినాయల్ని బొక్కలో తోయ్యండిరోయ్
గాంధీలు పోయారు గాడ్సేలు మిగిలేరు–మంచిని పెంచినవాళ్ళు పిచ్చోళ్ళు అయినారు
ట్రాఫిక్కు పెరిగింది కంట్రోలు తప్పింది ॥2॥దేశాన్ని మీరైన దారిలో పెట్టండిరోయ్ ॥గూండాలకే॥

చ. కాకుల్ని కొట్టేసి గెద్దలకు వేసావు గెద్దల్ని గొట్టేసి గెద్దక్కుతున్నావు
పీచ్చోళ్ళు పెద్దళ్ళు మంచిమంచురోయ్ – నీతోన రాజీకి చస్తే రాలేరురోయ్
కాష్టాలపురిలోన కట్టెపరువులమీద॥2॥ నిన్ను తొంగోబెట్టి నిప్పే పెడతారురోయ్ ॥గూండాలకే॥

**ప్రతిఘటన** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. వయసు కోర్టు వారెంట్ వలపు కేసు అర్జెంట్ ముద్దంటూ తీర్చుకుంటె ముద్దాయే నువ్వంట
కౌగిలింతలో నిన్ను ఖైదీచేస్తా తియ్యనైన పెదవుల్తో తీర్పేయిస్తా
చ. ఆ. మొదటిరాత్రి అయినట్టు మొఖమేవాచి ఉన్నట్లు ఇష్టసఖీ రమ్మంటె అష్టపదులే పాడేస్తే
చెంపకమాలలు అల్లి ఊరించేస్తా
అ. ఆకాశం కోర్టులో చందమామ జడ్జిమెంటు వినకుంటె శిక్ష తప్పదు ॥2॥
ఆ. సీసపద్యమంటి నాపూలజడలు లాగితే పెదవిబుగ్గ సంధికుదరదు
అ. పాఠాలు కట్టిపెట్టు చట్టాన్ని ఒదిలిపెట్టు అ. గంటసేపు ఇంటితలుపు గొళ్ళెంపెట్టు
ఆ. రామరక్షకా పరంధామా హ ॥వయసుకోర్టు॥
చ. ఆ. మనుచరిత్రలాంటి నీవే మంచంలోచేరాక ప్రవరాఖ్యుడు పోజులెందుకు ॥2॥
అ. వలపు చల్లబడ్డాక సత్యభామ అలకలెందుకు ఆ. నేరాలు ఎంచనేల
అ. దూరంగా నుండనేల రాత్రి ఝాముగడిచాకే రాసలీల ॥2॥ ॥వయసుకోర్టు॥

**విక్రమ్** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల**

ప. ఆ. కొండ కోనల్లో వెండి వెన్నెల్లో – వానజల్లులో మంచు మొగ్గల్లో
పూగుదునా ఊయలలే – ఆకాశ పందిళ్ళలో హరివిల్లు అందాలతో ॥2॥ ॥కొండకోనల్లో॥



చ. కన్నెవాగు మీటుతున్న నీటివీణల్లో తూరుపమ్మ సిగ్గుపడ్డ లేతపొద్దుల్లో
అలలను కని – స ని స ని అలికిడివిని – సా నీ స
నా ఒళ్ళంతా ఓ తుళ్ళింత పువ్వంతై పులకింతై కవ్వింతై గిలిగింతై
పాడుదునా అమనిలా సెలయేటి సందళ్ళతో తడిపైట తాళాలతో ॥2॥ ॥కొండ కోనల్లో॥

చ. సందెగాలి దిద్దుతున్న పూలముగ్గుల్లో నింగినేల ముద్దులాడే నాల్గు దిక్కుల్లో
సొగసులు కని – స ని స ని లయలను విని – సా రీ స
ఏభావనో నా గుండెల్లో కవితల్లా విరిసేనో వరదల్లా చెలరేగె ఆడుదునా గోపికలా
చిరునవ్వు దీపాలతో సిరిమువ్వ నాట్యాలతో ॥2॥ ॥కొండ కోనల్లో॥

**ఛాలెంజ్‌రాముడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. పెడతా పెడతా నామం పెడతా చిన్నమ్మీ అసలుకు ఎసరూ పెట్టావంటే
మొదటికి మోసం తెచ్చావంటే మూతికి మీసం పెట్టావంటే నామం! ఎగనామం
ఆ. పెడతా పెడతా నామం పెడతా చిన్నోడా అసలూ కొసరూ పెట్టకపోతే
అడిగిన ముద్దులు ఇవ్వకపోతే బుగ్గన చిటికెలు వెయ్యకపోతే నామం! ఎగనామం
చ. ఆ. లింగూ లిటుకూ మంటుంటే ఏం లాభము లిటుకూ చిటుకూ ఆడుకుందాం సల్లాపమూ
అ. అర్ధశేరు అందంలో ! పావుశేరు పొగరుందీ నవాశేరు సరసంలో! సగం నాకు దొరికిందీ
కంట్లో కోపం వంట్లో తాపం చూపిస్తే తెప్పిస్తా తినిపిస్తా బాదంపిస్తా ॥పెడతా॥
చ. ఆ. చిలకాముక్కు దొండపండుసావాసము పగలేచుక్క పొడిచిందిక్కడ నీకోసము
అ. ఆహహా! చుక్క ఇక్కడుందంటూ నింగి వంగి వచ్చింది
ఆ. తావి ఇక్కడుందంటూ నేల పొంగిపోయింది కారం మిరియం నూరే హృదయం
ఇచ్చేస్తే వచ్చేస్తా వలపిస్తా అన్నీ ఇస్తా ॥పెడతా॥

**ఛాలెంజ్ రాముడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. పట్టుకో పట్టుకో పట్టుకో పట్టుకో పట్టుచీర
పట్టుకో గుట్టుగా కట్టుకో చుట్టుకో నిలాలనీ మబ్బుచీర
సిగ్గులేదా ఎగ్గులేదా ! చీరలేని చిన్నదానా
ఆ. అహా ఎందుకూ; పట్టుకో పట్టుకో పట్టుకో పట్టుకో పట్టుచీర
చీరలా చుట్టుకో పైటలా కప్పుకో నీ చూపు నా చుక్కచీర
సిగ్గులేలా చిన్నవాడ నీతోనే నేనులేనా
చ. ఆ. పైటేస్తే జారిపోయే! గాలేస్తే చీరపోయె
చలినాలో ముదిరిపోయే జత నీతో కుదిరిపోయే
అ. కన్నేస్తే కందిపోయే ! కాటేస్తే కరిగిపోయే
ప్రేమ నీకు పెరిగిపోయే ! పెళ్ళి నాకు జరగదాయె ॥
ఆ. మంచి రోజు చూచి నువ్వులగ్గమెట్టుకో మల్లెపూలు తెల్లచీర సారె పెట్టుకో
అ. ఇట్టాగే అంటుంటే ఇట్టాగే ఉండుండి ఏటేటో అవుతాది గుర్తు పెట్టుకో ॥పట్టుకో॥
అ. మెరుపులాంటి నిన్నుచూశా ఉరుముతున్న వన్నెచూశా
అహ; చిలికిచిలికి గాలివానై కమ్ముకొస్తే కలిసిపోతా
ఆ. పిడుగులాంటి నిన్నుచూశా గొడుగులాంటి నీడ చూశా కదిలి కదిలి కన్నెవాగై కౌగిలిస్తే పొంగిపోతా
అ. మూడుముళ్ళు పడ్డదాక ముద్దులాపుకో తలుపు గడియ పడ్డదాక వలపులాపుకో
ఆ. అట్టాగే అంటుంటే ఇట్టాగే వుండుండి చీరెగిరి పోతాది గుర్తుపెట్టుకో ॥పట్టుకో॥

**ఛాలెంజ్‌రాముడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. దోరదోర జాంపండురా ఇది దొరికితేనె పండగా
ఆ. తేర తేరగా దొరకదూ, తేనె చుక్కనీకు చిక్కదూ
అది చిక్కదూ ఇది దక్కదూ, ఈ వెతుకులాట శుద్ధదండగా
చ. అ. చూపులాపలేవు చుక్కమ్మో కళ్ళకు కట్టిన గంతలూ
చోటు ఆ చాటు, ఆ చోటు దాచలేవు బుల్లెమ్మో ఎందుకులే కుప్పిగంతులూ
ఆ. దాగనట్టునే దాగాలా, ఎరగనట్టు నువ్వు రావాలా
గుట్టుచూసి పట్టుకోవాలా, అది పరువాల రసపట్టుకావాలా
అ. గప్‌చిప్...ఉష్‌ష్‌ష్........ ॥దోరదోర॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. కన్నెలేడి వేటగాడురో వాడికన్ను పడితే యమగోలరో;
సాటి తనసాటి సరిసాటి తనకు లేరు లేరమ్మో !
ఈ రాముడే భీముడమ్మో
అ. చూడనట్టు నువు చూడలా వేడికాని వేడి పుట్టాలా
అల్లరైతే ఆదుకోవాలా అదే మల్లెపూల జాతరై పోవాలా
అ. ఉష్ష్ష్....గప్‌చుప్ ॥దోరదోర॥

### ఏడంతస్తుల మేడ — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు

ప. ఏడంతస్తులమేడ యిది వడ్డించిన విస్తరిది
అన్నీవుండి లేనిదొక్కటే నాకు నీవూ నీకూ నేనూ
చ. చేతుల్లో నింపితే గోదారైనా దోసెడె అద్దంలో నిలిపితే కొండైనా కొంచెమే
అంతులేని లోకంలో ఆరు అడుగులే మనవి ప్రాప్తమైన దొక్కటే మనకు దక్కుతుంది
తృప్తి అనేదొక్కటే ముక్తిమనిషికి ॥ఏడంతస్తుల॥
చ. దేవతవై ఇన్నాళ్ళూ అమృతమే పంచావు – దేవుడనూ కాలేక అమృతమే తేలేక
గంజికి కన్నీళ్ళు కలిపి నైవేద్యం పెడుతున్నాను పవ్వళింపు సేవగా ఈపాట పాడుతున్నాను
పాటనేది వున్నన్నాళ్ళూ బ్రతికి వుండమంటున్నాను ॥ఏడంతస్తుల॥

### ఏడంతస్తులమేడ — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. కొమ్మలోని కోయిలమ్మా కొండమల్లె పూలరెమ్మ
ముద్దులా ఈ పొద్దువాలి హద్దుదాటే ఆశవుంది రారమ్మని చెప్పవే రామచిలకతో
ఆ. కొమ్మలోని కోయిలమ్మా, కొండమల్లీ పూలరెమ్మా మోజులా
ఈ రోజునాలో ఊసులాడే ఆశవుంది రారమ్మని చెప్పవే గోరువంకతో

MOHANPUBLICATIONS.COM

చ. అ. తొలిసంజ కిరణంలా, చెలిసాగి వస్తుంటే పారాణి చరణంలో లయరాగ మవుతుంటే
ఆ కళలే నేపాడాలి, అవి కలలై రాపాడాలి
ఆ. మలిసంజ పవనంలా, చెలికాడు వస్తుంటే నారాజు భువనంలో
రేరాజు అవుతుంటే ఆకాశం దిగిరావాలి నాకోసం దివికావాలీ ॥కొమ్మలోని॥
చ. అ. విరిబోణి అందంతో, విరజాజి పూస్తుంటే సనజాజి తీవెల్లో, సంగీతమొస్తుంటే
ఆ రాగం కృతి కలవాలి, అనురాగం జతకలపాలి జతకలవాలి
ఆ. చలికొండ శిఖరంతో తెలిమందు పడుతుంటే మనగుండె కుహరంతో
చలిమంట పెడుతుంటే కాశ్మీరం కనుగీటాలి, కాముడితో ముడిపెట్టాలి ॥కొమ్మలోని॥

### జూదగాడు — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు

ప. కో కా కా కా కా కా కా క్కా కా కో
కారుకింద కోడి కారుమీద లేడి ముంజకాయ మూతి చుప్పనాతి నాతి
జోరుపెరిగినా కారు ఒరిగినా గల్లంతు అవుతావే పిల్లా బేలా తాంబేలా ॥2
చ. వలపుదారిలో మలుపుచూసుకో చిలిపి అలకలు దులిపివేసుకో
కోట్లకొద్ది సొమ్మున్నా కార్లు నడిపే దమ్మున్నా
దుమ్మురేపకే బాలా తుమ్ములొచ్చెనే చాలా చారడేసి కన్నులున్న చిన్నదానా
ఊరికెంత అందగాణ్ణి నేనుగానా కొ కొ కొ కొ కొ కొక్కో కొ కొ ॥కారుకింద॥
చ. స్పీడు పెరిగితే టైరు పంచరు కాలు విరిగితే లేదు టించరు
కస్సుమంటే జవరాలా కౌగిలే నీ చెరసాల మేకుజారితే పిల్లా తోకపీకుడే మల్లా
బుగ్గమీద మొగ్గలున్న బుర్రుపిట్టా పగ్గమీద మొగ్గలున్న తుర్రుపిట్టా
కొ కొ కొ కొ కొ కొ కొ క్కో రో కో ॥కారుకింద॥

### పల్నాటిసింహం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు & కోరస్

ప. అ. పాలుపొంగే గడ్డ పల్నాటిసీమనే పాలింపవచ్చిన కేశవా చెన్నకేశవా
పోతుగడ్డే మాది పోతు మగలం మేము కొండంత దేవర అండగా వుండగా
కొదవలన్నీ తీర్చి కొల్లగా ఏలరా
చ. నెయ్యమడిగే నేల మాది కాదంటే నెత్తురడిగే నేల మాది జాతిమతములు
బాపగా చాపకూడును మేసిన బ్రహ్మనాయుడి నేల కడవైన కృష్ణమ్మ పొంగగా



కడలేని మాగాణి పండగా స్వర్గమైన నేల మాది ॥పాలుపొంగే॥
చ. ఆశ్వరభ శాంభవీ సాంబసదాశివ నాగుపాము సెగలు
మా నాయకి నాగమ్మ దీవెనలు రంభలైనా నూలువడకగా రాణులైనా
నేల దున్నగా పౌరుషాలకు పేరు మాది ॥పాలుపొంగే॥
చ. మన్ను వెన్నలు తిన్నవాడు మారేడు – మాచర్లకే వన్నెకాడు
బాలచంద్రుడి పేర పల్నాటి పేర చెన్నుగా మమ్మేలు చెన్నకేశవుడూ
గరళమైనా మింగుతాడు మారేడు, ప్రళయమొస్తే ఆపలేరు
బాలచంద్రుడిపేర పల్నాటిపేర ప్రాణమిచ్చేవాడు పరమసాంబశివుడు

### పల్నాటి సింహం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. ఆ. ఈ కుంకుమతో ఈ గాజులతో కడతేరిపోనీ స్వామీ కనుమూయనీ నన్ను స్వామీ
అ. ఓ చెన్నకేశవా పసుపు కుంకుమ జంట కలిసాయి దీవించరా
జంట కలిసాయి దీవించరా.... ॥ఈ కుంకుమతో॥
చ. అ. పల్నాటి సీమంతా పండుమిరప చేలు పసుపు కుంకాలిచ్చి సీమంతా లాడేము
ఆ. మాంచాల మాదేవి మాంగల్యం మాడేను చేవైన మగసిరుల పేరంటాలాడేను
అ. పౌరుషమున్న బ్రతుకులలోన పాశంకన్న దేశమిన్న
ఆ. బ్రతికే ఉన్న చితిలో ఉన్న అసువులకన్న పసుపేమిన్న
అ. పచ్చని సీమ పల్నాడంట వైకుంఠమై వెలిగేవేళ ॥ఈ కుంకుమతో॥
చ. ఆ. ఏడడుగులు నడిచాను ఏనాడో మీతోడు ఏడేడు జన్మలకి అవుతాను మీతోడు
అ. జననాలు మరణాలు కాలేవు ఎడబాటు నిండు ముత్తయిదువుగా ఎదురొచ్చి దీవించు
ఆ. ఆలిగా నేను అంతిమజ్వాల హారతిపడితే అంతేచాలు
అ. జ్వాలలు కూడా పావనమయ్య జ్యోతివి నీవు జోతలు నీకు
ఆ. మళ్ళీ జన్మ మనకే ఉంటే పల్నాటిలోనే పుడదామంట ॥ఈ కుంకుమతో॥

### పల్నాటిసింహం — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. హాయమ్మ హాయమ్మ హాయమ్మ హాయ్ ఒళ్ళంతా కేరింత ఏందమ్మ హాయ్
ఆ. మాట ఒక్కమాట నేను చెప్పాలి నీ కౌగిట
అ. అలలా మంచి కలలా సాగిపోవాలి ఈ ముచ్చట
అ. కలలకు పలుకులు రావాలట ఆ. కన్నుల పండుగ చేయాలట॥హాయమ్మ॥
చ. ఆ. సూరీడు రేగేడు చూడు సెలయేరు ఈనాడు తోడు చెలిమబ్బు మెరిసేను నేడు నీలా
అ. చిగురాకు ఆడేను చూడు చిరుగాలి పాడేను చూడు చిలకమ్మ కులికేను నేడు నీలా
ఆ. చెంత నేనులేనా చెలిమి పంచుకోవా అ. ఆ మాట చాలంట నీజంట కాదంట॥హాయమ్మ॥
చ. ఆ. అద్దాల చెక్కిళ్ళపైన ముద్రల్లు వేసావు నిన్న వద్దన్నా విన్నావుకాదు కలలో
అ. సరదాగా నాపక్కచేరి గురిచూసి గుండెల్లో దూరి నా పేరు వ్రాసావు నీవు మదిలో
ఆ. ఒకరి కొకరు ప్రాణం ఒకరు ఒకరి లోకం
అ. ఉండాలి నీవెంట పండాలి నాపంట ॥హాయమ్మ॥

### ఊరికి మొనగాడు — సంగీతం : చక్రవర్తి — గానం : బాలు,సుశీల

ప. అ. బూజంబంతి బూజంబంతి పువ్వో పువ్వో బుజ బుజ రేకుల పిల్లనవ్వు బంతీపువ్వో
కాదన్నట్టే వుంటాదమ్మో కన్నె పువ్వో నాదన్నట్టే ఉంటాదమ్మో నవ్వో నవ్వో
ఆ. బూజంబంతి బూజంబంతి పువ్వో పువ్వో బుజ బుజ రేకుల పిల్లాడంటే నవ్వో నవ్వో
ఔనన్నట్టే ఉంటాదమ్మో వాడిచూపు నాదన్నట్టే ఉంటాదమ్మో నవ్వో నవ్వో
చ. అ. బుగ్గ ఎరుపై మొగ్గపడితే సందేలై పోయె కురులు దువ్వి కొప్పుపెడితే రాతిరైపోయె
పూలు ముడిచి నవ్వగానే పున్నమైపోయె
ఆ. చిలిపి అయినది వలపు మాట సిరికి దొరకని తీపిమాట ఊరు నాడు ఏరూ వాగూ ఒకటేపాట
పైరుపచ్చ ఈడూజోడు పాడేపాట ॥బూజంబంతి॥
చ. ఆ. ఏటవాలు చూపులేవో మాటలాడింది ఎదల చాటు ఎదనుదాచి మనసు లాగింది
చీరవచ్చి జారుపైట పేరునిల్పింది
అ. పులకరించే వయసులోన పలకరించే పడుచుదంటే

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వాగు వంక సాగేదాకా వలపేపాట పిల్లపాప కలిగేదాకా పిలుపేపాట ॥బూజంబంతి॥

**ఊరికి మొనగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఇదిగో తెల్లచీర ఇదిగో మల్లెపూలు తెల్లచీర కట్టుకో మల్లెపూలు పెట్టుకో
తెల్లార్లు నాపేరు వల్లించుకో
ఆ. ఎందుకు అ. ఇదే అసలురాత్రి - ఇదే అసలురాత్రి
ఆ. ఇదిగో తెల్లచీర ఇదిగో మల్లెపూలు తెల్లచీర కట్టినా మల్లెపూలు పెట్టినా
తెల్లార్లు నీపేరు వల్లించుతా
అ. ఎందుకు ఆ. ఇదే అసలురాత్రి - ఇదే అసలురాత్రి
చ. ఆ. కాకిచేత పంపిస్తే కబురందించా కళ్ళారా చూడగానే కథ తెలిసిందా ॥2
ఆ. ఊరుకున్నా ఊసుబోని ఉవ్విళ్ళు ఓపలేని పిల్లకయ్యో వేవిళ్ళు ॥2
ఆ. ఆలూలేదు చూలూలేదు కొడుకుపేరు సోమలింగం
అ. ఆదిలోనే బారసాల చేసుకోవా సీమంతం ॥ఇదిగో॥
చ. అ. సూదికోసం సోదకెడితె సుడితిరిగిందా
మొగమాటం అనుకుంటే ముంచుకొచ్చిందా ॥2
ఆ. కట్టవయ్యా నట్టింట ఉయ్యాల కొట్టైనా నువ్వేనే ఊపాలా ॥2
అ. జోల నేను పాడుతుంటే నువ్వు నిద్దరపోతావా
ఆ. అయ్యా మీరు పక్కనుంటే అసలే నిద్దర పడుతుందా ॥ఇదిగో॥

**సంసారం ఒక చదరంగం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. సంసారం ఒక చదరంగం అనుబంధం ఒక రణరంగం
స్వార్ధాలమత్తులో సాగేటి ఆటలో ఆవేశాలు ఋణపాశాలు తెంచే వేళలో ॥సంసారం॥
చ. గుండెలే బండగా మారిపోయే స్వార్థం తల్లిని తాళిని డబ్బుతో తూచుబేరం
రక్తమే నీరుగా తెల్లబోయేటి పంతం కంటికి మంటికి ఏకధారైన శోకం
తలపై విధిగీత ఇలపైనే వెలసిందా వెన్నుపోటురాజులే బంట్లుగా మారు ఈ క్రీడలో
జీవులై పావులైపోవు ఈకేళిలో
ధనమే తల్లి ధనమే తండ్రి ధనమే దైవము ॥సంసారం॥
చ. కాలులో ముల్లుకి కంట నీరొచ్చు తల్లి - కంటిలో నలుసుని కంట కనిపెట్టు చెల్లి
రేఖను దాటనేకూడదు అంది రక్తబంధం - ఏ పగ చాలదు ఆపగా ప్రేమపాశం
ఒడిలో ఇమిడేదా మదిలోగల మమకారం పుణ్యమేపాపమై సాగు ఈ పోరులో
పాపకే పాలుకరువైన పట్టింపులో ఏ దైవాలు కాదంటాయి ఎదలో ప్రేమని ॥సంసారం॥
చ. కౌగిలే కాపురం కాదులే పిచ్చితల్లి మల్లెల మంచమే మందిరం కాదుచెల్లి
తేనెతో దాహము తీర్చకేనాడు చెల్లి త్యాగమే పూపిరై ఆడదయ్యేను తల్లి
కామానికి దాసోహం కారాదే సంసారం కాసుకో భర్తనే చంటి పాపాయిగా
మన్నించేది మనసిచ్చేది మగడే సోదరి ॥సంసారం॥
సంసారం ఒక చదరంగం అనుబంధం ఒక గుణపాఠం ప్రేమే సంసారం ప్రేమే వేదాంతం
వయసుకాదు వాంఛాకాదు మనసే జీవితం ॥సంసారం॥
చ. చుక్కలు జాబిల్లి చూసి నవ్వేటి కావ్యం నింగికే నిచ్చెన వేసుకుంటుంది బాల్యం
తారపై కోరిక తప్పురా చిట్టి నేస్తం రెక్కలే రానిదే ఎగరనేలేదు భ్రమరం
వినరా ఓ సుమతి పోరాదు వున్నమతి పాత పాఠాలనే దిద్దుకో ముందుగా
నినుపెంచేది గెలిపించేది చదువే నాయనా సంసారం ఒక చదరంగం చెరిగిందా నీ చిరుస్వప్నం
ఈ గాలివానలో నీ మేఘమాలలో ఉరిమే మబ్బు మెరిసే బొమ్మ చెరిపే వేళలో ॥సంసారం॥

**సంసారం ఒక చదరంగం** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల**

ప. జానకిరాముల కళ్యాణానికి జగమే ఊయలలూగునులే
సీతాదేవి కులుకులనే సీతాకోకచిలుకలతో ॥జానకి॥
చ. కన్ను కన్ను కలువగనే ప్రణయరాగం తీసేనులే
పాదం పాదం కలుపగనే హృదయం తాళం వేసెనులే
ఒకటేపాట ఒకటేబాణం ప్రతిపత్ని శ్రీరామవ్రతం
నాలో నీలో రాగంతీసి అలలై పిలిచే త్యాగయ కీర్తనలెన్నో ॥జానకి॥



చ. జానకిమేను తాకగానే జల్లుగ వీణలు పొంగినవి
జాణకు పులకలు పూయగనే జావళి అందెలు మ్రోగినవి
ప్రేమే సత్యం ప్రేమే నిత్యం ప్రేమేలే రామయ్య మతం
నాలో నీలో లాస్యాలాడే లయజతికే రామదాసు కృతులెన్నో ॥జానకి॥

**పోరాటం** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి**

ప. హె హే హే లలలలా లలాలాలా
ఇది ఆదిమానవుడి ఆరాటం ఆ దైవంతోనే చెలగాటం
విధి ఆడే ఈ చదరంగంలో జీవితమే ఓ పోరాటం ఇది జీవన పోరాటం
చ. తొమ్మిది నెలల ఆరాటం అమ్మ ఇచ్చిన ఆకారం
ఉగ్గుపాలతో ఊయల జోలా నిన్ను పెంచిన మమకారం
నిలకడకోసం మనుగడ కోసం బ్రతుకే ఓ పోరాటం అదే అదే జీవన పోరాటం ॥ఇది॥
చ. చిగురించే నీ అనురాగం పెదవికి ముద్దుల పేరంటం
మూడుముళ్ళతో సాగరయాత్ర నీకు మిగిలిన సంసారం
బాధ్యతకోసం బరువులు మోసే ॥2॥ బ్రతుకే ఓ పోరాటం
అదే అదే జీవన పోరాటం ఇది జీవన పోరాటం ॥ఇది॥

**బొబ్బిలిబ్రహ్మన్న** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఓ రాతిమనిషీ నీతిమనిషి ఇది మమతల రణరంగం ఇది జీవిత చదరంగం
ఆలుబిడ్డలా నీకు రాజు బంటూ నీధర్మం గెలిచినా ఓటమే నీకు మిగిలింది
ఆవు నీ వితండవాదం ఎక్కడ నేర్చావు ఈ అభినయవేదం
చ. ఆ. న్యాయంతో కల్యాణం జరుపుకున్న ధర్మం మాది
ధర్మంతో అనుబంధం తెంచుకున్న వంశం మాది
ఆ ఇల్లాలేరా నా ధర్మానికి సాక్ష్యం ఆమే చేస్తుంది నా నీతికి వ్యాఖ్యానం
ఆ. గీతదాటి వెళ్ళాను రాతమార్చుకున్నాను పతిమాటే పడతులకు భగవద్గీత
తప్పలేదు ఆ గీతకైన ఈ ఎదకోత
అ. ఎందుకయ్యా ఈ కట్టుబాటు కాదా ఇది ధర్మానికి వెన్నుపోటు
కాదా తాళిగట్టిన మగనికి సిగ్గుచేటు కాదు కాదు కాదు ॥ఇది మమతల॥
చ. అ. ధర్మపీఠమే తరతరాలుగా నిలుపుకున్న ఇల్లు మాది
సత్యం ధర్మం నిదురపోయినా చూడలేని కళ్ళు మావి
ఆ కళ్ళేలేరా ఈ చిరంజీవులు వాళ్ళే చెబుతారు నా తీర్పుకి తాత్పర్యం
ఆ. పువ్వులాగ పుట్టాను ముల్లులాగ మారాను పడమటింటిలో పొద్దు పొడిచినా నీతి తప్పదు
కన్నతండ్రికే మించి నేడు నాకు దేవుడు
అ. విన్నావా ఆ చిన్నారి సమాధానం మరణించిందా నీధర్మం
మాసిపోయిందా నీ న్యాయం లేదు లేదు లేదు ॥ఇది మమతల॥

**బొబ్బిలి బ్రహ్మన్న** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల & కోరస్**

ప. ఆ. చలిగాలి వీచింది సనజాజి పూచింది పందిళ్ళకే చేరుకో
ఏ గాలికి సందివ్వకు ఏ పూలకి ముద్దివ్వకు నీముద్దు నాదైనవేళ
ఆ. చెలిగాలి వీచింది సనజాజి పూచింది కౌగిళ్ళకే చేరుకో ఏగాలికి సందివ్వకు
ఏ పూలకి ముద్దివ్వకు నీముద్దు నాదైనవేళ
చ. ఆ. వేళకువచ్చిన వెచ్చగ ఇచ్చే కౌగిలితోనే కమ్ముకుపో
అ. బుగ్గలుగిచ్చి సిగ్గులుపెంచి చక్కిలిగింతే చల్లుకుపోనా
ఆ. జరిగి జరిగి జంటకురానా అ. అడిగి అడిగి అల్లుకుపోనా
ఆ. చలిగామారే సావాసంలో ఆ. జతనేకోరే సాయంత్రం పొదరిల్లుమనవైనవేళ॥చలి॥
చ. ఆ. చీకటిచేసి చీరలుతెచ్చి చీకటి చిందై చెంతకు రానా
అ. వెన్నెలవేళ వేడినిపెంచి సోకుపండు కోసుకుపోనా
ఆ. మరిగి మరిగి మాపటివేళ అ. చెలికి చలికి దుప్పటికానా
ఆ. నివిరాత్రయినా నిదురే రాదు అ. వయసొచ్చాక వరసే వేరు
ఆ. మనకేస్తే మతిపోవువేళ ॥చలిగాలి॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**రాణీకాసుల రంగమ్మ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. అందంగా వున్నావు గోవిందా రామ
అందితే నీ సొమ్ము పోయిందా భామ - హే
ఆ. అందంగా వున్నాను గోవిందా రామ
అందకుంటే నీ సొమ్ము పోయిందా మామ - హే మామ ॥అందంగా॥
చ. ఆ. పులకలెన్నో రేపుతుంటావు - పలకరిస్తే రేపు అంటావు
అ. తళుకు లెన్నో ఆరబోస్తావు తారలాగ అందనంటావు
న్యాయమా ! ధర్మమా !! ॥అందంగా॥
ఆ. ముద్దులన్ని మూటగట్టి వుట్టి మీద పెట్టుంచాను మాను
కన్నుకొట్టి చేయిపట్టి చెయ్యమంటే ప్రేమ బోణి న్యాయమా! ధర్మమా !! ॥అందంగా॥
ఆ. ముద్దులన్ని మూట గట్టి వుట్టి మీద పెట్టుంచాను మాను
కన్నుకొట్టి చేయిపట్టి చెయ్యమంటే ప్రేమ బోణి న్యాయమా ! ధర్మమా !! ॥అందంగా॥
చ. ఆ. కోకకడితే కొంగు పడతావు! పూలు పెడితే బెంగ పడతావు !
అ. చేపలాగ ఈతలేస్తావు చూపులోనే జారిపోతావు న్యాయమా ! ధర్మమా!
అ. రాజుకున్న మోజుమీద జాజిపూలు వాడిపోయే భామ
లేతసోకో - పూతరేకో చెయ్యనంటే మోజువాణి
న్యాయమా ! ధర్మమా ? న్యాయమా ? ధర్మమా ?

**రాణీకాసుల రంగమ్మ** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల,బాలు**

ప. అ. మదిలోని మంగమ్మా - తలమీద గంగమ్మా రావే నా రాణీకాసుల రంగమ్మా
సిరినవ్వుకే నాకు సిర్రెత్తి పోతుంటే గిరిసూపుకే నేను గుమ్మెత్తి పోతుంటే
ఆ. మదిలోని మంగమ్మా - తలమీద గంగమ్మా నీదేరా ఎట్టి శాకిరి వెంకన్నా
కరివేప రెమ్మల్లే కొర్రెత్తి పోమాకు ఏకాశి పొద్దున్నే ఎర్రెత్తి రామాకు
చ. అ. కన్నెత్తి చూశావా కార్తిక ఎన్నెల్లు కాసింత నడిశావా గోదారి వరదల్లు
నీ రాణికాసుల్లో అరకాసు నేనైనా పారాణినౌతాను పదమందుకుంటాను
ఆ. తబ్బిబ్బులై నువ్వు ఆ మాట అంటుంటే
మబ్బుల్లేని సినుకుల్లోన తడిసి ముద్దైపోతున్నా ॥మదిలోని॥
చ. ఆ. నావంక చూశాడా నడిరేయి ఎండల్లో ననుజూసి నవ్వాడా ఎండల్లో వానల్లు
నారాజు మోజుల్లో అరమోజు నాదైనా నేరాణి నౌతాను నన్నేలమంటాను
అ. అట్టిట్టు అవుతున్నా ఆ మాట ఇంటుంటే బుగ్గల్లేని సిగ్గుల్లోన సితికి సిక్కుడిపోతున్నా ॥మదిలోని॥

**సూపర్‌మాన్** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. అది గదిగదిగదిగో అట్టా సూడమాక నన్ను సంపమాక
అట్ట చూడమాకా నన్ను సంపమాక చూపుల్తో చుట్టేసి చుట్టానివైపోయి
నా దుంప తెంపమాక హ..... అ. అదిగదిగదిగదిగో అట్ట...
చ. అ. నీ చూపు తగులుతుంటే - నా చురుకు పెరుగుతుంటే
ఆ. నీ తీపి తగులుతుంటే - నా చేను చెరుకు పంటే
అ. నీ కొంగు తగల నీక - నా కొంప మునగ నీక
ఆ. నా గొప్ప ఏముంది పిల్ల మగడా..యీడొచ్చి చేసింది యింత రగడా...
అ. చాకులాంటి చిన్నవాడు కత్తిలాంటి కన్నేసి కాజేస్తె వెన్న మీగడా ॥అదిగదిగద్గో॥
చ. ఆ. నీ చిలిపి కథలు వింటే నీ వలపు కలలు కంటే
అ. నీ పడుచు పురుము వింటే నా నిదరె చెదురుతుంటే
ఆ. నీ ముద్దు ముదరనీక - నా పొద్దు పొడవనీక
అ. నీ తప్పుయేముంది అమ్మకూతురా - తొలిసూపు రేపింది యింతతొందరా
ఆ. వెన్నెలంటి కన్నెపిల్ల మల్లెపూలు మాటేసి చేసింది జంట జాతర ॥అదిగదిగద్గో॥

**సూపర్‌మాన్** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. కన్ను కొట్టెయ్యనా...నిన్ను కట్టెయ్యనా...ప్రేమ పుట్టిందని..పెద్ద ఒట్టెయ్యనా... ॥కన్నుకొట్టెయ్యనా॥
ఆ. నన్ను కలిసేందుకే...నువ్వు పుట్టావులే నిన్ను వలచేందుకే...నేను పెరిగానులే..



చ. అ. నీ అందాలనే తాగేస్తాను నీ అంతేమిటో చూసేస్తానులే...
ఆ. మల్లెపూలేసి...మంటరాజేసి మనసు రాబట్టనా
అ. మంత్రమేవేసి మాయచేసేసి మతిని పోగొట్టనా ॥కన్ను కొట్టెయ్యనా॥
చ. ఆ. ఒడ్డు పొడుగున్నది అగ్గి పిడుగన్నది నీ ఒడుపుల్లో పడలేని గొడవున్నది
అ. మేడి పండంటిది ఓ మెరుపున్నది నీ వలపుల్లో కనరాని మలుపున్నది
ఆ. ప్రేమే శృతి మించి తేనెలో ముంచి నిన్ను బులిపించనా...
అ. ఆటకట్టించి అటక ఎక్కించి కన్ను తెరిపించనా ॥కన్ను కొట్టెయ్యనా॥

**దొంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. గోలీమార్...గోలీమార్... గోలీమార్ మార్ మార్ మార్ మార్॥2
కాస్కోరా కౌగిలిస్తే ఏం చేస్తావ్ నేపాళీ మంత్రమేస్తే ఏమౌతావో
కంగారుపడ్డ కన్నె శృంగారమా వణకుల్లో కూడ ఇంత వయ్యారమా
గోలీమార్ మార్ మార్ మార్ మార్ మార్
చ. పుట్టంగానే మట్టైపోయే కొత్తచట్టం వస్తే ముద్దు పెట్టాలంటే
అల్లాడిపోతావే అమ్మడూ బాణామతి చేస్తారు ప్రాణాలింక తీస్తారు
ఉన్నమతి పోయాక ఉప్పుపాతరేస్తారు ఓ ...ఇంతి బంతి పూబంతి..
ఓ ...శాంతి శాంతి ఓం శాంతి రుద్రం రౌద్రం రిరిమ్షా మూర్ఖం మూఢం ముముర్షా
కిల్లర్ కిల్లర్ కిల్లర్ కిల్లర్ ॥2 ॥గోలీమార్॥
చ. ముట్టంగానే నిప్పైపోయే కొరివి దెయ్యాలొస్తే కొంగులంటుకుంటే
చల్లారేదెట్టాగో ఇప్పుడూ చేతబడి చేస్తారో కోడిమెడ కోస్తారో
శ్మశానాల వీధుల్లో పిశాచాలు పడతారో ఓ నారీ ప్యారీ వయ్యారీ...
ఓ ...కాద్రా కాళి కంకాళి తీవ్రం తీంద్రం ఛిద్రుక్ష ముందు వెనుక పరీక్ష
కిల్లర్ కిల్లర్ కిల్లర్ కిల్లర్ ॥2 ॥గోలీమార్॥

**దొంగ** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. అ. అందమా అలా అలా ఆ. అల్లుకో ఇలా ఇలా
కవ్వించే నీ కళ్ళు నువ్విచ్చే కౌగిళ్ళు
ఆ. నూరేళ్ళు నావేనులే ॥అందమా॥
చ. అ. తెల్లచీర ఇచ్చుకో మల్లెపూల వేళలో సన్నకాటుకిచ్చుకో సందె చీకటేళలో
అ. కదలివచ్చే నీలో కదలిపొంగులు చూసా కనుల నీడలలోనే కవితలెన్నో రాసా
ఆ. రెప్పగాజుల మత్తుగాలికి సొగసు ఊపిరి దోచుకున్నది రాగాలెన్నో నీలో రేగేవేళ ॥అందమా॥
చ. అ. కొమ్మ రెమ్మ సందుల్లో మావిళ్ళ విందులు కోకిలమ్మ వీధుల్లో రాగాల చిందులు
ఆ. రామచిలకలు తెచ్చే చిగురు లేఖలు చూసా చిగురువేసిన ప్రేమ నీకు కానుక చేసా
ఆ. మందు వేసవి మల్లెలావిరి పండువెన్నెల పడుచు ఊపిరి నీలో నాలో ఉయ్యాలూగేవేళ ॥అందమా॥

**కోనసీమ కుర్రోడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. పొద్దున్నే మా వూళ్ళో బొట్టెట్టుకుంటాది గోదారి
పొద్దూకి జాబిల్లి పువ్వెట్టుకుంటాది భూదేవి మాగాణి చీరల్లో మాపైరు పచ్చల్లో
మా లక్ష్మిలావుంది మా సీమ ఆ సీమ పేరే కోనసీమ
చ. అరుగులున్న ఇళ్ళు అయోధ్యలు కడుపు పండినోళ్ళు కౌసల్యలు
జాణలంతా జానకమ్మలు అంటుకుంటే అగ్గిబొమ్మలు
రాజ్యాలు లేకున్నా రతనాల గుణముంది మనవాళ్ళు మా ఊళ్ళో రామయ్యలు
ఆ ఏటిలంకల్లో ఈ పాటిదిబ్బల్లో ఏదుండె మాకేంటి లంకేశులు ॥పొద్దున్నే॥
చ. వయసు మళ్ళినోళ్ళు వాల్మీకులు శబరిలాంటివాళ్ళు మా అవ్వలు
బంధుమిత్రులు సౌమిత్రులు చిట్టి పాపలు సీతపుత్రులు
చూసిరమ్మంటే కాల్చివచ్చే వాళ్ళు గుండెలు తీసినబంట్లు హనుమయ్యలు ॥పొద్దున్నే॥

**శ్రావణమేఘాలు** **సంగీతం : చక్రవర్తి** **గానం : జానకి & కోరస్**

ప. శృంగారానికి ఇష్టసఖులము అష్టనాయికలము
ఒయ్యారానికి ఓనమాలము నయగారానికి గుణింతాలము

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సౌందర్యవీణ సరాగాలలో సప్తస్వరాలను అష్టగీతికలము స రి గ మ ప ద ని స....
స్వాధీ : సాత్రాజితికే తోబుట్టువును స్వాధీనపతికను చెప్పుచేతలను తప్పిపోని చెలికానికి నే దొరసానిని
చెంగు పట్టుకొని తిరిగే మగనికి మరుల చెరసాలని
వాస : వాసకసజ్జిక నేను వలపు దీపికను నేను అగరువాసనల చిగురు వీక్షణల
మల్లెపూసరుల మరుల దొంతరుల పడకటింటిలో పడుచువానికై వేచినదానను
విరహో: నేనొక విరహోత్కంఠిత నా మది మదనపరాజిత ఊపిరితో కబురుచేసి చూపులతో ఎదురుచూసి
కలలతోటి నిదురకాచి–తెల్లవారని నిశీధినైవున్న దాన చిన్నదాన
విప్ర : విప్రలబ్ధనైపోతినే విభుడు రాడాయెనే విన్నాడో వినలేదో విన్నా దయరాలేదో
ఏకాంతపు సాయంత్రము సంకెలగా పరిణమించే ఇంతసొగసు నా నాథుడు చెంత లేకపరిహసించే
ఖండిత: ఖండితను మదనాగ్ని మండితను పతిచేత వంచితను ప్రణయానికంకితను
పరదారగమనార్హపరుడైన పతిగాంచి వరదాహమొకవంక ఈర్ష్య ఒక వంక నవనాడులన్ పొంగి
నన్ను క్రుంగించగా లేని ఓదార్పుకై లేత నిట్టూర్పుకై ఎగిసిపడుతొలివయసుబుసకొట్టుచిగుసొగసును
కలహా: కలహాంతరితను కానేలా విరహానికి చింతిచనేలా సఖుని నిందిచనేలా సుఖము కోరుకోనేలా
గారాబు చెక్కిళ్ళు కన్నీటివడగళ్ళ తడిలోన వడగట్టనేలా
ప్రోషి : నేనే ప్రోషిత భర్తృకను నేనొక వియోగ గీతికను పతిలాలనకి మధులాలసకి దూరమైన
చలి కోరికను వాకిట నిలబడి కన్నుల స్థిరపడి విరహపుతెరపడి
వేగినదానను – అతి దీనను పతిహీనను
అభి : అభిసారికను వయసు వనశారికను ప్రియాసమాగమ సంకేత స్థల వసంతమాలికను
బెట్టుచేయను గుట్టుదాచను,పట్టుదలకు పోను తనంత తానేవరించి వచ్చే వలపుల బాలికను

**కిరాయి కోటిగాడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. కూడబలుక్కొని కన్నారేమో నీయమ్మ నాయమ్మ ॥2
కుదిరిందమ్మో ఈడుజోడు మీదనె మాయమ్మ
నీయమ్మ నా అత్తో...మాయమ్మ నీ అత్తో
ఆ. కూడబలుక్కొని కన్నారేమో మీయమ్మా మాయమ్మా ॥2
కుదిరిందమ్మో ఈడుజోడు మీదనె మాయమ్మ
నీ అత్త మా అమ్మో....మా అత్త మీ అమ్మో
చ. ఆ. పుట్టిననాడే కట్టినచీర కౌగిలి పట్టింది
అ. పట్టిన ఈడే పందెం వేసి అందం పెంచింది
ఆ. గోరుగిచ్చుళ్ళతో పేరు అచ్చేసుకో పచ్చి పదహారు ఎదహోరు నువ్వాదుకో
అ. ఉన్న బులుపంతా ఊదెయ్యనా కన్నె తళుకంతా కాజెయ్యనా
ఆ. తగలగనె రగిలిన నా వగలకు వయసులు వచ్చె మాటా మాటా మంచి మాటా
అ. అందాలతో అల్లుకో ఆ. ఆ మాట మీదుండిపో ॥2 అ. కూడబలుక్కొని ॥ఆ॥కుదిరింది॥
చ. అ. చెక్కిలి ముద్దే దిక్కులు దాటి చుక్కలు చేరింది
ఆ. జాబిలి మీద జానెడు మచ్చ అచ్చులు వేసింది
అ. లేత చీకట్లనే చీర కట్టేసుకో పిట్ట నడుమంతా పిడికిట్లో దాచేసుకో
ఆ. తెరచి గుండెల్లో పీటెయ్యనా వలచి వాటెనకా పరుపెయ్యనా
అ. పెదవులతో పెదవులకె కలబడు వయసుకు వచ్చే మాటా మాటా మల్లెతోట
ఆ. మాటివ్వరో పిల్లగో ఆ. ఇచ్చానులే పుచ్చుకో అ. ॥కూడబలుక్కొని॥ ఆ.॥కుదిరింది॥

**రామరాజ్యంలో భీమరాజు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఆహా...పులుపో పులుపో పులుపో పులుపోయమ్మ దానిమ్మచెక్క
వలపో వలపో వలపోయమ్మ నా గుమ్మచుక్క
ఆ. చేతిలో చెయ్యేస్తే చెమ్మచెక్క చెంపమీద చెయ్యేస్తే చారిడేసి మొగ్గ ॥పులుపో పులుపో॥
చ. ఆ. సందెకాడ జారిపడ్డ మింటిచుక్క దానికింద విరగబూసే మల్లెమొగ్గ
అ. మల్లెలన్ని మాలకట్టే కన్నెచుక్క నవ్వుతుంటే వెన్నెలాయె గుండె
ఆ. ముక్కు పచ్చలారిందాకా ముద్దుపచ్చి తీరిందాకా ముట్టుకోకు నవ్వుతారు అమ్మలక్క
అ. చీకటివేళకు తుంటరిచుక్క ఆ. పొద్దుటి వేళకు తూరుపు చిక్క



ఆ. కూతకొచ్చే ఈడేకోడై తస్సాచెక్కా ఆ. పూలమీద వున్న మచ్చే నువ్వుతాక॥పులుపో పులుపో॥
చ. అ. వెన్నెలంటే సున్నమేసే ఆకువక్క ఎర్రనాయే వెయ్యగానే ముద్దుముక్క
ఆ. సిగ్గులన్ని మూటగట్టు సిగ్గులక్క చీకటంతా అంచులయ్యె చీరపక్క
ఆ. రేయి ఆరిపోయిందా రేపు చేర వచ్చిందాకా రెచ్చిపోకు నవ్వుతారు చుట్టుపక్క
అ. జాబిలి వేళకు జాజుల మొగ్గ ఆ. గాజుల మోతకు కౌగిట చిక్క
అ. తెల్లవారి పోయిందంటే జున్నుముక్క ఆ. వెన్నెలమ్మ ఏరుమీదే ఏరువాక॥పులుపో॥

**చట్టంతో పోరాటం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. నేనొక చిలకల కొలికివి చూసాను ప్రతిరోజూ తెలిపిన పదముల అలికిడి విన్నాను
ఆ కథ ఏమిటో ఆ కళ ఎందుకో ఆ నవ్వేలే వరాలై స్వరాలై సుమించే వసంతాలలో...
చ. మూగచూపుల్తో ముద్దులిచ్చింది తీగనవ్వుల్తో ఖైదీ చేసింది
తోటనిండ పాటలాగ పల్లవించింది ఆ కూనలమ్మ సన్నాయిరెమ్మ
కన్నుతెరచి చూడబోతే చిలకమ్మ ఏడుందిరో గాలికూగే పూలమేడ చిరునవ్వె ఆరిందిరో
ఆ గాథలే స్మరించి వరించి స్వరాల నివాళి ఇచ్చానురో ॥నేనొక॥
చ. బంతిపూవల్లే ఒళ్ళు చేసింది మల్లె మొగ్గల్లే తుళ్ళిపోయింది
పుచ్చపూలు విచ్చినంత పున్నమొచ్చింది ఆపైడి బొమ్మ నా ప్రాణమమ్మ
కలలు కరిగి చూడబోతే చిలకమ్మ ఏడుందిరో వలపు విరిగి జీవితాన ఈపాట మిగిలిందిరో
ఆ గాథలే స్మరించి వరించి స్వరాల నివాళి ఇచ్చానురో ॥నేనొక॥

**శ్రావణసంధ్య** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. ప్రియతమా లాలన గోరింటాకు పొద్దుల్లోన తాంబూలాల ముద్దిస్తావా కొసరి కొసరి
సన్నాయంటె నడుమేయిచ్చి సందిళ్ళల్లో
ఆ. ప్రియతమా ! వదనా తాంబూలాల ముద్దేయిచ్చి పరువాలన్ని పండిస్తాడు
వలచీ పిలచీ కవ్వించే కన్నెకొచ్చే కౌగిళ్ళకూ
చ. అ. సంపెంగ పువ్వులు వెన్నెల్లోన పచ్చని సాయంత్రమే సాగిపోయే
ఆ. పున్నమివేళ పువ్వులదోసిటలోన గాలిగంధాలు చెలరేగిపోయే
అ. సొగసుల రుచులే చూడాలంట ఆ. వయసుకు పరువాల తాపాలంట
అ. కలలే నిజమై ॥2॥ సిగ్గేపుట్టి చిరునవ్వే రాసలీలలో ॥ప్రియతమా॥
చ. ఆ. వేసంగిలే ఎద ఊపిరిసోకి పెదవులతేనెలు కాగిపోయే
అ. అలకల్లో అందాలెన్నో పెరిగి తీరనిదాహాలు సుడిరేగిపోయే
ఆ. పగలు దీపంవెలగాలంటె అ. ఎదలో వెన్నెల చిలకాటంటె
ఆ. మనలో మనమై కాలం లేక అన్నీ బంధాలలో ॥ప్రియతమా॥

**కలియుగ పాండవులు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు & కోరస్**

ప. ఈ కౌరవ ఈ దానవ ఈ రౌరవ నీతికి ఖండ ఖండమై పోయిన
ఈ భరత ఖండంలో అర్జునులై గర్జిస్తాం
దుర్జనులను నిర్దిస్తాం పాండవులం కలియుగ పాండవులం
చ. రౌడీ గూండా రాక్షసత్వమే రాజకీయమై రచ్చ కెక్కితే
గూఢచారులు విపణివీధిలో దేశమాతకే బేరం పెడితే
ప్రజాస్వామ్యమన్న పేరుతో పన్నిన పద్మవ్యూహంలో
చిరంజీవులభిమన్యులే ఫిరంగులకు బలి అవుతుంటే
రుద్ర కౌరవుల అంతేచూస్తాం మరోభారతం నడుపుతాం ॥పాండవులం॥
చ. కన్నీటిని కడవకెత్తి తీర్చుకునే దాహాలు
కుక్కలు విడిచిన మెతుకులు కతుకు పేద దేహాలు
చావురాక బతుకుతున్న ఈ జీవచ్ఛవాలు కాటి శుంకమైనలేక కాల్చలేని ప్రేతాలు
ఒళ్లో పాపలను విడిచి పావుల ఒళ్ళో చేరక
తప్పని పాపిష్టి బతుకు బతుకుతున్న పడతులు
సామాన్యులు ఓడుతున్న ఈ జీవన పోరాటం సాగనివ్వోం
ఈ చాటుభారతం రాస్తాం మా రక్తంతో భావిభారతం ॥పాండవులం॥
చ. రావణకాష్ఠం ఆరకముందే కీచకులు సైంధవులు పుట్టుకొచ్చే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వారి దహనమే జరగకముందే ఆ బలం బతుకే వీధినపడితే
ధృతరాష్ట్రుని నిండు కొలువులో జరిగిన దుష్టజూదంలో
పతివ్రత పాంచాలినే పతితులు అవమానిస్తుంటే
స్త్రీల హంతకుల రక్తంతో శీల భారతం రచిస్తాం ॥పాండవులం॥

**దేశోద్ధారకుడు సంగీతం : చక్రవర్తి గానం : బాలు,జానకి**

ప. అ. గగన వీధుల్లో గాలిమేడల్లో సందెపొద్దు తారకలు
కన్నె ముద్దు తాంబూలాలు నావేనంట నవ్వే జంట నువ్వేనంట
ఆ. పులకరింతల్లో పూలపాటల్లో కొండకోనా వాకిళ్ళల్లో
ఎండవానా కౌగిళ్ళల్లో నవ్వే జంట నువ్వేనంట నీతోవుంటా
చ. ఆ. చుక్కలు వెలిగినచోట చూపులు తగలనిచోట
నువ్వు ఒళ్లొకొస్తే ప్రేమ బళ్ళోవేస్తా చినవాడా
అ. సూర్యుడు చూడని గంగ చంద్రుని చూడని కలువ
ముద్దులిప్పిస్తాలే ప్రేమదిద్దిస్తాలే చినదానా
ఆ. వాలుపొద్దు వన్నె తెచ్చిపోయే చందమామ పువ్వుమీదవాలె
అ. కృష్ణవేణినది పొంగిపోయింది హే... ॥గగన వీధుల్లో॥
చ. ఆ. పెదవులు కలిసినచోట ప్రేమలు వెలసినచోట
అ. జంటకట్టేందుకు జన్మ ఎత్తానులే చినదానా
ఆ. తరుణము పుట్టినచోట పైటలు వేసినచోట సిగ్గు దోచెందుకే నీకు దక్కానులే చినవాడా
అ. ఊపిరంతా వెన్నెలెట్టుకుంటే తెల్లవార్లు నిన్ను అల్లుకుంటే
ఆ. పెళ్ళికిద్దరము ప్రేమకొక్కరము హే... ॥గగన వీధుల్లో॥

**కలెక్టర్‌గారి అబ్బాయి సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల**

ప. ఆ. బంగరులేడిని కోరేవేళ జానకినై నాను అడగరాని వరమడిగే వేళ కైకనయ్యాను
కానక కన్నకొడుకు కోసమై కటిక శిలనేయైనాను ఈ కన్నీళ్ళతో మీ పాదాలు కడగ నివ్వండి
నేరక చేసిన నా నేరానికి అడగనివ్వండి శిక్ష అడగనివ్వండి
చ. అ. నీ కంట నీరు రారాదు ఏనాడు ఆ. నా కన్నీరు మీ ప్రేమ పన్నీరు
అ. ఈ బాధలోనే పెరిగే ప్రేమబంధాలు ఆ. రెక్కలు విడిచినవాళ్ళు దిక్కుల కెగిరిననాడు
అ. ఆ స్వప్నాలతో ఈ బంధాలు కరిగిపోరాదు
జన్మకి చాలని అనుబంధాలను విడిచిపోరాదు మమతే మరచిపోరాదు ॥బంగరు॥
చ. ఆ. మీ నీడ నాలోకం భూలోక వైకుంఠం
అ. ఈ తోటకే మళ్ళీ రావాలి మధుమాసం
ఆ. ఏనాటి పుణ్యాలో నిలిచే పసుపు కుంకాలై
అ. ప్రేమే రాముడి బాణం సీతే అతడి ప్రాణం
ఆ. నా ఆరాధనే మీకీనాడు హారతిస్తున్నా ఎదుటే వెలసిన దైవం మీరని
తెలుసుకుంటున్నా నన్నే మరచిపోతున్నా
అ. బంగరులేడిని కోరేవేళ జానకినై నావో అడగరాని వరమడిగేవేళ కైకవైనావో
కానక కన్న కొడుకు కోసమై కఠిన శిలవేయైనావు నీ మమకారమే నేనీనాడు తలుచుకుంటున్నా
అమ్మగా మారిన ఈ చిలకమ్మనుపలుకరిస్తున్నా తోడై పులకరిస్తున్నా ॥బంగరు॥

**కలెక్టర్‌గారి అబ్బాయి సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుజాత**

ప. అ. మన్మథ మన్మథలాహిరిలో కమ్మని మెత్తని కౌగిలిలో
హత్తుకుపోయిన ఇద్దరిలో తొలకరి వలపుల తొందరలో ॥మన్మథ॥
నన్ను కలుపుకో నీలో నిన్ను నిలుపుకో నాలో ॥2॥
ఆ. మన్మథ మన్మథలాహిరిలో మైమరపించే అల్లరిలో
మెత్తగసాగిన దోపిడిలో మేనులు మరచిన సందడిలో ॥మన్మథ॥
కాస్త మిగలనీ నాలో మరికాస్త జరగనీ నీలో ॥2
చ. ఆ. గుచ్చుకుపోయిన చూపులలో కుర్రతనానికి బుగ్గెదురు
విచ్చుకుపోయిన బుగ్గలలో ఎర్రతనానికి ముద్దెదురు
అ. కళ్ళకిచ్చిన కొత్తకసి ఆ. పెదవులు కోరిన కొంటెరుచి



ఎంత తీరినా తీరనిదై అంతకంతకు తీయనిదై ॥మన్మథ॥
చ. ఆ. పెంచుకుపోయిన ప్రేమలలో చల్లదానికి వయసెదురు
అ. పంచుకుపోయిన బ్రతుకులలో చల్లదనానికి మనసెదురు
ఆ. జంట కలిపినదేమిటది అ. తుంటరి మంటలకొంటె చలి
అ. వెలుగు నీడట పొటొకటై ఆ. చీకటింటిలో తనువొకటై ॥మన్మథ॥

**బాబులుగాడిదెబ్బ సంగీతం : చక్రవర్తి గానం : బాలు,సుశీల**

ప. అ. పంతులమ్మ పంతులమ్మ బళ్ళోకొస్తావా మా బళ్ళోకొస్తావా
ప్రయివేటుగా నే చెప్పే పాఠం వింటావా ప్రేమపాఠం వింటావా
ఆ. పంతులయ్య పంతులయ్య బళ్ళోకొస్తావా మా బళ్ళో కొస్తావా
పబ్లిగ్గా నే చెప్పే పాఠం వింటావా ప్రేమ పాఠం వింటావా
చ. అ. పడుచు పలకమీద వలపు బలపాలెట్టి చిలిపి గుణింతాలు దిద్దుకోనా
ఆ. అందాలలో నున్న గ్రంథాలు చదివించి పై చదువులకు నిన్ను పంపించనా
ఆ. వయ్యారమే చాలు ఓ నామః అ. శివమెత్తిపోమాకు శివాయః ॥2॥ ॥పంతులయ్య॥
చ. ఆ. వాలే పొద్దుకాడ వయసు ముద్దులాడలేక జీతమిచ్చుకోనా
అ. పండు వెన్నెల్లోన ఎండవానల్లోన పూటబత్తె మందుకోనా
ఆ. పాఠాలు ఈ పూట చాలోయః అ. ఈ దసరాలకు శెలవింక లేదోయ ॥2॥॥పంతులయ్య॥

**కలియుగసీత సంగీతం : చక్రవర్తి గానం : సుశీల,చంద్రమోహన్**

ప. ఇది తొలిరేయి ఇది తుదిహాయి ఈ రేయి ఆకాశం అలలులేని సాగరం
ఈనాటి ఆనందం పలుకలేని సంగీతం ఎన్నోరాత్రులు గడిచాయి కానీ ఇదేనాతొలిరేయి ॥ఇది॥
చ. ఏ రాతిరిలో వెన్నెల లేదు ఏ కౌగిలినే కోరను లేదు
ఏ జాబిలికీ పున్నమి రాదు ఏ కలయికలో కరగను లేదు
తొలి కోరికలే పలికిన రేయి మన కలియికలో తొలకరి హాయి ॥ఇది తొలి॥
చ. నువ్వే ఈ ప్రమిదలో దీపం వెలిగించాలి అదే నాకు తొలిరేయి అదే తుదిహాయి
ఎన్నో జన్మల అనుబంధానికి ఈనాడే నీ సగమైపోనీ ఎన్నో రాత్రుల అనుభవానికి
నాలో వెన్నెల నీదైపోనీ తుది కోరికలే మది సన్నాయి పలికిన రేయి బ్రతుకే హాయి ॥ఇది తొలి॥

**స్వాతి సంగీతం : చక్రవర్తి గానం : సుశీల, జయచంద్ర**

ప. ఆ. పగలంతా, గగనానికి సూర్యహారతి ॥2॥ బ్రతుకంతా నీ జన్మకు నయనహారతి
అ. రేయంతా, భువనానికి, చంద్రహారతి ॥2॥ చీకటిలో చిరునవ్వుల, చిలిపి హారతి
మధుహారతి, మధుహారతి
చ. ఎదురైతే ప్రతి ఉదయం, జయం జయం ఎదురులేదు లేదు నాకు ఏ భయం ॥2
ఆ. ఎటవున్నా, ఏమైనా ప్రియ ప్రియం ఎదలొకటై ఎదిగింది, శుభాశయం
అ. ఏ గుడికో చేరింది,ప్రణయ హారతి నాగుడికి చేరింది,ప్రణయ హారతీ
ప్రాణహారతీ, నా ప్రాణ హారతీ ॥పగలంతా॥
చ. ఆ. కలిసుంటే, ప్రతిమాసం, వసంతమే విరిసేదే, హృదయాల సుగంధమే ॥2
అ. చెలివుంటే, చలికాలం, సరాగమే కడలేనీ, ప్రణయాల ప్రబంధమే
ఆ. ఏ పువ్వు పూచిందో పూలహారతీ నా నుదుటే మెరిసింది తిలకహారతీ
దివ్యహారతీ, నీ దివ్యహారతీ ॥రేయంతా॥

**స్వాతి సంగీతం : చక్రవర్తి గానం : శైలజ**

ఆ. కళ్యాణం కమనీయం కలలే పండిన వైభోగం
అనురాగం అభిమానం అమ్మకు నాన్నకు శతమానం
చ. అమ్మను వధువుగ చేస్తున్నా వరుడిగ నాన్నను చూస్తున్నా
కనుపాపలకెంతో ఆహ్లాదం ఈ పాపలకెంతో ఆనందం
ఆ వేద మంత్రాల అర్థాలు తెలిసి ఆశీర్వదించండి ఈ జంటనీ
ఆదిత్య మాసాల ఆంతర్యమెరిగి దీవించి పంపండి ఈ ఇంటిని
మనసుపడే సౌభాగ్యం మమత అనే మాంగల్యం
స్త్రీ జన్మ కోరేటి సిరులే గదా శివపార్వతులు మాకు మీరే కదా ॥కళ్యాణం॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. ముక్కోటి దేవుళ్ళ ముగ్గంత తెచ్చి ముగ్గేసుకోనా ఈ ఇంటిని
శతకోటి తారల్ల చిరునవ్వు తెచ్చి హారాలు వెయ్యాలి ఈ జంటకి
సగమైనా సహధర్మం కలిగిందే సంసారం ఏడేడు జన్మాలబంధాలతో
మీ జన్మ పండాలి అనురాగమై ॥కళ్యాణం॥

**స్వాతి** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,శైలజ**

ప. ఆ. పండుపండు నా బుజ్జి పండు రేపటికిస్తాను రేగుపండు
పైట పట్టడం పైట లాగడం నేర్చుకుంటే మంచిదంట కవ్విస్తున్న కళ్ళవాడా
అ. పండుపండు నా బుజ్జి పండు ముద్దు ముద్దుకీ నా నోరు పండు
సిగ్గులివ్వడం సిగ్గు పెంచడం కోరి నాకు నేర్చుకోవే కోలకళ్ళ చిన్నదానా
చ. ఆ. రారా నాసామి రంగా నా సామి నువ్వే అందాలకీ
నీదిలే ఈ పూలతోటా ఆడుకో అందాల బేటా
అ. రాణి రవ్వంతకానీ రాగాల బోణీ ఈ పూటకే గుట్టుదాటి పోతేను
ఎట్టా గూడు దాటినా ఈడు పిట్టా
ఆ. ఒళ్ళంతా ఎండెక్కి వయసంతా గుండెక్కి అంతో ఇంతో ఆడుకోరా చెంతచేరి చిన్నవాడా ॥పండు॥
చ. అ. నువ్వా నీ గుమ్మనవ్వు దానిమ్మ పువ్వు దక్కించవా
పువ్వునే పండించుకుంటా పులుపంతా నంజుకుంటా
ఆ. సిగ్గు ఆనాటి సిగ్గు వచ్చింది తగ్గు కవ్వించకా
సిగ్గు వుంటె సింగారమంట వున్న సిగ్గు ఊదేయకంట
అ. ఈ పూట నలుపెక్కి నీ బుగ్గ ఎరుపెక్కి
రేగిందంటే రేపో మాపో ఎట్టాగంటా నీతో తంటా ॥పండు పండు॥

**మహాసంగ్రామం** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. మా ప్రేమనౌక సాగే ఏరువాక ॥2 ఆ. పాలవెల్లువల్లే పొంగిపోయే వాగువంక
అ. పూలహారమల్లే మారిపోయే నెలవంక అ. పలికేపాటలే నడిచే బాటలై
ఆ. విరిసిన మమతలమల్లెలో మదితడిసిన మధువులజల్లులలో ॥మా ప్రేమ॥
చ. అ. ఈ సందెవేళ పదే పదే పసుపు సొగసులు చిందిన నీ అందమంతా
అలా అలా మనువు గడపకుచేరగ
ఆ. ఆమని కుంకుమపువ్వై నీ ప్రేమకు నా తొలిపూజై
అ. ఆ కొండలనే విడిచి ఆ గుండెలలోనిలిచి ప్రణయసుధామయి పార్వతిలో
కలగని అలసిన శ్రీమతిలో ॥మా ప్రేమ॥
చ. ఆ. నా హృదయవీణ పదేపదే పలకరించిన వలపు ఈ జీవితాన ఇలా కలా కలిసి కలయిక కోరగ
అ. కడలిని కోరిన యమునై ఆ గంగను కలసిన కథలై
ఆ. ఆ కడలివలె పిలిచి నా కౌగిలిలో ముగిసి
సన సనజాజుల సంకెలలో బిగిసెను వలచిన నీవలలో ॥మా ప్రేమ॥

**పున్నమినాగు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు**

ప. పున్నమిరాత్రి పువ్వుల రాత్రి వెల్లువ నాలో పొంగిన వెన్నెలరాత్రి
మగువ సోకులే మొగలిరేకులై మత్తుగ పిలిచేరాత్రి
మరుడు నరుడిపై మల్లెలు చల్లి మై మరిపించే రాత్రి
ఈ వెన్నెలలో ఆవేదనలో నాలో వయసుకు నవరాత్రి
కలగా మిగిలే కడరాత్రి ॥పున్నమిరాత్రి॥
చ. కోడెనాగుకై కొదమనాగిని కన్నులు మూసే రాత్రి
కామదీక్షలో కన్నెలందరూ మోక్షం పొందే రాత్రి
నా కౌగిలిలో యీ రాగిణితో తొలకరి వలపుల తొలిరాత్రి
ఆఖరి పిలుపుల తుదిరాత్రి ॥పున్నమిరాత్రి॥

**పున్నమినాగు** **సంగీతం : చక్రవర్తి** **గానం : బాలు,సుశీల**

ప. అ. జలకాలు ఆడేటి జాబిల్లి మొలకా నీ సోకె కోకంటె నీ కెందుకలకా
చూపు చూపూ చుట్టాలయితే నన్నే కట్టుకోక ఎదలో వున్నా ఎదరేవున్నా ఏలా కట్టుకోక



ఆ. సరసాలు ఆడేటి నా సామిరంగ నీ చూపుకే పలికేను నాగూటి చిలక
చూపుకు చుక్కలు రగిలేవేళ నన్నే కట్టుకోక చీకటి వెలుగుల చీరలు కడితే ఎలా కట్టుకోక
చ. ఆ. పదహారుపోని పదిహేడు రాని పరువాల నీ పట్టుకోక
మంచుల్లో తడిసె మల్లెల్లో విరిసే అందాలు సరిగంచురైక
ఆ. జాజిమల్లి ఘాటులన్నీ జాను తెనుగు పాటలు పాడుతుంటె పాలపిట్ట గూడు కట్టింది
పాటలాంటి పడుచువాణ్ణి తోడురమ్మంది
అ. అల్లీ బిల్లీ అందాలన్నీ నన్నే అల్లుకోక మళ్లీ వస్తానంటూ మాత్రం అపుడే వెళ్ళిపోక ॥జలకాలు॥
చ. ఆ. నీ జంటలేని నిదురంటు రాని రేయంత కలలైన రాక
అ. ఈడు ఈడు తోడు పెట్టి గడ్డ పెరుగు మీగడంటే కొంగుచాటురంగులన్నీ పొంగుతున్నాయి
దాచుకున్నా దోచుకుంటూ చూడు అమ్మాయి
ఆ. హద్దు వద్దూ అన్నీ దాటి నన్నేహత్తుకోక అంతోయింతో ఇమ్మని మాత్రం అంతాపుచ్చుకో॥జలకాలు॥

**అమెరికా అల్లుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల**

ప. గోమాత మాయమ్మ గోదారి గంగమ్మ ఓ..పూచిన మామిడికొమ్మ
ఓ...కూసే కోయిలమ్మ వస్తా సెలవిస్తే మళ్లీవస్తా దయచూస్తే ఓ...
మల్లెపూల గుండెల్లో మంచు కన్నీళ్ళు చూసి జాబిలమ్మ కొండల్లో రాలే వెన్నెల్లు చూసి
ఎదద లేనేలేదని చెదిరిపోని ముగ్గుని విడిచి విడిచి వెళ్ళలేక వెళ్ళలేక
వెదుతున్నా మీముద్దుల ఆడపడచుని మా చల్లని పల్లెమ్మా మాపచ్చనితోటమ్మ ఓ..ఓ.ఓ..॥గోమాత॥
చ. బంతిపూల గిన్నెల్లో పడచు పేరంటమాడి తందనాల సందెల్లో బ్రతుకు తాంబూలమేసి
కన్నవారి కౌగిలి చిన్ననాటి లోగిలి విడిచి నడిచి వెళ్ళలేక వెళ్ళలేక
వెళుతున్నా కడలిదాటి కాపురానికి మా కోవెల్లో గౌరమ్మ మాచేలల్లో పైరమ్మ ఓ..ఓఓ...॥గోమాత॥

**అమెరికా అల్లుడు** **సంగీతం : చక్రవర్తి** **గానం : సుశీల**

ప. నా వాలుజడ కృష్ణవేణి నా పూలజడ వెన్నెల గోదారి
నా ఒల్లు గంగమ్మ పరవళ్లుగా ॥2॥ నర్తన చేసిన రతిని భారతిని
కూచిపూడి భారతికి హారతిని....భారతిని ॥నావాలు జడ॥
చ. ఏ జన్మ మల్లెపూల పూజచేసానో పుణ్యకథనైనాను
ఏనాటి కార్తీక దీపాల వెలుగో ఇందువదననైనాను
అమరావతి బౌద్ధ ఆ రామ శిల్పాల వైరాగ్య భావాల గీతాలరంగు
ఈ చీర చెంగు మమతా సమతా మతమై మలచిన మధుర భారతి వీణను నెరజాణను నేను॥నా
చ. ఈ నాల్గు వేదాల సారాలు విన్నాను హంసగమననైనాను
ఏ నాస్తికత్వాల వాదాలువిన్నా గగన జఘననైనాను
క్షేత్రయ్య పదకీర్తనావేశ ఆ నాట్యాల రాష్యాలలో చిందు నా కాలిచిందు
మీ కళ్ళ విందు శృతికి లయకి సుతనై కూర్చిన మధుర భారతి వీణను నెరజాణను నేను॥నావాలు

**కటకటాల రుద్రయ్య** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. వీణనాది తీగ నీది తీగచాటు రాగముంది ॥2॥
అ. పువ్వు నాది పూతనీది ఆకుచాటు అందముంది ॥వీణ నాది॥
చ. ఆ. తొలిపొద్దు ముద్దాడగానే ఎరుపెక్కె తూరుపుదిక్కు
అ. తొలిచూపు రాపాడగానే వలపొక్కటే వయసుకి దిక్కు
ఆ. వరదల్లే వాటేసి మనసల్లే మాటేసి వయసల్లే కాటేస్తే చిక్కు
అ. తీపిముద్దిచ్చి తీర్చాలి మొక్కు ॥వీణ నాది॥
చ. అ. మబ్బుల్లో మెరుపల్లే కాదు వలపువాన కురిసి వెలిసిపోదు
ఆ. మనసంటే మాటలు కాదు అది మనసు ఇస్తే మరిచిపోదు
అ. బతుకంతా జతగూడి వలపల్లే ఒనగూడి ఒడిలోనే ఒడికట్ట దిక్కు
ఆ. నా గుడి దీపమై నాకు దక్కు ॥వీణ నాది॥

**కటకటాల రుద్రయ్య** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. ఈదురుగాలికి...మా దొరగారికి ఏదో గుబులు రేగింది
అ. ఈ చలిగాలికి మా దొరసానికి..ఎదలో వీణ మ్రోగింది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



హ హ హహో...హు హు హు హూ లలలలా హు హు హు హూ
చ. ఆ. తడిసిన కొద్దీ..బిగిసిన రైక మిడిసి మిడిసి పడుతుంటే
హూ...నిన్నొడిసి ఒడిసి పడుతుంటే
అ. తడిసే పగలు...రగిలే సెగలు...చిలిపి చిగురులేస్తుంటే
నా కలలు నిదుర లేస్తుంటే నీ కలలు గెలలు వేస్తుంటే
ఆ. ఈదురుగాలికి..మాదొరగారికి..ఏదో గుబులు రేగింది
అ. ఈ చలిగాలికి..మా దొరసానికి..ఎదలో వీణమ్రోగింది
హహ హహో..హుహు హుహూ లలలలా హుహుహుహూ ॥ఈదురుగాలికి॥
చ. అ. కరిగిన కుంకుమ పెదవి ఎరుపునే కౌగిలి కోరుతు ఉంటే...
ఆ. నా పెదవులెర్రబడుతుంటే
అ. తడిసి సొగసులే ఇంద్రధనస్సులో ఏడు రంగులౌతుంటే
ఆ. నా పైట కొంగులౌతుంటే అ. నీ హొయలు లయలు వేస్తుంటే
ఆ. ఈదురుగాలికి...మా దొరగారికి...ఏదో గుబులు రేగింది
అ. ఈ చలిగాలికి...మా దొరసానికి...ఎదలో వీణమ్రోగింది
హహ హహో...హుహు హుహూ లలలలా హు హు ము హూ ॥ఈదురుగాలికి॥

**రంగూన్‌రౌడీ** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : సుశీల**

ప. ఆ. ఓ జాబిలీ వెన్నెలా ఆకాశం వున్నదీ నీ కోసం
ఎదురుచూసింది నిదురకాచింది కలువ నీకోసమే
వెలుగులై రావోయి - వెలుతురే తేవోయి
ఓ జాబిలీ ఓ వెన్నెలా ఆకాశం ఉన్నదే నీ కోసం
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం
చ. ఆ. నువ్వు లేక నవ్వలేక ఎందరున్నా ఎవరులేక
జంటగా నీ తోడులేక ఒంటిగా నేనుండలేను
స్నేహదీపాలు ॥2॥ వెలగనీచాలు చీకటే లేదోయీ
వెలుగువై రావోయి - వెలుతురే తేవోయీ ॥ఓజాబిలి॥
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం
చ.అ. గువ్వలాగ నవ్వులాగ గూడు నవ్వే గుండె నవ్వే
వేకువల్లె నీవు రాగా చీకటంతా చెదిరిపోయే
తుడిచి కన్నీళ్ళు ॥2॥ కలసి నూరేళ్ళు జతగ ఉందామోయీ
వెలుగులే నీవోయి నా వెలుతురే కావోయీ
ఓ జాబిలీ వెన్నెలా ఆకాశం వున్నది నీ కోసం ॥ఓ జాబిలి॥
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం
ఝుం ఝుం ఝుం ఝుం ఝుం ఝుం

**రంగూన్‌రౌడీ** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. అ. అదరహో అదరహో ॥2॥ నీ అందం చూస్తే అదరహా
నా మురిపెం చూస్తే ముదరహో నా వయసు నీ సొగసు॥2॥ కలుసుంటే
యమహా, యమహా, యమహా యమహా....
ఆ. అదరహో, అదరహా ॥2॥ నీ వాటంచూస్తే అదరహా
నావైనం చూస్తే ముదరహో నా మనసు నీ వయసు॥2॥ కలుపుకుంటే
యమహా, యమహా, యమహా, యమహా,
చ. అ. నీకు తక్కువేమున్నది బక్కనడుము ఒక్కటి మినహా,
ఆ. ఆ నడుములేని నడకలు చూస్తే పడుచువాడి మనసు తహతహ
అ. నీ వయ్యారం దిద్దుకుంది శృంగారపు ఓనామః
ఆ. గుట్టు రట్టు చేయమాకు గురూ నీకు నమో నమః ॥అదరహో॥
చ. ఆ. పిల్లగాలి తగిలిందంటే ॥2॥ ॥పిల్లగాడి పిచ్చి ముదరహో॥



అ. పిచ్చికాస్త ముదిరిందంటే పిల్లతో పెళ్ళికుదరహ
ఆ. కోరుకున్న కోడెగాడు కోహినూరు వరహో
అ. ఒకే జంటగా బతకాలని - చందమావ సలహో ॥అదరహో॥

**రంగూన్‌రౌడీ** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. ఆ. వానొచ్చే వరదొచ్చే వురకలేక సావొచ్చే మెరకలెక్క సాలొచ్చే సరుకుతోట సావొచ్చె
అటు తిరిగి ఇటు తిరిగి చలిపెరిగి మెలితిరిగి
వయసు తడిసి మోపెడాయనే ఓలమ్మమ్మో వణుకుపుట్టి వాటెడాయనే ॥వానొచ్చే॥
అ. చినుకుమీద చినుకు పడ్డదీ..చిన్నదాని సొగసుమీద మనసు పడ్డది...
ఆ. వణుకుతున్న వయసు చెడ్డది చిన్నవాడి వలపు నన్ను కలుపుకున్నది
అ. ఈ పులకరింత చూడబోతే చిటికంత
ఆ. ఆ జలదరింత చూడబోతే జన్మంత నాకు నువ్వెంతో నీకు నేనంత
నీకు వయసెంతో నాకు మనసంత మనసు తెలిసి మంట రేగేనే
అ. చినుకుముల్లు గుచ్చుకున్నది చిన్నదాని వలపు ఒళ్లు విరుచుకున్నది...
ఆ. వానజల్లు వెచ్చగున్నది చిన్నవాడి వయసు తేనె వెల్లువైనది..
అ. కురిసి వెలిసిన వాన వరదంట... ఆ. మనసు కలిసినా జంటవలపంట...
అ. నీకు మెరుపెంతో నాకు వురుమంత...
ఆ. వయసు కలిసి జంటాయెనే ఓలమ్మమ్మో మనసు తెలిసి మంటరేగెనే ॥వానొచ్చే॥

**బొబ్బిలిపులి** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. అ. ఎడ్డెమంటే తెడ్డెమంటె నడ్డి ఇరిగిపోతాది
గూడు జారిపోతాదె పిల్లో నీ గుండె చెదిరిపోతాది పిల్లో
ఆ. ఎడ్డెమంటే తెడ్డెమంటె నడ్డి ఇరిగిపోతాది
గుట్టుబైట పడతాది పిల్లడో నీ గట్టు చెదిరిపోతాది పిల్లగో ॥2॥
చ. ఆ. వలపుల అలజడి వాటేసి నేనాపుకుంటా
తొలకరి తొలిరుచి కాటేసి నేచూసుకుంటా
ఆ. కలయిక వలదిక కాదంటూ కవ్వించుకుంటా
మనుగడ ముడిపడ లగ్గాలు పెట్టించుకుంటా
అ. జోరుమీద ఉన్నవాణ్ణి జోలపాట పాడనోణ్ణి జోరు ఉన్న కోడెగాణ్ణి
నీకు తగ్గ నీటుగాణ్ణి కోరికుంటె చూసుకో సోకులాడి
కొంటె దూకులాడి నన్ను ముద్దులాడి ఆ. ॥ఎడ్డెమంటె॥ అ. ॥ఎడ్డెమంటె॥
చ. ఆ. అలిగిన తొలగిన అందాలు నేనందుకుంటా
కులుకులు తళుకులు చూపుల్లో ఆరేసుకుంటా
అ. పరువపు ఉరవడి పాటల్లో పండించుకుంటా
పరుగిడి చెలి ఒడి సందేల నేచేరుకుంటా
ఆ. ఏరులాంటి చిన్నదాని ఎవరులేక ఉన్నదాని ఎల్లువైన పడుచుదాని పెళ్ళికాని పిల్లదాన్ని
ఓపికుంటె ఆదుకో ఒడ్డులాగ పూలచెండులాగా పక్కదిండులాగ
అ. ॥ఎడ్డెమంటె॥ ఆ ॥ఎడ్డెమంటె॥

**బొబ్బిలిపులి** **సంగీతం : జె.వి.రాఘవులు** **గానం : బాలు,సుశీల**

ప. అ. అది ఒకటో నెంబరు బస్సు దాని యవ్వారం నాకు తెలుసు ॥2॥
దాంది గొల్లపూడి రూటు అయినా కంకిపాడు దాటు
రై యంటె చాలు రయ్యిరయ్యని రైకలపూడి హాల్టు
అది బస్సుకాదు మిస్సు అబ్బ చూడు దాని కస్సు బుస్సు ॥2॥
ఆ. ఒది ఒకటో నెంబరు మిస్సు దీని వయ్యారం నైసు నైసు ॥2
దాని కన్ను పడితే కాటు అయినా చెయ్యి పడితే స్వీటు ॥2
స్టార్ట్ అయితే చాటు సందెవేళకి కౌగిళపల్లి హాల్టు
అది బస్సు కాదు మిస్సు అబ్బ మిస్సు కాదు కిస్సు మిస్సు ॥2
చ. అ. చూసుకో సరిచేకో దాని సుతారాలన్ని
ఆ. చేసుకో ముద్దుచేసుకో లేత వయ్యారాలన్ని ॥2

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. పో ఉండిపో దాని గుండెల్లో ఇల్లేసి
ఆ. నో నో నోనో అన్నా ఆ మూడు ముళ్ళేసి ॥2
అ. అది జాస్మిన్ వైటు అరెరె నాకు తగ్గ హైటు
ఆ. హైటు కట్టిపెట్టు పైట కొంగుపట్టు అవుతుందిలే ఆల్‌రైటు
రైట్ రైట్...                అ. అది బస్సు ఆ॥ఇది॥
అ. హోల్‌డాన్...
చ. ఆ. విందుకు అందమందుకో బల్‌టక్కరి కిల్లాడి
అ. ఎందరో ఏమారినా ఆల్‌బిత్తర్‌కి లేడి... హే హే ॥2
ఆ. వా వారెవ్వా దాని వన్నెల్లో కన్నేసి
అ. జా జలజా అని పేరెట్టి పిలిచేసి ॥2
అ. అరె పొద్దు చూడు సైటు దాని కొంపకాడ బీటు
ఆ. నీ ప్రేమ టిక్కెట్టు కాదంటే ఇక్కట్టు చేరుకోర పెళ్ళిరూటు...
అ. అరెరెరెరె....అహహహహ ॥బస్సు కాదు॥                ఆ. ఇది ఒకటో॥

**బెబ్బులి**          **సంగీతం : జె.వి.రాఘవులు**          **గానం : బాలు,సుశీల**

ప. అ. కంచిపట్టు చీరలోన పొంచి పొంచి వున్న అందాలు
ఎంచి ఎంచి చూసుకోనా ఏడుమల్లె లెత్తుదానా ॥2
కొండచాటు కోనచూసి కొంగుపట్టనా గుండెచాటు కోరికుంది విప్పిచెప్పనా
ఆ. కంబమెట్టు చెరువుకాడ – కొమ్ముజూసి బేరాలు
ఆపరోయి సందకాడ – ఆరువూళ్ల అందగాడా
రేపటేళ కంటిమీద రెప్పగొట్టనా రెప్పచాటు చూపుమాట విప్పి చెప్పనా
చ. అ. చీర అంచు చూస్తుంటే అల్లాడి మల్లాడిపోతుంటే
అది జీరాడి పోరాడి హవ్వాయి జువ్వాయిలవుతుంటే
ఆ. అర్ధరాత్రా నిద్దరుండదు వద్ద చేరితే వయసు నిలవదు
పట్టుచీర కట్టిచూడు చెట్టుచాటు పట్టుకుంటే కందిపోగా                ॥కంచిపట్టుచీర॥
చ. ఆ. ఆ నూగు మీసాలు నూగారు రోసాలు చూస్తుంటే
నీ ఈడు వేడెక్కి నా గుండె గూడెక్కి కూస్తుంటే
అ. చుక్కలొచ్చినా వెన్నెలుండదు వెన్నెలొచ్చినా చుక్కదక్కదు
అ. పట్టుమాని బెట్టుతీసి గట్టుమీద పెట్టకుంటే నిన్నిడిచి పెడతానా                ॥కంచిపట్టుచీర॥

**బెబ్బులి**          **సంగీతం : జె.వి.రాఘవులు**          **గానం : బాలు,సుశీల**

ప. అ. పావురాయి పాపాయిరో పాలకొల్లు బుజ్జాయిరో
దువ్వుతుంటే రివ్వుమంటూ ఎగురుతోందిరో
నవ్వుతుంటే జివ్వుమంటూ ఎలుగుతుందిరో
రివ్వునా అదినవ్వితే నాకు భలేగుందిరో బల్ బల్ బలేగుందిరో                ॥పావురాయి॥
చ. అ. అల్లుకుంటే ఓ వెల్లువైనా అందాల గోదారి పొంగుందిరో
చల్లుకుంటే ఓ వెన్నెలంటి పరువాల జాబిల్లి రంగుందిరో
ఆ. కమ్ముకుంటే ఆ కౌగిలింతే–కడలేని కడలల్లే
నమ్ముకుంటే ఆ గుండెలోన–నా వలపు మోగిందిరో
అ. అందంతో నా మదిలో అలజడులే రేపి
ఆ. మనసైన మనుగడలో మీగడలే తీసి
అ. కులికేనా చిలకా బల్ బలేగుందిరో బల్ బలేగుందిరో                ॥పావురాయి॥
చ. ఆ. వానలాగ నా వాడు చేస్తే వయసెనక మనసంతా తడిసిందిరో
ఎండలాగ నా వాడు వస్తే–నా ఒళ్ళు హరివిల్లు విరిసిందిరో
అ. నేలమీద ఓ మెరుపులాగ – నడిచిందా నా యీడు ఉరిమిందిరో
నింగిలోని ఆ చుక్కలాగ – పొడిచిందా నా కోడి కూసిందిరో
ఆ. తొలి వలపు తొందరలు పందిరులేవేసి
అ. చేయి గలిపి చెరిసగమై చెలిమంతా చూసే
ఆ. వరసో అది వయసో బల్ బలేగుందిరో బల్ బలేగుందిరో                ॥అరెరెరెరె పావురాయి॥



**ప్రజారాజ్యం**          **సంగీతం : జె.వి.రాఘవులు**          **గానం : బాలు,సుశీల**

కో. ధింతక తక ధింతక తక తక ఓ ఓ ఓ...తకధిమి తకఝుణు ॥4॥
ప. ఆ. ఓ....ఓహో...ఓహో...          అ. ఓ...ఓహో...ఓహో...
అ. గోపాలుడొస్తే గోపెమ్మ నవ్వే రేపల్లె వీధుల్లో వయ్యారి చిందుల్లో
ఆ. గోపాలుడొస్తే గోపెమ్మ నవ్వే రేపల్లె వీధుల్లో...వయ్యారి చిందుల్లో
అ. మువ్వా మువ్వా ముద్దాడంగా ముద్దు ముద్దు పెళ్ళాడంగా
అందాలన్నీ అల్లాడంగా రావే..నీదే అల్లరి నాదే లాహరి                ఆ. గోపాలుడొస్తే॥
కో. ధింతక తక ధింతక తక తక ఓఓఓ...తకధిమి తకఝుణు ॥4॥
చ. అ. దాచిన హే..దాగని ఓహో...తియ్యని వలపులు
చక్కలిగిలిలో కౌగిలివలలో...ఇద్దరు కరగాలిలే
ఆ. దక్కిన అహహ...చిక్కని ఓహో...తీరిన వలపులో
ముద్దుల ముడిలో మెత్తని ముడుపే వెచ్చగ దొరకాలిలే
అ. కన్ను కన్ను మాటాడంగా మాటమాట మనసివ్వంగా
మనసు మనసు మనువాడంగా రావే... హే....మనపెళ్ళికి మదే పల్లకి
ఆ. గోపాలుడొస్తే                ఆ॥ గోపాలుడొస్తే
కో. ధింతక తక ధింతక తక తక ఓఓఓ...తకధిమి తకఝుణు ॥4॥
చ.ఆ. వచ్చిన అహహ..వయసులు ఓహోహో...ఇచ్చిన మనసులే
కలిసిన జతలో కమ్మని శృతులో మల్లెలు పాడాలిలే
అ. నచ్చిన సొగసులు ఓఓ...తెచ్చిన హేహే...వరసలే
వలపులు కలిపే వంతెన పడితే పంటలు పండాలిలే
ఆ. పాటేతీసి పైటేయంగ పైటేనేను జారేయంగా
పైటైనువ్వే వాటేయంగా రారా...హోహో....
ఇదే ఆశగా ఇదే పాటా...          అ.॥గోపాలుడొస్తే॥                ఆ ॥గోపాలుడొస్తే॥

**ఆత్మీయుడు**          **సంగీతం : జె.వి.రాఘవులు**          **గానం : సుశీల**

ప. సీమ నుంచి వచ్చావు చిట్టి గారె తింటావా ఆవురావురంటున్నావు అరకోడి తెమ్మంటావా
లేత సరుకుందిరో కూతకొచ్చిందిరో చిట్టింట పొట్టంటి చిన్నె నట్టింట కొట్టింది కన్ను
చిటుక్కు చిటుక్కు లటుక్కు నతుక్కు పోవాలిరో...                ॥సీమ॥
చ. రెమ్మలాంటి దాన్నిరో తుమ్మెదల్లే వాలిపో పువ్వులాంటి దాన్నిరో నవ్వులిచ్చి పుచ్చుకో
తేనె విందులే యిస్తా తేలి చిందులేయిస్తా
తీగనువ్వు వాయిస్తే రాగమల్లె రేగిపోతా ఊరేగిపోతా చెలరేగిపోతా...                ॥సీమ॥
చ. కొంటెచూపు చూడరో కోక చుట్టుకుంటాను పొడిముద్దులు చాలురో బొట్టు పెట్టుకుంటాను
మత్తులోన ముంచేస్తా మబ్బుమీద పక్కేస్తా సందెకాడ నువ్వొస్తే
సందమామ నీకిస్తా మురిపిస్తా మైమరపిస్తా...                ॥సీమ॥

**ఆలుమగలు**          **సంగీతం : టి.చలపతిరావు**          **గానం : బాలు,కోరస్**

ప. అ. ఎరక్కపోయి వచ్చాను ఇరుక్కుపోయాను ॥2॥ చక్కని చుక్క ల పక్కన
ఉక్కిరి బిక్కిరి అవుతున్నాను ఆహా అబ్బ అమ్మో అయ్యో                ॥ఎరక్కపోయి॥
చ. ఆ. ఒక్కరికోసం నే వచ్చాను – నా ఒక్కడికోసం హే మీరొచ్చారు
ఎందరో సుందరాంగులు అందరికీ అభివందనాలు
ఎవరే పల్లవి పాడినా తానతందానా, తాన తందానా...
అమ్మాయిలు, తాన తందానా తాన తందానా ॥2॥                ॥ఎరక్కపోయి॥
అ. దాసుడితప్పులు దండంతో సరి                కో. తాన తందానా తాన తందానా
కో. చేసిన తప్పులు చేయను హరిహరి                కో. తాన తందాన తాన తందాన ॥2॥॥ఎరక్కపోయి॥
చ. అ. మీ పైటలు రెపరెపలాడితే నా గుండెలు దడదడ మంటాయి
మీ గాజులు గలగలమంటే నా అడుగులు తడబడుతుంటాయి
నీ చూపులు చురుచురలాడితే నా ఎదలో మంటలు లేస్తాయి
మీరే ఆటలు ఆడినా డు డు డు బసవన్నా                కో. డు డూ డూ డూ బసవన్నా
అ. దాసుడి తప్పులు దండంతో సరి                కో. తానతందాన తాన తందాన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. చేసిన తప్పులు చేయను హరి హరి కో. తాన తందాన తాన తందాన॥2॥ఎరక్కపోయి॥
 చ. అ. అందరి మదిలో పందిరివేసే చందురుడమ్మా ఈ జతగాడు
కోరికలన్నీ గోపికలైతే కొంటెకృష్ణుడే హే ఇతగాడు
మాట ఒకరికి మనసు ఒకరి ఇచ్చే గడుసరి మొనగాడు
ఏయే మాయలు చేసినా అందగాడమ్మా అల్లరిగున్న ॥ఎరక్కపోయి॥

### శ్రీరామరక్ష   సంగీతం : టి.చలపతిరావు   గానం : సుశీల,బాలు

ప. ఆ. ప్రేమ పుట్టిందా పెరపెరలాడిందా రెపరెపలాడకు బుల్లోడా
అహ...పిచ్చి రేగిందా గోవిందా గోపాల గోవిందా.. అయ్యో గోపాల..గోవిందా
ఆ. అహ...తస్సదియ్యా కస్సుమంటూ కన్నుకొట్టావు బుస్సుమంటూ పడగెత్తి పైపైకొచ్చావు
వెనక్కి తిరిగి చూడగానే ఉలిక్కిపడ్డావు జావకారి నీరై ఏరై జారుకున్నావు
అ. అహ....ఇదిగో...ఏయ్
ఆ. గోపాలా....గోవిందా... అయ్యో : గోవిందా గోపాలా..
అ. ప్రేమ పుట్టిందా నీకూ పెరపెరలాడిందా రెపరెపలాడకు బుల్లెమ్మా
పిచ్చి రేగిందా గోవిందా గోపాలా...గోవిందా..
అ. అందమంతా ఆరబోసి చూడమన్నావు నన్నే చూడమన్నావు
చూడబోతే ఉన్నదంతా దాచుకున్నావు అంతా దాచుకున్నావు
ముట్టుకుంటే మొగ్గలాగా ముడుచుకు పోయావు
కొత్త చూపు చూసి నన్నే చిత్తు చేశావు గోవిందా...
అ. ఇంత చక్కని సోయగాలు ఎవ్వరికిస్తావు
ఆ. మంచివాడి జంటచూసి పంచిపెడతాను
అ. నేనేగా నీ జంట ఆ. అక్కడే ఉంది తంట
అ. ఇదిగో ...వొళ్ళు మండిందంటే ఆ. నీళ్ళు చల్లుకోమంటాను
అ. నిన్నెత్తుకుంటే ఆ. వొళ్ళు దగ్గర పెట్టుకోమంట
అ. అయితే నీ వొళ్ళు నా దగ్గరపెట్టుకొంటాను గట్టిగా వాటేసుకుంటాను
గుట్టుగా ముద్దెట్టుకుంటాను... ॥ప్రేమ॥

### జడగంటలు   సంగీతం : పుహళేంది   గానం : సుశీల

కో. డింగ్ డాంగ్ డింగ్ డాంగ్ ॥2॥
ప. చిగురాకుల్లో చిలకమ్మత్త పూరేకుల్లో తుమ్మెదమావా కన్నారా కొమరాకుల్లో గోరింకయ్యో
కొండా కోనల గోదారమ్మో విన్నారా పెళ్ళి నా పెళ్ళి పెళ్ళి పెళ్ళి పెళ్ళి ॥చిగురాకుల్లో॥
చ. వచ్చేది మాఘమాసం పంచమినాడే సుముహూర్తం ఈ కన్నె కళ్యాణానికి వన్నెచిన్నె మాకట్నం
నా పెళ్ళి పందిరి ఆకాశం చిరునవ్వు సిగలో పువ్వు దంపతులైతే ఆనందం
శ్రీరస్తు శుభమస్తంటూ చిలికేరమ్మ శ్రీగంధం
మీరంతా ముత్తయిదువులై రావాలంట పేరంటం ॥పెళ్ళి నా పెళ్ళి॥
ఎండలుకుట్టె కొండల్లారా కొండలనెక్కే చుక్కల్లారా విన్నారా
మాగాణుల్లో పంటల్లారా దేవుడి గుళ్ళో గంటల్లారా విన్నారా ॥2॥ ॥పెళ్ళి నా పెళ్ళి॥
చ. మగపెళ్ళి వారమంటూ మధుపర్కాలే తెస్తారా
మా ఇంట్లో పెళ్ళికి మీరు మంగళవాద్యం చేస్తారా
మా పెళ్ళి పండుగ నూరేళ్ళు నీలాల చుక్కను తెచ్చి బుగ్గచుక్క పెడతారా
పల్లకిలో మెడనేవంచి పెళ్ళికి వేడుక చూసారా ఏడేడు జన్మలదాకా ఎదగాలంట సంసారం॥పెళ్ళి॥
జతకట్టె జడగంటల్లారా గతులాడే సిరిమువ్వల్లారా విన్నారా
పల్లెల్లోన పడుచుల్లారా తొణికే కుంకుమ భరిణెల్లారా వస్తారా ॥2॥ ॥పెళ్ళి నా పెళ్ళి॥

### జడగంటలు   సంగీతం : పుహళేంది   గానం : బాలు,సుశీల

ప. ఆ. లాలలా...
అ. పున్నమిలాగా వచ్చిపొమ్మని జాబిల్లడిగింది పుష్కరమల్లే వచ్చిపొమ్మని గోదారడిగింది॥2
నువ్వు రావాలా..పూలు పూయాలా.. రావేలా? జడగంటలమ్మా రతనాలమ్మా జానకమ్మా॥పున్నమి॥
చ. ఆ. పాపికొండలా..పండువెన్నెలా.. పకపక నవ్వాలా
వెండిగిన్నెలో పాలబువ్వలా రెల్లే నవ్వాలా ॥2



అ. నీ మువ్వలు కవ్విస్తుంటే.. ఆ సవ్వడి సై అంటుంటే ॥2
సెలయేరమ్మా గోదారమ్మా చేతులు కలపాలా
చేతులు విడిచిన చెలిమిని తలచి కుంగిపోవాలా.. ॥పున్నమి॥
చ. అ. పల్లె పట్టునా పాలపిట్టలే శకునం పలకాలా...
గోవుపొదుగునా పాలవెల్లువే పొంగులు వారాలా ॥2
ఆ. జడగంటలు మనసిస్తుంటే గుడిగంటలు మంత్రిస్తుంటే ।72
నింగినేల కొంగులు రెండు ముడిపడి పోవాలా
అ. ముడివిడిపోయిన ముద్దులు తలచి కుంగిపోవాలా ॥పున్నమి॥

### రావణుడే రాముడైతే   సంగీతం : జి.కె.వెంకటేష్   గానం : సుశీల,బాలు

ప. రవివర్మకే అందని ఒకే ఒక అందనివో
రవిచూడని, పాడని, నవ్య నా దానివో ॥రవి వర్మకే॥
చ. ఏ రాగమో తీగదాటి ఒంటిగా నిలిచే ఏ యోగమో నన్నుదాటి జంటగా పిలిచే
ఏ మూగభావాలో అనురాగయోగాలై నీ పాటలే! పాడనీ ! ॥2॥ ॥రవి వర్మకే॥
చ. ఏ గగనమో కురుల జారి నీలిమైపోయె
ఏ ఉదయమో నుదుట చేరి కుంకుమైపోయె ఆ కావ్య కల్పనలే !
నీ దివ్య శిల్పాలై కదలాడనీ ! పాడనీ ! ॥రవి వర్మకే॥

### దారి తప్పిన మనిషి   సంగీతం : విజయభాస్కర్   గానం : జేసుదాసు,సుశీల

ప. ఊ అన్నా...ఆ అన్నా...ఉలికి ఉలికి పడతావెందుకు !
ఊ అన్నా.. ఆ అన్నా... ఉలికి ఉలికి పడతావెందుకు !
అన్నన్నా... ఎంతమాట.. మనసు దాచి రాగాలెందుకు ?
చ. ఉన్న తలపు వలపైనప్పుడు...కన్నె మనసు ఏమంటుంది ?
చిలిపి చిలిపి కులుకుల కన్నుల నిలిపి తోడు రమ్మంటుంది
కోరికలన్నీ కోయిలలైతే...కొత్త ఋతువు ఏమంటుంది ?
వయసంతా వసంతమై వలపు వీణ ఝుమ్మంటుంది
పిలుపో..తొలి వలపో...మరుపో... మై మరపో ॥ఊ అన్నా॥
చ. నిదురించిన తూరుపులో...నీవేలే పొద్దు పొడుపు
నిను కోరిన నా తలపులలో...నీకేలే ముద్దు ముడుపు
అన్నా...నే విన్నా.. ఔనన్నా..కాదన్నా
ఔనంటే నీతో వున్నా కాదన్నా నీలో ఉన్నా ॥ఊ అన్నా॥

### మగ మహారాజు   సంగీతం : కృష్ణ చక్ర   గానం : వాణీజయరాం

సా. సీతే రాముని కట్నం...
ప. సీతే రాముని కట్నం... ఆ సీతకు రాముడు దైవం...
అడవులనైనా.. అయోధ్యనైనా రామయ్యే సీతమ్మకి పేరంటం... ॥సీతే॥
చ. సీత అడిగిన వరమొకటే చిటికెడు పసుపు కుంకుమలే
రాముడు అడిగిన నిధి ఒకటే అది సీతమ్మ సన్నిధే...
ఏడు అడుగులు నడిచేది ఏడు జన్మల కలయికలే
పడతులకైనా పురుషులకైనా ఆ బంధం నూరేళ్ళ సౌభాగ్యం ॥సీతే॥
చ. ఆడజన్మకు వరమొకటే మనిషికి తల్లిగ జన్మనివ్వడం
పురుష జన్మకు విలువొకటే కాసుకు అమ్ముడు పోవడం ॥2
రామకథలుగా వెలసేది ప్రేమ ఋజువుగా నిలిచేది ఆనాడైనా
ఏనాడైనా సీతమ్మ రామయ్యల కళ్యాణం... ॥సీతే॥

### కంచుకవచం   సంగీతం : కృష్ణ చక్ర   గానం : బాలు, సుశీల

ప. అ. చిత్తడి చిత్తడివాన ఇది చినుకుల సందడివాన
ఆ. వత్తిడి వత్తిడిలో ఇది కురిసింది పరువాన
అ. వణుకుల వలపులతోటి ఆ. వానకు వయసుకు భేటి
అ. నీ వెచ్చని ఒళ్ళో వేసవిగుళ్ళో వేడిగా కాస్త చోటియ్

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ච. అ. ఎన్ని వంపులో మేని విరుపులో ఎంచి చూసుకోనా
ఆ. వన్నె చిన్నెల కన్నెసిగ్గులు వంచి కోసుకోవా
అ. చినుకు దీపమెట్టుకుంటు సిగ్గులన్ని చిదుముకుంటూ ॥2
ఆ. వానదేవుడి పూజచేసి వయసు హారతి ఇచ్చుకోవా
అ. నీ మెరిసినకళ్ళు తడిసిన ఒళ్ళు మెత్తగా హత్తుకోనా ॥చిత్తడి॥
చ. అ. వయసు వేడిని వానచినుకులు ఆర్పలేనివేళ వాన చినుకులే నిన్ను తాకితే ఆవిరైన వేళ
ఆ. జల్లులోనే జల్లుకుంటూ నన్ను నీలో దాచుకుంటూ ॥2
మబ్బు తల్లికి మంత్రమేసి ఒక్కతడుపే తడుపుకోనా
అ. నీ ఉరిమిన ఈడే తరిమినవేళ గుండెలో రాలిపోవా ॥చిత్తడి॥

## నేటి సిద్ధార్థ సంగీతం : లక్ష్మీకాంత్ ప్యారేలాల్ గానం : బాలు, జానకి

ప. అ. ఓసిమనసా నీకు తెలుసా మూగకనులా ఈ గుసగుస
ఎదలోయల్లోనా సాగింది కొత్త తాకిడి తనువంతా వేణువూదింది కన్నె ఊపిరి
ఈలావాదేవీ ఏనాటిది...ఓహో....హో...హో..
ఆ. ఓసి వయసా ఇంత అలుసా నీకు తగునా ఈ గుస గుసా
మరుమల్లెల్లోనా పుట్టింది కొత్త ఆవిరి మసకేసే ముందే సాగింది గుండె దోపిడి
ఈ గిల్లి కజ్జా ఏనాటిది...ఓహో హో హో.... అ. ॥ఓసి॥
చ. అ. నింగినేల వంగి పొంగి సయ్యాటాడే ఎందుకోసమో చూపులో సూర్యుడే పండిన సందెలో...
ఆ. కొండా కోనా వాగు వంక తుళ్ళిపాడే ఎంతమోహమో చేతిలో వీణలే పాడినా చిందులో...
అ. తొలిగా గిలిగిలిగా అలిగే వేళలో... ఆ. కసితుమ్మెదొచ్చి వాలింది గుమ్మతేనెకి
అ. సిరి తీగపాప ఊగేది తీగకాటుకే. ఆ. అహ ప్రేమో ఏమో ఈ లాహిరి..
అ. ॥ఓహో॥ ॥ఆ॥ఓసి॥
చ. ఆ. తుళ్ళి తుళ్ళి తూనీగాడే గోటిబిళ్ళ ఎందుకోసమో గాలిలో ఈలలా పూలలో తావిలా..
అ. మల్లెజాజి మందారాల పుప్పొళ్ళాడే ఏమి మాత్రమో కొమ్మలో కోయిలా రాగమే తీయగా
ఆ. ఒడిలో అలజడులే పెరిగే వేళలో అ. కనుపాపలాడుతుంటాయి కౌగిలింత్లో
ఆ. చిరునిద్దరైన పోవాలి కొత్త చింతల్లో
అ. ఈడొచ్చాక ఇంతేమరి ఆ. ఆహ హా మా అ. ॥ఓసి॥

## నేటి సిద్ధార్థ సంగీతం : లక్ష్మీకాంత్ప్యారేలాల్ గానం : రామకృష్ణ,సుశీల

కో. కొండల్లో భళా కోనల్లో భళా భాజాలాభళా...
ప. అ. గిరిలో లాహిరి విరికోన పందిరి ఆ. గుడిలో దేవత వనదుర్గ వాసిని
అ. జతగా జాణనే మనువాడే సందడి అ. ఒకసారే వచ్చేను పల్లకి
ఆ. వడిచేరే వయ్యారి జంటకి అ. ॥గిరిలో॥ ఆ ॥గుడిలో॥
కో. కొండల్లో భళా...
చ. అ. పడుచుల పాటలే పనసల తేనెలై నడుమున ఊగిన గమకపు వీణలై
ఆ. మగసిరి నవ్వులే గుడిసెకు దివ్వెలై ఇద్దరి చిందుకే సిరి సిరిమువ్వలై
అ. ఈ కోనల్లో ఇంద్ర ధనస్సులు ॥2॥ కడకొంగున దాచిన ఈకన్నె సొగసులు
ఆ. చాలిస్తే మేలు కదా సందె వరసలు
కో. భంజారా భంజారా భళి భంజారా అ. గిరిలో॥ ఆ॥ గుడిలో ॥
కో. కొండల్లో భళా...
చ. ఆ. కలిసిన కన్నులే కౌగిట వెన్నెలై పొగలను పొంగిన పరువపు జున్నులై
అ. మరువపు మల్లెలే మాపటి ఆశలై అదిమిన మత్తులో అలిగిన ఊసులై
ఆ. మా గుండెల్లో సూర్యచంద్రులు ॥2॥ మాకంటికి రెప్పలు ఈ మంచి మనసులు
అ. మీరేగా వాల్మీకి శబరి గురుతులు
కో. భంజారా భంజారా భళి భంజారా అ. ॥గిరిలో॥ ఆ॥గుడిలో॥

## చిన్నికృష్ణుడు సంగీతం : ఆర్.డి.బర్మన్ గానం : బాలు,ఆశాభోంస్లే

ప. ఆ. జీవితం సప్త సాగరగీతం వెలుగు నీడల వేగం
సాగనీ పయనం కలా ఇలా కౌగిలించే చోటా ॥2॥



చ. అ. ఏది భువనం ఏది గగనం తారాతోరణం ఇల్‌షికాగో సిల్ సితారే స్వర్గ సోపానం
ఏది సత్యం ఏది స్వప్నం బిజీ మీజగతిలో ఏది నిజమో ఏది మాయో తెలియని లోకము
అ. బ్రహ్మమానస గీతం మనిషి గీసిన చిత్రం చేతనాత్మక శిల్పం మతి కృతి పల్లవించేచోట ॥2॥జీవితం
చ.ఆ. లిబర్టీ శిల్పశిలలో స్వేచ్ఛా జ్యోతులూ..ఐక్యరాజ్య సమితిలోన కలిసే జాతులు...
ఆకసాన సాగిపోయే అంతరిక్షాలు ఏ మియామిబీచ్ కన్నా ప్రేమ సామ్రాజ్యము
అ. సృష్టికే ఇది అందం దృష్టికందని దృశ్యం
కన్నురాయని కావ్యం ఖుషి కృషి సంగమించిన చోట ॥జీవితం॥

## ఇది మా అశోక్‌గాడి లవ్‌స్టోరీ సంగీతం : ఆనంద్‌మిలింద్ గానం : ఉదిత్‌నారాయణ

ప. ఆ. నీకు మనసిస్తా నిన్ను పెనవేస్తా కన్నె వయసిస్తే నిన్ను పెనవేస్తా
చెలీ వస్తావా...చెలాయిస్తావా...ఓ ప్రియా నీదయా దిల్ దేదియా.. అ. ॥నీకు మనసిస్తా॥
చ. అ. నే ఆగలేకా నీ దారికాస్తా నా ప్రేమలేఖా నీపేర రాస్తా
ఆ. వేసంగి ఎండలో నానీడ నీజతా శీతంగి మంచులో నీతోడు కోరుతా.
అ. నీవుకి నేనుకి నాకీ కథ...
ఆ. నీకు మనసిస్తా అ. చెలీ వస్తావా॥ ఆ. ॥నీకు మనసిస్తా॥
చ. అ. కాలాలు దాటే కలలు పండిస్తా కన్నీరు మీదా పూల పడవేస్తా...
ఆ. పున్నాగపూలతో సన్నాయి పాడుతూ వెన్నెల తోటలో నారేయి పంచుతా
అ. జన్మకి ప్రేమకీ ఒక్కటే కథ ఆ. నీకు మనసిస్తా॥ ఆ॥చెలీ వస్తావా॥

## మౌనపోరాటం సంగీతం : ఎస్.జానకి గానం : జానకి

ప. ఏ బాపూ నేర్పనిదీ సత్యాగ్రహము ఇదే సతి ఆగ్రహము
ఇదే మౌనపోరాటం ఇదే మౌన పోరాటం ఏ కుంతీ ఏ ఇంతీ చేపట్టని ఉద్యమం
ఇది అభినవ భారతాన శకుంతలా సమరం ఇదే మౌనపోరాటం
చ. బొమ్మలాగ ఆడుకొని అమ్మనుచేసి బ్రహ్మరాత చెరిపి ఈ కర్మను రాసి
అమాయకపు హృదయంలో ఆరని చిచ్చునుపెట్టి ఆ గంధపు చెట్టునే కట్టెలుగా కొట్టి
పచ్చని కుంకుమలతోనే వెచ్చని చితిపేర్చిన మగవాడిని పగవాడిని సాధించక తప్పదని
సాగుతున్న సంగ్రామం...ఇదే మౌనపోరాటం
చ. ఈ ధరిత్రిని పెకలిస్తే ఆ చరిత్ర కదిలిస్తే అమ్మలేని నాన్నలేని చరిత్రలెన్నో
ఆ చరిత్రకే మంగళహారతి ఈ ఆడది భూమి అనే గగనంలో పుట్టిన ఈ అరుంధతి

## ముత్యమంతముద్దు సంగీతం : హంసలేఖ గానం : బాలు

ప. ఓ అందమా తెలుగింటి దీపమా వెలుగంటి రూపమా
నేనంటే కోపమా నీ అందమే నాకు ఆలాపనా ఐలవ్‌యు ఐలవ్‌యు ఐలవ్‌యూ
చ. చిరునవ్వే చేమంతిగా వెదజల్లే హేమంతమా
మురిపం పెంచే బంధాలే ముడుపులు యిచ్చావు బాలా శృంగారమాలా
అరవిచ్చే అందాలతో మనసిచ్చే మందారమా కలలను పరచి హృదయాన్నే కలవరపరిచావు
భామా వ్రాశాడే బ్రహ్మ నీకోసమే తీపి ఆవేదన ఐలవ్‌యు ఐలవ్‌యూ ఐలవ్‌యూ ॥ఓ అందమా॥
చ. హరివిల్లు అందాలతో ఎదురొచ్చే ఆకాశమా తొలకరిజల్లయి గుండెలలో అలజడి పెంచావు
ప్రేమే నాకున్న ధీమా రవివర్మ చిత్రానివో నవహంపీశిల్పానివో
మదనుడువేసే బాణంలా మనసును గిచ్చావు గుమ్మా ఓ బాపూ బొమ్మా
ఈ గీతమే నీకు ఆరాధనా ఐలవ్‌యూ ఐలవ్‌యూ ఐలవ్‌యూ ॥ఓఅందమా॥

## ముత్యమంతముద్దు సంగీతం : హంసలేఖ గానం : బాలు, జానకి

ప. అ. ప్రేమలేఖ రాశా నీ కందివుంటదీ పూలుబాణమేశా ఎదకందివుంటదీ
ఆ. నీలివెన్నెల వేడెక్కుతున్నదీ పిల్లగాలికే పిచ్చెక్కుతున్నదీ
అ. మాఘమాసమా వేడెక్కుతున్నది మల్లెగాలికే వెర్రెక్కుతున్నది
వస్తేగిస్తే వలచీ వందనాలు చేసుకుంట
ఆ. హంసలేఖ పంపా నీ కందివుంటదీ పూలపక్కవేశా అది వేచివుంటదీ...
చ. అ. పాలసొగసు ఎక్కడుందో చెప్పనా అందమైన పొడుపుకథను విప్పనా
ఆ. కోడెగాడి మనసుతీరు చెప్పనా కొంగుచాటు కృష్ణకథలు విప్పనా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. సత్యభామ అలకలన్ని పులకరింతలు అన్నాడు 'ముక్కుతిమ్మన'
ఆ. మల్లెతోట కోటలన్ని రాసలీలలు అన్నాడు భక్తపోతన
అ. వలచి వస్తినే వసంత మాడవే
ఆ. సరసమాడినా క్షమించలేనురా ॥వలచి॥
అ. కృష్ణా గోదారుల్లో ఏది బెస్టు చెప్పమంటా ॥హంస॥
చ. ఆ. మాఘమాస వేళలెంత వెచ్చనా మంచివాడవైతే నిన్ను మెచ్చనా
అ. పంటకెదుగుతున్న పైరు పచ్చనా పైటకొంగు జారకుండ నిల్చునా
ఆ. సినీకథలు చెప్పుటింక చాలులే చాలించు నీ కథాకళి
అ. ఆడువారి మాటలకు అర్థాలె వేరులే అన్నాడు నాటి పింగళి
ఆ. అష్టపదులతో అలాగ కొట్టకు అ. ఇష్టసఖివని ఇలాగ వస్తినే
ఆ. నుయ్యో గొయ్యో ఏదో అడ్డదారి చూసుకుంటా... ॥ప్రేమలేఖ॥

## ప్రేమయుద్ధం సంగీతం : హంసలేఖ గానం : బాలు,జానకి

ప. అ. స్వాతిముత్యపు జల్లులలో శ్రావణమేఘపు జావళిలో
నిండే దోసిలి పండే కౌగిలి మేనే అడిగెనులే నీతో రాతిరి గడిపే లాహిరి మేనే కడిగెనులే
ఆ. స్వాతిముత్యపు జల్లులో శ్రావణమేఘపు జావళిలో
నిండే దోసిలి పండే కౌగిలి నిన్నే అడిగెనులే మనతో రాతిరి గడిపే లాహిరి నన్నే అడిగెనులే
చ. అ. మబ్బేసిందమ్మ కబురే కసిగా తెలిపి తడిగా ఒడినె దులిపి జడివానేంచేస్తుంది జవరాలే తోడుంటే
ఆ. తడిపేసిందమ్మ తనువు తనువు కలిపి తనతో సగమే చెరిపి చలిగాలేస్తుంది చెలిగాడే తోడుంటే
అ. ఆ మెరుపులకే మెలితిరిగే సొగసులతో ఆ. ఈ ఉరుములకే ఉలికిపడే వయసులతో
అ. కురిసింది వానా తొలిగా పరువాన ॥స్వాతి॥
చ. మతిపోయిందమ్మ మనసు మనసు కలిసి అలలు కలలు తెలిపి జలపాతం నీవేలే అలగీతం నేనేలే
అ. కసిరేగిందమ్మ కలతో నిజమే కలిసి దివిని భువిని కలిపి సిరితారలు తెస్తాలే నీ విరులేచేస్తాలే
ఆ. ఈ చిటపటకే శృతికలిసే వలపులతో అ. ఈ తలపనలకే జతకలిసే తలపులతో
ఆ. కురిసెనులే వాన తొలిగా పరుమాన... ॥స్వాతి॥

## యుగంధర్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు

సాకీ. : పేదా గొప్పల కుస్తీరా ఇది పేరుకు మాత్రం బస్తీరా
డబ్బులునాస్తీ డాబులు జాస్తీ ॥2॥ జబర్దస్తికి చెయ్యర శాస్తీ
ప. జంతర్ మంతర్ నగరం బల్ వింతర దీవి వివరం
చ. ఆరేసు కెళ్ళినోడు పారేసుకొస్తాడు తాళి తాకట్టుపెట్టి తాగి మరి వస్తాడు
ఈ క్లబ్బుకెళ్ళినోడు పేకాడుకుంటాడు-పరువమ్ముకుంటాడు
పట్నంలో బ్రతుకంతా లాటరీ-ఇది పాపిస్టి ఫ్యాషన్ల ఫ్యాక్టరీ
ఏం కాలమో! ఏం ఖర్మమో! ఎటుపోతుందిరభాయి !
లోకం ఎటుపోతుందిర భాయీ! ॥జంతర్॥
చ. ఓ నమః రానివాడు ఓట్లు కొనుక్కుంటాడు ఎకరాన్ని అమ్మి ఎం.ఎల్.ఏ అవుతాడు
సినిమా ఛాన్సులకోసం పట్నంలో దిగుతారు పల్లెకు మరి పోలేరు బస్తీలో బ్రతుకంటే చావురా
చస్తే పట్టేందుకు నలగురైన కరువురా ఏం న్యాయమో ! ఓం ధర్మమో
ఎవరికి తెలుసుర భాయీ మర్మం ఎవరికి తెలుసుర భాయీ ॥జంతర్॥

## రాజ్‌కుమార్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు, జానకి

ప. అ. తొలిచూపు చెలిరాసినా శుభలేఖ పలుకేలేనిది ప్రియభాషా ॥2 ॥తొలిచూపు॥
కన్ను కన్ను నవకళ్యాణిలో రాగాలెన్నో పలికే అందాలెన్నో బిగికౌగిళ్ళలో రావాలని అలిగే
ఆ. మన్ మేరే ప్రాణ్ మన్ మన్‌కోతీరు ఏహోకాప్రేమ్‌కా కా
చ. అ. ప్రాణాలన్ని మరుబాణాలైదుగా చేసే ప్రేమకావ్యం ఆ. అబ్బా
తొలిపాట చెలికంకితం చెలినీడ నా జీవితం ఆరారు కాలాలకిది కామితం
ఆ. ముజ్‌రూప్ అ. ఆహా
ఆ. దిల్ మేదిలియా నజరా అ. ఆహా
ఆ. నవోదక్తా అరుదేనా దేనా ముజ్‌రూప్ దిల్ మే దినియా నజరానా ॥తొలిచూపు॥



చ. అ. బృందావన సుమగంధాలతో శృంగారాలనే వలచీ
శిల్పాలన్నీ లయనాట్యాలతో సౌందర్యాలే తలచీ
ఆ. శాంతి సమేరే పూలోంకి మేబిల్ లవర్ బజ్‌పే
అ. కార్తీకాల చెలి కల్హారాలలో వేస్తా ప్రేమహారం ఆ. సుప్రియా
ఆ. కుసుమించే చెలియవ్వయనం నామదికే నీరాజనం
ఏడేడు జన్మాలకిది శాశ్వతం... ॥తొలిచూపు॥

## ధర్మక్షేత్రం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. అరె ఇంకా జంకా జింకా పెంకితనంగా అదో వంకా సింగారంగా సిగ్గుపడంగా
ఆ. ఎలా ఇంకా కల్లోలంగా కన్నుపడంగా ఉపాయంగా ఊపేయంగా ఉన్నపళంగా
అ. సరె ఆ టావా సంతోషంగా సగం ఇస్తావా సావాసంగా
ఆ. సతాయిస్తావా అన్యాయంగా వలై వస్తావా అల్లేయంగా ॥అరె ఇంకా జంకా॥
చ. అ. బంగారం పిచ్చుక భాగోతం పెంచక నాభాగం పంచీయంగా
శృంగారం చిచ్చుగా కారం చూపించక బండారం బయటేయంగా
ఆ. బాగుందా కొద్దిగా బలవంతం పెట్టక బులపాటం చెలరేగంగా
పంతాల పచ్చిగా తొలిమేనే పెంచగా పొంగుల్లో పాలమారంగా
అ. మధించేస్తానే చెంగు అలా చిందేయంగా ఆ. ఇదే సందంటూ చేతబడి చాల్లే యింక
అ. మరీ స్వాతంత్రంగా మహా బాహాటంగా అలా జెండానే ఎగరేయంగా ॥అరె ఇంకా జంకా॥
చ. ఆ. ఏకాంతం సాక్షిగా ఏమాత్రం దాచక ఇస్తాగ నిక్షేపంగా
ఆసాంతం వెచ్చగా ఆశంతా తీర్చగా వస్తాగా ప్రత్యేకంగా
అ. ఆ మాత్రం ఓర్చుగా ఉండొద్దా ఓపిక ఆపొద్దే నిష్టూరంగా
చెప్పిందే చెప్పక వింటుందా దప్పిక చంపొద్దే చాదస్తంగా
ఆ. చమత్కారాలు కారాలు విడ్డూరంగా
అ. అలా వారాలు వర్జాలు వద్దే ఇంక
ఆ. మరే ఉంగా ఉంగా అనే గారాబంగా మోరా యిస్తావే మోహనరంగా ॥అరె ఇంకా జంకా॥

## ధర్మక్షేత్రం సంగీతం : ఇళయరాజా గానం : బాలు, జానకి

ప. అ. ఎన్నో రాత్రులొస్తాయి గాని రాదీ వెన్నెలమ్మ ఎన్నో ముద్దులిస్తారుగాని లేదీ వేడి చెమ్మ
ఆ. అన్నాడే చిన్నోడు అన్నిట్లో ఉన్నోడు ॥ఎన్నో రాత్రులొస్తాయి॥
చ. ఆ. ఎన్నిమోహాలు మోసీ ఎదను దాహాలు దాచా పెదవి కొరికే పెదవి కొరకే ఓ ఓ ఓ
అ. నేనిన్ని కాలాలు వేచా యిన్నిగాలాలు వేసా మనసు అడిగే మరులు సుడికే ఓ ఓ ఓ
ఆ. మంచం ఒకరితో అలిగినా మౌనం వలపులే చదివినా
అ. ప్రాయం సొగసులే వెదికినా సాయం వయసునే అడిగినా ఓ ఓ ఓ .... ॥ఎన్నో రాత్రులో॥
చ. ఆ. గట్టి వత్తిళ్ళకోసం గాలికౌగిళ్ళుతెచ్చా తొడిమ తెరిచే తొనల రుచికే ఓ ఓ ఓ
ఆ. నీగోటి గిచ్చుల్లుకోసం మొగ్గ చెక్కిళ్లు ఇచ్చా చిలిపి పనుల చెలిమి జతకే ఓ ఓ ఓ
అ. అంతే ఎరుగని కలయిక ఎంతో మధురమే బడలిక
ఆ. ఛీ పో బిడియమా సెలవికా రాకే పరువమే బరువిక ॥ఎన్నో రాత్రులొస్తాయి॥

## ధర్మక్షేత్రం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. ఆ. ముద్దుతో శృంగార బీటుకొట్టగానే చీరలో మూరలో చిటపట
అ. ఎంగిలే సంపెంగ రంగులేయగనే ఎందుకో ఏమిటో అలసట
ఆ. అంటుకున్న చీరలో అమ్మాయి సోకు కంటికందినప్పుడే కసుక్కుమంటూ ॥అ॥ ఎంగిలే సంపెంగ॥
చ. ఆ. ముత్యాలవాన మూగదైన ముద్దింత రేగెను తాళం
అ. రత్నాలవాన రాతిరైన తళ్ళోన దాగేను దీపం
ఆ. ఎక్కడో ఏమిటో ఏదో తొక్కిడే సాగింది నాలో
అ. ఉందిలే ఊపులో ఎంతో పాదమే జారితే నాతో
ఆ. ఆషాడమాసమా అందాల మోసమా అబ్బాయికోసమే మబ్బుబిళ్ళ జారిపోయే ॥ఎంగిలే సంపెంగ॥
చ. అ. ఆకాశగంగ అందుకున్నా తీరేది కాదంట తాపం
ఆ. పాతాళగంగ తోడుకున్నా ఒడ్డుంటునా నా ప్రాయం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. ఉక్కిరిబిక్కిరై నాలో కొక్కొరొకో అన్నాది ప్రాణం
ఆ. ఒంపులై సొంపులై నాలో తుంపరైపోయాయి పాపం
అ. ఆ తుంగభద్రలా ఈ వంశధారలా పెన్నేటి పొంగులా తుళ్ళిపడ్డదమ్మ ఒళ్ళు ఆ॥ఎంగిలే॥

**రుద్రనేత్ర** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. ఖజురహాలో కసిప్రేమ ఆ. అందరహోనీ తొలిప్రేమ
అ. కమ్మని మొగ్గా అమ్మడి బుగ్గా కసాటా ఆ. చిక్కని ముద్దు చెక్కెరతింటె సపోట
అ. చుక్కలవేళ కిక్కురుమంటె గలాట ఆ. పూపొదరింట నీ యెదనుంట పదంటా
చ. ఆ. చిరంజీవ అంటూ నిన్నే పెదాలంటగా సుఖీభవా అంటూ నీతో జతేకోరగా
అ. నీలేత అందాలు నన్నంటుకున్నవేళ కౌగిళ్ళతో థాంక్సు చెప్పెయ్యనా
ఆ. నీ బాహుబంధాలు నన్నల్లుకొన్నవేళ నా లిప్స్‌తో చిప్స్ ఇచ్చెయ్యనా
అ. పుట్టిందేనేను నీ కోసం ఆ. పూచింది పువ్వు నీకోసం
అ. శిల్పాలెన్నో ఉయ్యాలలూగే నీ రూపం ఆ. మన్మథ నేత్ర నీకే ఇస్తా ఒయ్యారాలు॥ఖజురహో॥
చ.అ. వసంతాల పూలగాలి ఎదేమీటగా అజంతాల రేఖలెన్నో ఒడేచేరగా
ఆ. అక్షింతలే చల్లె ఆకాశ తారలమ్మ నా చేత గోరింట ముద్దెట్టుకో
అ. నా కంటిలో దూరె నీచాటు జాబిలిమ్మ నీలుక్కుతో దాన్ని జోకొట్టుకో
ఆ. ఇచ్చావా ప్రేమతాంబూలం – అ. తెచ్చాగా కొత్త శృంగారం
ఆ. దాహాలెన్నో మేఘాలయ్యే ఆషాఢం అ. కన్నులోనే వెన్నెల్లాగే కార్తీకాల ॥ఖజురహో॥

**రుద్రనేత్ర** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు, జానకి**

ప. అ. **L** అంటే **O** అంటే **V** అంటే **E** అంటే లవ్వు లవ్వు లవ్వులే
ఆ. **K** అంటే **I** అంటే **S** అంటే **S** అంటే కిస్సు కిస్సు కిస్సులే
అ. నువ్వంటే నేనంటే ఓ జంటే ఆ. నీవెంటే నేనుంటా మోజంటే
ఆ. వద్దన్నా ముద్దంట వలపుంటే అ. సయ్యంటే చెయ్యంటి సయ్యాటే
చ. అ. వస్తే రమ్మంట వయసే తెమ్మంట వాలు పొద్దులపూట
ఆ. నేనే సందెంట నీవే పొద్దంట యేలనీ తొలిపూట
అ. గుట్టే నాదంట గురిలోవుందంట ఆడనా చెలివేట
ఆ. గువ్వే నేనంట గుబులే నాదంట గూటికే రమ్మంటా
అ. ఈ జోరులో 2 చలాకి అందాలు ముద్దాడితే ముచ్చట
ఆ. జోహారనీ పెదాల యెంగిళ్ళు అందించనా యిచ్చట
అ. కౌగిలింతకే ఆ. ఇన్నితాపాలు పెరగంగ
అ. గట్టి తాకిడే ఆ. ఏదో సాగింది లెమ్మంట
అ. ఆమాటె నువ్వంటె నేవింటే కొట్టిందిలేగంట ॥**L**అంటే॥
చ. ఆ. సోకేనాదంట సొత్తే నీదంట దోచుకోమరి వాటా
అ. పువ్వేనువ్వంట తొడిమే నేనంట తుంచనా చెలికాటా
ఆ. నేనే నీ వెంట నీవే నా వెంట ఏకమై పదమంట
ఆ. నీతోనే నేనుంటె మోతేమోతంట చేరుకో పొదరింట
అ. ఈ ఊపులో 2 గులాబి గుప్పెళ్ళు విప్పెయ్యనా యిచ్చట
ఆ. ఈ కైపులోవరించి వచ్చి నిను మురిపిఇంచెయ్యనా అచ్చట
ఆ. చుక్కలాడితే అ. ఒకటయ్యేదే ప్రేమంట
ఆ. గుట్టు చప్పుడు ఆ. గుండె లాగింది రమ్మంట
ఆ. ఆమాటే నువ్వంటె నేవింటె కొట్టిందిలేగంట

**సాగర సంగమం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు, శైలజ**

ప. గా.....సా...నీ...గమగస.....మగస....గసనీ....సా
అనిదమగ దమగ మగ సరిపా గమగా గమగా
మాగామదామ గనీదనీ వేదం అణువణువున నాదం
నా పంచప్రాణాల నాట్యవినోదం నాలోరేగే ఎన్నో హంసానందిరాగాలై ॥వేదం॥



చ. సాగర సంగమమే ఒక యోగం
నిరిసని దమగా దగమ గరిదనీ మదనిసరీ దమగనిరీ
సాగర సంగమమే ఒక యోగం క్షారజలధులే క్షీరములాయె
ఆ మధనం ఒక అమృత గీతం జీవితమే చిరనర్తనమాయె
పదములు తామే పెదవులు కాగా గుండియలే అందియలై మ్రోగా ॥వేదం॥
ఆ. ఆ...ఆ...ఆ...మాతృదేవోభవా పితృదేవోభవా...ఆచార్యదేవోభవా..అతిథి దేవోభవా...
ఎదురాయె గురువైన దైవం ఆ. మొదలాయె మంజీరనాదం
గురుతాయె కుదురైన నాట్యం గురుదక్షిణైపోయె జీవం
అ. నటరాజపాదాల తలవాల్చనా నయనాభిషేకాల తరియించనా ॥2॥
సుగమము రసమయ నిగమము భరతముగాదా ॥వేదం॥
అ. జయంతితే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి తేషాం యశఃకాయే జరామరణ జం భయం ॥2

**సాగర సంగమం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,శైలజ**

ప. వే...వేలా గోపెమ్మలా మువ్వా గోపాలుడే
మా ముద్దు గోవిందుడే మువ్వా గోపాలుడే మా ముద్దు గోవిందుడే
అహ అన్నుల మిన్నుల వన్నెల చిన్నెల వేణువులూదాడే మది వెన్నెలు దోచాడే
అ. వే....వేలా గోపెమ్మలా మువ్వ గోపాలుడే మా ముద్దు గోవిందుడే
చ. మన్ను తిన్న చిన్నవాడే నిన్నుకన్న వన్నెకాడే ॥2
ఆ. కన్నతోడు లేనివాడే కన్నెతోడు వున్నవాడే
మోహనాల వేణువూదే మోహనాంగుడితడేనే ॥2
అ. ఆ...చీరలన్ని దోచి దేహచింతలన్ని తీర్చినాడే
పోతన్న కైతలన్ని, పోతపోసుకున్నాడే మా మువ్వగోపాలుడే ముద్దుగోవిందుడే ॥వే వేల॥
చ. ఆ. వేయి పేరులున్నవాడే వేలతీరులున్నవాడే ॥2
ఆ. రాసలీలలాడినాడే రాయభారమేగినాడే గీతార్థసారమిచ్చి గీతలెన్నో మార్చేనే
ఆ. ఆ...నీలమై నిఖిలమై కాలమై నిలిచాడే వరదయ్య పదాల వరదలై పొందాడే ॥మా మువ్వా॥

**సాగర సంగమం** **సంగీతం : ఇళయరాజా** **గానం : జానకి**

ఓం ....ఓం....ఓం... ఓం నమశ్శివాయ ॥ఓం॥
చంద్రకళాధర సహృదయా ॥చంద్ర॥
సాంద్రకాళాపూర్ణోదయ లయ నిలయా ఓం ఓం ఓం ॥ఓం నమశ్శివాయ॥
పంచ భూతములు ముఖపంచకమై ఆరు ఋతువులు ఆహార్యములై ॥2
ప్రకృతి పార్వతి నీతో నడచిన ఏడు అడుగులే స్వరసప్తకమై
సా గ మా దా ని సా గ గా మ దాని సా గా మ
గ గ గ ...స స స ..నీ గా.. మ ద స ని ద మ గ స
నీ ద్రుక్కులే అటు అష్టదిక్కులై నీ వాక్కులే నవరసమ్ములై
తాపసమందారా...ఆ...నీ మౌనమే
దశోపనిషత్తులై ఇలవెలయా ఓం ...ఓం...ఓం... ॥ఓం నమశ్శివాయ॥
త్రికాలములు నీ నేత్రత్రయమై చతుర్వేదములు ప్రాకారములై
గజముఖ షణ్ముఖ ప్రమదాధులు నీ సంకల్పానికి రుత్విజవరులై
అద్వైతమే నీ ఆది యోగమై నీ లయలే ఈ కాలగమనమై
కైలాస గిరివాస నీ గానమే – జంత్ర గాత్రములు శృతి కలయా ఓం ఓం ఓం॥ఓం నమశ్శివాయ॥

**సాగర సంగమం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు**

ప. తకిట తథిమి తకిట తథిమి తందాన హృదయలయల జతుల గతుల తిల్లానా ॥తకిట॥
తడబడు అడుగుల తప్పని తాళానా తడిసిన పెదవుల రేగిన రాగానా ॥తడబడు॥
శృతిని లయని ఒకటి చేసి ॥తకిట తథిమి॥
చ. నరుడి బ్రతుకు నటన ఈశ్వరుడి తలపు ఘటన
ఆ రెండి నట్టనడుమ నీకెందుకింత తపన ॥నరుడి॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తెలుసా మనసా నీకిది తెలిసీ అలుసా తెలిసీ తెలియని ఆశల వయసీ వరసా ॥తెలుసా॥
ఏటిలోని అలలవంటి కంటిలోన కలలు కదిపి గుండియలను అందియలుగచేసి ॥తకిట॥
చ. పలుకు రాగమధురం నీ బ్రతకు నాట్యశిఖరం సప్తగిరులుగా వెలిసే సుస్వరాల గోపురం ॥పలుకు॥
అలరులు కురియగ ఆడెనదే అలకల కులుకుల అలమేల్మంగా ॥అలరులు॥
అన్న అన్నమయ్య మాట అచ్చ తేనె తెనుగుపాట పల్లవించు పదకవితలుపాడీ.. ॥తకిట తథిమి॥

## సాగర సంగమం — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, శైలజ

అ. వాగర్థా వివసంపృక్తవౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితిరౌ వందే పార్వతీ పరమేశ్వరా
వందే పార్వతీ పరమేశ్వరౌ
ప. నాదవినోద నాట్యవిలాసము పరమ సుఖము పరము
అభినయ వేదము సభకనువాదము సలుపు పరము పదము భావములో ఆ : ఆ...
అ. భంగిమలో ఆ. ఆ...
గానములో ఆ...
గమకములో ఆ... ॥భావములో॥
ఆంగికమేతప మీగతి సేయగా ॥నా వినోదము॥
ఆ. అభినయవేదము సభకనువాదము పలుకు పరము పదము భావములో
అ. రిరిమగరిరి మదనిస రిసనిద మగమాగ గగామ రిసస
ఆ. కైలాసాన కార్తీకాన శివరూపం ప్రమిదేలే లేని ప్రమధాలోక హిమదీపం ॥2
అ. సరసన నటనం ఆ : దనిసరిసరిసరి
అ. జతియుత గమనం ఆ : సరిదనిస
నవరస నటనం జతియుత గమనం
ఇ. హిమగిరి చరణం సురమది పయనం భరతమైన నాట్యం బ్రతుకు నిత్యనృత్యం
తపనుని కిరణం తామన హరణం శివుని నయన త్రయలాస్యం
ఆ. ధిరణ ధిరణ నన అ. తకిట తకిటధిమి ॥2॥ లాస్యం
అ. నమక చమక సహజం ఆ. చం
నటప్రాకృతీ పాదజం జం
నర్తనమే శివకవచం చం
నటరాజ పాద సుమరజం ధిరనన ధిరనన ॥2॥ ధిర ధిర ధిర ధిర ॥నాద॥
ఆ. నన నననననన
అ. ఝుమకు ఝుమకు జింజిన జింజిన ఝుమకు ఝుమకు జిన్న జిన్న జిన్న
కిన్నెరసాని వచ్చిందమ్మ వెన్నెల పైటేసి
అ. కిన్నెరసాని వచ్చిందమ్మ వెన్నెల పైటేసి విశ్వనాథ పలుకై అది విరుల తేనెచినుకై
కూనమ్మ కులుకై అది కూచిపూడి నడకై కిన్నెరసాని ఆ. కిన్నెర॥
అ. పచ్చని చేల పావడగట్టి కొండమల్లెలే కొప్పునబెట్టి
వచ్చే దొరసాని మా వన్నెల కిన్నెరసాని ॥2॥ ॥కిన్నెర॥

## సాగర సంగమం — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, జానకి

ప. ఆ. మౌనమేలనోయి ఈ మరుపురానిరేయి ఎదలో వెన్నెలా వెలిగే కన్నులా తారాడే హాయిలో
ఇక మౌనమేలనోయి ఈ మరపురానిరేయి
చ. అ. పలికే పెదవి వణికింది ఎందుకో వణికే పెదవి వెనకాల ఏమిటో ॥2॥
ఆ. కలిపే మనసులా విరిసే వయసులా ॥2 అ. నీలి నీలి ఊసులు లేతగాలి బాసలు
ఆ. ఏమేమి అడిగినా ॥మౌనమేలనోయి॥
చ. ఆ. హిమమే కురిసే చందమామ కౌగిటా సుమమే విరిసే వెన్నెలమ్మ వాకిట ॥2॥
అ. ఇది ఏడడుగులా వలపూ మడుగులా ॥2॥
ఆ. కన్నెయీడు ఉలుకులు కంటిపాప కబురులు అ. ఎంతెంత తెలిసినా ॥మౌనమేలనోయి॥

## ప్రేమించు పెళ్లాడు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, జానకి

ప. అ. ఈ చైత్రవీణ ఝుం ఝుమ్మని జతగా నా ఎదలో తుమ్మెదలా చేసే ప్రేమాలాపన ॥2॥
ఆ. ॥ఈ చైత్రవీణ॥



చ. అ. విడిపోలేని విరితీవెలలో ఉరులే మరులైపోతుంటే
ఆ. ఎడబాటేది ఎదలోతులలో అదిమే వలపే పుడుతుంటే
అ. తనువు తనువు తరువు తరువై పుప్పొడిముద్దే పెడుతుంటే
అ. పూలేగంధం పూస్తుంటే
అ. తొలిగా నాచెలితో కౌగిలిలో సాగే ప్రేమారాధననే ॥ఈచైత్రవీణ॥
చ. ఆ. గళమే పాడే వలపు ఇలనే వలచి పిలిచే నా గీతం
అ. నదులై సాగే రుతుశోబలనే అభిషేకించే మకరందం
ఆ. గగనం భువనం కలిసే సొగసే సంధ్యారాగం అవుతుంటే ॥2
అ. లయలే ప్రియమైపోతుంటే
అ. వనమే యవ్వనమై జీవనమై సాగే రాగాలాపన ॥ఈచైత్రవీణ॥

## ప్రేమించు-పెళ్లాడు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, జానకి

ప. అ. నిరంతరమూ వసంతములే మందారముల మరందములే
స్వరాలు సుమాలుగ పూసి పదాలు ఫలాలుగ పండే ॥నిరంతరమూ॥
చ. ఆ. హాయిగా పాటపాడే కోయిలే మాకు నేస్తం
ఆ. తేనెలో తానమాడే తుమ్మెదే మాకు చుట్టం
ఆ. నదులలో వీణమీటే తెమ్మెరే మాకు ప్రాణం
అ. అలలపై నాట్యమాడే వెన్నెలే వేణుగానం
ఆ. ఆకాశానికవి తారలో అ. ఆశకున్నవిరి దారులో
ఆ. ఈ సమయం ఉషోదయమై మా హృదయం జ్వలిస్తుంటే ॥నిరంతరమూ॥
చ. అ. అగ్నిపత్రాలు వ్రాసి గ్రీష్మమే సాగిపోయే
ఆ. మెరుపులేఖల్లు వ్రాసి మేఘమే మూగబోయే
అ. మంచుధాన్యాలు కొలిచి పౌష్యమే వెళ్ళిపోయే
ఆ. మాఘదాహాలలోనా అందమే అత్తరాయే
అ. మల్లెకొమ్మ చిరునవ్వులా ఆ. మనసులోని మరుదివ్వెలా
అ. ఈ సమయం రసోదయమై మా ప్రణయం ఫలిస్తుంటే ॥నిరంతరమూ॥

## ప్రేమించు-పెళ్లాడు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, శైలజ

ప. అ. వయ్యారి గోదారమ్మ ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం
కడలి ఒడిలో కలిసిపోతే కలవరం
ఆ. ఇన్ని కలయికలెందుకో కన్నెకలయిక కోరుకో
కలవరింతే కౌగిలింతై ॥వయ్యారి॥
చ. అ. నిజము నా స్వప్నం కలనో లేనో
అ. నీవు నా సత్యం ఔనో కానో
అ. ఊహ నీవే ఉసురు కారాదా మోహమల్లే ముసురుకోరాదా
నవ్వేటి నక్షత్రాలు మువ్వల్లే ముద్దాడంగా మువ్వగోపాలుని రాధికా
ఆ. ఆకాశవీణ రాగాలలోనా ఆలాపనై నే కరిగిపోనా ॥వయ్యారి॥
చ.ఆ. తాకితే తాపం కమలం భ్రమరం కో. క్కో క్కో
ఆ. సోకితే మైకం అధరం మధురం కో. కో....క్కో...
ఆ. ఆటవెలది..ఆడుతూరావె తేటగీతి.....తేలిపోనీవే
పున్నాగకోవెల్లోనా పూజారి దోసిళ్ళన్నీ యవ్వనాలకి కానుకా
ఆ. చుంబించుకున్న బింబాధరాల సూర్యోదయాలే పండేటివేళ ॥వయ్యారి॥

## ప్రేమించు-పెళ్లాడు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు, జానకి,బృందం

బృ. లలల....లలల....లలల....లలలల...
ప. అ. గోపెమ్మ చేతిలో గోరుముద్ద అ. ఊహూఁ
రాధమ్మచేతిలో వెన్నముద్ద... అ. ఊహూఁ
ముద్దు కావాలా అ. ఊహూఁ
ముద్ద కావాలా అ. ఆహా హాఁ..

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆవిందా ...ఈవిందా..నాముద్దు గోవిందా..
గోపెమ్మ చేతిలో గోరుముద్ద రాధమ్మ చేతిలో వెన్నముద్ద
చ. అ. రాగాలన్ని రాసలీలల.... ఆ. అలు...అరు...ఇణి...
రాగాలయిన రాధగోలలు... ఆ. అలు..అరు..ఇణి....
రాధా...ఆ....ఆ....ఆ...ఆఁ....
అ. రాధా బాధితుణ్ణిలే..ప్రేమారాధాతుణ్ణిలే..
ఆ. ఆ...ఆ...ఆ...జారుపైట లాగనేలరా... ఆ.. ఆ...ఆ...
ఆరుబైటలల్లరేలరా అ. ఆ...ఆ....
ఆ. ముద్దు బేరమాడకుండా ముద్దలింకా మింగవా... ॥గోపెమ్మ॥
చ. ఆ. ఆ...ఆ...ఊఁ...ఊఁ...ఊఁ...వెలిగించాలి...నవ్వు గువ్వలు..
అ. అలా అలా అహహహ వినిపించాలి..మల్లె నవ్వులు...
అ. ఇలా....ఇలా...ఇలా....
అ. రాధా..ఆ...ఆ..చూపేలేక శోభనం...మాటే తీపి లాంఛనం.
అ. ఆ......వాలు కళ్ళ ఉచ్చులేసినా... ఆ.ఆ...ఆ....ఆ....కౌగిలింత ఖైదు చేసినా..
ఆ. ఆ...ఆ...ఆ... ఆ. ముద్దుమాత్రమిచ్చుకుంటే ముద్దాయల్లే వుండనా॥గోపెమ్మ॥

**సితార** **సంగీతం : ఇళయరాజా** **గానం : జానకి**

ప. వెన్నెల్లో గోదారి అందం నదికన్నుల్లో కన్నీటిదీపం
అది నిరుపేద నా గుండెలో అది నిట్టూర్పు సుడిగుండమై నాలో సాగే మౌనగీతం..
చ. జీవితవాహిని అలలై ఊహకు ఊపిరివలలై
బంధనమైనది జీవితమే నిన్నటి చీకటిగదిలో
ఎడబాటే ఒకపాటై ఊహనింగిలో సుమవీణ మోగునా ॥వెన్నెల్లో॥
చ. యవ్వనాలు అదిమి అదిమి పువ్వులన్ని చిదిమి చిదిమి
వెన్నెలంతా ఏటిపాలు చేసుకొంటినే
ఆశలు కాల్చిన వేసవిలో ఆవేదనలో రేగి ఆలాపన సాగి
మదిలో కదిలే నదిలో వెల్లువలై పొంగారే మనసు వయసు కరిగి ॥వెన్నెల్లో॥

**సితార** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. కుక్కుక్కూ కుక్కుకూ కోకిల రావే ॥2॥ రాణివాసము నీకు ఎందుకు
రెక్కవిప్పకో చుక్కలందుకో కో కో కో ॥కుక్కుక్కూ॥
చ. అ. రంగులలోకం పిలిచేవేళ ఆ. కుకు కుకు
రాగం నీలో పలికేవేళ ఆ. కు కు కు
విరుల తెరలే తెరచిరావే ఆ. కుకు కు కు
బిడియం విడిచి నడచిరావే
నా పాటలతోటకు రావే ఈ పల్లవి పల్లకిలో ॥2॥
స్వరమై రావే విరిపొదల ఎదలకు ॥కుక్కుక్కూ॥
చ. ఆ. సూర్యుడు నిన్నే చూడాలంట చంద్రుడు నీతో ఆడాలంట
బురుజు బిరుజు విడిచిరావే గడప తలుపు దాటిరావే
నువ్వు ఏలే రాజ్యం ఉంది ఆ నాలుగు దిక్కులలో ॥2
లయగా రావే ప్రియ హృదయ జతులకు ॥కుక్కుక్కూ॥

**సితార** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా మైనా
కిలకిల నగవుల వలపులు చిలికిన ఓ మైనా మైనా
మిల మిల మెరిసిన తార, మిన్నుల విడిన సితార ॥మిలమిల॥
మధువుల పెదవుల మమతలు విరిసిన ఓ మైనా ఓ మైనా
కలలను పెంచకు కలతను దాచకు ఏమైనా ఓమైనా ॥జిలిబిలి॥
చ. అ. అడగనులే చిరునామా ఓ మైనా ఓ మైనా చిరునవ్వే పుట్టిల్లు నీకైనా నాకైనా
తారలకే సిగపువ్వా తారాడే సిరిమువ్వ ॥2॥



హరివిల్లు రంగుల్లో వర్ణాలే చిలికిన చిలకవు ఉలకవు పలకవు ఓమైనా ఏమైనా ॥జిలిబిలి॥
చ. ఆ. ఉరుములలో అలికిడిలా వినిపించే ఈ మైనా
మెరుపులలో నిలకడగా కనిపించే ఈ మైనా
ఎండలకే అల్లాడే వెన్నెలలో క్రీనీడ వినువీధి వీణల్లో రాగాలు
ఆశలముంగిట ఊహలముగ్గులు నిలిపేనా ఏమైనా ॥జిలిబిలి॥
ఆ. తొలకరి వయసుల మిణుగురు సొగసుల ఈమైనా ఈమైనా
అ. మిలమిల మెరిసిన తారా మిన్నుల విడిన సితారా
ఆ. గుడికే చేరని దీపం పడమటి సంధ్యారాగం
అ. మధువుల పెదవుల మమతలు విరిసన ఓమైనా ఓమైనా
ఆ. చుక్కలు అందక దిక్కుల దాగిన నేనేలే ఆమైనా ॥జిలిబిలి॥

**సితార** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,శైలజ,బృందం**

ప. అ. చమకు చమకు జింజిన జింజిన చమకు చమకు జిన్న జిన్న జిన్న
కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి...
కో. చమకు చమకు జింజిన జింజిన చమకు చమకు జిన్న జిన్న జిన్న
అ. కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి
విశ్వనాథ పలుకై...అది విరుల తేనె చినుకై..
కూనలమ్మ కులుకై..అది కూచిపూడి నడకై...
ఆ. పచ్చని చేలా.... బృ. నననన నన్న...
ఆ. పావడకట్టి బృ. నననన నన్న...
ఆ. పచ్చనిచేల....పావడకట్టి... కొండమల్లెలే కొప్పున పెట్టి....
వచ్చే దొరసాని...మా వన్నెల కిన్నెరసాని..
కిన్నెరసాని వచ్చిందమ్మా...వెన్నెలపైటేసి...
అ. కిన్నెరసాని వచ్చిందమ్మా...వెన్నెలపైటేసి....
చ. అ. ఎండలకన్నె సోకనిరాణి...పల్లెకురాణి..పల్లవపాణి..
కోటను విడిచి... పేటను విడిచి....॥2॥
ఆ. కనులగంగ పొంగేవేళ...నదిలా తానే సాగేవేళ...
రాగాల రాదారి పూదారి అవుతుంటే... ఆ రాగాల రాదారి పూదారి అవుతుంటే ॥కిన్నెర॥
చ. ఆ. మాగాణమ్మ...చీరలు నేసి..మలిసందెమ్మ....కుంకుమపూసె...
మువ్వల బొమ్మ...ముద్దుల గుమ్మ...॥2॥
అ. గడపదాటి నడిచేవేళ...అదుపే విడిచి ఎగిరేవేళ...
వయ్యారి అందాలు గోదారి చూస్తుంటే...
ఈ వయ్యారి అందాలు గోదారి చూస్తుంటే... ॥కిన్నెర॥

**సీతాకోకచిలుక** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,వాణీజయరాం**

ప. ఆ. అలలు కలలు ఎగసి ఎగసి అలసి సొలసిపోయె
పగలూ రేయీ ఒరిసే మెరిసే సంధ్యారాగంలో
ప్రాణం ప్రాణం కలిసీ విరిసే జీవనరాగంలో తగథోం తగథోం... ॥2॥
అ. నీ చిరునవ్వుల సిరిమువ్వల సవ్వడి వింటే
ఆ సందడి విని డెందము కిటికీలు తెరుచుకుంటే
నీ కిలుకుమనే కులుకులకే కలకి వెలన్నెల చిలికే
నీజడలో గులాబికని మల్లెలెర్రబడి అలిగే నువ్వు పట్టుచీర కడితే ఓ పుత్తడిబొమ్మా
ఆ కట్టుబడికి తరించేను పట్టుపురుగు జన్మ...నా పుత్తడిబొమ్మ ॥అలలు॥

**సీతాకోకచిలుక** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,వాణీజయరాం**

ప. ఆ. సాగరసంగమమే ప్రణవ సాగరసంగమమే
ఆ. జానకికన్నుల జలధితరంగం రాముని మదిలో విరహ సముద్రం
అ. చేతులు కలిపిన సేతుబంధనం ఆ సేతుహిమాచల ప్రణయకీర్తనం॥
అ. సాగరసంగమమే ప్రణయ సాగర సంగమమే కలలే అలలై ఎగసిన కడలికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కలలో ఇలలో దొరకని కలయిక॥
చ. ప. కన్యాకుమారి నీ పదములు నేనే కడలి కెరటమై కడిగినవేళ
సుమసుకుమారీ నీ చూపులకే తడబడి వరములు అడిగినవేళ
ఆ. అలిగిన నా పొల అలకలు నీలో పులకలు రేపి పువ్వులు విరిసిన
పున్నమిరాతిరి నవ్విన వేళ॥ అ. సాగరసంగమమే॥
చ. అ. భారత భారతి పదసన్నిధిలో కులమత సాగర సంగమశృతిలో
నా రతి నీవని వలపుల హారతి హృదయము ప్రమిదగ వెలిగిన వేళ
ఆ. పరువపు ఉరవడి పరువిడి నీ ఒడి కన్నుల నీరిడి కలిసిన మనసున
సందెలు కుంకుమ చిందినవేళ ॥సాగరసంగమమే॥

**సీతాకోకచిలుక సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. ఓం శతమానం భవతి శతాయుః పురుష శృతేంద్రియః
ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్టతీ
కో. ఆ...ఆ...ఆ...ఆ...ఆ...ఆ....
ప. ఆ. మాటే మంత్రమూ...మనసే బంధమూ...ఈ మమతే
ఈ సమతే...మంగళ వాద్యమూ ఇది కళ్యాణం కమనీయం జీవితం
అ. ఓ..మాటే మంత్రమూ మనసే బంధము ఈ మమతే ఈ సమతే మంగళ వాద్యమూ
ఇది కళ్యాణం కమనీయం జీవితం
ఆ. ఓ..మాటే మంత్రమూ అ. మనసే బంధమూ
కో. లాలా లాలల...లా లా లాలలాలాల లాలల లలలాలలలా....
చ. అ. నీవే నాలో...స్పందించినా...ఈ ప్రియలయలో శృతి కలిపే...ప్రాణమిదే
ఆ. నేనే నీవుగా...పూవూ తావిగా సంయోగాల..సంగీతాలు...విరిసే వేళలో ॥మాటే॥
కో. లాలా లాలల...లా లా లా లలాలలాలాల లాలల లలలాలలలా.
చ.ఆ. నేనే నీవై ప్రేమించినా ఈ అనురాగం పలికిందే పల్లవిదే
అ. ఎదలా కోవెలా ఎదుటే దేవతా వలపై వచ్చి వరమే ఇచ్చి కలిసే వేళలో ॥మాటేమంత్రమూ॥

**సీతాకోకచిలుక సంగీతం : ఇళయరాజా గానం : బాలు,వాణీజయరాం,కోరస్**

ప. కో. మిన్నేటి సూరీడు వచ్చెనమ్మాపల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మా
ఆ. అందమైన రంగవల్లులే ఎండలన్ని పూలజల్లులై ముద్దుకే పొద్దుపొడిచె ॥మిన్నేటి॥
అ. ఓ చుక్కా నవ్వనే వేగులచుక్కా నవ్వనే కంటి కోలాటాల జంట పేరంటాలా
ఆ. ఓ చుక్కా నవ్వవే నావకు చుక్కానవ్వవే పొందు ఆరాటాలా పొంగు పోరాటాలా
అ. మొగ్గ తుంచుకుంటే మొగమాటాలా బుగ్గదాచుకుంటే బులపాటాలా
ఆ. దప్పికంటె తీర్చటానికిన్ని తంటాలా... ॥మిన్నేటి॥
చ. అ. ఓ రామచిలకా చిక్కని ప్రేమ మొలకా గూడు ఏమందమ్మా ఈడు ఏమందమ్మా
ఆ. ఈడుకున్న గూడు నువ్వే గోరింక తోడుగుండి పోవె కంటినీరింక
అ. పువ్వునుంచి నవ్వునూ తుంచలేరులే యింక ॥మిన్నేటి॥

**ఆఖరిపోరాటం సంగీతం : ఇళయరాజా గానం : బాలు, లతామంగేష్కర్**

ప. ఆ. తెల్లచీరకు తకధిమి తపనలు రేగేనమ్మ సందె ఎన్నెల్లో
అ. సిరిమల్లె పూలకు సరిగమ ఘుమ ఘుమ తాకేనమ్మ జంట ముద్దుల్లో
ఆ. అవే తీయని సరాగాలుగా ఆ. ఇలా హాయిగా స్వరాలూదగా
ఆ. సన్నాయంటి వయ్యారంలో సాయంత్రాలే సంగీతాలై
అ. మల్లెపూలకు సరిగమ ఘుమ ఘుమ తాకేనమ్మా జంటముద్దుల్లో..
ఆ. నా తెల్లచీరకు తకధిమి తపనలు రేగెనమ్మ సందెవెన్నెలో
చ. ఆ. వైశాఖం తరుముతుంటె నీ ఒళ్ళొ ఒదుగుతున్నా
ఈ. ఆషాఢం ఉరుముతుంటె నీ మెరుపే చిదుముతున్నా
అ. కవ్వింతలవ్వాలి పువ్వింత కావాలి పండించుకోవాలి ఈ బంధమే
ఆ. నీ తోడు కావాలి నేతోడుకోవాలి నీనీడలోవున్న శృంగారమే
అ. జాబిల్లి సూరీడు ఆకాశంలో నిలచిన సొగసులా ॥తెల్ల॥



చ. ఆ. కార్తీకం కలిపివస్తే నీ పరువం అడుగుతున్నా
అ. హేమంతం కరుగుతుంటే నీ అందం కడుగుతున్నా
ఆ. ఆకాశదేశాన ఆ మేఘరాగాలు పలికాయి నా స్వప్న సంగీతమే
అ. ఈ చైత్రమాసాన చిరునవ్వుదీపాలు వెలిగాయి నీ కంట నాకోసమే
ఆ. గిలిగింతే గీతాలై సింగారానికి సిగ్గులు కలిపిన ॥తెల్ల॥

**ఆఖరి పోరాటం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. అ. స్వాతి చినుకు సందెవేళలో లేలేత వణకు అందగత్తెరో హాయ్ మబ్బే కన్నుగీటే...
అరె మత్తేపైట దాటే...చలే కొరుకుతుంటే...చెలే ఒదుగుతుంటే..భలేగుంది
పడుచు ముచ్చటా హాయ్..భలే కదా గాలి యిచ్చటా..
ఆ. స్వాతి చినుకు సందెవేళలో..లేలేత వలపు
అందగాడిలో హాయ్...ఈడే ఉరుముతుంటే.. నీడే తరుముతుంటే...సరాగాల తోటే...
స్వరాలల్లుకుంటే...పద అంది పడుచు పూపొద..ఇదేకదా చిలిపి ఆపద...
చ. అ. ఈగాలితో ఒకే చలి... ఈ దెబ్బతో ఆరే బలి...
ఆ. ఈ ప్రేమలో ఒకే గిలి...ఈ పొద్దుతో సరేసరి...
అ. ఈ తీగకే గాలాడక... ఆ. నా వీణలే అల్లాడగా...
ఆ. నరాలన్నీ వేడి పదాలెన్నో పాడ...
ఆ. వరాలిచ్చి పోరా...వరించానులేరా..
అ. సన్నని జల్లుల సాగినవేళా కురిసిన చల్లనిగాలులు ॥స్వాతి॥
చ. ఆ. ఈ వానలా కథేమిటో..నా వంటిలో సడెందుకో..
అ. నీ కంటిలో కసేమిటో... నాకంటికి తడెందుకో..
ఆ. తొలివానలా గిలిగింతలో అ. పెనవేసిన కవ్వింతలో
ఆ. ఏదోమాట నాతో పెదాలందు ఆడ... అ. శ్రుతే మించిపోయి లయే రేగిపోగా
ఆ. మబ్బుల చాటున ఎండలు సోకిన అల్లరివేళ మురిసిన ॥స్వాతి॥

**ఆఖరి పోరాటం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,చిత్ర**

ప. అ. అబ్బదీని సోకు సంపెంగ రేకు ఆ. అంటుకుంటె షాకు నన్నంటుకోకు
అ. అమ్మదీని చూపు మరుమల్లె రూపు ఆ. అమ్మ రాకురాకు నేనున్నవైపు
అ. లేగులాబి మొగ్గలాటి ఎర్రబుగ్గలందుకున్న ముద్దులన్ని మోతపుట్టే
ఆ. సిగ్గుపడ్డ పెదవిమీద మొగ్గవిచ్చుకున్న పూలు మోజులన్ని మాలలల్లే అ. అబ్బదీని॥అంటు॥
చ. అ. దోర అందాలు చూసాక నీలో దోచుకోకుంటె ఆగేదెలా
అ. కొమ్మ వంగాక కొంగొత్త పండు దాచినానేను దాగేదెలా
అ. సందెపొద్దింక సన్నగిల్లాక చిన్నగా గిల్లుకోనా
ఆ. చిమ్మచీకట్లే సిగ్గుపడ్డాక నిన్ను నేనల్లుకోనా
అ. ఒడ్డులేని ఏరు ఒడేలె భామా ఆ. అడ్డులేని ప్రేమా ఇదేనులే
అ. ముద్దుపెట్టగానే వళ్ళు జారిపోయే వెల్లువంటి ఈడు
మీద వళ్ళు వళ్ళు వంతెనేసి చాటుచూసి దాటుకుంటె తంటా.. ॥అబ్బదీని॥
చ. ఆ. ఎన్నిబాణాలు వేసావు నీవు తీపి గాయాలతో చెప్పనా
అ. ఎన్ని కోణాలు వున్నాయి నీలో కంటికే నోరు మూసెయ్యనా
ఆ. ఎంత తుళ్ళింత లేత వళ్ళంత కౌగిలే కప్పుకోనా....
అ. మెచ్చుకున్నంత ఇచ్చుకున్నంత లెక్కగా పుచ్చుకోనా....
ఆ. తెడ్డులేని నావ చలాకి ప్రేమా అ. సందుచూసి ఆడెయ్ సరాగమే
ఆ. బొట్టుపెట్టగానే కట్టు జారిపోయె వెన్నెలంటి సోకులన్ని
ఈలవేసి ఇవ్వబోతె ముందుగానే దోపిడైతే...టాటా ॥అబ్బదీని॥

**ఛాలెంజ్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. అ. ఇందువదన కుందరదన మందగమన మధురవచన
గగన జఘన సొగసు లలనవే ॥ఇందువదన॥
తొలివలపే తెలిపే చిలిపి సిగ్గేలనే చెలి చిగురు తొడిగి మరల మొగ్గేలనే

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఐ లవ్ యూ ఓ హారికా నీ ప్రేమకే జోహారికా ॥ఇందువదన॥
చ. అ. కవ్వించే కన్నులలో కాటేసే కలలెన్నో
పక పక నవ్వులతో పండిన వెన్నెలవై నన్నందుకో
ఆ. కసి కసి చూపులతో కొస కొస మెరుపులతో నన్నల్లుకో
ముకుళించే పెదవుల్లో మురిపాలు ఋతువుల్లో మధువంతా సగపాలు
సాహోరే భామా హోయ్ ॥ఇందువదన॥
చ. ఆ. మీనంలో మిసమిసలు మోసాలే చేస్తుంటే
బిగిసిన కౌగిలిలో సొగసరి మీగడలే దోచేసుకో...
రుస రుస వయసులతో ఎడదల దరువులతో ముద్దాడుకో
చలిపుట్టే పరువంలో ప్రణయాలు తొలిపొద్దు ఎండల్లో సరసాలు
జోహారే ప్రేమా హోయ్ ॥ఇందువదన॥

## ఛాలెంజ్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. ఓం శాంతి ఓం శాంతి వయ్యారి వాసంతి
నీ యీడులో వుంది వేగం నీతోడు నాకుంది భాగం
కో. చాంపుచక్కక చాం చాంపు చక్కకచాం
ఆ. ఓం శాంతి ఓం శాంతి నీవేలే పూబంతి
చ. అ. ఒంపు ఒంపునా హంసశిల్పమే చూశా కన్నేశా లేతనడకలో హంసగమనమే చూశా కాజేశా
కన్నెనడుమా కల్పన కవులుపాడే కావ్యమా కదలివచ్చే శిల్పమా కరిగిపోని స్వప్నమా
ఆ. నీ ఊహలో ఇలా ఉప్పొంగనా అలా
ఉయ్యాలూగే యవ్వనాల నవ్వులన్నీ నీవేకావా ॥ఓం శాంతి॥
చ. అ. నీలవేణిలో కృష్ణవేణినే చూశా ముడివేశా పడతికొంగునె కదలిపొంగులే చూశా చుట్టేశా
మేని విరుపా మెరుపులా బుగ్గవిరుపా వలపులా నీలికనులా పిలుపులా హద్దుల మైమరపులా
ఆ. నీ చూపుతో ఇలా వేశావు సంకెలా
ఇన్నాళ్ళ నుంచి వేచివున్నా వెన్నెలంతా నీదేకాదా ॥ఓం శాంతి॥

## ఛాలెంజ్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. సాయంకాలం సాగరతీరం నాచెలిఒళ్ళో చలిసంకెళ్ళో
రోజూ మోజుగ జల్సాచేయరా
విరజాజిపూల గంధమంటి అందమంతా నీదిరా
ఆ. సాయంకాలం సాగరతీరం వెచ్చనిఒళ్ళో వెన్నెలగుళ్ళో
తాజా మోజులే రోజు చూడరా
నడిరాతిరల్లె పగటిపూట రాసలీలలాడగా
చ. ఆ. కాపురమొస్తే కాదంటానా కౌగిలినీకే లేదంటానా ॥2॥
కవ్వించి నవ్వింది కసితీరా కరిగించి కథకాస్తా నడిపించనా
అ. మరుమల్లె మరువిచ్చుకునే వేళ కళ్ళు మరిగిచ్చుకునే వేళ
రానంటావా పొదరింటికి పూతకొచ్చి పొంగుతున్న పులకరింతవేళకి...
అ. ॥సాయంకాలం ॥ ఆ. ॥సాగరతీరం॥
చ. అ. సిగ్గనిచెప్పి పొమ్మంటానా చక్కరవిందే లేదంటానా ॥2॥
రేపంటు మాపంటు అంతటితో ఆపంటు తెల్లారిపోనిస్తానా
ఆ. చెలిగాలి మరిచంపి తినే వేళ జంటచలి పెంచుకునే వేళా ॥2॥
రమ్మంటావా సందిళ్ళకి ఒంటిగుండి చావలేని సలపరింత ఒంటికి... ॥సాయంకాలం॥

## ఇంద్రుడు చంద్రుడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. సంధ్యారాగపు సరిగమలో తొలికలయికలో
ఆ. సాయంకాలపు చలిచలి ఊహల పకపకలో ॥2॥
డోరేమి రాగాల జోరేమి దాసాగా నా ప్రేమ నీమీద శృతికలిపిన ॥సంధ్యారాగపు॥
చ. అ. చినుకు చినుకు నడుములో చింతలొలికిపడెనులే
కలువకనుల నడుముల అంససుడులు తిరిగెనే
ఆ. పెదవి పెదవి తడుపులో వలపుమధువు లొలికెలే



తనువు తనువు అదుపులో తమకమొకటి తెలిపెనే
అ. సంధ్యలో తారలాగ స్వప్నమైపోదుమా
ఆ. కన్నెలో సోయగాలు కంటిలోని రాగమా
అ. హంసలా హాయిగా ఆమని రేయిలా వాలిపో ఇలా... ॥సంధ్యారాగపు॥
చ. ఆ. ఎదుటపడిన బిడియమే చెమట నుదుట చిలికెనే
వణుకు తొణుకు వలువతో ఒడికి వయసు పెంచెనే
అ. వలపు పొదలకథలలో చిలిపిముడులు విడెనులే
మరుల విరుల పొదలలో మరుడిపురుడు జరిగెలే
ఆ. తేనెలే దోచుకెళ్ళే తుమ్మెదైపోకుమా అ. గాలికే గంధమిచ్చే కౌగిలింత దూరమా
ఆ. పాటల తోటలో పల్లవే ప్రేమగా పాడుకో ప్రియా ॥సంధ్యారాగపు॥

## ఒకరాధ ఇద్దరు కృష్ణులు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ఆ. అహా...ఆ... బృ. లలలా....
ప. ఆ. మధురమురళి...మృదయరవళి...అధరసుధల
యమున పొరలి..పొంగే...ఎదపొంగే...
ఈ బృందావిహారాలలోన నా అందాలు నీవేరా కన్నా....
అ. మధుర మురళి హృదయరవళి...ఎదలు కలుపు ప్రణయ కడలిసాగే...సుడిరేగే..
ఈ బృందా విహారాలలోన..ఎవరున్నారు రాధమ్మ కన్నా..
చ. ఆ. గోధూళి వేళల్లో...గోపెమ్మ కౌగిట్లో లేలేత వన్నెచిన్నె..దోచే వేళల్లో
అ. పున్నాగ తోటల్లో సన్నాయి సందిట్లో నాజుకులన్నీ నాకే దక్కే వేళల్లో
ఆ. పగలో అవతారం...రాత్రో శృంగారం ఎదలో తారంగం..శ్రీవారికి...
అ. రాగాలెన్నైనా వేణువు ఒకటేలే...రూపాలెన్నైనా హృదయం ఒకటేలే...
ఆ. నాదే నీ గీతము ఇక నీదే ఈ సరసాల సంగీతం ॥మధుర॥
చ. అ. హేమంత వేళల్లో లేమంచు పందిట్లోన నావీణ ఉయ్యాలూగే నీలో ఈనాడే
ఆ. కార్తిక వెన్నెల్లో ఏకాంత సీమల్లో ఆరాధనేదో సాగే..అన్నీ నీవాయే..
అ. ముద్దే మందారం...మనసే మకరందం సిగ్గే సింధూరం...శ్రీదేవికి
ఆ. అందాలెన్నైనా...అందే దొకటేలే...ఆరు ఋతువుల్లో ఆమని మనదేలే...
అ. ఆటే అనురాగమూ మనభాటే అందాల అనుబంధం ॥మధుర॥

## ఒకరాధ ఇద్దరు కృష్ణులు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. దానిమ్మ మొగ్గరో ఈ గుమ్మ బుగ్గరో చిలకలా ఓయ్ కొరకనా
ఆ. ఓయమ్మ సిగ్గురా ఒళ్ళంత అగ్గిరా దోరగా దొరకనా
అ. నాకన్ను కోరిందిపండు కౌగిళ్ళకే ఈడుపండు కాయా పండా నువ్వు
ఆ. గుమ్మాన గుమ్మళ్ళపండు నీముద్దుకే నోరుపండు చెండు దిండు అవుతూ ॥దానిమ్మ॥
చ. అ. పుడుతూ పైటవేశావా పుట్టినాక పైట ఆరుబైట వేసావా
పుడుతూ ఆటకొచ్చాను నైటుకాస్త ఆట ఆడి పీటవేస్తాను
ఆడే ఆట చూసి చెప్పే రేటుచూసి కన్నుగీటి వచ్చాను
ఆ. నీలో నీటుచూసి రేగె నాటుచూసి నేను కైపుకొచ్చాను
అ. ఎంత పొదుపో నీకు చీర తెలుపు ఆ. ఎంద దుడుకో నీ చేతినడుగు
అ. నాచెయ్యి పైటయ్యి రేపెయ్యి పక్కకి ॥దానిమ్మ॥
చ. అ. రాత్రి మేలుకుంటావా తెల్లవార్లు మజాలు చేసుకుంటావా
ఆ. పగలే ఇంటికొస్తావా వగలమారి పరువుతీసి వీధినేస్తావా
అ. తాడుపేడులేని ఈడు జోడు చూసి వేలం పాటకొచ్చాను
ఆ. వేళాపాళలేని వేలం వెర్రి చూసి తాళం నేను మార్చాను
అ. అర్ధరాత్రే నీకు ఆటవిడుపు ఆ. పొద్దుపొడుపే నీకు మేలుకొలుపు
అ. మాటలలో దాచేసిన పూటంతా గడపకు ॥దానిమ్మ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**అభిలాష** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది అందగత్తెలచూడ జాబిల్లి వచ్చింది
మబ్బు పట్టే కళ్ళు తబ్బిబ్బులయ్యే ఒళ్ళు ఎవ్వరికిస్తుందో ఏమవుతుందో
ఆ. సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది అందగాడికి తోడు చలిగాలి రమ్మంది
ఎల్లావయ్యే ఈడు ఏడెక్కిపోయేవాడు ఎన్నడు వస్తాడో ఏమిస్తాడో
చ. ఆ. కొండా కోనా జలకాలాడేవేళ కొమ్మారెమ్మ చీరకట్టేవేళ
అ. పిందె పండై చిలాకా కొట్టేవేళ పిల్లాపాప నిదరేపోయేవేళ
ఆ. కలలో కౌగిలి కన్నులు దాటాలా
అ. ఎదలే పొదరిళ్ళై వాకిలి తియ్యాల ఎదటే తుమ్మెద పాటా పూలబాట వెయ్యాల ॥సందెపొద్దులకాడ॥
చ. అ. మల్లెజాజి మత్తు జల్లేవేళ పిల్లగాలి జోల పాడేవేళ
ఆ. వానే వాగై వరదై పొంగేవేళ నేనే నీవై వలపై సాగవేళ
అ. కన్నులు కొడుతుంటే ఎన్నెల పుట్టాలా
ఆ. పుట్టిన ఎన్నెల్లో పుటకలు సాగాలా
అ. పగలే వెన్నెలగువ్వ చీకటి గువ్వలాడాలా ॥సందెపొద్దులకాడ॥

**అభిలాష** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. బంతీ చామంతి ముద్దాడుకున్నాయిలే ఆ. మల్లీ మందారం పెళ్ళాడుకున్నాయిలే
అ. నిద్దరనే సెలవడిగి ఇద్దరినీ కలవమని
ఆ. నిద్దరనే సెలవడిగి ఇద్దరినీ కలవమని ॥బంతీచామంతి॥
చ. అ. ప్రేమే వాగుల్లో మల్లెపూలల్లో తేలిపోదాములే ఆ.గాలివానల్లో మబ్బు జంటల్లే రేగిపోదాములే
అ. విసిరే కొత్తకోకా తెగ ముసురైపోతుంటే ఆ. ముసిరే వయసుల్లో మతి అసలే పోతుంటే
అ. వేడెక్కే గుండెల్లో తలదాచుకో ఆ. తాపాలలో వెన్ను తడి ఆర్చుకో
అ. ఆకాశమంటే ఎదలో జాబిల్లీ నీవే వెన్నెల్లు తేవే ॥బంతీ చామంతీ॥
చ. ఆ. పూత పెదవుల్లో పుట్టగోరింట బొట్టు పెట్టిందిలే అ.ఎర్ర ఎర్రంగ కుర్రబుగ్గల్లో సిగ్గు తీరిందిలే
ఆ. ఒదిగే మనసేదో ఇక ఒకటైపొమ్మంటే అ. ఎదిగే వలపంతా ఎదలొకటై రమ్మంటే
ఆ. కాలాలు కరిగించు కౌగిళ్ళలో అ. దీపాలు వెలిగించు నీ కళ్ళలో
ఆ. ఆ మాట వింటే కరిగే నా ప్రాణమంతా నీ సొంతమేలే ॥బంతీచామంతీ॥

**అభిలాష** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. యురేకా...సక్కామిక్కా..తర తతర తతరతా ॥2॥
నవ్వింది మల్లెచెండు...నవ్వింది గాళ్ ఫ్రెండు
దొరికెరా మజాగ ఛాన్సు...జరుపుకో భలే రొమాన్సు
యురేక సకమిక.. నీ ముద్దు తీరేదాకా॥ ॥నవ్వింది॥
యురేక సకమిక...సకమిక...సకమిక సకమిక సకమిక ॥
చ. ఆ. తాతరతాత..తాతరతాత...తాతర తాతర తాతా...
అ. లవ్వు సిగ్నల్ నాకివ్వగానే..నాటుకున్నాయ్ నా యవ్వనాలే..
ఆ నవ్వుతోనే నమిలెయ్యగానే...నాటుకున్నాయ్ నవ నందనాలే..
అహ..చూపల్లో నీ రూపం...కనురెప్పల్లో నీ తాళం...
కన్నుకొట్టి కమ్ముకుంటా..కాలమంత నమ్ముకుంటా..
రబబ...రబబ..రబబ...రబబ... కన్నె ఈడు జున్నులన్ని జుర్రుకుంటా.. ॥నవ్వింది॥
యురేక సకమిక...హా హా హా హా..॥
చ. ఆ. లాల్లలలల్లా...తరతరతా...తతర తర తరా...పపపప పపా...
అ. ఖస్సుమన్న ఓ కన్నెపిల్ల..ఓ యెస్సు అంటే ఓ కౌగిలింత
కిస్సులిచ్చి నే కౌగిలిస్తే...అరె తీరిపోయే నాకున్న చింత...
నేను పుట్టింది నీకోసం..ఈ జన్మంతా నీధ్యానం
ముద్దుపెట్టి మొక్కుకుంటా..మూడు ముళ్ళు వేసుకుంటా...
షబబబబ ...రిబబబ..షబబబబ...రిబబబ...



ఏడు జన్మలేలుకుంటా నేను జంటగా.. ॥నవ్వింది॥
యురేక సకమిక...నీ ముద్దు తీరేదాకా॥ యురేక సకమిక...హుర్రే ॥

**జగదేకవీరుడు-అతిలోకసుందరి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. అందాలలో అహో మహోదయం భూలోకమే నవోదయం
పువ్వూ నవ్వూ పులకించే గాలిలో నింగీ నేలా చుంబించే దారిలో
ఆనందాల దారే విహారమే
అ. అందాలలో అహో మహోదయం నా చూపుకే శుభోదయం
చ. ఆ. లతా లతా సరాగమాడే సుహాసినీ సుమాలతో
అ. వయస్సుతో వసంతమాడి వరించెలే స్వరాలతో
ఆ. మిలా మిలా హిమాలే జలా జలా ముత్యాలుగా
అ. తళా తళా గళాన తటిల్లతా హారాలుగా
ఆ. చేతులు తాకిన కొండలకే చలనము వచ్చెనులే
అ. ముందుకు సాగిన ముచ్చటలో మువ్వలు పలికెనులే
ఆ. ఒక స్వర్గం తలవంచి ఇల చేరే క్షణాలలో ॥అందాలలో॥
చ. ఆ. సరస్సులో శరత్తుకోసం తపస్సులే ఫలించగా
అ. సువర్ణికా సుగంధమేదో మనస్సునే హరించగా
ఆ. మరాళినై ఇలాగే మరీ మరీ నటించనా
అ. విహారినై ఇవాళే దివీ భువీ స్పృశించనా
ఆ. గ్రహములు పాడిన పల్లవికే జాబిలి ఊగెనులే
అ. కొమ్మలు తాకిన ఆమనికే కోయిల పుట్టెనులే
ఆ. ఒక సౌఖ్యం తనువంతా చెలరేగే క్షణాలలో ॥అందాలలో॥

**జగదేకవీరుడు-అతిలోకసుందరి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. అబ్బ నీ తీయని దెబ్బ ఎంత కమ్మగా ఉందిరోయబ్బా
అ. అమ్మ నీ నున్నని బుగ్గా ఎంత లేతగా ఉన్నదే మొగ్గా
అ. వయ్యారాల వెల్లువ వాటేస్తోంటే వారెవా
ఆ. పురుషుల్లోనా పుంగవా పులకింతొస్తే ఆగవా ॥అబ్బనీ॥అమ్మనీ॥
చ. అ. చిటపట నడుముల ఊపులో ఒక ఇరుసున వరసలు కలవగా
ఆ. ముసిరిన కసికసి వయసులో ఒక ఎదనస పదనిస కలువగా
అ. కాదంటూనే కలబడు అవి లేదంటూనే ముడిపడు
ఆ. ఏమంటున్నా మదనడు తెగ ప్రేమించాక వదలడు
అ. చూస్తా సొగసుకోస్తా వయసు నిలబడు కౌగిట ॥అబ్బనీ॥
చ. ఆ. అడగక అడిగినదేమిటో ఇక చిలిపిగ ముదిరిన కవితగా
అ. అది విని అదిమిన షోకులో పురి విడిచిన నెమలికి సవతిగా
ఆ. రెండున్నాయి పెదవులు అవి నేడవ్వాలి మధువులు
అ. రెండున్నాయి తనువుల అవి రేపవ్వాలి మనువులు
ఆ. వస్తా వలచిస్తా మనసు కుదిరిన ముచ్చట ॥అబ్బనీ॥

**జగదేకవీరుడు-అతిలోకసుందరి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. యమహో నీ యమ యమ అందం..చెలరేగింది ఎగాదిగా తాపం
ఆ. నమహో నీ ఝుమ ఝుమ వాటం...సుడిరేగింది ఎడాపెడా తాళం
అ. ఫోజుల్లో నేను యముడంతవాణ్ణి..మోజుల్లో నీకు మొగుడంటివాణ్ణి
ఆ. అల్లారు ముద్దుల్లో గాయం...విరబూసింది పువ్వంటి ప్రాయం ॥యమహో॥
చ. ఆ. నల్లని కాటుకపెట్టి, గాజులు పెట్టి, గజ్జకట్టి గుట్టుగా సెంటె కొట్టి, వడ్డాణాలే ఒంటికిపెట్టి
తెల్లనిచీరకట్టి మల్లెలు చుట్టి, కొప్పున పెట్టి పచ్చని పాదాలట్టి ఎర్రని బొట్టు పారాణెట్టి..
చీకటింట దీపామెట్టి.. చీకు చింత పక్కానెట్టి..
నిన్ను నాలో దాచీపెట్టి..నన్ను నీకు దోచీపెట్టి !!
అ. పెట్టుపోతా వద్దే చిట్టెంకీ... చెయ్యి పట్టిన్నాడే కూసే వల్లంకీ..

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పెట్టేది మూడేమూళ్ళమ్మి...నువ్వు పుట్టింది నాకోశమమ్మి!!
ఇక నీ సొగసు నా వయసు పేనుకునే ప్రేమలలో ||యమహో||
చ. అ. పట్టి మంచమేసి పెట్టి, పాలుపెట్టి, పండుబెట్టి..పక్కమీద పూలుగట్టి, పక్క పక్క వళ్ళు పెట్టి...
ఆకులో వక్కబెట్టి, సున్నాలెట్టి, చిలక చుట్టీ... ముద్దుగా నోట్లోబెట్టి, పరువాలన్ని పరుండబెట్టి..
చీరగుట్టు సారెబెట్టి సిగ్గులన్ని ఆరబెట్టీ...కళ్ళలోన ఒత్తులెట్టి..కౌగిలింత మాటుబెట్టీ !!
ఆ. ఒట్టే పెట్టి వచ్చేసాక మామా...నిన్ను ఒళ్ళో పెట్టి లాలించేదే ప్రేమ
పట్టెయ్యి సందె సీకట్లోన. ... నన్ను కట్టెయ్యి కౌగిలింతల్లోన !!
ఇక ఆ గొడవ ఈ చొరవ ఆగవులే అలజడిలో.. ||యమహో||

**చంటి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఎన్నెన్నో అందాలు ఏవేవో రాగాలు వేసే పూల బాణం పూసే గాలి గంధం
పొద్దేలేని ఆకాశం హద్దేలేని ఆనందం ||ఎన్నెన్నో||
చ. అ. సిరిగల చిలకలు ఇల దిగి నడుచుట న్యాయమా ధర్మమా
ఆ. తొలకరి మెరుపులు చిలికిన చినుకులు నింగిలో ఆగునా
అ. చలిమరగదులలో సుఖపడు బ్రతుకులు వేసవే కోరునా
ఆ. అలికిన గుడిసెల తలపుల మనసులు మేడలో దొరుకునా
అ. అందాల మేడల్లోనే అంటదు కాలికి మన్ను
ఆ. బంగారు పంటలు పండే మన్నుకు చాలదు మిన్ను
అ. నిరుపేదిల్లు పొదరిల్లు అ. ఇలలో వున్న హరివిల్లు ||ఎన్నెన్నో||
చ. ఆ. జలజల పదముల అలజడిన నదులకు వంతెనై పాడనా
అ. మిలమిల మెరిసిన తళతళతారలు నింగినే వీడునా
ఆ. చెరువుల కడుపున విరిసిన తామరతేనేలే పూయునా
అ. మిణుగురు పురుగుల మిడిమిడి వెలుగులు వెన్నెలే కాయునా
ఆ. ఆగాలి మేడల్లోన దీపంలా నే ఉన్నా అ. మాపల్లె సింగారాలు నీలోనే నే కన్నా
ఆ. గోదారమ్మ పరవళ్ళు అ. తెలుగింటమ్మ తిరునాళ్ళు

**చంటి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. ఓ ప్రేమా..నా ప్రేమా... దైవాలాడే జూదం దెయ్యం పాడే వేదం
ఓ ప్రేమా నా ప్రేమ ప్రేమిస్తే చావేనా దైవాలాడే జూదం దెయ్యంపాడే వేదం
రక్తంలోని సుడిగుండం రాయైపోయే నా హృదయం ||ఓ ప్రేమా||
చ. క్షణమొక యుగముగ గడిపిన బ్రతుకిది తెలుసుకో ప్రియతమా
చిరమనిసుఖమని కలయిక కలయని తలచుటే మధురమా
శృతులకు చితులకు ముగియని కథయిది కదలిరా ప్రణయమా
అడుగులు చెరిగిన రుధిరపు మడుగుల ఎరుపులే ప్రళయమా
జాలిపోయే కాలంచే జారిపోయే యోగం రగులుతున్న గాయం నేనడగలేను న్యాయం
కొలువౌతాను కన్నుల్లో గురుతుంటాను గుండెల్లో ||ఓ ప్రేమా||
చ. గిరులను విడిచిన నదులిక వెనకకు తిరుగునా జగమునా
కులమని కరుగని కులమని విలువలు ఎరుగునా మనసునా
గగనపు మెరుపుల నగలను తొడిగితే ఘనతలే పెరుగునా
ఉరుములు వినపడి ఉదయపు వెలుగులు అదురునా చెదురునా
పేదవాళ్ళప్రేమ కాటువేసే పాము స్వాగతాలు అనగా చావునైనా ప్రేమ
మానై నేను బ్రతికున్నా మనిషై నేను ఛస్తున్నా ||ఓ ప్రేమా||

**చంటి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు**

ప. పావురానికి పంజరానికి పెళ్ళిచేసే పాడులోకం
కాళరాత్రికి చందమామకి ముళ్ళుపెట్టె మూఢలోకం ||పావురానికి||
కొడిగట్టిన దీపాలే గుడి హారతులయ్యేనా..ఓ... ||పావురానికి||
చ. తానిచ్చు పాలల్లొ ప్రేమంత కలిపి సాకింది నా కన్నతల్లి
లాలించు పాటలో నీతంత తెలిపి పెంచింది నాలోన మంచి



కపటాలు మోసాలు నాలోనలేవు కలనైన అపకారికాను
చేసిన పాపములా ఇవి ఆ విధి శాపములా
మారని జాతకమా ఇది దేవుడి శాసనమా ఇది తీరేదే కాదా... ||పావురానికి||
చ. తాళంటే తాడనే తలచాను నాడు అది ఏదో తెలిసేను నేడు
ఆ తాళి పెళ్ళికే ఋజువన్న నిజము తరువాత తెలిసేమి ఫలము
ఏమైన ఏదైన జరిగింది ఘోరం నా మీద నాకేలే కోపం
నా తొలి వేగములా ఇవి తీరని వేదనలా నా మాది లోపములా
ఇవి ఆ నది శోకములా ఇక ఈ బాధేపోదా.... ||పావురానికి||

**గీతాంజలి** **సంగీతం : ఇళయరాజా** **గానం : చిత్ర**

ప. జల్లంత కవ్వింత కావాలిలే ఒళ్ళంత తుళ్ళింత రావాలిలే ||2||
ఉరుకులు పరుగులు ఉడుకు వయసు దుడుకుతనము నిలవదు
తొలకరి మెరుపులా ఉలికిపడిన కలికి సొగసు
కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే ఎండల్లో వెన్నెల్లు తెచ్చిందిలే ||2||
చ. వాగులూ వంకలూ గలగలా చిలిపిగా పిలిచినా
గాలులూ వానలూ చిటపటా చినుకులే చిలికినా
మనసు ఆగదూ ఇదేమి అల్లరో తనువు ఆగదూ అదేమి తాకిడో
గోదచాటు కొండమల్లి తేటితోటి ముద్దులాడె వెళ్ళడాయె కళ్ళులేని దేవుండెందుకోమరి ||జల్లంత||
చ. సందెలో రంగులే నొసటిపై తిలకమే నిలుపగా
తెలి తెలి మంచులే తెలియని తపనలే తెలుపగా
వానదేవుడే కళ్ళాపి చల్లగా వాయుదేవుడే ముగ్గేసి వెళ్ళగా
ఈలకొట్టి గుండెలోని ఊసులన్ని తెలుసుకున్న
కొత్తపాట పుట్టుకొచ్చె ఎవరికోసమో మరి... ||జల్లంత||

**గీతాంజలి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,కోరస్**

ప. ఆమని పాడవే హాయిగా - మూగవైపోకు యీ వేళ
రాలేటి పూలా రాగాలతో - పూసేటి పూలా గంధాలతో
మంచుతాకి కోయిల - మౌనమైన వేళలా ఆమని పాడవే హాయిగా..
చ. వయస్సులో వసంతమే ఉషస్సులా జ్వలించగా మనస్సులో నిరాశలే రచించెలే మరీచికా
పదాల నా ఎద స్వరాల సంపదా తరాల నా కథ క్షణాలదేకదా
గతించిపోవు గాథనేననీ ||ఆమని||
చ. శుకాలతో పికాలతో ధ్వనించినా మధూదయం
దివి భువీ కలా నిజం స్పృశించిన మహోదయం
మరో ప్రపంచమే మరింత చేరువై నివాళి కోరిన ఉగాదివేళలో
గతించిపోవు గాథ నేననీ.... ||ఆమని||

**గీతాంజలి** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఓ.....ప్రియా ప్రియా నా...ప్రియా ప్రియా వేళగాని వేళలో రాలుపూల దండలు
నీదో లోకం నాదో లోకం నింగీ నేలా తాకేదెలాగ
ఆ. ఓ ప్రియా ప్రియానా ప్రియా ప్రియా వేళగాని బాసలు మాసిపోవు ఆశలు
నింగీ నేల తాకేవేళ నీవేనైై పోయేవేళాయె ||ఓ||
అ. నేడు కాదులే రేపు లేదులే వీడుకోలిదే ||2||
చ. అ. నిప్పులోన కాలదు నీటిలోన నానదు గాలిలాగ మారదు ప్రేమ సత్యము
ఆ. రాచవీటి కన్నెకి రంగురంగు స్వప్నము పేదవాడి కంటిలో ప్రేమ రక్తము
ఆ. గగనాలు భువనాలు వెలిగేది ప్రేమతో అ. జననాలు మరణాలు పిలిచేది ప్రేమతో
ఆ. ఎన్నిబాధలొచ్చినా ఎదురులేదు ప్రేమకు రాజశాసనాలకి లొంగిపోవు ప్రేమలు
సవాలుగా తీసుకో ఓడే ప్రేమ ||ఓ ప్రియా||
చ. ఆ. కాళిదాసు గీతికి కృష్ణరాసలీలకి ప్రణయమూర్తి రాధకి ప్రేమ పల్లవి
అ. షాజహాన్ ఆశకి తాజ్‌మహల్ శోభకి పేదవాడి ప్రేమకి చావుపల్లకి

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. విధికన్నా ఎద మిన్న గెలిపించు ప్రేమని     అ. కథకాదు బ్రతుకంటె బలికానీ ప్రేమని
ఆ. వెళ్ళిపోకు నేస్తమా ప్రాణమైన బంధమా పెంచుకున్న పాశమే తెంచివెళ్ళిపోకుమా
జయించేది ఒక్కటే ఓడే ప్రేమ ॥ఓ ప్రియా॥
ప. అ. కాలమన్న ప్రేయసి తీర్పమంది నీ కసి
ఆ. నింగినేల తాకేవేళ నీవే నేనైపోయే క్షణాన లేదు శాసనం లేదు బంధనం ప్రేమకే జయం ॥2॥

**గీతాంజలి     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు,బృందం**

కో. ఆ... చం చం చం చం చం చం చం చం చం చం చం చం చం చం
ప. జగడ జగడ జగడం చేసేస్తాం రగడ రగడ రగడం దున్నేస్తాం
ఎగుడు దిగుడు గగనం మేమేరా పిడుగులం
కో. చం చం చం
మరల మరల జననం రానీరా మరల మరల మరణం మింగేస్తాం
భుగళ భుగళ గరళం మా పిలుపే ఢమరుకం...చం చం చం ...
మా ఊపిరి నిప్పుల ఉప్పెన మా ఊహాలు కత్తుల వంతెన
మా దెబ్బకు దిక్కులు పిక్కటిల్లి పోయే రం పం పం పం పం ॥జగడ॥
చ. ఆడేదే వలపు నర్తనం పాడేదే చిలిపి కీర్తనం సై అంటే సై ఆటలో హే హే...
మా వెనకే ఉంది ఈతరం మాశక్తే మాకు సాధనం ఢీ అంటే ఢీ ఆటలో
నేడేరా నీకు నేస్తమా రేపే లేదూ నిన్నంటే నిండుసున్నరా రానేరాదూ
ఏడేడు లోకాల తోనా బంతాట లాడాలి ఈనాడే
కో. తక తక తకధిమి తకఝుణ ॥జగడ॥
చ. పడనీరా విరిగి ఆకసం విడిపోనీ భూమి ఈక్షణం మా పాట సాగేనులే హో హో
నడిరేయే సూర్య దర్శనం రగిలింది వయసు ఇంధనం మావేడి రక్తాలకే
ఓ మాట ఒక్క బాణమూ మా సిద్ధాంతం పోరాటం మాకు ప్రాణము మా వేదాంతం
జోహారు చెయ్యాలి లోకం మా జోరు చూసాక ఈనాడే తక తకధిమి తకఝుణ ॥జగడ॥

**గీతాంజలి     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు**

ప. ఓ పాపాలాలి జన్మకేలాలి ప్రేమకే లాలి పాడనా తీయగా..
ఓ పాపాలాలి జన్మకేలాలి ప్రేమకే లాలి పాడనా తీయగా... ఓ పాపా లాలీ..
చ. నా జోలలా లీలగా తాకాలని గాలినే కోరనా జాలిగా...
నీ సవ్వడే సన్నగా ఉండాలని కోరనా గుండెనే కోరికా..
కలలారని పసిపాప తలవాల్చిన ఒడిలో తడినీడలు పడనీకే ఈ దేవత గుడిలో
చిరుచేపల కనుపాపలకిది నా మనవి... ॥ఓ పాపాలాలి॥
చ. ఓ మేఘమా ఉరమకే ఈ పూటకి గాలిలో...తేలిపో...వెళ్ళిపో...
ఓ...కోయిల పాడవే నా పాటని తీయని...తేనెలే...చల్లిపో...
ఇరు సంధ్యలు కదలాడే ఎద ఊయల ఒడిలో సెలయేరులు అలపాటే వినిపించని గదిలో
చలి ఎండకు సిరివెన్నెలకిది నామనవి.... ॥ఓ పాపాలాలి॥

**గీతాంజలి     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు,జానకి**

ప. అ. ఓం నమః నయన శ్రుతులకు...ఓం నమః హృదయ లయలకు ఓం...
ఆ. ఓం నమః అధర జతులకు...ఓం నమః మధుర స్మృతులకు ఓం...
అ. నీ హృదయం తపన తెలిసి...నా హృదయం కనులు తడిసే వేళలో...ఓ...ఓ...
ఆ. ఈ మంచు బొమ్మలొకటై..కౌగిలిలో కలిసి కరిగే వేళలో...
చ. అ. రేగిన కోరికలతో గాలులు వీచగా     ఆ. జీవన వేణువులతో మోహన పాడగా
అ. దూరములేనిదై లోకము తోచగా     ఆ. కాలము లేనిదై గగనము అందగా
అ. సూరీడే ఒదిగి ఒదిగి జాబిల్లి ఒడిసి అడిగేవేళ...
ఆ. ముద్దుల సద్దుకే నిదురలేచిన ప్రణయగీతికి ఓం... ॥ఓం నమః॥
చ. ఆ. ఒంటరి బాటసారి...జంటగ చేరరా..     అ. కంటికి పాపనైతే..రెప్పగ మారనా...
ఆ. తూరుపు నీవుగా..వేకువ నేనుగా     అ. అల్లిక పాటగా...పల్లవి ప్రేమగా
ఆ. ప్రేమించే పెదవులొకటై పొంగించే సుధలు మనవైతే
అ. జగతికే అతిథులై జననమొందిన ప్రేమజంటకు ఓం... ॥ఓం నమః॥



**గీతాంజలి     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు,చిత్ర**

ప. ఆ. నందికొండవాగుల్లోన నల్లతుమ్మ నీడల్లో చంద్రవంక కోనల్లోనా సందెపొద్దు చీకట్లో
నీడల్లే వున్నా నీతో వస్తున్నా నా ఊరేది నా పేరేది నావారేరి నా దారేది ఓ ఓ ఓ ....
చ. ఏనాడో ఆరింది నా వెలుగు నీ కొరకే నా వెతుకు
ఈనాడే చూశాను నీ వెలుగు నా మదికే మైమరుపు
శాకినీ పిశాచి నా సఖియే మోహినీ విషూచి నా చెలులే
విడువనురా వదలనురా నేనే రా నీ నీడ... ॥నందికొండ॥
చ. అ. భూతప్రేత పిశాచ ఢాకినీ భం భం భం భం భం భం భం
నందికొండవాగుల్లోనా నల్లతుమ్మ నీడల్లో చంద్రవంక కోనల్లోనా సందెపొద్దు చీకట్లో
నీడల్లే వున్నా నీతో వస్తున్నా నీ కబళం పడతా నిను పట్టుకుపోతా
నీ భరతం పడతా నిను పట్టుకుపోతా... ఓ ఓ ఓ ఓ ....
చ. ఆ. ఢాకిని డొక్కా ఢక్కల ముక్కా ఢం భో అనిపిస్తావ్ నక్కను తొక్కిస్తావ్ చుక్కలు లెక్కేస్తావ్
రక్కసి మట్టా తొక్కిసగుట్టా దుమ్మే దులిపేస్తావ్ తీతువుపిట్ట ఆయువుచిట్టా నేనే తిరగేస్తాన్
అస్త్రాయ ఫట్ ఫట్ ఫట్ ఫట్ భస్త్రాయ ఛట్ ఛట్ ఛట్ ఛట్ ఛట్
ఓ బాలా మసజసతతగా శార్దూలా... ॥నందికొండ॥

**అయ్యప్పస్వామిమహాత్త్యం     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు**

ప. ఓం ఓం అయ్యప్పా ఓంకారరూపా అయ్యప్పా
సహస్రారమే శబరీ శిఖరం బ్రహ్మకపాలం నీ స్థానం
చ. ధనుష్కోటికి ఆదిమూలమైవున్నది మూలాధారం ఆదిగణపతికే ప్రాకారం
ఎరుమేటియాత్రకే ఆరంభం శ్రీకాళహస్తి క్షేత్రం... ॥ఓం ఓం॥
చ. లింగాంగంబులు పానపట్టమై వెలిగేది స్వాధిష్ఠానం ఇది బ్రహ్మకు మూలస్థానం
కాలైకట్టి అనుక్షేత్రం జంబుకేశ్వరం ఈ తీర్థం... ॥ఓం ఓం॥
చ. అరుణాచలమై వెలిగేది ఋణపాశాలను తెంచేది
పృథ్విజలమ్ముల నాభిజలమై వెలిగేది కళింద్రు అన్నపేరుతో మణిపూరకమై వెలిసేది
చ. హృదయస్థానం కరిమల భక్తుల పాలిటి సిరిమల పంచప్రాణముల
వాయువులే శ్వాసనాళముల విల విల అనాహతం ఈ కరిమల
అసదృశ్యం ఈ సిరిమల, సాధకులకు ఇది గండశిల ॥ఓం ఓం॥
చ. నాదోంకార స్వరహారం శరీరానికొక శరీరం శబరిపాదమున పంపాతీరం
ఆత్మవిశుద్ధికి ఆధారం ఆకాశానికి ఆరంభం ॥ఓం ఓం॥
చ. కనుబొమ్మల మధ్య ఒక జీవకళ ఆజ్ఞాచక్రపు మిలమిల
చర్మచక్షువులకందని అవధులు సాధించే ఈ శబరిమల అదేకాంతిమల... ॥ఓం ఓం॥

**అయ్యప్ప స్వామి మహాత్త్యం     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు బృందం**

ప. మాలధారణం...నియమాల తోరణం... మాలధారణం..నియమాల తోరణం...
జన్మకారణం...దుష్కర్మ వారణం..శరణం...శరణం..శరణం...శరణం...
అయ్యప్పస్వామి శరణం...అయ్యప్పస్వామి శరణం...
కో. అయ్యప్పస్వామి శరణం..అయ్యప్పస్వామి శరణం... ॥మాల॥
చ. ఉదయాస్తమ్ముల సంధ్యలలో....పురుషార్థత్రయ సాధనలో
చతుర్వేదముల రక్షణలో..పంచభూతముల పంజరశుకమై...
ఆరు శత్రువుల ఆరడిలో పడి...ఏడు జన్మలకు వీడని తోడనీ...నిను నమ్మిన నీ నిజభక్తుల.॥మాల॥
చ. ఆ ఉమా సంగమ నాదంలో...ఓం...ఓం...ఓం...
హరిహర రూపాద్వైతంలో...శరణం...శరణం...శరణం...
నిష్ఠుర నిగ్రహ యోగంలో మండల పూజా మంత్ర ఘోషలో..
కర్మ అన్న కర్పూరం కరిగే...ఆత్మహారతులు పట్టిన భక్తుల... ॥మాల॥

**డ్యాన్స్ మాస్టర్     సంగీతం : ఇళయరాజా     గానం : బాలు**

ప. రేగుతున్నదొక రాగం..ఎదలో..సొదలా... రేపుతున్నదొక మోహం...నదిలో..అలలా...
కనులే ముద్దులాడంగా...కలలే కన్నుగీటంగా...కసిగా..

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రేగుతున్నదాక రాగం..ఎదలో..సొదలా... రేపుతున్నదాక మోహం నదిలో...అలలా...
చ. చెక్కిళ్ళలో ముద్దుచెమ్మ...తడి అరకున్నదే... నీ కళ్ళలో నీటిబొమ్మ..కదలాడిందే...
తెలిపింది కన్నె గళమే...మనువాడలేదనే... ఓ పువ్వు పూసింది ఒడిలో...తొలిప్రేమల్లే...
మెలకువే స్వప్నమై....మెలి తిరిగేను నాలో... ఒరిగినా ఒదిగినా హత్తుకునే ప్రేమ...
నీ పిలుపే పిలిచే వలపై పెదవుల్లో దాగి.... ॥రేగుతున్నదొక॥

**డ్యాన్స్ మాస్టర్** **సంగీతం : ఇళయరాజా** **గానం : చిత్ర**

ప. రానేలా వసంతాలే శృతి కానేలా సరాగాలే నీవే నా జీవనరాగం స్వరాల బంధం
నీవే నా యవ్వనం కావ్యం స్మరించే గీతం.. ॥రానేలా॥
చ. ఈ మౌన పంజరానా నే మూగనై నీవేణు వూదగానే నీ రాగమై
ఎగిసే శోకమై విరిసే తోటనై ఏ పాట పాడినా పదిపూవులై
అవి రాలినా చిరుతావినై బదులైన లేని ఆశలారబోసి... ॥రానేలా॥
చ. ఓ ప్రేమికా చెలియా ఒడి చేరవా ఈ చెలిమిని ఇపుడే దరిజేర్చనా
రగిలే తాపమే ఎదలో తీరగా నీ చూపుతోనే చలి తీరగా
నీ స్పర్శతోనే మది పాడగా ఎదమీటిపోయే ప్రేమగీతిలాగా... ॥రానేలా॥

**మరణ మృదంగం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. సరిగమ పదనిస రసనస ఇది కనివిని ఎరుగని గుసగుస ॥సరిగమ॥ 2॥
ముద్దుపెట్టు ముద్దు పెట్టు పద ముద్దులేక పొద్దుపోని కథ
సిగ్గు చాటు పడ్డ కన్నె ఎద విచ్చుకున్న ముద్దబంతి కదా
చ. అ. రెండు హృదయాల పిట్టపోరు తీరనంటుంది ఎందుకో
అ. దొంగలాభాలు పొందునాడు మాయ నేర్చింది ఎందుకో
అ. చేతికందాక జాబిలి చుక్కతో నాకు ఏంపని
ఆ. హత్తుకొన్నాక కౌగిలి ఏమి కావాలొ చెప్పనీ
అ. కస్సుమన్న దాని సోకు కసిగా వుంటుంది
ఆ. తుమ్మెదొచ్చి వాలినాక ఇంకేమవుతుంది
ఆ. సిగ్గు చీమంత పండు బుగ్గో బత్తాయిపండు అల్లో నేరేడుపండు నాది
ఆ. అరె నానా నానా నానా నేనే కాదంటున్నానా ॥సరిగమ॥
చ. ఆ. వయసు వడగళ్ళవాన నీరు గూడు కట్టింది ఎందుకో
అ. నన్ను దులిపేసి వలపుగాలి నిన్ను తాకింది కట్టుకో
ఆ. లేత అందాల దోపిడి ఇప్పుడే కాస్త ఆపని
అ. ఆపినా ఆగి చావదు అందచందాల ఆ పని
ఆ. ఇంతదాక ఆగి నాక ఇంకేమవుతుంది
అ. లబ్జు లబ్జు మోజుమీద ఇంకేముంటుంది
ఆ. అబ్బో నా బోయ్‌ఫ్రెండ్ ముద్దిస్తే నోరుపండు చెయ్యేస్తే సిగ్గుపండునమ్మా
అ. అరె నానా నానా నానా నేనే కాంటున్నాన్నా... ॥సరిగమ॥

**మరణ మృదంగం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. ఆ. కరిగిపోయాను కర్పూర వీణలా కలిసిపోయాను నీ వంశధారలా
నా గుట్టు జారిపోతున్నా నీ పట్టు చిక్కిపోతున్నా
అ. నీ చీర అంచుపోతున్న రాగాలు దోచుకొంటున్నా
మురిసిపోయింది ఓ సందె వెన్నెల కలసిపోయాక యీ రెండు కన్నులా
చ. ఆ. మనసుపడిన కథ తెలుసుగా ప్రేమిస్తున్నా తొలిగా
అ. పడుచు తపన ఇది తెలుసుగా మన్నిస్తున్నా చెలిగా
ఆ. ఏ ఆశలో ఒకే ధ్యాసగా అ. ఏ ఊసులో ఇలాబాసగా
ఆ. అనురాగాలనే బంధాలనే పండించుకో మరీ మరీ తపించకా ॥కరిగిపోయాను॥
చ. ఆ. అసలు మతులు చెడి జంటగా ఏమౌతామో తెలుసా
అ. జతలు కలిసి మనమొంటిగా ఏమైనా సరి గనిసా
అ. ఏ కోరికో శృతే మించగా ఆ. నీ ప్రేమలో ఇలా ముంచగా
అ. అధరాలెందుకు అందాలలో నీ ప్రేమలేఖలే లిఖించగా



అ. ॥కురిసిపోయింది॥ ఆ. ॥ కరిగిపోయాను ॥

**మరణ మృదంగం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. అ. కొట్టండి తిట్టండి గిల్లండి గిచ్చండి కొయ్యండి చంపండి పిచ్చండి నమ్మండి ప్రేమా
ఆ. కొట్టండి తిట్టండి గిల్లండి గిచ్చండి కొయ్యండి చంపండి పుట్టాక పోదండి ప్రేమా
అ. మహా కసివున్నది భలే రుచిగుంటది ఆ. ఒకే గిలిగుంటది ఎదే ఒడి అంటది
అ. ఈ ముద్దుల్లో ముంచేసి బుగ్గల్ని తడిపేసి ॥కొట్టండి॥
చ. అ. కళ్ళు కళ్ళు కలిసాక కవ్వింతగా ఒళ్ళు ఒళ్ళు కలిపేదీ ప్రేమ
ఆ. ఒళ్ళు ఒళ్ళు కలిసాక ఓ జంటగా ఎద ఎద కలిపేది ప్రేమా
అ. శృంగార వీధుల్లోనా షికారుచేసీ ఆ. ఊరోళ్ళ నోళ్ళలోనా పుకారువేసే
అ. పరువమే హుషారు పుట్టించి ఆ. పరువునే బజారుకెక్కించి
అ. చాటెస్తె వినుకోదు లాలిస్తే పడుకోదు ఆ. చోటిస్తే సరిపోదు ఊరిస్తే ఊరుకోదు
ఆ. యీ చిగురు వలపు చిలిపి చినుకు ॥కొట్టండి॥
చ. ఆ. మళ్ళీ మళ్ళీ అంటుంది పారాహుషార్ ఒళ్లోకొచ్చి పోతుంటే ప్రేమ
అ. తుళ్ళీ తుళ్ళీ పడుతుంది మర్యాదగా చెల్లించేయి ఆ కాస్త ప్రేమా
ఆ. మంచాల అంచుల్లోనా మకాముచేసి ఆ. మందార గంధాలెన్నో మలాముVేసి
ఆ. వయసునే వసంతమాడించి అ. మనసులో తుళ్ళింత పుట్టించి
ఆ. చూపుల్లో శృతికాదూ మాటల్తో మతిరాదు
అ. ముద్దుల్తో సరికాదు వద్దంటే చలిపోదు
ఆ. యీ మనసు మధన తనువు తపన ॥కొట్టండి॥

**మరణ మృదంగం** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. గొడవే గొడవమ్మ చెయ్యిపట్టె చిలిపి వాడమ్మా
అ. గొడవే లేదమ్మా దారిపట్టీ పొదకే పదవమ్మా
అ. అడుగు అడిగేదడుగు వయసే మిడిసీపడుతుంటే
అ. తళుకే సుడులే తిరిగి ఒదిగి ఒరిగిపోతుంటె
ఆ. తడిసి మెరిసే సొగసే ఒడిసిపుతుంటే ॥గొడవే॥
చ. ఆ. మొదటే చలిగాలి సలహాలు వింటే అ. ముసిరే మోహాలు దాహాలు పెంచే
ఆ. కసిగా నీ చూపు నా దుంపతెంచె అ. అసలే నీ ఒంపు నా కొంపముంచె
ఆ. ముదిరే వలపుల్లో నిదరే సెలవంట అ. కుదిరే మనువుల్లో ఎదరే నీవంటా
అ. ఎగిరేకళ్ళల్లో కలలే లేవింక, అదిరే గుండెల్లో శృతులే ముద్దంటా
ఆ. దోబూచులాడే అందం ఒకటి వుంది అ. దోచేసుకోలేని బంధమొకటి అంది
ఆ. పగతో రగిలే పరువం సిగలో విరిసే మరువం
పగలే పెరిగే బిడియం కలిసి కరిగే ప్రణయం ॥గొడవే॥
చ. అ. ఇపుడే తెలిసింది నీ ప్రేమచాటు ఆ. పడితే తెలిసింది తొలిప్రేమ కాటు
అ. కునుకే లేకున్నా యీ నైటుబీటు ఆ. ఎపుడో మార్చింది నా హార్టుబీటు
అ. పిలిచె వయసుల్లో జరిగే పేరంటం కొలిచే సొగసుల్తో పెరిగే ఆరాటం
ఆ. కలికీ ఒళ్ళంతా పలికే సంగీతం సరదా పొద్దుల్లో కరిగే సాయంత్రం
అ. ఈ ఎడారినిండా ఉదక మండలాలు ఆ. ఈ ఎడారిమేడ మౌనమందిరాలు
అ. తనువై తగిలే హృదయం కనులే మెరిసే ఉదయం
జతగా దొరికే సమయం ఒకటైపోయే ఉభయం ॥గొడవే గొడవమ్మ॥

**రాక్షసుడు** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. ఆ. అచ్చా అచ్చా వచ్చా ॥2॥ ఈడువచ్చాక ఇట్టావచ్చా
నువ్వు వచ్చాకే నీకే ఇచ్చా ॥2॥ ॥అచ్చా అచ్చా॥
చ. ఆ. రేతిరవతుంటే రేగే నాలోకచ్చ పగటి పూటంతా ఒకటె ఇచ్చా
అ. నిండు జాబిల్లికైన ఉందిమచ్చ నీకులేనందుకే నేమెచ్చా
ఆ. కాసుకో ఘటోత్కచా కౌగిలే మజా అ. అందుకే ఇలావచ్చా చూడవే రోజా
అ. చీకటింట చిత్తగించా అందమంతా అప్పగించా అ. ముద్దుమురిపాలు ముందే ఇచ్చా

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. ముద్దబంతులలో నిన్నేముంచా ॥అచ్చా అచ్చా॥
చ. అ. సోకులెన్నెన్నో నీలో నేనే చూసా మనసుతోపాటు మాటే ఇచ్చా
ఆ. ఎన్ని రాత్రుళ్ళు నీకై నేనే వేచా మనసులో నీకుచోటే ఇచ్చా
అ. ప్రేమపూజకే వచ్చా అందుకో రోజా ఆ. చందమామనే తెచ్చా అందుకో రాజా
అ. మోజులన్ని మోసుకొచ్చా ఈడుజోడు రంగరించా
ఆ. నీకు ప్రేమంటే తెలుసా బచ్చా నన్ను ప్రేమిస్తే నువ్వే నచ్చా ॥అచ్చా అచ్చా॥

**రాక్షసుడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు**

ప. ఆ. గిలిగా గిలిగిలిగా గిలిగింతగా.. అ. కసిగా కసికసిగా కవ్వింతగా...
ఆ. వళ్ళంతతుళ్ళింతలై.... అ. వాటేసుకున్నంతలై
అ. వాటేసుకున్నంతలై..
ఆ. జపించి నీపేరే నే తపించిపోతున్నా తెలుసా హే పురుషోత్తమా
అ. గిలిగా గిలిగిలిగా గిలిగింతగా...ఆ. కసిగా కసికసిగా కవ్వింతగా...
చ. ఆ. వయసే నడినెత్తి కెక్కిందీ ఈ పూటా పైటే చలిపుట్టీ జారిందయ్యో
అ. వలపే కుడికన్ను కొట్టిందీ రమ్మంటా పెదవే తడిచేసుకుందామమ్మో
ఆ. ఒదిగీ ఒకటైతే ఒకటే గొడవైతే ఇంకా ప్రేమకథా ముగిరేనయ్యా
అ. పసుపు చెక్కిళ్ళో ఎరుపు దుమారం ఆ. చిలిపీ చూపులకే వణికె వయ్యారం
అ. వడిసి పట్టగనే ఎంత సుతారం ఆ. అడిగే కానుకలూ కరిగే కాటుకలూ
అ. చిలిపి చిలిపి వలపు లిపిని కలికి చిలుక గిలికిన సడిలో ॥గిలిగా॥

**రాక్షసుడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. ఆ. మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు మల్లి జాజి అల్లుకున్న రోజు
అ. జాబిలంటి ఈ చిన్నదాన్ని చూడకుంటే నాకు వెన్నెలేది
ఆ. ఏదో అడగాలని అ. ఎంతో చెప్పాలని
ఆ. రగిలే ఆరాటంలో వెళ్ళలేను ఉండలేను ఏమికాను ॥మళ్ళీ మళ్ళీ॥
చ. అ. చేరువైనా రాయబారాలే చెప్పబోతే మాట మౌనం
ఆ. దూరమైనా ప్రేమనాదాలే తాళలేని భావగీతం
అ. ఎండల్లో వానల్లో ఏమిచేయను ఆ. ఒక్కరం ఇద్దరం అవుతున్నాం
అ. వసంతాలు ఎన్నొస్తున్నా కోకిలమ్మ కబురేది
ఆ. గున్నమావి విరబూస్తున్న తోటమాలి జాడేది
అ. నా ఎదే తుమ్మెదై సన్నిధే చేరగా ॥మళ్ళీ మళ్ళీ॥
చ. ఆ. కళ్ళనిండా నీలిస్వప్నాలే మోయలేని వింత మోహం
అ. దేహమున్నా లేవు ప్రాణాలే నీవు కాదా నాకు ప్రాణం
ఆ. సందిట్లో ఏ మొగ్గే పూయును ఆ. రాగాలే బుగ్గల్లో దాగెను
ఆ. గులాబీలు విరబూస్తున్నా తేనెటీగ అతిథేది
అ. సందెమబ్బులెన్నొస్తున్నా స్వాతిచినుకు తడుపేది
ఆ. నీవు నా దీవెనా నీ జతే కోరనా ॥మళ్ళీ మళ్ళీ॥

**రాక్షసుడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. ఆ. నీ మీద నాకు ఇదయ్యో...అందం నే దాచలేను పదయ్యో...
గిలిగాడి గిచ్చుళ్ళాయే...చలిగాలి చిచ్చాయే... ఏమించు తొలిమర్యాద..యా యా యా॥
నీ మీద నాకు అదమ్మో..పందెం నీ అంతుచూస్తా పదమ్మో....
నీ కళ్ళు కవ్విస్తుంటే..ఆ కళ్ళు మోపాయే..
చేస్తాను తొలిమర్యాద...యా యా యా ॥ ॥నీ మీద॥
కో. కురియ కురియ కొ కురియా చు కురియ
చురియ చురియ కు కురియ హా... చొరియ చొరియ చు
కురియా కొ కొరియ కొరియ చురియ కు కురియా...
ఆ. నీ వంటి మగమహరాజే మగడే ఐతే.. నావంటి కాంతమణికి బ్రతుకే హాయి..
అ. నీ వంటి భామామణులు దొరికే వరకే ఈ బ్రహ్మచారి పొగరు..కలుపుచేయి



నీ వీర శృంగారాలే నీ వీరశృంగారాలే చూపించవా ఒకసారి ఒడిచేరి॥ ఆ. ॥నీ మీద నాకు॥
చ.అ. నీ చాటు సరసం చూసి గుబులే కలిగే నీ నాటు వరసే చూసి వలపే పెరిగే...
ఆ. నీ చేతి వాటం చూసి ఎదలే అదిరే.. నీలేత మీసం చూసి వయసే వలచే
అ. నీ ముద్దమందారాలే.. నీ ముద్దమందారాలే.. ముద్దాడనా...ప్రతిరేయీ..జతచేరి ॥ఆ॥నీమీదనాకు॥

**అన్వేషణ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. అ. సా....నిసరీసాని..సా నిసమగామరి పదసా,...నిసరీసాని..సా..నిసమగామరి
పదనససని రిరిరిస గగగరి మమమగ పా... సా ని ద ప మ గ రి స ని ...
ఆ. కీరవాణి ...చిలకల కొలికిరో పాడవేమి వలపులే తెలుపగా విరబూసిన ఆశలు
విరితేనెలు జల్లగ అలరులు కురిసిన ఋతువుల తడిసిన మధురసవాణి..కీరవాణి ॥చిలకల॥
గరిస పమగ పాని సరిగ రిగస నీద...
చ. అ. ఈ పూలలో అందమై ఈ గాలిలో గంధమై నాతోటలో చైత్రమై ఈ బాటనే నడచిరా
ఆ. నీ గగనాలలో నే చిరుతారనై నీ అధరాలలో నే చిరునవ్వునై
స్వరమే లయగా ముగిసే... సలలిత కలరుత స్వరనుత గతియుత
గమకము తెలియకనే ॥కీరవాణి॥
చిలకలా కలకల పాడలేదు - వలపులే తెలుపగా
ఇల రాలిన పూవులు వెదజల్లిన తావుల
అలకిడి ఎరుగని పిలుపుల అలిగిన మంజులవాణి ॥కీరవాణి॥
చ. అ. నీ కన్నుల నీలమై నీ నవ్వుల వెన్నెలై సంపెంగలా గాలినై తారాడనా నీడనై
ఆ. నీ కవనాలలో నే తొలిప్రాసనై - నీ జవనాలలో జాజులవాసనై ఎదలో ఎదలా కదిలే
పడుచుల మనసుల పంజర శుకముల పలుకులు తెలియకనే ॥కీరవాణి॥

MOHANPUBLICATIONS.COM

**అన్వేషణ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి**

ప. అ. ఏకాంతవేళ ఆ. ఎన్నెట్లో
అ. ఏకాంతసేవ ఆ. కౌగిట్లో
ఆ. పడుచమ్మదక్కే ఆ. దుప్పట్లో
ఆ. దిండల్లే ఉండు ఆ. నిద్దట్లో
ఆ. కవ్వింతగా ఒళ్ళు తుళ్ళింతగా సందెపువ్వుల్లో తావల్లే కన్నుల్లో వెన్నెల్లో ॥ఏకాంతవేళ॥
చ. ఆ. ముద్దుసాగిన ఆ. ముచ్చట్లో
పొద్దువాలదు ఆ. ఇప్పట్లో
ఆ. కమ్ముకున్న ఆ. ఈకౌగిట్లో
ఆ. కాటుకంటి ఆ. నా చెక్కిట్లో
ఆ. నన్ను దాచుకో అ. నా ఒంట్లో ॥2॥
ఆ. పడకుఎప్పుడు అ. ఏ కంట్లో
అ. ఆ.... ఆ...అక్కట్లో
అ. ఇ... ఆ..ఇక్కట్లో
ఆ. నా.. ఆ. గుప్పిట్లో ॥ఏకాంతవేళ॥
చ. ఆ. గుబులు చూపుల ఆ. గుప్పిట్లో
ఆ. ఎవరుచూడని ఆ. చీకట్లో
ఆ. చిక్కబోములే ఆ. ఏకంట్లో
ఆ. ఎదలు కలుపుకో అ. సందిట్లో
ఆ. దేవుడొచ్చినా అ. సందట్లో
అ. ఎదురులేదులే ఆ. ఇప్పట్లో ॥2॥
అ. ఆ... ఆ. ఇప్పట్లో
ఆ. రా... ఆ. కౌగిట్లో
అ. మా... ఆ. నిద్దట్లో ॥ఏకాంతవేళ॥

**అన్వేషణ సంగీతం : ఇళయరాజా గానం : జానకి**

ప. పపగ పస ।2। ఎదలో లయ ఎగసే లయ
ససమ నిరిరి ।21। గగన మమమ ససస ససస ససస

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఎదలో లయ ఎగసే లయ ఎగసి ఎగిరి ఎదలో ఒదిగి
సుఖమా స్వరమా పికమా పదమా సుఖమా
చ. గాగా ఆఆ దివ్యమే నీ దర్శనం శ్రావ్యమేలే స్పందనం
శోధనలే జీవనం సాధనేలే జీవితం
జతలే శృతులై పలికే ఆలాపనా వెతికి వెతికి బ్రతుకే అన్వేషణ
నాలో నేడే విరులవానా ॥ఎదలో॥
చ. కోకిలగీతం తుమ్మెదనాదం ॥2॥
జలజల పారే సెలస్నానం ఘుమ ఘుమలాడే సుమరాగం
ఆ.....కొండకోనా ఎండవనా ఏకమైనా ప్రేమగీతం అవునా మైనా నీవే నేనా
శుకపికముల కలరవముల స్వరలహరులలో
పలికే చిలుక పలికేదేమో ఒడిలో ప్రియుడే ఒదిగినవేళ
విరుల తెలరలో జరిగేదేమో మరులే పొంగి పొరలినవేళ ॥పలికే॥
చ. విహంగమా సంగీతమా ॥2॥ సంగీతమే విహంగమైచరించగా
స్వరాలతో వనాంతమేచలించగా ఎన్నాళ్ళు సాగాలి ఏకాంత అన్వేషణా
అలికిడి ఎరుగని తొలకరి వెలుగులలో ॥పలికే॥

**కొండవీటిదొంగ** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో అదినీకు పంపుకున్నా అపుడే కలలో
పుష్యమి పువ్వుల పూజచేస్తా బుగ్గనచుక్కలతో ఒత్తిడి వలపుల గంధమిస్తా పక్కలలో
అ. శుభలేక అందుకున్నా కలయో నిజమో తొలిముద్దు జాబురాశా చెలికే ఎపుడో
తారలమల్లెల పూలజల్లే వెన్నెల నవ్వులలో శ్రావణసంధ్యలురంగరిస్తా కన్నులలో
చ. అ. చైత్రమాసమొచ్చెనేమో చిత్రమైన ప్రేమకి కోయిలమ్మ కూసెనేమో గొంతువిప్పి కొమ్మకి
ఆ. మత్తుగాలివీచెనేమో మాయదారి చూపుకి మల్లెమబ్బులాడెనేమో బాలనీలవేణికి
అ. మెచ్చి మెచ్చి చూడసాగే గుచ్చే కన్నులు గుచ్చి గుచ్చి కౌగిలించే నచ్చే వన్నెలు
అ. అంతేలే అదంతేలే కథంతేలే ॥శుభలేఖ॥
చ. అ. హంసలేఖ పంపలేక హింసపడ్డ ప్రేమకి ప్రేమలేఖరాసుకున్నా పెదవి రాని మాటతో
ఆ. రాధలాగ మూగబోయా పొన్నచెట్టునీడలో వేసవల్లె వేచివున్నా వేణుపూలతోటలో
అ. వాలుచూపు మోసుకొచ్చే ఎన్నో వార్తలు ఆ. ఒళ్లోదాటి వెళ్లసాగే ఎన్నో వాంఛలు
అ. అంతేలే అదంతేలే కథంతేలే ॥శుభలేఖ॥

**కొండవీటిదొంగ** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు**

ప. జీవితమే ఒక ఆట సాహసమే పూబాట నాలో ఊపిరి వున్నన్నాళ్ళు ఉండవు మీకీ కన్నీళ్ళు
అనాథలైనా అభాగ్యులైనా అంతా నావాళ్ళు ఎదురే నాకు లేదు నన్నెవరూ ఆపలేరు...
చ. అనాథజీవుల ఉగాదికోసం సూర్యుడిలానే ఉదయిస్తా
గుడిసె గుడిసెను గుడిగా మలచి దేవుడిలానే దిగివస్తా
బూర్జువాలకూ భూస్వాములకు బూజుదులపక తప్పదురా ॥2॥ ॥జీవితమే॥
చ. న్యాయదేవతకు కన్నులు తెరిచే ధర్మదేవతను నేనేరా
పేదబ్రతుకుల ఆకలిమంటకు అన్నదాతనై వస్తారా
దోపిడిరాజ్యం దొంగ ప్రభుత్వం నేలకూలక తప్పదు రా.. ॥2॥ ॥జీవితమే॥

**కొండవీటి దొంగ** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. కోలో కోలమ్మ గళ్ళ కోకే కాకెత్తుకెళ్ళ కోరింది ఇచ్చుకోవా
ఆ. చేలో నీ సోకులన్నీ సోలో కాపాడుకుంట నా ముద్దు పుచ్చుకోవా
అ. లాటుగా అందాలన్నీ చాటుగా ఇస్తావా
ఆ. ఘాటుగా కౌగిళ్ళిచ్చి మార్చుకో మంటావా ॥కోలో॥
చ. అ. కొండకోనల్లో చాటుగా ఎత్తుపల్లాలు తెలిసెలే
ఆ. చంటి కోణాలు సూటిగా కొంటెబాణాలు విసిరెలే
అ. సోకి నాకళ్ళు కోకలోగిళ్ళు పట్టనీవళ్ళు వదలకు
ఆ. చూపుకే సుళ్ల తిరిగె నావళ్ళు పట్టు కౌగిళ్ళు వదలకు
అ. కుదేశాక అందాలన్నీ కుదేలైన వేళల్లో



ఆ. పదేశాక వయ్యారాలు వడేచాలు ప్రేమల్లో
సందె ఓ షేపు చిందె ఓవైపు కందె నీ సోకులే తనకుధిన్న ఆ॥చేలో॥అ.॥కోలో॥
చ. ఆ. మెత్తగాతాకు చూపులే మేలుకొన్నాయి సొగసులే
అ. కొత్తగా తాకు గాయమే హాయి అన్నాయి వయసులే
ఆ. కుర్ర నా ఈడు గుర్రమైతన్నె గుట్టుగా గుండెలదరగా
అ. కళ్ళతో నీకు కళ్ళెమేసాను కమ్ముకో నన్ను కుదురుగా
ఆ. భరోసాల వయ్యారంతో భరిస్తాను నీ సత్తా
అ. శృతేమించు శృంగారంలో రతే నీకు మేనత్తా
ఆ. ముద్దు ఆవైపు రుద్దు ఈ వైపు హద్దులే లేవులే
అ. తనకు ధిన్న ॥కోలో॥ ॥చేలో॥

**ఆలాపన** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు**

ప. ఆవేశమంతా ఆలాపనేలే ఎదలయలో ఆవేశమంతా ఆలాపనేలే ఉదయునిగా
నాలో జ్వలించే వర్ణాల రచన నాలో జనించే స్వరాల ఆవేశమంతా ఆలాపనేలే....
చ. నిసనిస గస గప నిసనిసనిసనీసా నిసనిపగసగమమా
సాస పాప మామదాద దనిప దనిప దనిప దనిప
సాసమామ మామదాద సనిస సనిప సనిపదస
అలపైటలేసే సెలపాట విన్నా గిరి వీణమీటే జలపాతమన్నా
నాలోన సాగే ఆలాపన రాగాలు తీసే ఆలోచన
ఝరుల జతుల నాట్యం అరవిరుల మరుల కావ్యం
ఎగసి ఎగసి నాలో గళమధువలడిగె గానం నిదురలేచె నాలో హృదయమే.. ॥ఆవేశమంతా॥
చ. పానీస పానీస నీసగమరినీ పాపానిదా దనిప
గమప గమప గమప గమగస నిస నిస గపనిస
వనకన్యలాడె తొలిమాసమన్నా గోధూళి తెరలో మలిసంధ్య కన్నా
అందాలు కరిగే ఆవేన నాదాల గుడిలో ఆరాధన
చిలిపి చినుకు చందం పురి విడిన నెమలిపింఛం
ఎదను కదిపి నాలో విరిపొదలు వెతికె మోహం బదులులేని ఏదో పిలుపులా... ॥ఆవేశమంతా॥

**కోకిల** **సంగీతం : ఇళయరాజా** **గానం : బాలు,జానకి**

ప. అ. కోకిల కోకిల కోకిల కోకిలా ఆ. ఏయ్ నే కావాలా
అ. కోకిలా కొకొ కో కోకిలా ఆ. కూతలా రసగీతలా
అ. గానాలలో నయగారాలలో స్వరహారాల నా షోకిలా
నీ పాటతో మరుపూదోటలో మదివేసింది మారాకిలా
ఆ. ఐలవ్‌యూ అ. ఏయ్ నువుకాదు ఐలవ్ యూ నేనురా ఆ. ఐలవ్ యూ ॥2॥
చ. ఆ. జాబిల్లిలో మచ్చలే తెల్లబోయె నీ పాటవింటే అ. ఆకాశ దేశాన తారమ్మలాడే నీకొమ్మ వాలితే
అ. చుక్కమ్మ కోపం ముద్దొచ్చే రూపం ఆ. కన్నుల్లో తాపం వెన్నెల్లో దీపం
అ. నాలోని ఉల్లాయికే ఆ. నీకింక జిల్లాయిలే
లయలేమో హోయలేమో ॥2॥ ప్రియభామా కళలేమో ॥కోకిల॥
కో. కొమ్మపండి రెమ్మపండి కొరుక్కుతింటావా ॥2॥
బుగ్గపండె సిగ్గుపండె కులుక్కుపోతావా ॥2॥
చ. అ. కొండల్లో వాగమ్మ కొంకర్లు పోయే నీ గాలిసోకి
ఆ. ఈ చైత్రమాసాలు పూలారబోసే నీ లేతనవ్వుకే
అ. పైటమ్మ జారి ప్రాణాలు తోడే ఆ. వయ్యారమంతా వర్ణాలు పాడే
ఆ. జాలీగా నాజావళీ హోలిడే టు జావళి ఇకచాలు సరసాలు కుదిరేను మురిపాలు ॥కోకిల॥

**కోకిల** **సంగీతం : ఇళయరాజా** **గానం : శైలజ, కోరస్**

కో. చంగ్ చక్ చ చంగ్ చక్ చ పుత్తడిబొమ్మ చిరు చిత్తడి రెమ్మ
గుమ్మడి గుమ్మ రస దానిమ్మ వెన్నెల చెమ్మ బలె వెన్నెల కొమ్మ
పంచుకుపోరా ఓ వన్నెకాడ ॥చంగ్॥3

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. జాబిలమ్మ అమ్మనాకు చుక్కపాప అక్కనాకు
నీటిబొట్టు తామరాకు పూలమొగ్గ పూతరేకు
చీరచాటు లేనిదాన్ని సిగ్గుచాటు ఉన్నదాని ॥2॥
హార్టుబీటు ఆడి తానాన హైహై...ఆడుతున్న అందాన్ని
ఆర్టుబీటు రంగు రాగాల ఒలె ఒలె...ప్రాణమున్న శిల్పాన్ని ॥పుత్తడిబొమ్మ॥
చ. ఒంపుకొక్క హంపి ఉంది ఒప్పుకుంటె హాయి వుంది
కొంగుచాటు చేసుకున్న తుంగభద్ర పొంగుతుంది
ముక్క పచ్చలారలేదు మక్కువింకా తీరలేదు ॥2॥
సన్నజాజి పూల పుప్పొళ్ళు పూసుకున్నా నీ కోసం
కొత్త మోజు కంటిపోకళ్ళు హాయ్ హాయ్...చేసుకోరా నీచాటు ॥పుత్తడిబొమ్మ॥

## ఆదిత్య 369 సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జిక్కి,శైలజ

ప. జిక్కి. నెరజాణవులే ...వరవీణవులే..కిలికించితాలలో
జాణవులే..మృదుపాణివిలే...మధు సంతకాలలో...
కన్నులలో...సరసపు వెన్నెలలో...సన్నలలో..
గుసగుస తెమ్మెరలే...మోవిగని..మొగ్గగని..మోజుపడినవేళలో... ॥జాణవులే॥
చ. జిక్కి. మోమటుదాచి...మురిపెము పెంచే లాహిరిలో
అహహాహాహహ...ఒహొ హొహొహొహొహొహొహో...
మూగవుగానే...మురళిని...ఊదే వైఖరిలో...
చెలి ఒంపులలో...హంపికళ ఊగే ఉయ్యాల...
చెలి పయ్యదలో...తుంగ అలా పొంగే...ఈ వేళ
మరియాదకు...విరిపానుపు...సవరించవేమిరా.... ॥జాణవులే॥
చ. ఆ. చీకటి కోపం...చెలిమికి లాభం...కౌగిలిలో.. అహ హాహాహా....ఒహొ హొహొహో
వెన్నెల తాపం...వయసుకు ప్రాణం..ఈ చలిలో..చెలి నారతిలా...హారతిలా..నవ్వాలీవేళ..
పరువానికి....... పగవానికి.....ఒక న్యాయమింక సాగునా...
ఆ. జాణవులే...మృదుపాణివిలే...మధుసంతకాలలో అహహహా...నెరజాణవులే...వరవీణవులే..
కిలికించితాలలో...
ఆ. కన్నులలో సరసపు వెన్నెలలో సన్నలలో గుసగుస తెమ్మెరలో..
ఆ. మోవిగని...ఆ..మొగ్గగని.... ఇ. మోజుపడిన వేళలో.. ॥జాణవులే॥

## శివ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,చిత్ర

ప. అ. ఎన్నియల్లో మల్లియల్లో ఎన్నెన్ని అందాలో...కవ్వింతల్లో తుళ్ళింతల్లో ఎన్నెన్ని కావ్యాలో...
ఆ. ఎన్నియల్లో మల్లియల్లో ఎన్నెన్ని అందాలో...కవ్వింతల్లో తుళ్ళింతల్లో ఎన్నెన్ని కావ్యాలో...
అ. వంపుల్లో వున్న హంపి శిల్పాలు ఆ. నువ్వుందుకుంటే చాలు నాట్యాలు
అ. శృంగార వీణలాసాగే హోయ్ ॥ఎన్నియల్లో॥
చ. అ. సిగ్గేయనా బుగ్గామొగ్గా మందార ధూళే దులిపే
ఆ. తెరిచేసినా మూసేసినా అబ్బాయి నన్నే పిలిచే
అ. సందేళకే చలిగాలంటే అందించవా సొగసంతా
ఆ. ఒత్తిళ్ళతో వణికిస్తుంటే వడ్డించనా వయసంతా
అ. వెలుగులో కలబడే కలలుకన్నా తనువులే తపనలే కలిపినా కథకళిలోనా ॥ఎన్నియల్లో॥
చ. ఆ. ఈ చీకటే ఓ చీరగా నా చాటు అందాలడిగే
అ. ఈ దివ్వెలా క్రీనీడలే నీ సోకులన్నీ అడిగే
ఆ. నీ ఒడిలో గుడి కడుతుంటే జాబిలినై పడుకోనా
అ. తబ్బిబ్బుతో తబడుతుంటే నీ గుండెలో నిదురోనా
ఆ. ఉదయమే అరుణమై ఉరుముతున్నా చెదరని నిదుర్లోనా పొడమినా తొలికలలోనా ॥ఎన్నియల్లో॥

## శివ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. ఆనందో బ్రహ్మ గోవిందో హార్ ఆ. నీపేరే ప్రేమ నా పేరే ప్యార్
అ. సన్నజాజి పువ్వులాంటి కన్నెపిల్ల కన్నుగీటితే
ఆ. చాకులాంటి కుర్రవాడు బాకులాంటి చూపు విసిరి ఏమిటెప్పుడంటుంటే ॥ఆనందో॥



చ. అ. గాలి మళ్లుతున్నది పిల్లజోలికెళ్ళమన్నది ఆ. లేత లేతగున్నది పిట్టకూతకొచ్చి వున్నది
అ. కవ్వించే మిస్సుకాదన్నా కిస్సు ఆ. నువ్వైతే ప్లస్సు..ఏనాడో యస్సు
అ. క్లోజప్‌లో కొత్త మోజిప్పుడే వింతగా వుంటే
ఆ. మోహాలలో పిచ్చి దాహాలో మత్తుగా వుంటే
అ. వెన్నెలంటి ఆడపిల్ల వెన్నుతట్టి రెచ్చగొట్టగా సరాగమాడే వేళా...
అ. ॥ఆనందో॥ ఆ. ॥చాకులాంటి॥
చ. ఆ. లైఫు బోరుగున్నది కొత్త కైపు కోరుతున్నది
అ. గోల గోల గున్నది ఈడు గోడదూకమన్నది
ఆ. నువ్వే నా లక్కు నీమీదే హక్కు అ. పారేస్తే లుక్కు ఎక్కింది కిక్కు
ఆ. నీ బాణమే కొంటె కోణాలతో మెత్తగా తాకే అ. నా ఈలకే ఒళ్ళు ఉయ్యాలగా హాయిగాతేలే
ఆ. సింగమంటి చిన్నవాడు చీకటింట దీపమెట్టగా వసంతమాడే వేళా అ. ఆనందో॥నీపేరే॥

## కిల్లర్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. సింధూరపు పూదోటలో...చిన్నారి ఓ..పాపా....
ఓ పాపమో ఆ తోటలో...వేసిందిలే...పాగా..ఏమనినే...పాడనులే...
ప్రేమకు తానోడునులే... నాకథ ఎందుకులే... ॥సింధూరపు॥
చ. అ. కనులే కథలల్లి...కనుపాపే నా బొమ్మగా మనసే తెరతీసే...పసిపాపే మా అమ్మగా..
రగులు పగలుకాచే...చల్లని వెన్నెలకాగా..చిలక పలకదాయె..గూడు మూగదాయే...
విధి చదరంగంలో...విష రణరంగంలో...ఎదగలేని ఆటే..ఎన్నడు పాడనిపాట.. ॥సింధూరపు॥
చ. ఆ. రాబందేకాదా.. ఆ రామయ్యకు బంధువు..సీతమ్మకు విరహాలే..దాటించిన సేతువు..
కోవెల చేరిన దీపం..దేవుని హారతి కాదా.చీకటిమూగిన చోటే..వేకువ వెన్నెలరాదా..
దేవుడు మాకుతోడై...ఈశ్వరుడే వీడే...కలసివుంటే చాలు..వేయి వసంతాలు
అ. సింధూరపు పూదోటలో..చిన్నారి ఓ..పాపా
ఓ పాపమో...ఆ తోటలో....వేసిందిలే...పాగా..
అ. ఏమనినే పాడనులు...ప్రేమకు తానోడెనులే...
నా కథ ఎందుకులే...సింధూరపు పూదోటలో..
చిన్నారి...ఓ...పా...పా... ఏ పాపము..ఆ తోటలో వేసిందిలే పాగా..

## కిల్లర్ సంగీతం : ఇళయరాజా గానం : మనో,చిత్ర,కోరస్

ప. అ. ప్రియా ప్రియతమా రాగాలు సఖీ కుశలమా అందాలు
నీ లయ పంచుకుంటుంటే నా శృతిమించిపోతుంటే నాలో రేగే ॥ప్రియా॥
చ. అ. జగాలులేని సీమలో యుగాలు దాటే ప్రేమలు
ఆ. పెదాల మూగపాటలు పదాలు పాడే ఆశలు
అ. ఎవరులేని మనసులో ఎదురు రావే నా చెలి
ఆ. అడుగు జారే వయసులో అడిగిచూడు కౌగిలి
అ. ఒకే వసంతం కుహూనివాదం నీలో నాలో పలికే ॥ప్రియా॥
చ. ఆ. శరత్తులో నా వెన్నెలా తలెత్తుకుంది కన్నెలా
అ. షికారు చేసే కోకిలా పుకారు వేసే కాకిలా
ఆ. ఎవరు ఎంత వలచినా చిగురు వేసే కోరిక
అ. నింగి తానే విడచినా ఇలకు రాదు తారక
ఆ. మదే ప్రపంచం విధే విలాసం నిన్ను నన్ను కలిపే ॥ప్రియా॥

## కిల్లర్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. ఓరబ్బీ...ఏం దెబ్బా....కందిపోయె అందమంతా
ఒయ్యారీ...ఒళ్ళుకాస్త...తుళ్ళిపడ్డా కౌగిలింతా... ॥ఓరబ్బీ॥
ఆ. పెదవిలో పెరిగిన పెరపెరలే...నడుములో కదిలిన తకథిమలై...
వయసులో వయసుకు ముడిపడెలే బిగువులో బిడియము ముదిరెనులే.. ॥ఓరబ్బీ॥
చ. ఆ. నువ్వే ఎగబడితే...నేనే కలబడితే...మోతగా..మోజుగా
అ. చెయ్యే తడవగనే..చెంగే తడబడెనే..లేతగా...మోతగా..
ఆ. నిన్నే ఉసిగొలుపు..కన్నె తొలివలపే కొత్తగా..ఉందిగా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. నీలో ఒడిదుడుకు నాలో కసిఉడుకు..మొత్తమే నీదిగా..
ఆ. ఎదా ఎదా ఏకం కాగా..పెదాలలో పాకం రాగా..
అ. లడాయిలే మనసులకే..బడాయి బస్తీ పరువంలో.. ॥ఓరబ్బీ॥
చ. అ. ఎన్నో గుసగుసలు విన్నా మిసమిసలు..సోకులో షాకులో
ఆ. ఒళ్ళో కచటతప మెళ్ళో గుసగుసలు..దోచుకో..దాచుకో
అ. అబ్బో తగనిపని...తప్పో జరిగినది..మత్తులో...మాయలో
ఆ. లవ్వో ఉడుకుడుకు..చంపో అడుగుమరి...మెత్తగా పిల్లగో..
అ. జత జత జిందాబాదు..కథే ఇక కంచే పోదు..
ఆ. తుఫానులే వయసులలో దఫాలవారీ దరువుల్లో... ॥ఓరబ్బీ॥

## మంత్రిగారి వియ్యంకుడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. ఏమని నే చెలిపాడుదును తికమకలో ఈ మకతికలో
తోటలలో పొదమాటులలో తెరచాటులలో
ఆ. ఏమనినే చెలిపాడుదునూ తికమకలో ఈ మకతికలో
చ. అ. నవ్వు చిరునవ్వు విరబూసే పొన్నలా ఆడు నడయాడు పొన్నల్లో నెమలిలా
పరువాలే పాటల్లో ప్రణయాలే పాటల్లో
అ. నీ చూపులే నిట్టూర్పులే నీ చూపులే ఓదార్పులై
ఆ. నాప్రాణమే నీవేణువై నీ ఊపిరే నా ఆయువై
ఆ. సాగే తీగసాగే రేగిపోయే లేత ఆశల కౌగిట లాలలాలలాలా..లాలాలాలలాలు ॥ఏమని॥
చ. ఆ. చిలకాగోరింకా కలబోసే కోరికా పలికేవలపంతా మనదేలే ప్రేమికా
అ. దడపుట్టే పాటల్లో ఈ దాగుడు మూతల్లో
ఆ. నవ్విందిలే బృందావని నాతోడుగా ఉన్నావని
అ. ఊగే తనువులూగే వణకసాగే రాసలీలలు ఆడగ ఏమనినే చెలి పాడుదను...
ఆ. తొలకరిలో – తొలి అల్లరిలో మన అల్లికలో ॥ఏమని॥

## అశ్వమేధం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,ఆశ

ప. కో. ఓ ప్రేమా
అ. ఓ ప్రేమా నాలో నువ్వేప్రేమ నవ్వే ప్రేమ పువ్వైతేనై పొంగే ప్రేమ తెలుసా
ఆ. ఓమైనా ఇంక ఏదేమైనా రావేమైనా రాగాలెన్నో తీసే ప్రేమ తెలుసా
అ. అధరాలి నాలో సర్వం అధరాలు అందిస్తే
అ. ముదరాలి చుమ్మా చుంబం మురిపాలు పిండేస్తే
ఆ. ఒకమాటో అరమాటో అలవాటుగా మారేవేళ ॥ఓప్రేమా॥
చ. ఆ. చలువరాతి హంసమేడలో ఎండే చల్లనా
అ. వలువచాటు అందగత్తెలో వయసే వెచ్చనా
ఆ. వసంతపు తేనెతోనే తలంటులే పోయనా
అ. వరూధినీ సోయగాల స్వరాలు నే మీటనా
ఆ. నువ్వుకల్లోకొస్తే తెల్లారేకాలం – నిన్ను చూడాలంటే కొండెక్కే దీపం
అ. నువ్వు కవిస్తుంటే నవ్విందీరాగం – రెండు గుండెల్లోన తప్పిందీతాళం
ఆ. మురిసింది తార మూగాకాశంలో
అ. ఓ ప్రేమా నాలో నువ్వే ప్రేమ నవ్వేప్రేమ పువ్వై తేనైపొంగే ప్రేమ తెలుసా
ఆ. ఓమైనా ఇంకనే నేమైనా నీకేమైన గాలేవీచి కూలే ప్రేమా తెలుసా
ఆ. విధి నిన్ను ఓడిస్తుంటే వ్యధలాగ నేనున్నా
అ. కథమారి కాటేస్తుంటే వొడిగట్టి పోతున్నా
ఎడబాటే ఎదపాటై చలినీడగా సాగేవేళ ॥కో. ఓ ప్రేమా॥
చ. ఆ. మనసులోన తీపి మమతలు ఎన్నో వుంటవి
అ. ఇసుక మీద కాలిగురుతులై నిలిచేనా అవి
ఆ. ఎడారిలో కోయిలమ్మ కచేరి నా ప్రేమగా
అ. ఎదారిన దారిలోనే షికారులే నావిగా
ఆ. కన్నె అందాలన్ని పంచే ఆహ్వానం కౌగిలింతల్లోనే కానీ కళ్యాణం



అ. స్వర్గలోకంలోనే పెళ్ళి పేరంటం సందెమైకంలోనే పండె తాంబూలం
ఆ. మెరిసింది తార ప్రేమాకాశంలో ॥ఓప్రేమా॥

## స్టువర్టుపురం పోలీస్‌స్టేషన్ సంగీతం : ఇళయరాజా గానం : మనో,జానకి

ప. అ. చీకటంటి చిన్నదాని సిగ్గు సుందరం చీర దాచలేని సోకు నాకు సంబరం
మొదలై తొలిశకం రగిలే సఖి సుఖం ప్రియకన్యాలాభం
ఆ. కాలమంత కత్తిరిస్తే కాస్త యవ్వనం రెండు కళ్ళు కత్తెరేస్తే రేయి ఈక్షణం
మొదలై కలియుగం కలిసే చెరిసగం ఇదిజాలీ లవ్‌గేమ్ ॥చీకటంటి॥
చ. అ. నరాలవీణ మీటితే స్వరాలులేని పాటలు సరాగ మాడు సందెలో పరాగమాడు తోటలు
ఆ. సగాలు ఒక్కటై ఇలా బిగించుకున్న జంటలు వరించుకున్న దిక్కునే ధ్వనించు ప్రేమ గంటలు
ఏమి తీపి ఆకలో ఎంత వింత బాధలో దాయలేని భావమో మోయలేని మోహమో
తోడులేక తోచదాయనే ఎందుకో ॥చీకటంటి॥
చ. ఆ. వసంత రాగవీధిలో హుషారు కోకిలమ్మలు విశాఖవేళ ఎండలో రచించు మల్లెలె కొమ్మలు
అ. షిపాను కొంగుగాలిలో తుఫానురేపు భామలు పిపీలికాది బ్రహ్మలో పిపాసరేవు ప్రేమలు
ఆ. ఊహలోని ఉత్సవం వాటమైన వాస్తవం సందెవేళ సంభవం అందమైన సంగమం
ఆ. నిన్ను తాకి నీడలాయెనే అందుకే ॥చీకటంటి॥

## స్టువర్టుపురంపోలీస్‌స్టేషన్ సంగీతం : ఇళయరాజా గానం : బాలు,చిత్ర

ప. ఆ. నీతోనే ధంకాపలాసు అది ప్రేమాటైనా పేకాటైనా నువ్వేనా కళావరాసు
అ. నువ్వే నా రంభావిలాసు చలిసయ్యాటైనా ముద్దాటైనా నీతోనే చేస్తా రొమాన్సు
ఆ. మడిగా వున్నది వయసు అడిగా ఇమ్మని మనసు
అ. యమగా వున్నది సొగసు అదినా సొత్తని తెలుసు అది రమ్మీల దొమ్మీల
గిమ్మిక్కు చేస్తుంటే...నువ్వేనా రంభా విలాసు... ॥నీతోనే॥
చ.ఆ. నీ చూపే తగిలాక జోహారు అన్నాను నీ జోరుకే ఉలికిపడి మెలికపడే తళుకులతో ॥2
అ. క్రీగంటి గ్రీటింగిచ్చేస్తా చెలిచకోరికా చెలో ఇక కొంగొత్త కోటింగిచ్చేస్తా...॥2
ఆ. ॥నీతోనే ధంకా॥ ఆ. ॥నువ్వేనా రంభా॥
చ. అ. పాడాలే జతచేరి శృంగార బంధాల భాగేశ్వరి
పరువమనే పరిచయము ప్రియలయలే ॥2॥
ఆ. శ్రీరస్తు సిగ్గే చిందిస్తా తొలియవస్సుకే వసంతుడా యావత్తూ నీకే అందిస్తా...
అ. ॥నువ్వేనా రంభా॥ ఆ. ॥నీతోనే ధంకా॥

## రక్తాభిషేకం సంగీతం : ఇళయరాజా గానం : బాలు,జానకి

ప. అ. బంగారు చిన్నదానా బాజా బంతూలదానా
బాజా బంతూలమీద బంతిపూలు సోకే ఓ చిన్నదానా ॥2॥
సోకో అమ్మాడి పూతరేకో కంగాళి కోక తాకో చే తగిలే ఓ చిన్నదానా...
ఆ. గుంటూరు చిన్నవాడ ఉడుకు కన్నులవాడా
ఉడుకు కన్నులతోటి గుండె కొల్లగొట్టే ఓ చిన్నవాడా ॥2॥
విందులే గున్నమావి చిందు నా కన్నెమోవికందం ఓ చిన్నవాడా
చ. అ. ఎదుగుతున్న ఆ ఎత్తులు సొగసుగున్న నా సొత్తులు
చిగురు వేసే నీ సోకులు పొగరుచెట్టు మారాకులు
ఆ. ఆమాట నువ్వంటే సిగ్గేస్తది నా పైట గుట్టంతా ఒగ్గేస్తది
అంటే అన్నావుగాను పిల్లోడో అంతా కాజేసి పోబాకో
అ. ఇన్ని అంతాలు ఒగ్గి నేనేడకెడతా ఓ చిన్నదానా ఆ. ॥గుంటూరు॥అ. ॥బంగారు॥
చ. ఆ. తలకుబోసుకొచ్చానయ్యో తలుపుతీసి ఉంచానయ్యో
నులకమంచం వేసానయ్యో ఉలవచారు కాచానయ్యో
అ. అట్టంటే నా కోటి కూసేత్తది చిట్టింటి నీ గింజ మేసేత్తది
అంతా బాగున్నకాడ ఓలమ్మి సంతా బేరాలు వద్దమ్మి
ఆ. ఇన్ని వాటాలు చూసి నేనేడకెడతా ఓ చిన్నవాడా ॥అ॥బంగారం ॥గుంటూరు॥2

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....


### ప్రియతమా — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,చిత్ర

ఐ లవ్ యూ ఐ లవ్ యూ
ప. ప్రియతమా ప్రియతమా ప్రియతమా తనువులా తగిలినా హృదయమా
మల్లెలే తెచ్చి మాలలే గుచ్చే జాబిలమ్మ – హాయ్
వెన్నెలేపోసి వేణువేపాడే కోకిలమ్మా హాయ్ ప్రేమా నీవే భామా.. ఆ. ॥ప్రియతమా॥
చ. అ. చలివేద పాఠం ఒకసారి వల్లెవేయవా
ఆ. గిలిగింత రాగం తొలిసారి నేర్పి చూడవా
అ. అది ప్రేమ లాంఛనం మధుమాసమీ దినం
ఆ. మరుమల్లె శోభనం పరదాల సాధనం
అ. తారలన్నీ ధారపోసే సోయగాలు నీవిలే
ఆ. వాంఛలన్నీ ఆరిపోయే వాయిదాలు వేయకే
అ. భ్రమరికా కమలమా ఆ. రారా మేఘశ్యామా ఆ. ॥ప్రియతమా॥
చ. ఆ. బృందా విహారం ప్రియ సామవేద గానమై
ఆ. రోజా కుటీరం మన సామ్యవాద రూపమై
ఆ. ఒకసారి ఇద్దరం అవుదాము ఒక్కరం
అ. మదికోరు పుష్కరం మనసైన కాపురం
ఆ. ఆకసాన దాటిపోయే ఆశయాలు నావిలే
అ. పాలపుంత కోరుకున్న పాయసాలు తీపిలే
ఆ. మధువని మధుపమా అ. ఏలా ఈ హంగామా ఆ. ॥ప్రియతమా॥

MOHANPUBLICATIONS.COM

### అశోక చక్రవర్తి — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,జానకి

ప. ఆ. ఎందరో మహానుభావులు అ. ఆహా
ఒక్కరికే వందనము ॥2॥
అ. ఉర్మిళా ఏమిటది ఆ. పల్లవి అ. పల్లవా అల్లరా
ఆ. నాభక్తి నీకల్లరిగా వుందాబావా అ. ఇదిభక్తి కాదు పిచ్చి
ఆ. భక్తిప్రేమ ఇవన్నీ పిచ్చేబావా అ. సరేలే
ఆ. ఆరోజు త్యాగరాజుగారు రామభక్తితో పాడితే ఈ రోజు నేను
ప్రేమ భక్తితో పాడుతున్నాను అ. ఇదిగా
ఆ. పాడతాను పాడి తీరతాను
ప. ఆ. ఎందరో మహానుభావులు ఒక్కరికే వందనము ॥2॥
ఒడినే గుడిగా మలచి తమనే వలచి పిలచేవేళా
అ. ఎందరో మహానుభావులు సుందరికే వందనము ॥2॥
ఎదలో ఎదుటే వెలసి వలపై ఇలపై నిలిచేవేళ ఆ. ॥ఎందరో॥
చ. ఆ. నీరాధనేరా పాడాలిరా రాసలీల అ. శ్రీకృష్ణుడల్లే వస్తానులే వేసి ఈల
ఆ. నీకెందుకాదేవి పూజా నేనుండగా బ్రహ్మచారి అ. పూజారినే వలచుటేలా ఈదేవతే కాలుజారి
ఆ. అందుకో మహానుభావుడా కౌగిలినే కానుకగా
అ. ఆపవే బాలికా చాలికా... ఆ. ॥ఎందరో॥ అ. ॥ఎందరో॥
చ. అ. నీకొంగు జారి శృంగారమే ఆరబోసే ఆ. నీ దొంగ చూపే నాలేత ప్రాణాలుతీసే
ఆ. నిన్నంటుకున్నాక రేయి నున్నంటుకోనంది బాలా
అ. గుళ్ళోకి నే తెచ్చుకుంటే మెళ్లోకి పోయింది మాలా
అ. అందుకే వరించు ఘాటుగా ఇమ్మనకా పొమ్మనకా
ఆ. ఆపరా ఆగదా తొందరా అ. ॥ఎందరో॥ ఆ. ॥ఎందరో॥

### ప్రేమవిజేత — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,జానకి

ప. అ. నీలో అలగోదారి ఎన్నెలా నండూరి ఎంకిలా నవ్వింది నాతోడుగా
ఆ. నీలో తొలిఅందాల తోటలే ఆత్రేయ పాటలా ఉన్నాయి నా నీడగా
అ. వలపుల పులకింతే వెలుగుకు గిలిగింత
ఆ. ఎదలే పలికేవేళా వదలనిక ఆ. ॥నీలో॥



చ. అ. నీపేరు వయ్యారమా నడిచిన శృంగారమా అందాలుచూసా నీ అలల నడుమా
ఆ. నీపేరు సంగీతమా వలచిన సాయంత్రమా ఏరాగమైనా నీమనసు మహిమా
అ. నీహంస నాదమే నా సూర్య వేదమై ఆ. నీ ప్రేమ రాగమే నారామ కీర్తనై
అ. నీరూపమే ఒక ఆలాపనై ఆ. ఆలోచనే ప్రియ ఆరాధనై...
అ. నీలో అలగోదారి ఎన్నెలా నండూరి ఎంకిలా ఆ. ॥నీలో॥
ఆ. మలిసంజలలో పొంచివున్నా చలివిందులకే వేచివున్నా
బిడియాల బుగ్గెరుపో పరువాల కన్నెరుపో
చ ఆ. నాగుండె ఏ తాళమో తెలియని ఉల్లాసమే ఉప్పొంగిపోయె నీతపన వలన
అ. నా గొంతు ఏరాగమో అడిగెను నీతాళమే ఉ్రరూతలూగే నీమనసుతోనే
ఆ. ఏ పొన్న పూసినా నీనవ్వులేనని అ. ఏవెన్నదోచినా నీవన్నెలేనని
ఆ. ఉన్నాయిలే కలలా ఆశలే అ. తెల్లారినా ఇక నీజాతరే
అ. ॥నీలో॥ ఆ. ॥నీలో॥

### అమావాస్య చంద్రుడు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,జానకి

ప. సుందరమో సుమధురమో చందురుడందిన చందన శీతలమో...
మలయజమారుత శీకరమో మనసిజరాగ వశీకరమో ॥సుందరమో॥
ఆ ఆ ఆ ....ఆ ఆ ఆ ....ఆ ఆ ఆ .......
చ.ఆ. ఆనందాలే యోగాలైతే హంసానంది రాగాలైతే నవవసంత గానాలేవో సాగేనులే
సురవీణా నాదాలెన్నో మోగేనులే
అ. వేకువలో వెన్నెలలో చుక్కల చూడని కోవెలలో
మానుల కొమ్మలు ఊగిన కోయిల ఊదిన వేణువు గీతికలో
ఆ. ॥సందరమో॥ అ. ॥సుందరమో॥
చ. అ. అందాలన్నీ అందేవేళా ॥2॥ బంధాలన్నీ పొందేవేళా
కన్నుల్లో గంగా యమునా పొంగేనులే కౌగిట్లో సంగమమేదో సాగేనులే
ఆ. కోరికలే శారికలై ఆడినపాడిన సందడిలో
మల్లెల తోపుల పిల్లన గ్రోవులు పల్లవిపాడిన సందిలలో ఆ.॥సుందరమో॥ అ.॥సుందరమో॥

### చక్రవ్యూహం — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,చిత్ర

ప. అ. ఆశలుపూసే ఆమనిలో ఆ. అల్లుకుపోయే ప్రేమలలో
అ. నీ అందం చందం ఆ. అరె ఛం ఛం ఛం ఛం ॥2॥
అ. అరె ఏమి దాహమో అది ఎంత గాఢమైనదో ఆ. ॥ఆశలు॥
చ. ఆ. కనులే పిలిచి కలలే నిలిచి కలిమి కథలో మెరిసే హృదయం
అ. వలపే మధురం వయసే మధురం బ్రతుకు పరువం జతలో మధురం
ఆ. ఈ చైత్రమాసం పూలారబోసే శృంగార సౌధాలనీడలలో
అ. ఓ ప్రేమగీతం రాగాలు తీసే ఈ జంట ప్రాణాల కౌగిళ్ళలో ఆ॥ఆశలు॥
చ. అ. నీ వేణుగానం మంజీరగీతం పూయించె నీలో శ్రీ పారిజాతం
ఆ. లయలే ఒడిలో ప్రియభావనగా పలికేశృతిలో ఒణికే అధరం
అ. ఆ జన్మబంధం గారాలు తీసే క్రీగంటి గానాల పల్లవిలో
ఆ. ఆకాశమైనా వేదాలుపాడే అందాల బంధాల సందిళ్ళలో ॥ఆశలుపూసే॥

### ఆ ఒక్కటీ అడక్కు — సంగీతం : ఇళయరాజా — గానం : బాలు,జానకి

ప. ఆ. కో క్కో క్కొ క్కొ కోనా కోనా కోలాటకి తోడైరానా
అ. ఆ కొండలో వుంది కోనా
ఆ. జా జా జా జా జాజుల్లోనా సయ్యాటలో నేనే జాణ
ఆ కోన అందాలలోనా ఆ తైతక్కలాడే తిక్కమ్మకాడ
అ. కైపెక్కే కంటి పాపమ్మ కాడ వాలిందిలే నా పిట్ట రంపపం॥ ఆ. ॥కో కో క్కోనా॥
చ. అ. చేమంతి పువ్వంటి చిలక చెయ్యేస్తే రేగింది శృంగార జింక
ఆ. లాగేస్తే నాకేగా ఇంక కవ్వింతకొస్తుంది కౌగిళ్ళ డొంక
అ. గిల్లేస్తే పుట్టాల గీతాలెన్నో ఆ. గీతాలే పాడాల అందాలెన్నో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. నిద్దట్లో లేడైనా లేవాలమ్మో దుప్పట్లో కోడైనా కుయ్యాలమ్మో
అ. కవ్వింతలకు వెల్‌కం సొగసుకు నా స్వాగతం లౌచెయ్ చక చక లక్కీవేటలో ఆ. ॥కోకోక్కొ॥
చ. ఆ. నేనైతే నెల్లూరిజాణ నీ ప్రేమగుండాన ముంచింది పెన్నా
అ. నేనేలే బెజవాడదాదా నీవేళ్ళు వేపాడి ఆడింది కృష్ణ
ఆ. నీకొంగు తానాలు చేయాలెన్నో అ. నీ దోర దోపిళ్ళు కావాలెన్నో
అ. ఆకాశ దీపాలు పెట్టాలయ్యో అ. సాయంత్ర రూపాలు ముట్టాలమ్మో
ఆ. కవ్వింతలకు వెల్‌కం సొగసుకు నా స్వాగతం లౌచెయ్ చక చక లక్కీవేటలో
ఆ. ॥కో కో క్కో ॥

## వారసుడొచ్చాడు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,చిత్ర

ప. అ. నీ అందం నా ప్రేమ గీతా గోవిందం – నీవర్ణం నా కీరవాణి సంకేతం
ఆ. నీరాగం ఏ ప్రేమ వీణాసంగీతం–ఈ యోగం నీజీవధారా సంయోగం
అ. వయ్యారి రూపం గాంధార శిల్పం శృంగారదీపం వెలిగిస్తే
ఆ. నీ చూపుకోణం సంధించుబాణం నాలేత ప్రాయం వేధిస్తే ॥నీ అందం॥
చ. అ. జీరాడు కుచ్చిళ్ళు పారాడు పాదాల పారాణి వేదాలు గమకించగా
ఆ. కోరాడు మీసాల తారాడు మోసాల నామందహాసాలు చమకించగా
అ. ఆరారు ఋతువుల్లో అల్లారు ముద్దుల్లో ఎదగంట తాళాలు వినిపించగా
ఆ. ఆషఢమేఘాల ఆవేశగీతాలు సరికొత్తభావాలు సవరించగా
అ. నీకోసమే ఈడు నేను వేచాములే ఆ. నీకోసమే నాలో నన్నే దాచానులే
అ. నిను పిలిచాను మలిసందె పేరంటం
ఆ. ఇక మొదలాయె పొదరింటి పోరాటం ఆరాటం ॥నీ అందం॥
చ. ఆ. హంసల్లె వచ్చింది హింసల్లె గిచ్చింది నీ నవ్వు నా పువ్వు వికసించగా
అ. మాటల్లె వచ్చింది మనసేదో విప్పింది వద్దన్నా నీమాట వలపించగా
ఆ. రెప్పల్లో కొచ్చింది రేపల్లె పాడింది నానువ్వు నీనేను క్రీడించగా
అ. గాథల్లో నిదరోయి రాధమ్మ లేచింది నావేణువే నాకు వినిపించగా
ఆ. నీ పింఛమే కిలికించితాలు చేసిందిలే
అ. నాకోసమే ఈ పారిజాతం పూసిందిలే
ఆ. మన హృదయాలలో ప్రేమతారంగం
అ. స్వరబృందావిహారాల చిందేటి ఆనందం ॥నీ అందం॥

## అమ్మకొడుకు సంగీతం : ఇళయరాజా గానం : బాలు,చిత్ర

ప. అ. కోవెల గంటలు ఏమన్నవి ఆ. నా తొలిపూజలు నీకన్నవి
అ. ప్రేమకు నీ పెదవే పల్లవి ఆ. కన్నుల కాసిన జాబిల్లివీ....
అ. కోవెల ఆ ॥నా తొలి॥
చ. అ. మల్లెజాజుల్లో వాసనే మౌనమూ మత్తెక్కించే ఆ మౌనమే ప్రాణమూ ॥2
ఆ. పూలలో తేనెలు గాలికే హారము నింగిలో తారలు వానకే రాగము
ఆ. తొలకరి అనుభవం తొడిమకు పులకరం॥2॥ తేనెపాలు చిలికిన వయసుల
అ. ॥కోవెల॥ ఆ. ॥నా తొలి॥
చ. ఆ. వెన్నెల్లో వేడి కన్నులే మూయదు ఏదో ఆరాటం ఎంతకీ తీరదు ॥2॥
అ. గుండెలో వేసవి చూపుతో ఆరదు ఆ. మనసులో పరిచయం–ఎదలకు పరిణయం॥2
అ. పెదవుల పరిచయం – ఎదలకు పరిణయం ॥2॥
ఆగవేల మరచిన వయసున అ. ॥కోవెల॥

## అనుమానాస్పదం సంగీతం : ఇళయరాజా గానం : శ్రేయోఘోషల్

ప. కుయిలాలో కుయిలాలో చిలక చిలక చిలక ॥2
హొయిలాలో హొయిలాలో తొడిమ నడుము నలక
చలిగాలి తగిలె గిలిగింత రేగితే
తనువంత రగిలి రకరకాల సెగలు తెగ మొదలెడితే ॥కుయిలాలో॥



చ. తననా తతత రరరా...
అల్లోమల్లో ఎన్నాళ్ళుగా దాచానీ పరువాలు ప్రాయాలు
అల్లీబిల్లీ పిల్లే నిన్ను కోరింది సందేపొద్దు సాయాలు
సంకురాత్రి వచ్చేదాకా కన్నె బంతి ఆగేదా తేనెటీగ వాలేలోగా తెల్లవారి పోయేదా
కుయిలాలో కుయిలాలో ఎన్ని తపనలో తాయిలాలో
తాయిలాలో తాయిలాలో ఉలికి ఉలికి పడక ॥కోయిలాలో॥
చ. తననా తంతర తనన...
వన్నె చిన్నెలున్నాయని అన్నారే అయినోళ్లు కానోళ్ళు
కన్నె తొనలొచ్చాయని చెప్పారే కుర్రోళ్ళు వెర్రోళ్ళు
అందమారబోసేదాకా సందెపొద్దు వాలేనా అగ్గిమంట ఆరేదాకా ఆడగాలి ఆగేనా
కుయిలాలో కుయిలాలో వేయవద్దులే వాయిదాలో
హొయిలాలో హొయిలాలో మెగలి పొదలొ పడక ॥కుయిలాలో॥

## అనుమానాస్పదం సంగీతం : ఇళయరాజా

## గానం : శ్రేయోఘోషల్,విజయ్ ఏసుదాసు

ప. ఆ. నిను వెతికి వెతికి చూసి అలిసింది పడుచు వయసు
నిను తలచి తలచి మనసు నలిగింది నీకు తెలుసు
మరుపైన వలపుమేళా మెరుపైన మేఘమాలా
పన్నీటి కలువపూలా వెన్నెల్లు కరుగువేళా
కనరాని చారుశీలా...ఓమైలవ్..ఓమైలవ్... ॥నినువెతికి॥
చ. ఆ. మన అసలు పేరు నీడ అడుగడుగు తోడుగా
అ. కథనడుపు తమరి జాడ కనపడదు వేరుగా
ఆ. కరిమబ్బు చాటు తారా – కనిపించినా సితారా
అ. చిరుచీకటింటి నీడా వెలిగింది కంటి నిండా
ఆ. విరహ ఆలయానా విరజాజి హారతేలా
అ. ముగిసింది చేదు కాలం బిగిసింది ప్రేమ గాలం
ఆ. చిరుకనుల వెలుగులే వలపు గెలుపులై ॥నినువెతికి॥
చ. అ. ఉసిగొలుపు ఉడుకుతనము చలిపొగరు చాలులే
అ. కుదురైన కలికి తనమా కసికథలు చెప్పకే
ఆ. ఎదకెదుగు చిలిపి తనమా సొదపెట్టి చంపుతావా
అ. పొదలడుగు వలపు తనమా పెదవుల్లొ దాచుతావా
ఆ. నిదురమ్మ పలకరింత నిన్ను హాయి వలచినంత
అ. హృదయాల సీమలోన ఎద గాన కోయిలేనా
మన ఏడుజన్మలే ఏడు రంగులై కలిసెనా ॥నినువెతికి॥

## అనుమానాస్పదం సంగీతం : ఇళయరాజా

## గానం : హరిహరన్,సాధనాసర్‌గమ్

ప. అ. మల్లెల్లో ఇల్లేసెయ్ చందమామా చందమామా
ఆ. వెన్నెల్లో చల్లేసెయ్ చందమామా చందమామా
అ. ప్రేమకథలెన్నో విన్నావా ప్రేమజతలెన్నో చూసావా
మామనవి మన్నించి దీవించి వెళ్ళలేవా ॥మల్లెల్లో॥
చ. ఆ. కొండమల్లి పూలు చల్లివెళ్ళకు గుండె గిల్లివేదన పెంచి వెళ్ళకు
అ. హెచ్చుతగ్గు కాంతుల వేడిపెంచకు ఇచ్చిపుచ్చుకున్నచోట ఈలవేయకు
ఆ. నీలోన రాగాల ఆలాపనంతా ఈచోట దాటేనా అన్వేషణా
అ. రోజూ నీ ప్రేమ నాటకం ఈ రోజు ఆడేవు బూటకం
ఆ. ఆడించు పాడించు నీ వానలోనా వేచాను ఇన్నాళ్ళు వేసవల్లె
అ. ॥మల్లెల్లో॥ ఆ. ॥వెన్నెల్లు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. అ. నల్లమబ్బుచోట నవ్వులెందుకో తెల్లచీర అంచున దూకుడెందుకో
ఆ. అచ్చమైన ఆశకు అల్లరెందుకో మచ్చపడ్డ ఈడున గిల్లుగెందుకో
అ. నీరెండలే కాసే నయనాల మీద నీకన్నులే చూస్తె ఆవేదనా
ఆ. ఆ వేడి చూసె ఈ కళ్ళలోనే శిల్పమ్మ దూకుళ్ళు సిరివెన్నెలేనా
అ. శాసించి పాలించు ఈ రేయిలోనా దీపాలు పూయాలి హాయిగానే ॥మల్లెల్లో॥వెన్నెల్లు॥

### త్రినేత్రుడు సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,జానకి

ప. అ. నాటు కొట్టుడు వీరకొట్టుడు కన్నుకొట్టుడు రెచ్చగొట్టె చంటిపిల్లడు పాలకొచ్చాడే
అ. నాటుకొట్టుడు వీరకొట్టుడు దంచికొట్టుడు దద్దరిల్లే చంటిపిల్లడు పండు గిచ్చాడే
అ. యీడు దుప్పట్లో మనజోడు చప్పట్లు
ఆ. పొద్దు చీకట్లో మన ముద్దు ముచ్చట్లు
అ. కౌగిలిలో సిగ్గుబలి గాలి బాలియుయోయమో ॥నాటుకొట్టుడు॥
చ. అ. ముట్టడించి కొట్టాలా బుగ్గల్లో నా ముంజు
ఆ. మంథగించి తొక్కాలా మంచాలే యీ పొద్దు
అ. కోకపల్లి రాజ్యంలో కోటగుమ్మం యేదుందో ఆనకట్టు కట్టెదాకా ఆరాటలమ్మో
ఆ. చుట్టిపట్టి పట్టాలా కౌగిట్లో నా సొందు
అ. కచ్చుతప్పి పోవాలా చీరమ్మే కాసేపు చిక్కువిప్పుతీసే దాకా మోమాటలమ్మో
ఆ. శృంగారానికి సింగంలాంటి చిన్నోడొస్తుంటే
అ. సిగ్గు ఎగ్గుపుట్టి నాలో నుగ్గయిపోతుంటే
ఆ. తాకిడివేళ చెలి తట్టుకోవాల కస్సుబుస్సు పూజలతో కాముడికి నమోనయో ॥నాటు॥
ఆ. చెప్పగింత కొట్టాలా మైకంలో మారాకు
ఆ. అప్పగింతలీయాలా మెత్తంగా యీనాడు
అ. పూలపల్లి తాలూకా పాలకొల్లు సంతల్లో పండుకోసి వెళ్ళేదాకా పంతాలేనమ్మో
ఆ. దండయాత్ర చేయాలా దండంతో ఓనాడు
అ. ఎండ వెన్నెలవ్వాల ఏనాడో ఏనాడు
అ. పూలపల్లి తాలూకా పూతరేకు సందుల్లో తేనెబొట్టు పెట్టిన్నాడే పేరంటాలమ్మో
అ. వయ్యారానికి ఉయ్యారొస్తే ఊగేగూస్తుంది
అ. ఉట్టిపట్టి కట్టీ కొట్టె ఊపేవస్తుంటే
ఆ. గుద్దులాటల్లో తొలి ముద్దులాటలో మొగ్గేలిచ్చి మోజులతో ప్రేమలకే గుబో గుబో ॥నాటు॥

### రాజావిక్రమార్క సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,చిత్ర

ప. ఆ. నాగినివో భోగినివో కామ కళా యోగినివో
వెన్నెలకి విభావరివో జాబిలికి సహోదరివో
పానుపైనది నా ప్రాయం మసక రాతిరిలో ॥నాగినివో॥
అ. నాగవిభో నాకు ప్రభో నాట్యకళా నాధుడవో
కన్నెలకే వసంతుడివో ఆమనిలో అనంతుడవో
కాటు కోరెను నా అందం కౌగిలింతలలో ॥నాగినివో॥
చ. ఆ. చందనాల చెట్టుక్రింద తందనాల పక్కవేసా సాగనీరా రాసలీల
అ. కుబుసమే వీడినా కుర్రదానా రోసమే చూపనా ఒంటిమీదా
వాటేస్తావో కాటేస్తావో చాటేముంది సరస క్రీడల్లో ఓఓ ॥నాగినివో॥
చ. అ. నాగులేటి కోనలోన రేవులేని నావలాగా రేగిపోనా రెచ్చిపోనా
ఆ. పుట్టలో పాలనే పోసుకోరా పూతలో తేనెనే దోచుకోరా
అ. ఉయ్యాలూగే వయ్యారాలే ఒళ్ళోకొచ్చే నాదానందంలో ॥నాగవిభో॥

### రాజావిక్రమార్క సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,జానకి కోరస్

ప. కో. ఏలేలో ఏలేలో ఏలో ఏలో ఏలో ఏలో ॥2॥
అ. కొండకోన తాంబూలాలే ఇచ్చేనంటా
ఆ. కోకిలమ్మ పేరంటాలే వచ్చేనంటా



అ. ఎంకిపాట పాడుకుంటూ ఆ. వెన్నెలంతా పంచుకుంటా జాలీ
అ. గోరింత పండేటి వాలేటి పొద్దుల్లో నీ జంట నేనుంట ఆ. ॥కొండకోన॥
చ. అ. ఎదలోకి జరుగు పొదరింట కరుగు
నే ముట్టుకున్న నా ముద్దబంతి ముద్దుకే జల్లెడ
ఆ. చినవాడి పొగరు చిగురాకు వగరు
లోగుట్టులాగ తట్టుకుంటా సాగిపో చంద్రుడు
అ. పచ్చంగా మెరిసేటి నీ కళ్ళు రామచిలకమ్మ
ఆ. గారంగా పట్టేటి కౌగిళ్ళు కన్నె వరవమ్మ నాట్యాల నట్టిళ్ళు
విరబూసిన పులకింతల పందిట్లో అ.॥కొండకోన॥
చ. ఆ. పెదవింత కొరుకు మధువంత దొరుకు చిన్నోళ్ళ జంట వెయ్యేళ్ళపంట
వెన్నలో మీగడా తొలిసిగ్గు చెరిపే చలిముద్దు లెరుపు
మా ప్రేమతంట నీకెందుకంటావెళ్ళిపో సూర్యుడా
అ. మ్రోగేటి చీకట్లు మేఘాలు నను తాకేటి నీ ప్రేమ దాహాలు
అ. అలిగేటి నీ కంటి దీపాలు ముద్దులలిగేటి నా కన్నెతాపాలు
ముసి నవ్వుల ముఖవీణల ముంగిట్లో అ. ॥కొండకోన॥

### రాజావిక్రమార్క సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,కోరస్

ప. ఏరారోయ్ సూర్యుణ్ణి జాబిల్లి వాటేసుకుంది ఏరారోయ్ ।72
మేఘాన్ని మెరుపొచ్చి కాటేసుకుంది ఏరారోయ్ ।2
తాగినోళ్ళ తందనాలు వాగకుంటే వందనాలు
తైతక్కలాడేటి రేచుక్కనే చూసి కైపెక్కిపోతారు ॥ఏరారోయ్॥
చ. పల్లవొచ్చె నా గొంతులో వెల్లువొచ్చె నా గుండెలో పుట్టుకొచ్చె ఎన్నెన్ని రాగాలో గుండెలో
మందుకొట్టి వళ్ళెందుకో చిందులేసి తుళ్ళింతలో కైపులోన ఎన్నెన్ని కావ్యాలో రేపనగలేదురా
అనీ ఉమర్రు ఖయ్యాము అన్నాడు రా నేడన్నదే నీదని గుడిపాటి చలమయ్య చెప్పాడురా
రసవీరా కసితీరా ఏరింటి చేపల్లే గూటింటి గువ్వల్లే నే తేలిపోతారోయ్ ॥ఏరారోయ్॥
చ. దేవదాసు తాగేడురా వేదమేదో చెప్పాడు రా విశ్వదాభిరామున్ని నేనేరోయ్
వంటికేమో ఈడొచ్చేరా ఇంటికొస్తే తోడేదిరాపుత్తడంటి పూర్ణమ్మ ఏడున్నదో
శృంగార శ్రీనాధుడు ఎన్నెన్నో సీసాలు చెప్పాడు రా
సంసార శ్రీనాధుడై ఎన్నెన్నో వ్యాసాలు రాస్తానురా
ప్రియురాలా జవరాలా నీ చేప కన్నల్లే
నీ కంటిపాపల్లే నేనుండిపోతాలే ॥ఏరారోయ్॥

### బలరామకృష్ణులు సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,చిత్ర బృందం

ప. కో. నీ వయస్సులో ఉషస్సుకే నమస్సుమాంజలి
నీ మనస్సులో తపస్సుకే శిరస్సు వంచనీ
ఆ. నీ వయస్సులో ఉషస్సుకే నమస్సుమాంజలి
అ. నీ మనస్సులో తపస్సుకే శిరస్సు వంచనీ
ఆ. లాలిలో స్వరాలలో వినీల మేఘమాల నీడలో ప్రాణవేణువూదుకున్న ॥నీవయసస్సు॥
చ. అ. వయసుకు చెలివో ప్రియ చెలివో తెలియదుగాని చిలకలకొలికి మనసిపుడు తెలుపవే
ఆ. వలపుల వలవో ఒక కలవో ఎరుగనుగాని కనులలో వెలిగే కథలిపుడు తెలిసెలే
అ. నీ లయ ఎదకేలయ ఆ. నీ దయ చెలి నీదయ
అ. కోకిలమ్మ పెళ్ళివిందు కొమ్మలన్ని కోరుకున్న... ॥నీవయస్సు॥
చ. ఆ. ఒకరికి ఒకరై శృతి ఒకటై బ్రతుకొక పాటై పలికిన ఎదలో తొలిపలుకు వలపులే
అ. మనసున మనసై ఒక మనిషై మరువని తోడై నడిచిన కథలో అడుగడుగు మమతలే
ఆ. మల్లెలా విరిజల్లులా ఆ. వెల్లువో హరివిల్లువో
ఆ. వాంఛలమ్మ రోజుకొక్క మేజువాణి చేసుకున్న ॥నీవయస్సు॥

### కొదమసింహం సంగీతం : రాజ్-కోటి గానం : బాలు,చిత్ర

ప. అ. చక్కిలిగింతల రాగం ఓ ముద్దిస్తుంటే మురిపిస్తుంటే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చెక్కిలిగుంటల గీతం..ఓ ప్రియా ....యా...యా...యా...
ఆ. ఎక్కడ దాచను అందం నువ్వు కవ్విస్తుంటే కాటేస్తుంటే చుక్కలు చూడని ప్రాయం
ఆ. ఓ ప్రియా...యా...యా...యా...సాయంత్రంవేళ సంపంగిబాల శృంగారమాల
మెళ్ళోన వేసి ఒళ్ళోన చేరగా యా...యా...యా... ॥చక్కిలి॥
చ. అ. కౌగిట్లో ఆ కళ్ళు కవ్వించే పోకళ్ళు మొత్తంగా కోరిందమ్మ మోజు
ఆ. పాలల్లో మీగళ్ళు పరువాల ఎంగిళ్ళు మెత్తంగా దోచాడమ్మో మోజు
అ. వచ్చాక సొగసు వద్దంటే ఒరుసు గుచ్చెత్తి పిచ్చెక్కించే గుమ్మ సొగసు
అ. ఊ అంటే తంటా ఆ. ఊపందుకుంటా
ఆ. నీ అండ కన్నేసి నాగుండె వెన్నేసి ఓ ముద్దు నాటెయ్యాలీ రోజు ॥ఎక్కడ॥
చ. ఆ. చూపుల్లో బాణాలు సుఖమైన గాయాలు కోరింది కోలాటాల ఈడు
అ. నీ ప్రేమగానాలు లేలేత దానాలు – దక్కందే పోలేదమ్మో వీడు
ఆ. గిలిగింత గిచ్చుళ్ళు పులకింత పొత్తిళ్ళు ముంగిట్లో ముగ్గేస్తుంటే నాకు మనసు
అ. సయ్యంటే జంట ఆ. చెయ్యందుకుంటా
అ. బుడమేటి పొంగంటి బిడియాల బెట్టంతా ఒడిలోనే దులిపేస్తాలే చూడు ॥చక్కిలి॥

**కొదమసింహం** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

కో. స్టార్ స్టార్ మెగాస్టార్ స్టార్...
ప. అ. జపం జపంజపం కొంగజపం తపం తపం తపం దొంగతపం
నేనే బ్రేకేసా కాలానికి నేనే కాపేశా అందానికి
మగసిరిలో సొగసిరితో తధిగిణతోం ఇహం పరం నిరంతరం...
కో. స్టార్ స్టార్ మెగాస్టార్ స్టార్... ॥2॥
చ. అ. వెయ్ వెయ్ మరో స్టెప్పువెయ్ ఒకే లిప్పువై జోరుగా నాతోడుగా
ఆ. చెయ్ చెయ్ ఇలా బ్రేక్‌చెయ్ ఇదే షేకుచెయ్ సోకుగా నాజూకుగా
అ. ఇస్పేటురాజు...అరె కిస్ పెట్టుకుంటె
ఆ. డైమండ్‌రాణి దంగే అవుతుంటే లౌబాయ్ లబ్బుజలన్ని చూపనా
ఆ. కౌబాయ్ కౌగిలింత గరం గరం గరం
కో. స్టార్ స్టార్ మెగాస్టార్ స్టార్... ॥జపం జపం॥
చ. ఆ. వెయ్ వెయ్ అలా గాలమెయ్ ఇలా శూలమెయ్ రాజులా నటరాజులా...
అ. చెయ్ చెయ్ భలే ట్యాప్‌చెయ్ సరి ట్విస్ట్‌చెయ్ మోతగా తొలిమోజుగా
ఆ. నువ్వే నా బాసు నీ తోనే ఊసు
అ. అందాల ఊసే ఆఠీను ఆసు – హార్టుబీటు తోటి తాళమెయ్యనా..
అరె వాటమైన వన్నెలన్ని సుఖం సుఖం సుఖం సుఖం
కో. స్టార్ స్టార్ మెగాస్టార్ స్టార్... ॥జపం జపం॥

**గోవిందా గోవిందా** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఓ నవీనా నవీనా నవీనా ఓ...ఈ జగానా నువ్వేనా హసీనా ఓ...
ఏమి పులకింత ఇది ఎంత గిలిగింత ఇది ఎంత ఘాటుప్రేమ తాకిడో.. ॥ఓ నవీనా॥
చ. ఆ. కోపమైన కాకచూచి కొమ్మచాటు షోకులన్నీ తడిమే వేడిలో
అ. కోకిలైన కాకపోతే మొగ్గలైన అందమంటూ అడిగే వేళలో
ఆ. నీలోని తడి అందాలు శృంగార మకరందాలు
ఆ. నీ తీపి మకరందాలు దోచేసె నా స్వాప్నాలు
అ. వసంతమాడే వయస్సు నీదే
ఆ. అని తెలిసిన సరసుడు కలసిన పురుషుడు జతపడితే అ. ॥నవీనా॥
చ. ఆ. ఒంపులోని సొంపులన్ని చెంపలోని కెంపులిచ్చి ఒదిగేవేళలో
అ. నిద్దరోని కొత్తపిచ్చి నిన్నుచూచి కన్నుగిచ్చి కలిసే ఆశలో
ఆ. అల్లారు వయ్యారాలే అల్లాడిపోయేవేళ
అ. చల్లారు పొద్దుల్లోనా ఊపెయ్యనా ఉయ్యాలా
ఆ. ఇదేమి గోలో వరించు వేళ
అ. మనసెరిగిన సొగసరి మదనుడి మగసిరి కలబడితే ॥ఓ నవీనా॥



**యముడికిమొగుడు** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,జానకి**

ప. కో. సుప్రీం హీరో హా హా హా స్వీట్ హార్ట్ కుకు కుకు కుకు కుకుకు ॥2
ఆ. అందం హిందోళం అధరం తాంబూలం
ఆ. అసలే చలికాలం రగిలే సుమబాణం
ఆ. సంధ్యారాగాలెన్నో పెదవుల దాగినవేళా
ఆ. ఒళ్లో మెత్తని మన్మధ వొత్తిడి సాగినవేళా
అ. అందనిది అందాలనిధి అందగానే సందేరాళగనే
నాశ్రుతి మించెను నీ లయ పెంచెనులే ॥కు కు కుకూ॥
చ. అ. చలిలో దుప్పటికెత్తిన ముద్దుల పంటలలో
ఆ. తొలిగా ముచ్చటలారని ముచ్చిలి గుంటలలో
అ. గుమ్మెత్తె కొమ్మమీద గుమ్మళ్ళే కాయగా
ఆ. పైటమ్మే వాలుతుంది పరువాలే దాయగా
అ. ఉసిగొలిపే రుచి తెలిపే తొలివలపే హా...
ఆ. మొటిమలపై పొదమెరుపై జతకలిపే హా..
అ. తీయనిది తెరతీయనిది ఆ. తీరా అది చేజిక్కినది
ఆ. మొగ్గలు విచ్చెను బుగ్గలు పిండగనే హా... ॥సుప్రీం హీరో॥
చ. ఆ. వలపే హత్తుకుపోయిన కౌగిలి అంచులలో
అ. వయసే జివ్వునలాగిన వెన్నెల మంచులలో
ఆ. గిచ్చుళ్ళ వీణమీద కృతులెన్నో పాడగా
అ. చిచ్చుళ్ళ హాయిమీద నిదురంతా మాయగా
ఆ. తొలి ఉడుకే ఒడిదుడుకై చలిచినుకై హా...పెనవేసి పెదవడిగే ప్రేమలతో హే...
అ. ఇచ్చినది కడు నచ్చినది రేపంటే నను గిచ్చినది అక్కర కొచ్చిన చక్కని సోయగమే
॥కుకు కుకూ॥ అందం ॥

**యముడికి మొగుడు** **సంగీతం : రాజ్-కోటి** **గానం : నాగూర్,జానకి**

ప. అ. బహుశా నిన్ను బందరులో చూసి ఉంటా తెలిసే నిను తొందరలో తాకి ఉంటా
నీ ఒంపులో నా కొంపలే నేనిప్పుడు వేసానులే
జళ్ళో పువ్వు ఒళ్ళో నవ్వు మళ్ళీ నవ్వేందింకెన్నడో
ఆ. బహుశా నీకు అందంలో నచ్చి ఉంటా సొగసే నీకు నిద్దరలో ఇచ్చి ఉంటా
కవ్వింపులో నా సొంపులే కైపెక్కగా వెలిగానులే
ఆకు వక్కా దిండు పక్కా చెమ్మా చెక్కా యింకెన్నడో
చ. అ. అటో అందము ఇటో అందము అసలే అందమంటుండగా
ఆ. ఒకే పరువము చెరో ప్రక్కగా ఇక నీ సొంతమవుతుండగా
అ. ఊసులాడి ఊరించుకో ఊపుమీద కవ్వించుకో
ఆ. రాత్రి పగలే రప్పించుకో రాసలీలే ఆడించుకో
అ. ఆమాటిచ్చి ఓమాటొచ్చి ఈ మాట్టిచ్చే రుచులందుకో
ఆ. ॥బహుశా॥ అ.॥ తెలిసే ॥
చ. ఆ. పొదచాటుగా పొరపాటుగా బులపాటాలు పండించగా
అ. చెలిపైటలో చలిపాటలే యమతాళాలు వాయించగా
ఆ. పూలుపెట్టి పండుందుకో పైటలాగి పాలించుకో
రెచ్చగొట్టి రేయుండిపో చిచ్చుపెట్టి సిగ్గందుకో
ఒకటే పిచ్చి నీలో హెచ్చి గిల్లిగిచ్చి లాలించుకో ॥బహుశా॥

**యముడికి మొగుడు** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,జానకి**

ప. ఆ. వానజల్లు గిల్లుతుంటే ఎట్టాగమ్మా నీటిముల్లే గుచ్చుతుంటే ఎట్టాగమ్మా
సన్న తొడిమంటి నడుముందిలే లయలేచూసి లాలించుకో
అ. వానజల్లు గిల్లుడింక తప్పదమ్మా నీటిముల్లే గుచ్చుకోక తప్పదమ్మా
చింతచితలాడు ఈ విందులో జతకావాలి జతచేరుకో ॥వానజల్లు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. అ. వానజల్లు చీరచాటు వన్నెలేరుకో వద్దులేదు నా భాషలో
ఆ. మబ్బుచాటు చందమామ సారెపెట్టుకో హద్దు లేదు ఈ హాయిలో
అ. కోడె ఊపిరే తాకితే ఈడు ఆవిరే ఆరదా
ఆ. కోకగాలులే సోకితే కోరికన్నదే రేగదా
అ. పడగొట్టేసి బతిమాలకే ఒడిచేరాను వాటేసుకో ॥వానజల్లు॥
చ. అ. అందమంత ఝల్లుమంటె అడ్డుతాకునా చీరకట్టు తానాగునా
ఆ. పాలపుంత ఎల్లువైతే పొంగుదాగునా జారుపైట తానాగునా
అ. కొత్తకోణమే ఎక్కడో పూలబాణమై తాకగా
ఆ. చల్లగాలిలో సన్నగా కూనిరాగమే పాడగా
అ. తొడగొట్టేసి జడివానకే గొడుగేశాను తలదాచుకో ॥వానజల్లు॥

**తాంబూలాలు** **సంగీతం : రాజ్-కోటి** **గానం : స్వర్ణలత**

ప. అ. వరుడో మరుడో ప్రియసుందరుడో తాంబూలాలు ఇచ్చేయి అమ్మాయికే
విదియో తదియో విధియో మదియో పలికించెయ్ పెళ్ళి ॥3॥ సన్నాయినే
అజంతాల అందాలన్ని తధింతాలు పలికిస్తుంటే చిలకపాపతుళ్ళిపడుతుంటే... ॥వరుడో॥
చ. మీనాలు అని మేషాలు అని లెక్కలేనాడు లేవుగా మేనాల ఘనమేళాల గడియోదే
వచ్చిన రేవుగా శిలయే చిగురించి జాజిపూల జావలి పాడు జాణలా
ఎదను శుభలేఖలెన్నో రాసే మౌనరాగాల లీలలా ఆశలే గ్రహరాశులై
తలంబ్రాలు చల్లేవేళ వరాలంది వచ్చేవేళ తారలే తధాస్తు అంటుంటే ॥వరుడో॥
చ. శ్రీవారి ప్రియగీతాలు వినిపించే నాలోన చాటుగా
మావారి మగ అందాలు కనిపించే ఆపైన సూటిగా
గతం నిదురించే నిన్నలాగా నేటితో కొత్త జంటతో
సుఖం ఎదురాయే నేను రాగా ఊరిలో అయిన వారిలో
ముద్దులాస్వరకట్నమే సరాగాలు పెంచేవేళ
శతాయుషులిచ్చే వేళ పల్లకీల పండగొస్తుంటే ॥వరుడో॥

**పెద్దింటల్లుడు** **సంగీతం : రాజ్-కోటి** **గానం : జేసుదాసు**

ప. అ. కన్నుకొట్టు కన్నుకొట్టు కందే బుగ్గే సిగ్గట్టు
ఆ. కొల్లగొట్టు కొల్లగొట్టు కోరెవన్నీ తాకట్టు
అ. దరికొస్తే దరువేస్తా ఆ. చిటికేస్తే అడుగేస్తా
అ. సందేళ సోకు సంపంగి రేకు చెట్టంటుకున్నాక చెప్పేది ఏముందిలే ॥కన్నుకొట్టు॥
చ. అ. జడలో మల్లెజాజి జతలో కొత్త పేజీ బరువే కరిగే పరమేశా
ఆ. చిలకముక్కందాలు చిదిమే ముక్కోపాలు పగలే వగలా జగదీశా
అ. పగలని పడదని అడిగితే అలగదా ఆ. ఎపుడని ఇపుడని వెనుకలే తిరగక
అ. కోరింది కోరి కొల్లేరుదాటి కొంపంటుకున్నాక చేసేది ఏముందిలే ॥కన్నుకొట్టు॥
చ. ఆ. తళుకే తాంబూలంగా పలుకే బంగారంగా పగలే మనకు పొలిమేర
అ. ముదిరే ముద్దాడంగా ముసిరే ఆషాడంగా పడనీ చినుకే మనసారా
ఆ. పెర పెర పెదవిలో పొరలిన మధువులు
అ. తడిసన సొగసులో పెరిగిన తపనలు
ఆ. చేసింది చేసి చెంగంత మాపిచెయ్యటుకున్నాక ఆపేది ఏముందిలే ॥కన్నుకొట్టు॥

**రాజ సింహం** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

కో. దాయి.. దాయి....దాయి దాయి....దాయి....
ప. ఆ. ఓఓఓఓఓ...........అ. ఓఓఓఓ...............
అ. దాయి దాయి దాయి దాక్షాయణి చీరకు చాలని చింతామణి
ఆ. ఓ...వద్దు వద్దు వద్దు వాత్సాయనా నన్నిక చంపకు నారాయణ
అ. జల్సాలకే జతోత్సవం ఆ. తెల్లారితే సిగ్గోత్సవం
అ. మనసిజ సరసిజ మలయజ గిజగిజరో....ఓ ఓ .... అ. ॥దాయి ॥ఆ.॥వద్దు॥
చ. అ. ఝూడించే జాణందమే సరసర వణికితె చెయ్యాగునా



ఆ. ఓ....ఒళ్ళొంచే వయ్యారమే ఒరిపిడి అడిగెను వాట్టెయ్యవా
అ. ముంజనలుపు మూతిచురక ముక్కుమనక ముక్కుపుడక మోతలే భామా
ఆ. ఇల్లు అలికి పండగనక మల్లెతొడిగి మంచమనగ మోజుగా మావా
అ. బుగ్గల్లంక ముద్దింటమ్మ సేవలో గాజుల్లంక గల్లంతమ్మ పూజలో
ఆ. మొళ్ళొముద్దు జళ్ళోకొస్తే పువ్వుగా ఒళ్ళోకొచ్చి వాలాలింక తుమ్మెద
అ. ఊపద్దు అందాలు దిమ్మెక్కిపోతే సఫా...ఆ...ఓఓ అ..ఓ ఓ... అ॥దాయి॥ ఆ॥ వద్దు॥
చ. ఆ. శోధించే నీ చూపులే కుదిపెను పొదుపుల రైకమ్మని
అ. ఓ ఓ...అందంలో ఆరాటమే పిలవక పిలిచెను రారమ్మని
ఆ. పిచ్చిముదిరి పిల్లకుదిరి పిక్కలదిరి పిట్టచెదిరి పోయెరా మావా
అ. చెయ్యికలిపి చెంగుదులిపి చెంపనలిపి చెక్కెరలిపి రాయనీ భామా
ఆ. సిగ్గమ్మంత చెక్కింటమ్మ హారతి మొగ్గతెచ్చి నీకే ఇస్తా మోజులో
అ. పువ్వాపండా కొకేజారే సంగతి అద్దంలాగా చూపిస్తావా నీడలో
ఆ. నీమాట విన్నాక మోమాటమేలా మహా..ఆ. ఓ ఓ.... ఆ. ఓ ఓ అ॥దాయి॥ ఆ. ॥వద్దు॥

**బంగారు కుటుంబం** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. అమ్మంటే ప్రేమకు రూపం ఆ. నాన్నంటే ఆమెకు దీపం
అ. సతిఅంటే సహకారం ఆ. మగడంటే మమకారం
అ. ఇల్లు స్వర్గసీమ ఆ. ఇంటి పేరు ప్రేమా॥2
ఇ. ఎన్నటిదో అనుబంధం ఎదనిండా మకరందం ॥అమ్మంటే॥
చ. ఆ. తోడునీడ తోటలో తోటమాలి సేవలో పూవులారబోసుకున్న యవ్వనాలలో
అ. ముద్దు చల్లారబెట్టుకున్న సిగ్గు ఇల్లు తెల్లారిపెట్టుకున్న ముగ్గు
వాంఛ రెట్టింపు చేసుకున్న వద్దు కొత్త దాంపత్య భావాలు దిద్దు
ఆ. పాలమీద మల్లెపూలు పంచుకున్న జీవితాలు ప్రేమలో...ఓ....
ఇ. ఎన్నటిదో అనుబంధం ఎదనిండా మకరందం ॥అమ్మంటే॥
చ. అ. బాటసారి యాత్రో బారసాల ఈ దినం కోకిలమ్మ పాడుతున్న జోలపాటలో
ఆ. పుల్లమావిళ్ళు తీపి తేనెకన్న మల్లెపూలేమో వళ్ళు పక్కలోనా
కల్పవృక్షాన్ని నిన్ను కట్టుకున్నా వంశవృక్షాన్ని నేను పెంచుకున్నా
అ. జంటలైన పావురాలు కలలుగన్న కాపురాలు
ఆ. జోరులో...ఓ...ఎన్నటిదో అనుబంధం ఎదనిండా మకరందం
అ. ॥అమ్మంటే॥ ఆ. ॥నాన్నంటే॥

**ఖైదీ నెం 786** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,జానకి**

ప. అ. చలిగాలి కొట్టిందమ్మా అందిట్లో ఆ. ఎందిట్లో
అ. చలిగాలి కుట్టిందమ్మా ఎందిట్లో ఆ. ఎందిట్లో
ఆ. ఎందిట్లో ఏముంటాదో అందిట్లో ఏమౌతాదో సందిట్లో కొచ్చేదాకా నెనెట్లా చెప్పేదమ్మా
అ. ఏముద్దు ఏమూలున్నా కొద్దోగొప్పో పారెయ్యాలమ్మో ఓఓఓ ఆ.ఓఓఓ... ॥చలిగాలి॥
చ.అ. నా సలహా ఒకటే చలివేళా ఓం నమః ఒడిలో చదవాలా
ఆ. నీ తరహా తెలిసే పిలగాడా యో యమః కలిసా కసితీరా
అ. ఆస్తో పాస్తో చదివించుకో
ఆ. కాస్తో కూస్తో కవ్వించుకో
అ. జోడు కుంపట్లు కావాల ఈడు తప్పెట్లు వెయ్యాల
ఒకటె దుప్పట్లో దూరాల ఈ ముద్దమందార గంధాలుపుయ్యాల ఓఓఓ.. ॥చలిగాలి॥
చ. ఆ. నీ నడుమే కసిగా ఊగాల నీ నడకే ఉసిగా సాగాలా
అ. నీ రుచులే ఒడిలో చూడాలా నా పెదవే తడిగా మారాలా
ఆ. పిచ్చో వెర్రో ప్రేమించనా అ. గిల్లో గిచ్చో వేధించనా
ఆ. ఊరే పొద్దూకిపోవాల ఈడే తెల్లారిపోవాల చల్లో కొంకర్లు పోవాల
ఈ కొండకోనల్లో తుళ్ళింతలాడాల ఓఓఓఓఓ.....అ. ఓఓఓ......... ॥చలిగాలి॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**బావ బావమరిది** **సంగీతం : రాజ్-కోటి** **గానం : జేసుదాసు**

ప. అ. గజ్జె ఘల్లుమన్నదో గుండె ఝల్లుమన్నదో
ఆ. కట్టు తప్పుతున్నదో గుట్టే చప్పుడైనదో
అ. తట్టుకో తడే తమాషా ఆ. ఇచ్చుకో ఒడే మజాగా
అ. లేత చీకట్లో నీ ఒళ్ళు శృంగార కావిళ్ళు మొయ్యాలిలే
ఆ. సోకు పూరేకులా విచ్చి మారాకులేసింది నన్నంటుకో చిన్నింటిలో జున్నంటుకో ॥గజ్జెఘల్లు॥
చ. అ. ఒంపుల్లో సొంపుల్లో వాటేసుకుంటేనే సంపంగి కంచాలు
ఆ. ఒళ్ళంటుకుంటేనే జల్లంటు పుట్టేను వయ్యారి గంధాలు
అ. నీ గాలికే పైట మేఘాలు కమ్మేను సాయంత్ర వేళల్లో
ఆ. నీ చూపుకే ఊపు ఉయ్యూరు దాటేను ఉల్లాస లీలల్లో
అ. ఉత్తమమైన గుమ్మందమూ ఒత్తుకున్న వడ్డాణమూ గంటకొట్టే కౌగిళ్ళలోనా
ఆ. మువ్వగోపాల రమ్మంది ముద్దిచ్చి పొమ్మంది మువ్వెక్కడో
అ. జివ్వుజ్వింటు నా గువ్వ గూడెక్కికూసింది నీకోనలో నీరెండోలో నీగుండెలో ॥గజ్జె ఘల్లు॥
చ. అ. చిట్టెమ్మ బుగ్గల్లో పిట్టమ్మలాడేను నీ గోరువంకల్లో
ఆ. చీరంటు సిగ్గుల్లో చీ పో లు రేగేను నా పూల సంతల్లో
అ. కొండమ్మ కోనమ్మ కోలాటమాడేను నీ రూపురేఖల్లో
ఆ. ఆడున్న ఈడమ్మ ఈడొచ్చి కుట్టేను నీ వాలుచూపుల్లో
అ. పంచదార పందిళ్లలో మంచుతేనె సందిళ్లలో పాలు పంచుకోరాదా ప్రాయం
ఆ. వంగతోటెంతో బాగుంది వయ్యారి వడ్డీలు చెల్లించిపో
అ. కొత్త కవ్వింత పుట్టించి గల్లంతు చేసేసి వేడెక్కిపో వేధించుకో వేటాడుకో ॥గజ్జె ఘల్లు॥

**ముఠామేస్త్రి** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. అంజనీపుత్రుడా వీరాధివీరుడా సూరుడా ధీరుడా ॥2॥ నీ మీద నాకు యహా
అ. యహో యాయా యాయా యాయా యహా ॥2
అ. అమ్మనీ జిమ్మడా అందాలపావడా అమ్మడా గుమ్మడా
నీ మీద నాకు యహా ఆ. ఆహా
అ. యహో య య య య య య ఆ. మెచ్చుకో పుచ్చుకో మేస్త్రీమని
అ. స్పీడుతో దంచకే చింతామణీ ఆ. చలాకీలో ఎలానీలో అలాకానీ రావే
అ. టొమేటోకి సయ్యాటకి ॥అంజనీ పుత్రుడా॥
చ. అ. నారీ నాంచారమ్మో జోరే మారుద్దమ్మో బండి తోసే బజ్జీలపాప
ఆ. మేస్త్రి మా రాజయ్యో నీ స్త్రీ నేనేనయ్యో మందినేలే మీసాల మావ
అ. సరుకేమో ఆహా తెగ చీపు హో హో తళుకేమో హుహు యమ టాపు
ఆ. పలుకేమో ఒహో విడిపోకు అహా మనసేమో అహా నవటాకు
పసివాడె కసిరాడె నన్ను వదే పదే కుదేసాడె ॥అమ్మని॥అంజనీ॥
చ. ఆ. కాపు నీకే ఇస్తా ఊపు నీకే తెస్తా పక్క నీతో పండించుకుంటా
అ. బేరం నిన్నేచేస్తా లాభం లాంగిచేస్తా మంచం అంతా వడ్డించుకుంటా
ఆ. మడిసేమో ఒహో యముడంటా ఆహా మగడయితే ఆహా యమజంటా
అ. కదిలిస్తె అబ్బో తీగంటా ఆహా కదిలిందా అదే డొంకంట
చలిరాణి అలివేణి నన్ను ఎడాపెడా కవ్వించకే ॥అంజనీ పుత్రుడా॥

**ముఠామేస్త్రి** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. జోరుగున్నాది గులాబిగుంటది చంటిది ఒంటరిగ ॥2॥
ఆ. జోడుకడతావా అన్నాడే గుంటడు తుంటరిగా ॥2॥
అ. తిరకాసు పెట్టొద్దే తిరగలి బుల్లో ఆ. మరదలినై పోతున్నా మావా నీ ఒళ్లో
అ. యమాజోరు జోరు జోరుగుంది జోడీకట్టెసెయ్
ఆ. ఎదహోరు హోరు హోరుమంది బోణీకొట్టెసెయ్ ॥జోరుగున్నది॥
చ. అ. చిలిపి చీరలో అగడం పగడం ఎవరికోసముంచావే
ఆ. వివరించాలంటే నా సిగ్గే చిరునామా
అ. అరె చెరకుపొలములో చెలిమే మధురం ఇరుకు ఎక్కువేతుంటే



ఆ. ఘడియైనా మావా గడిపేద్దాం రారా
అ. అరె నిన్నే చూస్తిని కన్నేవేస్తి వన్నెదోస్తి నేగుమ్మా
ఆ. అడుగే వేస్తివి కవ్వించేస్తివి లవ్వే చేయిమావా
అ. దేవీ లావా దేవీ నీతోనే ఆ. పగలే పేచీ రాత్రే రాజీలే
అ. యమ జోరు జోరు జోరుగుంది జోడీ కట్టేసెయ్
ఆ. ఎదహోర్ హోర్ హోరుమంది బోణి కొట్టేసెయ్ ॥జోరుగుంది॥
చ. అ. మొగలి పొగరులో మరువం దవనం ఎవరికిచ్చుకుంటావు
ఆ. వనితల్లో మెచ్చా చెలితల్లో గుచ్చా
ఆ. పడుచు సోకులో మకరం శిఖరం తగిలి తప్పెటేస్తుంటే
అ. తొలి ఈడే నవ్వే చలితోడే నువ్వే
ఆ. మరి నువ్వే నాచిరు నేనే మేజరు రోజూ హాజరౌతాలే
అ. పిల్లా సుందరి మల్లెపందిరి అంతా తొందరేలే
ఆ. ఆజా రాజా తీసా దర్వాజా అ. బాజా లేని తాజా మ్యారేజా....
అ. ॥యమహో॥ ఆ. ॥ఎదహోర్॥ ॥జోరుగున్నాది॥

**ముఠామేస్త్రి** **సంగీతం : రాజ్-కోటి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఎంతఘాటు ప్రేమయోపారిజాతమా
ఆ. ఏటవాలు చూపులో మౌనగీతమా
అ. వచ్చీరాని వయ్యారాలే వయసాయే
ఆ. మళ్ళీ మళ్ళీ సాయంత్రాలే మనసాయే
అ. నిజమా ఆ. అమ్మమ్మా ॥ఎంతఘాటు॥
చ. అ. చిలిపి కనుల కబురు వింటే
ఆ. బిడియమో ఏమో సుడులు రేగింది
అ. పెదవి తొనల మెరుపుకంటే ఉరుములానాలో ఉరుకు రేగింది
ఆ. గుబులో దిగులో పగలైపోయే వేళలో అ. తనువు తనువు తపనై సాగే వేడిలో
ఆ. మల్లె జాజికన్నుల చల్లె వెన్నెల ముసిరేనిలా
అ. నిజమా ఆ. అమ్మమ్మో ఆ. ॥ఎంతఘాటు॥
చ. చిగురు తొడిగే సొగసుకంటే పొగరుగా ప్రాయం పైకిలేచింది
ఆ. ఉలికి నడుము కదుపుతుంటే తొలకరింతల్లో హాహా తొడిమరాలింది
అ. కుడివైపదిరే శకునాలన్నీ హాయిలే ఆ. ప్రియమో ఏమో నయగారాలే నీవెలే
అ. గోరింటాకు పూపాద చలి ఆపదా ఇక రాపదా
ఆ. నిజమా అ. అమ్మమ్మా ఆ. ఎంతఘాటు ॥ఎంతఘాటు॥

**అమ్మదొంగా** **సంగీతం : కోటి** **గానం : మనో, చిత్ర**

ప. ఆ. ఏదో మనసు పడ్డానుగానీ కల్లో కలుసుకున్నాను గానీ
నీ పై ప్రేమా ఏమో నాలో ॥2॥ నాపై ప్రేమో ఏమో బోలో
రావా పడుచుమది తెలుసుకొనలేవా..తపనపడు తనువుముడి...
మనువై మమతై మనదైపోయె అనురాగాలు – కలనే... ఆ.॥ఏదో మనసు॥
చ. అ. ఒక హృదయం పలికినది జతకోరే జతులుశృతులు కలిపి ఒక పరువం పిలిచినది ప్రేమించి...
ఒక అందం మెరిసినది ఎదలోనే చిలిపి వలపు చిలికి ఒక బంధం బిగిసినది వేధించి.....
ఆ. తెలుసా తేటిమనసా పూలవయసేమంటుందో
తెలిసే చంటి మనసే కంటి నలుసై పోతుందో
అ. ఓభామా రమ్మంటే నీ ప్రేమాపాశం సరి మెడ ఉరి గడుసరి సరే సరిలే ॥ఆ ఏదో॥
చ. అ. ఒక మురిపెం ముదిరినది మొగమాటం మరిచి ఎదుట నిలిచి
ఒక అధరం వణికినది ఆశించి...
ఒక మౌనం తెలిపినది నిద్రించే కలలు కనుల నిలిపి
ఒక రూపం అలిగినది – వాదించి
ఆ. బహుశా బావ సరసాలన్నీ విరసాలాయెనేమో
ఇక సాగించు జతసాగించు మనసే వున్నదేమో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. ఓ పాపా ముద్దిస్తే నా పాపం నాదేమరి విధిమరి విషమని మరి తెలిసే ॥ఏదో మనసు॥

## పెద్దన్నయ్య    సంగీతం : కోటి    గానం : బాలు,చిత్ర

ప. అ. కల్లో కళ్యాణమాల మెరిసిన శుభవేళ    ఆ. కలలే నిజమైనవేళ మనువాక రసలీల
అ. పరిచయమైనవి పరువాలు
ఆ. పరవశమైనవి హృదయాలు కంటికే దీపమై గగనము విడిచెను తారక ॥కల్లో॥
చ. అ. సిరికోయిల పిలుపే వలపై పాడెనమ్మ ఎదలోయల కనులే కలలై పండేనమ్మ
ఆ. నినే చేరితే మనసే వయసై పిలిచేనమ్మ నిదరోయిన సొగసే ఎదురై వలచేనమ్మ
అ. మనసే మనువాడగా జతగా పెనవేయగా ఊర్వశీప్రేయసై వధువుగ వెలసెనుకౌగిట ॥కల్లో॥
చ. ఆ. సిరిమల్లిక సిగలో వగలే చిలికేనమ్మ మరుమల్లిక వలపై పగలే విరిసేనమ్మ
అ. మధుమాసమే మనదై మధువే కురిసేనమ్మ సుముహూర్తమే శుభమై సుఖమై కుదిరేనమ్మ
ఆ. జరిగే మన పెళ్ళికి జగమే విరిపల్లకి ఏకమైపోయిన మమతలు వెన్నెలకాయగా ॥కల్లో॥

## హిట్లర్    సంగీతం : కోటి    గానం : బాలు,చిత్ర,కోరస్

ప. కో. యాయాయా...యాయా....
ఆ. నడక కలిసిన నవరాత్రి సిగ్గుపడితే శివరాత్రి
పడుచుసొగసుల పాలాస్త్రీ అంటనీరా నా మేస్త్రీ ॥నడక కలిసిన॥
అబీబీ అబీబీ అబీబీ....
అ. మొగుడు మొగుడని అంటే స్త్రీ మొదలు పెట్టేయ్ వన్ టు త్రీ
ఒంపుసొంపుల యంగోత్రి కాలు జారకే కంగ్రోతి ॥అబీబీ॥
చ. అ. అందమైన మాట అడ్డు సోకులమ్మ సొంత ఒడ్డు
జివ్వుమన్న రవ్వలడ్డు;    కో. హో హో హో హో
ఆ. ఏబిసిడి లేని జడ్ ఏపుగున్న బుగ్గ రెడ్ లేతగున్న నీటిబొడ్డు    కో. హో హో హో హో
అ. అలకా కులుకు ఎప్పుడెప్పుడెప్పుడంటు నిప్పురాజుకుంటుంటే
అ. పలకా బలపం లవ్ లవ్ లవ్ మంటు ప్రేమ దిద్దుకుంటుంటే ॥2
ఆ. తనువే పలికే కసి కవ్వాలి నరమే వణికే ఎద స్వరాళి
అ. తెరలే తెరిచి పద తెనాలి పదవే పొదకే పసి మరాళి ॥నడక కలిసిన॥
చ. ఆ. రాజమండ్రి రేవుకాడ రంగసాని మేడకాడ
రాతిరేళ రవ్వదంట;    కో: హో హో హో హో
అ. నాయుడోరి ఇంటికాడ నల్లతుమ్మ చెట్టునీడ
వెన్నెలంతా ఎంకిదంట;    కో : హో హో హో హో
ఆ. అడిగే దడుగు అల్లిబిల్లి కన్నె తీగ పూలు పిందెలేస్తుంటే
ఆ. వెతుకో వెతుకు వేడిపుట్టి వెచ్చబెట్టి వెన్నపూస రాస్తుంటే ॥2॥
ఆ. జగడం రగడం రస జమాని పరువం పలికే ప్రియభవాని
అ. తొలిగా పడితే చెలి నిషాని జరిగే జతలో యమ కహాని ॥2॥ ॥నడక కలిసిన॥

## వంశానికొక్కడు    సంగీతం : కోటి    గానం : బాలు,చిత్ర

ప. ఆ. ప్రియా మహాశయా లయ పంపవేల దయా    అ.చెలీ మనోహరీ సఖీ మాధురీ హృదయా
ఆ. స్వయంవరా;    ఆ. ప్రియంకదా
ఆ. మాటేరాని మౌనం హాయిలో....    ॥ప్రియా॥
చ. ఆ. తొలి తొలి బుటపాటమేదో పలకరిస్తుంటే    అ. అదే కదా కథ....
ఆ. ముఖాముఖి మొగమాటమేమో పులకరిస్తుంటే    అ. ఇదే పొద పద....
ఆ. శృతి కలిపే జతై ఇలాగే మైమరిచే క్షణాలలో
అ. ఎదసొదలే కథాకళీలై జతులడిగే స్వరాలలో
ఆ. చిలకముద్దులకు అలకపాన్పులకు జరిగిన రసమయ సమరంలో... ॥చెలీ॥
చ అ. మరీ మరీ మనువాడమంటూ మనవి చేస్తుంటే    ఆ. శుభం ప్రియం జయం...
అ. శుభం ప్రియం జయం..
అ. అలా ఇలా తొలిరేయి అంటూ తరుముకొస్తుంటే
ఆ. అదో వ్రతం సుఖం..



అ. చెరిసగమై మనస్సిలాగే పెదవడిగే మజాలలో
ఆ. రుచిమరిగే మరీ ప్రియంగా కొసరడిగే నిషాలలో
అ. ఒకరి హద్దులను కొసరి వద్దు అను సరసపు చలి సరిహద్దులలో ॥ప్రియా॥

## రిక్షావోడు    సంగీతం : కోటి    గానం : బాలు,కోరస్

హోల్ ఆంధ్రా సీడెడ్ నైజామ్ రిక్షాబాబులకి నమస్కారం
ఆదాబర్‌సే నమస్తే అన్న ఈ రిక్షావాడంటే ఎవరనుకుంటున్నార్రా కండబలం
గుండెబలం కాలిబలం కష్టఫలం లేదు భయం మాకు జయం వన్ టుత్రీ ఫోర్
ప. దేవుడైనా జీవుడైనా రిక్షావోడురా భారతాన కృష్ణుడేమి చేసినాడురా
ఆకాశాన సూరిబాబు రిక్షావోడురా నైటురిక్షా చందమామ తొక్కుతాడురా
ఆ. లోడే    కో. వేస్కో    ఆ. దౌడే కో. తీస్కో
అ. శాలిబండ గోలుకొండ ట్యాంకుబండు గట్టు గుండా పంజాగుట్ట ఎర్రగడ్డ
వన్‌టుత్రీ ఫోర్ చల్ తీకానాంగాడిహై చెమటోడిస్తే రోటీహై ॥2
పిలో చాయి ఎయిరా భాయి పాలకొల్లు మొగల్తూరు ప్రొద్దుటూరు
గిద్దలూరు చింతలూరు దొంతలూరు బలే బలే ॥చల్తీకానామ్॥
చ. కాలేటి కడుపుల కాలెత్తి గడిపిన కాలాలు చెల్లెనురా
అరెరెరె గతం జూటా అరెరెరెరె బోలో రాజా ఎక్కు ఎక్కు ఎక్కు ఎక్కు
మీలోని కండలు మీకున్న అండలు బంగారు కొండలురా చలో రాస్తా అంటేనాస్తా
ఆడెడెడెడె దేశమంటే మట్టికాదు దేవుడంటే రాయికాదు
సత్తువున్న వాడికంటె తక్కువేదిరా నిన్న నేడు రేపే అన్నకాలమన్న చక్రమున్న
నీ రథానికింక ఎదరులేనె లేదురా చమురుకొద్ది దీపం వెలుగు గొప్పవాళ్ళకోటల్లో
చెమట కొద్ది బ్రతుకే వెలుగు పేదవాళ్ళపేటల్లో
బస్సుకాడ రైలుకాడ ఇంటికాడ కాకినాడ రేవుకాడ వన్ టు త్రీఫోర్ ॥దేవుడైనా॥
చ. కో. కోరమీను బొమ్మిడాయి పిత్తపరిగు మట్టగొడిసె ॥2॥
అ. హోయి తెల్లోళ్ళ రాజ్యం తెల్లారిపోయెను రాట్నాల చక్రంతో
జాతిగెలుపే నాకు పిలుపు అరెరెరెరె ఉన్నోళ్ళభారం లేనోళ్ళు తీర్చెను రిక్షాల చక్రంతో
ఛలో వీరా అరెరెరె సరే రారా అరెరెరె ఉన్నవాళ్ళ ఉబ్బరాలు లేనివాళ్ళునిబ్బరాలు
సాగవింక అంతరాలు సాగిపొమ్మురా– రేగుమంట కన్నవారు భోగిమంట వేసెనంట
ఉగ్గు పంచు పాయసాలు మాకు చాలురాఊసరెల్లి నాటకాలే పాలరాతి మేడలో
మూటలుంటే లోటేలేదు పేదవాళ్ళ వాడల్లో...వన్‌టుత్రీ ఫోర్ ॥దేవుడైనా॥

## అల్లుడా మజాకా    సంగీతం : కోటి    గానం : బాలు,చిత్ర

ప. అ. అత్తో అత్తమ్మ కూతురో మొత్తంగా ఎత్తు వేసెయ్యమందిరో హో
చిత్తో చిత్తమ్మ కూతురో మొత్తంగా సత్తాచూపించమందిరో
తుళ్ళి తుళ్ళి పడ్డ తల్లి మళ్ళి మళ్ళి అంది బుల్లి
అవ్వ బువ్వ నాకే కావాలి హో...ఓఓఓ.... ॥అత్తోఅత్తమ్మ॥
చ. ఆ. జాయ్ జాయ్ జాయ్ చెలిమే చెయ్ చెయ్ రాబర్టుడా భీభత్సుడా
నీ లుక్స్‌లో గిమ్మిక్కుస్రా మొగుడి దరువే మొదలైపోయే ప్రియా...
అ. యా యా
ఆ. హోయ్ హోయ్ హోయ్ హోయ్
కౌబోయ్‌వో లవ్‌బాయ్‌వో ప్లేబాయ్‌కే బాబాయివో
పెదవి కరువే ఇక రాబోదు ప్రియా    అ. థ్యాంక్యూ
గుండెకు జోరు గుమ్మలపోరు డిస్కా డిస్కో
నేనే ఉక్కిరి పెంచి నిదురపుచ్చి పోతా చూస్కో
ఆ. అత్తకు తగ్గ అల్లుడు నీవేరా ఆఆ... ॥అత్తో అత్తమ్మ॥
చ. ఆ. కాయి కాయి కాయ్ కాయ్ ఎద హాయి హాయ్ హాయ్
ఓరల్లుడో ఏంగిల్లుడో ఏం గీరుడో ఏం గిచ్చుడో
కలిపి కొడితే కరుసైపోతా కదా    అ. అంతే కదా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. కోయి కోయి కోయి తెగ కోసేసెయి
ఓయత్తవో నాగిత్తవో గుమ్మెత్తినా గమ్మత్తువో
వయసు ముదిరి సొగసే అదిరే లయ ఆ. ఓ యా...
అ. లేడికి జోడి వేడికి బాడి డిడి డికో ఇంకా దగ్గరకొచ్చి సిగ్గులు పంచి పండించుకో
అద్దిరబన్నా ముద్దుల థిల్లానా హో హో...
ఆ. దిరి దిరి తానాన దిరితాన.. ॥అత్త అత్తమ్మ॥

### తెలుగువీర లేవరా సంగీతం : కోటి గానం : బాలు

ప. బ్రహ్మానాయుడే మరల జన్మనెత్తైనా బాలచంద్రుడికి మళ్ళీ పున్నమొచ్చెనా
ఆంధ్రుల విప్లవ జ్యోతి అల్లూరే మరల పుట్టి అక్షయతూణీరంతో అభయహస్తమిచ్చెనా
మా బొబ్బిలిపాపడై మా కాకతిరుద్రుడై తెలుగువీర లేవరా దేశమేలు దేవరా
దీక్షబూని సాగరా దిక్కు మాకు నీవెరా
చ. మతాలన్ని పువ్వులై మమతలుగా నవ్వుచోట
కులం పేర సంగ్రామం - మతం పేర సంక్షోభం
ధృతరాష్ట్రుల సామ్రాజ్యం సాగదురా ఈ పుచ్చిన సమాజాన ఆక్రోశించే భారతి
కురువిరాట్ సభలో కృష్ణుని ఆహ్వానించే ద్రౌపతి గీతను ఉపదేశిస్తూ గీతను మారుస్తావో
చక్రాన్నే ప్రయోగించి చరిత్ర నిర్మిస్తావో తరలిరా తరలిరా కటికనిప్పు కడలిలా.. ॥బ్రహ్మ॥
చ. తెల్లదొర మంచుకోట కరిగించిన అగ్నినీది నల్లదొరల కంచుకోట పగలకొట్టు శక్తినీది
ప్రళయకాలరుద్రుడవై అగ్నిహోత్రుడవై నీవు తెలుగుభాష తలకట్టె తల ఎత్తుకు తరలిరా
నరవరా హరహరా ఉరమరా ఉరకరా ॥బ్రహ్మ॥

### అల్లుడా మజాకా సంగీతం : కోటి గానం : బాలు,కోరస్

ప. మా ఊరి దేవుడు అందాల రాముడు మాతల్లి సీతమ్మకు శ్రీరాముడు దేవుడు
ఓ రామా రఘురామా - జగమేలే జయరామా అది రావయ్యా కళ్యాణరామా
మనువు కోరింది సీతమ్మ భళిరా భళిరా భళిరా... కో. ॥మావూరి॥
అ. చుక్కా చుక్కలలేడి రాంభజన సూది కన్నులలేడి రాంభజన కో.॥చుక్కాచుక్కల॥
రామయ్య నలుపంట సీతమ్మ తెలుపంట పరువాల ఈ పంట ప్రజల కన్నుల పంట
కో. శ్రీరాముడి కళ్యాణమే సీతమ్మకే వైభోగము
కో. మాతల్లికే పేరంటము లోకాలకే ఆనందము
అ. చైత్రమాస కోకిలమ్మ పూలమేళమెట్టెనంట నింగి వంగి నేలపొంగి జంట తాళమేసెనంట
చ. అ. చెల్లిపోని మమతలకి చెల్లెలు సీతమ్మరా తాళికట్టు బావయ్యే తారక రామయ్యరా
తుళ్ళిపడ్డ కన్నెలకి పెళ్ళీడు భామలకి వలచిన వరుడంటె రామచంద్రుడే
రాతినైన నాతిగచేసి కోతినైన దూతగపంపే మహిమే నీ కథరామా...
ఓ మాట ఓ సీత ఓ బాణమన్నావు ధర్మానికే నీవు దైవానివైనావు
అన్నంటె నీవంటు ఆదర్శమైనావు కన్నోళ్ళకే నీవు కన్నీళ్ళు తుడిచావు
ఆకాశ పందిళ్ళు భూలోక సందళ్ళు ఓరామ నీ పెళ్ళికే..
కో. భళిరా భళిరా..భళిరా... అ. ॥మా ఊరి॥
అ. బిందె పానకం గిరగిర తిప్పు రామచరిత హరికథగా చెప్పు దేవుడి గుడిలో హారతివ్వు ॥2॥
దొరుకును దోసెడు వడపప్పు ॥2॥ కో. ॥బిందెపానకం॥
అ. ఏదిరా లక్ష్మణసీతా పర్ణశాలలో లేదెందు చేతా
విన్నాను మారీచకూతా వాడు లంకేశుడి మాయదూత
లేడల్లె వచ్చాడు ఘాత వాణ్ణి బాణానికేస్తాను మేతా ॥ఏదిరా॥
నే నాడతా నే పాడతా నే నాడతా నే పాడతా
వాడి అంతుచూసి నే నాడతా వాడి గొంతుపిసికి నే పాడతా
చ. అ. రక్కసి బాధలేని పల్లెటూళ్ళు మావూళ్ళురా మంధర మాటవినే కైకలేదురా...
సీత సిరిపండించే మళ్ళు వున్న మాగాణిరా కలిమికి చోటు ఇదే కరువులేదురా
బుజ్జగింపు ఉడతకిచ్చి పుణ్యమేమో కప్పకిచ్చే ఘనతే నీ కథరామా....
కంచర్లగోపన్న బంధాలు తెంచావు శబరి ఎంగిలి పళ్ళు నువ్వారగించావు
త్యాగయ్య గానాల తానాలు చేసావు బాపూజీ ప్రాణాల కడమాటవైనావు



సీతమ్మ రామయ్య పెళ్ళాడుకుంటుంటె భూలోక కళ్యాణమే
కో. భళిరా భళిరా భళిరా ॥మా ఊరిదేవుడు॥

### కన్యాకుమారి సంగీతం : ఎస్.పి.బాలు గానం : బాలు,సుశీల

ప. ఓహో చెలీ ఓ నా చెలీ ఇది తొలిపాట, ఒక చెలిపాట
వినిపించనా ఈ పూట ఆ పాట ॥ఇది తొలిపాట॥
చ. ఎదుట నీవు ఎదలో నీవూ ఎదిగి ఎదిగి నాతోవుంటే
మాటలన్ని పాటలై మధువులొలుకు మనకీ పాట
నీలి నీలి నీ కన్నులలో నీడలయిన నా కవితలలో
నీ చల్లని చరణాలే నిలుపుకొన్న వలపే పాట
పరిమళించు ఆ బంధాలే పరశించి పాడనా ॥3॥ ॥ఓహో॥
చ. చీకటిలో వాకిట నిలిచి దోసిట సిరిమల్లెలు కొలిచి నిదురకాచి నీకై వేచి
నిలువెల్లా కవితలు చేసి కదలి కదలి నీ వస్తుంటే కడలి పొంగులనిపిస్తుంటే
వెన్నెలనై నీలో ఆలనై నీ వెల్లువకే వేణువనై
పొరలిపొంగు నీ అందాలే పరవశించి పాడనా ॥3॥ ॥ఓహో॥

### కన్యాకుమారి సంగీతం : బాలు గానం : బాలు,సుశీల

ప. తొలిసంజకు తూరుపు ఎరుపు మలిసంజకు పడమర ఎరుపు
తెలియదు నాకు పడమర తూరుపు తెలసిందొకటే ఎరుపు
నా చెలియ పెదవి యెరుపు
చ. ఇరుసంజల పిలుపుల నడుమ మరుమల్లెల వలపే మనది
ఇరుపెదవుల ఎరుపుల నడుమ చిరునవ్వుల పిలుపే మనది ॥తొలి సంజెకు॥
చ. సిరివెన్నెలొలుకు సిగమల్లె తెలుపు చిరునవ్వులోని మరుమల్లె తెలుపు
తొలిరోజులందు చెలిమోజులందు విరజాజులన్ని తెలుపు
అరమూత కనుల నునులేత వలపు తెరతీసి నాకు తెలుపు,
తెలిగించి మనసు తెలుపు ॥తొలి సంజెకు॥
చ. చెలి కాటుక మబ్బుల వెన్నెల తొలి కోరిక మదిలో కోయిల
మన కలయిక సంధ్యారాగం ప్రతిరాగం జీవనరాగం

### కెప్టెన్ కృష్ణ సంగీతం : బాలు గానం : బాలు,సుశీల

ప. కలకాలం ఇదేపాడనీ...నీలో నన్నే చూడనీ
కలకాలం ఇదే పాడనీ...నీలో నన్నే చూడనీ
చ. నీ...వలపుల కౌగిలిలో విహరించనీ నీ వెచ్చని కౌగిల్లో నిదురించనీ ॥2
నీ నయనాలలో నివసించనీ...నీ నయనాలలో నివసించనీ
మన ప్రేమనౌక ఇలా సాగనీ... ॥కలకాలం॥
చ. జన్మ జన్మలా నీ హృదయారాణివై ఈ అనుబంధం పెనవేయనీ
జన్మ జన్మలా నీ హృదయరాణివై ఈ అనుబంధం పెనవేయనీ
ఈ ప్రేమ గీతిక...ఒక తీపి గురుతుగా నా కన్నులలో వెన్నెలలే కురిపించనీ
నీడల్లే నీవెంట నేనుండా బ్రతుకంత నీతోనే పయనించగా ॥కలకాలం॥
చ. ఈ జంటకు తొలిపంట ఈ రూపమ..నాకంటికి వెలుగైన చిరుదీపము
ఈ జంటకు తొలిపంట ఈ రూపము..నా కంటికి వెలుగైన చిరుదీపము
ఈ చిరునవ్వులే వేయి సిరిదివ్వెలై...ఈ చిరునవ్వులే వేయి సిరిదివ్వెలై...
వెలగాలి కోటి చందమామలై... ॥కలకాలం॥

### సీతమ్మపెళ్ళి సంగీతం : బాలు గానం : జానకి,శైలజబృందం

ప. కోనసీమలో పొంగులేసిన ఆకుపచ్చ చందమామ
కొంగునిలవలేదేమిటమ్మా ఆ కొత్త సిగ్గులెందుకమ్మా ॥2
కో. గుమ్మాడి గుమ్మాడి గుండెల్లో గుమ్మాడి పూల ఊవిళ్ళో
గోదారి రెల్లుపక్క అల్లుళ్ళో తొలిచూలు మాయమ్మ వేవిళ్ళో
పెళ్ళికాని తన కళ్ళల్లో ఉయ్యాలలూగేను ఉవ్విళ్ళో ॥కోనసీమలో॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. నువు ముట్టుకున్న మల్లె ఎర్రబడ్డది కో. తనతననతనన తనా
నువు అంటుకున్న మంచు వెచ్చబడ్డది ॥2
ఈ వేడి సోకులేమిటమ్మ మా జాతిపూవులెందుకమ్మ
ఎల్లువొచ్చిన ఏరు ఎర్రగుండదా ఈడువచ్చిన ఒళ్ళు వెచ్చగుండదా
ఈ కోనసీమ బంతినవ్వులె ఆ గోదారి కాలిమువ్వలు ॥2
పాపికొండలలో పైరగాలిలో పసుపుపచ్చ చందమామ
దోరనవ్వు లెందుకమ్మ ఆ దొంగ సిగ్గులెందుకమ్మ ॥కోనసీమలో॥
చ. దారి మార్గములోన తాను ఉన్నది ఊలిపొలిమేరకాడ పొంచిఉన్నది॥2
ఈ కంటి కాపులేమిటమ్మ ఈకన్నె రాపులేలనమ్మ ఊరు ఉండగా పొలిమేర ఉండదా
దారి ఉండగా నాకు మార్గముండదా
ఆ దారివెంట చేరవచ్చులే నే కోరేటి దేవుడొచ్చులే ॥కోనసీమలో॥

**మయూరి** **సంగీతం : బాలు** **గానం : బాలు,జానకి,బృందం**

ప. బృ. ఎన్నెల్లో ముత్యమా..ఎండల్లో పద్మమా..చీకట్లో దీపమా..సిరికే ప్రతిరూపమా
ఏ పేరో ఏవూరో చెప్పవమ్మా తెలుగింటి కలికంటి...
తేనెలమ్మా చెప్పవమ్మా తేనెలమ్మా చెప్పవమ్మా తేనెలమ్మా...
చ. అ. మహాకవి గురజాడ...మానసపుత్రికవు నీవు..
పుత్తడిబొమ్మవా...పూర్ణమ్మవా...ఆ...ఆ...ఆ...
అ. నా కన్నులు కలువల రేకలని... నా అడుగులు హంసలరాకలని
నా పలుకులు తేనెల వాకలని..తెలిసి తెలిసి ఎంతవగచినా
తాతతోనే ముడిపెట్టారు తాళితోనే ఉరితీశారు.
అమ్మల్లారా...అక్కల్లారా..ఆకాశంలో..ఓ చుక్కల్లారా..
నెలకోసారి వస్తూవున్నా నిండుగ పున్నమినై
మీలోనే జీవిస్తున్నా...పుత్తడి బొమ్మ పూర్ణమ్మనై
పుత్తడిబొమ్మ పూర్ణమ్మనై....
చ. ఆ. విశ్వనాథుని చేత తొలినాటి కవితవై విరితేనియలు
పొంగు సెలయేటి వనితలై...వెలుగొందు తెలుగు
జిలుగుల రాణివి..అవును కిన్నెరసానివి...
అ. తొలుత నా కన్నీరు కాల్వలై పారింది పిదప అది
వాగులై వంకలై పొంగింది. తరగలై నురగలై...
తరగలే పడగలై...పడగలే అడుగులై...
అడుగులే మడుగులై...పరుగులెత్తిన దానిని...
నేను పరువాల దొరసానిని..కొడుకు దశనే దాటి
మగడు కాలేని...ఒకపడుచువాడికి...తగని
గడుసు ఇల్లాలిని...నేను కిన్నెరసానిని...పెళ్ళైన
తెలుగు కన్నెల సాటిని..నేను కిన్నెరసానిని..పెళ్ళైన తెలుగు కన్నెల సాటిని..
చ. అ. ఎవ్వరెరుగనిదమ్మ...నండూరి ఎంకీ... పూవులా నవ్వేటి తెలుగుపూబంతీ
ఆ. కడవకైన లేదు తొడిమంత ఎడము..ఎడమెట్టా గుంటాది పిడికిడే నడుము..॥2
మబ్బుతెరనే విడిచె వంకజాబిల్లి..ఉబ్బరాల రైకలెబ్బెబ్బరిల్లి..
బృ. అబ్బలాలో...ఏమి నిబ్బరాలో...ఆ. జారుపైటే చాలు జావళీపాట
బృ. లలలలల....లలలలా...
ప. అ. నాయుడోరి జాణా నడిచేటి వీణా వెన్నుతడితే చాలు వెన్నెలు కరుగు
గోవు పొదుగుల్లోనా గోదారి పొంగు... ఎన్నెలమ్మని చిలికి..ఏడుమల్లెల కొదిగి
తెలుగింట పుట్టింది...ఎలుగంటి ఎంకి..ఎలుగంటి ఎంకి...చిలకంటి ఎంకి..



కో. ఎలుగంటి ఎంకి..చిలకంటి ఎంకీ..ఎలుగంటి ఎంకీ...
చిలకంటి ఎంకీ...ఎలుగంటి ఎంకీ...చిలకంటి ఎంకీ....

**మయూరి** **సంగీతం : బాలు** **గానం : ఎస్.జానకి**

ప. అందెలు పిలిచిన అలికిడిలో అణువణువున అలజడులూ..
ఎదపదమొకటౌ లాహిరిలో ఎదపదమొకటౌ లాహిరిలో
ఎన్నడు ఎరుగని ఉరవడులు ఇది నా ప్రియనర్తన వేళ
తుదిలేనిది జీవన హేలా...ఆ...ఆ... ॥ఇదినా॥
చ. ఉత్తరాన ఒక ఉరుము ఉరిమినా ఉలిపి చిలిపి మెరుపొకటి మెరిసినా ॥ఉత్తరాన॥
ఒక కదలిక...చిరుమెదలిక గిలిగింతగ జనియించగా ॥2
నాలుగు దిక్కుల నడుము పుడమి నావేదికగా నటన మాడనా ॥2
అనంత లయతో నిరంతగతితో..జతులు పాడనా ఆడనా ॥ఇదినా॥
చ. మేఘవీణ చలిచినుకు చిలికినా మేనులోన చిరు అలలు కదిలినా ॥మేఘ॥
ఒక లహరిక మధు మదనిక తలవంచగ జనియించగా ॥2
సుగమ నిగమ సుధ ఎడద పొంగగా ॥2॥ వరదలాగ ఉప్పొంగనా ॥సుగమ॥
విరాళి ఎదలో స్వరాల రొదతో పదము పాడనా ఆడనా... ॥ఇది నా॥

**మయూరి** **సంగీతం : బాలు** **గానం : జానకి**

ప. ఈ పాదం ఇలలోన నాట్యవేదం ఈ పాదం నటరాజుకే ప్రమోదం
కాలగమనాల గమకాల గ్రంథం ఈ పాదం ఇలలోన నాట్యవేదం
ఈ పాదం నటరాజుకే ప్రమోదం
చ. ఈ పాదమే మిన్నాగు తలకు అందం ఈ పాదమే ఆనాటి బలికి అంతం
తనలోనే గంగమ్మ ఉప్పొంగగా శిలలోనే ఆ గౌతమే పొంగగా
పాతపాటలో తనుచరణమైనై వేళ కావ్యగీతిలో తను పాదమైన వేళ
గానమే తన ప్రాణమై లయలూ హొయలూ విరిసి
ఈ పాదం ఇలలోన నాట్యవేదం ఈ పాదం నటరాజుకే ప్రమోదం
చ. ఈ పాదమే ఆ సప్తగిరికి శిఖరం ఈ పాదమే శ్రీభక్త కమల మధుపం
వాగ్గేయ సాహిత్య సంగీతమై త్యాగయ్య చిత్తాన శ్రీగంధమై
ఆ పాదమే ఇల...అన్నమయ్య పదమై ఆ పాదమే వరదయ్య నాట్యపథమై...
తుంబురా...వర నారదా...మునులూ..జనులూ కొలిచే.. ॥ఈ పాదం॥

**పడమటి సంధ్యారాగం** **సంగీతం : బాలు** **గానం : బాలు,జానకి**

ప. ఆ. ఈ తూరుపు...ఆ పశ్చిమం..సంగమించిన ఈ శుభవేళ...
పడమటి సంధ్యారాగాలేవో...పారాణి పూసెనులే...
అ. యూ ఆవకాయ్..మి ఐస్క్రీమ్... దిసీజ్ ద హాట్ అండ్ స్వీట్ లవ్స్ డ్రీమ్....
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ హార్ట్స్ వియ్ హేవ్ లైక్ ఇండియన్ 'నమస్తే'.....
చ. ఆ. ఆకసంలో తార...సుడిగాలి కారని దీపం..
గుడిలేని దైవంకోసం ఒడిచేరుతున్నదిలే..
సాగరంలో కెరటం..ఉప్పొంగిన నా హృదయం
అలిసేది కాదనురాగం...ఈ జన్మ సంగీతం...
గ్రహణాలు లేని ఆ తారలన్నీ..గగనాన కలిసే ఈవేళలోనే
కలిసింది ఈ బంధం...కలిసింది ఈ బంధం... ॥ఈ తూరుపు॥
చ.అ. లేడీస్ అండ్ జంటిల్మన్...దిసీజ్ యువర్ కెప్టెన్....
స్పీకింగ్ ఫ్రమ్ ద కాక్పిట్..అన్ఫార్ఛ్యునేట్లీ
వియ్ కాట్ ఫైర్...ఆన్ ఆల్ ద ఇంజన్స్....
ఐ అడ్వైజ్ యు టు పుట్ ఆన్ యువర్ పారాచూట్స్...
అండ్ బెయిల్ ఔట్ ఇమ్మీడియట్లీ....
ఆ. చైత్ర కోయిలలెన్నో...మైత్రి వేణువులూదె...
మనసైన పాటకోసం...మౌనాల ఆశలు పూసె....
ఏడేడు రంగుల దీపం...ఋణమైనదీ ప్రియబంధం...

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఏ దేశమైనా ఆకాశమొకటే...ఏజంటకైనా అనురాగమొక్కటే
అపురూపమీ ప్రణయం...అపురూపమీ ప్రణయం... ||ఈ తూరుపు||

**పక్కింటి అమ్మాయి** **సంగీతం : బాలు** **గానం : బాలు,సుశీల**

ప. అ. పక్కింటి అమ్మాయి పరువాల పాపాయి పూసిందినాడే పున్నాడ సన్నాయి
చ. అ. ఆమె తెలుగు నవలా నాయిక నాలో మధువులొలికే ప్రణయకలికా గీతికా
కన్నెపిల్ల సయ్యాటలు సన్నజాజి పూదోటలు
ఆ. జారే పైట పాడేజాణ తెలుగు పాటలు నీలికనుల తేలే తేనె కలల తోటలు ||పక్కింటి||
చ. అ. అడుగే హంసలడిగే నాట్యము కలికి చిలుక పలికే చిలకలడిగే గీతము
ముద్దుగుమ్మ మోమాటలు ముద్దుకేమో ఆరాటాలు
ఆ. పువ్వు పుట్టగానే పరిమళించే బంధము
పూవె పులకరించే నవ్వునాకే సొంతము ||పక్కింటి||

**చిన్నోడు-పెద్దోడు** **సంగీతం : బాలు** **గానం : బాలు**

ప. అ. జాబిల్లి వచ్చింది మాపల్లెకి ఈకృష్ణుడున్న రేపల్లెకి ||2
నీలిమబ్బు కోకకట్టి లేతనవ్వు పూలు పెట్టి ||2
ముద్దులన్ని మూటవిప్పి మూగకన్ను నాటుకొట్టి ||జాబిల్లి వచ్చింది||
చ. అ. విదియ నాటి వెన్నెలల్లె సన్ననవ్వు లారబోసింది
పంచమి నాటి పడుచుమబ్బులు పైటలోనె దాచిపెట్టింది ||2
సప్తమి నవ్వుల సన్నాయి నొక్కులు సందెచూపుతో కొట్టింది ||2 ||జాబిల్లి వచ్చింది||
చ. అ. నవమి నాటి జాబిలల్లే చుక్కపూలు పెట్టుకొచ్చింది
దశమినాటి తళుకులెన్నో నన్ను చూసి హారమేసింది ||2
పున్నమి రాతిరి పున్నాగ జడతీసి ముందుకేసి ముద్దులాడింది ||2 ||జాబిల్లి వచ్చింది||

MOHANPUBLICATIONS.COM

**కళ్యాణ తాంబూలం** **సంగీతం : బాలు** **గానం : బాలు,జానకి**

ప. అ. లేతపచ్చ ఆకులు రేయినల్ల వక్కలు
వెన్నెలంటి సున్నము ఈ మూడు కలిసి మెలిసి పండినప్పుడే
తాంబూలం అరుణ మందారం అదే కల్యాణం
ఆ. లేతపచ్చ ఆకులు రేయినల్ల వక్కలు
వెన్నెలంటి సున్నము ఈ మూడు కలిసి మెలిసి పండినప్పుడే
తాంబూలం అరుణ మందారం అదే కల్యాణం
చ. అ. నీటిలోని కలువకి నింగిలోని జాబిలికి ఏనాడో జరిగింది కవితా కళ్యాణం ||2
ఆ. కడలిలోని ఉప్పుకి అడవిలోని ఉసిరికి ఏనాడో జరిగింది దసరా కళ్యాణం
అ. రవికులజుడు రాముడికి భూమిపుత్రి సీతకి జరిగింది కళ్యాణం
ఆ. లోక కళ్యాణం ఆ. అదే దాంపత్యం అ. అదే తాంబూలం||లేతపచ్చ||
చ. ఆ. పలుకుతల్లి చిలకకి పడుచు గోరింకకి జరుగుతోంది
అనాదిగా మాటవరస కళ్యాణం ||2
అ. రేయి పగలు రెంటని ఆలుమగలుగా చేసి
జరుగుతోంది ప్రతిరోజూ సంధ్యా కళ్యాణం
ఆ. పసుపులాంటి పార్వతికి సున్నమంటి శివుడికి జరిగింది పారాణి కళ్యాణం
జరిగింది ఆ ఉమా సంగమం ||2|| ఓం....ఓం......ఓం... ||లేతపచ్చ||

**నిప్పురవ్వ** **సంగీతం : బప్పీలహరి** **గానం : బాలు**

ప. రండి కదలిరండి నిదురలెండి కలసిరండి ఉప్పెనలా ఉరికి రండి ఉద్యమమై ఉరికి రండి
గనుల నుండి పనుల నుండి కణకణాగ్ని శిఖలనుండి
చెమటోడ్చిన శ్రమజీవుల సమజీవుల వ్యథల నుండి
నివురు దీసి నిదుర లేచె ఈనాటికి నిప్పురవ్వ ఎవరైనా యముడైనా చెల్లని ఓ చిల్లగవ్వ
చ. మన రక్తం కొల్లగొట్టి - మన నెత్తిన చేతులెట్టి
మానులుగా ఎదుగుతున్న - యాజమానుల కొమ్ముగట్టి బొగ్గులలో దాగివున్న అగ్గులనే రెచ్చగొట్టి



రాబందుల కామందుల రాజ్యానికి గండికొట్టి తరతరాల బానిసత్వ చెరల నుండి తరలిరండి
మనమంతా కార్మికులం - మనదంతా ఒకే కులం మన స్వేదం మనవేదం - మన శక్తి భవితవ్యం
చ. పొరలే ఈ అశ్రుకణం - మనపాలిటి అగ్నికణం గ్రహమేది ఆపలేని - సత్యాగ్రహమీ సమరం
కందకాల కంధకార మబ్బుతున్న లేత నిజం పగబట్టిన నిట్టూర్పుల సెగకాదు ప్యూడలిజం
పలుగుబట్టి పారబట్టి పరశురాములై పదండి మన ధ్యేయం కాంతిమయం
మనమార్గం క్రాంతియుతం మన జీవం గాండీవం మన ప్రాణం పాశుపతం
నిదురలేచె భారతాన ఈనాటికి మరో దండి అన్నమాట తెలిసిరండి కదనానికి కలసిరండి!!

**సింహాసనం** **సంగీతం : బప్పీలహరి** **గానం : రాజ్‌సీతారాం,సుశీల**

అ. ఇది ఎక్కడి సుందర రూపం ఇది ఏదో మన్మథబాణం
తొలి చూపులవలలోపడితే చెలరేగే వలపుల దాహం
ప. వహవ్వా నీ యవ్వనం, వహవ్వా నీ జవ్వనం
బంగారంలో శృంగారాన్నీ కలిపాడు, ఆ దేవుడూ
ధిన్‌తానా ధిన్‌తానా, వహవ్వా ధిన్‌తానా, ధిన్‌తానా
ఆ. వహవ్వా నీ పౌరుషం, వహవ్వా నీ సాహసం
అందంలో మకరందం కలిపి చేశాడు ఆ దేవుడూ
ధిన్‌తానా, ధిన్‌తానా, వహవ్వా ధిన్‌తానా ధిన్‌తానా
చ. అ. చూడగానే అంటుకుంది, నాకు యవ్వనం...వహవ్వా
చూడకుండ ఉండలేను నిన్ను ఏ దినం...వహవ్వా
ఆ. కనివిని ఎరుగని, రాజబంధనం...వహవ్వా
కౌగిలించి చేసుకుంటె ప్రేమ వందనం
అ. నీ కళ్ళలో నీలాకాశం మెరిసింది, నా కోసం ||ధిన్||
చ. ఆ. సాహసవీర, సింహకిషోరా...వహవ్వా
సరసుడవేరా సరసకు రారా...వహవ్వా
అ. మాపటి చిలుకా మన్మథమొలకా...వహవ్వా
వంగుతున్న వన్నెలన్నీ తొంగిచూడవా...వహవ్వా
ఆ. నీ సోకులతో విరిసిన పరువం చేసేను మది గాయం ||ధిన్||

**సింహాసనం** **సంగీతం : బప్పీలహరి** **గానం : రాజ్‌సీతారాం,సుశీల**

కో. లలాలాలాల లలలాలలలా
ప. అ. వయ్యారమంతాకోరె ఒక్క కౌగిలి ఆ. ఇచ్చుకో
అ. నా ముద్దు ముద్దరలడిగె కన్నెజాబిలి ఆ. ఉంచుకో
అ. ఈ నిండు యవ్వనాల కౌగిలింతలో ఆ. సాగనీ సంగమం తీయగా హాయిగా...
అ. తకతు తకతై తకతై ఆ. తకతు తకతై తకతై
ఆ. వయసే విరిసేరాతిరి... ||వయ్యారమంతా||
చ. ఆ. పెదవులు పొంగిన అమృతం దాహం తీర్చేవేళా
ఆ. ఝుమ్మని పొంగే పరువం, రమ్మని పిలిచేవేళా ||2
అ. సాగనీ సంగమం, మత్తు మత్తుగా మెత్తగా..
అ. తకతు తకతై తకతై ఆ. తకతు తకతై తకతై
ఆ. వయసే విరిసేరాతిరి... ||వయ్యారమంతా||
చ. ఆ. రాతిరికుండదు ఉదయం, ఎదలో దాగినవేళ
అ. తారలకుండదు గ్రహణం, తనువులు కలిసినవేళా ||2
ఆ. సాగనీ సంగమం,రాసలీలలో తేలగా
అ. తకతు తకతై తకతై ఆ. తకతు తకతై తకతై
ఆ. వయసే విరిసేరాతిరి... ||వయ్యారమంతా||

**సింహాసనం** **సంగీతం : బప్పీలహరి** **గానం : రాజ్‌సీతారామ్,జానకి**

ప. అ. కైపెక్కిపోయేకళ్ళు, కవ్వింతపెట్టె ఒళ్ళు కౌగిళ్ళకొస్తే చాలు, రా రా రా ||2
ఆ. ఆ..ఆ...నీచూపే కాటెస్తుంది నీ వూపే వాటెస్తుంటే ||2
వస్తాలే, ఇస్తాలే,, వయసంతా... ||కైపెక్కి||

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. గుమ్మా గుమ్మా ॥2॥ ముద్దుగుమ్మా ముద్దులిమ్మా
ఆ. గుమ్మా గుమ్మా ॥2॥ ముద్దుగుమ్మా ముద్దులిమ్మా
చ. ఆ. బుగ్గే ఇస్తా, ముద్దే ఇస్తా.. అ. నేనే వస్తా నన్నే ఇస్తా !
ఆ. ఇటుతొలి ఈడు, అటు చెలికాడు
అ. నా రుచి చూడు, నా జత గూడు, మత్తెక్కి రాగాలుపాడూ ॥గుమ్మా గుమ్మా॥
చ. అ. పక్కకువస్తా, రాతిరి దాకా ఆ. మాపటికొస్తే రేపటిదాకా !
అ. ఈ పరదాలు చేయ్ సరదాలు ఆ. ఇకతాగేసేయ్ నా అందాలు
ఆ. ఈ రేయికీ హాయి చాలు అ. గుమ్మా గుమ్మా ముద్దుగుమ్మా ముద్దులిమ్మా ॥కైపెక్కి॥
అ. గుమ్మా గుమ్మా ముద్దుగుమ్మా, ముద్దులిమ్మా
ఆ. గుమ్మా గుమ్మా ముద్దుగుమ్మా ముద్దులిమ్మా

## సింహాసనం సంగీతం : బప్పీలహరి గానం : రాజ్‌సీతారాం,సుశీల

ప. అ. ఆకాశంలో ఒకతార నాకోసమొచ్చింది ఈవేళా
ఆ. ఇలలో ఒక చందమామా వడిలో పొంగింది ప్రేమా ॥2
అ. తారా జాబిలి కలవని నాడు ఏ వెన్నెలా లేదులే...
కో. జుం జుం జుం జుం తన జుం....
చ. అ. అనురాగం అందంలా మెరిసింది నీ కళ్ళల్లోనా ॥2
ఆ. అందుకో నా లేతవలపే నీ ముద్దు ముంగిళ్ళలోనా ॥2
అ. కదిలే నీ ప్రాణశిల్పం మదిలో కర్పూర దీపం ॥2
ఆ. నింగి నేల కలిసినచోట ఏ వెలుతురూ రాదులే ॥2
కో. జుం జుం జుం జుం తన జుం... ॥ఆకాశంలో॥
చ. ఆ. ఎన్నాళ్ళో ఈ విరహం వెన్నెల్లో ఒక మందారం ॥2
అ. నీ నవ్వే మల్లెపువ్వై నిండాలి దోసిళ్ళలోనా ॥2
ఆ. అలలై నీ సోయగాలు పాడాలి యుగ యుగాలు ॥2
అ. వాగువంక కలవనినాడు ఏ వెల్లువా రాదులే ॥2
కో. జుం జుం జుం జుం తన జుం... ॥ఆకాశంలో॥
చ. అ. ప్రాణంతో ఈ బంధం నీడల్లే పెంచింది నన్ను ॥2
ఆ. అల్లుకోనా నీతోడై నీలేత కౌగిళ్ళలోనా ॥2
అ. నీవే నా రాచపదవి నీవే నా ప్రణయరాణి ॥2
ఆ. నీవు నేను కలవకపోతే ప్రేమన్నదే లేదులే ॥2
కో. జుం జుం జుం జుం తన జుం..... ॥ఆకాశంలో॥

## సింహాసనం సంగీతం : బప్పీలహరి గానం : రాజ్‌సీతారాం,సుశీల

ప. ఆ. ఇది కలయని నేననుకోనా కలనైనా ఇది నిజమౌనా
కనులెదుటే నిలిచిన స్వర్గాన్ని కలదో లేదో అనుకోనా
అ. లాలాల లాలాలా....లాలలాలా... ॥2
ఇది కలయని నేననుకోనా కలనైనా ఇది నిజమౌనా
కనులెదుటే నిలిచిన స్వర్గాన్ని కలదో లేదో అనుకోనా
లాలాల లాలాలా....లాల లాలాల.....॥2
చ. ఆ. నీ ఊహల ఊయలలోనా ఊర్వశినై ఊగిపోనా ॥2
అ. నీ అడుగుల సవ్వడిలోనా సిరిమువ్వై నిలిచిపోనా ॥2
ఆ. లాలాలలా...లాలాలలా....
ఆ. నీ కంటిపాపలోనా నా నీడ చూసుకోనా
ఆ. నీ నీడ చలువలలో నా నూరేళ్ళు ఉండిపోనా ॥ఇది కలయని॥
చ. ఆ. నీ జీవన గమనంలో నా జానకినై నడచిరానా ॥2
అ. నీ మయూరి నడకలలోనా లయ నేనై కలిసిపోనా ॥2
ఆ. లాలాలలా...లాలాలలా....



అ. నీ సిగ్గుల బుగ్గలలోన ఆ కెంపులు దోచుకోనా
నను దోచిన నీ దొరతనము నాలోనే దాచుకోనా ॥ఇది కలయని॥

## గ్యాంగ్‌లీడర్ సంగీతం : బప్పీలహరి గానం : బాలు,చిత్ర

ప. అ. పాలబుగ్గ ఆ. ఇదిగో పట్టు
అ. ఇంకో ముద్దు ఆ. ఇక్కడ పెట్టు
ఆ. జారేపైట ఆ. టక్కున పట్టు
అ. దక్కాలంటే ఆ. తాళిని కట్టు
ఆ. నీ ఆత్రము నా గాత్రము కట్టాలి జట్టు
అ. లవ్ లవ్ లాకప్ లింకప్ లీలలే పెంచాలా పాగల్ ప్రేమల్ భామల్ ముగ్గులో దించాలా
ఆ. ఐలవ్ యూ నా మంత్రం
చ. అ. కంట్లో కసేమిటంటా ఒంట్లో కసెందుకంటా ఎగరేయ్ బావుటా
ఆ. నిన్నే నిలేసుకుంటా నీతోపెనేసుకుంటా లేదోయ్ అలసటా
అ. పిల్లా సరేను అంటే మళ్ళీ సరాగమంటా లాగించు ముచ్చటా
ఆ. ఈడే విలాసమంట తోడై కులాసగుంటా ఇచ్చెయ్ చిటపట
అ. తైతక్ తైతక్ తైతక్ తాళమే వెయ్యాలా
ఆ. నీలక్ నాలక్ డోలక్ మోతలే మోగాలా
అ. ఐలవ్ యూ నా మంత్రం ॥పాలబుగ్గ॥
చ. ఆ. నాలో వసంతగాలి నీలో వయస్సువేడి రేగే జంటగా
అ. ఏదో తుఫానుగాలి నాలో ఉయ్యాలలూగి నీలో కలవగా
ఆ. నాలో సుఖాలురేపి నిన్నే సవాలు చేసే అందం పండగా
అ. షోకే గులాము చేసే నీకే గులాము కానీ దమ్మే దండగా
అ. తైతక్ తైతక్ తైతక్ తాళమే వెయ్యాలా
ఆ. నీలక్ నాలక్ డోలక్ మోతలే మోగాలా
అ. ఐలవ్ యూ నా మంత్రం ॥పాలబుగ్గ॥

## గ్యాంగ్‌లీడర్ సంగీతం : బప్పీలహరి గానం : బాలు,చిత్ర

ప. అ. వయసు వయసు వయసు వరసగున్నది వాటం...
ఆ. తెలుసు తెలుసు తెలుసు తమరి టక్కరి వేషం
అ. ప్రతిసారి వేసారి శృతిమీరే
ఆ. సుఖమయ ఋతువుల మధువుల నడిగిన ॥వయసు॥
చ. అ. ఉదయం చుంబన సేవనం మధ్యాహ్నం కౌగిలి భోజనం
సాయంత్రం పుష్ప నివేదనం రాతిరి వేళల మహానైవేద్యం
ఆ. మనసు మనసుల సంగమం తనువుకి తనువే అర్పణం
తొలివలపుల సంతర్పణం అ. మరెందుకాలస్యం
ఆ. నయమారా దరిచేరా బిగువేరా సరసకు రారా వీరా ధీరా ॥వయసు॥
చ. ఆ. నీవేలేని నేనట నీరేలేని ఏరట, ప్రాయాలన్నీ కౌగిట
మదనుని శరముల సర్వములు విరియగ
అ. తారాతారా సందున ఆకాశాలే అందునా, నీకు నాకు వంతెనా
ఆ. అమాస వెన్నెలలో
అ. పరువాన స్వరవీణా మృదుపాణీ సరస మధుర లయలావణి పలికిన
అ. ॥వయసు॥ ఆ. ॥తెలుసు॥

## స్టేట్‌రౌడీ సంగీతం : బప్పీలహరి గానం : బాలు,సుశీల

ప. అ. రాధా రాధా మదిలోన మన్మథబాధ రాత్రి పగలు రగిలించే మల్లెలబాధ
పడగెత్తినా పరువాలతో కవ్వించకే కాటెయ్యవే
ఆ. ఓ...రాజా రాజా మనసైన మన్మథరాజా రాత్రి పగలు రగలించే మల్లెలబాధ
నువ్వూగితే కాలాడదు నేనాడితే నువ్వాగవు ॥రాధా॥
చ. అ. స్వరాలు జివ్వుమంటె నరాలు కెవ్వుమంటె సంపెంగ సన్నాయి వాయించనా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. పెదాలు అంటుకుంటె పొదల్లొ అల్లుకుంటే నా లవ్వు లల్లాయి పాడించనా
అ. బుసకొట్టె పిలుపుల్లో కసిపుట్టె వలపుల్లో కైపెక్కి ఊగాలిలే..ఓ .ఓ.ఓ.. ॥రాజా॥
చ. ఆ. పూబంతి పూతకొచ్చి చేమంతి చేతికిచ్చి పులకింత గంధాలు చిందించనా
అ. కవ్వింత చీరకట్టి కసిమల్లె పూలుపెట్టి జడనాగు మెడవేసి బంధించవా
ఆ. నడిరేయి నాట్యంలో తొడగొట్టే లాస్యంలో చెలరేగిపోవాలిలే ఓ...ఓ...ఓ... ॥రాధా॥

## స్టేట్‌రౌడీ సంగీతం : బప్పీలహరి గానం : బాలు,సుశీల

ప. ఆ. తధిగిణితోం – హాయ్ తప్పదమ్మా తడితాళం తడబడినా హోయ్ దక్కనీవే తొలి అందం
నీవు జోలపాడకున్నా ఆగదీ యమగోల అరెమాట మల్లెతోట అయితేపంట నీతోవుంటా
ఆ. అదిరిందీ నాకు జోడీ కుదిరింది కుదిరిందీ ముద్దుకాస్తా ముదిరింది
ఎంతజోల పాడుతున్నా గిల్లుతాడే గోల
మాట మాట మల్లెతోట అయితే జంట నీతోవుంటా ॥తధిగిణతోం॥
చ. ఆ. జాలీ జాలీ నా లవ్‌లీరాణీ కొంగుకు ముడిపడె బోణీ
పోతేపోనీ ఏమైనాకానీ వయసుకు ఉడుకులురానీ
ఆ. నీదే రోజా నా సుప్రీం రాజా నీ కౌగిలి కలబడిపోనీ
ఆజా రాజా నా కౌగిలిలోన పెదవికి మధువురానీ
అ. కన్నూ కన్నూ వేటాడాల నువ్వు నేను ముద్దాడాల ఈడూ జోడూ పెళ్ళాడాలరావే
అ. అంతో యింతో కవ్వించాలా అందాలన్నీ నవ్వించాలా ఆకూపోకా పండించాలా రాజా ॥తధిగిణి
చ. అ. డిడీ డిక్కి నాజతకేమొక్కి నావంటికి అంటుకుపోరా
నీవెవచ్చి నా జతకోరి గలగల వలచును పోరా
ఆ. నక్కీ నక్కీ నీ పండేదక్కీ నా ఆకలి తీర్చుకుపోవా
ఎంతో లక్కీ నీ జోడీకట్టి తళుకులు తడుముకుపోనా
ఆ. ఉండీ ఉండీ ఊకొట్టాల ఉయ్యాలలో జోకొట్టాల వయ్యారాలే ఆకట్టాల రారా
ఆ. ముద్దు ముద్దు ముట్టించాలా రెచ్చిరేగీ రెట్టించాలా ఒళ్ళోయిల్లు కట్టించాలా రావే ॥అదిరింది॥

## స్టేట్‌రౌడీ సంగీతం : బప్పీలహరి గానం : బాలు,చిత్ర

సాకీ. మూతిమీద మీసమున్న రోషమున్న జబ్బర్‌దస్తీ
గబ్బర్నిరా రౌడీలైనా కేడీలైనా సాహో అంటె సలాంకొట్టే సర్దార్నిరా... అరె...
ప. యముడికి నే మొగుడినిరా మనసుగల మనిషినిరా అభయమిదే
శివుడువలె తాండవమే ఆడగల నటుడినిరా అడుగులివే
అరెసెంటర్లో నా జెండా ఎగరేస్తే ఎదురేది భాయీ అహ నా కులుకుచూడు
ఓహో నా నడక చూడు ఆహా నా దరువుచూడు ॥యముడికి॥
చ. గరళాన్ని మింగాక శివుడు తడబడగా–హరహరా హరహరా
సుధనెత్తుకొచ్చారు సురులూ గడబిడగా హర హరా హర హరా
ఉన్నోళ్ళ దోపిడీలు ఆనాటివి ఇక చెల్లబోవు ముమ్మాటికి
యీ స్టేట్‌రౌడీనీ నేనే కలబడతా మీ వీధికొచ్చానులేరా పనిబడతా ధీం తోం తంతా ॥యముడికి॥
చ. కాళింది మడుగున కృష్ణుడు అడుగిడగా హరహరా హర హరా
గోపికలే ఆడారు హాయిగా భయపడక హర హరా హర హరా
ఈనాడు ఆడేను కన్నయ్యలా ఆడాళ్ళతోడున్న అన్నయ్యలా
అందరికి యిస్తున్నా హామీ ఉమ్మడిగా యమ యమో
అరే నేనుంటే భయమింక ఏమి ఏకంగా ధీం తోం తంతా ॥యముడికి॥

## భైరవద్వీపం సంగీతం : మాధవపెద్ది సురేష్ గానం : బాలు బృందం

ప. శ్రీతుంబుర నారద నాదామృతం...ఆ...ఆ...ఆ...
శ్రీ తుంబుర నారద నాదామృతం స్వరరాగ రసభావ తాళాన్వితం..
సంగీతామృతపానం...ఇది స్వరసుర జగతి సోపానం...
శివుని రూపాలు భువికి దీపాలు స్వరం పదం ఇహం పరం కలిసిన.. ॥శ్రీతుంబుర॥
చ. సప్త వర్ణముల మాతృకగా...సుప్తవర్ణముల డోలికగా ॥2
ఏడు రంగులే తురగములై శ్వేత వర్ణ రవి కిరణములై



సపన...గరిసనిదప...మగనిగమ గరిసనిస...
సగమ..గమప....మపనిస... గరిసనిద..రిసనిదప...సనిదపమ... ॥శ్రీతుంబుర॥
చ. సా....సా...సా...సా...సా..సనిపగరిస...గపనిసరిసా...
నిసరి పనిస గపని రిగమ గరిసా...
సంగీతారంభ సరస హేరంబ స్వరపూజలలో షడ్జమమే
రీ....రీ...రిమపనిదమ మపనిసగరి మగరిస
నిసరి మాగరిన .....నిసరి...నీదమప....మగరి నిదప మగరి...
శంభోకైలాస శైలూషికా నాట్య నందిత స్వరనందిరిషభమే...
గ...గ...గరిస రిసద సాదప గగపదస
మురళి వనాంతాల విరియు వసంతాల చిగురించు మోహన గాంధారమే...
మ...సమగసనిదమ...సమగగమదని..మాగినిదస
మోక్ష లక్ష్మీదేవి గోపుర శిఖరాన కలశము హిందోళమధ్యమమే
ప...పమప....దదప...పమప దనిద....పదస పదసని పమరిస నిదపమప నిసరిమప...
సరస్వతి రాగాన కుహు కుహు గీతాలు పలికిన కోయిల పంచమమే
ద...దనిసమగని..పదనినిసని...దపరి సనిదప...మగరిమప
వాన జల్లులవేళ....ఆ చక్రవాకాన ఆ...ఆ...
వాన జల్లులవేళ...ఆ చక్రవాకాన...హర్షాతిరేకాలు దైవతమే...
నీ...సనిదప మగరిస...నినిని రిరి నిరిగామ...పమగరి.....మగమదద మాదనిని గరిస...
కళ్యాణి సీతమ్మ కళ్యాణ రామయ్య కథ పదముగపాడెనిషాదమే ॥శ్రీతుంబుర॥

MOHANPUBLICATIONS.COM

## భైరవద్వీపం సంగీతం : మాధవపెద్ది సురేష్ గానం : ఎస్.జానకి

ప. నరుడా ఓ నరుడా ఏమి కోరికా ॥2
కోరుకో కోరి చేరుకో చేరి ఏలుకో బాలకా ॥నరుడా॥
చ. రాదొరా వడివలపుల చెరసాలరా లే పదా ఇవి దొరకని సరసాలురా
దోరదోర సోకులేరి దోచుకో సఖా ఋతువే వసంతమై పువ్వులు విసరగా
ఎదలే పెదవులపై సుధలే కొసరగా ఇంత పంతమేల బాలకా... ॥నరుడా॥
చ. నా గిలి నిను అడిగెను తొలి కౌగిలి నీ చలి స్వరమెరుగని ఒక జావళి
లేత లేత వన్నెలన్ని వెన్నలేనయా రగిలే వయసులో రసికత నాదిరా
పగలే మనసులో మసకలు కమ్మెరా ఇంత పంతమేల బాలకా... ॥నరుడా॥

## భైరవద్వీపం సంగీతం : మాధవపెద్ది సురేష్ గానం : ఎస్.జానకి

ప. అంబా...శాంభవి భద్రరాజ గమనా..కాళీ హైమవతీశ్వరీ త్రినయనా... ॥అంబా॥
ప. అమ్మలగన్న అమ్మవే...ఈ అమ్మ మనసు నీవెరుగవా ॥2॥
ఒక అమ్మగా కాపాడవా ఆశాపమే ఇక బాపవా... ॥అంబా॥
(బాలకృష్ణ : అమ్మా)
చ. ఏనాడైనా ఏవరమైనా కలలోనైనా అర్థించానా...
విధి నెదరించే శక్తి లేక ఈ విధి నిన్నే వేడితినమ్మా...
కష్టాలన్ని కడతేర్చవా...కన్నీళ్ళను తొలగించవా...
కారుణ్యం చూపించవా...ఈ ఘోరం తప్పించవా...
ఒకఅమ్మగా నువు కరుగవా..ఒక అమ్మగానువు కరుగవా.. ॥అంబా॥
చ. తరతరాలుగ నిన్ను తల్లిగ కొలిచాను తల్లింక మన్నించవే...
సుతుని శాపము మార్చినా రూపు గ్రహియించి ఆదుకొన అరుదెంచవే...
అ. అమ్మా..అమ్మా..అమ్మా...అమ్మా...
సత్యంబుగా నీది మాతృ హృదయంబయితే సత్వరంబే సాగిరా...
ఉరుములా మెరుపులా ఉప్పొంగు కడలిలా...శీఘ్రమ్ముగా కదలిరా..
ఓంకార బీజాక్షరీ...త్రైలోక్యరక్షాకరీ...శ్రీచక్ర సంచారిణీ...

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రుద్రాణి నారాయణీ పాహిమాం పరమేశ్వరీ...రక్షమాం రాజేశ్వరీ...
పాహిమాం...పాహిమా..పాహిమాం...పాహిమాం...

**పెద్దమనుషులు** **సంగీతం : ఈశ్వర్** **గానం : బాలు,చిత్ర**

ప. అ. వెన్నెల తగలని తారామణి తరుణీమణి కన్నులు ఎరుగని కన్యామణి కలలేమనీ...
విరిసిన చైత్రాలు ఆ నవ్వులు నెమలికి గోత్రాలు ఆ నడకలు
నా చిత్ర రచనకునవరంగులు నాజూకులు నాలోని కవితకు కనుపాపలునీరూపులు ॥వెన్నెల॥
చ. ఆ. నీ రూపమే నా తాపమే వేసంగిలా వేధించెనే
అ. నీ బెంగలే నా ప్రేమలో సంపెంగలై కవ్వించెనే
ఆ. నిను చూసినా వేళ యదవేసెనే ఈల
అ. ప్రేమ వేణువై లయ వెల్లువై ॥వెన్నెల॥
చ. అ. నాకుంచెలో పుష్పించిన నీ అందమే లాలించనా
ఆ. ఈ రంగుతో ఉప్పొంగి నీ పొంగులే పోషించనా
అ. అటు జారితే పైట నినుచేరునా పాట
ఆ. విను గీతమైతే అనురాగమై ॥వెన్నెల॥

**కొండపల్లి రాజా** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. దానిమ్మతోటలోకి చెప్పవే రూటూ చాటూ మాటూ ఆటుపోటు
కోకమ్మ కట్టుదాటి పెట్టవే స్వీటు హాటు నాటు నీటు
ఆ. అందాల అర్ధరాత్రిలో అతికే ఉంటు గంధాల కౌగిలింతలో ఒదిగే ఉంటు
అ. చిరాకులే సరాగమై పరాకులారగించి పైటంతా పక్కకువేసి... ॥దానిమ్మ॥
కో. రంగులో పొంగులో సిగ్గు సిగ్గు సిగ్గులో....
అ. ఎడమ కుడి కన్నుల జంట అదిరింది నీకూ నాకూ ఏకమంచ యోగముందని
ఆ. ఆ పందిరిపట్టె మంచంలో తెలిసింది వెన్ను వెన్నూ ఆనిస్తే వెన్నెలే అని
అ. చిలిపి సొగసు కలిసి రగిలె ఆ. పెదవి చివర ఎదలు పలికే
అ. కూసినా తొలికోడి అనలేదు కొక్కోరకో క్కో
ఆ. కోరుకో ఒకసారి సరసాల చెమ్మరచెక్కో
అ. సుఖీభవా సఖిప్రియా తపించిపోకు తాపాలే దీపాలైతే ॥దానిమ్మ॥
చ. ఆ. గణపవరం సిద్ధాంతి అన్నాడు వలపుల్లో వర్జ్యాలే ఉండబోవని
అ. గన్నవరం వేదాంతి చెప్పాడు కౌగిలింత నోముల్లో కరిగిపొమ్మనీ
ఆ. నలక నడుము మెలికె తిరిగె అ. తొడిమ తగిలి తొనలు అదిరే
ఆ. చచ్చినా చలిగాలి మరిరాదు వెన్నెల కొడకో
అ. వచ్చినా వడగాలై మరిగేను మల్లెల మనసో
ఆ. కథాకళిక కమామిషై కమాను అన్నవేళ కౌగిట్లో తప్పెట్లేసి ॥దానిమ్మ॥

**కొండపల్లి రాజా** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. ఏ కాశీలోన సిగ్గు యెగ్గు ఒగ్గెసాకే ఒళ్ళోకొచ్చా ఏం చేస్తావోచేసేసేయ్ మావా
యమ్మహో యమ్మహో యమ్మహ విందులే అందుకో కమ్మాహో
అ. ఏ గంగల్లోన గుట్టు మట్టు కలిపేసాకే కౌగిళ్ళిచ్చా ఏమిస్తావో ఇచ్చేసేయ్ భామా
యమ్మహోయ్ యమ్మహోయ్ యమ్మహో కమ్మగా కొట్టనా చుమ్మాహో ఆ. యమ్మాహోయ్
చ. ఆ. కన్నుకొట్టుడు రోజుల్లో కాగే కౌగిళ్ళలో నీ ప్రేమకే సెగనై తగిలా
అ. పైటలాగుడు పూటల్లో సాగే సయ్యాటల్లో నీ సిగ్గులు నిరుడే అడిగా
ఆ. తొణికేపాలే అ. తొలి కోపాలై
ఆ. తడి రూపాలే అ. ఒడి దీపాలై
గిల్లి గిల్లి కజ్జాలెట్టి బుల్లి బుల్లి బుజ్జాయంటి ఈడే
వెచ్చని తోడై దౌడే తీస్తుంటే ఆ. యమ్మహోమ ॥ఏ కాశీలోన॥
చ. అ. ఏకపక్కల రాత్రులో మల్లె మాగాణుల్లో నీ వన్నెలో వెన్నలే చిలికా
ఆ. తెలవారని పొద్దులలో తెరిచే వాకిళ్ళలో నా నవ్వులె ముగ్గులో కలిపా
అ. మనసే నీవై ఆ. తనువే నేనై
అ. శృతిలో ఉంటే ఆ. పతిగా ఒకే



ఆ. చట్టా పట్టా చామంతుల్లో కట్టు బొట్టు గల్లంతుల్లో
హద్దులు దాటి అల్లరిచేసే ముద్దె దోస్తుంటే అ. యమ్మహో ॥ఏ కాశీలోన॥

**సుందరకాండ** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆకాశాన సూర్యుడుండడు సందెవేళకే ॥2 చందమామకి రూపముండదు తెల్లవారితే
ఈ మజిలి మూడునాళ్ళే ఈ జీవనయాత్రలో ఒక్కపూటలోనే రాలు పూవులెన్నో
నవ్వవే నవమల్లికా ఆశలే అందాలుగా ఎదలోతుల్లో ఒక ముల్లున్నా వికసించాలే
ఒక రోజాలా కన్నీటిమీద నావ సాగనేలా ॥నవ్వవే॥
చ. కొమ్మలు రెమ్మలు గొంతే విప్పిన కొత్తపూల మధుమాసంలో
తుమ్మెద జన్మకు నూరేళ్ళెందుకు రోజే చాలులే
చింతపడే చిలిపి చిలకా, చిత్రములే బ్రతుకు నడకా
పుట్టే ప్రతి మనిషి కనుమూసే తీరు మళ్ళీ తన మనిషై ఒడిలోకే చేరు
మమతానురాగ స్వాగతాలు పాడ ॥నవ్వవే॥
చ. ఈ సిగపాయల నీలపుఛాయల చేరుకున్న ఈ రోజాలే
నీ జడకోరని కోవెలచేరని రోజే వచ్చులే
ముల్లులు పువ్వుగా బాధను నవ్వుగా మార్చుకొన్న ఈ రోజాకి
జన్మబంధము ప్రేమబంధము పూజే చాలులే
పంజరమై బ్రతుకు మిగులు పావురమే బయటికెగురు
మైనా క్షణమైనా పలికిందే భాష – ఉన్న కలగన్న విడిపోదీ ఆశ
విధిరాత కన్నలేదు వింతపాట ॥నవ్వవే॥

**సుందరకాండ** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర,కోరస్**

ప. అ. ఉలికి పడకు కు కుకుకు పెదవి కలిపేందుకు కుకుకుకు
అ. కలలు కనకు కుకుకుకు కథలు నడిపేందుకు కుకుకు
ఆ. చిలక పలికిన వయసుకు అ. వయసు తొడిగిన సొగసుకు
ఆ. స్వరాలు పెంచకు కుకుకు ఆ. ॥ఉలికి॥
చ. ఆ. మొగ్గవిచ్చే వేళ నా మోజులన్నీపోటు తుమ్మెదల్లే తేనె విందుకొస్తావా
అ. సిగ్గలొచ్చే వేళ నే దగ్గరైతే పాలబుగ్గలోనే ఎర్రపొంగు లిస్తావా
ఆ. మస్తుగా మల్లెలు మత్తెక్కించే వేళ చంపకమాలలు గుంపుల కిస్తావా
అ. పైటల చాటుల పద్యము రాసేవేళ ఉత్పలమాలలకూపిరి పోస్తావా
ఆ. నీ వడిగే దోపిడిలో అ. నీ ఒడిలో ఒత్తిడిలో
ఆ. వసంత వేళలో ఆ. ॥ఉలికి॥
చ. అ. ఆడదయ్యేవేళ నీ అందమంతా ఎండకన్నుదాటి గుండెల్లోకి వస్తావా
ఆ. పాయసాలు పొంగే నీపక్కకొస్తే ముద్దుబారసాల ముందుగానే చేస్తావా
అ. నన్నయ్యభట్టుకు నవలలు నచ్చేవేళ కౌగిలి పర్వం కొత్త రాస్తావా
ఆ. చెక్కిలిగింతలుచిక్కిన కొచ్చినవేళ నర్తనశాలకు నాతో వస్తావా
అ. నా ఎదలో పూపొదలో ఆ. నా కథలో నీ జతలో
అ. సందేహ మెందుకూ కుకు కుకు ఆ. ॥ఉలికి॥

**సుందరకాండ** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర,కోరస్**

ప. ఆ. అరె కోకిలమ్మ కొత్తపాట పాడింది కూనలమ్మ కూచిపూడి ఆడింది
సందెపొద్దు నీడ అందగత్తె కూడ సన్నజాజి ఈల వేయగా
ఆ. అరె మావ ఇల్లలికి పండుగ చేసుకుందామా
అ. ఓసి భామ బుగ్గలతొ బూరెలు వండుకుందామా ॥2
ఆ. పక్కపాపిడెందుకో అ. పైట దోపిడందుకే
ఆ. మగడా ఎడాపెడా ఎగిరి పడగానే ఆ. అరెమావ
చ. ఆ. పూలచెట్టు గోలపెట్టు తేనెపట్టులో నీ గుట్టు తీపిగున్నది
అ. పైటగుట్టు బైటపెట్టు చేతిపట్టులో నీ కట్టు జారుతున్నది
ఆ. కొత్తగుట్టు కొల్లగొట్టు కోకొనట్టులో రాబట్టు కొబ్బరున్నది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. దాచిపెట్టు దోచిపెట్టు చాకులెట్టులో బొబ్బట్టు మోతగున్నది
ఆ. బుగ్గల్లో మొగ్గల్లే నువ్వు దగ్గరైతే విచ్చుకుంటనయ్యో
అ. నచ్చినా గిచ్చినా నీవు ఇచ్చుకుంటే పుచ్చుకుంటనమ్మో
ఆ. వరసే నిలు కలు కలు అనగానే ॥అరెమావ॥
చ.అ. కన్నుగొట్టి రెచ్చగొట్టు కాకపట్టుతో కాల్‌షీటు నైటుకున్నది
ఆ. పాలుపట్టి పండబెట్టు పానిపట్టులో బెడ్‌షీటు బెంగపడ్డది
అ. బెడ్‌లైటు తీసికట్టు గుడ్‌నైటులో కుర్ర ఈడు కుంపటైనది
ఆ. ఉట్టికొట్టి కత్తిపట్టు జాకుపాటులో ఆటుపోటు అక్కడున్నది
అ. ఒంపులో సొంపులో నిన్ను హత్తుకుంటే మొత్తుకుంటావమ్మో
ఆ. చెప్పినా చేసినా నీదికాని నాది ఎక్కడున్నదయ్యో
అ. రగిలే చెలి అనార్కలి అనగానే ఆ. ॥అరెమావ॥

**పెళ్ళిసందడి** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

కాబోయే శ్రీవారికి...ప్రేమతో
రాసిపంపుతున్న.....ప్రియరాగాల ఈ లేఖ
ప. ఆ. మా పెరటి జాంచెట్టు పళ్ళన్ని కుశలం అడిగె
మా తోట చిలకమ్మ నీకోసం ఎదురేచూసె
నిను చూసినాక నిదరైన రాక మనసే పెళ్ళిమంత్రాలు కోరిందని
బిగి కౌగిట హాయిగ కరిగేది ఏనాడని అంటూ ॥మా పెరటి॥
అ. యస్...యూ ఆర్ మై డ్రీమ్ గర్ల్ నా కలలరాణి నా కళ్ళముందుంది
అద్భుతం అవును అద్భుతం మన కలయిక అద్భుతం
ఈ కలయిక ఇలాగే ఉండాలి ప్రామిస్ ఆ...ప్రామిస్
చ. నిన్ను చూడందె పదే పదే పడే మరింత యాతన తోట పూలన్నీ కనీవినీ పడేను వేదన
నువ్వు రాకుంటే మహాశయా మదే ఆగునా పూలతీగల్లో పడే ఉరే నాకింక దీవెనా
చూసే కన్నుల ఆరాటం వ్రాసే చేతికి మోమాటం
తలచి వలచి పిలచి అలసి నీ రాక కోసం వేచి ఉన్న
ఈ మనసుని అలుసుగ చూడకని అంటూ ॥మా పెరటి॥
చ. పెళ్ళిచూపుల్లో నిలేసినా కథేవిటో మరి జ్ఞాపకాలల్లో చలేసిన జవాబు నువ్వని
సందె పొద్దుల్లో ప్రతీక్షణం యుగాలయ్యినా నీటి కన్నుల్లా నిరీక్షణం నిరాశ కాదని
తప్పులు వ్రాస్తే మన్నించు తప్పక దర్శన మిప్పించు ఎదటో నుదుటో ఎచటో మజిలీ
నీమీద ప్రాణం నిలుపుకున్న మా మనవిని విని
దయచేయమని అంటూ ॥మా పెరటి॥

**పెళ్ళిసందడి** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర,కోరస్**

సాకీ. అగ్రపధమ్మున విభ్రమ విలసిత శుభ్ర కౌముది దీపిక ఆ...
దుగ్ధాంభోనిధి జనితలలిత సౌందర్య ముగ్ధ శ్రీనాయికా....
ప. అ. చెమ్మచెక్కా చెమ్మచెక్కా చారడేసి మొగ్గా ఎర్రబడ్డ కుర్రబుగ్గ ముద్దుపేరు సిగ్గా
లేతపెదవులే పడగకాంతులు బుగ్గ ఎరుపులే పొద్దు పొడుపులు
రామ చిలక ముక్కుపుడక రమణి పాప... ॥చెమ్మ॥
చ. అ. తారలెన్ని వున్నా నీ తళుకే నిజం చలనచిత్రమేమో నీ చక్కని చెక్కెర శిల్పం
ఆ. మనసు తెలుసుకుంటే అది మంత్రాలయం కనులు కలుపుకుంటే అది కౌగిలి కందని ప్రణయం
అ. ముందు నువ్వుపుట్టి తరువాత సొగసుపుట్టి పరువానికి బరువైన యువతీ...
ఆ. వలచుకున్నకొద్దీ నా మనసువెన్నుతట్టి మనసిచ్చిన మరుమల్లెకు మరిదీ
దోరసిగ్గు తోరణాల తలుపుతీసే.....ఓఓఓ... ॥చెమ్మ॥
చ. అ. చిలిపిమనసు ఆడే ఒక శివతాండవం పులకరింత కాదు అది పున్నమివెన్నెల కెరటం
ఆ. పెదవి చాటు కవిత మన ప్రేమయాణం వలపుకుదురుపడితే పురివిప్పిన నెమలిఫించం
అ. అందమారబెట్టే అద్దాల చీరకట్టే తడి ఆరిన బిడియాల తరుణీ



ఆ. మనసు బయటపెట్టే మౌనాలు మూటగట్టే మగసిరిగల దొరతనమ్మిరిగరీ...
గట్టుకాడ బొంగరాలు ఆడనేల ఓ.... ॥చెమ్మ॥

**పెళ్ళిసందడి** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. కిలకిలకిలకిలకిల పడుచు కోకిల పలికే ప్రియగీతిక పెళ్ళికిలా
ఆ. కళకళకళకళకళకళా వలపు దాఖలా తెలిపే శుభలేఖల సరిగమల
అ. మెరుపుల చెల్లీ మా పిల్లకీ
ఆ. మేఘాలన్నీ పూపల్లకీ ఏడేడు వర్ణాల ఆషాడవేళ ॥కిల కిల॥
చ. అ. వేచి వేచి వేడెక్కె ఆ వేచి ఉన్న పండక్కే నే పరుగులు తీస్తున్నా
ఆ. దాచుకున్నా కానుక్కే కాచుకున్న వేడుక్కే నే నెదురై నిలుచున్నా
అ. కాదే అవునై కవ్విస్తే కో. తకఝుం తకఝుం ఝు
ఆ. కన్నేపిలుపై కబురొస్తే కో. తకఝుం తకఝుం ఝు
అ. కొమ్మచాటు కోకిలమ్మ గట్టి మేళాలెన్నోపెట్టి
కాళ్ళు కడిగి కన్యనిచ్చి పేరంటాలే ఆడేవేళ ॥కిల కిల॥
చ. ఆ. జాబిలమ్మ కన్నుల్లో ఓ సందెసూరీడున్నట్టే నీ తహతహ చూస్తున్నా
అ. ఒంటినిండా ఊపొచ్చి ఒంపులెన్నో ఊరించే నీతకదిమి వింటున్నా
కాయే పండై కలిసొస్తే....అది పండేనోమై చిలకొస్తే
ఆ. తోటలోని పూలన్నొచ్చి తోరణాలై దీవిస్తుంటే
గోరువంక పెళ్ళి మంత్రాలెన్నో చదివే సుముహూర్తంలో ॥కిల॥

**సీతారామయ్యగారిమనవరాలు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. పూసింది పూసింది పున్నాగ పూసంత నవ్వింది నీలాగ
సందేళ లాగేసి చల్లంగా దాని సన్నాయి జళ్ళోన సంపెంగ
ముల్లోకాలే కుప్పెలై జడకుప్పెలై ఆడా జతులడా ॥పూసింది॥
చ. ఆ. ఇష్టసఖి నా చిలుకతో నీ పలుకే బంగారంగా
అ. అష్టపదులే పలికే నీ నడకే వయ్యారంగా
ఆ. కలిసొచ్చే కాలాల కౌగిళ్ళలో కలలొచ్చాయిలే
అ. కలలొచ్చేటి నీకంటి పాపాయిలే కథచెప్పాయిలే
ఆ. అనుకోని రాగమే అనురాగ దీపమై
అ. వలపన్న గానమే ఒకవాయులీనమై
ఆ. ఆడే అ. మరిపాడే ॥పూసింది॥
చ. ఆ. పట్టుకుంది నా పదమే నీ పదమై పారాణిగా
అ. కట్టుకుంది నా కవితే నీ కళలే కళ్యాణిగా
ఆ. అరవిచ్చేటి ఆ భేరి రాగాలకే స్వరమిచ్చావులే
అ. ఇరుతీరాల గోదారి గంగమ్మకే శలవిచ్చావులే
ఆ. అల ఎంకిపాటకే ఇల పూలతోటలై
అ. పసి మొగ్గ రేకులే పరువాల చూపులై
ఆ. పూసే అ. విరబూసే ॥పూసింది॥

**సీతారామయ్యగారి మనవరాలు** **సంగీతం : కీరవాణి** **గానం : చిత్ర**

ప. కలికి చిలకల కొలికి మాకు మేనత్త కలవారి కోడలు కనకమాలక్ష్మి ॥కలికి॥
అత్తమామల కొలుచు అందాల అతివ పుట్టిల్లుఎరుగని పసి పంకజాక్షి
మేనాలు తేలేని మేనకోడల్ని అడగవచ్చా మిమ్ము ఆడకూతుర్ని
వాల్మీకినే మించు వరస తాతయ్య
మా ఇంటికంపించవయ్య మావయ్య ఆ...ఆ... ॥కలికి॥
చ. ఆ చేయి ఈచేయి అత్త కోడలికి ఆ మాట ఈ మాట పెద్దకోడలికి
నేటి అత్తమ్మా నాటి కోడలివే తెచ్చుకో మాయమ్మ నీవు ఆ తెలివి
తలలోని నాలికై తల్లిగా చూసే పూలల్లో దారమై పూజలే చేసే
నీ కంటిపాపలా కాపురం చేసే మాచంటిపాపను మన్నించి పంపు ॥కలికి॥
చ. మసకబడితే నకు మల్లెపూదండ తెలవారితే నీకు తేనె నీరెండ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఏడుమల్లెలు తూగు నీకు ఇల్లాలు ఏడు జన్మల పంట మా అత్తచాలు
పుట్టగానే పూవు పరిమళిస్తుంది పుట్టింటికే మనసు పరుగు తీస్తుంది
తెలుసుకో తెలుసుకో తెలుసుకో తెలుసుకో
తెలుసుకో మనసున్న మామ అయోధ్యనేలేటి సాకేతరామ ॥కలికి॥

**గంగోత్రి** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి,కల్పన, కోరస్**

ప. అ. ఓం.......
అ. ఓం జీవన వాహినీ పావనీ కలియుగమున కల్పతరువు నీడ నీవని
ఆ. వరము ఇచ్చి భయము తీర్చి శుభము గూర్చు గంగాదేవి
నిను కొలిచిన చాలునమ్మ సకల లోకపావని
భువిని తడిపి దివిగ మలచి సుడుల తిరుగు శుభగాత్రి గంగోత్రి
ఆ. గంగోత్రి అ. గంగోత్రి ఆ : గంగోత్రి
ఆ. గల గల గల గంగోత్రి హిమగిరిజని హరిపుత్రి ॥2॥
అ. జీవన వాహినీ పావనీ
చ. అ. ఆ....మంచుకొండలో ఒక కొండ వాగులా
ఇల జననమొందిన విరజా వాహినీ
ఆ. ససరి సరి గరి గమ గమ దప దప గనిస సరి సరిసరి
అ. విష్ణు చరణమే తన పుట్టినిల్లుగా శివగిరికి చేరిన సురగంగ నీవనీ
అత్తింటికి సిరులనొసగు అలకనందవై సగర కులము కాపాడిన భాగీరథివై
కదలీవన హృషికేశ హరిద్వారా ప్రయాగమున
మణికర్ణిక తనలోపల వెలసిన శ్రీ వారణాసి – గంగోత్రి
ఆ. గంగోత్రి అ. గంగోత్రి ఆ. గంగో&రతి
చ. ఆ. గల గల గల గంగోత్రి హిమగిరిజని హరిపుత్రి ॥2॥
పసుపు కుంకుమతో – పాలు పన్నీటితో – శ్రీగంధపు ధారతో
పంచామృతాలతో – అంగాంగం తడుపుతూ...
దోషాలను కడుగుతూ గంగోత్రికి జరుపుతున్న అభ్యంగన స్నానం
అ. అమ్మా..గంగమ్మా...కృష్ణమ్మకు చెప్పమ్మా కష్టం కలిగించొద్దని
యమునకు చెప్పమ్మా సాయమునకు వెనకాడొద్దనీ
గోదారికి ...కావేరికి...ఏటికి....సెలయేటికి....
కురిసేటి జడివానకి...దూకే జలపాతానికి ...నీతోబుట్టువులందరికీ
చెప్పమ్మా మా గంగమ్మా జీవనదివిగా...ఒక మోక్ష నిధివిగా..
పండ్లు పూలు పసుపులా పారాణి రాణిగా...
చ. ఆ. శివుని జటలనే తన నాట్య జతులుగా జలకమాడి సతులకు సౌభాగ్య ధాత్రిగా...
అ. గండాలను పాపాలను కడిగివేయగా..ముక్తి నదిని మూడు మునకలే చాలుగా
జలదీవెన తలకుపోసె జననీ గంగాభవానీ ఆమె అండ మంచుకొండ వాడని సిగపూదండ
ఆ. గంగోత్రి అ : గంగోత్రి ఆ : గంగోత్రి ॥గంగోత్రి॥

**బొంబాయి ప్రియుడు** **సంగీతం : కీరవాణిగానం : బాలు,ప్రతిమారావు,కోరస్**

ప. అ. చేతిలోన చెయ్యేసి చెప్పేయవా నను ఎన్నడూ విడిపోనని
ఆ. ప్రేమమీద ఒట్టేసి చెప్పేయనా నను వీడని జతనీవని ॥చేతిలోన॥
అ. ప్రతీక్షణం ప్రేమలో పరీక్షలే వచ్చినా
ఆ. తలరాతకు తలవంచదు ప్రేమ ఆ : ఆ...ఆ...ఆ... ॥చేతిలోన॥
చ. ఆ. నీవు నేనులే మనస్సు ఒక్కటే ఇద్దరైన ఈ మమకారంలో
అ. నీవు నేననే పదాలు లేవులే ఏకమైన ఈ ప్రియమంత్రంలో
ఆ. నా గుండెలో కోకిలా నీ గొంతులో పాడగా
అ. నా జన్మ ఓ పూవులా నీ కొమ్మలో పూయగా
ఆ. కల ఇల కౌగిలై కనే కలే వెన్నెలై
అ. చెయి కలిపిన చెలిమే అనురాగం; అ : ఆ...ఆ... ॥చేతిలోన॥
చ. అ. నిన్ను తాకితే దేవతార్చన పూజలందుకో పులకింతల్లో



ఆ. వాలుచూపులే వరాల దీవెన నన్ను దాచుకో కనుపాపల్లో
అ. నా ప్రేమ గీతానికి నీవేలే తొలి అక్షరం
ఆ. నా ప్రేమ పుట్టింటికి నీవేలే దీపాంకురం
అ. రకానికో రాగమై రచించనీ కావ్యమై
ఆ. చెయి కలిపిన చెలిమే అనుబంధం ఆ : ఆ...ఆ....

**అల్లరి ప్రియుడు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,కోరస్**

ప. అ. ఆహ హా హా అ : అహహ హా హా
అ. రోజ్ రోజ్ రోజ్ రోజాపువ్వా రోజాపువ్వా
పువ్వా పువ్వా పువ్వా పువ్వా... ॥2
రోజూ రోజూ రోజూ పూస్తువున్న పువ్వేనువ్వా లవ్వేనువ్వా
అ. రేకు విచ్చుకున్న సోకు బంతి పువ్వే నువ్వా
ఆ. ముద్దుపెట్టకుండా ఘల్లుమన్న మువ్వే నువ్వా
అ. పడుచుతనపు గడుసువలపు పాటవు నువ్వా ॥రోజ్॥
చ. అ. చక్కదనానికి చెక్కిలిగింతవు నువ్వా నువ్వా కన్నెపువ్వా కన్నెపువ్వా
వెన్నెలవాకిట ఎర్రగ పండిన దివ్వే నువ్వా చిందే నవ్వా పొద్దే నువ్వా
ఆ. గుండెచాటు ప్రేమలోన్నో కోటుమీద చాటుకున్న రోజూపువ్వా
అందమైన ఆడపిల్ల బుగ్గపండు గిల్లుచున్న సిగ్గేనువ్వా
అ. చిగురు ఎరుపు తెలుపు పొగడ మాలిక నువ్వా ॥రోజ్॥
చ. ఆ. ప్రేమ సువాసన పెదవుల వంతెన వేసే నువ్వే పూసే పువ్వా బాసే నువ్వా
కౌగిలిచాటున కాముడు మీటిన వీణేనువ్వా జాణే నువ్వా జాజే నువ్వా
అ. గుప్పుమన్న ఆశలెన్నో కొప్పులోనా దాచుకున్న రోజాపువ్వా
సందెపొద్దు సంతకాల ప్రేమలేఖ పంపుకున్న గవ్వేనువ్వా
అ. మధురకవిత చదివి పెదవి పండిన పువ్వా ఆ..ఆ..ఆ.. ।రోజ్॥

**ముద్దులప్రియుడు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. వసంతంలా ఆ ఆ వచ్చిపోవా ఇలా నిరీక్షించే కంటికే పాపలా
కొమ్మకు రెమ్మకు గొంతులు విప్పిన తొలకరిపాటల సొగసరి కోయిలలా
ఆ. వసంతంలా ఆ ఆ వచ్చిపోవా ఇలా నిరీక్షించే కంటికే పాపలా
చ. ఆ. హాయిలా మురళీ కోయిల అరకులోయలా కూయుకదా
వేణువై తనువు గానమై మనసు నాదని పెదవి కలిపాయి
అ. మదిలో మధురాపురి ఉన్నది తెలుసా మనసా నడిచే బృందావని నీవనీ తెలిసే కలిసా
ఆ. పూటా ఒకపాటా చెలివలపుల పిలుపుల శృతులు తెలుసుకోవా ॥వసంతంతా॥
చ. అ. మోహమో ప్రణయగానమో మనసు దాహమో తెలుసుకో
నీవులో కలిసి నేనుగా చిలిపి తోడుగా పిలిచి వలచాలే
ఆ. శిలలే చిగురించిన శిల్పం చెలిగా పిలిచే తనువే పండించిన స్వప్నం నిజమై నిలచే
అ. నేడో మరునాడో మన మమతల చరితల మలుపు తెలుసుకోవా.. ఆ॥ వసంతంలా

**ముద్దుల ప్రియుడు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. సిరి చందనపు చెక్కలాంటి భామా నంది వర్ధనాల పక్కచేరవమ్మా
ఆ. వంగి వందనాలు పెట్టుకుందునమ్మా కొంగు తందనాలు లెక్కపెట్టు మామా
అ. ఒంటిగుంటె తోచదు ఒక్కసారి చాలదూ
ఆ. ఒప్పుకుంటె అమ్మడు తప్పుకోడు పిల్లడు యమయమా..మామామామా... ॥సిరిచందనపు॥
చ. అ. చిక్ చిక్ చిక్ చిక్ చిలకా నీపలుకే బంగారమా
సిగ్గు సిగ్గు సిగ్గు సిగ్గు మొలకా నీ అలకే మందారమా
ఆ. ఇది కోకిలమ్మ పెళ్ళి బేరమా నీ పదమా
అది విశ్వనాథ ప్రేమ గీతమా – నీ ప్రణయమా
అ. తుంగభద్రా కృష్ణా ఉప్పొంగుతున్నా కొంగుదాచే
అందాలెన్నమ్మా...ఊపులో ఉన్నావే భామా..॥సిరిచందనపు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కో. చిక్ చిక్ చిక్ చిక్ చిక్ చిలకా నీ పలుకే బంగారమా
సిగ్గు సిగ్గు సిగ్గు సిగ్గు మొలకా నీ అలకే మందారమా
ఆ. ఇది కోకిలమ్మ పెళ్ళి బేరమా - నీ పదమా
అది విశ్వనాథ ప్రేమ గీతమా - నీ ప్రణయమా
అ. తుంగభద్రా కృష్ణా ఉప్పొంగుతున్నాకొంగుదాచే
అందాలెన్నమ్మా...ఊపులో ఉన్నావే భామా... ॥సిరిచందనపు॥
కో. చిక్ చిక్ చిక్ చిక్ చిలకా...ఆ... సిగ్గు సిగ్గు సిగ్గు మొలకా ఆ...
చ. ఆ. పిచ్చి పిచ్చి పిచ్చి పిచ్చి ప్రియుడా నీ పిలుపే ప్రియనాదమా
గుచ్చి గుచ్చి కౌగిలించు గురుడా నీ వలపేవడి వేదమా
అ. ఇది రాధపంపు రాయభారమా - నీ స్వరమా
ఇది దొంగచాటు కొంగు వాటమా - ఓ ప్రియతమా
ఆ. ముద్దు ముచ్చ నవ్వు కవ్వించుకున్నవేళ కవ్వాలాటే మోతమ్మో
చల్లగా చిందేసెయ్ ప్రేమా... ॥సిరిచందనపు॥ వంగివందనాలు॥

**ప్రెసిడెంట్‌గారి పెళ్ళాం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. తస్సా చెక్కా తళాంగు చుక్క ఎంతో చక్క చెక్కిళ్ళ చుక్క ॥తస్సాచెక్కా॥
ఆ. కౌగిళ్ళ పాడుకి కరణం నీవే ముద్దంటు పల్లెకి మునసబు నీవే
అ. రాగాల పల్లకి రాణికి నీవే
ఆ. నా ప్రేమ నగరుకి ప్రెసిడెంటువులే ॥తస్సాచెక్కా॥
చ. అ. నీకున్న రుచి కన్నెకసి దోచుకుంటూ ఉంటా జంట
నీ ఆడచలి ఈడగిలి పంచుకుంటా ఇంటా వంటా
ఆ. అసలే సోకు నన్నంటుకోకు కొసరే కొంగాటలో
కుదిపెయ్ మాకు కుస్తీకి రాకు మొదటే ముద్దాటలో
అ. ముచ్చెమట ముచ్చటాడ మెరమెర మెరిసే ॥తస్సాచెక్కా॥
చ. ఆ. నా సిగ్గు జరీచీర పురి ఇచ్చుకుంటే ఎట్టా తంట
నీ కంటి గురి కండసిరి గుచ్చుకుంటె కొట్టే గంట
అ. ముద్దబంతి ముద్దొచ్చే యింతి మునిమా నవ్వొందిలే
నవ్వేకొద్దీ నా యీడు రద్దీ ఎదనే కవ్వించెనే
ఆ. పూలజడ పాలమెడ మనువులు అడిగె ॥తస్సాచెక్కా॥

**ప్రెసిడెంట్‌గారి పెళ్ళాం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. నువ్వు మల్లెతీగ నేను తేనెటీగ ఓసి కందిరీగా వేసుకోవే పాగా
ఆ. నువ్వు చందమామ నాది సందె ప్రేమ కాటు వేయకమ్మ కందుతుంది బొమ్మ
అ. తెల్లచీరలో అందమే చూసా నల్లచీకటే నాకు ఆశ
ఆ. అడ్డు చెప్పినా ఆగదీబావ పెట్టుకోరెనే పూలవాన
ఆ. సొగసే విరబోసుకున్న ॥నువ్వు॥
చ. అ. పెదాలకు చేరెను పెళ్ళికి చెందిన సందడి నీ ముద్దులాగ
ఆ. వయస్సున కూసే వసంతములాడిన కోరిక సన్నాయిలాగ
అ. రుచించిన చెక్కిళ్ళలో రచించిన చేరాతలే
ఆ. వరించిన వారాలలో పూరించెను శుభలేఖలై
అ. మనసే మనువాడుకున్న ॥నువ్వు॥
చ. అ. ముఖాలకు వేసిన ముచ్చిక సిగ్గుల లేఖలు రారమ్మనేగా
ఆ. సుఖాలుగా మారిన ఇద్దరి వత్తిడి ప్రేమలు ఈ మధ్యనేగా
అ. కథే ఇక మారిందిలే గతే ఒకటవుతుందిలే కలేసిన కాలాలలో కలే నిజమయ్యిందిలే
ఆ. తొడిమే తడి చేసుకున్న ॥నువ్వు॥

**శుభసంకల్పం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర,శైలజ కోరస్**

ప. ఆ. సీతమ్మ అందాలూ రామయ్యగోత్రాలు రఘురామయ్య వైనాలు సీతమ్మ సూత్రాలు
అ. సీతమ్మ అందాలు రామయ్య గోత్రాలు



ఇ. రఘురామయ్య వైనాలూ సీతమ్మ సూత్రాలు
అ. ఏకమవ్వాలంటే ఎన్ని ఆత్రాలు ॥2॥ ఇ : ఏకమైనాచోట వేదమంత్రాలు ॥2॥
అ. ॥సీతమ్మ॥ ఆ. ॥రఘురామయ్య॥
చ. అ. హరివిల్లు మాయింటి ఆకాశబంతి ఆ. సిరులున్న ఆ ప్రేమే శ్రీవారి చేయి
అ. హరివిల్లు మాయింటి ఆకాశబంతి ఒంపులెన్నో కోయ రంపమేయంగా
చినుకు చినుకు రాగాలే చిత్రవర్ణాలు ॥సీతమ్మ॥
చ. ఆ. ఒంపులన్నీ గుండె గంపకెత్తంగా సిగ్గులలోనే పుట్టేనమ్మా సిలక తాపాలు
అ. తళుకులై రాలేను తరుణి అందాలు ॥2॥
ఆ. చుక్కలై మెరిసేను ఒలుకు ముత్యాలు ॥సీతమ్మ॥

**శుభసంకల్పం** **సంగీతం : కీరవాణి** **గానం : శైలజ**

ప. ఆ. చినుకులన్నీ కలసి చిత్ర కావేరి చివరికా కావేరి కడలి దేవేరి
కడలిలో వెతకొద్దు కావేరి నీరు కడుపులో వెతకొద్ది కన్నీరు కారు
గుండెలోనే వుంది గుట్టుగా గంగ నీ గంగా ఎండమావులపైన ఎందుకా, బెంగ
రేవులో నావమ్మ కెన్ని ఊగిసలు నీవుతో నా కన్నీటి ఊయలలు ॥2॥

**శుభసంకల్పం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఈ ఉత్తరానికి జవాబు రాయాలని ఉంది
ఆ చిరంజీవి సౌభాగ్యవతి గంగా మహాలక్ష్మికి
అ. ఊరు.... ఆ. మమతలూరు అ. తాలూకా ఆ. ఊహాపురం
అ. జిల్లా.... ఆ. అనంతగిరి
చ. ఎవరు ఇచ్చారమ్మా ఇన్నక్షరాలు అక్షరాలా ఎనక ఎన్ని అర్థాలు
ఏ దేవత ఇచ్చిందో ఇన్నివరాలు విప్పి నేను చెప్పలేను ఆ వివరాలు
అక్షరాలా కావు అమ్మోరి అక్షతలు మరుజన్మకివి మాలక్ష్మి సేసలూ
గుడిలేని దేవత నడచిపోతూ వుంటే ॥2॥
అడుగడుగు దండాలు పాదాలకి...పసిడి పాదాలకి పసుపు వేదాలకీ...

**శుభసంకల్పం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఈ ఉత్తరానికి జవాబు రాయాలని ఉంది
ఆ చిరంజీవి సౌభాగ్యవతి గంగా మహాలక్ష్మికి
అ. ఊరు ఆ. మమతలూరు అ. తాలూకా.ఆ.ఊహాపురం
అ. జిల్లా ఆ. అనంతగిరి
చ. ఎవరు ఇచ్చారమ్మా ఇన్నక్షరాలు - అక్షరాలా ఎనక ఎన్ని అర్థాలు
ఏ దేవత ఇచ్చిందో ఇన్ని వరాలు - విప్పి నేను చెప్పలేను ఆ వివరాలు
అక్షరాలా కావు అమ్మోరి అక్షతలు-మరుజన్మకివి మాలక్ష్మి సేసలూ
గుడిలేని దేవత నడచిపోతూ వుంటే ॥2
అడుగడుగు దండాలు పాదాలకి...పసిడి పాదాలకి పసుపు వేదాలకీ...

**శుభసంకల్పం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,శైలజ**

ప. ఆ. మూడుముళ్ళు ఏసినాక చాటులేదు మాటులేదు గూటిబైటే గుట్టులాట
అ. ఏడు అంగలేసినాక ఎన్నిలింట కాలుబెట్టి పాడుకుంట ఎంకిపాట
ఆ. ఆకుపచ్చ కొండల్లో గోరువెచ్చ గుండెల్లో ॥2॥
ముక్కుపచ్చలారబెట్టి ముద్దులాట అ. ॥మూడుముళ్ళు॥ ఆ. ॥ఏడు అంగ॥
చ. అ. హే పుష్యమాస మొచ్చింది భోగిమంటలేసింది కొత్తవేడి పుట్టింది గుండెలోన
ఆ. రేగుమంటవుంటే రెచ్చిపోదా తీగ
అ. కాచుకున్న ఈడునేదోచుకుంటే తుమ్మెదా
ఆ. మంచుదేవతొచ్చిందా మంచమెక్కిపోతుందా
ఆహా ఆహా ఆహా ఆహా వణుకులమ్మ తిరణాళ్ళే ఓరి నాయనా
అ. సీతమ్మోరి సిటికన ఏలు సిలకతొడిగితే సిగ్గులెర్రన
రాములోరు ఆ సిలక కొరికితే సీతమ్మోరి బుగ్గలెర్రన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. ॥మూడుముళ్ళు॥ అ. ॥ఏడుఅంగ॥
చ. లులులు హోయి దాయి దాయి దాయి
ఆ. వయసుచేదు తెలిసింది మనసు పులుపుకోరింది చింతచెట్టు వెదికింది చీకటింట
అ. కొత్తకోరికేమిటో చెప్పుకోవె కోయిలా
ఆ. ఉత్తమాట లెందుకు తెచ్చుకోర ఊయలా
అ. ముద్దువాన వెలిసింది పొద్దు పొడుపు తెలిసింది వయసు విరసమాడింది ఓరి మన్మధా
కో. మూడుముళ్ళు జతలోన ముగ్గురైన ఇంటిలోన జోరుకాస్త తగ్గనీర జోజోజో
ఆ. జోజోజో జోజోజో జో ॥2॥

## బొబ్బిలి సింహం సంగీతం : కీరవాణి గానం : బాలు,చిత్ర,కోరస్

ప. అ. పాలకొల్లు పాపా నీపైట జారువేళ యహు యహు యాయా..
చిలకలూరి చిలకా నీ చిట్టి ఈడు గోల యహు యహు యాయా... ॥2॥
అది ఉలుకో చెలి తళుకో సొగసరి అలకో
ఆ. సింగరాయకొండా నా సిగ్గుపూలదండా యహు యహు యాయా...
తొంగిచూసినాడే నా జున్ను పాలకుండా యహు యహు యాయా...
అది ఉడుకో ఒడిదుడుకో మగసిరి కులుకో ॥పాలకొల్లు॥
చ. ఆ. పట్టుచీరకట్టి పట్టెమంచమెక్కి దిండునొత్తుకుంటూ
పండుకున్నవేళ నీకు నిద్రరాక నిప్పులాంటికోక జాగారం
అ. మంచెకాడికొచ్చి మల్లెపూలు తెచ్చి నల్లవాలు జళ్ళ నాటుతున్న వేళ
నిన్నలేని పిచ్చి నిద్రలేచి వచ్చె నీకోసం
ఆ. కాముడీ సుఖాల చావడి నువ్వాడు జోడు బొమ్మలాటకే రడీ
అ. అయ్యో కోమలిపెదాల ఫ్యామిలీ ముద్దాడు ముచ్చటాడు మూగ అల్లరి
అ. మనోరమా ఆ. నీకే సుమా కలయిక నిజమా ॥పాలకొల్లు॥
చ. అ. మాపటేల నుంచి రేపటేలదాక తేవతేవ కొక్కతీసి మేతపెట్టి
సందుచూచి నాకు సందె కాపురాలు చేస్తావా
ఆ. లొట్టిపిట్ట పట్టి లొల్లిచేసిపెట్టి పిట్టముందుకొచ్చి నన్నుగిల్లిపెట్టి
పైటచాటు చోట విందు భోజనాలు చేస్తావా
అ. పిల్లకీ వసంత పల్లకీ రప్పించుకుంది కొత్త రంగనాయకి
ఆ. గంటకి కులాస రేవుకీ లవంటి చెట్టుకింద లవ్వు లాటకి
అ. వరూధినీ ఆ. వరింఛవీ అ. వదలకు పొదనీ॥పాలకొల్లు॥

## బొబ్బిలిసింహం సంగీతం : కీరవాణి గానం : బాలు,చిత్ర

ప. అ. లకడీకా పూలటా లబ్జనకో, లడకీ మామూలటా లవ్‌కొడకో ॥2॥
చక్కనీ చుక్కటా చెమ్మలో చెక్కటా
ఆ పిమ్మట దుప్పట్లో తప్పిటా వెన్నెల్లో ఏడూళ్ళ తిప్పుటా
ఆ. గోల్కొండ దిబ్బలా ఇంటెనకో, మాల్గాడి బొబ్బటా కొక్కరకో ॥2॥
ఆకులో వక్కటా పరువాల పక్కటా, మస్తానా మరుమల్లె పువ్వటా
నన్ను చూస్తేనే నీ బావా తుర్రుటా ॥లకడీ॥
చ. అ. కోటీలో బస్సెక్కి మండీలో దిగుతుంటే మార్కెట్లో కోడికూసే కోడె మనసంతా వేడిచేసే
ఆ. జగదాంబ సెంటర్లో జనందెబ్బ కొడుతుంటే మల్లెల్లో పొద్దుగుంటకే పైట ముళ్ళలో మువ్వపాడే
అ. రా రా రా పాడుకుంటుంటే షేప్ షేప్ షేప్ మారిందమ్మో మాపటికే
ఆ. వయసుల యాంగిరీ వలపుల డింగరీ
అ. చలిచలి హంగిరీ చెలి ముసి జాంగిరి, లగాయించేయనా ఈ రాతిరి
ఆ. అయ్యో తెల్లార్లు నడిరాత్రి నౌకరి ॥లకడీ॥
చ. ఆ. బెజవాడ స్టేషన్‌లో బండెక్కి పోతుంటే గదిలో రంగుమారే రాతకొద్ది నా రైలుమారే
అ. హనుమాను జంక్షన్‌లో హనీమూన్‌కెలుతుంటే భజనేదో సాగిపోయే ఉన్న భయమేదో తీరిపోయే
ఆ. జోర్ జోర్ లగాయించేస్తుంటే ప్యార్ ప్యార్ జిందాబాద్ అంటున్నదీ నా వయసే
అ. తగిలిన నాపిడి రాత్రికి రాపిడి



ఆ. విరహపు వీరుడి పిలుపుకి నేరడీ సరే సాగించూ నీ దోపిడి
అ. అందాల డేరాలో అలికిడి ॥లకడీ॥

## పరదేశి సంగీతం : కీరవాణి గానం : కీరవాణి,సుజాత

ప. ఆ. జగతిలో సిగలో జాబిలమ్మకు వందనం వందనం
మమతలెరిగిన మాతృభూమికి మంగళం మాతరం
మగువ శిరసున మణులు పొదిగెను హిమగిరి కలికిపదములు
కడలి కడిగిన కళ ఇదీ...ఐలవ్ ఇండియా ఐలవ్ ఇండియా.... ॥4॥
కో. తకిట తకధిమి తరికిట తకిట తకిట తోం ధింధీనా....
చ. గంగయమునలు సంగమించిన గానమో కూడిపూడికి కొలువునేర్పిన నాట్యమో
అజంతాలా ఖజురహోలా సంపదలతో సొంపులొలికే భారతీ జయహో
మంగళం మాతరం ఐలవ్ ఇండియా ॥4॥ ॥జగతి॥
చ. తాజ్‌మహలే ప్రణయజీవుల పావురం కృష్ణవేణి శిల్ప రమణీ నర్తనం
వివిధజాతుల వివిధ మతముల ఎదలు మీటిన ఏక తాళపు భారతీ జయహో
మంగళం మాతరం ఐలవ్ ఇండియా ॥4॥ ॥జగతి॥
వందేమాతరం.....

## రాజేశ్వరీ కళ్యాణం సంగీతం : కీరవాణి గానం : బాలు,చిత్ర

ప. ఓడను జరిపే ముచ్చట కనరే వనితలారా నేడు ॥2॥ ఆడువారు యమున కాడ...ఆ....
ఆడువారు యమున కాడ కృష్ణుణి కూడి ఆడుచు పాడుచు అందరు చూడగా
ఓడను జరిపే ముచ్చట కనరే....
చ. వలపు తడీ తిరణాలే పొంగిన ఏటికి అందం కెరటాలకు వయ్యారం కదిలే తీరం
తిలకమిడికిరణాలే పొద్దుటి తూరుపుకందం చినదానికి సింగారం సిగ మందారం
పదాల మీదే పడవ పెదాలు కోరే గొడవ ఎదల్లో మోగే దరువే కదంగానావే నడవ
ఇలా నీలాటి రేవులో ॥ఓడను॥
చ. చిలిపి తడీ వెన్నెలలే గౌతమి కౌగిలికందం తొలిచూలుకు శ్రీకారం నడకే భారం
ఉలికే పడే ఊయలలే కన్నుల పాపలకందం నెలవంకల సీమంతం ఒడిలో దీపం
తరాలు మారే జతలే స్వరాలు పాడే కథలో సగాలైపోయే మనువే సృజించే
మూడో తనువే త్యాగయ్య రామలాలిలో ॥ఓడను॥

## సింహాద్రి సంగీతం : కీరవాణి గానం : యస్.పి.చరణ్,గంగ

ప. అ. జింగల్లో జింగా దొరికింది దొంగా ముద్దే ఇవ్వంగా నీమూతే ఉంగా
కస్సుబుస్సై ఎస్సైపోవంగా చీమ చీమ చిమచీమ చీమ ॥2॥
చీమ తీపి చిరునామా ప్రేమా తెలుసుకోవే ఆమా ॥2॥
ఆ. జింగల్లో జింగా టింగుల్లో రంగా అనిపిస్తా ఉంగా తీరుస్తా బెంగా
హైలెస్సో తస్సాదియ్యంగా చీమ చీమ చిమ చీమ చీమ ॥2॥
చీమగారి చిరునామా ప్రేమా రెచ్చిపోరా మామా ॥2॥
కో ఆ. అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలలా అల్లల్లలా
చ. అ. వయసంతా హారతి ఇస్తే వయ్యారి ఒళ్ళోకొస్తా ఓలమ్మి ఈడేకోడై కొక్కొరొకో అంటే
కో. ఆ. అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలా
అ. పొగరానిది సెగ ఉన్నది సొగసొక్కటే కదా
ఆ. చెంగులు జారే చెడుగుడు గుళ్ళో, చెమటలు పోసే ఒడిదుడుకుల్లో
చెప్పక చెప్పని తిప్పలు ఓరయ్యో చీమ చీమ చిమ చీమ చీమ ॥జింగల్లో॥
చ. అ. అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలలా
ఆ. కుర్రాదు కన్నెకొట్టే కుర్రాడు నన్నేకుట్టే చిర్రెత్తి చీరే చుట్టి సిగ్గే పుడుతుంటే
అ. అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలా అల్లల్లలా
ఆ. యెదకంటికి కథ కంచికి పొదరింటికే కదా
అ. చలి చలి వణుకును దుప్పటి తిప్పు, చాలని వయస్సును కుంపటి తిప్పు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తిప్పలు తప్పని కుంపటి లేవమ్మో
ఆ. చీమ చీమ చిమ చిమ చీమ చీమ

**వారసుడు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. పాపా హలో హలో చిట్టిపాపా ఇస్తావా డేటు
భామా బోలో బోలో తొలిప్రేమా వేసానే బీటు
ఉడుకు వయసుల జోడీ కిటుకు తెలిసె కిలాడీ
ఓమై లేడీ నాపైదాడి పట్టుకో పట్టుకో బుజ్జిపాపా హలో హలో ॥చిట్టిపాపా॥
చ. నీ పిక్కల పిటపిట చూస్తే ఆ. ఛిపో
చిక్కేనమ్మో కో. ట్రాఫిక్‌జామ్
కైపెక్కిన మక్కెలు చూస్తే ఆ. నోర్మయ్
చిక్కేనమ్మో కో. పపపా పపపా
ఆ కసికసి ఎత్తులలో కదిలింతలు చూస్తుంటే నీ పసిపసి బుగ్గలలో గిలిగింతలు పూస్తుంటే
సెక్సీ ఫిగర్ ఆవో ఇదర్ కిస్మీ కిస్మీ కిస్మీ కిస్మీ ॥పాపా॥
చ. నీ ప్రేమే దక్కనివాడు పస్తేనమ్మో ఆ. వెరీగుడ్
నీ జోడీ కట్టనివాడు చస్తానమ్మో ఆ. బెటర్
కో. శాంతి ఓం శాంతి ఓం శాంతి ఓం
అ. ఈ జగమిక మాయేలే నా బ్రతుకిక రాయేలే
నీ ఒడి ఎడమైపోతే నే సుడిలో దూకాలే ఆ : దూకేయ్
రావే చెలీ అనార్కలీ, లవ్ మీ లవ్ మీ లవ్ మీ ॥బుజ్జిపాపా॥

MOHANPUBLICATIONS.COM

**గాండీవం** **సంగీతం : కీరవాణి**
**గానం : బాలు, ఎం.జి.శ్రీకుమార్, చిత్ర**

ప. గోరువంక వాలగానే గోపురానికి–స్వరాల గణగణ గంటలే మోగనేల
గోపబాలుడొచ్చినాక గోకులానికి పెదాల కిలా కిలా పువ్వులే పుట్టలేదా
బాలకృష్ణుడొచ్చినప్పుడే వయ్యారినందనాలునాట్యమాడగా
వారసుణ్ణి చూసినప్పుడే వాంఛలన్నీ పల్లవించగా
నందుడింత చిందులేసె అందమైన బాలుడే తనవాడై
చ. ఏటి మనుగడ కోటి అలలుగ పొంగు వరదల వేగాన...
పడిలేచు అలలకు తీపి కలలకు లేని అలసట నీకేల
నల్లనల్ల నీళ్ళలోన ఎల్లకిల్లా పడ్డట్టున్న అల్లోమల్లో ఆకాశాన చుక్కల్లో
అమ్మాయంటే జాబిలమ్మ అబ్బాయంటే సూరీడమ్మ...
ఇంటి దీపమవ్వాలంట...దిక్కుల్లో...ఎవరికివారే...యమునకు మీరే...
రేవు మీద నావదంట..నావ తోడు రేవుదంట..పంచుకుంటే... ॥గోరువంక॥
చ. ప్రేమ ఋతువులు పూలు తొడిగిన తేనె మనసుల నీడల్లో మురిపాల నురగలు
పంటకెదిగిన...పూలసొగసుల బాటల్లో బుగ్గందాల ఏరు నవ్వే...సిగ్గందాల..పిల్లనవ్వే...
బాలయ్యొచ్చి కోలాటాడే వేళల్లో పైరందాల చేలు నవ్వే...పేరంటాల పూలు నవ్వే...
గోపెమ్మొచ్చె గొబ్బిల్లాడే పొద్దుల్లో...పరవశమేదో పరిమళమాయె...ఏ...ఏ..ఏ..ఏ...ఓ....
పువ్వు నవ్వె దివ్వె నవ్వె...జివ్వుమన్న జన్మ నవ్వె...పాడుతుంటే.... ॥గోరువంక॥

**అన్నమయ్య** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,శ్రీలేఖ,రేణుక**

ప. తెలుగుపదానికి జన్మదినం ఇది జానపదానికి జ్ఞానపథం
ఏడుస్వరాలే ఏడుకొండలై వెలసిన కలియుగ విష్ణుపదం అన్నమయ్య జననం...
చ. అరిషడ్వర్గము తెగనరికే హరిఖడ్గమ్మిది నందకము
బ్రహ్మలోకమున బ్రహ్మభారతి నాదాశీస్సులు పొందినదై
శివలోకమ్మున చిద్విలాసమున ఢమరుధ్వనిలో గమకితమై
దివ్యసభలలో నవ్యలాస్యముల పూబంతుల చేబంతిగ ఎగసి
నీరదమండల నారదతుంబుర మహతీగానపు మహిమలు తెలిసి
సితహిమకంధర యతిరాట్‌సభలో తపఃఫలమ్ముగ తళుకుమని



తల్లి తనముకై తల్లడిల్లు ఆ లక్కమాంబ గర్భాలయమ్ములో
ప్రవేశించె ఆ నందకము నందనానందకారము ॥అన్నమయ్య॥
చ. పద్మావతియే పురుడుపోయగా పద్మాసనుడే ఉసురు పోయగా
విష్ణుతేజమై నాదబీజమై ఆంధ్ర సాహితీ అమరకోశమై
అవతరించెను అన్నమయ అసతోమా సద్గమయ
చ. పాపడుగా నట్టింట పాకుతూ భాగవతము చేపట్టెనయా
హరినామమ్మును ఆలకించక అరముద్దలనే ముట్టడయా
తెలుగు భారతికి వెలుగు హారతై ఎదలయలో పదకవితలు వెలయ
తాళ్ళపాకలో ఎదిగె అన్నమయ తమసోమా జ్యోతిర్గమయ ॥2॥

**అన్నమయ్య** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,సుజాత,అనురాధ**

ప. అ. ఏలే ఏలే మరదలా ఆ. వాలే వాలే వరసలా
అ. నచ్చింది నచ్చింది నాజూకు ఆ. నీకే ఇస్తా సోకులు
అ. ఇచ్చేయి పచ్చారు సొగసులు
ఆ. చాలు నీతోటి...అహ...చాలు నీతోటి సరసాలు బావా
అ. ఏలే ఏలే మరదలా ఆ. వాలే వాలే వరసలా
చ. అ. గాటపు గుబ్బలు గదలగ గులికేవు–మాటల దేటల మరదలా
ఆ. తుంటరి చూపులు విసురుతు మురిసేవు వాటపు వలపుల వరదలా
చీటికి మాటికి చెనకేవు...॥2॥ వట్టిబూటకాలు మానిపోయే బావా
అహ చాలు నీ తోటి...అహ చాలు నీతోటి సరసాలు బావా ॥ఏలేఏలే॥
చ. అ. కన్నుల గంతకు కవితలు చిలికేవు నా ఎద చాటున మరదలా
ఆ. పాడని పాటల పైటల సదిరేవు పల్లవి పదముల దరువలూ
కంటికి ఒంటికి కదిపేవు..॥2॥ ఎన్ని కొంటె బాణాలెందుకులే బావా
అ. అహ పాడుకో పాట జంట పాడుకున్నపాట జాజిపూతోట ॥ఏలేఏలే॥

**అన్నమయ్య** **సంగీతం : కీరవాణి** **గానం : మనో,చిత్ర**

ప. అ. అస్మదీయ మగటిమి తస్మదీయ తకధిమి రంగరించు సంగమాలు జంగభంగారే భంగా
ఆ. వలపే ఇక దులిపెయ్ చెలి వయ్యారంగా కథలే ఇకనడిపేయ్ కడు శృంగారంగా
అ. పెనుగొండ ఎదనిండా వెలిగింది వెన్నెలా హలా...ఓ హహహహహ......
చ. ఆ. నీ పని నీచాటు పని రసలీలలాడుకున్న రాజసాన పని
అ. నా పని అందాల పని ఘనసాళ్వవంశ రసికరాజు కోరుపని
ఆ. ఎపుడెపుడని ఎద ఎదలను కలిపే ఆ పని
అ. రేపని మరి మాపని క్షణమాపని మా పని
ఆ. పపప పని పనిసనిపని పని... అ. మపపప పని మపనీ
అ. ఆ పని ఏదో ఇపుడే తెలుపని ఆ. వలపని ॥అస్మదీయ॥
చ. అ. ఓ సఖీ రాకేందుముకి ముద్దులాడు యుద్ధరంగాన ముఖాముఖీ
ఆ. ఓ సఖా మదనుడి జనక ఈసందిట కుదరాలి మనకు సంధియిక
అ. ఋతువునకొక రుచిమరిగిన మనసయ్యాటకి
ఆ. మాటికి మోగమాటకు తగమాటలు ఏటికి
అ. మపపపపని పనిసద పదపని ఆ. మపపపని మపనీ...
ఆ. పెళ్ళికి పల్లకి తెచ్చే వయసుకి వరసకి ॥అస్మదీయ॥

**శ్రీరామదాసు** **సంగీతం : కీరవాణి** **గానం : ఎస్.పి.బాలు,కోరస్**

ప. అదిగో అదిగో భద్రగిరీ...ఆంధ్రజాతికిది అయోధ్యపురీ...
ఏ వాల్మీకి రాయని కథగా...సీతారాములు తనపై ఒదగా..
రామదాసకృత..రామపదామృత...పునర్దర్శనము కోరిన భద్రుడు
చ. రామనామ జీవన నిర్నిద్రుడు....పునర్దర్శనము కోరిన భద్రుడు
కో. రాం....రాం...రాం....
సీతారాముల దర్శనానికై...ఘోరతపస్సును చేసెనప్పుడూ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కో. రాం....రాం...రాం....
తపమును మెచ్చి ధరణికి వచ్చి...దర్శనమిచ్చెను మహావిష్ణువూ...
కో. సాససా నిదనిసా...నిదాపగమ పాగనీ - దాపమా....
త్రేతాయుగమున రామరూపమే...త్రికరణశుద్ధిగా కోరెను భద్రుడు ఆc...ఆc...
చ. ఆదర్శాలకు అగ్రపీఠమౌ...ఆదర్శనమే కోరెనప్పుడూ...
పీతాంబరములు...నారచీరలై...శంఖచక్రములు...
అటు ఇటుకాగా..ధనుర్బాణములు తనువై పోగా...
సీతాలక్ష్మణ సహితుడై కొలువుతీరె....కొండంత దేవుడూ...
వామాంకస్థిత జానకి పరిళసత్...కోదండ దండంకరే...
చక్రం బోదకరే బాహుయుగళే...శంఖం శరందక్షిణే...
భిబ్రాణం జలజాత పత్రనయనం భద్రాద్రి మూర్ధిస్తితం...
కేయూరాది విభూషితం...రఘుపతిం సౌమిత్రి యుక్తంభజే.... ॥అదిగో॥

**మాతృదేవోభవ** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి**

ప. కన్నీటికి కలువలు పూసేనా కాలానికి ఋతువులు, మారేనా
మబ్బులెంతగా కురిసినా ఆకాశం తడిసేనా
మాటలతో మరపించిన మనసుల వేదన తీరేనా విధి శోధన ఆగేనా.. ॥కన్నీటికి॥
చ. తనువే గాయాల గానమురళి ఐనా మది మౌనరాగ రవళి
ఉరిమే మేఘాలు చూసి కదిలి మెరిసే ఫించాలు విప్ప నెమలి
పాటలెన్ని పలికించినా కంటికి జోలగ మారేనా ఎదగోలలు ఆగేనా... ॥కన్నీటికి॥
చ. మృతిలో తలదాల్చుకున్న బ్రతుకు శృతిలో కలిపింది నిన్ను జతకు
గుడిలో దైవాలు ఎందు కొరకు విధితో పోరాడు జంట కొరకు
పొద్దులెన్ని ఉదయించినా...రేపటి చీకటి తీరేనా...ఎడబాటిక ఇంతేనా... ॥కన్నీటికి॥

**మాతృదేవోభవ** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి**

ప. రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే..తోటమాలి నీ తోడు లేదులే
వాలిపోయే పొద్దా నీకు వర్ణాలెందుకే... లోకమెన్నడో చీకటాయెలే...
నీకిది తెలవారని రేయమ్మా...కలికీ మా చిలకపాడకు నిన్నటి నీరాగం ॥రాలిపోయే॥
చ. చెదిరింది నీ గూడుగాలిగా...చిలక గోరింకమ్మ గాథగా...
చిన్నారి రూపాలు కన్నీటి దీపాలు కాగా ఆ...
తనవాడు తారల్లో చేరగా..మనసు మాంగల్యాలు జారగా...
సింధూర వర్ణాలు తెల్లారి చల్లారిపోగా...తిరిగే భూమాతవు నీవై...వేకువలో వెన్నెలవై...
కరిగే కర్పూరము నీవై...ఆశలకే హారతివై... ॥రాలిపోయే॥
చ. అనుబంధ మంటెనే అప్పులే....కరిగే బంధాలన్నీ మబ్బులే...
హేమంత రాగాల చేమంతులే వాడిపోయే ఆ...తన రంగు మార్చింది రక్తమే...
తనతో రాలేనంది పాశమే..దీపాల పండక్కి దీపాలు కొండెక్కిపోయే...
పగిలే ఆకాశం నీవై...జారిపడే జాబిలివై....
మిగిలే2 ఆలాపన నీవై...తీగ తెగే వీణియవై... ॥రాలిపోయే॥

**మాతృదేవోభవ** **సంగీతం : కీరవాణి** **గానం : చిత్ర**

ప. ఆ. వేణువై వచ్చాను భువనానికి గాలినైపోతాను గగనానికి
మమతలన్నీ మౌనగానం వాంఛలన్నీ వాయులీనం ॥వేణువై॥
అ. మాతృదేవోభవ మాతృదేవోభవ పితృదేవోభవ పితృదేవోభవ
ఆచార్యదేవోభవ ఆచార్య దేవోభవ
చ. ఏడుకొండలకైన అండ తానొక్కడే ఏడు జన్మలతీపి ఈ బంధమే
నీ కంటిలో నలక లోవెలుగు నీకనక నేను నేననుకుంటే ఎద చీకటి
హరీ...హరీ...హరీ..రాయినై వున్నాను ఈనాటికీ రామపాదము
రాక ఏనాటికి ఒ. ॥వేణువై॥
చ. నీరు కన్నీరాయె ఊపిరే బరువాయె నిప్పు నిప్పుగామారె నా గుండెలో
ఆ నింగిలో కలిసే నా శూన్యయబంధాలు పుట్టిల్లు చేరేను మట్టి ప్రాణాలు..



హరీ...హరీ...హరీ...రెప్పనై వున్నాను మీ కంటికి...
పాపనై వస్తాను మీ ఇంటికి ॥వేణువై॥

**అమ్మ** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి**

ప. మా జనని లోకపావని మా అవని ప్రేమ ధమని
పుట్టినందుకు పూవుగ మారి కొలవరా అమ్మని
పూవు రాలినా తావి తీరని జన్మకే జన్మని అమ్మని
చ. బ్రహ్మనుకన్న భగవతి మమతలు పంచిన మధుమతి
కోవెల నెరుగని హారతి - ఏవెలకందని శ్రీమతి
కర్ణ రాధని, భీష్మ గంగనీ కీర్తనీయ ఆ కృష్ణయశోదని
వేదన తీర్చే వేదవాక్కుగా పిలవరా అమ్మని
పేగుచించి నీపేరు పెట్టిన ఆమెదే ప్రేమని...అమ్మని... ॥మా జనని॥
చ. సహనంలో ఒక సాగరం జీవనదులకే పుష్కరం
అమ్మ అన్న మధురాక్షరం అనురాగంలో ప్రతిధ్వానం
తల్లి గౌరిని కన్నె మేరిని కన్యకాపరమేశ్వరి జననిని
ఆకలేసినా కేకలేసినా అలగని ఆ అమ్మని
ఆదిశేషుడే పొగడలేదురా భాషలో అమ్మని అమ్మని... ॥మా జనని॥

**అరుంధతి** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. హలో హలో హలో హలో అరుంధతీ... ॥2॥
ఆ. అందాల సౌందర్య ఆ. యా యా యా యా
ఔతావా నాభార్య ఆ. యా యా యా యా
నీ మనసే మాధుర్య నీ వలపే వైఢూర్య
స్వాహా చేసి పోనా అధరాలు తస్సాదియ్యా
ఆ. అందాల బ్రహ్మచారి అ. యాయా యాయా
ఔతావా సంసారి అ. యాయా యాయా
వేడెక్కి వేసారి వస్తావా ఒకసారి ఆహా పాట పాడి వినిపించు పెళ్ళిభేరి
చ. అ. నీవే ప్రేమ రావే భామా పూసేరెమ్మ కాసే కొమ్మ స్వాగతం
ఆ. నాలో బొమ్మ నీదేనమ్మ నాడు నేడు నీకేనమ్మ అంకితం
అ. బాపుబొమ్మ లాంటి గుమ్మ నువ్వే నమ్మ ఆ. పొగడపూల సడి సోకేనయ్య
అ. తొలివలపు గంధాల వయసు పుష్పముల వర్ణాలే నువ్వు
ఆ. చిరుపైట మీద పాటరాసుకుంటే చాలయ్య ॥అందాల॥
చ. ఆ. ఏకమల్లి చెట్టు కింద నా బుగ్గంతా నీకే ఇస్తా ఈదినం
అ. ముక్కు పచ్చలారనట్టి ఆకుపచ్చ కన్నెకిస్తా వాయనం
ఆ. గోదారమ్మ వెన్నెట్లోనా చాపేసుకో అ. పడవ ఈడు తెర చాపేసుకో
ఆ. నీ చిలిపి ముద్దులను పిలుపు చూపులకు వేస్తాలే జమ
అ. మలి సంధ్యగాలి వేణువైన మనసేనీది ప్రియా ॥అందాల॥

**ఛత్రపతి** **సంగీతం : కీరవాణి** **గానం : చిత్ర**

ప. నల్లని వన్నీ నీళ్ళని తెల్లని వన్నీ పాలని అనుకున్నా గనుకే కుమిలిపోతున్నా
నేను చేసిన తప్పు చెరిగిపోయేనా జరిగినకథ విని ఏ కడలి నవ్వింది
మమతకే తగనని తొలిసారి తెలసింది ॥నల్లనివన్నీ॥
చ. వేయి కన్నుల కావేరిని కడుపులోన దాచుకున్నా
అంతులేని కడలి లోతును నేను చూస్తున్నా
కడుపులో నిన్ను మోయకున్నా అమ్మ తప్పును కడుపులోన
దాచుకున్నా నిన్ను చూస్తున్నా జరగవే జరగదు ఇకపైన పొరబాటు
నమ్మరా అమ్మని నా మీద నీ ఒట్టు ॥నల్లనివన్నీ॥
చ. తప్పటడుగులు వేసినా తల్లిగా విసిరేసిన ఈ దారితప్పిన తల్లిని వదిలెయ్యకు
చచ్చిపుడతా నాయనా బిడ్డగా నీ కడుపున జరగనే జరగదు ఇక పైన పొరపాటు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నమ్మరా అమ్మరా నీ మీద నా ఒట్టు ॥నల్లనివన్నీ॥

**రాంబంటు** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. చందమామ కంచమెట్టి, సన్నజాజి బువ్వ పెట్టీ...
సందమసక చీరకట్టి సందు చూసి కన్నుగొట్టి...
సిగపువ్వు తెమ్మంటె మగరాయుడు అరటిపువ్వుతెస్తాడు అడవిపురుషుడు ॥చందమామ॥
అ. భద్రాద్రి రామయ్య పెళ్ళి కొడుకవ్వాల సీతను వెంటనే మనువాడు కోవాల
బెజవాడ కనకదుర్గ బాషికలు తేవాల బాసర్లో సరస్వతి పసుపుకుంకుమలివ్వాల
చ. ఆ. విన్నపాలు వినమంటే విసుగంటాడు మురిపాలు విందంటే ముసుగెడతాడు
బుగ్గపండు కొరకడు, పక్కపాలు అడగడు పలకడూ ఉలకడూ పంచదార చిలకడూ
కౌగిలింత లిమ్మంటే కరుణించడు ఆవలింతలంటాడు అవక తవకడూ ॥చందమామ॥
అ. ఏడు కొండలస్వామి వేదాలు చదవాల చెవిటి మాదన్నేమో సన్నాయి ఊదాల
అన్నవరం సత్తన్న అన్ని వరాలివ్వాల సింహాద్రి అప్పన్న సిరిజేష లివ్వాల ॥చందమామ॥
చ. ఆ. పెదవి తేనేలందిస్తే పెడమోములు తెల్లారిపోతున్నా చెలినోములు
పిల్ల సిగ్గు చచ్చినా, మల్లె మొగ్గవిచ్చినా కదలడూ, మెదలడూ కలికి పురుషుడూ
అందమంత నీదంటే అవతారుడు అదిరదిరి పడతాడు ముదురు బెండడూ ॥చందమామ॥

**మిష్టర్ పెళ్ళాం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. అ. సొగసు చూడతరమా ॥2॥
నీ సొగసు చూడతరమా నీ ఆపసోపాలు నీ తీపిశాపాలు
ఎర్రన్ని కోపాలు వెన్నెల్లో దీపాలు అందమే సుమా ॥సొగసు॥
చ. అరుగుమీద నిలబడి – నీ కురులను దువ్వే వేళ చేజారిన దువ్వెనకు
బేజారుగ వంగినపుడు–చిరుకోపము చీరకట్టి సిగ్గును చెంగున దాచి
భగుమన్న చక్కదనం పరుగు పరుగెత్తినపుడు ఆ... ॥సొగసు॥
చ. పెట్టి పెట్టని ముద్దును ఇట్టే విదిలించికొట్టి గుమ్మెత్తే సోయగాన గుమ్మాలను దాటువేళ
చెంగుపట్టి రారమ్మని చెలగాటకు దిగుతుంటే తడివారిన కన్నులతో విడు
విడుమంటున్నప్పుడు విడు విడుమంటున్నప్పుడు ఆ....॥సొగసు॥
చ. జారుముడిని జడకేసి జానకిలా అడుగేసి
తన అందెలు నా గుండెల ఘల్లు ఝల్లుమంటుంటే
నాసతిలా ఆ రతిలా కళ్యాణపు హారతిలా
శుక్రవార సందెవేళ సుదతి గుడికి వెళుతుంటే ఆ... ॥సొగసు॥
చ. పసిపాపకు పాలిస్తూ పరవశించివున్నప్పుడు
పెదపాపడు పాకీవచ్చి మరే నాకో అన్నప్పుడు
మొట్టికాయ వేసి.... ఆ : ఛీ పొండి
అన్నప్పుడు ఆ...హ హ హ హనా ఏడుపు నీ నవ్వులు
హరివిల్లు వెలసినపుడు ఆ... ॥సొగసు॥
చ. సిరిమల్లెలు హరినీలపు జడలో తురిమి క్షణమే యుగమై లేచి లేచి
చలిపొంగులు చెలికోకల ముడిలో అదిమి అలసి సొలసి కన్నులు వాచి
నిట్టూర్పుల నిశిరాత్రిలో నిదరోవు అందాలలో
త్యాగరాజ కృతిలో సీతాకృతి కలిగిన నీ..... ॥సొగసు॥

**ఎస్.పి.పరశురాం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. ఆరింటిదాక అత్తకొడకా ఆపైన కొత్త పెళ్లికొడకా
ఓరయ్యో కిర్రుమంది నులకా కిస్సుమంది చిలకా శోభనాలనైటు గనక॥
అ. మూడొచ్చినాక ముద్దు చురక తెల్లారగానె తేనెమరక
ఓ పాపా ఇల్లు నీవు అలక ముగ్గు నేను గిలక ఇంతలోనే అంత అలకా..
ఆ. ॥ఆరింటి॥ అ.॥మూడొచ్చి॥
చ. ఆ. సందెచలిగాలే సరిపడక చావనీ నీతో జతపడకా
అ. చూపుకే నీలో ఎద ఉడక వాలిపో అన్నదిలే పడక



ఆ. అలగడం అన్నది ఆచారం అ. అడగడం కమ్మని గ్రహచారం
ఆ. అందుకే జాబిలి జాగారం ఆ. అందమే కౌగిలికాహారం
ఆ. మల్లెల రాతిరి మన్మథ జాతిరి ఎందుకు లాహిరిలే...
అ. ఓలమ్మో కన్నెసోకు చెరుకా కౌగిలింత ఇరుకా కన్నుకొట్టి నన్ను తినక
ఆ. ॥ఆరింటి॥ అ ॥ మూడొచ్చి ॥
చ. అ. ముందుగా నీతో ముడిపడక అప్పుడే ఒడిలో స్థిరపడక
ఆ. బొత్తిగా సాగదు నీమెలిక మొత్తు కుంటున్నది నా రవిక
అ. లేచినా లేడిది సంచారం ఆ. లేతగా చెయ్యర సంసారం
అ. పూవుకే తుమ్మెద ఝుంకారం ఆ. మాలితో అన్నది వయ్యారం
అ. తీరని తిమ్మిరి చీరకు చిమ్మిరి ఉక్కిరి బిక్కిరిలే...
ఆ. ఓరయ్యో అంతమాట అనక సొంతవూరు కనక అత్తగారి ముద్దు కొడకా
ఆ. ॥ఆరింటి॥ అ. ॥మూడొచ్చి॥

**దేవరాగం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు**

ప. అ. శ్రావణాల మేఘమాల సాంధ్యరాగము...అదే దేవరాగము
ఆ. శీతకాల జాతకాల చలిపిరాగము...అదే దేవరాగము
అ. హృదయ దేవత కనుల నీలిమ వరుణ వీణలై ఉరిమి పిలవగా
ఆ. వలపు దేవుడే ఎదుట నిలువగా కలలు గాలితో ఖవాలి పాడుకోగ
అ. ॥శ్రావణాల॥ ఆ. ॥శీతకాల॥
చ. అ. పైట పాటపాడితే పల్లవించు కోయిల మలిసందె మసకల్లో మెరిసే
ఆ. మౌనమో గానమో అనురాగ భావమో నిదురించు యద లోయల
అ. ప్రసవశరుడి బాణమే పలకరించు వీణలో అధరాలను అందించే తరుణం ధన్యం
ఆ. ॥శ్రావణాల॥ అ. ॥శీతకాల॥
చ. ఆ. కోటి జన్మలెత్తినా కామదేవతార్చన ఒకమారు శృతిమించిపోనీ
అ. వయసులె త్వరపడి హృదయాలు ముడిపడి నియమాలు నీరవ్వనీ
ఆ. కామపూజ చేసిన కాలుజారిపోయిన కౌగిళ్ళలో కరిగే తపనే ధన్యం
అ. ॥శ్రావణాల॥ ఆ. ॥శీతకాల॥

**దేవరాగం** **సంగీతం : కీరవాణి** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. కన్నుల కార్తికదీపం వెలిగే నం తననం తననంనం...
కన్నెల చేతుల వెన్నెల కలువె నం తననం తననంనం...
ఇది మంగళ దేవత మందిర దీపం తనననననన తననం...
ఇది వాకిలి ముగ్గుల సిగ్గుల పుష్పం తనననన తనననం...
ఇది సిరులు కురిసి మరులు గొలుపు మంత్రం
తననం తననం నం నం నం ... తం తననం తనానన...॥4॥
చ. అ. వరలక్ష్మి అందం వరదైన తీరం కన్నుల పొంగె అమృతాభిషేకం
చందన వర్ణం కందిన కావ్యం కుంకుమదేవికి ఆభరణం
కార్తీకవెన్నెల ఉరవళ్ళో పడుచులుజరిపే పడవల్లో
ఆ. చిత్రవసంతం తుమ్మెదగీతం ఆకాశవీధిలో దేవగానమై
సిరిసిరిసిరి చిరునవ్వుల వైనం...తనం తనననం....॥4॥
చ. ఆ. కంటికి చల్లన కార్తీకమేఘం మంటపమంతా కనకాభిషేకం
పెళ్ళీడు నేడే పేరంటమాడే ఎన్నటికమ్మా ఆ మూడు ముళ్ళు
కన్నెల ఆశల వెలుగులతో కవులే రాయని తొలిపలుకు
ఆ. నా కలలన్ని నవ్విననాడే నా ఊపిరి మురళి ఊదిన సరళి
ఉసురుసురురని ఊగెను దేహం... ॥తం తనననం॥ కన్నుల॥

**మొండి మొగుడు పెంకిపెళ్ళాం** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి**

ప. అ. నాటకాల జగతిలో జాతకాల జావళి కాలుతున్న కట్టెరా చచ్చేనాడు నీ చెలి
నీటిలో తారా ఉండదు...నింగిలో చేపా ఉండదు నీటికి నీరే పుట్టదు..నీకునే నీ బాధే తప్పదు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. అ. పరువాల పాపా చెరువుల్లో చేప నీరంత కడిగేస్తున్నా
అది చూసి లోకం విసిరేసె గాలం రాయైన కాపాడేనా
విలువగలైనా జన్మకు శిలువపడేనా విధికి గులామై ధర్మం తలవంచేనా
చేనైన మేసేటి కంచెనీవేలే
ఆ. నాటకాల జగతిలో జాతకాల జావళి కాలుతున్న కట్టెరా చచ్చేనాడు నీచెలి
నీటిలో తారా ఉండదు...నింగిలో చేపా ఉండదు
నీటికి నీరే పుట్టదు...నీకునే నీ బాధే తప్పదు
చ. అ. అందాల చెల్లి తనకంటి తల్లి మానాలు మసిబారేనా
ఓ నీతి రాణి ఓ ఆడప్రాణి సింగాల కసిచూసేనా
నరకమనేది ఇంటికి ముందు వసారా శునకమనేదే భర్తకు మిగిలిన పేరా
దెయ్యాలు వేదాలు పాడిన వేళా ॥నాటకాల॥

**రాజహంస** **సంగీతం : కీరవాణి** **గానం : కీరవాణి,చిత్ర**

ప. అ. రోసా రోసా రోసా ఆ. ఏంటట నీ నస
అ. రోసా రోసా రోసా వారెవా ఏం నిషా అ. రావెమోనాలిసా ॥రోసా॥2॥
చ. అ. టిక్ టిక్ టిక్ పిలిచే సమయం పలికే మ్యూజిక్ తెలుసా
ఆ. టిక్ టిక్ తిక్ నడిచే నిమిషం – నిలిపే మ్యాజిక్ తెలుసా
అ. మోగిపోవాలి సరసాల హైలస్సా – రేగిపోవాలి సరదాల ఓగిసా
ఆ. సాకలేని సోకు నీకు రాసేసా ఇక ఆపలేక కైపు నిప్పు రాజేసా
అ. వద్దు అన్న హద్దులన్ని నమిలేసా నీ ముద్దు మీద మోజుపుట్టి వచ్చేసా
ఆ. రోసా రోసా రోసా..... ॥రోసా॥ ఆ. నేనే నీ బానిసా
చ. ఆ. టిక్ టిక్ టిక్ పెరిగే విరహం చేసే ఒకటే రభస
అ. టిక్ టిక్ టిక్ జరిగే జగడం కావాలేమో బహుశా
ఆ. పందెమేశాను నా ప్రేమ పాదుషా కందిపోయేను చూపించు నీ పస
అ. అందువల్లె అందమైన వలవేసా నువ్వు అందగానే అల్లరైన ఈలవేసా
ఆ. సందుచూసి సిగ్గులన్ని గిల్లేసా నా సంగంతేంటొ తేల్చమంటూ అల్లేసా
ఆ. రోసా రోసా రోసా ॥2॥

**రాజకుమారుడు** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. ఎప్పుడెప్పుడు వలపుచప్పుడు మోజుపడ్డ కన్నె ఈడు మోక్షమెప్పుడు
అ. అప్పుడప్పుడు జరిగినప్పుడు తొందరమ్మ పైట పందిరేసినప్పుడు
ఆ. ఉంది గుప్పెడు గుట్టువిప్పుడు గొంతువిప్పలేని గోలవుంది బోలెడు
అ. పిల్ల వేలెడు సోకు సోలెడు చీకటేల కోరుతుంది చిలకకొట్టుడు ॥ఎప్పుడు॥
చ. అ. నడుమా చేతికి రాదు నడిచి చెంతకు రాదు గడిచే దెట్టా ఆ పొద్దు
ఆ. అడిగే అల్లరివాడు పడుచుపిల్లకితోడు మెడని మీటేస్తాడు
అ. న్యూజిలాండ్‌లో నూజివీడులా లవ్‌రసాల బారసాల జరుగు జోరులో...
ఆ. బాలచంద్రుడు నేల ఇంద్రుడు కసికొద్ది రసమంతా కాజేస్తాడు ॥ఎప్పుడు॥
చ. తడిసే ఒంటిని చూడు విసిరే వన్నెలు చూడు రగిలే ఈడుని చల్లార్చు...
అ. కనులపాపల జోడి కలిసే చూపుల వేడి తెలిపే వలపులనాడీ
ఆ. జీన్స్ లాండ్‌లో జేమ్స్‌బాండ్‌లా ట్యూన్స్‌పాడి గిల్లుతాడు బుల్లికృష్ణుడు....
అ. పడుచుగోపిక పంచదారిక కొనతీపి తినిపించేదేనాడింక ॥ఎప్పుడు॥

**మనోహరం** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,శ్రేయోఘోషల్**

ప. అ. సరిసరి నటనల ఓ చెలియా మెరుపుల బెట్టుసరి
అరవిరి సొగసుల నా సఖియా అలకలు చాలు మరి
ఆ. మొగుడిగ రాజరికం మనసుకు ఇల్లరికం
పెంచిన ప్రేమరికం పంచిన పాన్పు సుఖం
అ. చలి తెరలు తీసి చొరవచేసి తలుపు మూసి పిలిచే ॥సరిసరి॥
చ. అ. పున్నమి నవ్వుల దరహాసం కన్నులకాచే నా కోసం
ఆ. కమ్మని మాటల నీ కావ్యం నమ్మిన వారికే దివ్యం



అ. హంస కోకల జలతారు శశిరేఖ వినవా నా చలికేక
ఆమనిలాగ నీ ప్రాయం ప్రేమతో పాడే నా గేయం
ఆ. అలుసయ్యాక అనురాగం పిలిచిందోయిపున్నాగం కాళ్ళకు కన్నెరికం కలుపును కౌగిలి చుట్టరికం
అ. నీ ఒళ్ళో సరసం తమకిక వింతైన సరసం
చెలి విరహవేది విరులగాలి తెరకు సోకి మరులుగొని ॥సరిసరి॥1
చ. అ. మనువైనాక జవరాలా మనసిస్తుంటే జగడాలా
ఆ. మనసేలేని వగకాడా బదులేరాని పిలుపేలా
మారా సుకుమారా గాన గాంధారా ఆపరా నీ గోలధార
అ. సంగీతాలు హోరైతే సంసారాలు భ్రమలేగా
ఆ. సంకేతాలు జోరైతే సంతాపాలు తమకేగా
అ. వెచ్చని కోరికలో గుసగుస నచ్చిన తీరికలో దాగుడుమూతల్లో రుసరుసదాగినకోర్కెల్లో
చెలి అడగరాని వరములేవో అదునుచూచి అడుగుమా ॥సరిసరి॥

**దేవీపుత్రుడు** **సంగీతం : మణిశర్మ** **గానం : స్వర్ణలత,ఉదిత్**

ప. అ. ఒకటా రెండా మూడా ఏసెయ్‌రా కొబ్బరికోలా
నాకల్లో కొస్తే కాంచన్‌మాలా ఒళ్ళోకొస్తే వైజయంతీమాలా
సోకుపిట్టరా చాకలెట్టురా ఆంద్రా ప్యారీస్సుల్లో కన్నుగొట్టిన తప్పులేదురా అందాల రేస్సుల్లో
యహి యహి యా – యా యా యా ॥2॥
ఆ. ఐదా ఆరా ఏడా ఏసెయ్‌రా కొబ్బరికోలా
ఓ గలాసుకొడితే గందర్‌గోళా యమ కులాసపడితే చెన్నాకోలా
కోకొనట్టురా పీక పట్టరా పైలా పచ్చీసుల్లో
ఈల కొట్టినా తప్పులేదురా ఢంకా పలాసుల్లో
యహి యహి యా యా యా యహి యహి యా ॥2॥
చ. ఆ. గుండె సమ్మరో ఏ గొంతు తిమ్మిరో అందమంత తందనాల తొక్కుడమ్మ బిళ్ళలాడెరో
అ. కోడికొక్కరో పాడికెక్కెరో అర్ధరాత్రి వందనాలు ముద్దుగమ్మ మూతికందెరో
ఆ. మేకతోక తోకమేక పీకులాటలో అ. ఏకు మేకు ఒక్కటైన చూపులాటలో
ఆ. నాటుకొట్టినా రూటుతప్పినా పోటా పోటీ
అ. యహి యహి యా ॥2॥ ॥ఒకటా రెండా॥
చ. అ. ఓసి రంభకే నన్ను సంపకే చేసకుంట సాహసాలు పక్కదిండు పానిపట్టులో
ఆ. ఓరి ఢింభకా కర్ణకుంభకా పాల ఈడు పాయసాలు పట్టుకుంటే ఆటకట్టురో
అ. కల్లుతాగి కోతి నిప్పుతొక్కనట్టుగా ఆ. కొంగులోన నువ్వు తప్పుచేసి నట్టుగా
అ. అడ్డరోడ్డులో ఆడపిట్టతో లావాదేవీ
కో. యహు యహు యహు యా యాయా యహు యహుయా ॥2॥

**అర్జున్** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిణి,ఉన్నికృష్ణన్,కోరస్**

ప. ఆ. మధుర మధురతర మీనాక్షి కంచిపట్టునా కామాక్షి
మహిని మహిమగల మీనాక్షి కాశిలో విశాలాక్షి ॥2॥
అ. జాజిమల్లెలా ఘుమ ఘుమలా జావళీ లేతసిగ్గులా సరిగమలా జాబిలీ
అమ్మా మీనాక్షి ఇది నీ మీనాక్షి
కో. వరములచిలక స్వరముల చిలక వరమున చిలక కలగావా
హిమగిరిచిలక శివగిరిచిలక మమతల చిలక దిగిరావా ॥మధుర॥
చ. ఆ. కాలం మారేనులే ఆ వానే వాగైనది ముడిపెట్టే ఏరైనది విడిపోతే నీవేనది
భరతనాట్య సంభరితనర్తనే కూచిపూడిలో తకధిమితా
విశ్వనాధుని ఏకవీర ఆతమిళ మహిళల వలపుకథ
అ. మనసే మధురై కొలువైన తల్లి మా మీనాక్షి
ఎదలో యమునై పొంగేటి ప్రేమకే నీ సాక్షి ॥సిరిగల॥మధుర॥
చ. అ. అందాలే అష్టోత్తరం చదివించే సొగసున్నది
సొగసంతా నీరాజనం అర్పించే మనసున్నది
మధురనేలు మా తెలునాయకుల మధురసాహితీ రసికతలో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కట్టబొమ్మ తొడగొట్టి లేచిన తెలుగు వీరఘనచరితలలో
ఆ. తెలుగు తమిళం జతకట్టెనెన్నడో మీనాక్షి
మనసు మనసు ఒకటైన జంటకే నీ సాక్షి ॥మధుర॥

### అర్జున్ సంగీతం : మణిశర్మ గానం : ఉదిత్,స్వర్ణలత

ప. అ. రారారారా ఎక్కడ పోతావురా ఎక్కడ పోతావురా నువ్వు
ఎక్కడపోతావురా ఇంకెక్కడికి పోతావురా నా
ఆ. రారారారా రాజకుమారా నా మాయాబజార నీ భాజా భళేరా
అ. నీ ఉట్టినేనే కొట్టి నీ జట్టే నేనేపట్టి నీ ముంతపాలు వెన్న అంతా గల్లంతేగా
కో. నీకుల్లోంగోరువాసి నా కప్పాంగూట్ట ఆడా
ఆ. రేపల్లె వీధిల్లోన నా చల్లదిగు వేళ ॥రారా ఎక్కడ॥
చ. ఓ చికితా చిల్లరిగిత్త సోకుల సొంత మేనత్త మారుస్తా మన్మథగీతా తల్లోరాతా
ఆ. ఓ కుర్రోడా బందరు లడ్డా బంగారు కోట చిన్నోడా చిక్కిన గుర్రపునాడా లేదుర గోడా
అ. నీ పట్టు చెంగల్‌పట్టు నా పట్టే దొంగల్ పట్టు ఆంఫట్టు
తేనెపట్టు నీ మీదొట్టు – కావేరి వీధి గట్టు కస్తూరి చుక్కబొట్టు
దమ్ముంటే కన్నుకొట్టు దణ్ణంపెట్టు నీ జట్కా నేనే కట్ట నా మస్కా నీకే కొట్ట
ఛీపో చిలాయి పిట్ట నీతో గుడ్డేపెట్ట ॥రారా రా॥
చ. అ. ఓ రాకాసి రంగులు పూసి మాయలచేసి దోచేస్తే పంపిస్తా ఉత్తరకాశి వారణాసి
ఆ. ఓరబ్బాయి పీచుమిఠాయి భామలచేయి చురుకోయి పోవోయి చాలు బడాయి దౌడేతీయి
అ. ఏన్‌కర్‌ణా గాసిల్ కవితై ఉన్‌కరకాకత్లీతగతై ఆరెండు నీలో ఉన్నాయి నువ్వే చెన్నై
ఆ. ఇది నెల్లూరోళ్లజాణ నీ కళ్లకు కమ్మని దాణా మధురైలో మల్లెల వాన నీలో నేనా
అ. అందాలా ఆలుపూరి దిల్ ఉంటే రావే పోరి
గిల్లేస్తా నీలో చేరి హోరా హోరి ॥నీకుల్లాంగోరు॥

### గణేష్ సంగీతం : మణిశర్మ గానం : హరిహరన్,సుజాత

ప. అ. రాజహంసవో రాత్రిహింసవో రాచిలకారావే ఓ రసరంభారావే
ఆ. చంటిమన్మథా జంటతుమ్మెదా సరసానికిరారా ఈవరసే రుచిలేరా
అ. వయ్యారి గోదారి నీవళ్ళోనే ఈదేస్తా ఆ. అందాల గంధాలన్ని మెళ్ళోనే పూసేస్తా
అ. సరి పద మరి నీదే ఆలస్యం ఆ. సరి గమ పద నీకే ఆహ్వానం ॥రాజహంసవో॥
చ. అ. శ్రీచిలకమ్మ కులుకు సింగారాలే చిలుకు ఆ. ఊహల్లోనే ఉలుకు మోహంలోనే పలుకు
అ. విరహాల వీణనే సరసంగ మీటనీ ఆ. అధరాల తేనెతో మురిపాలు పంచనా
అ. సిగ్గే మొగ్గలై విచ్చేనులే నీ బుగ్గ సిగ్గులే తేలేనులే
ఆ. అన్నీ నీవని వచ్చానుగా నాకన్నె మనసునే ఇచ్చానుగా ॥రాజహంసవో॥
చ. ఆ. వరకట్నంగా వయసు అది ముట్టిందంటే అలుసు
అ. ఇచ్చేశా నామనసు ఇక రానేరాదని తెలుసు
ఆ. వయసమ్మ వాంఛలు వరమాల వేయగా
అ. కౌగిళ్ళ కంచెలు కసి ఈడు మేయగా
ఆ. ముద్దే మురిసెలే ఈ రాతిరి సరిహద్దే లేనిదే నీ అల్లరి
అ. ఎన్నాళ్ళాగునమ్మ ఈ కోరిక మన తాంబూలాలకే తయారుగా ॥రాజహంసవో॥

### మురారి సంగీతం : మణిశర్మ

### గానం : శంకర్‌మహదేవన్ & కోరస్

కో. డుం డుం డుం డుం.... ॥2॥
ప. డుం డుం డుం నటరాజు ఆడాలి పంబరేగాలిరా జెండాపై కపిరాజు ఎగరాలి నేలజాబిల్లిగా
గుండెల్లో గురివుండి ఎదగాలి తారలే కళ్ళుగా నీమాటే నీబాటై సాగాలి సూటి సూరీడుగా



పామాట నుంచి భామాటదాకా నాదేనుగా సయ్యాట
ఆడితప్పనీ మాట అయ్యచూపినాబాట నమ్మినోళ్ళకిస్తా నాప్రాణం ॥డుండుం॥
చ. అల్లూరిదెబ్బ తెల్లోడి అబ్బా తొడగొట్టి చూపించరా ॥2
బ్రహ్మన్నపుత్ర హే బాలచంద్రా చెయ్యెత్తి జై కొట్టరా
పొగరున్న కొండ వెలుగున్న మంట తెలుగోడివనిపించరా
వేసంగిలోన పూసేటి మల్లి నీ మనసు కావాలిరా
అరె వెలిగించరా లోనిదీపం అహ తొలగించరా బుద్ధిలోపం
అహ ఆత్మేరా నీ జన్మతార సాటి మనిషేరా నీ పరమాత్మ ॥డుం డుం డుం॥
చ. చూపుంటే కంట్లో ఊపుంటే వంట్లో నీకేంటి ఎదురంట ॥2॥
నీవు నీకు తెలిసేలా నిన్నునీవు గెలిచేలా మార్చాలిరా మన గీత
ఊరంతా వలపో చిలకమ్మ పిలుపో బులపాటం వుండాలిరా
పెదవుల్లో చలి ఈల పెనవేస్తే చెలిగోల చెలగాట మాడాలిరా
అహ మారిందిరా పాతకాలం – నిండు మనసుంటేనే నీకుమార్గం ॥డుం డుం డుం॥

### రాఘవేంద్ర సంగీతం : మణిశర్మ గానం : శ్రేయాఘోషల్, కల్పన

ప. నమ్మిన నా మది మంత్రాలయమేగా నమ్మిన వారికి తాపత్రయమేగా...ఓఓ...
శ్రీగురుబోధలు అమృతమయమేగా...ఓఓ....చల్లని చూపుల సూర్యోదయమేగా..
గురునాథ రాఘవేంద్ర శ్రీకృష్ణపారిజాతా హనుమంత శక్తిసాంద్రా హరినామ గానగీతా
నీ తుంగభద్ర మా పాపాలే కడగంగా గురునాథపాద సేవా తులసీదళాల పూజా
చ. నిరాశ మూగేవేళా మా దురాశ రేగేవేళా...నీ భజనే మా బ్రతుకైపోనీవా...
పదాల వాలేవేళా నీ పదాలు పాడేవేళా నీ చరణం మా శరణం కానీవా...
మనసు చల్లని హిమవంతా, భయము తీర్చరా భగవంతా
మహిన దాచిన మహిమంతా మరల చూపుమా హనుమంతా
నీ లీలకే ఘనయోగాలే పలుకంగా
కో. గురునాథ పాదసేవ తులసీదళాల పూజా ॥నమ్మినవారికి॥
చ. వినాశ కాలంలోనే ధనాశపుడితేలోనా, నీ పిలుపే మా మరుపైపోతుంటే
వయస్సు పాడేవేళా వసంత మాడేవేళా, నీ తలపే మా తలుపే మూస్తుంటే
వెలుగు చూపరా గురునాథా వెతలు తీర్చరా యతిరాజా
ఇహము బాపి నీ హితబోధ మరలచూపె నీ ప్రియగాథా
నీ నామగానమే ప్రాణాలై పలుకంగా కో. గురునాథపాదసేవ తులసీదళాల పూజా॥నమ్మిన॥

### నరసింహుడు సంగీతం : మణిశర్మ గానం : శంకర్‌మహదేవ్,చిత్ర

ప. అ. రాజమండ్రికే రంగసాని ఈ రంభ జాంగిరి పాలకొల్లుకే పూతరేకు ఈ పడుచులంగరి
ఆ. సోమవారమా సోకుదూరమా ప్లాటు ఫారమా చౌక బేరమా
అ. ఎక్కుమా బండెక్కుమా అంటే ఎక్కవా
ఆ. చైనులాగిన పిల్లోడా ట్రైను ఆగదు బుల్లోడా లైనుదాటితే ఎర్రోడా నైటునీదిరా కుర్రోడా ॥2॥రాజ
చ. ఆ. బిజిబిజి గుంటది బెజవాడ గజిబిజి గుంటది గుడివాడ ట్రైనులో ట్రైలేసుకో
అ. నెర నెర బండి నెల్లూరు నెరజాణలకే ఇల్లురు రేగిపో ఊరేగిపో
ఆ. వయసే నాసరుకు దించేసెయ్యవా అ. నీ సొగసే నాదినును ఈలెసెయ్యనా
ఆ. నే కలబడి నువ్వు తెగబడి నేముడి పడిపోగా
అ. బిట్రగుంటలో పాపాయమ్మే బీ సరోజలా దొరికింది
ఆ. ఎన్‌టిఆర్‌లా ఎదురైతే ఇంటియార్‌లా అదిరింది
అ. రైలుగోల మితిమీరింది రాచలీలగా మారింది
ఆ. కుర్రవాడు చెలరేగాడు కూచిపూడి ఆడేసాడు ॥రాజమండ్రికే॥
చ. అ. చెక్కిలి గిలి చలి అదిమేస్తా చెక్కిలి మెరుపులు చిదిమేస్తా కాసుకో ఇక చూసుకో
ఆ. కమ్మని గిలిగిలి చేసేస్తా కమ్మిన పొరలను కరిగిస్తా వేసుకో పెనవేసుకో
అ. నా నడక నీ నడుము ఉయ్యాలూపగా
ఆ. నీ చిలిపి నా చిగురు కొరికేసెయ్యగా
అ. నా చెకుముకి నీ లకుముకి ఓ కలయిపోగా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. బావతాకిడి బాగుంది బండిపోకడా బాగుంది
ఆ. గుమ్మగుందిలే గుల్బంతి చేత చిక్కిన చేమంతి
ఆ. వీడికంటిలో వెలుగుంది కన్నె కోరిన వేడుంది
అ. దీనిబుగ్గలో బాసుంది ముద్దు ముద్దుకి బాగుంది ॥రాజమండ్రికే॥

**లక్ష్మీనరసింహ** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,శ్రేయాఘోషల్**

ప. అ. అందంలో ఆంధ్రాకోస్తా నీకేనా బందోబస్తా అంతేదో చూస్తా జోరుగా
ఆ. అందాలే చందాలేస్తా మందార గంధాలేస్తా రాసిస్తా నన్నే తేరగా
ఆ. కస్సుల మిస్సుకి వెంటేపడి కథేనడిపితే నీకే పిడి
అ. నచ్చావులే మెచ్చావులే జివ్వు జివ్వుంటూ కవ్వించు కుంటాను రావే మరీ
ఆ. కుడికాలే..కదిలిందీ... అ. కుడి కన్నే అదిరిందీ హోయ్ ॥అందంలో॥
చ. అ. మత్తెక్కె అందాల మహిళామణీ చెయ్యవే తియ్యగా పూబోణీ కమ్ముకుంటే పాడుతుంది కళ్యాణీ
ఆ. సయ్యంటూ కలిపాను చెయ్యీ చెయ్యి ఎత్తులే వెయ్యకు అబ్బాయి అందుకైతే మోగనివ్వు సన్నాయి
అ. గుచ్చుకుంటే నీకు ఈడు ఆ. నీకు చెప్పబోతే నాకు చెమ్మగిల్లు
అ. హత్తుకున్నాక పుట్టేది ఆహా ఈహైలెస్సలే ॥కుడి॥
చ. అ. భామా నీ బాడీకి బందోబస్తూ సిగ్గులే దోచితే శ్రీరస్తు కంటితోనే వంటి తేనె లాగేస్తు
ఆ. పొమ్మంటే రమ్మంటూ నీతో చిక్కుగాలిలో ముద్దులా మ్యూజిక్ లాహిరిలో కళ్ళతోటి మ్యాజిక్
అ. జబ్బచూస్తే పచ్చదబ్బపండు ఆ. నువ్వు నవ్వుతుంటే నాకు మల్లెచెండు
అ. ప్రేమకోరింది నాతోటి నీ పెళ్ళి పేరంటమే ॥కుడి॥

**ఇంద్ర** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,కల్పన**

ప. అ. అమ్మడు అప్పచి నువ్వంటేనే పిచ్చి ఈడు ఇట్టావచ్చి పెట్టింది పేచి ॥2
ఆ. బావరో బావర్చి తినిపించవా మిర్చి వాయనాలు ఇచ్చి వడ్డించు వార్చి
అ. ముప్పూట ముద్దొచ్చి మనువాడె మాటిచ్చి
ఆ. మేళాలు తెప్పించి ఊరంతా తిప్పించి
కో. కోన దాటిందమ్మ కోటప్ప కొండోయమ్మా
కో. కోరుకున్నానమ్మ కో అంటే పలికాడమ్మ
కో. కోలు కోలోయమ్మ కొలుకోలు కోలోయమ్మ
డోలు డోలు డోలుయమ్మ భం డోలు డోలుయమ్మ ॥అమ్మడూ॥
చ. అ. పిల్లగాలి వీస్తుంటె చాలు పొమ్మన్నా కో. కోలో కోలో యన్న కోలన్న కోలో
ఆ. మల్లెపూలు చూస్తుంటే మండిపడుతున్నా కో. డోలు డోలుయన్న డోలన్న డోలో ॥2
అ. ఏరోజుకారోజు నామోజులెన్నో మరుగుతున్నాయిలే
ఆ. ఈ రోజు నా రాజులో సెగలు ఎన్నో రగులుతున్నాయిలె ॥అమ్మడూ॥
చ. ఆ. బక్కచిక్కి నడుమేదో బావురుమంటుంది కో. కోలో కోలో యన్న కోలన్న కోలో
అ. అందమంతా అచ్చొచ్చి పిచ్చి పెడుతుంటే కో. డోలు డోలు యన్న డోలన్న డోలో
అ. ఏ పూట కాపూట నీపాట నాకై పలకరించాలిలే
అ. ఈ పూట నీపైట ఆచోటమాటే వినను అన్నాయిలే ॥అమ్మడూ॥

**ఠాగూర్** **సంగీతం : మణిశర్మ** **గానం : మల్లికార్జున,మహాలక్ష్మి**

ప. ఆ. మన్మధా మన్మధా మామ పుత్రుడా ఇంద్రుడే చంద్రుడై కన్నుకొట్టిరా
అ. తుమ్మెద తుమ్మెదా తీపి కూతురా జన్మకే గుమ్మతో జంట కట్టరా ॥మన్మథా॥
ఆ. అబ్బ నీ తియ్యనీ వలపంతా ఇచ్చుకోమనసారా
ఆ. ఏయ్ జాంగిరి పొంగులా జగదాంబ ఇచ్చుకో సొగసారా
చ. అ. ఎంత దాహం ఓ మన్మధా ఎంగిలైన తేనే కదా
ఆ. పూలవయసు ఓ తుమ్మెదా కాట్టుపడ్డా తీపేకదా
అ. వాలేదా ఇలా మీద సఖీరాధా రారాదా
అ. దా దా దా దరీ రాధా ప్రియం కాదా నా మీదా
ఆ. ముక్కుపచ్చ ఈడూ గిచ్చే ముద్దులిచ్చేదా
ఆ. హే హే హే సిగ్గువచ్చి మొగ్గ విచ్చే బుగ్గలిచ్చేయ్‌రా ॥మన్మథా॥



చ. ఆ. ఆకలేసే సోకులన్నీ సొమ్మసిల్లి పోతాయ్ పదా
అ. సోకులన్నీ చిలకాచుట్టి నోటికిస్తే ముద్దేకదా
ఆ. రాగాల సరాగాలా ఇదేం గోల ఈవేళా
అ. ఊగాల వయ్యారాలు వసంతాలే ఆడేలా
ఆ. చాటుమాటు చూసినీకు స్వీటు పెట్టెదా
అ. మాటవరసే మార్చినీకు మనసు ఇచ్చేదా ॥మన్మథా॥

**సైనికుడు** **సంగీతం : మణిశర్మ**

**గానం : కార్తీక్,కారుణ్య,హరిణి,మాలతి**

ప. అ. ఓరుగల్లుకే పిల్లా పిల్లా ఎన్నుపూస ఘల్లు ఘల్లుమన్నాదే
ఓరచూపులే రువ్వే పిల్లా ఏకవీర నువ్వులా ఉన్నావే ॥2
యవ్వనాల ఓ మధుబాల ॥2॥ ఇవి జగడాలా ముద్దు పగడాల
అగ్గివీరా ఆడగుగ్గిలాల చిందులేస్తున్న చిత్తరాంగిరా ॥ఓరుగల్లుకే॥
చ. ఆ. లాలా లా పండు వెన్నెలా తొలివలపు పిలుపులే వెన్నలా
ఇకనైనా కలనైనా ఎదకు చేరగలనా
అ. అందాల దొండపండుకు మిసమిసల కొసరు కాకికెందుకు
అది ఈడా సరిజోడా తెలుసుకొనవే తులసీ
ఆ. చెలి మనసును గెలిచిన వరుడికి నరుడికి పోటీ ఎవరు ॥2
చలి చెడుగుడు విరుగడు తప్పేమి కావు తిప్పలు...ఛల్ ॥ఓరుగల్లుకే॥
చ. అ. కా కా కా కస్సు బుస్సులా తెగ కలలు గనకు గోరువెచ్చగా
తలనిండా మునిగాకా తమకు వలదు వణుకు
ఆ. దా దా దా దమ్ములున్నవా మగసిరిగా ఎదురు పడగలవా లంకేశా లవ్ చేశా రాముడంటి జతగాణ్ణి
అ. ఎద ముసిరిన మసకల మకమకలాడిన మాయే తెలుసా ఒడిదుడుకులు ఉడుకులు
ఈ ప్రేమకెన్ని తిప్పలు....ఛల్ ॥ఓరుగల్లుకే॥

**ఆజాద్** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిహరన్,మహాలక్ష్మి**

ప. అ. కల అనుకో కలదనుకో నాలో ప్రేమ అవుననుకో కాదనుకో నీవే ప్రేమ
పడిపోయా ప్రేమలో పరువాల సాక్షిగా పడదామా పెళ్లిలో పదిమంది సాక్షిగా
ప్రేమించుకుందాం ఏ జన్మకైనా ॥కల అనుకో॥
చ. ఓ...నిను చూడని నిశిరాతిరి నిదరైన పోనీ కనుల పాపవో
ఓ...నిను తాకని నిమిషాలలో కునుకైన రాక కుమిలే బాధవో
గాలుల్లో ఊసులు కళ్ళల్లో ఆశలు కౌగిట్లో పోసిన కామాక్షి పూవులు
ఏ తోటవైనా నీ పూజకేలే ॥కల అనుకో॥
చ. ఓ....మలి సందెలో నులివెచ్చగా చలి కాచుకుందాం చనువే హాయిలే
ఓ...నడిరేయిలో నడుమెక్కడో తడిమేసుకున్నా గొడవే తీపిలే
ఓ...వీణల్లో తీగలా తీగల్లో మూగలా మీటే కవ్వింతలో పాటే కళ్యాణిగా
నా పాట వింటే పైట జారే ॥కల అనుకో॥

**మృగరాజు** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిహరన్, సాధనాసర్గం**

ప. అ. హే...శతమానమన్నదిలే చెలిమే చిన్నిచిన్నారి ఆశలుగిల్లే వంక జాబిల్లి వలపులు జల్లే
కొత్త వయ్యర మొచ్చింది, ఉయ్యాల వయసులలో అలా
అ. హే...శతమానమన్నదిలే చెలిమే, పువ్వు పాడేది పుప్పొడి జోల తేటి కోరేది తేనెల లాల
నీలి మేఘాలలో తేలిపోవలి తనువులిలా ॥శతమాన॥
చ. అ. చుంబనమే చలికాటే పడిని చోటే గిచ్చేచూడాలని
ఆ. చెప్పాలని నీ చూపే సోకని సోకే అప్పజెప్పాలని
అ. మరి పదవే విరిపొదకే చెలి మర్యాదగా
ఆ. ఎద కడిగే ఎదురడిగే సిరి దోచెయ్యనా
వీణవో జాణవో రతిముఖ సుఖ శృతి లోన ॥శతమాన॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**మృగరాజు** **సంగీతం : మణిశర్మ** **గానం : ఉదిత్‌నారాయణ,శైలజ**

ప. అ. అలెలే అలెలే మా అలెలే మామా ॥4॥
అడవి ముల్లంటి పడుచోయమ్మ మరదలు కూన అది మరులకు కోన
మెరుపుల మేన చలి ఇరుకులు చానా
అరె కన్నులకాక కాటుకరెక్క చెక్కిలి చుక్క జున్ను ముక్క జుర్రుకుపోనా,చక్కని చుక్కా
ఆ. అలెలే అలెలే మా అలెలే మామా మొగలిపూవంటి మొగుడోయమ్మ
మరువపు తేమ, తెగమరిగిన మామా కొరకని జామ ఈ చిలకది రామా
చుక్కలొచ్చేదాక నిన్ను ఆపేదెట్టా ఒహో దీపాలెట్టేలోగా తాపాలొస్తే ఎట్టా
చ. అ. హే....జమాయించా ఆ. ఓ...తమాయించు
అ. పువ్వులబోనాలు, చిరునవ్వుల దాణాలు పుంజుకు పెట్టేస్తే లేత ముంజుల ముద్దిస్తా
ఆ. వెన్నెల బాణాలు, నులివెచ్చని ప్రాణాలు జివ్వనలాగేస్తే, మామ జాతరకొచ్చేస్తా
అ. హే...ఒంపుసొంపు వాగువంకై వచ్చేస్తావా
ఆ. యహ్హా...కట్టూ బొట్టూ తేనెల పండూ గుచ్చేస్తావా ॥అలెలే॥
చ. ఆ. హే...యమాగుంది ఆ. ఈ ...జమాబందీ
అ. చింతల తోపుల్లో నీ చింతలు దోచేస్తా సంతల బేరాల్లో భీమా సిగ్గులు తూచేస్తా
ఆ. చిందుల కాలంలో నా అందెలు అందిస్తా సందడి సందెల్లో మామ చాటుగ సందిస్తా
అ. హే...రేపోమాపో లగ్గాలెట్టి లంగర్‌లేసేస్తా
ఆ. అహ....ఆటూపోటూ అడ్డేలేని ఒడ్డే చూస్తా ॥అలెలే॥

**శ్రీను** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిహరన్**

ప. ఏమని చెప్పను ప్రేమా ఎగిరే చిలకమ్మా అందని ఆకాశాలే నా తీరాలమ్మా
ఉదయాన సాయంకాలం హృదయాల సంధ్యారాగం
ఒక రాధ యమునాతీరం ఎదలో మురళీ గానం ॥ఏమని చెప్పను॥
చ. ఓఓఓ....వరసకు చెందిన కలలకు చందనమంటిన ఆశల్లో
నా మౌనభాషల్లో నీ కంటి బాసల్లో నీవు నాకు నేను నీకు లోకం
అంకితాలు చేసుకున్న శోకం ప్రేమే అనుకోనా ఏ కంటిపాప చూడలేని స్వప్నం
మనసులోన దాగివున్న గానం నీవేలే మైనా ఒకతోడుకోరే ప్రాణం ఎదనీడకేలే పయనం
హృదయాలు కోరే గమ్యం మదికే ప్రేమావేశం ॥ఏమని చెప్పను॥
చ. ఓఓఓ....విరహపుయాతన విడుదల కోరిన మనసుల జంటల్లో
శ్రీరస్తు గంటల్లో శృంగార పంటల్లో కౌగిలింత చేరుకున్న కాలం
కాలముంటుకోని యోగం మనదే అనుకోనా హే కాంచనాల కన్నె చిలక పలికే
కలవరింత కంటినీరు చిలికే సమయాలొచ్చేనా...
ఆరాధనకే నా గానం ఆ రాధనే నా ప్రాణం
నా గాథ ఇకమౌనం ఇది నా జీవనరాగం ॥ఏమని చెప్పను॥

**శ్రీను** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు**

ప. ఏకొమ్మకాకొమ్మ కొంగొత్త రాగం తీసిందిలే కోయిలా సుమగీతాల సన్నాయిలా
ఏ పువ్వుకాపువ్వు నీ పూజకోసం పూసిందిలే దివ్వెలా నీ పాదాలకే మువ్వలా
ఒకదేవతా భువి దిగివచ్చే ప్రియనేస్తం లాగా
ఎదగూటికి అతిథిగ వచ్చే అనుబంధం కాగా
మనసాయే మంత్రాలయం ఇది స్నేహాల దేవాలయం ॥ఏ కొమ్మకాకొమ్మ॥
చ. ఆకాశదేశాన దీపాలూ స్నేహాల చిరునవ్వులూ
నా నావ కోరేటి తీరాలూ స్వర్గాల పొలిమేరలూ
మమతల మధురిమలిక సరిగమలాయే గాలుల్లో గంధాలు పూలల్లో అందాలు
జతచేయి హస్తాక్షరి అభిమానాల అంత్యాక్షరి ॥ఏ కొమ్మకాకొమ్మ॥
చ. ఎన్నాళ్ళు ఈ మూగభావాలూ సెలయేటి తెరచాపలూ
నాలోని ఈ మౌనగీతాలూ నెమలమ్మ కనుపాపలూ
ఉలి తగిలిన శిలమనసున సొద మొదలాయే



ఈ సప్తవర్ణాల నా స్వప్న రాగాల పాటల్లో ప్రథమాక్షరి ఇది ప్రాణాల పంచాక్షరి... ॥ఏకొమ్మకా॥

**చూడాలనివుంది** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిహరన్**

ప. యమహా నగరి కలకత్తాపురి ॥2॥ నమహో హుగిలీ హౌరా వారధీ ॥యమహా॥
చిరుత్యాగరాజు నీ కృతినే పలికెను మది ॥3॥ ॥యమహా॥
చ. నేతాజి పుట్టినచోట గీతాంజలి పూసినచోట పాడనా తెలుగులో
ఆ హంస పాడిన పాటే ఆ నందుడు చూపినబాట సాగనా
పదగురు పరుగుతీసింది పట్నం బ్రతుకుతో వెయ్యి బంధం కడకుచేరాలి గమ్యం....కదలిపోరా
ఒకరితో ఒకరికి ముఖ పరిచియములు దొరకని క్షణములు బిజి బిజీ బ్రతుకుల
గజిబిజి ఉరుకుల పరుగులతో... ॥యమహా॥
చ. బెంగాలి కోకిలబాల తెలుగింట కోడలు పిల్ల మానిని సరోజినీ
రోజంతా సూర్యుడికింద రాత్రంతా రజనీగంధ సాగనీ...
పదగురు ప్రేమలే లేని లోకం దేవదామార్కు మైకం శరన్నవలాభిషేకం తెలుసుకోరా
కథలకు నెలవట కళలకు నగరపు కిటకిటలో... ॥యమహా॥
చ. వందేమాతరమే అన్న వంగా భూతలమే మిన్న జాతికే కీర్తిరా
మాతంగి కాళీ నిలయా చౌరంగీ రంగులదునియా నీదిరా
విని గురు సత్యజిత్‌రే సితార ఎస్.డి.బర్మన్ గిటారా
థెరిసాకి కుమారా కదలిరారా జనగణమనముల స్వరపద వనముల
హృదయపు లయలను శృతిపరచిన ప్రియ శుకపిక ముఖ సుఖ రవళులతో... ॥యమహా॥

**చూడాలని వుంది** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,చిత్ర**

ప. సింబలే సింబలే అంబరాలు అందెలే హాయిలే
బల్ బలే బల్ బలే చేతికందె మాకు వెండి మబ్బులే
వెన్నెలమ్మా వేటకొచ్చి ఏనుగమ్మా అంబారీలో
తేనెలమ్మా తేనుపొచ్చే మల్లె జాజి మందారంలో ॥సింబలే॥
చ. చందమామ తీసుకొచ్చి సుబ్బుబిళ్ళ మేనులిమ్మనీ
చంద్రవంక వాగుపొంగే స్నానమాడని నిన్నురమ్మనీ
పిల్లనెమలి సంబరం కో. సింబలె సింబలే
పింఛమెంత సంబరం కో. సింబలె సింబలే
పట్నమన్న పంజరం పట్టువీడె పావురం ఈగూటికొచ్చె కాపురం..హోయ్‌లాలో ॥సింబలే॥
చ. ఆకాశాలే నేలకొచ్చె మేడకన్న నీడ మేలని ఆనందాల వెల్లువొచ్చే లాలపోసె కంటిపాపకి
చూడ చూడ వింతలు కో. సింబలె సింబలె
చుక్కలేడి గంతులు కో. సింబలె సింబలె
ఆకుపచ్చ పొద్దులు మాకులేవు హద్దులు ఈ కొండకోన సీమలో హోయ్‌లాలో... ॥సింబలే॥

**చూడాలని వుంది** **సంగీతం : మణిశర్మ** **గానం : స్వర్ణలత,ఉదిత్‌నారాయణ**

ప. ఆ. రామాచిలకమ్మ ప్రేమా మొలకమ్మా రాధమ్మ
పాలే తెలుపన్నా నీళ్ళే నలుపన్నా గోపెమ్మా
ముక్కుమీద తీపి కోపాలా మూగకళ్ళ తేనె దీపాలా
గంగూలి సందులో గజ్జెలగోల బెంగాలిచిందులో మిర్చి మసాల
అరె వేడెక్కి వున్నది వెన్నెలబాల మేడెక్కి దిగదురా మేఘమాల ॥రామా చిలకమ్మ॥
చ. అ. గోపెమ్మో గువ్వాలేని గూడు కాకెమ్మో
ఆ. కృష్ణయ్యో పువ్వే నాది పూజే నీదయ్యో
అ. దొంగలించుకున్న సొత్తు గోవిందా
అ. ఉట్టికొట్టే వేళ రైకమ్మో చట్టీ దాచిపెట్టూ కోకమ్మా
ఆ. కృష్ణామురారీ వాయిస్తావో చలికోలాటమేదో ఆడిస్తావో ॥రామా చిలకమ్మ॥
చ. అ. ఓలమ్మో చోళీలోన షోకుగోలమ్మో ఆ. ఓయమ్మో తాళలేక ఈడు ఈలమ్మో
అ. వేణువంటే వెర్రిగాలి పాటేలే ఆ. అది వెన్నదోచుకున్న చిన్న ఆటేలే
అ. జట్టేకడితే జంట రావమ్మో పట్టువిడుపు ఉంటే మేలమ్మో
ఆ. ప్రేమాడే కృష్ణుడు కన్నుకొట్టాల పెళ్ళాడేకృష్ణుడు కాళ్ళు పట్టాలా.. ॥రామా చిలకమ్మ॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**చూడాలనివుంది** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,సుజాత**

ప. అ. అబ్బబ్బా ఇద్దూ అదిరేలా ముద్దు అమ్మమ్మా దిద్దు మధురాలా మరుముద్దు ఆ. ॥అబ్బబ్బా॥
ఆ. చలిపులి పంజా విసిరితే సలసల కాగే వయసులో గిల గిలలాడే సొగసుకే జో లాలీ ॥అబ్బబ్బా॥
చ. ఆ. వాటేసుకో వదలకు వలపుల వల విసిరి వాయించు నీ మురళిని వయసుగాలిపోసి
అ. దోచెయ్యనా దొరికితే దొరకని కోకసిరి రాసేయ్యనా పాటలే పైటచాటు చూసి
ఆ. ఎవరికి తెలియవు ఎద రస నసలు పరువాలాటకు పానుపు పిలిచాకా
అ. తనువు తాకిన తనివి తీరని వేళా ॥అబ్బబ్బా॥
చ. అ. జాబిల్లితో జత కలుజగడపు రగడలతో పొంకాలతో నిలునిలు పొగడ మాలలేసి
ఆ. ఆకాశమే కులుకులు తొడిమెడు నడుమిదిగో సూరీడునే పిలుపిలు చుక్కమంచు సోకి
అ. అలకల చిలకలు చెలి రుసరుసలు ఇక జాగెందుకు ఇరుకున పడిపోకా
ఆ. మనసు తీరినా వయసులారని వేళా ॥అబ్బబ్బా॥

**రావోయిచందమామ** **సంగీతం : మణిశర్మ** **గానం : బాలు,చిత్ర**

ప. అ. స్వప్నవేణువేదో సంగీతమాలపించే ఆ. సుప్రభాతవేళ శుభమస్తు గాలివీచె
అ. జోడైన రెండుగుండెల ఏకతాళమో ఆ. జోరైన యవ్వనాల ప్రేమగీతమో
అ. లేలేతా పూలభాషలు ఆ. కాలేవు చేతిరాతలు ॥స్వప్నవేణు॥
చ. అ. నీవే ప్రాణం నీవే సర్వం నీకై చేశా వెన్నెల జాగారం
ఆ. కోటిచుక్కలు అష్టదిక్కులు నిన్ను చూచువేళ
అ. నిండు ఆశలే రెండు కన్నులై చూస్తేనే రాలా...
ఆ. కాలాలే ఆగిపోయినా... అ. గానాలే మూగబోయినా ॥స్వప్నవేణు॥
చ. ఆ. నాలో మోహం రేగే దాహం దాచేదెపుడూ పిలిచే కన్నుల్లో
అ. ఓడే పందెం గెలిచే బంధం రెండూ ఒకటై కలిసే జంటల్లో
ఆ. మనిషి నీడగా మనసుతోడుగా మలుచుకున్న బంధం
అ. పెనుతుఫానులే ఎదురు వచ్చినా చేరాలీ తీరం
ఆ. వారెవా ప్రేమపావురం ఆ. వాలేది ప్రణయ గోపురం ॥స్వప్నవేణు॥

**అన్నయ్య** **సంగీతం : మణిశర్మ** **గానం : హరిహరన్,హరిణి**

ప. అ. హిమసీమల్లో హల్లో యమగా ఉంది ఒళ్ళో ఆ.మునిమాపుల్లోయల్లో మురిపాల లోయల్లో
అ. చలిచలిగా తొలితొలిగా ఈడే ధారపోసా ఆ.చలిమిడిగా కలివిడిగా అందాలారబోసా
అ. అలకలూరి రామచిలక పలుకగనే... ॥హిమసీమల్లో॥
చ. అ. సోసో సో సోయగమా ప్రియశోభనమా సుఖవీణ మీటెదమా
ఆ. వావా అంటే వందనమా అభివందనమా వయసంతా నందనమా
అ. మొహమాటమైన నవ మోహనం ఆ. చెలగాటమైన తొలిసంగమం
అ. మది రగిలే హిమ మహిమ ఓ....ఓ... ఆ. అది అడిగే మగతనమా నీవే కావా...
అ. పడుచు పంచదార చిలక పలుకగనే ॥హిమసీమల్లో॥
చ. ఆ. మా మా అంటే మాధవుడే జతమానవుడే తననీడ ఎండపడి
అ. సా సా అంటే సావిరహే తరుశాఖలనే నడిఝూము జాతరలే...
ఆ. వాటేసుకుంటే వాత్సాయనం అ.పరువాల గుళ్ళో పారాయణం
ఆ. రవికనని రచన సుమా ఓ..ఓ... అ. సొగసులకే సుమశరమా నీ ప్రేమా
ఆ. పెదవి ప్రేమలేఖ లిపిని చదవకనే... ॥హిమసీమల్లో॥

**వరుడు** **సంగీతం : మణిశర్మ**

**గానం : కల్పన, రీటా, సైంధవి,జనని**

ప. బహుశా ఓ చంచలా – ఎగిరే రాయంచలా తగిలే లేమంచులా చూపులో చూపుగా
అయినా కావచ్చులే ఒకటై పోవచ్చులే ఇలపై ఆకాశమే ఇకపై వాలొచ్చులే



ఏ దూరమైనా చేరువై ॥బహుశా॥
చ. కనుపాపల్లో నిదురించి కలదాటింది తొలిప్రేమ
తొలి చూపుల్లో చిగురించీ మనసిమ్మందీ మన ప్రేమ
కలగన్నాను కవినైనాను నిను చూసి నిను చూశాకే నిజమైనాను తెరతీసి
బహుశా ఈ ఆమనీ పిలిచిందా రమ్మనీ ఒకటైతే కమ్మనీ పల్లవే పాటగా
నాదిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి
తోందిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి ॥నాదిరి॥3॥
నాదిరి తోందిరి నాదిరి తోందిరి నాదిరిదీమ్ ॥3॥ తనదీరినా...
చ. అలలై రేగే అనురాగం – అడిగిందేమో ఒడిచాటు
ఎపుడో ఏదో అనుబంధం తెలిసిందేమో ఒక మాటు
మధుమాసాలే మన కోసాలై ఇటు రానీ మన ప్రాణాలే శతమానాలై జతకానీ
తొలిగా చూశానులే చెలిగా మారానులే
కలలే కన్నానులే కలిసే ఉన్నానులే నా నీవులోనే నేనుగా... ॥బహుశా॥

**బొంబాయి** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **గానం : చిత్ర & కోరస్**

ప. కన్నానులే కలయికలు ఏనాడు ఆగవులే నీ కళ్ళలో పలికినవి నాకంటి బాసలివే
అందాల వయసేదో తెలితామరై విరబూసె వలపేదో నాలో
నీ పేరు నాపేరు తెలుసా మరీ హృదయాల కథ మారె నీలో
వలపందుకే కలిసేనులే ఒడిచేరే వయసెన్నడో ॥కన్నానులే॥
చ. ఉరికే కసి వయసుకు శాంతం, శాంతం, తగిలితె తడబడె అందం
జారే జలతారు పరదా కొంచెం కొంచెం ప్రియమగు ప్రాయాలకోసం
అందం తొలికెరటం చిత్తం తొణికిసలై నీటిమెరుపాయె
చిత్తం చిరుదీపం రెప రెప రూపం తుళ్ళిపడసాగె
పసి చినుకే ఇగురు సుమా భూమి మరిగి దావాగ్ని పుడితే
వెలిగె నా గుండెలో నీలిమంట ॥కన్నానులే॥
చ. శృతి మించేటి పరువపు వేగం వేగం ఉయ్యాల లూగింది నీలో
తొలిపొంగుల్లొ దాగిన తాపం తాపం సయ్యాటలాడింది నాలో ఎంతమైమరపో
ఇన్ని ఊహల్లో తెల్లారే రేయిల్లో ఎడబాటనుకో ఎర్రమల్లెల్లో తేనీరు కన్నీరే
ఇది నిజమాకల నిజమా గిల్లుకున్న జన్మనడిగా నీ నమాజుల్లో ఓనమాలు మరిచా ॥కన్నానులే॥

**బొంబాయి** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **గానం : హరిహరన్,చిత్ర**

ప. అ. ఉరికే చిలకా వేచివుంటాను కడవరకు కురిసే చినుకా ఎల్లువైనావే ఎదవరకు
చెలివై సఖివై రెండు హృదయాల కథలువిను కాటుకా కళ్ళతో కాటువేశవు నన్నెపుడో
కాలం చెల్లితే ఇంత మన్నేసిపో ఇపుడూ ॥ఉరికే॥
చ. ఆ. నీ రాకకోసం తొలిప్రాణమై దాచింది నా వలపే
మనసుంటే మగువ ఏ జాము రాక చితిమంటలే రేపే
నాకడ ప్రాణం పోనికు మూసిపోదు అదికాదు నా వేదనా
విధి విపరీతం నీమీద అపవాదు వేస్తే ఎదకుంగిపోయేనులే
మొదలో తుదలో వదిలేశాను నీకే ప్రియా...
ఆ. ఉరికే చిలకే వచ్చి వాలింది కలత విడి చెలిలా సఖిలా తానుచేరింది గతమువిడి
కలకి ఇలకి ఊయలూగింది కంటపడి
అ. కాటుకా కళ్ళతో కాటువేశావు నన్నెపుడో కాలం చెల్లితే ఇంత మన్నేసిపో ఇపుడు ॥ఉరికే॥
చ. ఆ. తొలిప్రాణమైనా ఒకనాటి ప్రేమా మాసేదికాదు సుమా
ఒక కంటిగీతం జలపాతమయితే మరుకన్ను నవ్వదమ్మా
నా పరువాల పరదాలు తొలగించివస్తే కన్నీటి ముడుపాయనే
నే పురివిప్పి పరుగెత్తి గాలల్లె వచ్చా నీ వేణుగానానికే అరెరె అరేరే నేడు కన్నీటతేనె కలిసే॥ఉరికే॥
ఆ. మోహమో మైకమో రెండు మనసుల్లో విరిసినది
పాశమో బంధమో ఉన్న దూరాలు చెరిపినది ॥ఉరికే॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**మెరుపుకలలు** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్**

**గానం : మలేసియా వాసుదేవన్, సుజాత & కోరస్**

ప. ఆ. ఓ వానపడితే ఆ కొండకోనహాయి పూలొచ్చి పలికే సంపంగి భావాలోయి ॥ఓవాన॥
కోయిలకే కుహు కుహు ఎదహోరే కాంభోజి సంగీతమంటేనే హాయిహాయి
నదిలోనూ లహరిలాలి పసిమువ్వల్లో సన్నాయి గీతాలు వింటుంటేనే పుట్టేహాయి
జగమంతా సాగే గీతాలే పడుచు ఖవాలి సాగింది నాలో ససరిగమ పదనిసరి ॥ఓవాన॥
చ. రాతి రొచ్చిందోయ్ రాగాలే తెచ్చిందోయ్
టిక్ టిక్ అంటాది గోడల్లో దూరపయనంలో రైలు పరుగుల్లో
చుక్ చుక్ చుక్ గీతాలే చాలు సంగీతకాయే సంగీతిక ॥2॥
మధుర సంగీత సుధ పాపలే తానేపెంచి పాడే తల్లి లాలేహాయి మమతరాగాలుకదా
కో. హిల్ కోరే హిల్ కోరే ॥2॥ మంగ్‌లారే మంగ్‌లారే
చోరి చోరి భయ్యా ॥2॥
హిల్ కోరే హిల్ కోరే ॥2॥ జంగ్‌లారే జంగ్‌లారే
భుంలాగే భయ్యా ॥ఓవాన॥
చ. నీలాల మడుగుల్లో అల్లార్చే రెక్కల్లో ఫట్ ఫట్ సంగీతాలేవేమో
గోవుల్ల చిందులలో కొలువున్న మాలచ్చి ఎట్టా పాడిందో ఏమో
సంగీతికాయే సంగీతిక ॥2॥ జీవన సంగీత సుధ
వర్షించే వాన జల్లు వర్ణాలన్నీ గానాలేలే ధరణి చిటికేసేను కో. హిల్ కోరే హిల్ కోరే॥ఓవాన॥

**మెరుపుకలలు** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్ గానం : హరిహరన్,సాధనా**

MOHANPUBLICATIONS.COM

ప. అ. వెన్నెలవే వెన్నెలవే మిన్నే దాటి వస్తావా విరహాన జోడి నీవే హాయ్.. ॥వెన్నెలవే॥
నీకు భూలోకుల కన్ను సోకేముందే పొద్దు తెల్లారేలోగా పంపిస్తా ॥వెన్నెలవే॥
చ. అ. ఇది సరసాల తొలిపరువాల జతసాయంతో సయ్యన్న మందారం ॥ఇది॥2॥
చెలి అందాల చెవి ముద్దాడే చిరుమొగ్గల్లో సిగ్గేసే పున్నాగం...
అ. పిల్లా పిల్లా భూలోకం దాదాపు కన్నుమూయువేళ పాడేను కుసుమాలు బొజ్జాకంటి మీనా
ఏ పూలల్లో తడి అందాలో అందాలే ఈ వేళ.... ॥వెన్నెలవే॥
చ. అ. ఎత్తయిన గగనంలో నిలిపేవారెవరంట కౌగిట్లో చిక్కుపడే గాలికి అడ్డెవరంట
ఆ. ఇది గిల్లి గిల్లి వసంతమే ఆడించెయ్ హృదయంలో వెన్నెలలో రగిలించే వారెవరు
అ. పిల్లా పిల్లా పూదోట నిదురోమని పూలే వరించువేళ పూతీగ కలల్లోపల తేనెగ్రహించువేళ
అ. ఆ. వయసే రసాల విందయితే ప్రేమల్లే ప్రేమించు ॥వెన్నెలవే॥

**సఖి** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్**

**గానం : శ్రీనివాస్,సాదనాసర్గమ్**

ప. అ. నిన్న ముని మాపుల్లో నిద్దరోవు నీ ఒళ్ళో గాలల్లే తేలిపోతానో..ఇలాడోలలూగేనో
ఆనంద అర్ధరాత్రి అందాల గుర్తుల్లో నిన్ను వలపించా, మనసు చెదిరి విలపించా
కురుల నొక్కుల్లో – నలుపే చుక్కల్లో గర్వమణిచెనులే నా గర్వమణిచెనులే !
ప. అ. స్నేహితుడా స్నేహితుడా రహస్య స్నేహితుడా
చిన్న చిన్న నా కోరికలే అల్లుకున్న స్నేహితుడా
ఇదే సకలం సర్వం ఇదే వలపు గెలుపు
శ్వాస తుది వరకు వెలిగే వేదం వాంఛలన్ని వరమైన ప్రాణబంధం ॥స్నేహితుడా॥
చ. ఆ. చిన్న చిన్న హద్దు మీర వచ్చునోయ్ ఈ జీవితాన పూలపుంత వెయ్యవోయ్
మనసే మధువోయ్ పువ్వుకోసే భక్తుడల్లే మెత్తగా నేను నిద్రపోతే లేతగోళ్ళు గిల్లవోయ్
సందెల్లో తోడు వోయ్ ఐదువేళ్ళు తెరచి ఆవువెనత్న పూసి, సేవలు సేయవలెరా
ఇద్దరమొకటై కన్నీరైతే తుడిచే వేలందం ॥స్నేహితుడా॥
చ. అ. శాంతించాలి పగలింటి పనికే, నీ సొంతానికి తెచ్చేదింక పడకే వాలేపొద్దు వలపే
ఉల్లం చొక్కా ఆరబోసే వయసే, నీటి చెమ్మ చెక్కలైనా నాకు వరసే
ఉప్పుమూట అమ్మైనా ఉన్నట్టుండిప్పేస్తా ఎత్తేసి విసిరేస్తా కొంగుల్లో నిన్నే దాచేస్తా
వాలకపొద్దు విడుదల చేసి వరమొకటడిగేస్తా! ॥స్నేహితుడా॥



**సఖి** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్**

**గానం : హరిని,కళ్యాణి,మహాలక్ష్మి అయ్యర్**

ప. అలై పొంగెరా కన్నా మానసమలై పొంగెరా
నీ ఆనంద మోహన వేణుగానమున ఆలాపనే కన్నా
నీ నవరసమోహన వేణుగానమది అలైపొంగెరా కన్నా...
చ. నిలబడి వింటూనే చిత్తరువైనాను ॥2॥
కాలమాగెనదిరాదురా ప్రాయమున యమున మురళీధర యవ్వన ॥అలైపొంగెరా॥
చ. కనుల వెన్నెల పట్టపగల్ పాల్ చిలుకగా కలువరేకుల మంచుముత్యాలు వెలిగే
కన్నెమోమున కనుబొమ్మలటు పొంగె కావేరీ వేణుగానం కానడ పలికే ॥2
కన్నెవయసు కళలొలికే వేళలో ఒరిగెలే
చ. అనంత మహీజ వసంత పదాల సరాద వరాల స్వరానివా
నిశాంత మహీజ శకుంత మనంత మెడారి వనాన వర్షించగా
ఒక సుగంధవనాల సుఖాల క్షణాల వరించి కౌగిళ్ళు విధించవా ॥2॥
కడలికి అలలకు కథకళి కళలిడు శశికిరణమువలె చలించవా
చిగురు సొగసులను తరిరుటాకులకు రవికిరణాలే రచించవా
కవిత మదిని రగిలె ఆవేదనా ఇతర భామలకు2ని వేదనా ॥2
ఇది తగునా ఎద తగవో ఇది ధర్మం ఔనా ॥2
కసరి ఊదువేణువున వలపులే చిలుకు మధురగానమిది గేయము పలుకగ ॥అలైపొంగెరా॥

**గ్యాంగ్‌మాస్టర్** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్ గానం : మనో,చిత్ర & కోరస్**

ప. కో. హెయ్య హెయ్య హెయ్య
అ. నగుమోము నగ్మానగిషీల మహిమ నడుమేది చెపుమా జాజితొడిమా అందమా
ఆ. రతిలోక రాజా రసతోట రోజా తళుకంత తాజా నీకు పూజాపుష్పమే
కో. చోళీ చోర సోకు నీదిలేర చిగురాకు చీర నీకు ఉన్నదేరా ॥నగుమోము॥
చ. అ. మువ్వలో నవ్వులు రవ్వలో గవ్వలు ముస్కురాలు జల్లమంట
ఆ. వెల్లువై ఏటిలో వెన్నెలై చాటుగా పుష్కరాలు చేసుకుంటా
అ. భామరో నాకు పూబంతులేనాయకి ఆ. సుందరా వచ్చిపో చుట్టమై రేయికి
అ. చక్కెరో అన్న నా కొక్కొరో కోడికి ఆ. చెక్కిలే యివ్వనా చక్కగా చేతికి ॥చోళీ॥
చ. కో. హెయ్య హెయ్య హెయ్య
ఆ. సిగ్గులో చింతలు గళ్ళు చీరగంతలో శిస్తు నీకు కట్టుకుంట
అ. జంకులు గొంకులు సంకురాత్రి ఎంకులు కౌలుకిచ్చి చూడమంట
ఆ. ముద్దులో వుందిరో ముంతలో మీగడ అ. కస్సుమంటున్నదే కన్నెపూపావడ
ఆ. గుప్పుమంటున్నది కొప్పులో మల్లిక అ. ఎప్పుడంటున్నది గుండెలో కోరిక
॥చళీ॥ నగుమోము॥

**గ్యాంగ్ మాస్టర్** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **గానం : బాలు,చిత్ర**

ప. ఆ. మిసమిసలాడే మిస్సందం మిస్సుకాకోయ్ సాయంత్రం
అ. గుసగుసలాడే గువ్వందం గుచ్చుకున్నా ఆనందం
ఆ. కన్నుల కవ్విస్తుంటే కాటుకై పోతావా అ. పూటకో పువ్విచ్చేనా తోటకే వస్తావా
ఆ. నడుములో చోటిస్తుంటే చీకటై వస్తావా ఆ. చిక్కుల్లో పడ్డానయ్యో చీపో అన్నావలపే ॥మిస॥
చ. ఆ. పూలసరి తనువిస్తా పూటకొక వలపై మోజుపడు వయస్సుల్లో రోజుకొక సొగసిస్తా
అ. నీ పెదవి ఊపిరికిలా మంచుతడి అంటిస్తా కానడల పోకడలతో నడుముకొక ఊపిస్తా
ఆ. ఆ...ఉయ్యాలలూగిస్తా సయ్యాటలాడిస్తా అ. ఉల్లాస వీణల్లోనే నీతీగ మీటేస్తా॥మిసమిస॥
చ. అ. చెక్కిలికి నునుపిస్తా చెమ్మలను మొలిపిస్తా చిక్కుపడు సొగసుల్లో పీటముడి విడిపిస్తా
ఆ. నీ బిరుసు కౌగిలికిలా నా వయసు వరమిస్తా నా వలపు వాకిట ప్రితయా నీకెదురు నేవస్తా
అ. ఆ... మురిపాల ముగ్గేస్తా పరువాల పక్కేస్తా
ఆ. కౌగిళ్ళు కాటేస్తుంటే నా కళ్ళు మూసేస్తా ॥మిస మిస॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**గ్యాంగ్‌మాస్టర్** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్ గానం : మనో,సుజాత & కోరస్**

ప. ఆ. బద్దరగిరి సీతమ్మకు గోదావరి లాల సిరి అంటినవేళ హరిచందన మేల
ముద్దులగుడి రామయ్యకు మా జానకి జోల కరిమబ్బుల తబ్బిబ్బులలో
అమ్మళ్ళు పైటలేయగా గుమ్మళ్ళు పూలు పూయగా నీరందిన కంట
గోరింకల యింట శ్రీరస్తుల చిరునవ్వంట ॥బద్దరగిరి॥
చ. ఆ. కోలంకి రేవుల్లో సారంగి మెట్టింది కోలాట గోదావరి
మాను ఆకాశ గంగమ్మ హస్తాల పడింది మా వాణి చేలోవరి
పున్నాగలా సన్నాయిలా వీచేహాయి ఆషాడపు మేషాలలో వీణియే తీసి
అ. దిక్కుల్లో వానమ్మ తీర్థాలు ఆడే సందెల్లో సూరీడు తాంబూలమిచ్చే
ఆ. మా లక్ష్మి పుట్టింది మా ఊరు మెచ్చింది మెట్టింటి మాణిక్యమై ॥బద్దరగిరి॥
చ. ఆ. నవ్వింది నా ఈడు మువ్వల్లే ఏనాడో నావాడు వస్తాడని
కన్నెపూదోటకే మాలి నా పాటలే విని సయ్యాట కొస్తాడనీ
రే రాణిలా పారాణిగా మెరిసేవేళ కార్తీకపు వెన్నెల్లలో నిదరేలేచి
అ. ఊహల్లో ఊగింది ఉయ్యాల పాప కన్నాది కలలెన్నో నా కంటి పాప
ఆ. సీతమ్మ పుట్టింటి సిరులెన్నో తెచ్చింది మెట్టింటి మందారమై ॥బద్దరగిరి॥

**ఇద్దరు** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్ గానం : ఉన్నిక్రిష్టన్,జయశ్రీ**

ప. అ. శశివదనే శశివదనే స్వర నీలాంబరి నీవా సందెల వన్నెల వైఖరితో నీమది తెలుపగ రావా
అచ్చొచ్చేటి వెన్నెలలో మెచ్చుందాలు నవ్వగనే గుచ్చెత్తేటి కులుకు సిరి నీదా... ॥అచ్చొచ్చేటి॥
ఆ. నవ మదనా నవ మదనా కలపకు కన్నుల మాట
శేతాశ్వమ్ములత వాహనుడా విడువకు మురిసినబాట
అచ్చొచ్చేటి వెన్నెలలో మెచ్చుందాలు నవ్వగనే గిచ్చేమోజు మోహనమే నీదా.... ॥అచ్చొచ్చేటి॥
చ. అ. మనదమోహిని చూపులోనా మాండురాగమేలా ॥2
ఆ. పడుచువానిని కన్న వీక్షణ పంచదార కాగా
ఆ. కల యిలా మేఘమాసం క్షణానికో తోడిరాగం ॥2
ఆ. చందనం కలిసిన ఊపిరిలో కరిగేవే కల పసిడియిల్లే... ॥శశివదనే॥
చ. ఆ. నెయ్యం వియ్యం ఏదేమైనా తనువు నిలవదేలా ॥2
అ. నేను నీవు ఎవ్వరికెవరం వలపు చిలికెనేలా
ఆ. ఒకే ఒక చైత్రవీణ పురేవిడిపూతలాయే
అ. అమృతం కురిసిన రాతిరిలోజాబిలి హృదయం జతచేరే ॥నవ మదనా॥

**అమృత** **సంగీతం : ఎ.ఆర్.రెహమాన్ గానం : బాలు,చిత్ర**

ప. అ. ఏదేవి వరము నీవో చిరు నీడలేల కనులా ॥2॥
ఆయువడిగినది నీ నీడే ఆ. ఆయువడిగినది నీ నీడే
గగనం ముగియు నీ దిశ నీవేలే గాలికెరటమై సోకినావే... ॥ ఏదేవి వరము ॥
కో. ఎండ చక్కిల్ గిల్ గిల్......కళ్ళు జిల్ జిల్ జిల్
చెక్కిళ్ళ ముద్దుపెడితే.. చిన్నారి ముద్దుపెడితే
చ. ఎదకుసొంతములే ఎదురు మాటవులే కలికి వెన్నెలవే కడుపు కోతవులే ॥2
స్వాతివానని చిన్నపిడుగుని ప్రాణమైనది పిదపకానిది ॥2
మరణ జనన వలయం నీవేలే ॥ఏ దేవి వరము ॥
కో. ఎండ చక్కిల్ గిల్ గిల్...కళ్ళు జిల్ జిల్ జిల్ జిల్
చెక్కిళ్ల ముద్దుపెడితే..చిన్నారి ముద్దుపెడితే
చ. సిరుల దీపం నీవే కరువురూం నీవే సరసకావ్యం నీవే తగనివాక్యం నీవే
ఇంటి వెలుగని కంటినీరని ॥2॥ సొగసు చుక్కవు తెగిన రెక్కవో ॥2
నేనెత్తి పెంచినా శోకంరా... ॥ఏ దేవి వరము॥

**విలన్** **సంగీతం : ఎ.ఆర.రెహమాన్ గానం : కార్తీక్**

ప. ఈ భూమిలోన ఎప్పుడంట నీ పుట్టక నా బుద్ధిలోన నువ్వు చిచ్చు పెట్టాక
ఈ నల్లమల అడవి ఎంత పెద్దదైనా ఈ అగ్గిపుల్ల తానెం చిన్నదైనా ॥ఈ నల్లమల॥



ఈ చిన్న అగ్గిపుల్ల భగ్గుమంటె ఇంకా ఈ నల్లమల అడవికాలి బూడిదవ్వదా
ఉసురే పోయెనే ఉసురే పోయెనే కదిలే పెదవలు చూడగనే ఓ ప్రేమకు తపించి వేడుతువున్నా
మనసును ఇవ్వవే మగనాలా అందని తీరాన నీవున్నా హత్తుకుపోవే దరిచేరి
అగ్గిపండునువ్వని తెలిసి అడుగుతు ఉన్నా ఉడుకు రుచి
ఒంటికి మనసుకు ఆమడదూరం కలిపెదెట్టా తెలియదుగా
మనసు చెప్పే మంచి సలహా మాయ శరీరం వినదు కదా
తపనే తొలిచే నా పరువము బరువు కదా చిలిపి చిలకే మరి ననుగని కులికే కదా
ఈ మన్మథతాపం తీరునా ఈ పూనకాల కోడిపెట్ట తీర్చునా
ఈ మాయదారి పిచ్చి తీర్చి మన్నించెనా చంద్రుడు సూర్యుడుచుట్టి ఒక్కచోట చేరిపోయే
సత్యం అసత్యము నేడు చీకటింటి నీడలాయే ॥ఉసురే॥
ఇది కొత్తకాదు పాతపడ్డ జగతికి తను కాచుకోదు కళ్ళులేని కట్టబిడి
మనం చట్టమంటూ గీసుకున్న గిరి ఇది దాని బొక్కలెన్నో లెక్కపెట్టి చూడు మరి
మబ్బులు విడిచిన సూర్యుని చూసి మొగ్గలు విచ్చును తామర
దూరం భారం చూడనిదొకటే నీకు పుట్టిన ప్రేమరా
పాపం పుణ్యం అన్న తేడా తెలియదులే పామయినా ఇక వెనుకడుగుండదులే
చితి మంటలు రేగిన వేళలో నా కన్నుల చల్లని నీ రూపే
నే మట్టి కలిసిన మదిలోనీవే ॥చంద్రుడు॥ ॥ఉసురే॥

**ఎగిరేపావురమా** **సంగీతం : ఎస్.వి.కృష్ణారెడ్డి గానం : సునీత**

ప. మాఘమాసం ఎప్పుడొస్తుందో మౌనరాగాలెన్నినాళ్ళో
మంచుమబ్బు కమ్ముకొస్తుందో మత్తు మత్తు ఎన్నియల్లో
ఎవరంటే ఎట్టమ్మా వివరాలే గుట్టమ్మా చికుబుకు చికు చిన్నోడోయమ్మా ॥మాఘమాసం॥
చ, తీపిచెమ్మల తేనె చెక్కిలి కొసరాడే నావోడు ముక్కుపచ్చలు ఆరలేదని ముసిరాడే నాతోడు
నా...కౌగిలింతల కానుకేదని అడిగాడే ఆనాడు లేత లేతగా సొంతమైనవి దోచాడే ఈనాడు
ఓయమ్మా...హాయమ్మా వలపులే తొలిరేయమ్మా వాటేస్తే చినవాడు నా సిగ్గుదోచేస్తే ॥మాఘ॥
చ. తేనె మురళికి తీపి గుసగుస విసిరాడె పిలగాడు
రాతిమనసున ప్రేమ అలికిడి చిలికాడే చినవోడు
నా...కంటిపాపకు కొంటె కలలను అలికాడె అతగాడు
ఒంటి బతుకున జంట సరిగమ పలికించేదేనాడో
ఓయమ్మో...ఒళ్లంతా మనసులే ఈ తుళ్ళింత తెలుసులే పెళ్ళాడే శుభలగ్నమేనాడో... ॥మాఘ॥

**ఎగిరేపావురమా** **సంగీతం : ఎస్.వి.కృష్ణారెడ్డి గానం : బాలు**

ప. బ్రహ్మలు గురుబ్రహ్మలు గానమృత రసవిదులు కోవిదులు
శృతిలయ సంగమ సుఖ జతిలో స్వరపదయోగజ సమగతిలో
ముఖరిత మానస మునివరులు భువిలో వెలసిన సురవరులు ॥బ్రహ్మలు॥
చ. వేదమూర్తులై నాదయోగ సాధకులై వరమొకటే కోరుకున్న ఆ స్వరధనులెవరో
ఆ స్వరధను లెవరో తెలిసి తలచి నా ఉపాధికై రాగభావ తాలనలో
గతి విడిచి పాడుకున్న అభినవగతినై వలచి మలచీ తీసానులే కొత్తరాగమే ఆ...
వేసానులే ఆదితాలమే పదమునాకు మనుగడకాగా
లయలు జతులు ప్రియలు ప్రియముకాగా జగతినెరిగి సుగమ గతులనడిగె ॥బ్రహ్మలు॥
చ. త్యాగ బ్రహ్మము తాళ్ళపాక అన్నమయ్యా జపియించే భక్తి భావన సురభిళ కృతులే
తలచి తలచినూతనత్వమె కోరుకున్న అభిరుచులే
గమనించి నవ్యరీతిలో గమకపులయతో కలసి మెలిసి
సాగేనులే బాటసారిగా ఆ...సంగీతమే జీవనాడిగా
తెలుగుపాట జగతికి చాట - చిలిపి వలపు కలిపి పదము పాడ
మనసు నిలిపి మధుర జతుల తేలే ॥బ్రహ్మలు॥

**మనసులో మాట** **సంగీతం : ఎస్.వి.కృష్ణారెడ్డిగానం : చిత్ర,ఉన్నికృష్ణన్,కోరస్**

ప. కో. చుక్కల చేర నెలవంకొచ్చే చిలకను చేర గోరింకొచ్చే
ఏం కావాలో ఇంకేం చెయ్యాలో నింగికి నేల నిచ్చేన వేసే ఊరుకు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



యేరే వంతెన వేసే ఏం చెయ్యాలో ఇంకేం చెయ్యాలో
చ. ఆ. హోయ్ హోయ్ హోయ్ హాయ్ గాలి ఈలవేసి హమ్మ
హోయ్ హోయ్ హోయ్ హోయ్ పైట పాట పాడే
హోయ్ హోయ్ హోయ్ హోయ్ పాలపిట్ట కూసే
హల్లో హోయ్ హోయ్ హోయ్ హోయ్ కళ్ళుకాయకాసే
నా ఈడు విరిసింది నాకే సవాలు ఊహల్లో జరిగాయిలే
ఉత్సవాలు తాంబూలాల పొద్దుల్లో నేనే కనిపిస్తాను
కన్నె చేనుకు చుక్క కొట్టాలయ్య సాయంత్రాలలో... ॥హాయ్॥
చ. అ. అనురాగ దిశనే చూసి అనుకోని అతిథొచ్చాడోయమ్మా
పరువాల ముంగిట్లోనా పరదాలు తొలిగించాడోయమ్మా
కన్నే నేనై వుంటే కాటుక తానైపోయె వెన్నెలవరకే వుంటే వేకువ తానై వచ్చే...
అ. కలలోని అందమిది కంటపబడిన పులకింతమ్మ పూసినవేళ
సుఖవసంతాల చిరునవ్వే సఖి సరాగాల సిరిమువ్వై
తొలిపదారేళ్ళు అష్టపదులైన వేళ... ॥హోయ్॥
చ. ఆ. మెరుపుల్లో మేనరికాలు చూపుల్లో చుట్టరికాలైపోయె
మురిపాల ముద్దరికాలు ఇరుకుల్లో ఇల్లరికాలైపోయే
కన్ను తెరిస్తే వాడే నన్ను విరిస్తే వాడే
పువ్వుకు తుమ్మెద వాడే పరువానికి పయ్యెద వాడే
అ. ఎదురైన జాణ ఎదలోని వీణ కదిలించేటి కళ్యాణిలోనా
వినిపించెనేదో తొలికేక ఎదలోతుల్లోంచి చెలిదాకా
చెలివయ్యారాలు జీవనదులైన వేళ... ॥హోయ్॥

**మనసులో మాట సంగీతం : ఎస్.వి.కృష్ణారెడ్డి గానం : ఉదిత్‌నారాయణ & కోరస్**

ప. ఈశ్వరా ! నింగినేల హాండ్‌షేక్ చేసిన ఘనతే నీదిరా
ఈశ్వరా ! సూర్యచంద్రులనొక్కటి చేసిన కథయే నీదిరా
తూర్పు పడమర ఫ్రెండ్‌షిప్ చేసిన ఘటనే నీదిరా
వన్ ఇన్‌టు ప్రాణేశ్వరా వన్ ప్లస్ వన్ జీవేశ్వరా
ఆల్ ద బెస్ట్ ఆత్మేశ్వరా ఆ మాటే ఆశీస్సురా మండుటెండలు మల్లెలుచేసిన ఈశ్వరా!
ముళ్ళు మెత్తని పూలుగ మార్చిన ఈశ్వరా! జాన్‌దో సహోదరా జగడాలులేవురా ॥ఈశ్వరా॥
చ. కూచిపూడి నడగొచ్చులే ఒసిబిస హాలివుడ్‌లో తీయొచ్చులే లవకుశ
మెడోనాకు నేర్పొచ్చులే పదనిస కొండకేసి లాగొచ్చులే పురికొస
కోకిలపాటల్లో స్నేహమే కొమ్మకు సన్నాయి కంటికి రెప్పల్లే కాచిన స్నేహంమనదోయి॥జాన్‌దే॥
చ. పార్లమెంటు నడగొచ్చులే పెళ్ళికి తాజ్‌మహల్ నడగొచ్చులే విడిదికి
జాక్సనొస్తే అడగొచ్చులే జావళీ బాలమురళినడగొచ్చులే రాప్‌నీ
కురిసిన మబ్బుల్లో స్నేహమే రంగుల హరివిల్లు
మురిసిన నవ్వుల్లో స్నేహమే మల్లెలు వెదజల్లు ॥జాన్ దే॥

**మనసులోమాటసం గీతం : ఎస్.వి.కృష్ణారెడ్డి గానం : బాలు,ఉదిత్‌నారాయణ్**

ప. ప్రేమించు ఒకసారి మిత్రమా ప్రేమంటే చట్నీ చేసే పాత్రమా
చెప్పేలోగానే నీకు ఆత్రమా–అది హిడింబిరా భీమా
చాలించు ఇంక హంగామా – యమ దగాలదీ ప్రేమ కొట్టేస్తా ప్రేమనే ఖైమా...
చ. అయ్యో ప్రేమిస్తే ఎద ముక్కలుగా ఎపుడూ కలవని దిక్కులురా
పార్వతిమార్కు ప్రేమలకే దేవద నెత్తురు కక్కెనురా
తాజ్‌మహల్‌గా వెలిసింది, తారల సాక్షిగ ఈ ప్రేమ
మహాబోరులేరా లైఫ్‌లో లవ్ చెయ్యకుంటే మహాబోధివృక్షం క్రింద చేరతావ్ నువ్వంతే
ప్రేమా జిందాబాద్ అరె చెయ్‌రా టమాట బాత్ ॥ప్రేమించు॥
చ. ప్రేమకు నమాజు చెయ్యకురా సమాధిమాత్రం తప్పదురా
లైలామజ్ను ఎవ్వరురా ? ఎడారిప్రేమలో పువ్వులురా
బ్రహ్మను కన్నది ఈ ప్రేమ – బ్రహ్మముడేసే ఈ ప్రేమ



ఊగనేల ఊహల వెంట ఉమర్‌ఖయ్యామా మామ
రెండు జీవితాల భీమా – పోను పోను ఈ ప్రేమా
ఛోడో ప్యార్‌కి బాత్ – ఆవో మేరీ సాత్... ॥ప్రేమించు॥

**స్నేహంకోసం సంగీతం : ఎస్.ఏ.రాజ్‌కుమార్ గానం : బాలు**

ప. ఆ. కైకలూరి కన్నెపిల్ల కోరుకుంటే రానా మల్లా గుమ్మ ముద్దగుమ్మ గుండె మీటేనమ్మ
ఆ. కోరుకున్న కుర్రవాడా కోరివచ్చా సందెకాడ యమ్మా యమ్మా యమ్మా బుగ్గ కందెనమ్మా
అ. చల్లకొచ్చెనమ్మ ఇక లొల్లి పెట్టకమ్మ కోరింది యిచ్చి పుచ్చుకోవే గుంతలకిడి గుమ్మ ॥కైకలూరి॥
చ. అ. వలపూ పెదాలతో పదాలుపాడే కదిలేనరాలలో స్వరాలు మీటే
ఆ. హోయ్ తనువే తహా తహా తపించిపోయే కనులే నిషాలతో ఖవాలి పాడే
ఆ. సు సు సుందరీ పూలపందిరి ఆ. పో పో పోకిరి చాలిక అల్లరీ
ఆ. నీ ఈడు కాగేనమ్మ నేనెట్ట వేగనమ్మా నీఒంటిగుట్టు బయటపెట్టి బెట్టుచేయమ్మ ॥కైకలూరి॥
చ. ఆ. మనసే అరేబియా ఎడారి ఎండై నడుమే నైజారియ నాట్యము చేసెను
అ. హేయి మల్లెపూలవలే మంచే కురిపిస్తా పారే సెలయేటిలో స్నానం చేయిస్తా
ఆ. రారా సుందరా నీకే విందురా అ. జా జా జాతర ఉంది ముందర
అ. నీటైన పోటుగాడ చాటుంది తోటకాడ నాకట్టుబొట్టు తేనెపట్టు యమ యమయమ్మా ॥కైకలూరి॥

**కలిసుందాం ...రా సంగీతం : ఎస్.ఏ.రాజ్‌కుమార్ గానం : బాలు,చిత్ర**

ప. అ. మనసు మనసు కలిసిపోయే కనులు ఎదలు తడిసిపోయే
మూడు తరాల దూరమంతా ముచ్చటైపోయే ॥మనసు॥
ఆ. ఏడు స్వరాల రాగబంధం ముద్దుగా మ్రోగే
అ. ఇల్లే స్వర్గమాయే వెదజల్లే మూగప్రేమల్లోనా
ఆ. మూడు తరాల దూరమంతా ముచ్చటైపోయే ॥మనసు॥
చ. అ. కలిగిన కలతలు కరిగినవేళ కవితలు చెలరేగే
ఆ. మనుషుల మనసులు ఎదిగినవేళ మమతలు విరబూసే
అ. ఊరువాడ ఉయ్యాలూగే హుషారంతా మనదేలే
ఆ. నింగినేల తాళాలేసే సరాగాలు మాకేలే
అ. అరవైయేళ్ళ కుర్రవాడి ఆశకే పెళ్ళి ॥మనసు॥
అ. నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో చెప్పుతాను నీ భాషలో
నువ్వే నా ప్రాణం నువ్వేనా సర్వస్వం నువులేని లోకం నాకు నరకం
చ. అ. అలగని అరుగులు అలికిన వేళ అతిథుల కాహ్వానం
ఆ. తొలకరి వయస్సులు పలికిన వేళ తరగని అభిమానం
అ. ఈడుజోడు ఆడేపాడే పదాలన్ని మావేలే
ఆ. ఏకమైన మా గుండెల్లో శృతిలయ ప్రేమేలే
అ. వీర రాఘవయ్య నీపేరే నిలుపుకుంటామయ్య
ఆ. ఇల్లు ఇల్లు ఏకమైన పండగేరానీ ॥మనసు॥

**మా అన్నయ్య సంగీతం : ఎస్.ఎ.రాజ్‌కుమార్ గానం : చిత్ర,ఉన్నికృష్ణన్**

ప. అ. మైనా ఏమైనావే మన్మథమాసం ఐనా ఎంతైనా ఇది మెత్తటి మోసం
తీయనైన తీరికా తీర్చమంది కోరిక నీకు తోడునేనిక నీవులేక లేనిక
సాగు అల్లిక కొనసాగనీక పూలమాలిక చెలిపూజకే ఇక
ఆ. మైనా ఏమైనా ఇది మన్మథ మాసం ఐనా ఎంతైనా ఇది మెత్తని మోహం
చ. అ. విరహాల నిట్టూర్పు విరజాజి ఓదార్పు చలిగాలి సాయంకాల స్వాగతమే
ఆ. పైపైకొచ్చే తాపాలు పైటందించే శాపాలు ఎదతోనే ముందుగ చేసేకాపురమే
అ. ఎవరేమైనా ఎదురేమైనా నేనేమైనా నీదేమైనా
ఆ. నా కోవెల్లో పూవై నిను పూజిస్తువున్నా ॥మైనా॥
చ. ఆ. సందెపొద్దు నేరాలు అందమైన తీరాలు బాటేస్తే కాదన్నానా ఎపుడైనా
అ. కవ్విస్తున్నా నీకళ్ళు కైపెక్కించే పోకల్లు కాటేస్తే కాదంటానా ఎపుడైనా
ఆ. వయసేమైనా సొగసేమైనా మైమరపించే మనసేమైనా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అ. నవ్వు నవరాత్రి నీకోసం తీసుకువస్తున్నా ॥మైనా॥

**వసంతం** **సంగీతం : ఎస్.ఏ.రాజ్‌కుమార్** **గానం : ఉదిత్‌నారాయణ,సుజాత**

ప. అ. జాంపండువే దోర జాంపండువే పూచెండువే మల్లె పూచెండువే
నీ పాలబుగ్గ ఎర్రమొగ్గలేసే నా మనసున తైతక్క
రవి చూడని రవికను చూస్తే నా వయసుకు తలతిక్క ఆ. ॥జాంపండు॥
చ. ఆ. ఊగింది ఊగింది నా మనసు ఊగింది
నీ కంటి రెప్పల్లో అవి ఏం చిటికెలో అవి ఏం కిటుకులో
అ. ఉరికింది ఉరికింది నా వయసు ఉరికింది
నీ నడుము ఒంపుల్లో అవి ఏం కులుకులో అవి ఏం మెలిలో
ఆ. ఇది పంచదార చిలకా అంచులన్ని కొరకా మీదికొచ్చి వాలమాకా
అ. ఓ చందనాల చినుకా కుందనాల మొలకా కోకడాబు కొట్టమాకా
ఆ. నువ్వే నేనుగా తిరిగాం జంటగా
అ. నిప్పే లేదుగా రగిలాం మంటగా ఆ. ॥జాంపండు॥ అ.॥పూచెండు॥
చ. అ. ఒళ్ళంత తుళ్లింతై చెమటెంత పడుతున్నా
ఆ చెమట చేరే చోటు చూపించవే...అది చూపించవే
ఆ. కళ్ళంత కవ్వింత ఓ వింత చెబుతున్నా...ఆ చెమట చేరని చోటు ఈపెదవులే కొరికే పెదవులే
అ. నువ్వు ఆడసోకు చూపిఈడకొంత దాచికుర్రగుండె కోయమాకా
ఆ. నన్ను కౌగిలంతలడగా కచ్చికొద్ది కొరకా కన్నెసైగ కోరమాకా
అ. మరుగే ఉందిగా చోరవే చేయగా...పరువేపోదుగా ఒడిలో చేరగా ॥జాంపండువే॥

MOHANPUBLICATIONS.COM

**సరిగమలు** **సంగీతం : రవి(బొంబాయి)** **గానం : జేసుదాసు**

ప. ప్రవాహమే గంగా ప్రవాహమే
స్వరరాగ గంగా ప్రవాహమే ఆంగాత్మ సంధానయోగమే
ప్రాప్తే వసంతే త్రికాలికే పలికే కుహుగీతికా గాన సరసీరుహమాలిక... ॥స్వరరాగ॥
చ. కుండలోపల నిండిన నింగిలో ఉరిమెనుమేఘం ఇన్నాళ్ళకి
పిల్లనగ్రోవిలో పిలవని మోవిలో కురిసెను రాగం ఈనాటికి
మట్టింటిరాయే మాణిక్యమైపోయే సంగీతరత్నాకరానా
స్వరసప్తకాలే కెరటాలు కాగా ఆ గంగ పొంగింది లోనా... ॥స్వరరాగ॥
చ. చైతన్య వర్ణాల ఈ చైత్య సుమవీధి వినిపించు రాగాలనంతాలులే
ఈ చక్రవాకాలు ఎగిరే చకోరాలు జగమంతా విహరించు రాగాలులే
పిలిచే శకుంతాలు పలికే దిగంతాలు పులకింతల పుష్యరాగాలులే
మలిసంధ్య దీపాలు గుడిగంట నాదాలు మౌనాక్షరీ గానవేదాలులే ॥స్వరరాగ॥

**సరిగమలు** **సంగీతం : రవి(ముంబాయి)** **గానం : చిత్ర**

ప. సరిగమలాపవయ్యా సరసకు చేరవయా పెదవుల ప్రేమలయా రానీవయా
తపనలు దాచకయా తస్సలదియ్యా ॥2
చ. బడాయి పప్పుసుద్దకి చిరాకులా పరాకులా లడాయి లవ్వుపిట్టతో ధిమాకులా విడాకులా
పదారుఏళ్ళ చిన్నది వరించినా వలెయ్యవా పెదాల తేనెలున్నవి తినేసినా తినెయ్యవా
మల్లెల్లో మావయ్యో మంతనాలాడుకో ఈ క్షణం వెన్నెల్లో కన్నయ్యో వేణువే ఊదుకోవేగిరం॥సరి
చ. చలాకి పిల్లగాలికి నరాలలో ససేమిరా వయ్యారి వాలుచూపుకి వయస్సులో కసేమిరా
జతైన జంట పాటలో శృతి మతి చెడేనయా గ్రహించు ఘాటుప్రేమను అయ్యోమయో మహాశయా
బావయ్యో రావయ్యో బంతులే ఆడుకో ఈ దినం వద్దన్నా ముద్దన్నా జివ్వునా లాగెరాయవ్వనం॥సరి

**సరిగమలు** **సంగీతం : రవి** **గానం : జేసుదాసు**

ఓఓఓఓఓఓఓఓఓఓఓఓఓ........
ప. అ. గోదావరి పయ్యెద కృష్ణమ్మ నీ వాల్జడ



నిండారి తెలుగింటి అందాలే వెలిగించే నండూరి వారెంకిలా
ఆ. గోదావరి ఎన్నెలా నాదారిలో కాయగా
ఉప్పొంగే పరువాల ఉయ్యాల కెరటాల కిన్నెరసాని పాటలా
చ. అ. సిగ్గల్లే పండెనులే సాయంత్రము బుగ్గల్లోపండాలి తాంబూలము ॥2
ఆ. ఎన్నెల్లె కోరుకునే ఏకాంతమునన్నల్లుకోమంది వయ్యారము
అ. కౌగిలిలో మేలుకొనే కానుకవో మేనకవో నా స్వప్న లోకాలలో..ఓఓఓ ఆ. గోదావరి॥
చ. ఆ. గువ్వమ్మ చేరుకునే శ్రీగోపురం మువ్వమ్మ మురిసేటి మురళీపురం॥2
అ. కవ్వాలే కడవల్లో కదిలే క్షనం కడవల్లే పొంగింది నా పానకం
అ. కొండల్లో కోనల్లో ఒంటరివో తుమ్మెదవో నా బాహు బంధాలలో..ఓఓఓ ఆ. గోదావరి॥

**స్వరాభిషేకం** **సంగీతం : విద్యాసాగర్**

**గానం : శంకర్ మహదేవన్,రాధిక**

ప. అ. కస్తూరీ తిలకం లలాట ఫలకే వక్షస్థలే కౌస్తుభం...నాసాగ్రే నవమౌక్తికం
కరతలే వేణుం కరేకంకణం వేణుగాన సమ్మోహనం వేలిమీద గోవర్ధనం
రేపల్లె మానందనం వేనోళ్ళ మీ కీర్తనం
కో. ఆషాఢ మేఘాలొచ్చి ఆనందాల జల్లెకురిసే ఆరారె...ధింతనకధిన॥2॥ కో. వేణుగాన॥
చ. ఆ. పాలచట్టి నెత్తినెట్టి అమ్మచాటు కిట్టయ్య
వేలుపెట్టి ఎంగిలి చేతులు ఎట్టాగమ్మో ఇంకెట్టాగమ్మో..
మాట చూసి మడుగులోన మునగబోతే కిట్టయ్య
చీరలుగుంజి సక్కాబోతడు ఎట్టాగమ్మో...ఇంకెట్టాగమ్మో
ఆ. ఏరే కోక నీరే రైక కట్టాలమ్మో...
ఆ. అట్టాగని అంటాముట్టనట్టు ఉందామంటే
మురిపాలు పొంగిస్తే పాలెందుకంటాడు ఓలమ్మో... ॥పాలెం॥
అ. హే. సిగ్గొచ్చి చుట్టేస్తే చీరెందుకంటాడు ఓలమ్మో ఓలమ్మో
ఆ. బుడుగు బుడుగు బుగ్గగిల్లి పోయినట్టు
అ. సిటుకు సిటుకు సినుకు ముద్దులిచ్చినట్టు ॥2
ఆ. వయసు పచ్చి తాగినట్టు మనసు గిచ్చి పోయినట్టు
కో. ఆరారె ఆరారె ఆనందవాన అందాల కిట్టయ్యకు ముత్యాల మేనా ॥2॥వేణుగాన॥
అ. కృష్ణా ముకుందా మురారి...
చ. ఆ. నంద యశోదా నందనునకు నవమదన దేవునకు గొబ్బిళ్ళో
చందన చర్చిత నీలదేహ గగనాల సొగసుకు గొబ్బిళ్ళో
ఆ. ఉసురు గాలులను అ. వెదురు పాటలుగా
అ. ఉసురు గాలులను వెదురు పాటలుగా ఆ. పలుకు వేణువుకు గొబ్బిళో
ఏటిమీద ఎన్నెల్లో ఎన్నెలంటి కన్నెల్లో... కన్నెగంటి..సన్నల్లో
సన్నజాజి గిన్నెల్లో...వేదనంత వెన్నలాగా కరిగే వేళల్లో అ. ॥వేద॥
కో. ఏ గీత మారుస్తావో ఎవ్వరిగీత మారుస్తావో...ఆరారె... ॥వేణుగాన॥

**స్వరాభిషేకం** **సంగీతం : విద్యాసాగర్** **గానం : బాలు,శైలజ**

సా. ఒక్కక్షణం...ఒక్కక్షణం...గరిమల నీ మురిపపు
ముద్దుల మొలకొచ్చెదిక ఒక్కక్షణం...ఒక్కక్షణం...
ప. అమ్మకడుపు చల్లగా...అయ్యకలలు పండగా...
ఇమ్మనరే...ఇమ్మనరే..దేవతలు ఈ తల్లికి వరము...
ఈ లాలికి స్వరమ...ఇహము...పరము... ॥అమ్మ॥
చ. కౌసల్యకు తప్పని ఈ అమ్మవేదన మన రామకీర్తన
రామం దశరథరామం...దనుజ విరామం..ధరణిజ సోమం.. ॥2
దేవకికే తప్పని చెరసాల...వేదన నవరసాల నర్తన
నందనందనం...భక్తచందనం...గోపికా గోవందనం... ॥2
గగప రిరిగ సాదసా...గరిపపాగరి..గప దపాదపా సదా...సాదా...పగా..రిసా...రిగా..

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తూరుపు తల్లికి తప్పదు ఉదయవేదన...మేఘాలకు తప్పదు మెరుపు వేదన...ఒక్కక్షనం...ఒక్క
గరిమల నా మురిపపు ముద్దుల మొలకొచ్చేదిక ఒక్కక్షనం ॥అమ్మ॥
చ. కల్లోలపు కడలిమీద తాను తేలగా..వటపత్ర శాయిగా...
తొమ్మిది మాసాల యోగి కెవ్వకెవ్వన...తొలికేక పెట్టగా...శోకంలో పుట్టెనంట రామాయణము ॥2
శ్లోకంగా పెరుగునంట జన్మల ఋణము.. ఆ ఋణానుబంధమే ఈ శిశు జననం...
నందనందనం...భక్తచందనం...గోపికా గోవందనం...॥4॥
జో అచ్యుతానంద జోజో ముకుందా..లాలి పరమానంద రామగోవిందా జోజో...

**మాధవయ్యగారిమనవడు　సంగీతం : విద్యాసాగర్　గానం : బాలు,చిత్ర**

ప. అ. గోవర్ధనాల కొండ గోరెత్తి ఎత్తెనంట
గోవుల్ని గాచెనంటా కృష్ణమూరితీ...అరెరెరెరెరె...॥2॥
గోపెమ్మ వెన్నగాచి రాధమ్మ వన్నెదోచి తారంగమాడెనంట కృష్ణమూరితి
పుట్టిందేమో చెరసాల – పట్టిందేమో రాసలీలా ॥2॥
ఓకన్నా మాకు నీకన్నా లేరు వెలుగే... కో. గోవర్ధనాల॥
కో. ఆ. మన్నేతిని లోకాలెన్నో చూపాడంట కృష్ణయ్య
తల్లిచెర తీర్చాడంట మామను చంపి కృష్ణయ్యా
కో. అ. చీర వలిచి వేదాంతాలే బోధించాడు వెన్నయ్య
చీరలిచ్చి ఓ పతిమానం గాచాడే ఈ అన్నయ్య
చ. అ. నెమలి కన్నులను తలకు ఎత్తుకొని చెలికి కొట్టగలవా
అ. మురళి పట్టుకుని మువ్వ గోపికల ముద్దులూదగలనే
ఆ. గోవుపాల గోదారి గోకులాన పొంగిస్తా
అ. వేణుపూల తోటల్లో వెన్నెలేదొ కాయిస్తా
ఆ. ముసలోళ్ళంత పసివాళ్ళై – మురిపాలమ్మ జతగాళ్ళై
నింగి కంటె నల్లనయ్య నేలమీద పుట్టగానే
తొంగిచూసి తారలన్ని తోరణాలు కట్టసాగె అ. కో॥గోవర్ధనాల॥
చ. ఆ. మడుగులోనగల పడగపాములకు మంత్రమేయగలవా
అ. అడుగు తొక్కిడికి మడమ తిప్పుకుని మాటు వేయగలనే
ఆ. జగాలేలు కన్నయ్యే యశోదమ్మ కన్నంటా సరాగాల తాతయ్యే సదానందుడౌనంటా
అ. కోలాటాల తాళంలో – తారంగాల రాగంలో కుర్రకారు మాధవయ్య కూచిపూడిపట్టగానె
రాధకూడ మువ్వలాగ ఘల్లుమంది ॥గోవర్ధనాల॥

**మాధవయ్యగారిమనవడు　సంగీతం : విద్యాసాగర్　గానం : బాలు,చిత్ర**

ప. అ. నీచూపు సుప్రభాతం నీ నవ్వు పారిజాతం ॥2
ఆత్రేయ ప్రేమగీతం అందానికే వసంతం
నీ పాటపాడి నే పల్లవైతి నీ పదముపట్టి ఏ పదములు దొరకక
ఆ. నేనేమొ నీలిమేఘం నీవేమో వాయువేగం ॥2॥
ఆ ఘంటసాల రాగం పాడిందిలే సరాగం
నీ జంటకోరి నే కీర్తనైతి నీ స్వరము తప్ప ఏ వరమలు అడుగక
చ. అ. పూతల్లో పురివిచ్చిన పులకింత ఆ. చేతల్లో మునుపెరుగని చమరింత
అ. ఉలికిపడినవి నలక నడుములో–మెలిక పడితినే వీణలో తీగనై
ఆ. తగిలింది తాళం రగిలింది రాగం
చినుకల్లే నా వణుకేదైనా తడికోరేటితాపాలలో అ. ॥నీచూపు॥ ఆ.॥నేనేమో॥
చ. ఆ. ఓకేలే ముద్దెరగని సాయంత్రం అ. ఛీపోలే సిగ్గడిగిన తాంబూలం
ఆ. కథలు తెలిసెలే ఎదల కనులలో పురుడు కడిగిపో పూవుకే తేనెతో
అ. ఉలిపెట్టే దీపం శిలలోనే శిల్పం
వలపల్లే నా వయసేతీరా జతలూగేటి జంపాలలో ఆ. నేనేమో॥ అ. నీచూపు

**నువ్వులేక నేనులేను　సంగీతం : ఆర్.పి.పట్నాయక్　గానం : ఆర్.పి.పట్నాయక్**

ప. నువ్వంటే నాకిష్టం నీనవ్వంటే నాకిష్టం నువ్వంటే నాకిష్టం నానువ్వయితే నాకిష్టం



నాలో ఆలాపనా ఆగేనా ఆపినా – ఎదలో లయా వినవా ప్రియా
చ. చేరువా దూరమూ లేవులే ఇష్టమైన ప్రేమలో ఆశలో కంటిలో బాసనై ఇష్టమాయె చూపులే
కోపతాపాల తీపి శాపాల – ముద్దు మురిపాల కథ యిష్టమే
ఎంత అదృష్టమో మన ఇష్టమే ఇష్టము ॥నువ్వంటే॥
చ. ఎగసే ఆ గువ్వలకన్నా మెరిసే ఆ మబ్బులకన్నా–కలిసే మనసేలే నాకిష్టం
పలికే ఈ తెలుగులకన్నా చిలికే ఆ తేనెలకన్నా–చిలకా గోరింకకు నువ్విష్టం
ఇష్టసఖి నువ్వయి అష్టపది పాడే–అందాల పాటల్లో నీ పల్లవి ఇష్టం
నువ్వంటే ఎంతిష్టం నీ ప్రేమంటే అంతిష్టం నేనంటే నాకిష్టం నా కన్నా నువ్విష్టం... ॥నువ్వంటే॥

**నువ్వులేకనేనులేను　సంగీతం : ఆర్.పి.పట్నాయక్　గానం : ఆర్.పి.**

ప. అ. ఛీ ఛీ ఛీ బుల్లెమ్మా ఛీ ఛీ ఛీ పరిగెడతావేలా ఛీచి ఛీచి ఛీ
ఆ. ఛీ ఛీ ఛీ బుల్లోడా ఛీ ఛీ ఛి ఎగబడతావె ఇలా చీఛి ఛీఛి గీ
అ. గునగున నడకల్లో నీ కులుకు కాస్త పెంచి
ఆ. మగసిరి దరువుల్లో నీ పొగరు కాస్తవంచి
అ. తిరుగుడు వయసుల్లో తిక్కకాస్త దించి–పెడతా ఇవాళ పేచి ఛిఛిఛి ॥చీచీఛీబుల్లెమ్మా॥
చ. ఆ. ఉంటే జానకిలా రాముని వలచి వచ్చే శూర్పణఖ వరసలు మార్చి
అ. సిగ్గులేని చెలీ తగుమగరీ ఛీఛిఛిచీఆ. బుద్దేలేని ప్రియా పట్టినదా కొత్త పిచ్చి
అ. నాతో బడాయిలా లడాయిలా చీఛిఛిచీ ॥చీచీఛీ బుల్లెమ్మా॥
చ. అ. మెచ్చా మేనకనే మెత్తగ వలచి ఇచ్చా నా మనసే మల్లెలు తెచ్చి
ఆ. పై పై మేరుగులకే పోయేమతి చీ చి ఛి ఛి
అ. భౌ భౌమనకు చెలీ భానుమతీ చి ఛి ఛి ఛి
అ. అయితే జులాయికి జిలాయిలే ఛి ఛి ఛి ఛి ॥చీచీఛీ బుల్లెమ్మా॥

**నువ్వులేక నేనులేను　సంగీతం : ఆర్.పి.పట్నాయక్　గానం : బాలు**

ప. చిన్నిచిన్ని ఈ పువ్వులుచూసి జాబిలినవ్వింది సిరివెన్నెల జల్లింది
పువ్వు పువ్వునా నవ్వులు చూసి పున్నమి వచ్చింది...పులకింతలు తెచ్చింది
ఆ తుంటరి కోపం తొలిపొద్దు ఆ ఇద్దరి రూపం కనులకు ముద్దు
అల్లరిహద్దు గొడవలపద్దు ముద్దులకే ముద్దు ॥చిన్ని చిన్ని॥
చ. ఏ బ్రహ్మారాసాడో పాశాలిలా మారాయి స్నేహాలుగా
ఏ జన్మలో రక్తబంధాలిలా ఈ రెండు దేహాలుగా
ఏ రెండు కళ్ళల్లో చూపొక్కటై – మా పొద్దు తెల్లారగా
ఏ గుండెలో చోటు దక్కిందిలా ఏతోడుకానీడగా
రాలేటి ఈ పూల రంగులో ముంగిళ్ళలో ముగ్గుగా
రోషాల లేలేత బుగ్గలో రోజాలు పూయించగా
ఆ బంధం అనుబంధం మాదే కదా ॥చిన్ని చిన్ని॥
చ. ఆ చెమ్మచెక్కల్లొ చెలిమే యిలా – మారింది పంతాలుగా
ఈ కుర్ర తిక్కల్లో ఉడుకేయిలా సాగింది పందాలుగా
ఆ మూతి విరుపుల్లో మురిపాలిలా – పొంగాయిలే పోరుగా
ఈ తిట్టి పోతల్లొ అర్థాలనే తెలిగించుకో నేరుగా
కారాలు మిరియాలు దంపుడే కవ్వింత పుట్టించగా
కల్యాణ తాంబూలమెప్పుడో కలలన్ని పండించగా
ఆ అందం ఆనందం మాదెకదా ॥చిన్ని చిన్ని॥

**జెమిని　సంగీతం : ఆర్.పి.పట్నాయక్　గానం : బాలు,అనూరాధా**

ప. ఆ. చెలి చెడుగుడు జెమిని జెమిని చలి విరుగుడు జెమిని జెమిని
కలబడు మరి జెమిని జెమిని – కథముదిరిన జెమిని జెమిని
అ. చెలి చెడుగుడు జెమిని జెమిని చలి ఎరుగుడు జెమిని జెమిని
తొలివలపుల కబడి కబడి తెగ ఆడిన జెమిని జెమిని
జెమిని జెమిని జెమిని జెమిని కబడి కబడి కబడి కబడి ॥2

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మోజంటే నీ జంటే జెంటిల్‌మెన్ జెమిని జెమిని
ఓమాట ఓబాణం ఓ వనిత జెమిని జెమిని
ఆ. వెయ్‌పోటు, వెయ్ పోటు వెయ్ పోటు వెయ్ పోటు ॥2
అ. వయసున్న మనసు జెమిని మనసుల్లో సొగసు జెమిని
సొగసైన మనిషి జెమిని మనుషుల్లో మంచి జెమిని ఆ. జెమిని ॥3॥
చ. అ. పొంగు ఎరుగని పాలులా, తీపి ఎరుగని తేనెలా నిన్నెరుగని నేనిలా ఉండలేనులే
ఆ. నీరులేని మబ్బులా నీతికాని మనసులా ఆడజన్మ మోడులా ఉండలేనులే
అ. గోదావరి నీటిమీదా రాదారిపడవలోనా చేరుకోవే స్పీడు జంటవలపులే
ఆ. తీర్చలేని రుణముచేసి వలపు వడ్డీ చెల్లించు
అ. ప్రామిసరీ నోటుమీద శుభలేఖలువేయించు
మిస్ మిస్సా బుగ్గపండు కిస్సులిట్టాకొట్టేసేయ్ కస్సుబుస్సు కన్నెపిల్ల కిస్‌మియస్ అన్నట్టే
ఆ. ఆ వేయ్ పోటు ॥4॥ జెమిని ॥8॥
చ. అ. చదువుల్లో మర్మము పెదవుల్లో మధురము బతుకుల్లో ధర్మము తెలిసినావులే
ఆ. మల్లెల్లో గంధము మనసుల్లో బంధము అందానికి అందమె తెచ్చినావులే
ఆ. కుర్రగాలి మళ్ళగానే వెర్రివేణువూదుకున్న అనురాగపు అష్టపదుల పాట మనదిలే
ఆ. నడుమెరుగని మడమ తిప్పి తొడమట్టం కొచ్చేస్తా
అ. జలకమాడి కృష్ణలోనా కనకదుర్గ నర్చిస్తా తస్సదియ్యా బీటుమీద ఆశ్వరభా అంటుంటే
చూసినోళ్ళు అందరికీ శుభం కార్డు పడ్డట్టే ఆ. ఆ వేయ్ పోటు ॥4॥ జెమిని॥

**జెమిని** **సంగీతం : ఆర్.పి.పట్నాయక్**
**గానం : వందేమాతరం శ్రీనివాస్**

ప. చుక్కల్లో కెక్కినాడు చక్కనోడు ఎప్పటికీ ఎవ్వరికీ చిక్కనోడు ॥2॥
తల్లడిల్లిపోయింది తల్లి అన్నది బొట్టు రాచుకుంటుంది కట్టుకున్నది
పాడె ఎత్తటానికే స్నేహమున్నది కొరివి పెట్టటానికే కొడుకు వున్నది ॥చుక్కల్లో॥
చ. పోయినోడు ఇకరాడు ఎవడికెవడు తోడు ఉన్నవోడు పోయినోడి గురుతు నిలుపుతాడు
నువ్వుతిన్నమన్నేరా నిన్ను తిన్నది కన్నీళ్ళకు కట్టెకూడా ఆరనన్నది
చావు బతుకులన్నవి ఆడుకుంటవి చావులేని స్నేహమే తోడువుంటది ॥చుక్కల్లో॥

**యువరాజు** **సంగీతం : రమణగోగుల** **గానం : బాలు,చిత్ర**

ప. అ. గుంతలకడి గుంతలకడి గుంతలకడి గుమ్మా ఓ గుమ్మా
మనసే దోచుకుపోయిందిరోయ్ వయ్యారం వైజాగు జగదాంబ సెంటర్‌లా ఉంది
సింగారం ఒంగోలు బస్టాండల్లే బహు బాగుంది జై హనుమాన్ జంక్షన్‌లాగ
ఈడు జోడు కలిపేసి పోయింది ॥గుంతలకడి॥
చ. ఆ. కృష్ణా మురారే యమునాతీరె మనసే తీరె చలి వేణువును వాయించు
అ. రాధ సమీరే ప్రేమకలాపే పెదవుల తీపే తొలిముద్దులింక పెట్టించు
ఆ. చూపులకు కన్నయ్యచేత ఇక వెన్నయ్య అ. వాడి ఎద వెన్నమ్మవాడి కథలెన్నమ్మ
ఆ. ఈలనుకో గోలనుకో లీలనుకో ప్రేమ ఓ రవళి... ॥గుంతలకడి॥
చ. అ. ఓ చారుశీల చంపకమాల చామంతిబాల భళా ఒక్కపరి రావేలా
ఆ. మువ్వాగోపాలా ? ఏ మురిపాల నిను తడపాల సరే నాకు సరి నీవేలే
అ. గోకులపు లాహిరివో కోరికల రాతిరివో ఆ. గోవులకు కాపరివో గోపికల ఊపిరివో
అ. రేపనుకో మాపనుకో ఊపనుకో ఆ పని సరాసరి ॥గుంతలకడి॥

**యువరాజు** **సంగీతం : రమణగోగుల** **గానం : రమణగోగుల**

ప. రామచిలక హే రామచిలక రామచిలక నీ నడక చూసి
గుండెజారిపోయే లలన ఒయ్యారి భామ నీ నడుము చూసి
ఒళ్ళంత వేడెక్కె మదన తప్పునాదికాదే పిల్ల టైటుజీన్స్ వేస్తే
ఆ హక్కుమాకు ఉందే నువ్వే హద్దుదాటిపోతే హాయ్ ॥రామచిలక॥
చ. మిడ్డీలో నువ్వొస్తే తొంగి తొంగి చూస్తాం స్టయిల్‌గా ఫ్రాకేసి నువ్వొస్తే పైనచెయ్యి వేస్తాం
హెయ్ పిట్ట నలుపుచూస్తే మాకే తిక్కరేగిపోయే హుషారైన పిల్ల నీతో దేష్ దేష్ దేష్



షోకులోన మీరేపిల్ల మేక పీకుడేలా తిమ్మిరెక్కి పోతే పిల్ల దుమ్ముదులుపుతామే ॥రామచిలుక॥
చ. ఓ పాపా ఐరోపా మ్యాపులాంటి వీపు ఓ బాలా క్యూబాలా ఉంది నాకు షేపు
హే గుమ్మా పగలుచూస్తే నాకు రిమ్మతెగులు పుట్టే
చీర కట్టుకుంటె ఇంక చిలకకొట్టుడేలే సిగ్గుజారిపోతే పాప మొగ్గతుంపుడేలే ॥రామచిలుక॥

**యువరాజు** **సంగీతం : రమణగోగులగానం : హరిహరన్,సునీత,చిత్ర**

ప. అ. తొలివలపే తీయనిది ఆ దాహం తీరనిది
కాలంలా కరిగిపోనిదీ తానున్నా తిరిగిపోదది
చ. అ. వేదంలాగా లిపిలేనిది వేధిస్తున్నా సుఖమైనది
ఆ. ఓడిస్తున్నా గెలుపే అది ఓదార్చే ఓ పిలుపైనదీ
ఆ. చుక్కలనే నిలుపునది దిక్కులనే కలుపునది అది ఆకాశం తానై ఉన్నది
ఆ. ఒక్కరిలో ఇద్దరది ఇద్దరిలో ఒక్కటది నీ కోసం నేనై ఉన్నది
అ. తొలివలపే ఆ బాధే ॥తొలివలపే॥
చ. అ. గుండెల్లోన గూడే ఇది గుచ్చే రోజామాలే అది
ఆ. మాటల్లోన మౌనం అది మనసుల్లోన ధ్యానం అది
అ. ఏ ఋణమో తెలియనిది ఏ వరమూ అడగనిది ఏ మజిలీ చేరెనో అది
ఆ. ఎప్పటిదో ఎరుగనిది ఎన్నటికీ మరువనిది ఓ కథలా చేరే కంచికి
అ. తొలి వలపే తీయనిది ఆ. ఆ బాధే తీరనిది
అ. ఎదకన్నా లోతుగుంటది ఆ. బ్రతుకల్లే తోడు ఉంటది ॥తొలివలపే॥

**బద్రి** **సంగీతం : రమణగోగుల** **గానం : రమణగోగుల,సునీత**

MOHANPUBLICATIONS.COM

ప. అ. వేవేల మైనాల గానం వినిపించెను నా మౌనం
ఆ. ఆరారు కాలాల ధ్యానం కనిపించని నీ రూపం
అ. హేహేహే ప్రాయమే అగ్నికల్పం ఆ. హేహేహే ప్రాణమే మేఘశిల్పం
చ. అ. ఓ ప్రియులారా ! పరువమనే పున్నమిలో ఈ విరహాలే పెదవుల అడగని దాహాలా !
ఆ. ఇది మంచు కణాలా తనువులు కరిగిన తరుణాలా
అ. ఈ నయనాలా భువిగగనాలా గోల హేల హేల ॥వేవేల మైనాల॥
చ. ఆ. నీ హృదయాల ప్రణయమనే ప్రాణంలా సావిరహేల ఎదలను వదలని మోహాలా
ఆ. తొలిప్రేమ వనాల విసిరిన యవ్వన పవనాలా
అ. ఓ జవరాలా శుభశకునాలా కరిగే కలల అలలా ॥వేవేల మైనాల॥

**మౌనమేలనోయి** **సంగీతం : రమణగోగుల** **గానం : హరిహరన్,సాధనాసర్గమ్**

ప. అ. ఓ....ప్రియురాల నా మధుబాల నిజాల కలా నీ..నయనాల..ఆ గగనాల..సితారకలా
మల్లె మాలికలే రచించే మౌనగీతికలా సన్నజాజులలో సుమించే సందె కోరికలా
ఆ. ఓ...చెలికాడ..ఈ చెలి..కాడ...ఇదేం రగడ నా ..నినుచూడ..నీజతకూడ ఇదేమి దడ
తేనె వెన్నెలతో లిఖించే ప్రేమ పత్రికలా పిల్లగాలులతో ధ్వనించే వేణుగీతికలా ॥ఓప్రియురాలు॥
చ. అ. నీ పెదవి దాటే పూల ఋతువేదో మీటింది నాలో సుఖవీణలే
ఆ. నీ కనుల దాటే తీపికల ఏదో రాసింది నాకే శుభలేఖలే
అ. ఓ...ప్రియురాల...నామధుబాల...నిజాలకలా
ఆ. ఓ...చెలికాడ..నీచెలి...కాడ...ఇదేం రగడ
చ. ఆ. నా కథలు రాసే నీ కవితలెన్నో కరిగించె నాలో కనుపాపలే
ఆ. నీ నడుము దాచే ఊయలలు ఎన్నో పలికించె నాలో ప్రియజోలలే॥ఓ.చెలికాడ॥ ఓ...ప్రియురాలు॥

**ప్రేమపుస్తకం** **సంగీతం : దేవేంద్రన్** **గానం : బాలు,చిత్ర**

ప. అ. పూర్ణమదః పూర్ణమిదం పులకితవేదం పూర్ణిమా సంగమమే
ఆ. గోదారి, గంగను తాకు తరంగాల తాండవ సాగరమే
అ. పాలకడలిమీద రాసలీలే సాగువేళ మోహనాలు ఊగే ఊయలా.. ॥పూర్ణమదః॥
చ. అ. సందిలిలోనే సంధ్యారాగం సఖిరూపదీప కాంతిలో
ఆ. నింగివి నీవై నేలను నేనై ఒకే తాళమేసే గీతిలో
అ. నీ జడపూలే కానడమాయె నీనడుమేమో పూతొడిమాయె

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ. దిక్కులొక్కటాయె సందిటా అ. త్వమేవాహం..॥పూర్ణమదః॥
చ. ఆ. ఏ అల ఏదో తెలిసేదాకా ఎలా ఆగుతుందీ చుంబనం
అ. ఏ సగమేదో తెలిసేలోగా తనే సాగిపోదా శోభనం
ఆ. ఆ చమరింపే చందనమాయే ఈ పులకింతే పుంతలు దాటే
అ. కాలమాగిపోయే కౌగిటా ఆ. త్వమేవాహం..॥పూర్ణమదః॥

## ప్రేమపుస్తకం — సంగీతం : దేవేంద్రన్ — గానం : బాలు,చిత్ర

ప. అ. మూడు నెలలేగా కోయిలా మూగతవానికి విడుదల
ఆ. నాలుగు దిక్కుల లోపలా నాట్యమాడినా లోకమిలా
అ. జన్మించే ఆ నవమాసాల జనని కడుపే చెరసాలా ॥2॥
ఆ. కిష్టుడు ఊగిన ఉయ్యాల నా కిష్టుడు ఊగెను ఇయ్యాల నా ఊపిరి వేణువు నీజోల
మనుగడే మధురము, మమతగల మనసు తీపివరము
అ. మనుగడే సమరము జతపడిన బ్రతుకుయే ప్రణయము

చ. ఆ. వీచు వడగాలే మల్లెలా మత్తులు జల్లెను సలసలా
అ. వానల తాకిడి లేనిదే విచ్చుకోవు సంపెంగైనా
ఆ. ప్రశ్నించే ఈ సంఘం ఎదుట బదులు మనమై బ్రతకాల
అ. ప్రేమను పండే తీరాలు ఈ లోకుల కందని దూరాలు
ఒకనాటికి మెడలో హారాలు ॥మనుగడే॥

చ. ఆ. కలలకు కలయీ జీవితం, ఎవరో నీ సొంతం
అ. తనకే తెలియని అంకితం తపనే నీ స్వార్థం
ఆ. ప్రతి ఋతువుకు శృతి కలదులే
ఆ. మనసుకు గాయం కలల కషాయం
ఆ. పలికే పాటకు పల్లవి బ్రతుకే ఆశల పల్లకి ॥మనుగడే॥
ఆ. మనుగడే మధురము మమతగల మనసు తీపివరము
అలిగినా మధురము తన మనిషి చెలిమియికే శిఖరము
ఏదో తెలియని మమకారం ఎదటే అధికారము
ఏదో ఎరుగని అభిమానం అయినా అది మౌనం
చెదలంటని చెలినాదని నటరాజైనా విటరాజైనా
తాకే అర్హత ఉండదని ఆ దేవుడు తనకే సొంతమని ॥మనుగడే॥
అ. మనుగడే మధురము గళములో నిలిపినా గరళమూ
అదిమితే ప్రణయము ఎదలలో రగలగా ప్రళయము
జగమే గజమై పోతుంటే ఒదిగే వడిఏదీ విధినీకెదురై పోతుంటే కథకే తుదిఏదీ
కరగదు కలా చెరగదు అలా మనసొక జ్వాలై ఎగసిన వేళా
జీవించాలి నా సఖీ నీ నీడే వెలుగై ఆశకీ జీవించాలి జన్మకీ ఆ వెలుగే వేడై శ్వాసకే

## ప్రేమపుస్తకం — సంగీతం : దేవేంద్రన్ — గానం : బాలు,చిత్ర

ప. అ. గెలుచుకో పేరెంట్సు కేరంటు లేని స్టేజీ ఆ. వదులుకో కాలేజీ, టీనేజీ తొలిపేజీ
ఆ. జతగా చేరుతాం అ. బతికే తీరుతాం
ఇ. నింగినేల కలిసేచోట నీదినాది కాదా... ॥గెలుచుకో॥
చ. ఆ. సీతాకోకలుంటాయా గూళ్ళల్లోనా ఆది రెక్కేరాని చిక్కేగాని అమ్మమ్మమ్మా ॥2
అ. రారారా రా ఉన్నా నేనున్నాను అంటూ పిలిచే జీవితం...
తీరాలేవో నువ్వే సాధిస్తాను అంటే పలికే స్వాగతం
ఆ. తనదే అంటూ ఎవరూలేక ఎన్నీ ఉన్నా తృప్తే ఉండదూ ॥గెలుచుకో॥
చ. అ. తోడయ్యాక ఉంటామా మొగ్గలాగ ఆది విచ్చేరోజు మెచ్చేదారి అందేనమ్మా ॥2
ఆ. నీవు నేను నిన్న జోడైంది నేడూ, మనమే ఈ యుగం
ఈడూ జోడూ కన్నా స్వీటైందిలేదు బ్రతుకే ఓ వరం
అ. అడుగేనీది పదమే నాది జన్మ జన్మ బంధమన్నది ॥గెలుచుకో॥



## నా అల్లుడు — సంగీతం : దేవి శ్రీప్రసాద్ — గానం : టిప్పు,చిత్ర

ప. అ. నడుముచూస్తే పూతరేకు తడిమిచూస్తే తమలపాకు
నకడచూస్తే నెమలిసోకు ఎంత బాగుంది పిల్లకులుకు
ఆ. హే ఆగవయ్యో అంటుకోకు చీరలాగా చుట్టుకోకు
మూతిలాగా ముట్టుకోకు ముద్దు తీగల్లే కుట్టిపోకు
అ. వెన్నెలాంటి కన్నె ఈడు జున్నులాగా ఉంది చూడు
ఆ. చిన్నసైజు వేటగాడు చీకటైతే జున్నులాగా ఊరుకోడు బ్రహ్మరాత ప్రేమగీత ఒక్కటన్నాడు
అ. హే ఆరేసుకో అరె ఆరేసుకో నీ అందాలు నా మీద ఆరేసుకో
అ. హే పారేసుకో వల ఆరేసుకో నీ మనసంతా నా మీద పారేసుకో ॥నడుము॥

చ. అ. ఓయమ్మడు ఓ గుమ్మడు ఒళ్ళోన ఒళ్ళుపెట్టు ఎట్టుంటదో
నచ్చింది గిల్లుకుంటా ఇచ్చింది పుచ్చుకుంట పక్కేసి పంచుకుంటాలే
ఆ. ఓ పిల్లాడా అమ్మల్లుడా ఒళ్ళు దగ్గరెట్టుకుంటే బాగుంటది
ఇబ్బంది పెట్టమాకు ఇవ్వంది కోరమాకు ఆ విందు ముందున్నది
అ. హోయ్ రంగులొలికే రామచిలకా రాతిరొస్తే అంత అలకా
ఆ. గోడదూకే గోరువంక గూటి తలుపు తియ్యమనకా
అ. దానిగీత చూడలేదా కుదరదే ఇంక
హే జారేసుకో పైట జారేసుకో లేత పరువాలు నా మీద నూరేసుకో
ఆ. అరె వాటేసుకో ముద్దు నాకేసుకో హద్దు దాటేసి అందాన్ని కాటేసుకో ॥నడుము॥

చ. ఆ. నీ కళ్ళతో సంకెళ్ళతో కట్టేసినావు నువ్వు నవ్వినప్పుడు
తోడంటు లేనినాడు పాలల్లో వెన్నరాదు నాతోడు నువ్వేకదా
అ. నీ చూపుతో దాదాపుగా చంపేసినావు నువ్వు నన్నెప్పుడో
నా కన్ను కొట్టుకుంది నీవైపు లాగుతుంది ఈమాయ నీదేకదా
ఆ. వాయిదాల హాయి కొరకువేచి ఉంటా రేపువరకు
అ. సంధ్యవేళ స్వాతి చినుకు ఆగదింకా ఆపమనుకు
ఆ. కప్పేసుకో నన్ను కప్పేసుకో నీ వలపంతా నా మీద ఒప్పేసుకో
ఆ. చంపేసుకో సిగ్గు చంపేసుకో లేత వంపుల్లో కొత్తాకు వంపేసుకో ॥నడుముచూస్తే॥

## శంకర్‌దాదా MBBS — సంగీతం : దేవిశ్రీప్రసాద్ — గానం : కార్తీక్,మాలతి

సాకీ. నా వయసే పాదరసం నేనసలే చిన్నరసం నా పెదవే ద్రాక్షరసం నా నడుమే నాగస్వరం
నా సోకు పూలవనం నాజూకు నీకువరం అందిట్లో ఆడదనం అందిస్తా మూలధనం
ప. అ. నాపేరే కాంచనమాల నావయసే గరంమసాలా తందానా తాన అంటూ మోగనీతతబలా
ఆ. రావే నారసరంగీలా నీబుగ్గే నారసగుల్లా తైతక్కలాడుకుంటూ తాకితే గుబులా...
ఆ. కలిసొస్తా కానివేళా కైపెక్కే కన్నులా నీదేరా రాకుమారా దోరదోర ఉడుకుల ఉయ్యాల
ఓ....నన్ను అల్లుకో అల్లుకో నన్ను గిల్లుకోరా హే నన్ను చంపుకో చంపుకో ఆ ఆ ఆ
అ. ఊ...నిన్ను తాకనా తాకనా నిన్ను చుట్టుకోనా హే...ముద్దుపెట్టనా పెట్టనా హే..హాయ్..
చ. ఆ. నీరాకలో రాపిడుంది నాసోకులా దోపిడుంది నీదొంగ చూపుకే నాబెంగ తీరునా నువ్వుండిపోరాత్రికి
అ. నీ మీదనే మోజువుంది ఈ రోజునే రాజుకుంది ఏఫోజుకొట్టినా ఈగోడుతప్పునా తెల్లారదీ ఆటకీ
ఆ. మాయాబజార్‌మల్లెపూలకే వేలాల వెర్రినాకు లేలే పారాహుషార్‌పట్టుచిక్కరోమామామామాఓమామా
అ. కావాలిలే కజ్జికాయలే నీ గిల్లికజ్జికాయలే ఆడాలిలేగచ్చకాయలే భామా ఓభామా ఓభామా
ఆ. హు..నన్ను అల్లుకో అల్లుకో నన్ను గిల్లుకోరా నన్ను చంపుకో చంపుకో ॥నాపేరే॥
ఆ. ఓలమ్మో
చ. అ. నీనవ్వులో చిచ్చువుంది నాగుండెలోగుచ్చుకుంది ఏమాటచెప్పినా ఆమంట తీరునానన్నాపకే ఇప్పుడు
ఆ. నీసూపులోసూదివుంది సూదంటులా లాగుతుందినీవంటుతొక్కినానావంటితపనానేమోయలేనిప్పుడూ
అ. బస్సీవాల్ బాలివుడ్‌లో చిత్రాంగి చీరకట్టదాయే చారుమినార్ షర్ట్‌కుట్టివే భామా భామా ఓ భామా
ఆ. తాకించనా పూతరేకులే లేలేత కొత్త సోకులే లే
ముట్టించనా ముంజకాయలే మావా మావా ఓ మావా... ॥నన్ను అల్లుకో॥నాపేరే॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ఆర్య** **సంగీతం : దేవిశ్రీప్రసాద్** **గానం : మాలతి,రంజిత్**

ప. హే...హే...అ..ఆ..ఇ..ఈ...ఉ...ఊ...ఎ...ఏ.... అ..అంటే అమలాపురం, ఆ అంటే ఆహాపురం
ఇ అంటే ఇచ్ఛాపురం, ఈలకొట్టి లాగుతారు ఆంధ్రాజనం
ఉ అంటే ఉంగాపురం ఊ అంటే ఊగే జనం
ఎ అంటే ఎత్తూ పల్లం గాలమేస్తే వాలుతారు కుర్రా కులం
పాలకొల్లు చేరినప్పుడే పిల్లడు పైటజారుడెక్కువాయేరా
యానాము చేరినా ఈనాము మారునా ఫ్రెంచిఫిడేలు ఆగునా
ఓరి వయ్యారి వయ్యార దేవుడో ఓరకంట చూపుతోనే సంపుతుంటడు
ఓరి వయ్యారి వయ్యారి దేవుడో గాలితోనే గాలమేసి లాగుతుంటడు ॥అ అంటే॥

చ. అ. అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ
ఆ. హే గాజువాక చేరినాక మోజుపడ్డ కుర్రమూక నన్ను అడ్డదారి తొక్కినాదిరో
అ. కుదురులేని చీరకట్టు, జారిపోయే కట్టుబొట్టు ఇంక రొంపిలోకి దింపకుంటే ఆహా
ఆ. రాచనిమ్మ పొంగినప్పుడే ఎప్పుడో రాజమండ్రి రాచుకుందిరో
చిత్రాంగి మేడలో చీకట్ల వానలో చీరంచు2 తాకి చూడరో ॥ఓరివయ్యారి॥ అ అంటే॥

చ. అ. ముందు బీటు మార్చండ్రా బాబు
ఆ. హో అల్లువారి పిల్లగాడా, అల్లుకోరా సందెకాడా సొంతమేనమామ వాట మందుకో
అ. రేణిగుంట రాణిపంట బిట్రగుంట లేడీమంట నువ్వు సిగ్నలిచ్చి రైలు నాపుకో
ఆ. హే ఒంటిలోన సెంటు కొట్టెరో పిల్లడో మట్టిపూసి నీళ్ళు కొట్టెరో
నేనాడదాన్నిరో ఆడింది ఆటరో అంబో రంభాజీపేటలో ॥అ అంటే॥

**దొంగ దొంగది** **సంగీతం : దిన** **గానం : మాలతి,శంకర్‌మహదేవన్**

సాకీ. రాజా రాజా నా మన్మధరాజా
నీకై వేచెను రోజా - ఒడిలో చేర్చుకో రాజా

ప. ఆ. మన్మధరాజా మన్మధరాజా కన్నెమనసే గిల్లొద్దు
ఊపిరితీసే చూపులతోటి చుట్టకొలతే చూడొద్దు
నా పచ్చి నరాలపై గుచ్చి పెదాలతో పిచ్చి పిచ్చి ముద్దు పెట్టొద్దు
నా కొత్తవయస్సుని మత్తు సరస్సుగా చేసి చేసి ఈత కొట్టొద్దు
అ. మన్మధరాజా మన్మధరాజా పొగరుమీద వున్నాడే
వన్నెలు చూసి కన్నులు వేసిపిచ్చి ముదిరి వచ్చాడే
నీ పచ్చినరాలపై గుచ్చి పెదాలతో గిచ్చి గిచ్చి ముద్దు పెడతాడే
నీ కొత్తవయస్సుని మత్తు సరస్సుగా చేసి చేసి ఈతకొడతాడే

చ. అ. నన్నే పిల్లాణి చేసి ప్రేమ పిచ్చోణ్ణిచేసి పాపా నీవెంట తిప్పావే తిప్పావే తిప్పావే...
ఆ. రక్తం చల్లారబెట్టి రాత్రి తెల్లార్లు పట్టి బాబూ నాగుట్టు దోచావే దోచావే దోచావే...
అ. నీ నోరంటుకుంటే ముద్దులకిష్టం నీ చీరలంటుకుంటే సిగ్గుల కష్టం
ఆ. నా చాప కింద నీరైనావు నన్ను ఆ నీటిచేపై ముద్దాడావు
అ. నీ సొగసంతా చాపల్లె పరిచేస్తాలే నీ వయసంత వాటేసి మురిపిస్తాలే
కొత్త అందాల మబ్బుల్లో కునుకేస్తాలే రాజా రాజా రాజా మన్మధరాజా
చేసేయ్ చేసేయ్ చేసేయ్ మల్లెల పూజా ॥మన్మధరాజా॥

చ. అ. నామనసే అడగవచ్చి నీవయసు ముడుపులిచ్చి నావంటి గంటకొట్టావే ॥2
ఆ. నాపైట జారనిచ్చి చూసావే గుచ్చి గుచ్చి సొగసుల్లో చిచ్చు పెట్టావే ॥2
అ. పచ్చిపాలల్లే నేను విరిగానమ్మో పాలపొంగంటి నిన్ను మరిగానమ్మో
ఆ. జున్నుముక్కంటి బుగ్గే రాసిచ్చావు తొలికూతేసే కోడిని కోసేఆవు
అహ రంగేళి రంభల్లే రంకేసావు ॥రాజా రాజా రాజా॥

MOHANPUBLICATIONS.COM



**అద్భుతం** **సంగీతం : రమణీభరద్వాజ్** **గానం : బాలు**

పూలకు నూరేళ్ళామని అడిగా
మానవజాతికి ఒక నీతడిగా
వెతలరాత్రికే వేకువనడిగా
ఒకటే వర్ణం సబబని అడిగా
ఒక అనురాగం వడిలో అడిగా
వాలనిపొద్దున నెలవంకడిగా
ప్రాణముండగా స్వర్గం అడిగా
న్యాయం, ధర్మం ఇలలో అడిగా
ఎదరగిలించే కవితే అడిగా
కన్నీరెరుగని కన్నే అడిగా
ఎదరగిలించే కవితే అడిగా
కన్నీరెరుగని కన్నే అడిగా
క్షామం నశించుకాలం అడిగా
చుక్కలు దాటే స్వతంత్రమడిగా
దిక్కులు దాటే విహంగమడిగా
తొలకరి మెరుపుల నిలకడనడిగా
ఎండమావిలో ఏరుని అడిగా
మూగపాపకొక చరణం అడిగా
మౌనభాష వ్యాకరణం అడిగా
మధుర మీనాక్షి చిలకే అడిగా
ఉన్నది చెప్పే ధైర్యం...అడిగా
వద్దెక్కించే పందెం అడిగా
మల్లెలు పూసే మనసే అడిగా
మంచిని పెంచే మనసే అడిగా
పంజా విసిరే దమ్మే అడిగా
పిడుగును పట్టే ఒడుపే అడిగా
ద్రోహం అణచే సత్తానడిగా
చస్తే మిగిలే చరిత్రనడిగా
విధిని జయించే ఓరిమినడిగా
ఓరిమిలో ఒక కూరిమి నడిగా
సహనానికి హద్దేదని అడిగా
దహనానికి అంతేదని అడిగా
కాలం వేగం కాళ్ళకు అడిగా
చిన్నా, చితకా జగడాలడిగా
తియ్యగ వుండే గాయం అడిగా

నమ్మిచెడని ఓ స్నేహం అడిగా
శాంతిని పెంచే సంపదనడిగా
వస్తే వెళ్ళని వసంతమడిగా
ఏడేడు జన్మలకొకతోడడిగా
ఏనాడు వాడని చిరునవ్వడిగా
ముసిరే మంచుల ముత్యాలడిగా
ముసిముసి నవ్వుల ముద్దులు
అడిగా
ఆశల మెరుపుల జగమే అడిగా
అంధకారమా పొమ్మని అడిగా
అందరి ఎదలో హరివిల్లడిగా
మరుగైపోని మమతను అడిగా
కరువైపోని మమతను అడిగా
కరువైపోని సతమను అడిగా
రాయలంటి కవిరాజుని అడిగా
బమ్మెరపోతన భక్తిని అడిగా
భారతి మెచ్చిన తెలుగే అడిగా
పాశుపతాస్త్రం నరుడై అడిగా
మోహన కృష్ణుడి మురళేత అడిగా
గాయానికి ఒక గేయం అడిగా
పొద్దేవాలని ప్రాయం అడిగా
ఒడిలో శిశువై చనుబాలడిగా
కంటికి రెప్పగ తల్లిని అడిగా
ఐదో ఏట బడినే అడిగా
ఆరో వేలుగ పెన్నే అడిగా
ఖరీదు కట్టని కరుణే..అడిగా
ఎన్నని అడగను దొరకనివి
ఎంతని అడగను...జరగనివి
ఎవ్వరినడగను నా గతిని
కళ్ళకు లక్ష్యం "కలలంటూ"
కాళ్ళకు గమ్యం "కాలం"
అంటూ...
భగవద్గీతా వాక్యం వింటూ...
మరణం...మరణం...
శరణం అడిగా...

**ప్రేమిస్తే** **సంగీతం : జోష్వాశ్రీధర్** **గానం : హరిహరన్**

ప. జన్మనీదేలే మరుజన్మ నీదేలే, జతలు విడిచావో చితికిపోతావే
ప్రియతమా....ప్రణయమా...ఆ ఆ ఆ....కుమలకే...ప్రాణమా...ఆ ఆ ఆ...
అడుగు నీతోనే.... ॥జన్మ నీదేలే॥

చ. కన్నుల బాధను కన్నుల నీరే తెలుపును వలచిన హృదయము తెలుపదులే...
గడ్డిలో పిచ్చిగ చూసిన పూవులే, ఎన్నడు దేవత పూజకు నోచవులే
మెరుపుల్లో తీగలమీద మైనా కడుతుందా గూడు మన ప్రేమకు ఓటమి రానేరాదు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రతి నదికీ మలుపులు తధ్యం బ్రతుకుల్లో బాధలు నిత్యం ఎదగాయం మాన్పును కాలం
సిరివెన్నెల మాత్రం నమ్మి  చిగురాకులు బతుకువుగా మిణుగురులే ఒడి కిరణం
చ. తల్లిని తండ్రిని కాదని ప్రేమే కోరిన చిలుకకు గూడుగా నేవున్నా....
గుండెపై నీవుగ వాలిన ప్రేమలో ఎదురుగ పిడుగులే పడినను విడువనులే...
స్నానానికి వేణ్ణీలౌతా అవికాచే మంటనౌతా హృదయంలో నిన్నే నిలిపాలే
నిదురించే ఇంట్లో నేను పాపల్లె మేలుకుంటా కలలోనే గస్తీ కాస్తాలే
నేనంటూ నేనేకాదు నువులేక నేనేలేను నీకంటి రెప్పల్లే వుంటా ॥జన్మ నీదేలే॥

**మన్మధ** **సంగీతం : యువన్‌శంకర్‌రాజా** **గానం : ఎస్పీ చరణ్**

ప. అ. కాదన్నా ప్రేమే ఔనన్నా ప్రేమే వరనుకున్నా ఏమనుకున్నా నేనే నీవన్నా
తోడైనా ప్రేమే నీడై నా ప్రేమే ఈడై జోడై తోడైగూడై నీలో నేనున్నా
నీ మనసులో పూసే పూవుల్లో ఘుమఘుమంతా వలపే అనుకున్నా
ఈ వయసులో వీచే గాలుల్లో సరిగమంతా పిలుపే అనుకున్నా
నా చిట్టి ప్రేమా నువ్వెప్పుడు పుట్టావో నీ చిరునామా నాకెప్పుడు చెప్పావో
నా పాపలాగా కళ్ళల్లో దాచావో నా గుండె నీకే ఇల్లల్లే చేసానో నా ప్రేమా ॥కాదన్నాప్రేమే॥
చ. పూల మనసులో గాలి ఎరుగదా నిన్ను పరిచయం చేయాలా
మేఘమాలలో మెరుపుతీగవై నీవు పలికితే ప్రణయాలా
శతకోటి కాంతలొస్తే భూమికే పులకింత ఒకచూపు చాలదా మనసుదోచిన దోరగా...
నిను తలచి వేచినవేళా పదముల కదలదు కాలం కన్నీటి వర్షం మధురం కాదా..బాధైనా...
తండ్రి నీవేయై పాలించు తల్లినీవేయై లాలించు తోడునీడవై ననునడుపు
గుండెల్లో కొలువుంటే ॥నా చిట్టి ప్రేమా॥ ॥కాదన్నా ప్రేమే॥
చ. నీవు తప్ప నాకెవరులేరులే ప్రాణమివ్వనా నీ కోసం
ఆశలాంటి నీ శ్వాస తగిలితే బ్రతికి వుండదా నా ప్రాణం
నీ మోము చూడక నా కనులు వాలవే విరహవేళలో పగలు చీకటైపోయెనే...
తను మనః ప్రాణాలన్నీ నీకు నేనర్పిస్తాలే నీ కొరకు పుడితే చాలు మళ్ళీ మళ్ళీ
చెలియ నీ పేరు పక్కనిలా రాసినానులే నాపేరే అది చెరిగిపోకుండ గొడుగువలె
నేనుంటె  వానెంతలే... ॥నాచిట్టి ప్రేమా॥ ॥కాదన్నాప్రేమే॥

**దశావతారం** **సంగీతం : హిమేష్‌రేష్మియా** **గానం : సాధనాసర్గమ్**

ప. ముకుందా ముకుందా కృష్ణా ముకుందా ముకుందా
స్వరంలో తరంగా బృందావనంలో వరంగా ॥2
వెన్నదొంగవైనా మన్నుతింటివా కన్నెగుండె ప్రేమలయల మృదంగానివా ॥ముకుందా॥
జీవకోటి నీచేతి తోలుబొమ్మలే నిన్నుతలచి ఆటలాడే కీలుబొమ్మలే ॥ముకుందా॥
జయజయరాం జయజయరాం జయజయరాం జయజయరాం
సీతారాం జయజయరాం ॥2॥
చ. నీలాలనింగి క్రింద తేలియాడు భూమి తనలోనే చూపించాడు ఈ కృష్ణస్వామి
పడగవిప్పి మడుగునలేచే సర్పశేషమే ఎక్కి నాట్యమాడి కాళీయుని దర్పమణిచాడు
నీధ్యానం చేయువేళ విజ్ఞానమేగా అజ్ఞానం రూపుమాపే కృష్ణతత్వమేగా
అట అర్జునుడొందెను నీదయవల్ల గీతోపదేశం జగతికిసైతం ప్రాణంపోసే మంత్రోపదేశం
దైవాల సారమంతా వాసుదేవుడే రేపల్లె రాగం తానం రాజీవమే ॥ముకుందా॥
చ. మత్స్యమల్లె నీటినితేలి వేదములనుకాచి కూర్మరూపధారివి నీవై భువిని మోసినావే
వామనుడై పాదమునెత్తి నింగిని కొలిచినావే నరసింహుడు అంశేనీవై హిరణ్యుని చీల్చావు



రావణునితలలనుకూల్చిరాముడివై నిలిచావు కృష్ణుడల్లె వేణువునూది ప్రేమనుపంచావు॥ముకుందా॥
ఇక నీ అవతారాలెన్నెనున్న ఆధారం నేనే నీ వరవడి పట్టా ముడిపడివుంటా ఏదేమైనా నేను
మదిలోన ప్రేమనీవే మాధవుడా మందార పువ్వే నేను మనువాడరా ॥ముకుందా॥

**గజని** **సంగీతం : హరిస్‌జయరాజ్** **గానం : కార్తిక్**

ప. ఒకమారు కలిసిన అందం అలలాగ ఎగిసిన కాలం...॥2॥
కంటికెదురుగ కనబడగానే అడుగే తడబడినానే...॥2
అను అల్లే కథలే పొడుపు వెదజల్లే కలలే మెరుపు ఎదలోన తన పేరు కొట్టుకుంది నిన్నే
అది నిన్ను పిలిచినది తరుణం...నులివెచ్చగ తాకిన కిరణం కనులు తెరిచిన కలువను చూశానే..
చూశానే చూశానే... ॥ఒక మారు॥
చ. పాత పదనిస దేనికది నస నడకలు బ్రతుకున మార్చినదే...
సాయంకాల వేళ దొరుకు చిరుతిండి వాసనలు వాడుక చేసిందే..
కుచ్చికూన చల్లగా...నీ...సా..సరిజోడు నేనేగా అనుమానం ఇంకేలా.. ॥ఒకమారు॥
చ. పేరు అడిగితె తేనె పలుకుల జల్లుల్లో ముద్దగా తడిశానే..
పాలమడుగున మనసు అడుగున కలిసిన కనులను వలచానే..
మంచున కడిగిన ముత్యమా...నీ మెరిసే నగవే చందమా...
హో..కనులారా చూడాలే తడి ఆరిపోవాలే...లరలాల లరలలలాల..ఓ...॥2॥ ॥కంటికెదురుగ॥

MOHANPUBLICATIONS.COM

**సూర్య S/oకృష్ణన్** **సంగీతం : హరిస్‌జయరాజ్** **గానం : హరిస్ రాజేష్, దేవన్,ప్రసన్న**

ప. నాలోనే పొంగెను నర్మదా నీళ్ళల్లో మురిసిన తామరా
అంతట్లో మారెను ఋతువులా – పిల్లా నీవల్లా
నీలోన పొంగే వెల్లువ నీళ్ళల్లో ఈదిన తారకా బంగారు పువ్వుల కానుకా పేరేలే కాంచనా
ఓంశాంతి శాంతి ఓంశాంతి...నా ప్రాణం సర్వం నీవేలే
నా శ్వాసే నీవు దోచావే చెలి నేనే నీవు అయ్యావే ॥నాలోన॥

చ. ఏదో ఒకటి నన్ను కలచె ముక్కుచివర వర్ణమొకటి కల్లాకపటం కరిగిపోయే ముసినవ్వే మూగకళ్ళా
నువు నిలిచిన చోటేదో వెల ఎంత పలికేనో నువు నడిచే బాటంతా మంచల్లే అయ్యేను
నాతోటిరా ఇంటి వరకూ నా ఇల్లేచూసి నన్ను మెచ్చు
ఈమె ఎవరో ఎవరో తెలియకనే నా వెనకే నీడైపోవద్దే
ఇది కలయో నిజమో ఏంమాయో నా మనసే నీకు వశమాయే.. ॥నాలో॥

చ. కంటి నిద్రే దోచుకెళ్ళావ్ ఆశలన్నీ జల్లి వెళ్ళావ్
నిన్ను దాటిపోతుంటే వీచేగాలి దిశలుమారె నీ తలలో పూలన్నీ మసిబారవు ఏనాడూ
కౌగిలింతే కోరలేనూ ఊరికే వుండలేనూ
నా జీవన సర్వం నీవేనే నను తలిచే నిమిషం ఇదియేనే
నువ్వు లేవు లేవు అనుకుంటే నా హృదయం తట్టుకోలేదే ॥నాలోన॥

**గోదావరి** **సంగీతం : కె.యం.రాధాకృష్ణన్** **గానం : బాలు బృందం**

కో. షడ్జమాం భవతి వేదం...పంచమాం భవతినాదం
శృతిశిఖరే నిగమఝరే...స్వరలహరే...సససపమప
పమరిస సరిస – సససపమప పమ దపప.....॥2॥
ప. ఉప్పొంగెలే గోదావరీ..ఊగిందిలే చేలోవరీ... భూదారిలో నీలాంబరీ మాసీమకే చీనాంబరీ...
వెతలు దీర్చు మాదేవరీ వేదమంటి మా గోదావరీ...శబరి కలిసిన గోదారీ...రామచరితకే పూదారీ..

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వేసెయ్ చాప జోర్‌సెయ్‌నావ...వాల్‌సెయ్ వాలుగా..చుక్కానే చూపుగా..బ్రతుకు తెరవు ఎదురీతేగా...

చ. సావాసాలు సంసారాలు...చిలిపి చిలక జోస్యం వేసే అట్లు వేయంగానే..లాభసాటి బేరం...
ఇళ్ళే ఓడలైపోతున్న...ఇంటిపనుల దృశ్యం..... ఆరేసేటి అందాలన్ని...అడిగే నీటి అద్దం...
ఏం తగ్గింది మా రామయ్య భోగం ఇక్కడ నది ఊరేగింపులో
పడవ మీద రాగా...ప్రభువు తాను కాగా.. ॥ఉప్పొంగె॥

బృ. ఆ....ఆ....ఆ....
అ. గోదారమ్మ కుంకంబొట్టు...దిద్దెమిరప ఎరుపు... లంకానాధుడింకా ఆగనంటు...పండ్లు కొరకు...
చూసేచూపు ఏం చెప్పింది...సీతాకాంతకి... సందేహాల మబ్బేపట్టే...చూసేకంటికి...
లోకంకాని లోకంఓన..ఏకాంతాల వలపు...అలపాపి కొండల నలుపు కడగలేక
నవ్వు తనకు రాగా...

## గోదావరి సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : సునీత

ప. అందంగా లేనా అసలేం బాలేనా అంత లెవలేమిటో నీకు
అందంగా లేనా అసలేం బాలేనా నీ ఈడు జోడు కానసా ॥2
అలుసైపోయానా అసలేమీ కానా వేషాలుచాల్లే పొమ్మనా ॥అందంగా॥

చ. కనులు కలపవాయె మనసు తెలుపవాయె పెదవి కదపవాయె మాటవరసకే
కలికి చిలకనాయె కలత నిదురలాయె మరవలేక నిన్నే మధనపడితినే
ఉట్టుట్టిగా చూసి ఉడికించనేల నువ్వొచ్చి అడగాలి అన్నట్టు
ఈ బెట్టు చేశాను ఇన్నాళ్లుగా ॥అందంగా॥

చ. నీకు మనసు ఇచ్చా ఇచ్చినపుడే నచ్చా
కనుల కబురు తెచ్చా తెలుసు నీకది తెలుగు ఆడపడుచు
తెలుపలేదు మనసు మహా తెలియనట్టు నటనలేలనే
వెన్నెల్లో గోదారితిన్నెల్లో నన్ను తరగల్లె నురగల్లె
ఏనాడు తాకేసి తడివేసి పోలేదుగా ॥అందంగా॥

## గోదావరి సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : కె.ఎం.రాధాకృష్ణన్,చిత్ర

ప. అ. మనసా వాచానిన్నే వలచా నిన్నే ప్రేమించా
ఆ. నిన్నే తలచా నన్నే మరిచా...నీకై జీవించా ఇ. ఆ..
అ. ఆ మాటదాచా...కాలాలు వేచా...నడిచా నేనే నీడలా... ॥మనసా॥
చ. అ. ఆ...చిన్న తప్పు అని చిత్తగించమని అన్నా వినదు
అప్పుడెప్పుడో నిన్ను చూసి నీ వశమై మనసు
ఆ. కన్నీరైన గౌతమికన్నా...తెల్లారైన పున్నమి కన్నా నువ్వైపోయా నీడలా... ॥మనసా॥

చ. అ. నిన్న నాదిగానేడు కాదుగా అనిపిస్తున్నా కన్ను చీకటై కలలు వెన్నెలై కాటేస్తున్నా
అ. గతమేదైనా..స్వాగతమనవా నీ జతలోనే బ్రతుకనుకోనా
రాముని కోసం సీతలా.... ॥మనసా॥

## ఆనంద్ సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : శ్రేయోఘోషల్, కె.ఎం.రాధాకృష్ణన్

ప. నువ్వేనా...నా నువ్వేనా...నువ్వేనా...నాకు నువ్వేనా...
సూర్యుడల్లే సూదిగుచ్చి సుప్రభాతమేనా మాటలాడే చూపులన్నీ మౌనరాగమేనా
చేరువైనా..దూరమైనా ఆనందమేనా ఆ...ఆనందమేనా...ఆనందమేనా... ॥నువ్వేనా॥



చ. మేఘమల్లే సాగివచ్చి దాహమేదో పెంచుతావు నీరుగుండెలోన దాచి మెరిసి మాయమౌతావు
కలలేనా...కన్నీరేనా..ఆ...తేనెటీగ లాగ కుట్టి తీపి మంట రేపుతావు
పువ్వులాంటి గుండెలోన దారమల్లే దాగుతావు నేనేనా...నీ రూపేనా.. ॥చేరువైనా॥నువ్వేనా॥
చ. ఆ....కోయిలల్లే వచ్చి ఏదో కొత్తపాట నేర్పుతావు కొమ్మగొంతులోన గుండె కొట్టుకుంటె
నవ్వుతావు ఏ రాగం... ఇది ఏ తాళం...ఆ ..మసక ఎన్నెలల్లే నీవు ఇసకతిన్నె చేరుతావు
గసగసాల కౌగిలింత గుసగుసల్లె మారుతావు ప్రేమంటే..నీ ప్రేమేనా... ॥చేరువైనా॥నువ్వేనా॥

## ఆనంద్ సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : లక్కీ అలీ

ప. చారుమతి ఐలవ్‌యూ చంద్రముఖీ ఐలవ్‌యూ ॥చారుమతి॥
రూపవతి ఐలవ్‌యూ నేను నీకే ఏకలవ్యా
A E I O U అన్నీ ఐలవ్‌యూ లవ్‌యూ..లవ్‌యూ... ॥చారుమతి॥

చ. ఎదనే నీవు నిదరే లేపి – ఎదురైనావు తొలి ప్రేమల్లే
కునుకే రాని ఉలుకై తీపి కలవై నావు ఎద నీడల్లే
అడిగా నిన్ను వరమిస్తావా విడిగా నన్ను వదిలేస్తావా
yes ఆర్ No వా yes ఆర్ No వా ॥చారుమతి॥

చ. ప్లవరై నిచ్చి కలరే ఇచ్చి వికసించావు తొలి ఊహల్లో
చెలివై వచ్చి చెలిగా నచ్చి ఉసిగొల్పావు నడిజాముల్లో
క్షణమే నీవు యుగమౌతావా సఖివై నాకు సగమౌతావా
yes ఆర్ No వా yes ఆర్ No వా ॥చారుమతి॥

MOHANPUBLICATIONS.COM

## ఆనంద్ సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : శ్రేయాఘోషల్ బృందం

ప. తెలిసీ తెలిసీ వలలో పడెనే వయసు తలచీ వలచీ కలలే కనెనే మనసు
తనువున ఎన్నో తపనలు రేగే తహ తహలోనే తకదిమి సాగే ॥తెలిసీ॥

చ. పొద్దసలే పోక నిద్దర పోనీక ఎవ్వరిదో కేక ఎద లోతుల దాకా
భారమాయె యవ్వనం బోరుకొట్టే జీవితం
రగిలేటి విరహాన రాధల్లె నేనున్నా నీ గాలి సోకెనా నా ఊపిరాడేనా
అది ఒక ఇదిలే ఇది ఏదోలే ॥2॥ ॥తెలిసీ॥

చ. నాకొద్దీ దూరం వెన్నెల జాగారం బాత్‌రూం సంగీతం
లేత ఈడు ఏకాంతం కోపమొచ్చె నా మీద
తాపమాయె నీ మీద దేహాలు రెండైనా ప్రాణాలు నీవేగా
విసిగించు పరువాన విధిలేక పడివున్నా ॥తెలిసీ॥

## ఆనంద్ సంగీతం : కె.యం.రాధాకృష్ణన్ గానం : హరిహరన్,చిత్ర

ప. యమునా తీరం సంధ్యారాగం యమునా తీరం సంధ్యారాగం
నిజమైనాయి కలలు నీలా రెండు కనులలో నిలువగనే..
తేనెల్లో పూదారి ఎన్నెల్లో గోదారి మెరుపులతో ॥యమునా॥

చ. ప్రాప్తమనుకో ఈక్షణమే బ్రతుకులాగా..పండెననుకో ఈ బ్రతుకే మనసుతీరా...
శిధిలంగా విధినైనా చేసేదే ప్రేమ హృదయంగా తననైనా మలిచేదే ప్రేమ మరువకుమా..
ఆనంద మానందమానంద మాయేటి మనసు కథ – 2 ॥యమునా॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. ఒక్క చిరునవ్వే పిలుపు విధికిసైతం చిన్న నిట్టూర్పే గెలుపు మనకు సైతం
శిశిరంలో చలిమంటై రగిలేదే ప్రేమ చిగురించే ఋతువల్లే విరబూసే ప్రేమ మరువకుమా
ఆనందమానంద మానందమాయేటి మధుర కథ మరువకుమా... ॥2
ఆనందమానంద మానందమాయేటి మనసుకథ ॥యమునా॥

**ఆనంద్** **సంగీతం : కె.యం.రాధాకృష్ణన్** **గానం : శ్రేయాఘోషల్**

ప. వచ్చే వచ్చే నల్ల మబ్బుల్లారా... గిచ్చే గిచ్చేపిల్ల గాలుల్లారా...॥2
కళ్ళలోన పొంగుతున్న బాధలెన్నో మాకున్నాయ్
గుండెలోన దాచుకున్న గాథలెన్నో మాకున్నాయ్
తీరుస్తారా...బాధ తీరుస్తారా...గాలివాన లాలి పాడేస్తారా...
చ. పిల్ల పాపలా వాన...బుల్లి పడవలా వాన..చదువు బాధనేతీర్చి సెలవులిచ్చినా వాన
గాలివాన కబాడ్డీ...వేడివేడి పకోడి ఈడు జోడు డీడీడీడీ తోడుండాలి ఓ లేడి
ఇంద్రధనస్సులో తళుకుమనే ఎన్నిరంగులో..ఇంటి సొగసులే తడిసినవినీటి కొంగులో...
శ్రావణ మాసాలా జలతరంగం...జీవన రాగాలకిది ఓ మృదంగం... ॥కళ్ళలోన॥ ॥వచ్చే వచ్చే॥
చ. కోరివచ్చిన ఈ వాన గోరువెచ్చనై నాలోన ముగ్గులా సిగ్గు ముసిరేస్తే
ముద్దులాటిదే మురిపాలా...
మెరిసే మెరిసే అందాలు తడిసే తడిసే పరువాలు
గాలివానల పందిళ్ళు...కౌలిగింతల పెళ్ళిళ్ళు
నెమలి ఈకలో ఉలికిపడే ఎవరికన్నులో...
చినుకు చాటున చిటికెలతో ఎదురుచూపులో...
నల్లని మేఘాలా మెరుపులందం..తీరని దాహాలా వలపు పందెం... ॥కళ్ళలోన॥ ॥వచ్చే॥

**కాంచనమాలకేబుల్‌టివి** **సంగీతం : కె.యం.రాధాకృష్ణన్** **గానం : బాలు,చిత్ర**

ప. అ. ఓ నీలవేణి అందాలరాణి వయ్యారి నా కీరవాణి
గాయాలు పాడే గేయాలు అన్నీ పాదాలపై రాసుకోనీ
తేనెపోసి కాళ్ళు కడిగా నేను నిన్నే తోడు అడిగా
ఆ. మంచుపూలకన్నా మడిగా – ఉంచుకున్నా గుండె గుడిగా
ఆరారుకాలాలా అందాలసందళ్ళు జోడు రాగాలన్నీ ఏక తాళాలైన ॥ఓనీలవేణీ॥
చ. ఆ. ఓ మబ్బు ఉరిమింది ఓ మబ్బు మెరిసింది మనసే కరిగి ఈవేళా
ఈ మేఘమాలి నా పూలమాలై నీ ప్రేమలో ॥2
అ. వేణువైన ప్రాణం రూపమున్న రాగం తెలిసి తెలిసి కలిసే మనసే
మాయే అయిన హాయికన్న హాయిలేని
ఆ. మేఘాల మీన మేనాలలోనా ఊహల్లోనే తేలిపోనా
మాగాణి చేనా రాగాలులోనా పారాణిగా పండిపోనా ॥ఓ నీలవేణీ॥
చ. ఆ. గోదారి ఎన్నెల్లో గోరంత కన్నుల్లో మాటే మనసే మౌనంగా
నా గుండెచాటు నందూరిపాట సాగిందిలే ॥2
అ. చాలు ఒక్క నిముషం చందనాల కలశం యుగమే క్షణమై జగమే అణువై
నీవే నేనై నాకు నీవే లేనివేళా ఆ. ॥ఓ నీలవేణి॥

**లీడర్** **సంగీతం : మిక్కిజే మేయర్** **గానం : నరేష్ అయ్యర్, శ్వేతా పండిట్**

ప. ఔననా కాదనా నాదనా...ఓ...లేదనా రాదనా వేదనా...ఓ...
మూగ మైనా...రాగమేనా...నీటి పైన...రాతలేనా....ఓ...ఆ.... ॥ఔనా॥



చ. తార తార దూరమైన చోటనే ఆకాశాలు కన్ను నీరు వెల్లువైతే వెన్నెలే కాబోలు
నింగి నేల ఏకమైన పొద్దులో సిందూరాలు నీకు నేను చేరువైనా ఎందుకో దూరాలు
దొరికింది దొరికింది తోడల్లే దొరికింది కలిసింది కలిసింది కనుచూపే కలిసింది ॥దొరికింది॥
ఇందుకేనా ప్రియా...ఇందుకేనా...ఓ... ॥ఔననా॥
ఆ...ఆ...ఆ.......ఆ...ఆ.... నాననా...నాననా...ఆ....
చ. ఆశలన్నీ మాసిపోయి ఆమనే ఆహ్వానించే శ్వాసలేలే బాసలన్నీ బాధలై పోయేనా
పూలజడలో తోకచుక్క గుట్టుగా ఉయ్యాలూగే రాసలీల రక్తధార బాధలై పోయేనా
తెలిసింది తెలిసింది నిజమేదో తెలిసింది కురిసింది విరిసింది మెరుపేదో మెరిసింది ॥తెలిసింది॥
ఇందుకేనా ప్రియా...ఇందుకేనా....ఓ... ॥ఔననా॥

**లీడర్** **సంగీతం : మిక్కిజేమేయర్** **గానం : శ్వేతాపండిట్**

ప. అందులోనా భలే అందగాడా ఇందులోనా సరే లేనివాడా !
రేగిపోరా రాజా కాయి రాజా కాయి రాజా కమ్ముకో రాజా !
హాయి హాయి హాయి నాయకా హాయి హాయినింకా వాయిదాలు వేయకా
పోరుకైనా పొందుకైనా నీదెగా దేశమైనా దేహమైనా అయినా నీదేగా ॥2
ఆ. రాజశేఖరా రాజశేఖరా రాజశేఖరా నీపై మోజు తీరలేదురా రాజసన ఏలరా రాజా రాజా రాజా ॥3
చూపులన్నీ పూలబాణాలే – పూలు అన్నీ తీసె ప్రాణాలే
ఊసులెన్నో రాసుకున్న వేళలో మేజువాణీ మేలమాడే గొంతులో
ఒంటిగుండె జంటలేని ఈడులో వంటినిండా వయసువాడి వేడిలో ॥2॥
రాజు నీవైతే ॥2॥ రాణినేనౌతా ॥2॥
మనసుగా మోహనాలే చేసుకో రాజా రాజా రాజా ॥రాజశేఖరా॥ అందగాడా॥
చ. స్వాగతాలేలే... పూలహారాలే...కాగిలాలేలే...సంతకాలేలే...
నన్ను గెలిచే కోరిక నన్ను గిల్లే ఓపిక తీర్చదోయితీరిక దక్కినంతే చాలిక ॥2
ఆశలు అంతే బాసలు అంతే రాజువైపోరా
నీ మొగల్ మోజులన్నీ తీర్చుకో రాజా రాజా రాజా ॥రాజశేఖరా॥

**హ్యాపిడేస్** **సంగీతం : మిక్కిజే మేయర్** **గానం : కార్తీక్ & కోరస్**

కో. ఓఓఓ......ఓఓఓఓఓ.....ఓఓఓ...
అ. పాదమెటుపోతున్నా పయనమెందాకైనా అడుగు తడబడుతున్నా తోడురానా
చిన్ని ఎడబాటైనా కంటతడి పెడుతున్నా గుండెప్రతిలయలోనా నేనులేనా
ఒంటరైనా ఓటమైనా వెంటనడిచే నీడనేనా
ఓ మై ఫ్రెండ్ తడికన్నులనే తుడిచిన నేస్తమా
ఓ మై ఫ్రెండ్ ఒడిదుడుకులలో నిలచిన స్నేహమా
కో. ఓఓఓ....ఓఓఓఓ....ఓఓఓ..........॥2॥

చ. అమ్మ ఒడిలో లేని పాసెం నేస్తమల్లె అల్లుకుంది
జన్మకంతా తీరిపోనీ...మమతలన్ని పంచుతోంది
మీరు మీరు నుంచి మన స్నేహగీతం ఏరా ఏరాల్లోకి మారే
మోమాటాలే లేని కలే జాలువారే ఒంటరైనా ఓటమైనా
వెంటనడిచే నీడనీవే ఓ మై ఫ్రెండ్ తడికన్నులనే తుడిచిన నేస్తమా...
ఓ మై ఫ్రెండ్ ఒడిదుడుకులలో నిలిచిన స్నేహమా...

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ. వానవస్తే కాగితాలే పడవలయ్యే జ్ఞాపకాలే
నిన్నుచూస్తే చిన్ననాటి చేతలన్నీ చెంతవాలే
గిల్లీ కజ్జాలెన్నో ఇలా పెంచుకుంటూ తుళ్ళింతల్లో తేలే స్నేహం
మొదలో తుదలో తెలిపే ముడే వీడుకుంటే
ఒంటరైనా ఓటమైనా వెంటనడిచే నీడనీదే
ఓఓఓ...ఓ మైఫ్రెండ్ తడికన్నులనే తుడిచిన నేస్తమా
ఒడిదుడుకులలో నిలిచిన స్నేహమా కో. ఓఓఓ...ఓఓఓఓ...ఓఓఓ ॥2

**బద్రీనాథ్** **సంగీతం : కీరవాణి** **గానం : శంకర్‌మహదేవన్ & కోరస్**

కో. హరి ఓం హరి ఓం హరి ఓం
ప. ఓంకారేశ్వరి శ్రీహరినగరి ఇదిగోరా బదరి వైకుంఠేశ్వరి సిరికినగరి అదిగో మహిమగిరీ
ఈ కొండపై మా అండగా విష్ణుపాదమై వెలసింది వేదాలనే విభజించిన శ్రీవాస్యపీఠమై విరిసింది
అలకనంద జలసంగీతం శ్రీహరినామం ఉష్ణకుండ జలధారలలో హరిభక్తుల స్నానం
జ్ఞానం మోక్షం ఒసకే వైకుంఠం హరిఓం హరిఓం...॥2॥ ॥ఓంకారేశ్వరి॥

చ. కో. జైబోలో బద్రినాథ్ జైబోలో బద్రినాథ్... ॥2॥

చ. హరిపాదం అడుగున గంగ కలిపాపం తను కడగంగ
కనులే కనలేని విరజానది ఇలదిగి రాగా ॥2
కలలా కనిపించే జలధార సరస్వతి పొంగా
సుడులు తిరిగి వడిగ ఉరుకులెత్తగ జనులకడిగి పుణ్యఫలము నివ్వగ
శృతులు ఘృతులు జతులు గతులు చెలరేగా.. ॥ఓంకారేశ్వరి॥

చ. కర్మలకే బ్రహ్మకపాలం జన్మలకే పాపవినాశం ॥2
వ్యాసం ఇతిహాసం ఆ వ్యాసుడు ప్రవచించంగా
ఘంటం గణపతిదై కురుచరితం విరచించంగా
యజుస్సామ ఋుక్కథర్వశాఖలుగా ఆ...ఆ....ఆ...ఆ. ॥ఓంకారేశ్వరి॥
జైబోలో జైబోలో బద్రినాథ్‌కి జై జై జై.....

శ్రీ వేటూరిగారి ఆఖరిపాట
బద్రినాథ్ చిత్రంలో ఓంకారేశ్వరిశ్రీహరినగరి.....



MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.